THE BOOK WAS DRENCHED

TEXT LITE WITHIN THE BOOK ONLY

UNIVERSAL
LIBRARY
OU_206119
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 349.547/N21D Accession No. T4510.

Author నరసింహం కం(స్త్రీ). నాగి

Title వైద్యం నరకాలు. 1950.


This book should be returned on or before the date last marked below.

శ్రీ దేవీ భాగవతము

UNIVERSITY LIBRARY

౧-౨-౩ స్కంధములు

కవిసమ్రాట్
నోరి నరసింహశాస్త్రి



సాహితీ సమితి రేపల్లె

రు. ౫/-

సర్వ స్వామ్యములు గ్రంథకర్తవి

వికృతి నిజాషాఢ పూర్ణిమ
నెల బిడ్డ సహపాఠులు

ముద్రాపకులు ప్రెస్ పేరాలి
-౨౫-౨౧-౧౫



జగద్గురు శ్రీ కల్యాణానందభారతీ మహాస్వామి పూజ్యపాదులు

ఉపోద్ఘాతము

శ్రీ మహాస్వామి కల్యాణ దేశిక పూజ్యపాదుల సంకల్పశక్తి సహస్రపద్మ వేదనాస్రోతమున నా శక్తి సామయిక సంప్రదాయ శిష్యానుగతమై విరాజిల్లును. దీక్షాస్పృష్టికనాటినుండి సహస్రశీర్ష మయిన శక్తుల్లాసము మంత్రచైతన్య మను భావ్యము చేయును. జనుఃకర్మవిశేషము లొకటొకటి కలసి చైతన్యస్ఫురణము నీతి రీతి గతి మతుల స్ఫురిత స్ఫురితము చేయును. నేరి నరసింహశాస్త్రి, మహాస్వామి చరణ సన్నిధిని స్వస్పందసుందర మగు హృదయసంవాదముతో మంత్రచైతన్య ధారాసార మనుగత మధిగతము చేసికొని జంగీభవితిభూతుడై విజ్ఞాని యయ్యెను. నేరి విజ్ఞానితలో గురుకటాక్షస్పృకృతి విశిష్టత నిదానము.

ఈరచన "దేవీకృతచోదనము, ఆత్మాచార్యానాదేశము." అప్రతిగృహీత, అశ్రాద్ధభోజి, అలుప్తవినయుడు నరసింహశాస్త్రి దేవీపూజానిత్య పవిత్రపాణి, శ్రీదేవీ భాగవతము రచయిత. దేవీభాగవతము మహాపురాణము. పురాణ మర్థప్రవణము సుహృత్సమ్మతము సని సహృదయుల హార్దభాష. ఈరచనలో నరసింహశాస్త్రి ప్రత్యభిజ్ఞేయములు చేసికొనిన శబ్దార్థములు పురాణార్థపరతంత్రము లగుట కింత ప్రసాదము కలవైనవి. పురాణార్థము గంభీర మయినను తగిన ప్రసన్నత కలిమి జాపక పాఠకులకు గాంభీర్యవేదిత నియగలదు. రామాయణము గేయపాఠ్యమధురము. ఇదియు గేయనంపద పాఠ్యనంపద కలవైనించును.

శ్రీ వ్యాసభట్టారకుడు సర్వామ్నాయసార మగు గాయత్రిని శ్రీదేవీ భాగవతమున నిరూపించెను. అనుపనీతుల కపరిచితము, నుపనీతులకు సుపరిచిత మయిన గాయత్రి ప్రకటరూప. గుప్తభావ గాయత్రి దేవీదీక్షులకే తెలియును. నరసింహశాస్త్రి దేవీదీక్షుడు. గాయత్రీనంపద కల దేవీభాగవత మాంధ్రమున నాభా షించుట నరసింహశాస్త్రికే తగును. ఆదేవీభావనులు, ఇతరేతరపారమ్య మంగీకరించు నధినివిష్టులు, దేవీనమయాచార విచారాచతురులు, వేశానధిక్రతులు, కవియశఃప్రార్థులు దేవీభాగవత మస్మరీతిలో పలుకుట దేవీసంకల్పము కాదా. ఈ నిశ్చితము దేవీభాగవతరచయిత వ్యాసుని హృదయగతము. కావుననే నరసింహశాస్త్రిరచన "దేవీకృతచోదనము".

సంస్కృతభాషా నిబద్ధము లయిన గ్రంథములు నిత్య పారాయణ యోగ్యములు. అట్టి యోగ్యత కా కర్తల విశిష్టత హేతువు. ఆంధ్రభాషలో పారాయణ యోగ్య గ్రంథ ముదయింపలేదు. నరసింహశాస్త్రి యట్టి గ్రంథ ముదయింపజేసినాడు. ఇంటింట నోట నోట శ్రీదేవీభాగవత మిక వెలసి తీరును.

శ్రీదేవీభాగవతమును శ్రీదేవీభాగవతముగా జూచి శ్రీదేవీభాగవతులు శ్రీదేవీభావ రతు లగుదురుగాత!

"శ్రీకల్యాణ గురోః సాక్షాత్ దీక్షాం దైవీ మవాప యః,
తస్యేయం కృతిన స్సర్వా లోకే జీయా త్కృతి స్సదా."

జమ్ములమడక మాధవరామశర్మ

వికృతి నిజాషాఢ శుద్ధ
పంచమి, గురువారము

కృతజ్ఞత

ఈ గ్రంథ ప్రచురణాయనకు నన్నుఁ బ్రోత్సహించిన శ్రీజమ్ములమడక మాధవరామశర్మకును, దీనిని నిర్దుష్టముగ సిద్ధము చేయుటకు నాకు సర్వవిధముల సహాయపడిన శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రికిని నేను కృతజ్ఞుఁడను.

నోరి నరసింహశాస్త్రి

వికృతి నిజాషాఢ
శుద్ధ పంచమి

విషయ సూచిక

ప్రథమస్కంధము

అవతారిక	2
కృతినాథ వంశ వర్ణనము	4
వ్యాఖ్యాన సింహాసన వర్ణనము	15
కృతి సమర్పణము	19
కృతికర్తృ వంశ వర్ణనము	21
శౌనక ప్రశ్నలు	24
కథా ప్రారంభము	26
పురాణ ప్రశంస	28
శుకోత్పత్తి ప్రశ్నము	33
హయగ్రీవావతారము	38
వేదకర్తృ దేవీ స్తోత్రము	43
మధుకైటభ కథా ప్రశ్నము	49
మధుకైటభులు వరంబులు పడయుట	50
మధుకైటభులు బ్రహ్మను భక్షించుట	52
బ్రహ్మకృత యోగనిద్రా స్తవము	54
శక్తి స్వరూప కథనము	57
మరి మధుకైటభులతో పోరుట	60
విష్ణుకృత దేవీ స్తుతి	64
మధుకైటభ మర్దనము	66
పుత్రార్థియై వ్యాసుడు తపము	71
శుకోత్పత్తి	72
పురూరవుని చరిత్రము	74
సుద్యుమ్ను చరిత్రము	79
శుకకృత సంసారనింద	84
శ్రీదేవీభాగవతావతరణము	92
వ్యాసుండు శుకుని జనకునిఁ జూడఁ బంపుట	97
శుకుఁడు ప్రతీహారునిచే నివారితుం డగుట	100
ద్వితీయ కక్ష్యా ప్రవేశము	104
శుక జనక సంవాదము	107
శుకుఁడు కృష్ణాశ్రమము స్వీకరించుట	116
శుకుఁడు విరాగియై మోక్షంబు నొందుట	117
వ్యాసుండు జన్మభూమికిఁ దిరిగి వచ్చుట	119
చిత్రాంగద విచిత్రవీర్యుల చరిత్రము	120
అంబోపాఖ్యానము	122
వ్యాసకృత భారతవంశోద్ధరణము	124

ద్వితీయ స్కంధము

మత్స్యగంధి ధ్యుత్పత్తి	127
వ్యాసజననము	131
గంగాశంతనవ వృత్తాంతము	136
గాంగేయోత్పత్తి	140
సత్యవతిని శంతనుఁడు పెండ్లాడుట	146
కృతిరాష్ట్ర ద్యుత్పత్తి	152
యుధిష్ఠిరాది వృత్తాంతము	161
ధృతరాష్ట్రాదుల మరణము	165
పరీక్షిత్తు చాపల వృత్తాంతము	171
రురూపాఖ్యానము	174
పరీక్షి స్మరణము	181
జనమేజయుండు సర్పయాగం బొనరించుట	185
వ్యాస జనమేజయ సంవాదము	190

తృతీయస్కంధము

శ్రీదేవీ స్వరూపాది ప్రశ్నము	199	సత్యవ్రత చరిత్రము	247
శ్రీదేవీ భాగవతావతరణము	203	దేవీయజ్ఞ విధానము	261
బ్రహ్మాదులు భువనేశ్వరిని సందర్శించుట	207	విష్ణుకృత దేవీయజ్ఞము	273
విష్ణుకృత భువనేశ్వరీ స్తుతి	218	సుదర్శన చరిత్రము	275
శివకృత భువనేశ్వరీ స్తుతి	222	శశికలా స్వయంవరము	303
బ్రహ్మాదులకు శ్రీదేవి నిజస్వరూపము నుపదేశించుట	227	సుదర్శనుఁడు శశికలను బెండ్లియగుట	329
సత్త్వాదుల స్వరూపము	240	నవరాత్ర వ్రత విధి వర్ణనము	352
గుణస్వరూప నిరూపణము	244	నవరాత్ర వ్రత మాహాత్మ్యము	361
		శ్రీరామ చరిత్రము	364

శ్రీ

శ్రీ దేవీ భాగవతము

ప్రథమ స్కంధము

సర్వ చైతన్య రూపాం తా
మద్యాం విద్యాం చ ధీమహి.
బుద్ధిం యా నః ప్రచోదయాత్.

శ్లో. శ్రీగురుపాదంబును భారతీసహితయు గౌరీనామమును దల్చి, లో
కారాధ్యం బగు వెల్లుచుక్, మునులు కేకాకారతిం దోచు భో
గానామంబు, సమస్త భూతతతి చైతన్యస్వరూపంబు, వి
ద్యాగుహ్యం బగు నద్వయ శ్క్తి మదులో ధ్యానింతు సర్వాంతర్ముక్.

శ్లో. ఆ నారాయణుఁడే సునేయుగరి మూలాధారమై నల్చ, నీ
వానంశం బల శేషకూర్మపతి కట్కష్టాసంబుగా మోఁక, గ
ర్వాక్రాంతుండగు భారతీశ్వరుడు శ్వేతాంగాలంకృతిం బొల్చ, ని
ర్మానిం గొల్తు త్రిమూర్త్యనాత్మకుని నాత్మస్థుని గోత్రక్షోణిభృ ద్రాజ్ఞిన్.

సీ. ప్రణవగోప్తుఁడు బ్రహ్మరూఢి బరిన్యస్తుండు డాయు
కేవలము మూఁడక్షరాలిలిపిలోఁ
జెంకరాత్మజుఁ డిట్లు వాక్కుకుఁడు
గణపతిస్థాన సంస్మరణుఁడై సత్కృ వ్యాకవిన్.

శా. వేదంబుల్ విభజించి, దుర్గమముగా వేఁడంగ పూర్ణంబుగా
భేదాధ్యాయము తీర్చి సూత్రములచే నిర్భీకముల్ చేసి, శు
ద్ధాదర్శంబుగ నల్ల భారతిమనం బాయుర్థముల్ సూపెయున్,
శ్రీ దేవీశుని విస్తరింపు బుమీమూర్తి వ్యాసు సేవించెదన్.

ఉ. జానకి లక్ష్మి, లక్ష్మణుఁడు చంద్రుఁడు, మాఱుతి రత్నమూర్తియుఁ,
భానుసుతుండు కల్పకము, వారణ మంగదుఁ డైన దుగ్ధపా
థోనిధి రామకీర్తికథ, భూర్వహుఁడై స్మృతిమందరంబుగాఁ
బూని మథించు నాదికవిఁ బూజితుఁ జేసెద వాక్సుమంబులన్. ౬

తే. కవులవాక్కుల తెలుఁగునఁ జవులు గొలుపఁ
మొదల దొరకొన్న ఋషి సన్నుతపదము ప్రమిక్కి,
హరికథాకీర్తనాలాప నామృతాప్తిఁ
దన్మయుం డయి తెలుఁగు పోతన్నఁ గొలుతు. ౭

తే. గంగను సముద్ధరించిన ఘటము లెంత
పిన్న వయ్యును, మహిమలోఁ బెద్ద వనుచు,
నేను నా చిన్ని దోయిట నించి కొలువఁ
గడఁగువాఁడ శ్రీదేవిభాగవతగంగ. ౮

శా. శ్రీదేవీ యను నక్షరత్రితయము మజ్జిహ్వాగ్రవీథిన్ సదా
పాదన్యాస మొనర్చి ఘంఘమిసలా ద్వ్యాపారముల్ సల్పుగా,
నీ దేహంబు త్రివిక్రమక్రమ విధా డిద్ధాత్మ నిర్వాయుతిం
జై దీపింపఁదె, నిండఁదే మనసు పూర్ణానంద దుగ్ధాబ్ధియై! ౯

అవతారిక

వ. అని శ్రీదేవీధ్యానావధానంబునఁ గృష్ణద్వైపాయనసృష్టి పరిచింతించి పరాశుఁనందనుఁడనై, శ్రీమద్రామాయణ మహాభారత భాగవతంబులు నొడువక నుడులకు జనిజడిమం బెడలు కొట్లు సాహ్యపడు నను నిజ మనీష నుండు నే నా సంహితాత్రితయం బేకబ్ధి గడుగొందిన శ్రీదేవీ భాగవతంబు నాంధ్రీకరింపం బూనిన నిమిత్తాదికంబు లభివర్ణింతు.

శా. శ్రీదేవీపదవృత్తి నొక్క తఱి నే శ్రీచక్రరాజార్చనా
ప్రామగ్నాత సుశాంతితోఁ గుసుమదద్వంద్వంబు చింతించి, శ్రీ
పాదాంభోజపవిత్ర తీర్థము గ్రహింపం బోవు నా కయ్యెడ
శ్రీదేవీభగవత్కథార్థము స్ఫురించెం దెల్లనం జెప్పఁగా. ౧౧

శా. సర్వం బిద్ది చుహమ్ము సుమ్ము యునుచుక్ శ్రావ్యంబుగా సృష్టికిం
బూర్వం బా వటపత్రశాయి శిశు సంబోధించు శ్రీనూత్నకా
శీర్వాణీ శుభవాణిగా గొనఁగ వాసిక్ నాకు శ్రోతవ్యయిక్
బర్వంబైనవి యుష్టవారకృత ఘుంటానాద సిద్ధశ్రుతుల్. ౧౨

ఉ. అది దేవీకృతచోదనం బదియు చూతాగ్రచాయ్య నాదేశ మం
చుదితం బయ్యెను నిశ్చయంబు మది విద్యుద్వేగమై, యంత స
మ్మదభావంబునఁ బంచితిం బ్రియుని నన్నజ్యేష్ఠపుత్రిక్ హనూ
మ దభిఖ్యున్ గుశుభక్తు, భాగవతశుంభత్తంపెతాం దేరఁగా. ౧౩

క. శ్రీదేవీ భాగవతము
నాదిమమంత్రము పఠించి చుపిభక్తి సహా
నాదిత మహా శ్రీకోశం
బాదిం బూంచితిని కరపుటాంజలిఁ బూజక్. ౧౪

క. గురువే విధి హరి హరు లని,
గురువె పరబ్రహ్మ మంచు, గుఱుతించి యెడక్,
స్మరియించి గణేశుని, గుప
చరణాంకితముగ రచింప సాగితి దీనిక్. ౧౫

ఉ. శ్రీవిద్యామయమూర్తి తగు హాయగ్రీవావతారంపు ని
ర్వ్యావిర్భావకథాంక ఘట్ట మిది పర్యంతంబు నాగ్రంథమున్
నే విన్నించి జగద్గురూత్తిములకున్, శ్రీవారి సర్పించితిన్,
దేవా! దీనిఁ బరిగ్రహింపుఁ డని భక్తిన్ మద్గతంబండన్. ౧౬

ఉ. సురగిరిచాపవర్ష్మముల సోభిలు సచ్ఛ్యామమృత్కాంశుచంద్రికా
సరణిఁ గవోలభాగములఁ జల్లఁగ సవ్వాలయుక్, గుసుఁడను, నీ
వెఱుఁగుదువో, లేవో గాని, శుభ మిద్ది, హాయగ్రీవజయంతి నేఁడు, నీ
నిరచిత కావ్యభాగమును వింట జయం బగు సంసుఁ బల్కుచున్. ౧౭

క. కోరిక కనుగుణంబుగ
నారాయణు సంస్మరించి ననుఁ గరుణింపన్,

వారికి సాష్టాంగ నమ
స్కారం బొనరించి సెలవు గైకొంటిని నేఁ. ౯౯

న. నా యూంధ్రీకరించు శ్రీదేవీభాగవతకృతి కథినాథు లగు శ్రీవిద్యా
శంకర పదసూవేశ ప్రకాశిత జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీ
స్వాముల వారి పవిత్రాన్వవాయం బెట్టి దనిన— ౧౦౦

కృతినాథ వంశ వర్ణనము

శా. ఆ నారాయణుఁ డాదిదేవుఁడు పరుం డాదిక్ వినెక్ వ్యక్తుఁడై,
యేనే యీ సకలమ్ము, లే దితర మొం డే దే సనాద్యమ్మునఁ
జా నొప్పారిన దేవివాక్యములు; దా నంటీసి సూ దేవుఁడే
శ్రీనాథుండు జగద్గురుం డనెడి వాసిం గాంచె శ్రీచక్రమున్. ౧౦౧

శా. శ్రీచక్రాభ్యసనాభికంజమునఁ దోఁచెఁ బ్రస్ఫుట; పూర్ణపుణ్యోదయ
వాచోధీన సమస్తవేదుఁ డగుచుఁ వర్ణాశ్రమాచార ని
ర్ధారాచార్యుం డయి యీప్రపంచ మఖిలం బొదిక్ స్వయంభూ
ప్రాచీనత్వము భారతీప్రభుతి సంపాదించె నాత్మప్రభన్. ౧౦౨

ఉ. ఆతఁ డయిచ్ఛచే జనసు మంది నసిష్ఠుఁడు సూర్యనింగసం
జాతులఁ జక్రవర్తులను శాసనవర్తులఁ జేయుమిం, ద్రియా
కీతి కీర్తియై వెలసెఁ, గేవల మాతఁ డయుభ్యనుజ్ఞ సి
ద్ధాంతము నొనర్ప బ్రహ్మబుమిగా గుగ్గిలాత్మజుం బంపెఁ గాన్. ౧౦౩

క. శక్తి యతని సుతుఁడు మహా
శక్తి ప్రదోతితుఁడు త్రిశంకుప్రభు నా
ర్మక్తిని జండాలాకృతి
యుక్తం గావించె ధర్మమోజసర క్తిన్. ౧౦౪

క. స్మృతికర్త పరాశరముని
యతని సుతుండై వెలింగె నమ్యాదిపుఁడై
స్మృతవిష్ణుతేజుఁ డతనికి
సుతమతి ద్వైపాయనుండు సుతుఁడై పుట్టెన్. ౧౦౫

ఉ. అంశుమదుజ్జ్వలాంగుఁడు మహాగమశాసనశీలి భూవలీ
వంశవివర్ధనుండు జయభారతకర్త పురాణవక్త వి
ష్ణ్వంశకళావతారుఁడు మహాత్ముఁడు పండిత కవ్యవేద్యుఁడా
ప్రాంశుఁడు శ్రీపరాశరలిత భాగవతేంద్రుఁడు వ్యాసుఁడవ్వలన్. 4

క. ఆతనిపుత్త్రుఁడ డయో బా
ధాతతవైరాగ్యశాలి యున్నిద్రవిభుఁ డి-
భ్యాతుండు శుకుఁడు బుధనుత
చేతస్కుఁడు పూజ్యపాదచిహ్నుఁడు వెలయన్. 5

క. ఆ విద్యావంశంబున
భావసచరణుండు గాఢపాండుర కీర్తి
శ్వావిష్కారక కారిక
భావిష్ట మహార్థయుక్త నవరచియించెన్. 6

క. గోవిందయోగి తిక్కా
ర్యావిర్భూతుండు ప్రసిద్ధుఁ డిమ్మ, నిరీ
వేవన్మోక్ష మహాసుఖ
సేవనసంసిద్ధి నెగడఁ జదివిన యువకా. 7

ఉ. శంకరుఁ డామహాత్మ్యమున కీసరసంస్థితుఁడై ప్రసన్నుఁడై
మ్యంకరుఁ డంచఁ బల్కి వివిధార్థవిచారవిధిజ్ఞ నీవు వి
శ్వంకర ముఖ్య నాస్తిక మదద్విప వైఖరసంహరించి శో
శంకరరూపుఁడై నిగమసమ్మతశర్మము నిల్పుకొమ్మనుచున్. 8

క. శ్రీవిద్యాశంకరుఁడను
దేవుండు సముద్ధరించి స్థిరస్థాయుండిం
గా వైదికసన్మార్గము,
కావించెఁ బ్రతిష్ఠ నాల్గుగా బీఠంబుల్. 9

తే. శృంగగిరిప్రతిష్ఠితుఁడు సురేశ్వరుండు,
ద్వారకకుఁ జ్యోతిర్మఠసూర్యహరుండు,

పద్మపదుఁడు జగన్నాథపదగురుండు,
నైరి ద్వారక గురుఁడు హస్తామలకుఁడు. 31

న. అయ్యాచార్యవర్యులందు, సురేశ్వరులు, నైష్కర్మ్యసిద్ధి, తైత్తిరీ
యోపనిషద్భాష్యవార్తికము, బృహదారణ్యక భాష్యవార్తికము.
దక్షిణామూర్తి స్తోత్రవార్తికము; పద్మపాదులు, శారీరకమీమాంసా
భాష్య వ్యాఖ్యాస్వరూప పంచపాదిక, ఇత్యాది మహానిబంధంబులు
రచించి, వైదికధర్మంబు లోకంబున సుప్రతిష్ఠితం బొనరించిరి. 32

క. అం దెల్ల యుజుర్వేదా
మందానందాస్పదంబు మహిమాభ్యం బ
స్పందం బధిపీఠంబై
చెందెను భ్యాసి సురేశచిహ్నిత మగుటన్. 33

శా. విద్యారణ్యయతీశభిధానసఖుఁడా పీఠం బధిష్ఠించి శ్రీ
విద్యాపూర్వకనామమూ సగరదేవిం దుంగభద్రానదీ
ప్రోద్యత్తీరభువిం బ్రతిష్ఠ సలిపెన్; బుక్కేశు నాతండె శ్రీ
విద్యాశంకరుఁ డాభిధేయ పదవీస్థిం జేసె సప్రుష్టుగా. 34

శా. వేదాంగంబులు నాస్తికాపశదదుర్వృత్తంబులన్ స్వప్రభా
శ్రీదివ్యాకృతిఁ గొలుపోక స్థిరమూర్తిం గల్పవిస్ఫూర్తి స
మ్మోదంబుం బచరింప భాష్యములు సంపూర్ణంబుగా నూర్చఁడే,
యాదీప్తిన్ శతవిస్తరంబు సలుపండా సుగ్ధసియుంబులన్? 35

మ. అకలంకస్థితిఁ గూర్చ్ప్రతిష్ఠయతమై యుష్టాపదీ గంబులన్
సకలాశాపరివేష్టితం బగు మహాసచ్ఛిష్యసంఘంబునై మేరుపూ
ర్తికపూర్ణాకృతిఁ బ్రతిష్ఠ సేసె సతతజ్ఞే శ్రీచక్రరాజంబుఁ, బా
యుక లోకైకగురూత్తములో పరమహంసాచార్య లర్చింపఁగా. 36

తే. రాజగురుఁడు విద్యాపురరాజ్యతంత్ర
మాపయిన్ శ్రీవిరూపాక్ష మహివసించి
నడపుటంజేసి, శృంగేరి విమలవనులు;
శ్రీవిరూపాక్షమే తదధ్యక్ష మిలను. 37

క. విధివశతఁ దల్లికోట
ప్రథసంబున రామరాజు పడి యడఁగుటచే
సధికార మడఁగి యడఁపుల
సధివాసము చేసి చెలువొ యుత్తఱి గురుపుల్. 3౮

౨. ఆ జగద్గురుపరంపరయందుఁ గ్రమాగతుఁడై శాంకరశకంబున రెండు
వేల మూఁడువందల మూఁడవదగు సంవత్సరంబున — 3౯

౩. ఉద్దండభారతీయతి
యుద్దండుఁడు పీఠ మెక్కి - నొగి జయభేరిం
బుద్దీపిత మొనరింపఁగ,
నద్దీపంబు శివగంగ నాత్మ లయించెన్. ౪౦

౪. అట్లు మచిలీపట్టణ సమీపంబున నుద్దండభారతీయులలు సిద్ధి నొందిన
దాదిగ శ్రీశృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీకేనాధిపతులలు కృష్ణా గోదావరీ
విశాఖాది మండలంబులు తమ ముఖ్యాస్థానంబులుగఁ జేసికొని,
లోకసంగ్రహార్థంబు భారతీభూమియుం దెల్లఁ బర్యటించుచు ధర్మ
శాసకులై చెలుంగుచుండిరి. అందు, శ్రీ బోధానందభారతీయతులలు
పూర్వాశ్రమంబున విశ్వవిద్యాసంబున మహోన్నతులగు పర్యంత క్రతు
వులు మహోత్సాహంబున నాచరించి, చివర సన్యసింపముహోన్నతి
న్నామమునఁ బ్రసిద్ధిం డయ్యె. ౪౧

౫. హారితస గోత్రుఁ డైతేఁడు
వరలెను వైవజ్ఞ సార్వభౌమాగ్రణికి సతీ
పరిపత్కృత బిరుదాళీ
పరిపూజ్యుఁడు సర్వతంత్రపరిసిద్ధిగరిష్ఠ. ౪౨

౬. ఆ మహోన్నతిచేఁ సంన్యస్త సర్వకర్మ్ముండై శ్రీ సచ్చిదానంద
భారతీ యతీంద్ర కరకమల సంజాతుండై యవతరించి, ౪౩

క. వాసిగ బోధానందుఁడు
శాసించెం బరమహంససామ్రాజ్యపదం

భాసేతుహేమాచలభువిఁ
జేసెఁ వ్యాఖ్యానదివ్య సింహాసనముఁ. ౪౪

క. కల్యాణాస్పదవిగ్రహ
కల్యుఁ గంటికులదీపుఁ నామేశాఖ్యుఁ
బాల్యంబాది విరక్తుం
గల్యాణానందుఁ జేసెఁ గరసంస్పర్శఁ. ౪౫

స. మఱియు జగద్గురు శ్రీ బోధానందభారతీచరణులు కల్యాదిగా జతుర్వింశత్యధిక పంచసహస్రతమాబ్దంబున సుధికోద్గారి సత్సర మాస్ శీర్ష పూర్ణిమా భానుసహితంబున సుగ్గివృషభంబున శ్రీ కల్యాణా నందభారతీచరణులను శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీపీఠంబునఁ బట్టాభి షిక్తుల నొనరించి, చతుర్వర్ణచక్ర మహోదయకరం బగు శ్రీవిద్యా రణ్యయతీంద్ర ప్రతిష్ఠిత శ్రీచక్రరాజము నసంగి, ధర్మరాజ్యపరిపాల నాధికారుల నొనర్చిరి. అంత నా మహానుభావుండును — ౪౬

క. విద్యాశీతాంశుచరణ
విద్యాశంకరులఁ బూజ్య విద్యాగమ్యుఁ
హృద్యస్థితి మది నిడుకొని,
ప్రోద్యన్మహిమఁ గహింసు భువనస్తుతుఁడై. ౪౭

స. ప్రస్థానత్రయభాష్యకారాంతి శతుర్వ్యాఖ్యానంబులుం జేసి, శి ష్య స్థానీయులు వ్యాఖ్యాలఁ సలుపఁగా సాసన్ధ్యముం బూర్వ బీ కాస్థానంబు కుబుద్ధిదుర్నిషయమై. యుత్తరాద్ధమంబుఁ గ్రీ డాస్థానం బగు బాల్యం బండితేతరహర్యశేషం కర్తాంతముఁ. ౪౮

క. సరమేశ్వరి నొకచోఁ శం
కరు నొకటఁ బ్రతిష్ఠసేసె గర్భస్థుఁడనుఁ;
మఱి బహుశైవతమూర్తులఁ
బరినిష్ఠించెను సమస్తభారతభూమిఁ. ౪౯

స. శ్రీ కల్యాణానంద భారతీ జగద్గురుచరణులు వైదికధర్మ సంరక్షణా ర్థంబు నిబంధించిన గ్రంథజాతంబు శతాధికంబ యొప్పు. అందు,

నీరాణభాషయందు — కల్యాణక్రీకల, శ్రీ లలితా రహస్యనామ స్తోత్ర శ్రుతి సీమంతంబునకు వైదికగ్రాహ్యాక మహాభాష్యంబై తన రాను; బ్రహ్మకల, యుపాసనాసర్వస్వ మూర్తంబై యెసంగు; పూర్ణిమాసాంస, పూర్ణస్వసూపదర్శనంబై భాసిల్లు; సంజీవని, ఆపస్టంబీయ దర్శపౌర్ణమాసవ్యాఖ్యా సముజ్జీవకంబై శోభిల్లు; సంధ్యాకళ, సంధ్యావందన సూత్ర భాష్య ప్రభాస్వకంబు; తంత్ర జ్యోత్స్న, సర్వతంత్రైకదీపంబై వెలుంగు; బ్రహ్మసూత్రసంజీవని, మహావ్యాఖ్యానిష మూర్తిత ప్రాయంబగు బ్రహ్మసూత్రంబునకు సంజీవ నామధేయమై యొప్పు; కల్యాణసంహిత, సర్వదివ్యజనవాన్యాధ్యేతవ్య కృష్ణయజుశ్శాస్త్రంబునందు భాగ విహితంబై యుల్లసిల్లు; కల్యాణస్మృతి, ప్రాయశ్చిత్తసంస్కారయము, శ్రీయాగసూత్రము, సర్వదేవతాప్రతిష్ఠా విధి, ప్రేయాయయుటీక్షా విధి, మహాసుదర్శనాగ్నిత్రయము, సన్యాస దీక్షా విధి, ముప్పదునవి తత్ప్రధ్యేయము విధాయక ప్రమాణాగ్రంథం బులు. అట్లు ప్రారంభంబున, — కల్యాణసుధ, హారీతకవిమానాంసా భాష్యంబున కపుర్వవివరణమూహంబు; గీతాస్మృతితరంగిణి, భగవద్గీతా తాత్పర్యవివరణంబు; వేదాంతమీమాంసాశాస్త్ర హృదయము, బ్రహ్మ సూత్రార్థనిరంబును నై విలసిల్లు. ఇవ్విధంబు నాక, శ్రీవారు లోక సంగ్రహార్థంబు రచించిన శ్రౌతస్మార్త ధర్మంబులు, ఉపనిషదాదిశేష ములు, వేదవేదాంత రహస్యంబులు వివరించు గ్రంథ కాతం బసంఖ్యంబై యలరారు. ఏగమహాంగల పురాణాశేష స్మరణంబు దుగితో మహాభాను ఉంటతుమానులు వాక్యంబు కులగోత్రహీనుడగు కౌలిక సుతులక్ష్మ చిన్నగుంచుటాక, చుట్టి నిరసించి, శ్రీవిద్యాశంకర భగవత్పాదులజన్మ నిరణము లయిన నాచార్యవిజయసుధుల నామపుర్వ కంబుగా దజ్జన్మకథా స్మరణ విస్మరణంబులు నిరకగజయంతాద్యధిక మహోత్సవంబులు సకలశిష్టజన పరిగృహీతమ్ములు చుట్టి సుఖాసీనం డెచ్చి, యుత్కృష్ట కవిష్టాతల పురాణాశేష గోత్రాస్వనామని కీర్త నమ్ము కవిజనవాహన మన్నని, సంక్షిప్తగూపమున సంస్మరించు.

తే. మున్ను తంజాపురీరాజభూమియందు,
బ్రాహ్మణాగ్రహారంబు వెలంగమాను
వెలయు; నందు నిత్యాగ్నులు వేదవిదులు
రాజిలిరి పదుమూఁడు గోత్రములవారు. 8౧

క. ఆ రాజ్యపతియధర్మం
బోరువ కొకనాఁడు వార లొక్కుమ్మడిగా
నా రాజ్యము వీడి బయలు
దేరిరి కాశికిని బోవఁ దివికినమతిగో. 8౨

క. తమతమ చుగ్గులు మాత్రమె
తమ సర్వస్వంబు గాఁగఁ దరలి సడచు వా
రమలం బగు గోదావరి
సముపాంతస్థలము విడిసి సాగిరి దారిన్. 8౩

క. వారల కథ విని పెద్దా
పూ రేలెడు రాజు, వేఁడి, పోనీఁకుక, పే
గూ రగ్రహార మిచ్చి స
గౌరవముగ నిల్పె వారిఁ గడుఁ బ్రీతి నటన్. 8౪

వ. తదాదిగాఁ దద్వంశంబులవా రాంధ్రసంస్కృతాది పుణ్యవిశేషంబులఁ బరివృద్ధులై పేరూరిద్రావిడులను నామంబునఁ బ్రసిద్ధులై, చుబ్బలై, యూజకులై, వేదవేదాంగవిదులై, వెలయుచుందురు. అట్లు బంధు భూమికి వలస వచ్చిన కుటుంబములు పెక్కులు గలవు. 8౫

తే. వారిలోఁ బెదవజ్ఝలు భార్గవుఁడును
శ్వేతహవ్య సావేతస ప్రఖ్యులైన
గోత్రఋషుల వాసూలస గోత్రుఁ డొప్పె
ననినిటం బెద్ద యగ్రహారాగ్రణి చుమ్ము. 8౬

వ. ఆ పెదవజ్ఝలుకు వేదాధ్యయనపరు లగు నేవురు పుత్త్రు లుదయించిరి. అందు జ్యేష్ఠపుత్త్ర వంశములోనివాఁ డగు గంటి లక్ష్మణ

శాస్త్రి, మహాపండితుఁ డగుట విజయనగర భూపాలుం డాతనికిఁ దన యాస్థాన పండితపదవి నొసంగి, గోప్తసీ సాగర సంగమ ప్రదేశంబునఁ గల సంగమనలను యను గ్రామము నెలవు గావించి, సమగ్రంబు లగు వసతుల నర్పించె. హరి వంశక్రమంబున వీరేశ్వరశాస్త్రి యుదయించి, భీమునిపట్టణంబున గృహంబులు నిర్మించె. ఆతని పుత్త్రుండు లక్ష్మణశాస్త్రి మహాపండితుఁ డయ్యెను. ఆతనికి బ్రహ్మాముఖంబులం బోని నలువురు సుతు లుదయించిరి. అందు రెండవవాఁడగు వీరేశ్వరశాస్త్రి నేథావియై యొప్పుచుఁ, బరమసాధ్వి యగు జోగమ్మను బరిణయం బొందె. ఆ పవిత్రదంపతులకు కామేశ్వర దేవతాప్రసాదంబున నిరువురు పుత్త్రులు పుట్టిరి. అందు — ౫౭

క. సురవైద్యుఁ డనతరించిన
సరణిం బెదకామఁ డఖిల సంస్తుతుఁ డయ్యెఁ;
సురగురుఁ డన షడ్భాషలు
కఱచిన చినకామఁ డొప్పుఁ గడుఁ బ్రాయంబై. ౫౮

ఉ. మఱియు నా పేరూరిద్రావిడవంశంబులందు నేకతాళ్లపాకసంబు నివాసంబుగాఁ గలిగి, ౫౯

క. తాతావంశము వేదస
నాతను; మం దొప్పు సూర్యనారాయణ వి
ఖ్యాతానధాని; సోదెమ
నాతండు గ్రహించి మించె నాత్రేయసుఁడై. ౬౦

క. తాతా సుబ్బరాయం
డాతనికి ద్వితీయపుత్త్రుఁ డై వెలసెఁ; బుధుం
డాతండు విజయనగర
స్థిత మహరాజగురుఁడు విద్వద్వరుఁడుఁ. ౬౧

క. తాతా సుబ్బరాయని
కై తోఁబుట్టువుగఁ భార్వతమ్మ యెసఁగె నా

నాకిక్ ప్రగహించె గుణ వి
ఖ్యాతుఁడు సహిగాఁగఁ జిన్న కామేశుఁ డొగిక్. ౬౧

తే. పార్వతీదేవి నిండుగర్భంబు దాల్చి
యరుణగర్భయై ప్రాచీదిగంగనవలె
సూర్యనారాయణానధాన్యమ్మునింట
నేకతాళాగ్రహరమం దెలమి నుండ, ౬౩

క. వేదపదక్రమ పాఠని
నాదంబులు వినుచు సూర్యనారాయణుఁ డా
వేదముఖుం డుదయించును
నాదోహ్రతుఁడుగ నంచు నందించు మదిక్. ౬౪

తే. చిత్రభానువైశాఖ పవిత్ర శుద్ధ
పక్షమున నష్టమిక్ జయవాసరమున
మిథున లగ్నంబునం బుష్యమీప్రయుక్త,
తారఁ బార్వతి కనెఁ బుత్త్రు సూరిమిత్రు. ౬౬

క. కేశుఁడు మేశుం డీశుం
డీశబ్దంబున వెలయుదు రేకపదంబై,
యీశబ్దము కామేశం
బా శిశువున కమరె సార్థకాహ్వయము మహిచుమక్. ౬౭

క. కౌమారము యౌవనమును
గామేశుఁడు మాతులునకుఁ గడుఁ బ్రియుఁ డగుచుమక్
బా మని తాతాసుధికుడ,
నేమంబునఁ జదువు లెల్ల నేర్చుచుఁ గడపెక్. ౬౮

శా. తాతా రాయుఁడుశాస్త్రి విగ్యాకణశాస్త్రప్రాజ్యసాప్రాజ్యుఁడై
నేతుశ్రీహిమశైలమధ్యమునఁ వాసిం గాంచె నాచార్యతా
ఖ్యాతిం బ్రాప్తసమస్తవిద్యల ననన్యాత్మిప్రభాభుక్యుఁడై
యీతం డొండె మహామహోపపద భుక్యంబౌ నుపాధ్యాయతక్.

గా. తాతా రాయుఁడుశాస్త్రి గీ మఖిలవిద్యాపీఠమై మండన
స్థితాస్థానము వోలె వెల్ల నచట విద్వాంసులుఁ శాత్ర వి
ఖ్యాతిన్ వ్యాకరణంబు న్యాయమును వేదాంతంబు మీమాంసయున్
శ్రౌతస్మార్తవిధానపాళి సరహస్యం బభ్యసిం ప్రేమ్మునన్. ౬౯

ఏ. పతంజలము మహాభాష్యంబు నొక్కఁడ
జైమినీయ మొక్క చక్కఁ బనును,
గౌతమీయన్యాయకీర్తి నొంటఁ గణాద
వైశేషికము నొక్క ప్రక్కఁ జేటి,
సప్రయోగమ్ముగా శ్రౌతసూత్రము నొక్క
చాయను విను స్మృతిజాత మొకటి,
భాష్యయుక్తంబుగా బ్రహ్మసూత్రంబులు
నుపనిషత్తులు గీత లొకట నెఱుఁగుఁ,
బ్రాతిశాఖ్యాలు కొకవేళ శ్రవణ మొన్గ,
శాస్త్రసాహిత్యగోష్ఠులు సలుపు నొకటి,
నా మహాసుహృద్గోపాధ్యాయుఁ డైన సు
రాచు కంటఁ గానేశుండు ప్రకట సిరి. ౭౦

ఆ. ఆలించుం గడు శ్రద్ధ వేదములు శాస్త్రాలిం బరగ్భాష్యమై,
పాలించుఁ శ్రుతిసిద్ధ సత్యవిధులఁ బ్రాల్మాకే, ఁ, దో
నేళ్ళ దానఁ దవుల్పఁడుం, దగులుఁ వేదాంత వాక్యంబులఁ,
బాలప్రాయమునంద వాని కవి విస్పష్టంబులై యుండుఁ బ్రీతిఁ. ౭౧

క. ఎలబ్రాయంబున నతనిం
దలిదండ్రులు మతి గృహస్థ ధర్మ్మునిఁ జేయఁ
లలిఁ బట్టించిరి కే లొక
యెలనాగఁ వేదవిదులయింటి దగు సతిఁ. ౭౨

తే. పరిణయమహోత్సవం బట్లు పరిఢవిల్లు
బట్లు నైదవనాఁడ యా వరునితల్లి

పార్వతీదేవి దేహంబు వదలి చనియె,
వచ్చి యాకస్మికమ్ముగా వ్యాధి యొండు. 23

ఉ. దీక్షితుఁడై వివాహవిధిఁ దీర్పఁగ నొప్పిన రూపుఁ జూడ నా
దీక్ష కుపక్రమించె వినతిం బచరింపుచు నార్ధ్వదైహికం
బక్షయలోక మీ జనని, కాతనిఁ జూచిన నేస్తు లెల్లరున్
వీక్షణపంక్తి నశ్రువులు నిండఁగఁ గొఱీచి రేకధారగా. 24

క. కామేశునినెమ్మది నది
నీమంబున భవవిరక్తి నిష్ఠం బెంపన్,
గామినిఁ జూడఁడు లోలతఁ,
గామినులును శుకునినట్ల కాంచెద రతనిన్. 25

తే. దక్షిణాచారమార్గ మాంధ్రమున నొక్క-
రాణిచయనుల సంప్రదాయాన నెనఁగు
నని వినుట నమ్మహామహునెనరు వడసి
పొందె మంత్రోపదేశ మమందవృత్తి. 26

మ. ఒకనాఁ డాతని కద్భుతంబుగ శ్రవోయోగంబునన్ మి
నకలంకంబును రోదసీకుహరపర్యాప్తంబు జ్ఞానైకగ
పక మానందమయం బఖండమును విశ్వస్ఫూర్తిబీజం బగు
నొక నాదం; బది తన్నుఁ బిల్చు ప్రణవదోంకారంబుగా నెంచుచున్. 27

మ. ఎద నేదో మధురార్ద్రతాపశిఖ బాధింపంగ రాసాగుచున్
మది యెప్పాటను శాంతి నొందమి నకస్మాజ్ఞాతమై మోహ మీ
య్యాదియే దీనికి నౌషధం బనుచు బోధానందయోనీంద్రుఁడున్
వెదుకంగాఁ జని యెట్టకేని దరిసించెన్వారి నమ్మాపురిన్. 28

వ. అచ్చట బొలకామేశ్వరశర్మ పండిత పరిషదనుజ్ఞతోఁ బ్రసంగ ప్రసం
శుద్ధచతుర్దశీ గురువాసరమ్మున యథాశాస్త్రీయమ్ముగాఁ దుకీ గు
శ్రమ స్వీకారం బొనర్చి, జగద్గురు శ్రీ బోధానందభారతీ యతీంద్రుల
యనుగ్రహంబున మహోపదేశంబు నొంది కల్యాణానందభారతి యను

సప్తత్రింశమంబున ద్వితీయ జన్మంబు నొంది, పిమ్మట రుద్రకోద్గారి సంకర్షణ పూర్ణిమా భానువాసరమ్మున జగద్గురుపదవి నభిషిక్తులైరి.

వ్యాఖ్యాన సింహాసన వర్ణనము

క. ప్రాహ్మీవర్చస్సూక్ష్మార్థి నరలుమూర్తిం గన
నగ్నిదేవుం డీతం డనఁగఁ దోఁచుఁ,
గాంతిపుంజం బైన కాయంబు గాంచిన
బాలసూర్యప్రౌఢిఁ బరిఢవించుఁ,
బటుసహస్రవేన్నెలల్ గురియు మోమును జూడఁ
బూర్ణచంద్రుండను బుద్ధి వొడము,
బహుముఖప్రస్ఫుర త్ప్రవచనంబులఁ గాంచ
భారతీశుం డను భావ మొదవుఁ,
బ్రబలధర్మేతరములఁ గోపంబు చూడ
సితఁడు భార్గవరాముఁ డన్వించుఁ బ్రజకు,
బరమ కల్యాణమతి పూజ్య పాదగురులు
పరమహంస పరివ్రాజ్యాధిపదము దాల్పఁ. 70

గ. శ్రీమ త్పరమహంస పరివ్రాజకాచార్యవర్య పదవాక్యప్రమాణ పారావారీణ యమ నియమ ముసన ప్రాణాయామ ప్రత్యాహార ధారణా ధ్యాన సమాధ్యష్టాంగ యోగనిష్ఠా గరిష్ఠ తపశ్చక్రవర్తిన ద్యవిచ్ఛిన్న గురుపరంపరాప్రాప్త సాంప్రదాయిక షడ్దర్శనాచార్య వ్యాఖ్యాన సింహాసనాధీశ్వర సకలవేదార్థ ప్రకాశక సాంఖ్య త్రయీ ప్రతిపాదక సకల నిగమాగమ సార హృదయ వైదికమార్గ ప్రవర్తక సర్వతంత్ర స్వతంత్ర విద్యానగరాది మహారాజధానీ కర్ణాటక సింహాసన ప్రతిష్ఠాపనాచార్య తుంగభద్రాతీరవాస ఋష్యశృంగ గిరి పురవరాధీశ్వర శ్రీ విరూపాక్షదీశ్వర శ్రీమ దాచార్యాన్వయ పవిత్ర శ్రీమ ద్రాజాధిరాజ మహారాజ గురు భూమండలాచార్య సన్మార్గ సకలబిరుదావలీ విరాజమాన శ్రీవిద్యాశంకర పదమూలేశ ప్రకాశేత శృంగగిరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠాధీశ్వర భారతీ సంప్రదాయ

సార్వభౌమ జగద్గురు శ్రీ బోధానందభారతీ మాంతాచార్య మహా
స్వామి కరకమలసంజాత జగద్గురు శ్రీ కల్యాణానందభారతీ పూర్ణాచా
చార్య మహాస్వామి చరణులు, వ్యాఖ్యాన సింహాసనాధిష్ఠితులు
యైనట్టిచో,

. బాలార్క ప్రతిమాన తేజుఁడు శ్రుతిప్రఖ్యాత దివ్యాకృతీ
లా లోలాత్మముఖుండు నిత్యరసనా లాస్య స్మితద్యారతీ
కేలీ మంగళ విగ్రహుం డతఁడు పంకేజాత గర్భుండు వా
ణై లోకంబు సమున్నరింప దిగి కొ ల్వైనట్లు భాసిల్లెడిన్.

చ. సనకసనందనాది మునిచంద్రులు వీకు, నసిష్ఠు డీతఁడీ
మునిమణి నారదుం డనుచుఁ బూజ్యతఁ బొల్చుచుఁ దత్సుతం డవో
ధనులు తురీయధర్మ్ములు సతంబు గురూత్తము లొల్చుచుండు వా
ఘనుకరకంజజాత శుభగాత్రులు మానసమాత్ర సంభవుల్.

మ. ఎదలం బేర్చినభక్తి కొంతకధృతిన్ హెచ్చింప శ్రీకాంక్షలున్
వదలంబోవక యూర్ధ్వలోకమున నెలుఁగు దివ్యజ్యోతి నభ్రాంతమున్
బదిలంబుం బొడసించి కాంచుచును విశ్వవ్యాప్తి జన్మక్షీణ వ
త్పద మేవేళ నుపాశ్రయింతు త్రిపురాతాత్పర్యయోగేశ్వరుల్.

సీ. లక్ష్మీధరుండును రాముం డొకండును
వివిధుం డొకండు శ్రీవిద్యనాథుకుఁడు
వేద మొక్కండును విరజుం డొకండును
సత్యుం డొకండును నిత్యుఁ డొకఁడు
నొకఁడు వివస్వంతు నొకఁడు విజ్ఞానియు
విజయుం డొకండును విమలుఁ డొకఁడు
పూర్ణుండు బ్రహ్మాంబు బోధుండు సములుండు
సచలుండు జయుఁడు నారాయణుండు
సర్వజ్ఞుఁడు గురుమూర్తుఁడు శివుండు శంకరుండు
పరుఁడును సుశీలుఁడును మోగివరులు సతము
గొలుచుచుండు రానందనాథులు తదీయ
శిష్యులై పాదుకాంతేవాసులు భక్తి.

తే. మతీయు మహిమాఢ్యు లున్నారు మహితచరితులు
యోగివర్యులు కల్యాణ యోజితాత్మ
సాధుకాంత దీక్షాచార్యపదులు పంక్తి
పావనులు లోకపావన భవ్యతనులు. ౮౬

సీ. క్రమ జటా ఘనల సాంగముగ శ్రావ్యంబుగా
నర్చించు సూర్యనారాయణుండు,
వేదాంతగోష్ఠి వినోదంబు నచరించు
సుధి చుల్ల లింగన సోమయాజి,
చర్చించు ద్వైనజ్ఞ సార్వభౌముండు దివ్య
గమనముల్ వేంకట రమణశాస్త్రి,
పాణిని వరరుచి పాతంజలప్రౌఢి
కలచుఁ జేయ్చును నీలకంఠసూరి,
సరస సాహిత్య సంపద సంతరించు
శ్రీచుశశ్శాలి మాధవరాచుశర్మ,
శ్రీ జగద్గురు కల్యాణ రాజ పూజ్య
చుతుల యాస్థాన పుణ్య సభాంతరముల. ౮౭

సీ. పదుమల సాహితీగమితి సభాపతి
సత్కవీంద్రుండు శివశంకరుండు,
కవికుటీరావాసి కావ్యమర్మజ్ఞుండు
ప్రౌఢ కావ్యుడు పీరరాఘవుండు,
కవితానతంసుండు గట్టి నృసింహుండు
కామసంజీవన కావ్య కర్త,
జ్ఞాననాసిక్య నిర్మాణదక్షుండు సూక్ష్మ
బుద్ధి శ్రీరామ సద్బ్రహ్మయుండు,
కవి నిధేయుండు గురుకటాక్షప్రసార
సార వ్యాదయూబ్బు డీ నోరి నారసింహుఁ,
డా మహాస్థాన మెవ్వేళ నాశ్రయించి
కవిత వెలయింతు రిష్ట సత్కవులఁ గూడి. ౮౮

సీ. జ్యేష్ఠుండు శిష్యుల శ్రేష్ఠుండు యోగుల
లక్ష్మీకుండు లక్ష్మీనారాయణుండు,
అపరిగ్రహీత సర్వాగమవిదుఁడు వి
రజుఁడు చిద్భక్తి శ్రీరామమూర్తి,
ఘనవేదపాఠి వేంకట సోమపీథియుఁ,
గ్రమపాఠి విమలసూరావధాని,
శుక్లయజుర్వేద సూరి యాచార్యుండు
పురుషోత్తమవధాని పూర్ణయోగి,

పరమ సత్యధర్ముండు సాంబశివశాస్త్రి,
యమల పూర్ణాత్ముఁ డాదినారాయణుండు,
సుబ్బరాయుండు సౌశీల్య శుద్ధబుద్ధి,
కొలిచియుందురు కల్యాణగురుల సతము.

వ. ఇట్లు ధర్మసంపన్నంబగు మహామహిమనొప్పారు నప్రాజ్ఞసాదు...

ఉ. నాల్గుచ్చు నొకవేళఁ బ్రష్ఠానములు నూఁడు
భాష్యతదాన్వ్యభాష్యప్రసంధయుక్తి,
నిరించు నొకవేళ వేదవాక్యార్థముల్
కల్పోక్త మాధవోక్త క్రమముఁగా,
బల్కించు నొకవేళ శ్రేష్ఠప్రయోగ ర
హస్యంబు లితరాధ్యస్థులకో,
...మముంచు నొకవేళ నిగమాగమాచార

...స్థాక్రమము ధర్మనిష్ఠఁ దగుచు,
స్థిరచరంబులో నమనమూర్తిప్రతిష్ఠ
లొనర్చు హేల నొసఁగు నొక్కొక్కవేళ,
భువనగురుఁడు శ్రీ కల్యాణ పూజ్య పాద
పరమహంసుఁడు భారతీమంత్రినిధుఁడు.

. ప్రవ్యాప్తధ్వాంత ప్రచండభాస్కర పదప్రభ్యాతి దీపింప, న
ప్రవ్యక్తద్వేషులు పుర్వీవాదరణయాత్రల్ సల్పు వారింపఁ జే,

భీతిం బాఱిన నాదవానివఱకుఁ వెన్నాడి భంగింపఁడే
యా తీర్థాఖ్యు సుదర్శనాయుధ ధరుం డాచార్యుఁ డుద్దండుఁడై. ౯౭

కృ తి న మ ర్ప ణ ము

౧. అట్లు బ్రహ్మోక్తితత సిజ కీర్తిచంద్రాతపద్యుతి చుగు ప్ర కల్యాణానంద
భారతీ చుతీంద్రు లొక్క శుభవాసరంబున వ్యాఖ్యానసింహాసనం
బునం గొలుపుఁడి తత్పద శ్రీ రాజీన నిరంతర ధ్యానాయత్త చిత్తుండ
గు నన్ను రావించి నిజ శ్రీపాదపీఠాంతికమునఁ గూర్చుండ నియ
మించి సమ్ముఖంబున బహుళమంత్రమంగళంబుగా శ్రీకలశంబునం
బంచపల్లవాలంకృతంబును సనరార్చి సంపన్నంబును దివ్యౌషధివాసన
శ్రీ వాసన నివ్రి వాసపూతంబును బ్రతిష్ఠించి శ్రీపాదసన్నిధా
నాదేయుఁగాఁజేయుఁడ నగు నాకు — ౯౫

౨. శ్రీవిమలంబు సదాశివ
పావనమంత్ర రహస్యంబు పరమహామనుఁ డా
భావజ్ఞ పట్టమును గురు
జీవులు కట్టిరి లలాటచోమునఁ గృపతో. ౯౬

౩. శాంతాప్రక్రియ నంత సద్గ్వాజవరుల్ సామ్రాజ్యమంత్రంబులం
తంతం గోడుగ నుచ్చరింపఁగ ప్రతిష్ఠిన్నిష్ఠంబుగా శ్రీగురుల్
పాంతం బొప్పఁగ స్వీయపాణికలన మూర్ధాభిషేకం బని
భ్రాంతశ్రీకరి నా కొసర్చిరి సభక్తి స్వస్తిప్రయోగుల్ పొంగఁగన్. ౯౭

౪. ఆ శుభవారిపూత సకలాంగుఁడనై యొకయంట రాక యా
కాశమునీ పవిత్ర జల కర్ణను జటాకలితాంగునిఁ భవా
నిశుని సన్నిధిన్ నిలిచి యేనును స్థాణుఁడు వోలె నుండ శ్రీ
గురులనన్నవారు పనిపంచిరి సద్గుణ లిచ్చి లాలనన్. ౯౮

౫. మున్నే యుగాంతరండు మద్దత్త పూర్ణదీక్ష
నమల పరమంత్ర సామ్రాజ్య మధివసించె;
నుకీయు నేఁ డిందుఁ బరిషత్సమక్షమందుఁ
జేసితిఁ గవిసామ్రాజ్యాభిషేచనంబు. ౯౯

తే. మేము వైయాకరణసార్వభౌమబిరుద
సహితుఁగాఁ బాత రాచుఁడుశాస్త్రి దొలుత,
మరల వైవజ్ఞసార్వభౌమపదమహితుఁ
జలిపితిమి వేంకటరమణశాస్త్రి నిట్ల. ౯౭

తే. ఇట్టి డగుఁ బాత్రుఁడు కవిసమ్రాట్టు నాఁగ
మా యొనర్చెడినామముల్ మాన్యము లగు,
నవి యెసఁగుఁ ద్రిలోకి నన్వర్థసంజ్ఞ,
నిదియు నీసభ యంగీకరించుఁగాక. ౯౮

ఉ. పేరుగలాఁడు సత్కవులు పేర్చెడి సర్వసభాంతరంబులం
దీరు సభాపతిత్వపద సిద్ధితుఁ డీ శివశంకరుం డిదే
తీరున యాభిషేచనకదీక్షఁ గనుంగొనెఁ గాన నాతఁ డీ
నోరి నృసింహశాస్త్రి శుభనూతననామము చాటి చెప్పెడిన్. ౧౦౦

సీ. అని యానతిచ్చిన, సభాపతి శివశంకరుండు శ్రీ జగద్గురువుల యాజ్ఞ
శంబు సభశోడం దసకును బరమసమ్మతంబుగా లేచి, నోరి నరసింహ
శాస్త్రి కవిసమ్రాట్పట్టి ముమ్మారు సభామధ్యంబున సుద్ఘోషింప,

ఆ. కరుణాపాంగవిలోకనామృతముతోఁ గల్యంబుగా నంత శ్రీ
గురువర్యుల్ సకలాంగసేచనము నాకుం జేయుమం నాపయిం
బరమా శాటి యొకండు కప్పి, "కవిసమ్రాట్పట్టనామ్నా చిరం
పరివర్ధస్వ" యటంచు శీర్షముపయిన్ స్వర్ణాక్షతల్ వైచినన్. ౧౦౧

తే. మొరసె భూసురాశీర్వాదముఖరరవము
మ్రోలనెనసి కవిమిత్ర సంఘోషరవము,
సభ సముత్పన్నమై జయజయరవంబు
ప్రతిరవ మ్మ్రానె దశదిశావరణములను. ౧౦౨

ఉ. ఆ పరిషత్సమక్షమున నంత జగద్గురుపూజ్యపాద సు
శ్రీపదపంకజార్పణము సేయుచు భక్తిని కంత మెత్తి యీ
శ్రీపరదేవి భాగవత సిద్ధపురాణము వించితిన్ శిరం
బూవ సదస్య వాక్పసు మపూర్జితజన్మము సార్థకంబుగా. ౧౦౩

వ. మఱియును శ్రీసదనంబున శ్రీగురుదేవప్రతిష్ఠిత శ్రీమహాకామేశ్వ
ర్యంబా రాజరాజేశ్వరీ ప్రతాపభారతీ పరాభట్టారికా పరదేవ్యాయతన
ముఖమంటపంబున నఖిల చాతుర్వర్ణ్య శిష్యబృందంబులుఁ జూడఁ
శ్రీ సదాశివానందభారతీ యతీంద్రుల శృంగేరీ శ్రీవిరూపాక్ష శ్రీ
పీఠాధీశ్వరపదవి నధిష్ఠింపఁజేయు నుద్యుక్తులై వారలకుఁ బరమహంస
సామ్రాజ్యాభిషేచనంబు నిర్వర్తింపఁబోవు సమయంబున, వ్యయ
సంవత్స రాశ్వయుజ పూర్ణిమా గురువాసరమ్మున మిథునలగ్నమ్మున
నన్ను శ్రీగురుదేవులు మరల రావించి, యందుఁ గొలువున్న శ్రీ
రాజరాజేశ్వరీ పరదేవతా సమక్షంబున సుధీ జగద్గురువుల సన్ని
ధానంబున శ్రీ సచ్చానందయతీంద్రులును బరివేష్టిత సకల కవి విద్వ
ద్యోగివరేణ్యులును నాలింప సుస్నిగ్ధ శ్రీదేవీభాగవతకథార్థంబు
కొంత వినిపింపం బంచిన, నట్లొనర్చి కృతార్థుఁడనై వందనం బాచ
రించిన నాకుఁ దత్సభాముఖంబున నాశీరక్షతప్రక్షేపణ పురస్సరంబుగఁ
గవిసమ్రాట్పట్ట శ్రీముఖపత్రంబు ప్రసాదించి యనుగ్రహించిరి.
తదాదియు నేనును, ౧౦౫

ఉ. ఆ పరదేవికోమలకటాక్షము పాఱిన దీవిధంబుగా
నాపయి, దానియిచ్చకు గుణం బది యేటికి లెస్స, గాని నే
నీపయి నెట్లు లీసరణినే సిరిచూడ్కిఁ బవిత్రభూమినై
యోపుదునో చరింప, నని, యుండు నితాంతతదాత్మబుద్ధినై. ౧౦౬

ఉ. కోరను దీనికై ధనము, కోరను సద్యశమైనఁగాని, నే
గోరను గౌరవాంకములు, కోరను సత్పదజన్మభాగ్యముల్,
కోరను జన్మమోక్షణము, కోరను లోకకు సుస్థిరంబులై
శ్రీరమణీయపాద సరసీరుహముల్ విలసిల్లుటక్ మదిక్. ౧౦౭

కృతికర్తృ వంశ వర్ణనము

ప. హరితాంబరీష యూవనాశ్వ త్రయ్యారుణం బగు హరితగోత్రంబున
నావస్తంబసూత్రులు యజుశ్శాఖాధ్యాయులును వైదికనిష్ఠాభాసు

రులు నగు భూసురులం దంధ్రదేశంబునఁ బొలుపొందు వెలనాటి
సమాజమందు, ౧౦౬

తే. శ్రీగిరీంద్రంబు మొదలు వార్ధియునుదాఁక
వృషభశైలాది సింహాద్రివిస్తృతమహి
మజ్వలై కవులై పండితాగ్ర్యు లగుచు
నోరు గలవారు సిరి మీఱు నోరివారు. ౧౦౮

వ. అందు, ౧౦౯

తే. వేదనాదంబుఁ బోడ నభిన్నవృత్తి
శ్రౌత్యసంగీతనాదంబు సఁతలించు
సతఁడు బ్రాహ్మణోత్తమునందు వెలసి
మాన్యుఁడై పేరు గనె హనూమద్భక్తుండు. ౧౧౦

క. అతనికి వేంకమ సాధ్వికి
సుతుఁడై గోపాలకృష్ణసూరి వెలసె స
న్నుతుఁడై యమోఘువా క్కృ
తిత్రప్రథ మంత్రమర్మవిదుఁ డని బుధులన్. ౧౧౧

వ. ఆ గోపాలకృష్ణసూరికి శంభమసోమయాజి దిక్కరు పుత్రికలును, నలువురు పుత్రులును గల్గిరి. అప్పుత్రులలోఁ జ్యేష్ఠుం డగు నారాయణాధ్వరయాజుండు వంశకరులగు పుత్రులం గాంచె. ద్వితీయుం డగు రాజేశ్వరయాజుండు కవియై బహుకావ్యంబులు సంతరించి యశోమాత్రపుత్రుండై వెలయించె. మూఁడవకుమారుం డగు సూనూమద్భక్తుండు మహోత్సవాదుండు వేద విద్యాసనాథం బగు కౌండిన్యగోత్రంబున నేలిపెంశంబున నుండి, క్రమాంతస్వాధ్యాయపరుండును సగ్నిహోత్రానదీక్షితుండును పరమ వైదికధర్మనిష్ఠా భాసురుండును నగు నాగలింగదీక్షితుల ద్వితీయ పుత్రిని మహాలక్ష్మిని వివాహ మాడి, నలువురు పుత్రుల నొక్క పుత్రికను గాంచె. గోపాలకృష్ణుని కనిష్ఠపుత్త్రుండగు గురులింగశాస్త్రి చెన్న నగరంబునఁ బండితపదవీ సుప్రతిష్ఠితుండై, ౧౧౨

ఉ. భారతం బాదిగా బహుపురాణాబులు
రచియించెఁ దెలుఁగున వచన శైలి,
ధర్మశాస్త్రాళికిఁ దత్సూక్ష్మవి స్తర
వ్యాఖ్యానములు కూర్చె నాంధ్రభాష,
జైమినీయాదిక జ్యోతిష్ప్రగంథార్థ
కలన నిరూపించెఁ దెలుఁగువాణి,
గీతారహస్యార్థ బోధప్రకాశాది
వేదాంతకోశముల్ వెలయఁ జేసె,

వేయు నేటికి విజ్ఞాన భిక్ష నేఁటి
యాంధ్రజాతికిఁ బెట్టిన దగ్గఁడు కాఁడె,
కాఁబ్టి వేదాంత శూరాది శాస్త్రవిదుఁడు
నోరి గుపలింగబసుఁడు విస్తారయశుఁడు. ౧౧౪

ఉ. అన్న శ్వైశ్యపదుం డగు హనుమదుచ్ఛుండు, ౧౧౫

ఉ. సంస్కృ తాంధ్ర సాహిత్య నవంవదుండు,
శ్రీమహా పాదుకాంత దీక్షా మహితుఁడు,
జనకుఁడు నుదీయ సవిత్రీపుత్రుఁడుండు,
విదిత పండితోకని నా కవిత్వగురుఁడు. ౧౧౬

ఉ. శ్రీమాతయు నుమాకీర్తి
పేమయు నగ్నిహో
ధ్యమయు నగు నాయమ్మ
మహిమలొంది ౧౧౭

ఉ. వారికి రాజయోగులశాస్త్రియు, సీతారామశాస్త్రియు, వేంకట లక్ష్మీ నరసింహశాస్త్రియు, చంద్రశేఖరశాస్త్రియు ననుఁ గలుపుకు పుత్త్రులును, రాజ్యలక్ష్మీ యను పుత్త్రికయుం గలిగిరి. అందుఁ దృతీయ పుత్త్రుండ నగు నేను కౌండిన్యసగోత్రుం డగు నేలి శ్రీరామశర్మ పుత్త్రి మల్లితృసనామ్ని ధర్మపత్నిగాఁ బరిగ్రహించి సకుటుంబంబుగా శ్రీ జగద్గురుకరుణా కటాక్షపాత్రుండనై వర్ధిలుచుండు. ౧౧౮

క. కల్యాణాస్పదచరణా !
కల్యాణైకస్వరూప ! కల్యాణగుణా !
కల్యాణప్రద ! భారతి !
కల్యాణానందనామ ! ఘనయతిసోమా ! ౧౧౯

క. సాక్షా ద్వ్యాసుఁడ వంచును,
సాక్షాత్పరదేవి వంచు, సత్కవి వంచున్,
వీక్షించి, సమర్పించితి,
నక్షయ్యకటాక్ష మిందు నమరింపఁగ దే ! ౧౨౦

క. ప్రజ్ఞాన ఘన కథాద్యుతి
నజ్ఞానధ్వాంత పరమహంసార్పిత మీ
విజ్ఞానయోగి కృష్ణో
పజ్ఞము తనప్రజ్ఞ నిట్లు ప్రతిదీపించున్. ౧౨౧

తే. అవధరింపు, భవత్పాద్య హస్త పంక
జాభిషేచన సామ్రాజ్య శోభితుండు,
దివ్యమగు విద్య విజ్ఞానదీక్షితుండు,
పట్టికాశ్రీకుఁడు కవిసప్తాట్టు, పలుకు. ౧౨౨

శౌనక ప్రశ్న

తే. పుణ్యమై యొప్పు నైమిశారణ్యభూమి
శౌనకాదులు కలిభీతి సంశ్రయించి;
రందుఁ బౌరాణికోత్తముఁ డయిన సూతుఁ
గాంచి శౌనకమూని భాసించె నిట్లు. ౧౨౩

శా. సూతా! ధన్యుఁడ వద్య! శుద్ధులఁ గడున్ శుద్ధుండ వీవే; పరి
జ్ఞాతం బయ్యెఁ బురాణసంహిత సమస్తంబున్ సమర్థంబు నీ
చేతన్ వ్యాసమునీంద్రుకూరిమి; భవచ్చిత్తంబు తాపత్రయా
వీతంబౌతఁ; జిరాయు రున్నతి యశశ్శ్రీకుండవై వెల్లుమా. ౧౨౪

తే. మునుల విశ్రామదేశ మీ పుణ్యవనము
విశ్వసననామకం బయి నెలయు నిందు
గూడిన మునీంద్రసమితికి వేడుకయ్యె
బ్రహ్మసమ్మిత దివ్యపురాణము విన. ౧-౨౫

తే. పాడబోవేత రుచిరాన్న సన్నికర్ష
జిహ్వ కాహ్లాద మేకీభ సిద్ధ మట్లు
బుధిమంతుల వాక్సుధాపూరములను
శ్రోత్ర మానందకందళ చుంబిత మగు. ౧-౨౬

తే. చెవులు లేనట్టి చిలునలే చువశము లయి
యాడును మనోహరధ్వని కనుగుణముగఁ;
జెవులు కల్గియు వా రయ్యో! చెవిటివారె,
విధిహతులు సత్కథావళి వినని నరులు! ౧-౨౭

మ. కలికిఁ భీతిలి యీ పవిత్రతమహా కాంతారమధ్యమ్మునఁ
కలి నర్జ్యం బని చేరి, పాసి కలఁకఁ; గాలంబు వెళ్లింప, ని
చ్చలు శాస్త్రార్థములం బురాణకథలఁ జన్నంబులఁ సత్రదీ
క్షల నా సత్యయుగప్రతీక్ష నిటు వాసం బుంటి మో పుణ్యుఁడా!

క. వేనాంతము సాత్త్విక మగు,
నాదట మీమాంస రాజసాత్మకము నగుఁ,
వాదవితండము న్యాయం,
బాదిం ద్యాజ్యంబు తామసాత్మక మగుటఁ. ౧-౨౯

క. ఏచాఁ శాస్త్రరీతులూ,
యీచాఁ బురాణచయము నగుఁ ద్రిగుణంబై;
వాచంయమీంద్రు లిందుఁ
యీచింతురు శుద్ధసాత్త్వికాఖ్యానంబుఁ. ౧౩౦

ఉ. ఏది స్మరింపఁ గామదుఘ, మేది వినఁ సకలార్థ సిద్ధిదం,
బేది పఠింప ధర్మకర, మేది విచింతన సేయు ముక్తిసం

పాదక మా ముముక్షులకుఁ భవ్యము దివ్యము వేదసమ్మితం
బేది పరాత్పరం, బది వచింపుము భాగవతాఖ్యసంహితన్. ౧౩౯

తే. యజ్ఞశతము లొనర్చి నే మలసినాము;
శాంతి నొందము కేవల స్వర్గవాంఛ;
నమృత మేల పునర్జన్మ మగునయేసి!
జ్ఞాననే వినా మోక్షసిధాన మున్నె! ౧౪౦

క. కావున నే మర్థింతుము
పావనము రహైకఘుటిక పరమరహస్యం
బావలఁ జేర్చెడుతరి శ్రీ
దేవీభాగవతకథను దెలుపఁగ సూతా! ౧౪౧

కథాప్రారంభము

క. ధన్యోస్మి యంచు సూతుఁడు
మున్యాదేశంబు వించు, మూర్ధాంజలిబం
ధన్యాసమ్మునఁ దగి, స
మ్మాన్యము లగు పలుకు లిట్లు మాలిమిఁ బలికెన్. ౧౪౨

క. ఆహా నా సౌభాగ్యము!
మోహాళి విదల్చి ముక్తి మునుకొను దేవీ
మాహాత్మ్యసత్కథావళి
వ్యాహరింపంగ మీర లాజ్ఞాపింపన్. ౧౪౩

తే. వ్యాసబుధి తదుపజ్ఞమా భాగవతము
నం దధిష్ఠాత్రియై పొల్చు నాదిలక్ష్మి,
దీపశిఖవోలె మూఁడు వర్తికలమెలిసి
యేకమై నెల్లు నార్ద్రియై యెడఁద ప్రమిద. ౧౪౪

తే. అఖిలశాస్త్రంబులందు గుహ్యాతిగుహ్య,
ముత్తమాగమములలో ననుత్తమంబు

వేదవిదితంబు శ్రుత్యర్థవిహితపదము
నౌ పురాణంబు ప్రవచింతు ననఘులార! ౧౩౫

క. లలితముఁ దత్పదకంజముఁ
గొలుతున్, మోగులకు ముక్తిఁ గూర్చి, బ్రహ్మా
దులకుఁ సేవ్యం బై, మూ
నులకుఁ ధ్యేయైకపదము, నుతసత్పథమున్. ౧౩౬

ఉ. వేదములందు విద్య యని విశ్రుత మెయ్యది, యాద్యశక్తి యూ
నేది, పరాభిదం బెఱుక యేది, విదిర్పఁగ బంధముల్ క్రమం
బేది, దురాత్మదుర్విషయ మేఁచుది, మూనికి ధ్యానగమ్య మూ
నేది, యదే మదిన్ నిలిచి నృత్యము సేయుత మాయితంబుగా. ౧౩౭

ఉ. చిదచిన్మాపక మూ డగ స్థలములఁ సృష్టించి పాలించుచుం,
దుది సంహారము చేయ ముత్తేఱగులై తోలాడు శక్తిత్రయీ
ఆద నైనన్ రమియించు నొక్కతయె యాత్మానందయై దాని నె
మ్మది ధ్యానించెద విశ్వసూతి నపరా మన్నాథ నాత్మాత్మికన్. ౧౩౮

ఉ. ఈ సమస్తంబు బ్రహ్మ సృజించె నంచుఁ
బ్రథిత మౌను పౌరాణికవచనసరణి;
బ్రహ్మ జనియించె హరినాభిపద్మమందు;
నన, స్వతంత్రుఁ డను వచింప నగునె వానిఁ? ౧౩౯

ఉ. ప్రళయకాలంబునఁ బయోఫిజలములందు
శేషుని సహస్రఫణశయ్యఁ జేర్చి మేను
మఱచి కనుమోడ్చి నిద్రించు మాధవుండు,
నస్వతంత్రుఁడ; భగవంతుఁ డగుట యెట్లు? ౧౪౦

ఉ. అచ్యుతాధార మైన యేకార్ణవమును
బ్రభు వనఁగ రా దవాత్రమై రసము లేమి,
భూత సర్వస్వమున శక్తిభూత మెవఁ డె,
శరణు చొచ్చెద నే దాని సర్వజనని. ౧౪౧

క. అజుఁ డంబుజస్థితుం డయి
నిజజనకుం గాంచి యోగనిద్రావశుఁగా,
భజియించె నెట్టి దేవిని,
భజ రే మన, యట్టి దేవి, భక్తశరణ్యన్. ౧౮౪

క. దానిని మాయన్ సగుణన్
దానినె నిర్గుణను ముక్తిదాత్రిని మదిలో
ధ్యానించి చెప్పఁ దొడఁగితి,
మౌనులు వినుఁడి పురాణమాణిక్యంబున్. ౧౮౫

పు రా ణ ప్ర శం న

వ. అయ్యాదియు శ్రీమద్భాగవతాభిధానంబునఁ బరమపుణ్యంబై, పదు నెనిమిదివేలు శ్లోకములు గలుగ, ద్వాదశస్కంధ సమ్మితం బై, మున్నూట పదునెనిమిది యధ్యాయంబులతో నొప్పు. అందుఁ బ్రథమస్కంధంబున నిరువదియు, ద్వితీయంబునఁ బండ్రెండును, తృతీయంబున ముప్పదియుఁ, జతుర్థంబున నిరువదియైదును, నైదవ స్కంధంబున ముప్పదియైదును, షష్ఠంబున ముప్పదియొక్కటియు, సప్తమంబున నలువదియు, నెనిమిదవ స్కంధంబున నిరువదినాల్గును, నవమంబున నేబదియు, దశమంబునఁ బదుమూఁడును, నేకాదశంబున నిరువదినాల్గును, ద్వాదశస్కంధంబునఁ బదునాలుగధ్యాయంబులును విలసిల్లు. మఱియు, శ్రీదేవీమహాపురాణంబు ప్రతిస్కంధ రసబంధు రంబై, ముముక్షుజన ప్రియంబై, యష్టాదశసాహస్రి సంహిత నాఁ బరగు. ౧౮౬

తే. సర్గ మనఁగను మఱి ప్రతిసర్గ మనఁగ
వంశ వంశానుచరిత మన్వంతరములఁ
బంచలక్షణ యుక్తమై పరగు చుండు
నార్షకృతులు పురాణవిఖ్యాతి నెసఁగు. ౧౮౭

తే. సత్యముగ నిర్గుణము బ్రహ్మ నిత్య మయ్యు
యోగిగణములఁ గృపతో సముద్ధరింప
వికృతియై వ్యాపికాకృతి నెలయును శివ
యుయ్యది చరాచరాధార యగు తురీయ. ౧౪౮

సీ. దాని శక్తులు మూఁడు తిన్నతనువు లూను,
సాదు మహాలక్ష్మి స్వచ్ఛసత్వ,
రాజసాత్మ మహాసరస్వతి యూ, మహా
కాలిక తామసాకార యగును;
ఈ మూఁడు శక్తులు సృష్ట్యర్థమై దేహ
సంగతి నొందుట సర్గ మండ్రు;
స్థితి వినాశ దృష్టియై విని హతి
శంకరజని ప్రతిసర్గ మండ్రు;

వంశ మగుఁ జంద్ర సూర్యాది వంశ్య గణన,
మఖిల మనుకాల గణన మన్వంతర మగు,
వాని వంశానుచరితమూ వంశగణన;
పంచలక్షణ మిదీతి భాగవతము. ౧౪౯

తే. ఇట్లు పల్కిన సూతు నీక్షించి పల్కె-
శౌనకుఁడు మహాసమితికి సమ్మతముగ,
స్మృతిసథమ్మునఁ దమ పూర్వవృత్త మూడ,
మటియు నెఱుఁగఁ బురాణసమస్తమహిమ. ౧౫౦

ఉ. నేము కలిప్రవేశమున నేమరభీతి నజ్ఞ భజింపఁగా
నా మునిపుంజ్యుఁ డొక్క- మహిమాన్వితచక్రము నిచ్చి, చక్రపు
న్నేమి విశీర్ణ మా నెచట నిల్వుఁ, డటఁ కలిబాధ లే దనెఁ,
నైమిశ మయ్యె నేమి యిట నాశము నొందుట బ్రహ్మవాక్య-లఁ.

ఉ. ఏము తదాది నీయెడ మునీంద్రులు సిద్ధులు నాశ్రయించి యు
న్నా మిట నేకచిత్తుల మనామచు మీ రుచిరాశ్రమంబు, సూ

తా! మహనీయచరిత్ర! కడు ధన్యుల మైతిమి నీవు లాకచే;
నామము లేవి తెల్పుము, వినఁ మన సయ్యెఁ బురాణజన్మముఁ .

తే. వితత సుగుణైకపాత్రమై చెలి పవిత్ర
మఖిల జగదంబికానాట్య మటు విచిత్ర,
మఘకదంబంబు హరియించు నర్థకంద,
మది వచింపుము వ్యాసోక్త మంబిక కథ.

వ. అన విని సూతుఁ డి ట్లనియె.

తే. భద్వయము, మద్వయంబును. బ్రత్రయంబు,
వల చతుష్క, మనాపిరూ ల్వలయు నాల్గు,
సాఁది యొక్కటి, లింగాది లగును రెండు,
యుఁ డష్టాదశపురాణము లివి చెనుచు.

వ. అందు, మాత్స్యంబు పదునాలుగు వేలును, మార్కండేయంబు తొమ్మిది వేలును, భవిష్యంబు పదునాలుగువేల డ్డుదువందలును, శ్రీమద్భాగవతంబు పదునెనిమిది వేలును, బ్రాహ్మంబు పదివేలును. బ్రహ్మాండంబు పండ్రెండు వేలును, బ్రహ్మవైవర్తంబు పదునెనిమిది వేలును, వామనంబు పదివేలును, వాయవ్యం బిరువదినాలుగు వేల యాఱునూఱులును, వైష్ణవం బిరువదిమూఁడు వేలును, వారాహం బిరువదినాలుగు వేలును, అగ్నిపురాణంబు పదునాఱు వేలును. నారదం బిరువదియైదు వేలును, పద్మం బేబదియైదు వేలును, లైంగంబు పదునొకండు వేలును, గారుడంబు పందొమ్మిది వేలును, కూర్మంబు పదునేడు వేలును, స్కాందం బెనుబదియొక్క వేలును, శ్లోకంబులు గలిగియుండు. ఘటియు, ననతొక్కమారంబు, నారసింహంబు, నారదీయంబు, శైవంబు, దౌర్వాసంబు, కాపిలము, మానవము, ఔశనసము, వారుణము, కాలికము, సాంబము, నాందికేయము, సౌరము, పారాశరము, ఆదిత్యము, మాహేశ్వరము. భాగవతము, వాసిష్ఠము, నను నుపపురాణంబులు పదునెనిమిదియు నార్షసమ్మతంబులై యొప్పారు.

ఆ. ఎలమి నష్టాదశపురాణములను నుడివి,
యాచుతచుశుండు సాత్వతేయుఁ, డర్థిఁ
దదుపబృంహితమ్ముగ భారతమ్ముఁ బలికె,
నుద్ధరింపఁగ వేదబాహ్యులను గరుణ. ౧౫౭

క. ప్రథమస్వాంతరమందలి
ప్రథి ద్వాపరమందు వ్యాసభగవానుండై,
హిత మాచరింప జగతికి
నతి కృప హరి యనఘరించు నవతారంబున్. ౧౫౮

౨. మహర్షి సత్తములారా! వినుండు. నైవస్వతాభిధం బగు నీ సప్తమ మన్వంతరంబున సిరుసదియెనిమిదవదగు ద్వాపరంబున, శ్రీహరి, సత్య వతీసుందుఁ బరాశరు వలన వ్యాసుండై యవతరించె. పరమధర్మ విదగ్రగణ్యుఁ డగు సాత్వతేయు గురు ననుగ్రహంబున నే నఖిల పురాణసంహిత సభ్యసించితి. భవిష్యం బగు సిరువదితొమ్మిదవ ద్వాపరమ్మున ద్రోణపుత్రుఁడగు సశ్వత్థామ వ్యాసుండై యవత రించు. కడచిన యిరువదియేనుగురు వ్యాసులును నాయాయుగం బుల లోక హితార్థంబయి పురాణసంహితలఁ బ్రవచించిరి. అందుఁ బ్రథమద్వాపరంబున స్వయంబుగా స్వయంభువు వ్యాసుండై, వేదం బుల విభాగించె. ద్వితీయద్వాపరంబునఁ బ్రజాపతి వ్యాసుం డయ్యె. తృతీయంబున ఉశనసుండును, చతుర్థంబున బృహస్పతియుఁ, బంచ మంబున సవితయు, షష్ఠంబున మృత్యువు, సప్తమంబున మఘవుం డును, అష్టమంబున వసిష్ఠుండును, నవమంబున సారస్వతాభిధానుం డును, దశమంబునఁ ద్రిధామనాముండును, ఏకాదశంబునఁ ద్రివృషుఁ డును, ద్వాదశంబున భరద్వాజుండును, త్రయోదశంబున నంతరిక్షుం డును, చతుర్దశంబున ధర్ముండును, పంచదశంబునఁ ద్రయ్యారుణియు, షోడశంబున ధనంజయుండును, సప్తదశంబున మేధాతిథియు, అష్టా దశంబున వ్రతియు, ఏకోనవింశంబున అత్రియు, వింశంబున గౌతముం డును, ఏకవింశంబున నుత్తముండును, ద్వావింశమ్మున వాజశ్రవుం

డగు వేనుండును, త్రయోవింశమ్మున ఋషభుండును, చతుర్వింశంబున దృణబిందువు, పంచవింశమ్మున భార్గవుడు, షడ్వింశంబున శక్తి, సప్తవింశంబున జాతుకర్ణుడు, అష్టావింశంబునఁ గృష్ణద్వైపాయనుండును, వ్యాసధర్మంబునుఁ నెరవిరి.

క. ఆ కృష్ణద్వైపాయన
ధీకల్పక దివ్యఫలము దీర్ఘాయుష్యం
బాకర్ణించితి వీనుల
నా కరుణాపూర్ణ గురుకటాక్షావాప్తిన్. ౧౨౦

క. నైరాగ్యయుక్తుఁడై సం
సారార్ణవ దుర్గాహ జలము తరింపన్
గోరి శ ం డర్థించినఁ,
బారాశర్యుండు దీని వాక్రుచ్చె దయన్. ౧౨౧

శా. శ్రీమద్భాగవతం బభూంధ్యములు తూలింపం బరంజ్యోతియై,
సీమాంతంబుల కార్తిసేఘములు పోఁ జిమ్మున్ మహావాయువై,
యామూలాగ్రము కుద్దలించు భవవృక్షఘుంబు కుద్దాలమై,
కామాద్యం బగు శత్రుకానన మడంగం గాల్చు దావాగ్నియై. ౧౨౨

శా. శ్రీమద్భాగవతంబు పుణ్యదము సుశ్రీకమ్ము మోక్షాస్పదం
బామోదావహ మిష్టకామదము శాస్త్రైకసారాళి కా
రామక్ష్మోణ రసైకపాత్రము శ్రుతిప్రఖ్యాతవాక్యార్థము
క్షామంజూష శుభప్రదం బది సమాకర్ణించినం బల్కినన్. ౧౨౩

క. శ్రీమద్భాగనతామర
భూమీసుహ రుచిరఫల బుభుక్షువులారా!
ఈ మహితక్షితి మీరలు
నేమనంబున విన్న ముక్తిపథిఁ గను టరుదే? ౧౨౪

శా. పాపీయుం డనువేదధర్మవిహిత స్వాచారహీనుండు రా
నీ, పుణ్యోత్తరసత్పురాణము వినఁ బ్రీతిచ్చేచ్చంబుగా విన్న చో,

ప్రాపించుఁ బహుభోగ మాతనికి, నాపై దేహపాతంబుఁగా
శ్రీపాదాంకితసుందరం బఖిలమౌనిప్రాప్య నిర్వాణముఁ. ౧౬౫

తే. హరిహరాదులఁ గైన దుష్ప్రాప మయ్యెఁ
బండిత సమాధిగమ్యమౌ పరమవిద్య,
యెనఁడు దేవీపురాణ మాలించు శ్రద్ధ
సతని చిత్తాబ్జపీఠము సధివసించు. ౧౬౬

క. వినిపించిన వినఁ డెవ్వఁడు
జనిననినిధితరణనౌక సకలేశికథఁ,
వినురతిఁ బరనిందల, నా
మనుజుని తను వేల? విసికి మనికియు నేలా? ౧౬౭

శుకోత్పత్తి పద్యము

క. అని పలికిన సూతునిఁ గని
మును లడిగిని వ్యాససుతుని పుట్టుక యెట్లా?
జనియిం చఁగ వియు నతఁ డెటు
వి నె భాగవతంబు? వినఁగ వేఁడుక యయ్యెఁ. ౧౬౮

వ. నాపుడు సూతుం డి ట్లనియె. ౧౬౯

తే. పూర్వము సరస్వతీతీర పుణ్యభూమి
నాశ్రమముఁ సాత్యవతేయుఁ డధినసించి,
యుండుఁ గలనింక మిథునసచర్యలను గాంచి
యాతఁ డాకసూఁడు విస్మితుఁ డయ్యె మివుల. ౧౭౦

సీ. అనిసినంతన యుండ మతి మనోహరముగా
శిశు వొండు జన్మించి, చెలఁగి సూతుఁ;
డాప్రాశస్త్యమై శుభతస్వంగసర్వమై
సిచ్ఛాంకురము లేక వెలయుసాని
మాటిమాటి కాని మాతాపితలు ప్రీతి
ముక్కఁ-స ముద్దు జేర్చి బువ్వఁ బెట్టు;

చిడ్డ సర్వాంగములో ప్రేమతోఁ దడవుచు,
మై మెయి రాయుచు మరల రాయు;
ముఖము ముద్దిడుఁ బ్రేమతో ముఖముఁ జేర్చి
చూచుఁ, జూచినచొగనే నూచి ముద్దు;
నద్భుతం బయి వాత్సల్య మతిశయింపఁ
జటకదంపతి కాత్మలో క్షణముక్షణము. ౧౭౯

తే. చాటకైరబుపై నెదఁ జటకములకుఁ
బొంగు నద్భుతప్రేమపు బుగ్గఁ గాంచి
వ్యాసుని మనస్సు, మిగులఁ జింతాతురమ్ము
కాఁగ ని ట్లని తర్కింపఁగాఁ దొడంగె. ౧౮౦

ఉ. ఈ కలవింకయుగ్మ మతిహీనవిహంగమజాతి, కామభో
గైక సమర్థమాత్ర ముపయోమము వీనికి, వారకంబుసం
దీ కవపోషణం బయిన నిచ్చ్యది చేసెడియూహ లేదు; ఈ
నీ, కడుఁ జోద్య మయ్యె నివి యిట్టులు పొంగుట పుత్రజన్మకో.

సీ. స్వర్గలోకావాప్తి సాధించునా పుట్టి?
మృతి గన్న జనుపునా ప్రేతపిండులు?
సలుపునా గయలోన శ్రాద్ధపిండజలంబు?
విహగ నీలోత్సర్గవిధి నెరపునో?
ధన్యమ్మఁ జేయునో వీనిఁ దనియించునో, పుణ్య
భాగ్యంబు విత్తసంపత్తిఁ గూర్చి?
పుత్రపరిష్వంగ భోగ మొక్కటి దక్క
మోజింప లే దే ప్రయోజనమ్ము?

నిట్టి తిర్యక్కులకె ప్రేమ మింతయైన
నెంత యనవచ్చు నరుల పుత్రైషణమ్ము?
లే దపుత్త్రునకుఁ బరంబు లే దటంచు
స్మృతులు ప్రత్యక్షముగను ఘోషించు శ్రుతులు. ౧౮౨

క. ఏ మగు నాధన మింతయు,
నీ మందిర మెన్వా డనుభవించునొ, చుంచున్,
భూమీశ్యర్థ దుఃఖ
భ్రమితుఁడై, దుర్మతి నసహ్యుఁడు కూలున్. ౧౭౫

ఆ. ఇట్లు వ్యాసుం డనేకథా యెసఁగుచింత
నుష్ణమై దీర్ఘమూ నక్క యూర్పు వుచ్చె;
నుది విచారించి మనసు సుస్థిరము చేసి,
తపము చేయుంగ నేరువు దనకే సరిగె. ౧౭౬

ఉ. హారియో యుద్రుఁడో కల్కికేయుఁడో సహస్రాక్షుండో లోకేశుఁడో,
నరుఁడో యనుఁడో గణేశుఁడో జగత్రాణుండో సప్తర్చియో,
నరదానప్రవణుండు నా? కని మదిన్ వ్యాసుండు తర్కించుచుం
గ, నవిలోక్యవిమూ భోలి నారదుఁడు ప్రీతాపాణియై కన్పడెన్. ౧౭౭

క. నారదుని సురమునిం గా
ంచి సమర్చించి యర్ఘ్యమిచ్చి సుఖాద్యం
బిచ్చుచుఁ గుశలం బడుగ, వి
చిచ్చరమును, పేర్మి నడిగె వ్యాసుకలఁతకున్. ౧౭౮

ఆ. అంత, వ్యాసుండు దేవర్షి కనియె నిట్లు:
పుత్త్వవిహీనతకును లేవు పుణ్యగతులు;
సుతుఁడే గామింతు; నాకది సుఖము లేదు;
నుతి విచారింతు నందుకే పరుల మరల. ౧౭౯

ఉ. పుత్రుల్నే డెట్లు గలుగుఁ? బుత్రుల్నే బ్రసాదించు
పుణ్యదేవ మెద్ది పూజ నేఁదు?
శరణు సొచ్చినాఁడ, సర్వజ్ఞ! సెలవిమ్ము;
యెవరి పూజ నేతు? నేఁడి దిక్కు నీ? ౧౮౦

క. వ్యాసుఁడు చేసిన ప్రశ్నం
బా సంయమివరుఁడు విని న నే నాదృతి ని,

ట్లే సంప్రశ్నమె విష్ణునిఁ
జేసెఁ మాతండ్రి మున్ను, చెప్పెద వినుమా. ౧౪౧

శా. శ్రీనాథుండు జగద్గురుండు విలసత్ శ్రీవక్షవక్షుండు ని
ధ్యానస్థుం డయి యుండ, వేఢ యొకనాఁ డత్యద్భుతావిష్టుఁడై
కానక లేక తదీయ హేతు, వెఱుఁగం గాంక్షించె దామోదరున్
శ్రీనారాయణు నాదిదేవు హరి శౌరిన్ విష్ణు సర్వాత్మకున్. ౧౪౨

తే. భూతభవ్యభవత్ప్రభూ ! పీతవసన !
దేవదేవ ! జగన్నాథ ! తెలియఁ జెప్పు
దేనికై తప మొనరింతు ? ధ్యేయ మేది ?
విస్మయం బయ్యె ధ్యానింప విశ్వపతివి. ౧౪౩

క. నీ వాదికారణంబవు;
నీవే కర్తవు, సమస్త నిర్వాహుఁడవున్;
నీవే సంహర్తవు లీదు;
నీవే సకలార్థకరణ నిపుణుఁడవు హరీ! ౧౪౪

క. నీ నాభిన్ జన్మించిన
నే నీయాజ్ఞన్ సృజింతు నిఖిలజగత్తున్;
దానికిఁ గాలము రా, నీ
శానుఁడు, నీయాన, సమచ్యుఁడలుప్రను కేవా ! ౧౪౫

క. రవి తిరుగు, టగ్ని కాల్చుట,
పవనుని చలనంబు, మఘవు వర్షించుట మున్
న్నవు నివి నీయాజ్ఞనె; ప్రభుఁ
డెవఁడు మునుపఁ బయిసు నిను ధ్యానింపన్? ౧౪౬

తే. ఇ ట్లనంగ బ్రహ్మ, హరి నచియించెఁ బ్రీతి :
నత్స! విను మేకమనమునఁ బల్కు–దాని,
స్థితికి నే, నీవు సృష్టికి, హితికి శివుఁడు,
కారణము లంద్రు సర్వదేవగణము లెల్ల. ౧౪౭

క. కానీ నీకుఁ నా కీ
శానునకుం గారణంబు శక్తి యటంచుఁ
జ్ఞానులు శ్రుతిపారగు లగు
మానుల సిద్ధాంతవచనమార్గము, వత్సా! ౧౮౮

క. నాచుందు శక్తి సాత్త్వికి,
యీ యీశుని శక్తి తామసాత్మికయు నగుఁ,
నీచుందు రాజసం బగు,
నాచుంబకు మువ్వురమును స్వాధీనులమే. ౧౮౯

క. నేను స్వతంత్రుఁడ నెన్నఁడుఁ
గా, నెఱుఁగవె శేషశయ్యఁ గనుమూయుదుఁగా,
నే నాశక్తి కధీనుఁడ
నై నిత్యము తపము నేతు, సదియే కొలుతుఁ. ౧౯౦

ఉ. ఒకనాఁ డామెచేనుజ్జ శ్రీ మెఱిఁగిఁ, గ్రీడోల్లాసినై యుండు; నిం
కొకనాఁ డానవకోటిఁ జేర్చి భయదమై యుద్ధంబు సర్వాంగముల్
వికలంబై చనఁ జేయుచుం; దెలియవో నిశ్శ్వాసమో మున్ను జ్ఞ
స్తికి రాదో, మధుకైటభాసురులతో విఖ్యాత దోర్యుద్ధముఁ. ౧౯౧

తే. జగతి యే కార్ణవంబైన సమయమందుఁ
గర్ణమలభూతులై మదగర్వితు లగు
వారితోఁ నైదువే లేండ్లు పోరి జయముఁ
గంటి దేవీప్రసాదంబుకలిమిఁ చుడకు. ౧౯౨

క. గడగడ వడఁకుచు బడలిన
నడువున సుడివడుచు వ్రాలి పద్మముఁ గాంచక
పడియుంటి వపుడు చూడవో
యడిగెదు మఱి కన్నులార నరసినదానిఁ. ౧౯౩

తే. కూర్మమై క్రూర నరసింహమై కొలమ సుయు
యేల తిర్యక్కు నే నీదు నే స్వేచ్ఛ యున్న?

నా పరాశక్తి, కింకరుం డీదు నేను;
హీనయోనిజన్మం బెవఁ డిచ్చగించు?

తే. పూర్వ మొకమూఁ నాశాఖ్యఁ మూర్ఖ విపేంద్రు
శిరము తెగిపోవఁగా హయశిరముఁ దెచ్చి
శిల్పిచే నీవె యోజింపఁ జేసినావు;
హయశిరుఁడ నైతి, నెఱుక యున్నదియొ లేదో!

క. శక్తికి స్వాధీనుఁడ నై
శక్తినె ధ్యానింతు నేను సతతము భక్తిన్;
శక్తికిఁ బరతర మగునది
శక్తుఁడఁ గా నే పచింప, సత్యము వత్సా!

తే. ఆ మహావిష్ణు వాక్యము లబ్జజుండు
తాను విన్నవి నాకును దఁగ వచించె;
నఖిల కల్యాణ కామితావాప్తి యగును,
నీవు హృద్వీథి నిలుపు శ్రీదేవి పదమె.

తే. వ్యాసుఁ డాలించి నారదువచనసరణి,
నాత్మ యుప్పొంగ దేవీపదాబ్జయుక్తి,
దప మొనర్చెను మేరువుతటమునందు
నంచుఁ బల్కిన సూతున కనిరి మునులు.

హయగ్రీవావతారము

తే. విస్మయం బయ్యె, నుతియించు వేద మెనని,
నాదిదేవుండు మాధవుం, డతని శిరము
దైవయోగంబుచే నెట్లు తఱుఁగఁబడియె?
హయవదనుఁ డెట్లు లయ్యె జనార్దనుండు?

క. అనిన సూతుం డి ట్లనియె.

ఉ. అచిచు తెల్పెద వినుఁడయ్య సావధాన
మైన మనమున మీ రెల్ల మూనులార!
శర్మదంబును సకలార్థసాధనంబు
దేవదేవేశుపావన దివ్యగాథ. —౨౧

ఉ. వేయేండ్లదశక మసురల
తో యుద్ధము చేసి యచ్యుతుఁడు శ్రాంతుండై
సై యెఱుఁగక సజ్ఞధను
స్సై యవలంబించి కొంటి నెంతయుఁ గూర్కిన్. —౨౨

ఉ. సంన్యాసనుఁడై యొక్కఁడ
బాహ్యాపతి విల్లు కఠభాగమునందుఁ
ధడ్మగతి వ్రేలఁగా నిజ
మాహ్యబునఁబోలఁ గొనియె స్వాపనిరూఢిన్. —౨౩

ఉ. వాచుశిరోనాసుకాసురహితికి సుఖలు
ప్పు మొకఁడు చేసుఁ దలపెట్టి సుఖప్రఁ గూఁకి
పుహారులు ముందుఁ జన నొక్కఁ డేకే జనరి
ప్రభువు మఖపతి విష్ణు దర్శనము చేసు. —౨౪

ఉ. చక్రి వైకుంఠమున లేమి, క్షీరదృష్టి
నెఱిఁగి కలచోటు, చేరెను సురగణమ్ము;
వేసి చూచె విచేతను శౌరి విష్ణు
యోగనిద్రావశాత్కృష్టై యున్న నిభుఁ. —౨౫

ఉ. దేవదేవుఁడు నిద్రింప, దేవగణము
చింత నొందె నొక్కింతయుఁ జేసు లేక;
సురపతి వచించెఁ "బల్కుఁడీ, సురగణములు,
భంగ మొనరింప నిద్ర కుపాయ మేమొ". —౨౬

ఆ. రుద్రుం డంతట దేవతాళి కిటుల రూపించెఁ గర్తవ్యము;
నిద్రాభంగము చేసు రా, దయినఁ గానీ, చుజ్ఞకార్యంబుగా

భద్రం బౌ నొక నన్ని సృష్ట మయి భూపాగ్ర్యస్థనవ్యగ్ర ము
చ్ఛిద్రింపక, ధనుపుక్ విముక్త మగు, నీ శ్రీనాథుఁ డున్నద్రుఁడో.

తే. శివుని యూసతి నాదలఁ జేర్చి, యపుడు
నన్ని నొకదాని సృష్టించెఁ బద్మభవుఁడు;
దేవకార్యముఁ దీర్ప సందిష్ట మయ్యు,
నన్ని నొల్లక వేధతోఁ బలికె నిట్లు. —గాన

ఆ. ఆలుఁపుగల ప్రేమి యుడఁచుట, కథమధ్య
విజచుటయును, వేఱుపజచుటయును
నిసువుఁ దల్లినుండి, నిద్దురఁ జెజచుట
బ్రహ్మహత్య లంచుఁ బల్కు- స్మృతులు. —గాన

ఏమి కోరి నేతు నీ మహాపాపంబు!
పాతకంబు నేను ఫలము వలదో!
దేవదేవుద్రవ దెలిపినఁ-దో నాకుఁ
జేయు లాభ మేమొ చెప్పుమయ్యా! —గా.

న. దానికి బ్రహ్మ యి ట్లనియె. —గాన

క. సుఖభాగము గల్పించెద
ముఖహులకలను వఱి! పార్శ్వ మొకో స్థలిం బొ
ముఖహవ్యము నీ కిచ్చితి;
సుఖముండుము; వేగ దీర్పు సురకార్యంబుల్. —గాన

నే. అ ట్లనుజ్ఞాత మై వఱి యంటి మెనవె
వేగనే నేలు నాసన వింటి కొనను
వికిరుఁగా హూర్వి ధనువును త్తరపుకొప్పు
ముక్త మయ్యె మహాధ్వని ముక్త మయ్యె. —గాన

తా. క్ష్మాశేభాగము దద్దరిల్లి యదరెఁ, క్ష్మాభృత్ర్ణాన్డం, సు
ష్మోద్విగ్నము లయ్యె వారిధు, లబ్ధిపుల్ కలంగెఁ. గ్ర

క్షోణుల్ కంపము నొందె, దిక్తతుల వీచెఁ ఘోరవాతూలముల్,
ప్రాణస్థానమునఁ నిరంతర మహోల్కా వర్షధారల్ పడెఁ. 103

తే. ఇటు మహోత్పాతములు పుట్ట నెల్ల దిశలు
భూరిదుఃఖానుశంసన ఘోర మయ్యె,
నంధతమము వ్యాపించె నహస్కరుండు
కాన రాకుంట సుర లెల్ల భ్రమానుపడిరి. 104

తే. కొంతవడి నంధకార మొక్కింత విరియ
వరమకుటకుండలోద్భాసి శిరము లేని
దేవదేవుని విష్ణుని దివ్యతనువు
వికృతరూపము గాంచిరి విధియు శివుఁడు. 105

క. అయ్యో! నాథా! యిది యే
మయ్యా! ప్రభు! దేవదేవ! హరి! యెవ్వరిమా
యయ్యా! యిఁక దిక్కెవ రని
కుయ్యిడియె సమస్త దేవ కోటియు నార్తిన్. 106

తే. నీ వభేద్యుఁడ వచ్ఛేద్య నిపుణగతివి
మాయ కీశుఁడ వీట నే మాయ యేనిఁ
బ్రభు! జగద్గురు! నీనుఁ గ్రిందు పడఁప లేదు;
నీవు లేకున్న మే మెట్లు నిలువఁ గలము? 107

తే. రాక్షసులు కాదు చేయరు యక్షు లెవరుఁ,
జోరులాగంగ నిది నేమె చేసికొంటి;
నేమి చేయుము? మే మిప్పు డెందుఁ బోదు?
మెవరు శరణంబు? మా కింక నేది దిక్కు? 108

తే. శివపుఁ గోపమ మై దేవనివహ మేడ్చు
చుండ వారించి దేసినసుండు పల్కెఁ:
నిట్లు పరిదేవనము చేయ నేమి లాభ?
మేది యైన నుపాయ మూహింప వలయు. 109

క. దైవంబుఁ బురుషకారము
దేవతలారా! సకుంబ, తెలియుఁడు మీదిలో;
నేవాఁ డుపాయశాలియెయు,
యీవానికె యెప్పుడు దైవ మనుకూలించున్.

తే. ఇంద్రుఁ డది యాడరింపక యిట్లు పల్కెఁ:
దైవమె పరంబు పర మని తలఁతు నేను;
పురుషకారం బ దేల! ఛీ! సురలయెదుట
చిన్న మైనది విష్ణువుశిరము కనమె?

తే. సంశయోచ్ఛిత్తికై యంత స్రష్ట పల్కెఁ:
గలుగును శుభాశుభంబులు కాలవశత;
దేహి సుఖదుఃఖములు గుడ్చి తీరవలయు;
దైవము నతిక్రమింపఁగా దక్షు లెవరు?

క. నాశిరము మున్ను ద్రెవ్వఁడె
యీ శంభుఁడు? శాపవశత నితనికిఁ గూడెన్
నాశం బొందదె లింగము?
శ్రీశునిశిర మిపుడు పడియె సింధువులోనన్.

ఆ. వజ్రి యెన్నిమార్లు స్వర్గచ్యుతుఁ డయ్యె?
నొక్కతఱి సహస్రయోని యయ్యె;
భవము నొంది దుఃఖభాక్కు కాని దెవండు?
కాన శోక మొందఁ గాదు బుధులు.

తే. బ్రహ్మవిద్యాత్మ యెది, పరాప్రకృతి యెవ్వ,
రేయమ సనాతనీమహామాయ యందు,
రా జగద్ధాత్రి జనయిత్రి నఖలదాత్రి
శరణు వేఁడుఁడు, మీకోర్కె సఫల మగును.

ఆ. ఇట్లు పలికి సుంత యెదలోన ధ్యానింప,
నిలువఁ బడియె నెదుట నిగమరాశి,

దినకరాయుమాన దీవ్యత్తనువు దాల్చి,
దేవకార్యవిధముఁ దీర్పఁ గోరి. —౨౭

ఆ. సర్వకార్యసిద్ధి సాధనీభూతము
పరమగూఢ మైన బ్రహ్మవిద్య
వినుతి సేయుఁ డంచు వేధ యూ దేశింప
శ్రుతులు దేవి నిట్లు స్తుతి యొనర్చె. —౨౮

వేదకృత దేవీస్తోత్రము

క. మాతల్లి! నమస్కారము
చేతము విశ్వైకజనని! శివకామేశీ!
భూతముల కెల్ల భూమీ
భూతవు, ప్రాణులకుఁ బ్రాణభూతవు దేవీ! —౨౯

క. శ్రీ ధీ కాంతి క్షాంతులు,
మేధా శాంతులును, శ్రద్ధ స్మృతియుఁ ధృతియుఁ,
నీ ధామంబున వెలిఁగెడి
దీధితులే కాదటమ్మ త్రిదశజనిత్రీ! —౩౦

క. గాయత్రీ వ్యాహృతులును
నా యుద్గీథార్థమాత్ర యుల ధాత్రివి నీ
వో యంబ! కీర్తి లజ్జలు
నాయుత విజయా జయా దయా స్పృహ లీవే. —౩౧

ఉ. అమ్మ! జగత్త్రయమ్ముఁ గనినమ్మ! జనమ్ములు నమ్మినమ్మ! లో
కమ్మహితమ్ము నెమ్మదిఁ గ్రమ్మినయమ్మ! దయాసమైకమూ
లమ్మగు నమ్మ! సంసృతిఁ దొలంచి శివ మొన్మనగూర్చు విద్యయై
నమ్మ! వరేణ్య వాగ్భవ హృదాలయనమ్మ! నుతింప నిమ్మనూ!

క. స్థావర జంగమములకుఁ
నీవే జనయిత్రి వగుట నీ పసిపాపల్

గోవింద విధి గిరీశులు
దేవేశ దినేశ భువన దిగధీశులమా! -౨౩౩

చ. ఎన్నఁడీ విశ్వసృష్టి కామింతు వంబ!
యంత హరి హర విధుల సృష్టింతు వీవు;
స్థితి లయ విసర్గములు వారిఁ జేయఁ బూన్చి,
నీకవై యూఁదు సంసృతి యేమి లేక. -౨౩౪

శా. నీరూపం బెఱుఁగఁ సమర్థునిఁ గనఁ జే మీ ప్రపంచంబునఁ?
నేరం బోలు నెవండు నామములనేనీ నీవి లెక్కింపఁగా;
నూరం జిన్న మఖంగు దాఁట బయనై, యుద్యుక్తఁ డైనఁ మహా
పారావారదుగూహవారిఁ దరియింపఁ సాహస్యపాత్రం బగున్. -౨౩౫

చ. నీవు భువనైకజనవి, నీమహత్తు
దేవతలలో నొకండును దెలియఁ డంబ!
యెట్లుకాదే నీ జగన్మిథ్య సృష్టి నేర్తు,
వెఱుఁగు లెస్లు శ్రుతిప్రమాణేతరమున? -౨౩౬

చ. నీచరిత్రంబు చిత్రంబు నిఖిలసృష్టి
కారణమ వయ్యును నీరీహ వారచుంగ,
నీస్వరూప మందదు మూకు గమములకె,
యెవ్వఁ డెఱుఁగ సమర్థుఁ డో, నెట్లు సెప్పు? -౨౩౭

చ. ఎఱుఁగవా తల్లి! యిప్పుడ యుపేంద్రుఁ శీర్ష మదృశ్య మూర్తి? నీ
నాభిగియు సిచ్చగింపవా రమేశు నీశక్తి ఎరిక్ష సేఁచు? నీ
హారి యెసరించినట్టి దురితౌఘ మవార్య మటంచు నెంచెగో?
దుహితము లున్నె నీ చరణపోయుజగంధ సమాశ్రితాళికిఁ? -౨౩౮

ఉ. జననీ! విష్ణుశిరస్సపాతము మహాశ్చర్యంబు, త్రిక్రోతు వే
మఁ నచ్చుఁ; హరినాభి జుట్టఁ సురాసీకంబదోషం బొడే,
సనుఁకోఁడుల్ నర మెంచి యాఁడ నిను సంతస్పించి పూజఁ, జనా
ర్దనుగర్వం బుపపం దలంపఁడా, వినోదం బయ్యెనో యీ ప్రేయఁ?

తే. సింధునందనమీఁద రోషించినావొ,
యెటు లనుభవయోగ్య నీమె నీక్షింపఁ గలవు?
స్వాంశేజాతాపరాధ నే మైన మఱచి
పిరికి మోదంబు గూర్పు, శ్రీధరుని లేపు. ౨౪౧

ఉ. నీకు సమస్కరించి, నిను నెమ్మది నిల్పి, భవన్మనోగముల్
చేకొని, కార్యదక్షు లయి, చేయు రనారత మీ సుధాశనా.
నీకముఖోకముం దొలఁపు, నీరజనాభుశిరంబు గూర్పు, త
ల్లీ! కసుగాదు వేఱె గతి, యీవ జగత్తుకు జీవదాత్రివే! ౨౪౨

తే. సామగాన మనోహర శ్రావ్యఘనికి
సంగకేదంబు లిచ్చు దన్ను సంస్తుతింప,
సురలకుఁ బ్రసన్న మై పల్కఁ బ్రమముగాదు,
నింగి నశరీరవాణియై నిలిచి యున్నఁ. ౨౪౩

క. వేదప్రశస్తమేధా
మోదంచితి భక్తుము సురలు పొందుగఁ జింతన్,
వేదసుధాసం బీస్తుతి,
మోదంబులు వాపు విన్నఁ గీర్తించినచోఁ. ౨౪౪

ని. వినుఁ డొకనాఁడు పూర్వ మరవిందభవాత్మజుఁడు శౌరి చెంగటం
గనులకు విందు సేయ సమ్మోతగఁ బ్రాచ్యులు పల్వురెల్లికిఁ
అనుగుసుపాఁ బ్రయుండ రమ; బయ్యెమొముఖాబ్జముగాంచి ముప్పురా
సనవిలుకాని, కల్ల చిఱునవ్వు నెలారెచ్చె ముఖాబ్జనీమపై. ౨౪౫

ఉ. ఇది విసరీశరీక్షిత సృష్టించెను మంగళబుద్ధి, కామె నె
మ్మది సురకార్యసాధనసమూ హ్తికిఁ దామసి మూనఁగాంపఁ నా
వదనము చూచి నవ్వెఁడి, నవశ్యము, గోసెన్నుఁ మిస్యకాంతిపై
నెద నిలిపెం గటా! పిరిహసించెడి నన్నను నిశ్చితాత్మయై. ౨౪౬

క. మంగళ కన్ను లొక్కటి యు మంటలు గ్రమ్మి ముప్పెఱుఁగు సం
ధ్యాంగము కంప మొందఁగఁ మహాగ్రహభంగి శపించె నాఘనిఁ,

భంగమునొందుఁ గావుత భవచ్చిర మంచు విభూర్ణచిత్తయై,
యంగన లక్కటా! విధవ లాట సహింత్రు, నపత్ని నోస్తకో! ౨౮౬

తే. సాహసము మాయ మూఢతాశౌచములును
సన్నత మతిలోభమును నిద్దయుత్వ మరయ
సహజదోషంబు లివ్వి స్త్రీజాతి కెల్ల;
సదియుఁ గా కామెఁ దామసి యానహించె. ౨౮౭

క. హరి నిప్పుడ సశిరస్కుఁడు
బరికింపఁగరుగాక, నాపనామున శిర మా
సరిదీశుఁడొ నఁటఁగొను
మటకియుఁ మిగిరునేలు మలయును దీనిన్. ౨౮౮

సీ. గీర్వాణోత్తములార! పూర్వము హయగ్రీవాభిధుండో పునా
గీర్వాణుండు సరస్వతీతట మహాక్షేత్రంబునన్ నిష్ఠుఁడై
సర్వాహారవివర్జితుం డయి శతాబ్దాంతర్ప్రపూతాత్మగా
శర్వాణిన్ ననుఁ గోరి చ్చెఁ దామసిగ నాచ్చర్యప్రభానంబునన్.

క. ఏకాక్షరమాద్యంబం
బై కాత్మత్రయ జేయు చుగ్ర మగు తప మత్తఁ జే
యూకారగ ననుఁ నెంచెఁ,
యూకారం బవి ధరించి యుగ్రుఁడితఁ డనెన్. ౨౯౦

సీ. ననుఁ గాంచి పులకితుండై
కనులన్ హర్షాశ్రు లురల గద్గదనవుఁడై
ఘనసంభ్రమముఁ బ్రమోక్ష్యుఁ డను
వినుతించెన్ భక్తి వినయ వినతాననుఁడై. ౨౯౧

క. నీకు నమస్కారము తి
గ్మాంశు; కానోర్వరివి, మోక్ష మిత్తువు నీవే,
యీశ్వరుఁడ వీవ యంబను,
లోకము సృష్టిస్థితి లోఁగొంటకునున్. ౨౯౨

క. శ్రీదేవి వల్కె ని ట్లని :
యో దానవ! నీతపమ్ము కూర్చస్వీతకుఁ
నీదగు భక్తికి శ్లాఘకు
మోదించితిఁ గోరు మిత్తు ముద మేవరమో? —౫౩

క. ప్రమదానహా మదాభ్యుల
కమందహాస్యంబు నొంది, యూత్సుక్యముతో
సమరత్వ మజయత్వాం
బమరారి యపేక్ష నేయ నాతని కంటిన్. —౫౪

క. పుట్టిసవానలు తెథ్యము
గిట్టుట, జన్మంబు ధ్రువము గిట్టినయెడ; నీ
విట్టి జగన్నర్యాదక
నెట్టన భావించి కోరు నిజవర మేదే. —౫౫

తే. ఆ హయగ్రీవుఁ డర్థించె నంత నన్నుఁ;
దను హయగ్రీవుఁ డొక్కఁడు దక్క మొనులు
చంపలేకుంట; నర మృగ సంగినాను;
వాఁడు నరగర్వమున మీఁకినాఁడు నేఁడు. —౫౬

క. ఆ మసాత్మ నన్ను ధ్యానించుటకై వాఁడు
వేదములను మునుల వేధసేయు
హయశిరం బొకండు హరినేన సంధింపుఁ,
దతిఁడు మాన్చు నంత నసురబాధ. —౫౭

క. శరదాగమ శుభ్రాంభో
ధర శుభ్ర గంభీరహరి భాషణము లిలుల్
నరమేశ్వరి పరపించిన
సురసంఘము లేచె కార్యసారత మెఱయన్. —౫౮

క. పరమానందాశ్రుపరం
పర యురలం గనుల, మేన భరముగఁ బులకల్

తెరలఁగ, సురలును జయజయ
పరమేశ్వరి! యనిరి భక్తిపరవశు లగుచున్.

క. పరమేష్ఠినియోగంబునఁ
ద్వరితగతిం ద్వష్ట యొక్క వాజిశిరమ్మున్
ఘటికిక చేయించి మనో
హరముగ యోజించె దాని హరిదేహమునన్.

శా. భీషావేశము మాని దేవతలు నా వేషంబు వీక్షింపఁ బ్ర
తూష్ణప్రోత్థిత పద్మమట్లు హరి సుస్థిత్వాపితుండై సటా
వీషత్ క్షేపు మొనర్చుచున్ సురగణం బెల్లం బ్రశంసింపఁగా
హేషాఘోషముతోఁ నపూర్వముగ నిండించెఁ దిశాంతంబులన్.

క. ఆ హేషాఘోషం బపు
డూహింప నశక్య మయ్యె నుద్యద్వేద
వ్యాహృతియో త్రిజగత్సృ
మ్మోహన మనుకృతియో వేణుముఖజశ్రుతియో!

క. జ్ఞానానానందమయా! దే
వా! నిర్మల మైన స్ఫాటికాకారు నినున్!
ధ్యానింతుము కొలుతుము వి
ద్యాసీకాధారుఁడ వని, హయమున వసు, హరి!

క. దేవత లిట్లు సుతింపం
గా, వాజిశిరుండు నలరి కరుణామయుఁడై
దేవముఖుండై వారల
దేవీమఖ మొండు చేయు దీక్ష నయిరనన్.

క. అసాదిత పద దేవీ
ప్రాసాదశ్రీకుఁ డగుచు వాజిముఖుండున్
నాసవిద్వేషి హయా
స్యాసురుఁ బరిపూర్ణ వాజి నవ్యాహర్తుఁడై.

శా. ఈ హాయుగ్రీనచరిత్రంబు నెనయు విన్న
సర్వదుఃఖనిమగ్నులై జనము మండ్రు;
పానసము నాపనాశనపటువు శుభము
సంపదభిదాత్రి జయయుక్తి సచ్చరిత్ర. ౨౬౬

మ ధు కై ట భ క థా ప్రా ర్థ ము

సీ. అని పలుకుచుండి బుజ్జింపదు లిట్టనిరి సూతాత్మజుప్రొంగ నం
గీకృతంబైన హయగ్రీవపుణ్యకథచే గల్యాణ సంకీర్తనక్
మున మధుక్షీ, మధుక్షీటభప్రథన సూక్ష్మాగ్రముం జెల్వనే,
యిని జన్మం బిను చంపె విష్ణుపు జగం బేకాగ్ర్యనంబొనడక? ౨౬౭

క. నీపు బనూత్రశుగోడవ్వ, మే
మిం విం గాంక్షింపనాత్మ మధికశ్రద్ధ;
నిసిను మని ప్రోత్సహ్వము
నీనశ్రీత్వాముసరు మాంచ నిక్ష్ము సూతా! ౨౬౮

సీ. మహాసంయోగము విషానుభూతి సమము,
జ్ఞానమో యోగ మసు సుధాసనసదృశము.
సనుసు ప్రాణ నసుభవించు విషయసుఖము,
చేన నాదనకర్మత్యము ముక్తిశేకరించు. ౨౬౯

క. శ్రవణాసుఖం బెనరఁ జెప్పుఁగోడఁగా,
శ్రమనముగ సంన్యాసం బెసుగహాప్యంబు నెలసక్.
శ్రవణము దన్మన మను రం
దను నించేంద్రియములంతు సత్యగుణాబుల్. ౨౭౦

సీ. సాంఖ్యము వేడనాస్త్రైసంశ్రవణము;
రాజగం బను మాత్మాన్వీరచన వినుట;
వెలుపులదోమ్మపరంగంబు యువ్వనా
వినుట, తామసగుణ మను విజ్ఞ భాగ్రము.

తే. సాత్త్వికశ్రవణంబును తత్త్వవిదులు
ముక్తిహేతువు లటంచు వాక్రుత్తు; రందు
మోక్షదం బుత్తమము, స్వర్గముం దలంప
మధ్యమము, భోగదం బధమం బటంచు, ౨౭-౭

క. త్రివిధము సాహిత్యము, స్వీ
యనిరతకుం దుత్తమంబు, నల వేశ్యాస్త్రీ
సనహంబున మధ్యమ మగు,
నవు సధమం బన్యయువతులం దగు నెడలన్. ౨౭-౮

తే. ఉత్తమం బాతతాయిపో యుద్ధ మైన;
మధ్యమంబు విద్వేషిప్రమర్దనంబు;
నిర్నిమిత్తవివాదంబు నిర్నిమిత్త
కలహ మధమము, తామసకథయు నట్లు. ౨౭-౯

క. కాన పురాణశ్రవణము
జ్ఞానం బొనగూర్చు, బుద్ధిసంపదఁ బెంచున్,
ఏనోనాశిము, సంప
ద్దానంబును జేయుఁ, జెప్ప దదు దేవికథల్. ౨౭-౧౦

న. నావుడు సూతుం డిట్లనియె. ౨౭-౧౧

క. ధన్యులు మీరు మహాత్ములు;
ధన్యుఁడ నే; నుభయులమును ధన్యుల; మీలో
ధన్యులు వినఁ దివురుటచే
ధన్యుఁడఁ గథనమున బుద్ధి దనుకుట నేనున్. ౨౭-౧౨

మధు కైటభులు వరంబులు పడయుట

తే. మున్నొకానొక లయమేళ మునిఁగిపోయె
భువనములు మూఁడుఁ గనరాక పూర్ణజలధి;
సద్భుతం బయ్యె నప్పు డాకార్ణవంబు,
శేషుపాన్పున సుఖసుప్తిఁ జెందెను హరి. ౨౭-౧౩

తే. అచ్యుతనికర్మములను నట్టివేళ
బుట్టి రివుడు దానవుల్ భూరిబలులు,
కవటునుం బోలె మధువును గైటభుండు
పెరిగి క్రీడింప చొచ్చిరి పెద్దవేళ నబ్ధి. 23

సీ. ఒకనాడు వారు మహోత్సాహయుక్తులై
యుర్వీతలమునం దట్టు నిట్టు
తమముహూర్తకాలములో తనియంగ క్రీడించి
చింతింప చొచ్చిరి చిత్రరీతి
గారణాకారమై కార్యంబు, నాధార
కీనమై యూహింప మెందు నున్న!
యీ సుఖం బరు జలం బొం దధిష్ఠించెడు,
నెవను సృజించినా డెట్లు పుట్టె!

మనము క్రీడింతము మిట వారిమగ్నుల మయి,
యిట్లు జన్మించితిమి! మన మిర్వురమునకు
నెవడు పుట్టించెఁ, బితరులు నెవరో? యనుచు
దడిచి చూచియు నిశ్చయ మెఱుఁగకైరి. 24

తే. తీవ్రముగఁ జాలసేపు చింతించి తుదకుఁ
గైటభుఁ డొకింత యూరట పడుచుఁ గాంచి పలికెఁ
నీజలంబులు మన నిశ్వాసములు నరజు
సచల మను శక్తి మొకటి మహాబలంబు 25

తే. అనిన మధువు యుక్తుల సు
వేశించి యుసంగు, వనియె వీక్షింపుడహో,
నాభి వలయు మన జన్మని
వేశం బగు పరమదేవి, విస్మయ మేలా! 26

క. ఈరీతి నిరూఢోక్తులై
నా సుండి మనోహరముగ నాగ్నవబీజా

కారధ్వని మూకసమున
వారికి విన నయ్యె శ్రవణపర్వం బగుచున్. -౫౩

తే. వ్యగ్రులై వారు భక్తిఁ బరిగ్రహించి
యుభ్యసించిరి దృఢముగా నదియు, వారి
కప్రమేయ సౌదామినీ రేఖ యుంబరమున
నమ్మతం బయి నెలసి ప్రత్యక్ష మయ్యె. -౫౪

తే. ఆదియె మంత్రము సగుణమా ధ్యాన మనుచు
నిశ్చయించి విచారించి నిష్ఠతోడ
నశేనమును సిద్ధ మాని జితాత్ము లగుచుఁ
దజ్జపారూఢు లైరి నక్షందినమ్ము. -౫౫

ఆ. వార లిట్లు తపము వర్షసహస్రమ్ము
నెరపఁ బ్రీత యయ్యెఁ బరమశక్తి;
నివి శరీరహీన దివ్యవాక్కులఁ, బల్కె
నరముఁ గోరుఁ డించుఁ బలికె నదియు. -౫౬

క. సురరిపు లది విని స్వేచ్ఛా
మరణం బర్థింప నద్ది సుం టోటు పలాశ్ర్క,
మరణం బన్నీ కావున,
మఱి సురదైత్యుల కజేయు మహామం గనుఁడీ. -౫౭

క. ఇటు దేవీపరినర్థిత
పటు దర్వ శరీరు లగుచు వారి జలములన్
నటదూర్ములఁ నటియింతురు
చటిలిం ప్రాణేశ్వరుఁడైన నట్లి జలసత్త్వమునేఁ. -౫౮

మధు కైటభులు బ్రహ్మను ధర్షించుట

క. యాదృచ్ఛికముగ నొకనాఁ
డాదైత్యులు కాంచి రందు సజ్జాసనునిన్
వేదంబులు నలుమొగముల
నాదవినోదంబు చేసు నందించు విభున్. -౫౯

క. ఆచతురాస్యుని వాకిలి
చూచినమాత్రముసఁ బొంగి శోకాంత మెఱుఁగున్
మూఁచించిరి, భుజయుగ్మము
లే చేయుము, దిగుము గద్దె లేకున్నయెడ్ల. —౧౧౧

క. మూభుజములలీఁట చనం
గా భాగ్యమునలసి నీవు కనుఁబడినా నీ
శోభాస్పద పద్మాసన
సౌభాగ్యము నీకభోగ్య సదనము సుమ్మీ! —౧౧౨

ఉ. ఆ మధు కైటభుల్ బలమదాంధులు తన్నిటు ధిక్కరించి మూ
ఁడా మొనసేంప ముట్టినఁ, నజి బ్రహ్మ విచారిణ సేసె దక్షుఁడై,
నామము రూపభేదములు సంయుగ మిం దొనఁగూడ వీక శ్రీ
ధాముని నేలుకొల్పులకు విధాన మటంచు వినిశ్చితాత్ముఁడై. —౧౧౩

సీ. మాధవా! నిద్ర లేలె మ్మనాథనాథ!
హరి! నమజ్జనదుఃఖాపహరణ! లెమ్ము;
సర్వలోకేశ! లేవయ్య, సర్వశక్తి!
లేనిచిగా దుష్టసంహార! దేవదేవ! —౧౧౪

తే. శరణు సర్వజ్ఞ! రక్షింపు సురశరణ్య!
అఖలవిశ్వంభరా! విశాలాక్ష! శరణు;
ఆతితాయుల్గా నిల్చినా రసుర లదిగో;
అయ్య లేనయ్య! యేలనయ్యా యుపేక్ష! —౧౧౫

క. ఆమ్మండ్రడి యీ తోజఁగుసఁ
గీర్తించియుఁ జాల తడవు కేశవునిద్రా
పూర్తిం గానక బ్రహ్మాణుఁడు
కర్తవ్యవిచారకలనఁ గావించెఁ గడుక్. —౧౧౬

ఉ. ఈ పురుషోత్తముండు నదురించెడిఁ గన్నులు మూసి, యింతిగా
లేపిన లేవఁడాయను, జలింపఁ డొకింతి గతాసువో చునక్,

శ్రీపతి యోగనిద్రకు వశీకృతుఁ డౌట ధ్రువమ్ము, శక్తి సు
మ్మీ పరమేశి, తథ్యము, భజింతు ననాథశరణ్య దానినే. ౮౬

తే. నిద్ర హరివశమై లేదు నిశ్చయమ్ము;
హరియె యున్నాఁడు నిద్రావశాత్ము డగుచు;
దేని కెవ్వఁడు వశుఁడో, యద్దాని కతఁడె
దాసుఁ డోఁగాక, యీశుఁ డేదారి నగును? ౮౭

తే. సృష్టిపాలనలచుఁ గారి శ్రీవిభుండె
కింకరుండైన శక్తికిఁ, గింకరులము
నేను శంభుండు నీ జగన్నివహ మనుచు
యోగనిద్రా స్తవము భక్తియుక్తిఁ జేసె. ౮౮

బ్రహ్మకృత యోగనిద్రా స్తవము

ఉ. ఆగమసూక్తిచేత జగదాదివి నీ వని జ్ఞాతమయ్యెఁ, బ్ర
త్యేగురుఁ డీ యధోక్షజుఁడు దేహ మెఱుంగక యిట్లు నిష్ఠురం
దోఁగుట చూచి నే నిటులఁ దొట్రిలఁజూచి విసిగ్గయింతుఁ, జ
ల్లీ! గణుతింప నీ బహుళలీలల నేవిబుధుండు శక్తుఁడో? ౮౯

తే. ఈజగత్కర్త్రి చైతన్యహీన మైన
ప్రకృతిగా నిన్ను వర్ణించి సలుకుసాంఖ్య
లెంతి మందవిచారులే? యెట్లు బడిమ
యీ హృషీకేశుఁ చైతన్యహీనుఁ జేసె? ౯౦

క. నీ నానాగుణసటిన వి
ధానం బెవఁ డెఱుఁగఁ జాలుఁ, దల్లీ! నను సం
ధ్యానామమునఁ ద్రిదళము
ధ్యానింతురు మూఁ డవతులు తాత్పర్యమునఁ. ౯౧

తే. బోద్ధలకు బోధకారణబుద్ధి వీవు,
దేవసుఖపేతు నైన శ్రీ వీవ దేవి!

సకలజనముల కీర్తియు శ్రద్ధ నీవ,
మతియు రతి నీవ, కాంతియు ధృతియు నీవ. 30-1

ఉ. అక్కడ వాక్కు నెన్నిరుగు, నందు మనస్సు నినృత్త మూను, నే
నొక్కటి నేర్వ దాసఁ గస నోప నటించు, నసంత మైన నా
వాక్కులు దాని సిద్ధాసనవాయు వటంచును, వేదమాతయే
చిక్కు నఁ జిక్కఁ నిన్నెలియఁ జెప్ప, నిఁ కేరికి సాధ్య మూ నుమాళి

ఉ. తర్క కోటి ప్రమాణశతంబుచేత
నను నెఱుఁగ నైతినే బగజ్జనని వనుచు,
నేఁడు ప్రత్యక్షముగ హరిద్రఁ జూచి
మొఱఁగితిఁ, నిను హరిహరు లెఱుఁగ రంబ! 30-3

క. నిర్వాహ యని నినామ
నిర్వాహ్యతి లేకుండ ప్రశాంతియాస్థికవిభులం
దే నిగమమము చేసిన యు
ద్గ్రాహకరము సురల కెట్లు లందును? జననీ! 30-4

క. కావున దేవతలకు నీ
వే నృష్టిప్రదవు, విష్ణుఁ డంతి పిలిచినిఁ
జేవం; డీ మధు కైటభ
దేవారిభయంబు నీవె తీర్పుము తల్లీ! 30-5

క. అయ్యో బలదర్పితులై
యు య్యసురలు నిలిచి రెదుట నీ దుష్టులతోఁ
గయ్యం బొనరింపఁగ భయ
మయ్యెడి, రక్షింపు శరణ మంటిని దల్లీ! 30-6

ఉ. నీపదసంకజంబు లెద నిల్పి భజించుచు నన్యదేవతా
రూపిణ చేయు నాయుచును లోకవిధాత్రివి కామదోగ్ధివా
నీపరమైన భావనల నృత్యము సేయుచు నీపదంబు లా
లాపము చేయుచుఁ నినుఁ దలంచుచుఁ జొక్కు మనాథ్మలే కృతుల్.

తే. ఇంత ధీశాలి విష్ణు బంధించినావు
నిద్రయే సృష్టి తల్లి! సన్నిద్రశక్తి!
యిప్పు డీవిష్ణుతేజస్సు నితరమైన
సుభగగుణంబు లేమాయెనో చూడు మంబ! 30-

తే. ని న్నేమంగుదులే, జగన్మనహ మెల్ల
భావమూత్రాన సృష్టించి పరమదేవి!
యాత్మసర్జిత మోహజాలాంతరమున
నాడుకొందువు నటుడు నాట్యమునసట్లు. 3౯౮

క. నే నెఱుగగ నీ లీలల,
నీ నిజలము సృష్టిచేసి స్వేచ్ఛాన్మృష్టిం
లీనము చేయువు నీయం
నే, నను నిపు డడ్డ చేయు నెంచెనొ తల్లీ! 3౯౯

క. మరణమునకు నే పెజవను,
హరింపు వాంఛింతువేని స్వహస్తంబుల
దురితాత్ముల చేతుల దు
ర్మరణపు టపకీర్తి తెచ్చి మనగ జనకే! 3౯౯

క. బాలా లీలా గూఢము
దాలిచి పాలించు సన్నుఁ, దగ డన్న నిటా
నే నెవ్వనను మీ కాలుని
నేలా ప్రళోకివి మీఁదట! నీలు చనుమమ్మా! 3౯౯

క. బహుముఖముల సుని నేచుఁగ
ద్రుహిణుం గొను యోగనిద్ర యోసిత చనుగుం
స్వప్నహ గలుగ విష్ణు నవయున
సహవాసము నాసి నిలిచె సంకాశముకా. 3౯౯

ఉ. చేతనంబు లేని శ్రీహరిదేహంబు
యోగనిద్ర విడువ నొక్క-సారి

తెఱచి కన్ను, లొడలు విఱచి, స్పందించుచు
నావులింప, వేద యుట్టి యుబ్బె. 3౧౫

శ క్తి స్వ రూ ప క థ న ము

౪. అది విని సంకేయాయ్న లయు చుమ్మును లిల్లని ప్రశ్న నేసి, నీ
వినతెపురాణజాత! యుమి విస్మయ మయ్యె భవత్ప్రశానకం
బిది కడు నద్భుతం బటంగ మెన్నడు నిట్టిది, సృష్టికారణా
స్పదుడు విరించి, పాలకుడు శౌరి, లయంకరుడీశు డందురో!

౫. అందు జనార్దనుండు మహదాత్మతనర్చ్ర పినాకి సచ్చిదా
నందమయుం డసంఖ్యుడను నాతనినుం జూడ్యుడు సర్వశక్తి ని
ష్పందుడను సర్వకర్త శుచి స్వాపనియోగ్ర వినాశకర్త్ర లీ
లయ్యెం దయుడు బల్కు మొకశక్తి జయించిన శక్తి రూప మెట్టిదో!

౬. ఏను రాజ్ఞి! తదుద్భవం బచట! నట్లీశు జగన్నాథు నా
స్థానసుం గొనియాడి జాలి నవనీ! యుత్యంతాద్భుతం బయ్యెడిన్,
వినతెపుంగొడె మ్యాగశేష్య! హృదయావిర్భూత సందేహజా
ల వినోదంబులు జ్ఞానభక్తిమయి లీలం ద్రెవ్వి ఛేదింపవే. 3౧౭

౭. చిఱుసు మ్యాత్మ యుమాసమేతుడయి యుం డొండ సూచించు ప
ల్కు: వహస్యం బిన, తీవ్ర నేమ నది ముక్తోకంబులందుం జూ
చుచునుండంగ నొకండ డేని, పిఱిసంజాతాది మూర్ఖులే
యొఱుగంగా లే రిల నారదుండు కవిలుండేకా నాకు సాధ్యంబగా!

౮. ఆ నారాయణుడు ఎనిదేవుడు సనుం జాద్యంతశూన్యుండు దే
వానీకానవదక్షుడు ఎఱిష్యుడు విరాణ్ణిర్యాం పటంచుక్ గదా
శ్రీనాథుం బుమయోత్తముం హరిసుడ జ్ఞాన్ గాన్గొన బీతాండుక్
ధ్యానాథిష్ఠితుడీ జీవ కోటులు తదోధస్యాన్ని శోదిస్తురా! 3౧౯

౯. మఱియుం గొందఱు మఱ్ఱి రీశుడు సంభావించి నారీమనో
హరు నాగాంబను నాగహారుడు బుసంహారుక్ మహాదేవు శం

కరుఁ బంచాస్యు హేమాంశుశేఖరు జగత్కల్యాణకృత్త్ర్యంబకున్
హరు హుంకార విభూతి మన్మథ మహాహంకార లంకాముఖున్.

క. ఉద్యంతోడ సమానుఁడు
నా ద్యుమణిని నుభయసంధ్య లర్ఘాహమునం
దాద్యం డగు ధ్యానింపఁగ
నుద్యోగించెదరు వైదికోత్తములు ద్విజుల్. 3-౧౧

క. కొందలు కొలిచెద రగ్నిని,
గొందలు కొలుతురు మహేంద్రుఁ, గొందలు సవితన్;
అందఱు సఖికుఁడు విష్ణుం
డందురు బుధవరులు గంగఁజుట్టలు నదులన్. 3-౧౨

సం. ప్రత్యక్షము, అనుమానము, శబ్దము అని ప్రమాణములు మూఁడు. కొందఱు ఉపమానంబుతో నాలు గనియు, మఱికొందఱు అర్థాపత్తి గలిపి ఐదు దనియు, మీమాంసికులు అనుపలబ్ధితో నా ఆఱనియు, ఐతిహ్యమును జోడించి పౌరాణికులు ఏడు నియు, వచించుదురు. సంతతి యొక్క ప్రమాణములను నోడివినను, పరబ్రహ్మ మొక్కప్రమాణము కంటరాదు గావున.

తే. శ్రుతి విచారించి ప్రత్యక్షగతిఁ దలంచి
శిష్టసమ్మతమున దృష్టాంతచింత చేసి
తెర్క మొనరింపనలె బుద్ధి దఱచి తఱచి
యిది పురాణముల్ మనులు కీర్తింపఫలము. 3-౧౩

సీ. సృష్టికు లోకంబు సృష్టించుశక్తియు,
సైకుంఠసందుఁ దద్భరణశక్తి,
హరునంచు సర్వసంహారకశక్తియు,
సంప్రకాశకశక్తి సవిత్రునందు,
దహనునిలో సర్వదాహకశక్తియుఁ,
బ్రేరణశక్తి సమీరునందు,

నాదిశేషునియందు నాదికూర్మంబున
ధరయందు నున్నది ధరణిశక్తి,

శివుఁడు కుండలి విడిచిన శివత నొందు,
శక్తిసానున కసమర్థసంజ్ఞ చెల్లు,
గమనభోజనముల శత్రుదమనమందు
శక్తిసానంబు సంధ్యాంబు జగతి నెందు. 3-82

క. ఆశక్తియె సర్వగతం,
బాశక్తియె సర్వమోని, యుదియో బ్రహ్మం,
బీశం, బని యెఱిఁగి బుధుం
డాశక్తియుపాసనంబు ప్రారంభించున్. 3-83

క. హరి హర విధినుత మైనన్,
నుతభాగ్ని యనేమిపు సూర్య వాసవు లైనన్,
సుర లెవరుం దమ యనులే
ఖనుపై బ్రుంగెదరు శక్తిగర్జితు లైనన్. 3-84

క. సగుణం బని నిర్గుణ మని
యగు రెండు నిధంబు లదిగు; నందు సరాగుల్
సగుణముఁ గొలుతురు, నిర్గుణ
మగునం జొత్తురుగుదురు విరాగులైన యతీంద్రుల్. 3-85

క. వరియించిన నన మదిగో
కనుఁగొంచును విధివిధానకలితార్చలఁ ద
ద్వనితాస్యాపరినర్జిత
ఖనతోయ్యాలు పెక్కు - లుంద్రు కలిలో మనుజుల్. 330

మ. అదె బ్రహ్మాండము సృష్టి పాలనము సంహారంబు గావింపు, న
య్యది ధ్యేయంబు విధీశకేశవులకున్ యజ్ఞాదికర్మంబులం,
దది ప్రాపించెను నారదుండు విధిచే, నాతండు గోవిందుచే,
నది పారాశరి నిత్యసేవ్య మని నా కాదేశముం జేసెఁ గా. 331

క. అనవరతసేవ్య శక్తియె,
నినఁ జనదు తలంప రాదు వే ఱను నుపవుల్,
వినికి గల బుధుఁడు కన్నుల
కనఁ దేఁ జక్షిహీను ఘనజడిమంబుఁ!

33

ఉ. శక్తిరూప మిటు ప్రసంగించి సూతుండు
పరవశాత్ముఁ డగుచు భక్తియుక్తిఁ
గనుల హర్షబాష్ప కణములు దనుకఁగా
గోట మిటి యుండుఁగొనియెఁ గథను.

34

హరి మదుకైటభులతోఁ బోరుట

ఉ. హరి నేత్రద్వయబులు వీడి నాసికయు నాస్యంబుఁ విసర్జించి కం
ధరభాగంబు వ్యాపించి బాహూహృదయాంత్రశీర్ష మూర్ధస్థలిఁ
బరిపూర్ణంబుగ వీడు లిట్లు వసుధ సర్వాంగముఁ వీడి యుం
బరమార్ణంబున మోగ్నఁ జిత్ర మిలలో భద్రప్రదాతృత్వమ్.

35

క. జృంభాసంరంభుండై
సంభితగూపంబు వీడి సదోజాతుం
జృంభిత చేతనుఁడై హరి
యుంభోజజుఁ గాంచె నెదుట నత్యంతాస్తున్.

36

క. జలధరగంభీరధ్వనిఁ
బలికెఁ హరి, తెపము నదరి వచ్చిని వేళా?
యులికెద వేటికి? చింతా
కులతం బొక్కెఁద వ దేలకో? విధి! చెప్పుమా.

37

వ. అని యాదరంబున నడుగు విష్ణుదేవునకు బ్రహ్మదేవుం డి ట్లనియె.

ఉ. దేవా! యీమధుకైటభుల్ శ్రవణపూర్తిఁ నీకు జన్మించి బా
హావిస్ఫూర్జితదీర్ఘదేహులు మదాంధ్యాయత్తచేతస్కులై,
నావెంటం బడినారు ఘోరముగ జన్యం బిట్లపేక్షించుచుఁ,
లేవయ్యా ననుఁ గావ; నీరిశిరముల్ ద్రెళ్లింపవయ్యా, హరీ!

38

క. పలికెను బహు లి ట్లని హరి :
నిలు వత్తా! యింక నీవు నిర్భీకుఁడవై,
పోలియుంతు నిపుడ వీరిం
దలియు గతాయులుగఁ బోరఁ దివుమట నాతో. 33౯

శా. ఆలో నచ్చటి కేగుదెంచిరి మదాహంకారహుంకార లా
భీలాలోలతదీర్ఘజిహ్వలు మహావేశంబుతో వార్ధి క
ల్లోలాందోళన నూఁగులాడుచును బర్వుల్ వాపుచుఁ దైత్యు ల
న్నలఁగోఁచి విరించి నార్చి రొగి బ్రహ్మాండంబు భేదిల్లఁగా. 3౮౦

క. పంచా! సహాయుఁడవై
యుం దేతెంచితివె నీకు నీతఁడు తోడా?
వ్రయందింతుము నిను నీతని
ముందరనె నిలుము పోక పోకుము నాతో. 3౮౧

క. ఇతని సహాయోగంబుల
యుక్తిశక్తి మంతయును బోన హరియింతుము, పో
నిత మొనరింపుము, కాదే
బ్రతికెము దానోస్మి చనుచుఁ బ్రార్థించి మముఁ. 3౮౨

శా. ఈ మధ్యుక్షితభాసుర మిదాంధ నచస్సులు నాలకించి, యు
ద్దామయుసాభిసంధుఁడై పడయు, దానవవైరి నచించె వారిఁ,
బూ మద నిస్వాచే యుడిగెఁ, బోకు కుచించుసదేమొ పోర నా
తో మతి లేం డిదే సమరదోహలినై నిలుసుంటిఁ జూపుఁడీ. 3౮౩

క. పలుకుచునే యిటు నిలిచెఁ
నిలువుగఁ దేజస్సు దిశల నిండఁగ, దనుజుల్
తిలకింపఁగ నచ్చెరువడి,
యిలరఁగ వెఱి యుడిగి బ్రహ్మ, చుచ్యుతుఁ జెంతకఁ. 3౮౪

క. లేచినవిభు నా దైత్యులు
చూచి క్రుంగఁ మండిపడెను సూత్ర్-లతో, సం

కోచింపక హరిశ్రీ యు
ద్ధాచరణకు సిద్ధు లగుచు నాచ్చెరి పెలుచన్. 3౮౫

ఉ. అంత నిరామయం బగు మహార్ణవసంచల మూర్మిమాలికా
సంతతులందుఁ గా ల్నిలుపఁ జాలని పోల్పున మహోద్ధతంబు న
త్యంతభయంకర మ్మగు మహాసమరం బొనరించె శౌరి యా
సాంతము వారిశీడ నసహాయుతఁ బంచసహస్రసన్నముల్. 3౮౬

క. కాఁ తెనుబోఁతులద్వంద్వము
మీఁటి రుషద్వృషభరాజమీఁదఁ గవియుచుఁ
బోరేములు వాలు భంగిని
బోరిరి మధుకైటభులును బుసిపోత్తము లొగిన్. 3౮౭

క. మధు వలసెనఁ గైటభుఁడుఁ,
మధుపుఁ గైటభుఁడు బడియె, మఱి కైటభుఁడున్,
మధుఁడై మఱి యుగ్రవిక్రమునఁ
బ్రభనం బొనరించిరి వారు పర్యాయమునన్. 3౮౮

తే. ఆ నిరామయమైన యీ కార్ణవమున
నీ మహార్ణవ మైన సంగ్రామమునకుఁ
బ్రేక్షకులు నిన్నుఁ బోలఁ జూపింపక్షమఁ దగు
మోగవద్రయుఁ గ్రీడింపఁ దోఁగు విధిఁగు. 3౮౯

క. ఇక్కరణిఁ సంకర్షణుఁ
డొక్కఁ డొగిఁ విరతి లేక యుగ్రాహవ మా
రక్కసులతోఁ జేయుఁగఁ
జొక్కఁడు హలచక్రజముగఁ, జొక్కఁడు వైశ్యల్. 3౯౦

ఉ. పంచసహస్రసన్నము లవారణ మున్న మొనర్చి యుంటఁ దా
నుంచెఁ ద్రివిక్రముం డిది విచిత్రము ప్రొద్దుపుఁ డన్నఁ, జీఁకఁ బా
కించుక ప్రొద్దు నన్ను గనిపింపరు దీనిఁ జేసి పేర్చు వేఁటఁ గా
యుంచితశౌర్యముల్ బలమహోత్త్వము నేమయి? నందుఁ బోయినో? 3౯౧

క. చింతాపరుఁ డగు హరిఁ గని
గంతులు వేయుచును విజయుగర్వితు లగుచుఁ
సంతోషము పొంగఁగ నసు
రాంతికునకు ననిరి దనుజు లంబుధరవళిఁ. 3౫౨

ఎ. పాప మడలసినావు బొబాలుయుద్ధము చేసి,
బలము లేదు రణము సలుప, నసుమ
ర్దోస్మదాస్థ నొసట డాసోస్మి యుసనయా,
కొమ్ము సిరా మొనర్ప లేకయున్న. 3౫౩

ఏ. నాల్గు భుజము లున్న నీశ్వరుం డిడె నన్ను,
నిజము లేమున్నే, ముందు నన్నుఁ జంపి,
ముఖరస్థుడా నాల్గు ముఖములపురుషుఁడఁ
జంపువాఁడు మింతఁ జండభంగి. 3౫౪

ఐ. ఈ మహాసురు లెవ్వరాడఁగ
నీమంబు మెచ్చుకొందురు తీయుఁడనుచులక్
వేసంబుఁ బ్రాపింపుఁడు
మీ మనస్తైర్యబలుల కోసఁగి నన్ను డెయిర్యాస్థిఁడఁ. 3౫౫

ఒ. రోమము రోమాంతరముల
నీమనుల్, ధీ సహిత నిశాస్త్రులఁ బోఁడ,
నీమనుఁ బుణే బాలుఁడఁ,
నీమంచితి స్థిరవివేకము గనుఁడీ! 3౫౬

ఓ. పంచసపాశనస్త్రములపాటు విరామము లేక పొసిఁగో
దంచితినన్నిఁ బోరిలిసి దక్షత నొక్కఁడ నేను, మీరు రా
క్రంచఁగ నవ్వినన్ను విరసించిన నిన్నటిపాటు మాను లాజి, నే
కొంచెము విశ్రమించి మఱి కుండెదఁ బోర, నొకింత యాగుఁడీ!

ఔ. ఆ దానవోదయసామంత్యములు వైత్యేద్వంద్వ మాలించి స
మ్మోదం బంది జయంబు నిశ్చయముగా బుద్ధిఁ విచారించి యా

నా మూరంబు తొలంగువార మిదె నీ వర్థించు విశ్రాంతి యీ
లే దంచున్ నెప మేల మా కనుచు దూరీభూతులై నిల్చినన్.

ఏష్ణ కృత దేవీ స్తుతి

క. అతిదూరము వా రరిగినఁ
జతురుజుఁడు చింతచేసె సంయతమతి యై,
దితిసుతమరణోపాయము
నతనికి నతిదీక్ష చింత నాశ్చర్యంబై. 3౫౫

క. విద్యుద్దేహాస్ఫూర్తి స
ముద్యోతిత మయ్యె జ్ఞాన మూహాతీతము
ద్యశ్రీదేవీద
ద్యద్యత్ స్వచ్ఛందమగుణ యుక్తి లటించున్. 3౫౬

శా. అయ్యో, పంచసహస్రవర్షకృత మీ యాయోధనం బంతయున్
నయ్యెన్ వ్యర్థము, వ్యర్థమయ్యె శ్రమ, మూహా, యెట్లు పోరాడఁ? నీ
కయ్యంబుం బొనరించు కే ఫలము శక్యం బౌనె ప్రాపించు నే
నెయ్యోజన్ మధుకైటభప్రమథనం బీవేళ సాధించెదన్! 3౫౭

క. దీనుఁడు రోగియు నాస్తం
డేనియు మరణింప దాన, యిమ్మహిలోనన్, ఈ
దానవుల బలమదాంధులఁ
నే నెటు మరణింప నిచ్చగింప నొనస్తున్? 3౫౮

తే. అఖిలకామప్రదాత్రి విద్యాస్వరూప
శక్తి యొక్కటి తీవే నాకు శరణ మిపుడు,
సుప్రసన్నాత్మయై చుచి చూచుమనెడలఁ
గోర్కె సిద్ధించు, నీకది కొఱఁతొండు లేదు. 3౫౯

క. నగ నొందుచు నటులన్ హరి
గగనంబున మోగనిద్రఁ గనె సిద్ధార్థన్,

మొగిడించి దోసిలి వరదఁ
భగవతి నుతియించ మోగివర్యుం డిటులఁ. 3౬౪

క. దేవీ! మాయ! నమస్కృతి
ావింతును, సృష్టిహరణకర్త్రివి నీవే,
నీవే యనాదినిధనవు,
నీవే శివ భుక్తిముక్తినిధివే చండీ! 3౬౫

క. నీరూపమ్ము నరూపమొ
నీరూపమొ యెఱుఁగ నేర, నీచరితంబుల్
నేర నపారము లెఱుఁగఁగ,
నేరితి నీ కతకొంత నేఁడె నీమహిమంబుల్. 3౬౬

ఉ. నీవు నన్నుఁ బూన సిద్ధానకుండ నైతి,
నిజించి యెఱుఁగకుంటి నజాచ్యుతాఖ్యా,
నీవు విడిచినంత నిర్విద్రవ శక్తుఁడ
భయదవహా సంసృతిసాగరుండ నైతిన్ 3౬౭

క. పూరంబుగ నే నోపని
వారిధినీరముల నసురవర్యులనోడన్,
నీరేగ నా లం వాఱెను,
నీరిలదీ ప్రాణప్రాణవితత మయ్యున్. 3౬౮

ఉ. తల్లి! నదంగముల్ నుడిసి తల్లడ నందిచునుండ నుల్లమం
పల్లసఁ దోఁచ నీవరమహాస్త్ర లస త్పటుసత్ప్ర లంచు, నా
పల్లవపాణినాథు నను నబుజసూతిసుఁ జంపఁగాఁ గృపా
పల్లవితాంతరంగ వయు పాలస నేయఁగ వేఁడదఁ బనుట. 3౬౯

ఉ. తన్ను నమస్కరించి కనుఁ డైన్యము నోరఁగ నిట్లు వేఁడు నా
పన్నుని నాసుదేవ్యుఁ గృపాసదృష్టులఁ జూచి ధైర్యసం
పన్నుని నీయుచుఁ, బాసగభస్తిమనోజ్ఞ సుధాప్రసారమా
చిన్నిస్మితంబు దేవి ముఖసీమ వెలార్చి నచించె నీగతిఁ. 3౭౦

చ. అభయ మొసంగినా నిదె జనార్దన! పోరుము వీరిపోడ నీ
యుభయులనంచనంబునన యోర్తువు గాక విమోహితాత్ములన్,
శుభ మగు నీకుఁ బో, మ్మిపుడ నూచెద వీరల జంద్రబాణస
స్నిభ మగు వక్రదృష్టి, నపనీతమనస్కులఁ జేసి మించుచే. 32

క. భువనేశ్వరీప్రియవచ
శ్శ్రవణంబున మాధవుం డపారకుఁడై, మూ
హావరంగంబున నల్లెను
లవణాంబుధి సింహనాదరణితము గాఁగన్. 33

మధు కైటభ మర్దనము

మ. మరలన్ సంప్రథనోన్ముఖుం డగుచు భూమ్యాకారంబు దాల్చుటకై
హరి నిల్చున్నవిధంబు గాంచి యసురుల్ హర్షాత్ములై రంగ సం
గరరంగంబున కొక్కఁ డాటున సముద్యద్వీరుఁడై యుద్యమో
ల్కరి విష్ణుం బ్రభవిష్ణు జిష్ణు నమరారిధ్వంసి నీక్షించుచున్. 34

క. నీలు నీలుము మహోగ్రమూ!
నలుపు చతుర్భుజ! వైజయంతి సమగ్రము మంగళా,
బలియుఁడు జయు మొందును, దు
ర్బలుఁడే నొకవేళ దైవవశమున గలుగుట. 35

క. రావున జయాపజయములు
దైవాధీనములు గాఁగ దర్పించి నిన్నే
భావితుఁడు పొందునో కా
ప్రావిధేయుఁడ వీటుపోల్పఁ బ్రభమపడఁకు సుమ్మా. 36

క. ఎందఱి దైత్యులఁ జంపితి
ముందటికాలమున నీవు భుజబలశక్తిన్,
డిందితివి నేఁడు మీఁదట
నిం దనుమెద మిపుడ పోక నీలు నిలు మింకన్. 37

తే. ఆ మహాబాహు లిద్దరు నడ్డ మగుచు
బవరమున సిల్వ నాచతుర్బాహుఁ డపుడు,
దృఢముగా ముష్టి సంధించి ధిక్క-రించి
మీఁద లంఘించి యసురల మించి పోడిచె. 321

తే. అమ్మహాం బగు హాటముష్టిహతి కొకింత
సంచలించియు నల్చి కుప్పించి వాసు -
దృశముష్టులఁ బొడిచిరి పొదివి వారి
నణము చాపణ మయ్యెఁ బరస్పరమ్ము. 322

తే. కొంతెకాల మిట్లు ఘోరయుద్ధము చేసి
సంధిబంధ మెల్ల సడలిపోవ
బేలమాయ్ఁ బరఁ డ చాలి గొల్పుచు మాని
చుండఁగాము సున్న చుండబవంక. 323

తే. ఆ సంగరాజుఁడు సాస్త్రంబు నెఱిఁగి సహాయశూన్యుఁడై త్రిపురారుణం
బౌ నేత్రద్వయము నాసవద్వీడుమ్ము గత్యంతముఁ జిల్చి పై
నసురవ్రాతఁ బినిట్టసాసమున దిగ్భాగంబు లెల్లం గ్రమి
ధ్వాంతం బీయఁగ చూచవేండ్రములు తల్లో పై కిట్టి నిక్షేపగతిన్.

తే. అంతటు చేసి మోహనముభాజ్జముసందు నెలాగ్నిఁ జండికా
ర్చంతము పొల్లకుండసిత శాంతిసమంతము దుష్టదైత్య ధ్వ
ర్యాంతము చాఁగఁబోకరసాస్త్రము నా మృదులస్మితమ్ము దే
వాంతకు లిద్దఱిన్ ముసిచుఁ, గాసి ముందె దృగంత కాంతులన్.

తే. దన వికస్వన వీవ్య దవిండి చానభ
ప్రహరణ ప్రాణారంభములు సహరి,
చుటిగాయఁబోక హాసదస్ర్తాలు
మీఁటి కన్నులు మిలమిల్లు నొలిపి,
పిక కీ కాంచిక ప్రేరిత శ్రీరాగ
సూతభల్లంబులు సుఁడే చెప్పులు,

ప్రావృట్టటిల్లతోపమ నవ మల్లికా
వర్షధారల జివ్వా బడలువరచి,

ధూమకేతురూక్ష ధూమ్రనీలోత్పల
శూలహతుల నవయవాళి నొంచి,
కామపంచబాణ కమనీయ ఘోరమై
దేవినక్రదృష్టి తేజరిల్లె. 3-8

క. పంచేంద్రియ సమ్మోహన
చంచ త్పన్మాత్రదృష్టి సాయక హతులన్
వంచితులై యసురలు వీ
క్షించుచు ననిమేషు లైరి శ్రీశివమాయన్. 3-9

క. కర్తవ్యవేది దానన
హార్తయు దేవీప్రయుక్త హాసప్రగంతా
వర్తమాతాద్వర్షిన మో
హార్తులుగా వారి నెఱిగె నాక్షణమందున్. 3-10

క. వారికి హారి జలధరగం
భీర మనోహారి ధీర విశదస్వరుఁడై,
ధీరాజిల, స్మిత మధుర, సు
రారుల వీరత నుతించి యనె నీరీతిన్. 3-11

ఉ. వీరవరేణ్యులార! యతివేలము మీ రణకౌశలంబు జే
వారులకోట్లలోఁ బెనఁగు లాడితిఁ గాని యెఱుంగ నెన్నఁడీ
సారము మీపరాక్రమ మసాధ్య మపూర్వము, మేలు, మెచ్చితిన్,
కోరుకొనుండు మీర, లగునట్టి వరం బది యెట్టిదేనియున్. 3-12

క. భువనానందవిధాత్రిని
భువనేశ్వరిఁ గాంచి మోహమూర్ఛావశులై,
యువలేపం బభిమానము
చివురింపఁగ వారు మాఱు చెప్పిరి వారిక్. 3-13

తే. యాచకులు గాఁగ మము నెంతువా రమేశ!
నేమె దాతల మగుదుము, మెచ్చు వచ్చె;
నీ నియుక్త మమోఘంబు నిరుపమంబు,
గోరు నర మేదియే నిచ్చువార మేమె. 3౮౮

క. వెంటనె హరి యా యసురల
జంటను ప్రార్థించె నిట్లు సంతుష్టులనై
యుంటిరయే నాచే మృతిఁ
గొంటకునై యిచ్చగింపఁ గోరుదు మిమ్మున్. 3౮౯

ఉ. హరివరంబు వించు నసుర లచ్చెరు నంది
మోస పోతి మంచుఁ బొగిలి మిగుల
నేర్పుచింత చేసి తిలకించి రెల్లెడ
నీరు తప్ప లేని వారిరాశి. 3౯౦

ఉ. వార లంత నిట్లు పల్కఁ గి హరిఁ జూడ,
నీవు మా కొసంగినావు నరము,
సత్యసత్యవచన! నిర్వహింపు ప్రతిజ్ఞ,
చంపు జలము లేని సమతలి మము.

ఉ. దానవవైరి చుంతట సుదర్శనచక్ర మసంతవక్త్రముఁ
ధ్యానము సేసి నెమ్మది సురాసుల కిట్లని పల్కఁ మందహా
సాననభాసురుం డయి, తథాస్తు నరంబు నిజంబు సేతు మీ
ప్రాణములకుఁ హరింతు నిదె వారివిహీన సమస్థలంబునఁ. 3౯౨

తే. దేవ దేవేశుఁ డిటు పల్కఁ దివ్యశక్తి
నూరువు లొనరించె బహుళవిస్తారములుగ,
జలముపైఁ జూపి నిర్జలసమతలంబు,
పల్కఁ మధుకైటభుల కిట్లు పరమగురుఁడు. 3౯3

ఉ. ఇనుట లేదు సలిల మిం దుంచుఁడు శిరంబు,
లేను సత్యవాక్కు నిపుడ యీదు;

మీర లట్ల వరము మీఱికుండఁ బ్రతిజ్ఞ
నెఱపనలయు మరణనిశ్చయమున. 3౯౪

ఉ. యుక్తివివేకు లా చనుసురయోధులు శ్రీహరిసంప్రయుక్తధీ
రోక్తులు వించు విష్ణు విపులోరుతలిం బొడగాంచి జీవనా
సక్తి మదిన్ విచారణము సల్పి యుపాయ మెఱుంగుచున్ మనో
శక్తి సహస్రయోజనవిశాలశరీరులు గాఁగ వర్ధిలన్. 3౯౫

శా. దేవేశుండు త్రివిక్రముం డసురవిద్వేషిప్రయుంజానమా
యావిజ్ఞాని నిమేషమాత్ర జఘనాయామంబు దైన్యాస్పదా
లావిస్తార మొనర్చి పిల్చె, నసురల్ సంభ్రాంతులై విష్ణుమా
యావైదగ్ధ్య విమూఢ చిత్తత ననన్యాచుంబితులై యుండఁగా. 3౯౬

క. లక్ష్మీక్రీడాస్థానం
బా క్ష్మాదేవీప్రసారితాకారం బా
లక్ష్మీనాథుని విపులా
సూక్ష్మోరుమహత్త్వ మపుడు చూచిరి దనుజుల్. 3౯౭

క. మధుకైటభసమాహ్వానము
మధుకైటభు లాలకించి సురు లాడకఁ గ
ర్వ్యధులై తమ శీర్షంబుల
నధివాస మొనర్చి రప్పుడు హరియుం బ్రీతుఁడై. 3౯౮

క. నఱికెను మధుకైటభభా
స్వరశీర్షమ్ములను జక్రి చక్రప్రధారన్,
పరివర్జితజీవం బగు
సురారియుగళమును ప్రభ్వి చనుచెలు లొసఁగన్. 3౯౯

క. యాదోరాశి వారల
మేద స్సెల్లెడలఁ బర్వి మేదుర మగుటన్,
మేదిని యను పే రల్లన
మేదినికిఁ; నభక్ష్య మయ్యె మృత్తిక దానన్. ౪౦౦

ఆ. మీరు కోరినట్టి సారపుణ్యచరిత్ర
విశదపరచినాఁడ విస్తరముగ;
వేదనిర్ణయంబు వినుఁడు ముహూర్తికిఁ
బరమశక్తి యొకఁడు పరతరంబు. ౪౦౧

స్రగ్ధరా. ఆ మహామాయయే యీ మహావిద్యయే
భీమదారాధ్య యీ దేవదైత్యాళికిఁ;
జేమెయే నిర్గుణాఖ్యాపరాశక్తి యీ
నామెయే యీ గుణాఖ్యాపరాశక్తియున్. ౪౦౨

పుత్రార్థియై వ్యాసుఁడు తపము సేయుట

వ. ఇట్లు సూతునిపలుకులు విని ఋషు లిట్లనిరి. ౪౦౩

క. సూతాత్మా! నీమాంచంబులు
సూతనుపుల నిప్పుడుగూడ సూనవు, భవదం
ఘ్రీతంబు బుధ మధుకైటభ
పాతంబు మహోద్భుతంబు నగుపుణ్యంబుఁ. ౪౦౪

క. వ్యాసాధిప పుత్రార్థం
బేకేపిఁ దపం బొనర్చె? నేటు సుతుఁ గాంచెఁ?
గాంచాబుకోడుకు కెట్లగు
సంచింప భాగవతంబుఁ? ౪౦౫

వ. అవ్వుడు సూతుండు మువ్వారల కి ట్లనియె. ౪౦౬

ఉ. వ్యోశేలాగ్రముఁ బొంది ముసీశులు తపం బేకాగ్రులై చేయుచో,
యోశేలంబు మహోద్దణంబు రసముద్రోద్రాము లెవ్వేళఁ గ్రీ
డాశేండీరత నాశ్రయించెఁ గుహలో మందార్థి నీ వెళ్ళితిం,
నాశేలాగ్రము కర్ణికారవనదిన్యం బాప్త మేమమ్రభిత్. ౪౦౭

ఉ. బహుశౌర్యం బల మీమశృంగమున సంభావించి యేకాగ్రచి
స్ప్రహ వాగ్బీజము సారదోక్తము మహావీర్యంబు పుత్రార్థియై

మహితాశ్చర్యతపమ్ము వ్యాసమునినేమం బొప్ప దేవీపదో
ద్వహవృత్తుం డయి చేసె నిస్తులలసద్భక్తి శతాబ్దాంతముఁ. ౪౦౮

క. వసుధకు నాకాశమునకు
శ్వసనునకును భావకునకు సరివచ్చు ఘనుఁ,
బ్రబసవింతుంగావుత సుతు
నసమజ్ఞానప్రభావు నని ధ్యానించెఁ. ౪౦౯

తే. సల్పఁగఁ దపస్సు వ్యాసుతేజస్సు నిండి
వ్యాప్తమై విశ్వ మొప్పెఁ జరాచరంబు;
నగ్నివర్ణంబులై నెల్లె నతనిజటలు;
భయమడఁచె సురేంద్రుఁ, డభవుఁ డా భయముఁ బాపె, ౪౧౦

క. ప్రత్యక్షు మగుచు వ్యాసున
కత్యంతప్రీతిఁ గూర్చి యనె సోదరుఁడై.
సత్యామల తేజోనిధిఁ
బ్రత్యగ్రశ్రీ జ్ఞాన సుధాధిఁ బడసెద నంచున్. ౪౧౧

క. దేవీమాహాత్మ్యంగు మహా
దేవుఁడు జంద్రార్ధమౌళి దివిషద్గణసే
సేవించి భృతి నమస్కృతి
గావించి నిజాశ్రమముకుఁ గ్రమ్మరె ముదియున్. ౪౧౨

శుకోత్పత్తి

క. ఆవ్యాసమహోసి యంతట
నవ్యక్తంబైన యగ్ని యుజ్జ్వలితంబై
సువ్యక్తముగా నరణిన్
భవ్యము చేయఁ మథింపఁ బ్రారంభించెన్. ౪౧౩

క. మంథన మొనరుచు ముసమం
సంధిల్లె విచార మిట్లు సద్యస్స్ఫూర్తిన్

నుంథానారణి దంపతి
సంథానోజ్జ్వలిత వహ్ని సందీప్తుండై. 57

క. సుతుఁ డెట్లు గల్గు నాకున్
సతి జాయుగఁ బరిణయంబు సలిపి యెఱుఁగ; నే
ప్రతిరాం పదనిగడాయిత
స్వతంత్రతారోధి నతివ పరిణయుంచు టుల్! 58

వే. అట్లు చింతించుబుుషికిఁ బ్రత్యక్ష మయ్యె
నప్సరోరత్న ము ఘృతాచి యుంబగమున;
నెంటనే కామసుమబాణవిద్ధుఁ డయ్యె,
ధృతి నహించి, వ్యాసర్షి చింతించె నిట్లు. 59

క. పుత్రార్థినైన నాకుం
బుత్రం బీ మోహవశత, ఛీ! బుధనిందా
పాత్రమ్ము నగుదు నె, యిదియు ని
పాత్రము నా జాయుగాఁగఁ బరిణయ మాడన్. 60

క. పూర్వము పుహూరనోవిభుఁ
డూర్వశిచేఁ బరిభవంబు నొందఁడె రతుఁడై?
పూర్వహతఁ జిక్కఁబట్టదు
సర్వేంద్రియము లని మూస సంయమిఁ డయ్యెన్. 61

క. విసుదధ్వమున ఘృతాచియు
భయవిహ్వలయై యెలుంగు పరపుచు దిశలన్
నియమున శుకియై, ముని వి
స్మయ మందఁగ నెగిరిపోయు శరవేగమునన్. 62

క. తఱువంబడు నాయురణిన్
హరణ్యచేతుండుగోలె నెసఁగుచు దీప్తిన్
బరమాద్భుతముగఁ బుత్త్రుఁడు
వరదానమహత్త్వమునన ప్రభవము నొందెన్. 63

చ. శిశువుశిరంబుపై సురలు చిల్కిరి పూవులవాన, దుందుభుల్
విశదములై ధ్వనించె దివి, విశ్రుత మయ్యె వరాప్సరోంగనా
గళనరవానుకారిపదలాస్యము, పాడిరి కిన్నరాళి ము
ద్వశు లయి, చూడనచ్చిరటఁ బర్వత తుంబురు నారదాదులుల్.

క. గంగాపుణ్యాజలంబుల
సంగాహింపంగఁ జేసి స్వప్రియతనయున్,
నుంగళదివ్యాశీరవ
సంగతిముగ శ్రీశుకాభిసంజ్ఞితుఁ జేసెన్.

క. సద్యస్సంవర్ధితతను
హృద్యుఁడగు శుకు నుపనీతు ఋషి వ్యాసుం డం
వాద్యర్షి ననుమతిఁ జేసెన్
విద్యార్థి, గురూపసదనవిధిపూర్వముగా.

క. దండము కృష్ణాజినము క
మండలువు దివమ్మునుండి మహిఁ కేతేరన్
బండితమనులకుఁ గన్నుల
పండువ్వగా శుకనిబుండు వాసి గ్రహించెన్.

క. వ్యాసుండు శుకుని వేదా
భ్యాసం బొనరించి దివిషదాచార్యునిఁగా
న్యాసంబు చేసి నాతం
డాసంపూర్తిగ గ్రహించె నన్ని చదువులుల్.

పృథూదరుని చరిత్రము

క. ఈ యద్భుత శుకజననం
బో యుమివరు లాలకించి, యనఘా, సూతా!
యే యోజఁ బ్రభుఁ బృథూదరు
నాయూర్వశి పరిభవించె? నది చెలుపు మనన్.

వ. గుణాఢ్యం డీ ట్లనియె. 82

క. సుద్యుమ్నుఁ డనెడు నృపుఁ డన
నద్యుఁడను, విధివశముచేత వనితాతనుసం
పద్యుత నొంది యిలాఖ్యా
స్పదోత్తముఁ డైన, బుధుఁడు వరియించె నిలకు. 83

క. ఇలకుఁ బుధసంగతిచేఁ
గలిగెఁ బురూరవుఁడనేసు గల సుతుఁ డాతం
డిల యేలఁ బ్రతిష్ఠానపు
రలలామం బధినసించి రంజకుఁ డగుచున్. 84

ఉ. వానిదేహంబు రూపలావణ్యసీమ,
సుతుఁడు సద్గుణగణముల కాటపట్టు,
ధర్మవిదుఁడను, ప్రజాకార్యతత్పరుండు,
సత్యుఁ, డతిబుద్ధిమంతుఁడు, ధైర్యశాలి. 85

వ. అతఁ డనంత సుభేద్యమై యుండె నొకులకుఁ,
గరమంత్ర మతనిఁ గనబదరము,
యుగ్మాపరశక్తి సంధించి యుండెఁ,
బ్రభుశక్తి సన్మంత్ర వ్యాప్తి నయ్యె,
నామం డనాదిలు స్వసనేంబుల్ల యుండె,
నన్నాశ్రమము ధర్మబద్ధ మయ్యె,
నాహవనీ యాదులగ్ని యజ్ఞములు చేసెఁ,
బాత్రదానంబు లన్నారిఁ జలిపె,
సతి సుసంబుల్ సంధి యుత్సవిగుణము,
ద్రవిణబాహుళ్యతుల్య మహాకార్యశక్తి,
విక్రమసమాన మతని శీలక్రమమ్ము,
శక్రసముఁడు పురూరవశ్చక్రవర్తి. 86

తే. బ్రహ్మశాపోపహతి నరభావ మొంది
యూర్వశి పురూరవు వరించె; నూర్జిత మగు
నతనిగుణరాశిచే విజితాత్మ యయ్యు,
నామె, ముందుగ నిటు సమయంబు చేసె. ౮౩౦

క. రాజా! యీ మేషద్వయ
మేజాలియుఁ బాందనీక యీక్షింపవలెన్,
భోజన మాజ్యమె నాకున్,
నేఁ జూడఁగరాదు నగ్నునిఁగ నురకన్. ౮౩౧

క. ఈ సమయంబుల నేదేఁ
జేసిన భంగంబు నిఁ ద్యజించెద నపుడే;
నీసమ్మతి దెలుపు, మనం
జేసె బురూరవుఁడు నామె చెప్పిన ప్రతినఁ. ౮౩౨

ఉ. అంతఁ బురూరవుండును నిరంతర మూర్వశిరూపముగ్ధుఁడై
చింతిపురంబులో నుపవనాంతరభూములఁ గేళిదీర్ఘికా
ప్రాంతములందు శైలములఁ బ్రస్రవణంబు లుపత్యకంబులం
బెంతయుఁ దృప్తి లేక రమియింపఁ దొడంగెఁ దదేకచిత్తుఁడై. ౮౩౩

శా. చుఙ్జంబుల్ తలపెట్టఁ డొక్కఁ బుడుఁ, ద్రోతాగ్నుల్ భజింపంఁ, బా
బాజ్జల్ దిక్కుల నింపఁ బంపఁడు, జనాహ్లాదంబు గానింపఁ, డ
ప్రజ్ఞుండై త్యజియించెఁ గర్మములు ధర్మంబుల్ మనఁ గా నకం,
బజ్ఞుండట్లు పురూరవుండు సుమబాణావర్తసంవర్తియై. ౮౩౪

క. ఒక్క- నిమేషం బేనియు
నిక్క-మలేక్షణవియోగ మసహ్యము గాఁగా
చొక్కుఁచు నూర్వశివలపునఁ
దక్కు సమస్తంబు మఱచెఁ దన్మయుఁ డగుచున్. ౮౩౫

క. కొన్నాళ్ళు గడవ నట్టుల
సున్నపురూరవుఁ గూడి యూర్వశి భువిలోఁ,

జిన్నంబోయెను దివి; యుది
గన్న సురేశుండు పల్క గంధర్వులతో. ౪౬౦

క. ఊర్వశి లేనిది చక్షుం
పర్వంబుగ లేదు, శోభ వదలె దివము, మీ
యుర్వికిఁ జని వడిఁ గొనుఁడీ
యూర్వశియురణముల రాజునుక్తి చెడంగాఁ. ౪౬౩

క. గంధర్వులు నటు పలుకు సు
గాంధపతియూనఁ దరలి రప్పుడ యిలకున్.
గంధవహుం బించు సరువు,
సంధిల విశ్వానసుండు సర్వాగ్యుం డైనన్. ౪౬౪

తే. అది కఠోరనిస్వన, విహాయసమునఁ
గాలకాదంబినీమాల కాఱుకొనియెఁ;
గటక చీఁకటి దిక్కులఁ గ్రమ్మె; నపుడు
వేరియుండె నూర్వశినిఁ బురూరవుండు. ౪౬౫

తే. ఆ మహోగ్రాంధతర తమిస్రాంతరమున
నూర్వశీనేమయుగము గంధర్వవరులు
నెరపునై హరించి; రా యురణములును,
నిజచమూ భోగ మింట నమ్మ్రి చుటించు. ౪౬౬

శా. అమ్మా యంచు విహాయసాగత తదీయాక్రందనాదమ్ము క్రో
త్రమ్ముల్ సోఁకినమాత్ర నుల్కపడి పాదం బాదిగా మస్తకాం
తమ్ముల్ దేహము మాతృభావము సముద్గాంతంబుగాఁ గోపగో
షమ్ముల్ క్రమ్మఁగఁ బల్క నూర్వశి విభుఁ శంకాపరాతంకయై. ౪౬౭

ఉ. ఓయి పురూరవా! వినవటోయి యదే యురణార్భకమ్ము ల
మ్మా యని సంస్మృతశ్రుతుల మాటికి మాటికి నన్నుఁ బిల్చుచుం
గూయిడునోయి! నాకడుపు కోయుచు క్రోయుచు నున్నదోయి! నీ
వాయితత్రవమ్ము; నిను నమ్మిట నెంతటి బేల నైతిరా! ౪౬౮

ఉ. నీ వొక పూరుషుండ వని నే భ్రమలో, నివి నేను గాతు న
న్నా వని నమ్మి, మూఢమతి న్యాసము సేసితి మేషయుగ్మమా
నీవశమందుఁ, బుత్రులుగ నే నివి సాఁకుదుఁ, జేతకాని దీ
నావనదీక్షఁ బూని యిటు లర్ధమె నిద్దురఁ దోఁగ స్త్రీగతిన్.

ఉ. ఆనుడు లాలకించి మదనాలసభావము మాని యూర్వశీ
ధ్యాననిమగ్నుఁడై తొలఁగు నంబరమే సరిచేసికొక యా
స్తేనులఁ బట్ట సంభ్రమగతిం బరతెంచెను మింట మేషశై
బానుగతిన్ నిలుండు నిలుఁ డంచదలించుచు రాజు వారలన్.

క. వీడినపుట్టం బెఱుఁగక
కూడం బరతెంచు రాజుకోపమునకు వా
రోడుచు విశ్వావసుముఖు
లూడనిఁబాడిరి వదలి తదురణధ్వనముల్.

ఉ. రోజుచు వెంట నంకెడు పురూరవు నూర్వశి చూచునప్పు వి
భ్రాజితహా తట్టిల్లత నెలార్చుచుఁ బాతకిఁ దేవమోను బా
రాజును గాంచి సగ్గు సురరామ ప్రతిజ్ఞ విభంగ మయ్యె నిఁ
వ్యాజముగో యటేచ్ఛ జనె వారసిప్రేముఁడీ నిస్మరించుచున్.

క. ఆ రెండు మేకపిల్లలఁ
దీసుని తమకమునఁ జేరఁదీసి మృదువుగా
గీరుచు గోళ్ళులఁ బుణికి స్ర
గూరవుఁ డురమునఁ గదించి లోలత వచ్చెన్.

క. వచ్చి నిజమందిరమ్మున
నచ్చానం గానలేక యంగజవశుఁడై
తచ్చిత్తత విహ్వలుఁడై
యుచ్చైశ్చారావంబుతోడ నూర్వశి యంచున్.

క. త్రిమ్మరుచు దేశదేశము
నిమ్మహిఁ సర్వంబు నెదకి యెంతయు వ్యథతో

నమ్మాసినిం గురుక్షే
త్రమ్మునఁ బొడఁగాంచి పలికె దైన్యము దోఁప. ౪౫౫౧

౫౨. నిలు నిలు మూర్వశీ! నిలుము, నీకుఁ ద్యజింప నసహ్యుఁడ, గృసం
జిలికెడు పల్కు నాచెవులఁ జిల్కఁగవె, నీకు వశుండ నే, భవ
ల్లలితభుజానుబంధ పరిలాలిత మీ మృదుకాయ మల్ల కా
కులు వృకముల్ చవిం గొనఁగఁ గోరెదొ చూడఁ బరిత్యజించి నన్?

౫౩. సకలదేశాటసంబున శ్రాంతుఁ డగుచుఁ,
గామమున వాస్తు డగుచుఁ దుఃఖమ్ముచేత
వివశుఁడై, బహుకృపణుఁడై, విలపనములఁ
బల్కు ప్రియుఁ గాంచి యూర్వశి బదులు పల్కె. ౪౫౫౩

౫౪. "రాజ! యెంతటి మూఢచిత్తుఁడవు! శాస్త్రజ్ఞాన మేమాయెఁ? నే
మోజం బోయె వివేక మెల్ల? నృపులై యున్నట్టి ఎం రెందు న
న్యాజప్రేమ సమాదరంబులఁ వశులై వామాక్షులఁ జోరులఁ?
స్త్రీ జంబూక నికంబు లొక్కఁడు పసి నిశ్చింతుండవై పో మ్మిఁకన్. ౪౫౫౪

౫౫. నను మూర్వశి వచియించిన
కనువాక్యము లాలకించి గాన వెలిచ్చుకే
యటమల లాడెను స్త్రైరిణి
పటుపాశనిబద్ధబుద్ధి పార్థివనయనాం . ౪౫౫౫

౫౬. వేదవిశ్రుత మీ కథావిస్తరమ్ము
నప్పితిని దీని మీకు సంక్షేపపరచి;
సాధకుఁడు స్త్రీవశుండు గా జన దటంచుఁ
బల్కు సూతుఁ డిట్లడిగిరి పరమమునులు. ౪౫౫౬

సుద్యుమ్న చరిత్రము

౫౭. విధివశంబుచేత వీరుండు సుద్యుమ్నుఁ
డనెడు నృపుఁడు నారి యయ్యె నంటి,
వట్టులాయె నాతఁ డిళగా, బుధుం డామెఁ
బెండ్లి యాడె నట్లు విస్తరింపు. ౪౫౫౭

వ. సూతుండిట్లనియె. ౨౪౫

మ. అమృతాంభోనిధిసూతి శ్రీవనిత భోజై పుట్టు జైవాతృకుం
డమలజ్యోత్స్నలసామి దైవతసుధాహారాత్ముఁడుద్యత్కలా
సముపేతుండు సరోజనాభునకు సాక్షాన్నేత్ర మాతండు చం
ద్రమసుం డొప్పు నుతింపఁగాఁ గువలయాహ్లాదుండు రాజాద్యుఁడు. ౨౪౬

క. తారాయోషాసంగతి
నారాజుకుఁ గలిగె సుతుఁడు, నతనికి బుధుఁ డ
పే రుంచఁగ సార్థకముగఁ
బేరెక్కి బుధుం డటంచు విద్వల నతఁడున్. ౨౪౭

క. ఆతఁడు సుద ్యుం డను
భూతలపతి సత్యవాది బుధనుతుఁడు గలాఁ,
డాతం డొకయెడ మృగయా
ప్రీతిన్ సైంధవము నెక్కి నెడలె నడవికిన్. ౨౪౮

క. కతిపయ పరివారముతో
నతఁడున్ వేటాడి ధనువు నాకర్ణాంతం
బు తివిచి శరప్రమోచం
బతివిస్మయముగ నొనర్చు చానందముతోన్. ౨౪౯

క. తిరుగుచు రురు మృగ శశ సూ
కర నికరము వ్యాఘ్ర మహిష ఖడ్గ గవయముల్
శరభంబులు సింహంబులు
నటకుచుఁ జేరెం గుమార నావక వసమున్. ౨౫౦

ఉ. మేరువుమూలమం దది యమేయమహత్త్వము వల్లు దివ్యమా
దార మధూక రాజితము చాడిమ చంపక నారికేళ వి
స్తారము మాధవీ వనస సాల తమాల తతంబు రాజహం
సారవనాదితంబు భ్రమరాళికుతం బభిరామసీమయై. ౨౫౧

క. అండుం బూచిన తరువుల
యందంబుం గంచుఁ గోకిలార్భటి మించుఁ
విం డైన నతఁడు సేవక
బృందముతో నా వనప్రవేశ మొనర్చెన్. ౪౬౫

తే. అక్క-జంబుగ సుద్యమ్ముఁ డాక్షణంబ
స్త్రీస్వరూపమ్ముఁ బొంది భాసిల్లె నట్లు
వనిత లై యొప్పె నతనిసేనకజనంబు,
బడబగా మాఱె నతనియశ్వమ్ము గూడ. ౪౬౬

క. ఏ మిది యని రాజర్షి యి
దేమిటికి, నుపాయ మేది, యెవ్వఁడు శరణం,
బేమాడ్కి- గృహము సాత్తును,
నేమించెద రాజ్య మెట్లు నే నని నగఁ జెఁ. ౪౬౭

వ. అన విని విస్మయావిష్టులై యు ట్లగుటకుం గతం బేమిఁ గవి స్తరంబుగఁ
దెలుపు మని యడిగిన బుషులకు సూతుం డి ట్లనియె. ౪౬౮

తే. పూర్వకాలం బొకానొక పుణ్యవేళ
నీననంబున దర్శింప నెంచి గిరిశు
నరుగుదెంచిరి ననకాదు లాదిమునులు
దిశలు వెల్గించుచుం దమ దివ్యరుచుల. ౪౬౯

తే. గిరిశునింగూడి క్రీడించు గిరిజ లజ్జ
నిలిచినం గాంచి బుషు లందుఁ దొలఁగి చనిరి;
ఈ ననము చొచ్చినట్టివా రింకమీఁద
స్త్రీ లగుదు రంచు శాసించె నీలగళుఁడు. ౪౭౦

క. ఎటకేగినవా రెల్లరు నట
లరుగ కుపేక్షింపఁ దొడకొని యా సుద్యమ్నుం
డెఱుఁగక కుమారవనమున
జొరుటఁ స్త్రీభావ మందెఁ జొచ్చినక్షణమే. ౪౭౧

క. చింతించుచు నుండఁగనే
దొంతరలై సిగ్గుతెరలు తోఁచె సహజమై
కాంతకువలె సర్వాంగము
కాంతంబై హావభావకలల వెలింగెన్. ౮౭-౨

తే. ఆసనము నిర్గమించి యందందుఁ జెలులఁ
జేరి విహరింప నిళ యని పేరు నెలసె;
యునకుఁ డా చంద్రసూనుఁ డా యనతి బుధుఁగ
ఁూచె నొకవేళ నామెయుఁ జూచె బుధుని. ౮౭౩

క. వారికి నపు డన్యోన్యము
వారని యనురాగ మెదల వర్ధిత మైనన్
వారలసంయోగమునఁ బు
రూరవుఁడు జనించె భాస్వరుం డయి కాంతిన్. ౮౭౪

క. అంతట నిళ తనదశకై
చింతించుచు స్వకులగురు వసిష్ఠు స్మరింపన్,
అంతికమున గోచరమై
యంతయు వృత్తాంత మెఱిఁగె నాతం డిళ చే. ౮౭౫

తే. సర్వతంత్రస్వతంత్రుఁ డా సన్మనీంద్రుఁ
డభవు సేవించి యతనిఁ బ్రీతాత్మఁ జేసి.
పురుషభావంబు ప్రాపింపఁ దిరిగి యిళకు
విశ్వశంకరు శంకరు వేఁడుకొనియె. ౮౭౬

క. సకరుణముగ హరుఁ డనెఁ బక
పక నగి యెటు లన్యత మగును బలుకు మదీచిం,
బొంక నెల యువతిగ నిళయు మ
ఱొంక నెల సుద్యుమ్నుఁ డనఁగ నొగిఁ బురుషుఁ డగున్. ౮౭౭

తే. కులగురునన్యగ్రహమునఁ జేకొని వరంబు
రాజు స్వగృహంబుఁ జేరి పాలనము చేసె;

నొక్క నెల నేల యేలు నతుర్వీరితముగ;
నంతిపురి నొక్క నెల కాంతయై యుడంగు. ౪౭౮

ఆ. అట్టి నృపునిఁ గాంచి యఖలప్రజలుఁగూడ
సంతసింపఁజేరి స్వాంతములను;
యూవసంబు ప్రాప్త మైన ప్రగూరవ్యఁ
జేసి రాజుఁ దాను చేరె వనము. ౪౭౯

క. సుద్యుమ్నుఁ డటు నవాక్షర
విద్యా నారదుఁనలన విదోషితుఁడై
తదోగదోషిత శ్రీ
విదోషదోగోద్యతాద్యవిద్యుం డయ్యెఁ. ౪౮౦

క. ఆతనిభక్తికి శ్రేష్ఠకు,
నాత్మాయమునియమములకు నాతనిధృతికిఁ,
బ్రీతాత్మ యుగుచుఁ జండిక
యాతనికిం గోచరించె నద్భుతరుచితోఁ. ౪౮౧

శా. సింగం బెక్కి మనోజ్ఞకాంతులు దిశా స్తీర్ణంబుగా, వీరముఁ
శృంగారంబును మూరిగా, నదుటఁ దోఁచెఁ ఘూర్ణల్లోలాక్షియై,
బంగారం బగు మేనిశోభ బవణమూ పాదాధరచ్ఛాయలో,
రంగారం గల నీలకేశములతో, రాజద్విభూషాళితో. ౪౮౨

క. పరమేశ్వరి దివ్యాకృతి
కర మరుదుగఁ జూచి రా జఖండితభక్తిఁ
శిర సొగ్గి నమస్కృతి యా
చరించి బహుపూర్ణములను సంస్తుతి చేసెఁ. ౪౮౩

ఉ. ఒక చో నింతిగ నొక్క చోఁ బురుషుఁడై, యొకొక్క చోఁ రెండునై,
సకలంబైన చరాచరప్రకృతిగా సంభావ్యమై, యందులో
నొకఁడుం గాక నెలుంగు దేవి నెఱుఁగక యోగ్యుండువాఁడొండెయూ
నొకమాసం బిళయై మఱొక్క నెల సుద్యుమ్నుండునై యుండుటఁ.

క. దేవి నసేకవిధంబులఁ
గావించియు స్తుతులు నతులు గడుఁగడుఁ బ్రీతిఁ
దేవీసేవాసాభా
గ్యావాప్తి యొకండె యాత్మఁ డర్థించె నుమా. ౧౮౫

తే. ఆమహాదేవి సుద్యుమ్ననమలభక్తి
యుక్తికిఁ మెచ్చి యాత్మసాయుజ్య మొసఁగె;
నంబికాప్రసాదముకల్మి నతఁడు చేరెఁ,
బరము, మునులకు నందని స్థిరపదమ్ము. ౧౮౬

శుకకృత నంసారనింద

క. ఆకథ శోసకముఖమునిలోకము విని మెచ్చి శ్రవణలోలత యొసఁగఁ,
ఆకరణి జన్న శుకుకథ
నాకర్ణింపంగ వేఁడు కయ్యెడు ననఁగఁ. ౧౮౭

వ. సూతుం డిట్లనియె. ౧౮౮

తే. శుకుఁ డటుల దేవగురునిచుంతికముసందు
బ్రహ్మచర్యవ్రతాళి సర్వంబు నెరపె,
వేదవేదాంగధర్మశాస్త్రాదు లెల్లఁ
జదివె సరహస్యముగను ససంగ్రహముగ. ౧౮౯

చ. గురుకులవాసమిట్టు లనుకూలసమాప్తి మొనర్చి, యిచ్చియుఁ
గురున కభీష్టదక్షిణ, శుకుండు సమావృతుఁడై ప్రియంబుగాఁ
దిరిగి నిజాశ్రమంబు కరుఁదెంచినఁ, బుత్త్రునిఁ జూచి ప్రీతుఁడై
శిరమును మూసుకొం చడిగె క్షేమము వ్యాసుఁడు పూటిమాటికిఁ.

క. అతివేగంబున వ్యాసుఁడు
సుతుని నవాశ్రమిగ నుంటఁ జూచి, వరించెఁ
అతనికి దారగ నొకమునిసుతఁ గన్యఁ శుచినితాంతశోభనఁ గాంతఁ. ౧౯౦

శా. పారాశర్యుఁడు ప్రేమ మీఱి సుతుఁ బిల్వం బంచి యంకస్థలిన్
జేరందీసి శిరంబు మూర్కొనుచుఁ బాణిం జుంచుపై దువ్వుచున్
గారాబంబున రాయుచున్ జుబుక మానందాశ్రుధారల్ రుధీ
పారంపర్యత జాఱి యంగములు ముంపం బల్కె నీరీతిగన్. ర్ద-౨

శా. ఎంతో ఘోరతపంబుచేఁ గలిగితోయీ కుఱ్ఱ! నా కెంతయున్
సంతోషంబుగ నేర్చినాడవు శ్రుతుల్ శాస్త్రంబులున్ ధర్మముల్,
కాంతం జేకొని పుత్త్రిఁ గాంచి మఱియున్ గార్హస్థ్యధర్మంబునన్,
శాంతుం జేయు పితృఋణబాధవలనన్ నన్నున్ భవత్పూర్వులన్.

మ. జననం బాది విరక్తుఁడౌ శుకుఁడు వ్యాసప్రోక్త సంరక్తి దీ
పనవాక్యంబులు గొల్ప నచ్చెరువుఁ, దా భాషించె; నేఁ దత్పబో
ధనమర్థించి సమాశ్రయించితిని వేదవ్యాస! ధర్మజ్ఞ! శి
ష్యునిఁ శాసింపవె, యూనతిన్ శిరమునన్ యోజింతు మాజ్ఞేటికిన్?

వ. వ్యాసుం డిట్లనియె. ర్ద-౫

క. శతవర్షతపమ్మునఁ బశు
పతి నారాధించి నిన్నుఁ బడసితి, నీకభూ
పతి వేఁడి తెత్తు విత్తము,
సతిఁ గొనుమా యౌవనంబు సఫలము గాగన్. ర్ద-౬

న. శుకుం డిట్లనియె. ర్ద-౭

తే. ఏమి సుఖ ముండఁ గలదో వచింపు, తండ్రి!
యీ మనుష్యలోకాన నిరామయంబు;
సుఖము దుఃఖవిద్ధమ యైన సుఖ మటంచు
నెయ్యెడం బల్కఁబోరు గదచ్యు ప్రాజ్ఞ! ర్ద-౮

సీ. వనిత గ్రహింపఁ దద్వశుఁ డౌను, సుఖ మేఁడఁ
బరతంత్రునకును స్త్రీవశున కందు!
లోహకాష్ఠ నిబద్ధుఁడును విముక్తుం డగు,
సుతసతీబద్ధుఁ డేసారిదిఁ గాఁడు;

వపువులే విణ్మూత్ర భనము, లం దంగనా
తనువులు విప్రేంద్ర! తన్మయంబు;
లట్టి నారీదేహ మనుభవింప బుధేంద్రుఁ
డెట్టి ప్రీతిం బొంద నిచ్చగించు?

నే నయోనిజుండ, నేలాగు రతి కల్గు
యోనిసుఖమునందు నో మహర్షి!
యాత్మరతుఁడ నగుచు నాత్మలో రమియించు
నాకుఁ దుచ్ఛరతుల పోక లేల? [illegible]

ఉ. వేదములుం దదంగములు వింటిని శ్రీగురులొద్ద, నైన [illegible]
ర్వేదము తీవ్ర మయ్యె, భవభీతి ననన్యశరణ్యుఁడన్ భన
త్పాదము లాశ్రయించితిని, దత్త్వము దెల్పి యనుగ్రహింపు, దే
వా! దయ పూని భీకర భవాబ్ధి దరించు నుపాయ మెన్గిదో! [illegible]

సీ. భనవిభ్రమణమందుఁ బవలు రేలుఁ జనించు
రవికట్లు దివిసి విశ్రమణ మున్నె?
తత్త్వంబు చింతింపఁ దండ్రి! సంసారము
సుఖము మూఢుల కీటసుఖము గాఁడె?
వేదశాస్త్రంబులు విధి నభ్యసించియు
రాగియై వాఁడు మూర్ఖపశుసముఁడు;
మానవభవ మొంది మానఁడే రాగంబు
పత్నీగృహాదులఁ బండితుండె?

మూఁడు మాయాగుణంబులలో డెందంగు
వాఁడె మేధావి బహుశాస్త్రపారగుండు;
గ్రహణముం జేతఁ బూరుషు గృహా మటుంపు;
రయ్యె! సుఖ మేడఁ గారాగృహమ్మునందు? [illegible]

వ. వ్యాసుం డి ట్లనియె. ౫౦-౨

క. గృహ మనఁ బోలదు బంధన
గృహమును, దత్కారణంబు; కేవల మెద ని
స్స్నేహమై విముక్తుఁ డౌనెడ
గృహస్థుఁ డేనియు విముక్తికిం జాలు శుకా! ౫౦౩

క. సత్యము తప్పక శుచియై
నిత్యము వేదోక్త శ్రాద్ధ నియమూదిక స
త్కృత్యములచే గృహస్థుఁడు
స్తుత్యము క్రమముక్తి గాంచు సుమ్మా, నతా! ౫౦౪

శా. వానప్రస్థుఁడు బ్రహ్మచారియుఁ బరివ్రాట్టైన మధ్యాహ్నమం
దేనాఁడుం దము తామ రోయుచును నేఁ డేడంచు సాంసారికా
స్థానవ్రాతము లాశ్రయింతురు గదా! సంసారులే లేని వో
జ్ఞానుల్ సద్వ్రతశీలు రెట్లు తనుసంత్రాణంబు సాధింతురో? ౫౦౫

ఉ. వత్స! గార్హస్థ్యమునకంటెఁ బరతరంబు
నెందు ధర్మంబుఁ జూడము, నెందు వినము;
జ్ఞాను లావాక్యులు వసిష్ఠసన్నిభుఁడు
డాదిగా నాశ్రయించి రా యాశ్రమంబె! ౫౦౬

క. ఏమి యసాధ్యము వేదో
క్తామలవిధి నెరపువాని కిహపరములలోఁ?
గామించిన సజ్జన్మం
బే మోక్షము స్వర్గ మేది యేని లభించున్. ౫౦౭

సీ. ఒక యాశ్రమమునెన్న నొకయాశ్రమము పొంద
యుక్త మంచును ధర్మరక్త లండు;
రటుగాన నీవును నగ్ని సంపాదించి,
శ్రద్ధతో సతముఁ గర్మము లొవర్చి,

దేవతలను బితృదేవతలను మను
ష్యులఁ దనియించి విధ్యుక్తరీతి,
ధర్మజ్ఞుఁ బుత్త్రు నుత్పాదించి, యాతని
గార్హస్థ్యవిధుల సంకలితుఁ జేసి,
యంతట గృహం బెడలి ననస్థాశ్రమంపు
వ్రతము గైకొని పిమ్మట యతివి తుదకు
నగుట యోగ్యంబు, పిన్నప్రాయంబునందె
సంన్యసించుట యది సమంజసము గాదు. ౫౦౮

క. ఎఱుఁగవు తండ్రీ! యింద్రియ
దురంత దుశ్చేష్టితములు తూలించు నరున్;
మఱియు నపత్నీకున కవి
భరింప సాధ్యములు కాని బరువులు వత్సా! ౫౦౯

క. కావున నింద్రియవిజయము
కావింపఁగ ధర్మపత్ని గ్రహియించి విధుల్
సేవించి ముదిమిఁ దపమున్
గావింపుఁ డటంచు శాస్త్రగణములు పలుకున్. ౫౧౦

క. ఎఱుఁగవె విశ్వామిత్రుఁడు
పరాశరుండున్ మహానుభావుఁడు విధియున్
తరుణీవశతం జిక్కి-రి
వరియింపుము కన్య, నాదుపలుకులు వినుమా. ౫౧౧

వ. శుకుం డి ట్లనియె. ౫౧౨

ఉ. ఒల్లనయా గృహం, బది మహోద్ధురవాగుర, సౌఖ్య మందుఁ బో
గల్ల, ధనాతురుం డెటు సుఖంపడ సాధ్య మగున్? జగత్త్రయీ
వల్లభుఁ డింద్రుఁడేని పలుపాట్లు పడున్ దప మింత చేసినం
తల్లన నడ్డు వచ్చుచు, సుఖాత్ముఁడు నిస్స్పృహభిక్షు వొక్కఁడే.

చ. సుఖ మెఱుఁగండు బ్రహ్మ మధుసూదనుఁడేని మనోహరంబిరా
సకుఁ గొన నేర్చియుం బరమ సౌఖ్యము నందఁ డనేకయుత్న స
మ్ముఖుఁ డయి యుద్ధముల్ సలుపు మూర్ఖనిశాటులతోఁ, ధనాధిరా
ట్సుఖుఁడు తపం బజస్రమును సల్పుట దుఃఖయె యుంచు నెంచెదన్.

ఉ. లోలుపుఁ డైన చో ధనికుఁడుఁ గా సుఖనిద్ర క్షణంబు పొందఁగాఁ
జాలఁ, డిలఁ దరిద్రుఁ డొక సౌఖ్యము నొందుట సాధ్యమౌనె, యిం
కేల మహాత్మ! నీ వెఱిఁగి యెర్గియు సంసృతిదుఃఖజాలస
మ్మేళన సేయ నిట్లు నియమించెదు నన్ను భవత్తనూభవున్? 2౧౫

క. దుఃఖము జన్మము, జరయుం
దుఃఖము, మరణంబు నొంద దుఃఖము, మఱలన్
దుఃఖము గర్భావాసము,
దుఃఖమయం బీ జగత్తు సంసృతియే. 2౧౬

శా. భార్యాపుత్రులు పౌత్రులుం బరిజనుల్ భారంబుగాఁ దన్మనో
ధుర్యత్వంబున లోభతృష్ణల మహాంధుం డౌచు సంపన్నులన్
ఆర్యా! దేహి యటంచు దీనముఖుఁడై యాచించు విద్వాంసుఁ డే
మర్యాదం గను? నిత్యముం మరణశుంభద్దుఃఖముం బొందఁడే!

క. ఏకోదరునిం జింతలు
సోకవు, వాఁ డెట్లో కడుపు సుష్ఠుగ నింపున్,
జేకొని మూలమ్ములనో,
యాకలములనో ఫలములనో, యూఁకలి యుడుగన్. 2౧౮

తే. కర్మకాండంబున మదాత్మ కనదు రక్తి;
పలుకు ప్రారబ్ధ సంచిత వర్తమాన
కర్మ లవి మూఁడు క్షీణించు మర్మ మేమొ,
యోగమో జ్ఞానమో యవ్యయోత్సనంబు. 2౧౯

క. జలగవలెఁ నిరతంబును
లలన తనూరక్త మెల్ల లాలనఁ బీల్చున్;

దెలియక మూర్ఖుఁడు భ్రమపడు
లలితము లగు భావచేష్టలఁ మోహితుఁడై. ౫-౨౦

క. గొంగ హరించును విత్తమె,
యంగన భోగముల బలము నైశ్వర్యంబుఁ
రంగైన నుడుల మనముఁ
దొంగిలు సర్వమ్ము; నన్నుఁ ద్రోయకు మందుఁ. ౫-౨౧

ఉ. ఈ విధిఁ బల్కు- పుత్రునినిరీహత కెంతయు దుఃఖితాత్ముఁడై
భావన చేసె వ్యాసభగవానుఁడు నేమి యొనర్తు నంచు, నా
పావనమూర్తికన్నుల నవార్యములై ప్రవహించె నశ్రువుల్
మై నడఁకెఁ మనస్సు కడు ఘ్లానత నొందె నెసంగె గ్లానియుఁ.

తే. అట్లు శోకపరీత దీనాత్ముఁ డగుచు
వగచు జనకుని ముని భగవానుఁ గాంచి
విస్మయోత్ఫుల్ల నేత్రారవిందుఁ డగుచు
శుకుఁడు తలపోసె నిట్లు వ్యాసుండు వినఁగ. ౫-౨౩

క. ఆహా! మాయాబల మిది
మోహంబునఁ బండితులనె ముంచెఁ బలిమిఁ;
మోహితుఁగా వేదాంత
వ్యాహర్త శ్రుతిప్రమాణు వ్యాసునె చేసెఁ. ౫-౨౪

శా. ఏ దీ మాయ యి దెంత దుష్కర? వివేహీభూతునిం జేసె నీ
వేదవ్యాసుఁ బురాణకర్త జయసంవిద్వక్తఁ బారాశరిఁ
శ్రీదైత్యారికళాంశసంభవు జగత్ క్షేమంకరాకారు, నే
నా దేవిఁ శరణంబు చొచ్చెద ననేయఁ ధ్యేయ మాయామయఁ.

ఉ. ఏమన నౌ నహో! బల, మ దెంతటి వీర్య మహో, ప్రభుండు మే
థామయుఁ డీశ్వరుం డితఁడు ధైర్యము దక్కి- విభగ్న పోతుఁడై
భ్రామిలు ప్రాకృతాపణికుభాతిఁ దదీక్షణనిర్మితాత్మమా
యామయ వార్ధి మగ్నుఁ డయి యట్టిటులై యురలించు నశ్రువుల్.

తే. బ్రహ్మ విష్ణు హరాదులే భ్రాంతు లైన
నెవఁడు మాయావశుండు గాఁ డీప్రతిలోకి ?
నితఁ డెవఁడు? నే నెవండ ? ని దెట్టి భ్రమము ?
పాంచభౌతిక దేహ సంబంధ మేమి ? ౫-౭౭

తే. సర్వకారణకారణ, సర్వదేవ
జనని, బ్రహ్మాదులకును నీశ్వరిని, దేవి,
మఱిమఱి శుకుండు మనసా నమస్క రించి,
పలికె నిటు తండ్రి శోకవిహ్వలునిఁ గాంచి. ౫-౭౮

క. అందఱకు బోధ చేసెడి
నిం దెలుపం దరమె నాకు? నే నీ జనిలో
నందనుఁడ నైతి నీ, కా
ముం దెవరమొ తెలియ వశమె? మోహ మి దేలా? ౫-౭౯

ఆ. అన్నపానములన యాఁకలి దగ తీఱు,
బుత్రదర్శనమునఁ బోవునొక్కొ?
శ్రవణగంధములను జెవియు ముక్క రమించుఁ,
బుత్రుఁ గాంచి తనివిఁ బొందఁ బోవు. ౫౮౦

క. పుత్రునికంటెఁ ధనమే
పాత్రము సాధింప సుఖము; పశువుగ నుండం
బుత్రు నజీగర్తుఁడు మును
ధాత్రీపతి కమ్మలేదె ధనలోభమునఁ ? ౫౮౧

ఉ. సంసృతివాసనా భయద జాల నిబద్ధము కాదు బుద్ధి, వి
ద్వాంసుఁడ వన్యదుర్లభభవం బిది నాది కృతార్థ మానటుల్
ధ్వంసముగా మదాత్మఁ గల ధ్వాంతము, చీఁకటి పాఱఁద్రోలు నా
హంసుఁడుఁవోని జ్ఞానకలికార్ద్రికుచుల్ వెలిఁగింపు నాయెదఁ. ౫౮౨

శ్రీ దేవీ భాగవతాపతరణము

తే. బుద్ధిమంతుఁడు వ్యాసునిపుత్రుఁ డిట్లు
శాంతుఁడై తురీయాశ్రమిసద్భశబుద్ధి
నడుగఁగ శుకుండు, వ్యాసమహర్షి మిగులఁ
బ్రీతుఁడై ఏల్కొ- నాదరస్ఫీతుఁ డగుచు. ౫33

చ. చదువు శుభంబు భాగవతసంహిత పుత్రక! బ్రహ్మసమ్మితం
బది, శుక! పంచలక్షణసమన్వితకోశము నాతిదీర్ఘమై
నది, పదిరెండుస్కంధముల నయ్యది వెల్గుఁ, బురాణరాశి క
య్యదియె విభూషణంబు, కలయన్నిట నా కభిపూజనపాత్రముర్.

క. అది విన్నంతన నరునకు
సదసద్జ్ఞానము వివేకచతురత గలుగున్;
మొదలర్ దాని నెఱింగెను
సదమలమతి శుచ్యుతుండు; చదువుము సీవున్. ౫3౫

గ. హరి వటపత్రగర్భమున నర్భకుఁడై శయనించియుండి యు
బ్బరపడి చింత సేసె, నెటు పుట్టితి? నాజనయిత్రి యెవ్వ? రే
పరికరజాతజాతుఁడను? బాలుఁడ నెటకుఁ గారణం బెదో?
యెఱుఁగుట యెట్లొ? సర్వము చిదేకరసం బిది యుంచు వ్యగ్రుఁడై.

తే. అట్లు చింతించెడి ముకుందుఁ డాలకించె,
నీ సమస్తమహంవాచ్య మేన సుమ్ము;
ఇతరము సనాతన మైన దేమి లేద;
అను నఖిలధాత్రి శ్లోకార్ధ మంబికోక్త. ౫32

ఉ. ఆ శుభవాణి శౌరి హృదయాబ్జములోఁ బదిలంబు సేసి, యీ
వేశలసత్యవాక్కు-వరిపేరణ వర్తిలెఁ? బుంసపుంసక
స్త్రీశమె, యె ల్లిఱుంగు టని చింతిలి, భాగవతంబు నెమ్మదిన్,
శీశుఁడు కాంచి మాటికి జపించి దృఢం బొనరించెఁ దచ్ఛ్రితిన్.

ఉ. ఆయెడ నామహోత్స్నవిమలాత్ములకుం బొడకట్టె లక్ష్మీ శాం
తాయుతనేత్రయై వరశుభాంబరభూషణయై చతుర్భుజా
ధ్యాయిత శంఖ చక్రకగదాబ్జ మహాయుధయై మృదుస్మితా
ప్యాయుసితాస్యయై స్వసదృశాత్మవిభూతిసఖీసమాఢ్యయై. 136

క. రతి భూతి బుద్ధి కీర్తియు
స్మృతి మతి స్వధ స్వాహా శ్రద్ధ మేధయు దయయుక్
ధృతి జృంభ తంద్ర సిద్రయు
గతి లజ్జయుఁ బుష్టి తుష్టి క్షమయుక్ క్షుధయుక్. 137

క. వరభూషణాంబరాయుధ
ధరలై మణిహారమాల్యదాపితశిఖలై
యిరునది యొక్కరు శక్తులు
పరివేష్టింపంగఁ జక్రి పరికించె శివక్. 138

తే. ఆ నిరాధారమైన యేకార్ణవమున
సఖులఁ గూడి మహాలక్ష్మీ శాంతరమ్య
మందహాసంబు పరగింప మోదవుండు
కాంచి విస్మయుఁ డగుచుఁ జింతించె నిట్లు. 139

ఉ. మాఁచుగ నున్నచి యుదధి, మానను లె ట్లుదయించినారు, నే
నీయెడ నుంటి నేల, యివ రెందుల కి ట్లిట నుంచినారు, నా
కీచుమ యేమి కానలయు, నెవ్వరొ, యేటికిఁ గాననయ్యె, నే
దే చుసనమ్మనో, తగవొ, యే విట నుందునొ, నెళ్ళిపోదునో?

క. ఏ మొసరించిన నే మగు
నేమో తెలిచుంగఁ జాల, నేల విచారం
బీ ముగ్గులభావము
తో మానం బూని యుండుదుక్ నిశ్చింతక్. 142

తే. అట్లు నటుపత్ర చిత్ర శయ్యాంతరమున
బాలభావంబు ధరియించి పవ్వళించి

విస్మయోన్ముగ్ధుఁడగు మహావిష్ణుఁ గాంచి
దేవి సస్మితయై పలికెఁ నీవిధాన. ౫౪౫

క. ఏలా విస్మయ మందెద
వీలాగున, నన్ను మఱచు టే మబ్బుర మా,
లీలామాయాశబలిత
హేలాబ్రహ్మంబుచేత నీరిత మిదియుఁ. ౫౪౬

క. నే నీ సాత్త్వికశక్తిని
గానా, నిన్నెపుడు విడుననఁ గాదె ముకుందా!
నేనుఁ నీతో మఱిమఱి
పూనుదు జన్మంబు సృష్టిపూర్వం బెపుడుఁ. ౫౪౭

శా. నీనాభిఁ జనియించి బ్రహ్మయుఁ దపోనిష్ఠఁ రజశ్శక్తి సం
ధానాత్ముం డయి రక్తరంజనకళాధారేయుఁడై లోకముఁ
దా నిర్మించు, మనస్సు నైదయిన భూతశ్రేణిఁ బంచేంద్రియ
శ్రేణిఁ దక్కుఁ బదార్థసంచయముతోఁ జెల్లుఁ జగత్సృష్టయై. ౫౪౮

క. లోకము సృజించు నిటు విధి;
లోకము రక్షించు వీవు; భూప్రభవుండై
లోకప్రళయకు, రుద్రుఁడు
లోకము కల్పాంతవేళ లోఁగొను హరుఁడై. ౫౪౯

ఉ. నీహృదయాబ్జపీఠమున నిత్యము నే ననపాయనై దృఢ
స్నేహమునఁ వసించెదను, నీవశవర్తినినై, సురారిసం
దోహ మదాపహార్త్రి నయి, తోడయి యుండి జయంబు గూర్తు, సం
దేహము మానుమా, కనులఁ దేరి కనుంగొను నన్ను సాత్త్వికిఁ. ౫౫౦

ఉ. మంగళదేవివాక్యముల మాధవుఁ డెంతయుఁ బ్రీతి నొంది ప
లెఁకిం గమలేక్షణా! వినఁబడెఁ మును నాకు స్ఫుటాక్షరంబుగాఁ
గం గమనీయగీతము సగంబు శివంబు పరంబు గోప్యమం
చుం గనుపట్టు నెవ్వరివ చోవిధి యయ్యది చెల్పవే సతీ! ౫౫౧

ఆ. వేద కలను గన్న వెన్నిధియుంబోలె,
మరల మరల దాని స్మరణసేతు,
మనన సేతు దాని మఱిమఱి మనసులో,
మరులు గొన్న ప్రణయపరువిధాన. ౫౫-౭

క. హరిమధురవాక్యముల నా
వరవర్ణిని యాలకించి పరమప్రీతిన్
చిఱున వ్వొలయ ముఖంబునఁ
బరికించి మనోహరముగఁ బల్కెను హరిఁగోఁ. ౫౫౩

ఉ. ఓయి చతుర్ముఖజా! యెఱుఁగుదోయి గుణాన్విత నాట నన్నుఁ, గా
నీ యెఱుఁగంగ నేర వల నిర్గుణ నా సగుణాలయన్ మునిం
ధ్యేయను మూలశక్తి భువనేశ్వరి, నా పరమేశి సుమ్ము నీ
కాయెడ సర్వగీతము దయన్ వినిపించినయట్టి దమ్మెయిన్. ౫౫౪

శా. ఆ శ్లోకార్ధము విన్చి భాగవతగుహ్యార్థప్రకాశంబు నో
సుశ్లోకా! యెనరించె నీపయిఁ గృపన్, శోభాస్పదం బద్ది, శా
స్త్రశ్లాఘ్యం బది, వేదసార మది, విస్మార్యంబు కా దద్ది, పు
ణ్యశ్లక్ష్ణం బది, రక్షణీయ మది, దివ్యంబుం బరం బచ్యుతా! ౫౫౫

ము. హరి! నీ వెంత యదృష్టశాలి వపుదన్నా! యీ మహావిద్యయే
కరుణాపూరతరంగితాత్మ యయి వాగ్రత్నంబు విన్పించె నీ
కరవిందాక్ష! త్రిలోకిలోన నల శ్లోకార్ధంబుకంటెం బరం
బెఱుఁగ న్నాన్నది లేదు, దేవికిని నీ వెంతేఁ బ్రియుండౌ దొహో!

తే. ఆ మహాలక్ష్మివాక్యంబు లాదరించి,
యది మహామంత్ర మను నిశ్చయమునఁ గుదిరి
హృదయగుహారాంతరమున ధరించి దాని
నెల్లవేళ జపించుఁ బద్మేక్షణుండు. ౫౫౮

ఉ. అంతటఁ గొంతకాలమున కాతనినాభి జనించి బ్రహ్మ దే
వాంతకభీతి విష్ణు శరణాగతుఁ డైన, మహారణంబు వి

క్రాంతి నొనర్చి, శౌరి మధుకైటభులన్ మథియించి మించి యు
త్యంతరతిన్ జపించె విశదాక్షర మా మనుగీతికార్థమున్. ౫౫౮

తే. అట్లు జపియించుహరిఁ గాంచి యా విరించి
యపుడు ప్రశ్నించె, నీచేయు జప మ దేమి?
యెవ్వరి స్మరించి యెడఁద రమించుచుందు?
వఖిలజగదీశ! నీకంటె నధికుఁ డెవఁడు? ౫౫౯

వ. నావుడు శ్రీహరి యి ట్లనియె. ౫౬౦

క. ఎందును భగవతి నీ నా
యందుఁ గ్రియాకారణాత్మ యగు శ క్తి వెలుం
గొందుఁ, దదాధారంబై
పొందున్ రూపంబు జగతి పూర్ణాంబుధిరున్. ౫౬౧

ఉ. ఈ సచరాచరాత్మజగ మెల్ల నదే సృజియించు, నాపరా
ఖ్యా సముదీర్ణ శ క్తియె యనాది ప్రసన్నయె యైన మోక్షసు
శ్రీ సమవాప్తిహేతు వయి చెల్లు నదే, మఱియున్ సరాళికా
శ్రీసకలేశ్వరేశ్వరియె సిచ్ఛలు సంసృతిబంధమీఁచువా. ౫౬౨

తే. అట్లు చిచ్ఛక్తిసంభవం బం చెఱుఁగుము
నేను నీవు విశ్వ మెల్ల, నిశ్చయ మిది;
భాగవత మది గీతార్థపరము నాకుఁ
బలెఁ, నది విస్తృతం బగు ద్వాపరాది. ౫౬౩

క. అని కరుణించిన హరి, దా
నిని గ్రహియించెను విరించి; నీరజజుఁడు, సం
దను నారదు దీక్షించెను;
మునికులమణి యతఁడు నాకు బోధించె దయన్. ౫౬౪

సీ. దాని నే జింతించి ద్వాదశస్కంధంబు
గా విస్తరించితి దేవిచరిత;

బ్రహ్మసమ్మిత మది పంచలక్షణయుక్త
పుణ్యపురాణమ్ము, పూతచిత్త!
వేదార్థసారంబు వేదాంతపారంబు
ధర్మశాస్త్రసమంబు శర్మదంబు
వృత్రాసురవధాది వివిధకథాఢ్యంబు
భాగవతాఖ్య దీవ్యత్పురాణ;

మది పఠించిన వినినఁ బ్రకాశదంబు,
పరమశాంతి దీర్ఘాయుష్యకరము శివము,
జ్ఞానరవిబోధ మజ్ఞాననాశకం బ
పార సంసార నీరాశి తారణంబు. 2-24

తే. అది పదెన్మిదివేల సంఖ్యం దలిర్చు
శ్లోకములఁ బొల్చు; దాని సుశ్లోక! నీవు
సంగ్రహించి ధరింపు హృత్సారసమున,
వినెడు నీయోడ రామహర్షణియితండు. 2-25

వ. సూతుండి ట్లనియె. 2-26

ఆ. వ్యాసుఁ డట్లు పల్క భాగవతం బెల్ల
శుకునియోడ నాకు శ్రుతి మొనర్చె;
నేను దాని రత్ననిధిసంభోలె గ్రహించి
హృది ధరించినాఁడ దృఢనియుక్తి. 2-27

వ్యాసుండు శుకుని జనకునిఁ జూడఁ బంపుట

క. శుకుఁడు పురాణము వినియును
వికలుం డేకాంతశూన్యవృత్తియు నగుచుఁ
వికసన దొఱఁగిన నది గని
యొకనాఁ డీ ట్లనియె వ్యాసుఁ డొద్దిక శుకుతోఁ. 2-28

ఉ. ఏల శుకా! నిరంతరము నిట్లు భుజార్దితనిర్ధనుండునుం
బోలె నితాంతచింతఁ గను మూసి తపించెదు? నీకుఁ దండ్రివై
బాలక! నేను గల్గఁగ లవంబు కొఱంత యెసంగఁ జాలునే?
చాలు, లగింపుమీ యెద నచంచలకీలిక జ్ఞానదీపికన్. ౫౭౦

తే. ఏన శాంతింపదేని మోహము త్వదాత్మఁ,
జనుము మిథిలాధినాథుని జనకు నడుగ;
నాతఁడు విదేహరాజర్షి యఖలవేత్త
తథ్యవాక్కు జీవన్ముక్తధర్ముఁడు శుచి. ౫౭౧

వ. అనుడు శుకుం డిట్లనియె. ౫౭౨

క. అన్నా! యచ్చెరు వయ్యెడి
నున్నే వంధ్యాసుతుండు నుర్వీస్థలిలోఁ?
దిన్నది తినకున్నదియున్,
జన్నది చనకున్న దగుట సాధ్యమె యెందున్? ౫౭౩

క. ఏవిధి రాజగు నాతఁడు
జీవన్ముక్తుఁడు విదేహచిహ్నుండును నా?
నేవిధిఁ జోరుఁడు ముని యని,
నావాఁడున్ వైరి యనెడి జ్ఞానం బుడుగున్? ౫౭౪

క. శీతోష్ణంబుల సుఖదుఃఖాతురతం గనక యబ్జమట్లు జలములం
దేతీరున నంటక గృహిం
యాతం డున్నాఁడొ చూడ నద్భుత మయ్యెన్. ౫౭౫

క. దండింపక దుష్టాత్ముల
నుండం గలఁ డెట్లు లేలు నుర్వీపతి? యు
ట్టిం డెటు ముక్తుం డనఁ బొ
త్తుం డగు? నది చూడ నేగుదున్ గురుదేవా! ౫౭౬

తే. అంచు సెల వీయ వేడి సాష్టాంగపడిన
శుకుఁ గవుఁగిలించి పల్కె వ్యాసుండు ప్రీతి,
స్వస్తి గావుత నీకు దీర్ఘాయు రస్తు
తిరిగి యాశ్రమమునకు సత్వరము రమ్ము. 128

ఆ. జనకునొద్ద కేగి సందేహములు వీగి,
యెందుఁ బోక మరల యిందె రమ్ము,
నీ ముఖంబు గాంచి నే నాత్మ సుఖియింతు,
నిన్నుఁ జూడకున్న నిలువలేను. 129

తే. తండ్రికి నమస్కరించి ప్రదక్షిణంబు
సలిపి చాపవినిర్ముక్త శరము లోలెఁ
గదలెను శుకుండు మిథిలాభిగమనకాంక్ష
జనకు దర్శించి యడుగఁగా సందియములు. 130

ము. శుకుఁ డాదారి గిరుల్ నదుల్ పురవనస్తోమంబులుఁ దాఁటుచో
నొకచో మౌనుల యజ్ఞదీక్షితుల యాగోద్యుక్తుల్ గొండుచో,
నొకటఁ శైవుల శాక్తవైష్ణవుల సూర్యోపాసనాభ్యాసక
ప్రకరంబుఁ బహుధర్మనిష్ఠులఁ గనెఁ స్వాంతంబునఁ నవ్వుచున్.

శ. లెం డగు నేడుల మేపువు,
నొండొకటన హేమనగంబు, నొగి దాఁటుచు నా
తం డాపై మిథిలాపురి
కొండొక కాలమునఁ జేరెఁ గుతుకము మీఱన్. 132

శ. ఆ మిథిలానగరమ్మున
క్షేమమ్మునఁ బ్రజలు సుఖులు శిష్టాచారుల్
గా మదిఁ గని యలరుచు నభి
రామంబుగ శుకుఁడు చేరె రాజనగరికిన్. 133

శుకుడు ప్రతీహారుని చేనివారింపఁ దగుట

క. ముందుకు నడచెడి వ్యాసుని
నందను వారించి ప్రత్తి నయమున ననె, నీ
వెందుల కిట్లు వడిఁ బోయెద?
విందులఁ బని యేమి చెప్పు మెన్నఁడ వనునఁ్.

తే. ఆ ప్రతీహారుప్రశ్నంబు లాలకించి
మాఱు పలుకక స్థాణువుమాడ్కి శుకుఁడు
నగరిద్వారంబు వెలువడి నవ్వుకొనుచు
నిశ్చలత విస్మయంబుతో నిలువఁబడియె.

వ. ప్రతీహారుఁ డిట్లనెను.

తే. నడుగ! మూగవాఁడవ యేమి? పలుక వేమి?
రాఁ గతం బేమి? పని లేక రా నెఱుఁగుదు;
నగరు రాజాజ్ఞ లేనిది తగదు చనఁగ;
నందు నజ్ఞాతకులశీలు లరుగరాదు.

తే. నీవు మిగుల తేజస్వివి, నిశ్చయముగ
బ్రాహ్మణుండవు వేదవిద్వరుఁడ వపుదు;
కులము కార్యంబు నాకు వాక్కుచ్చి, పిదప
యిచ్చ నచ్చినరీతి నీ వేగ నగును.

వ. అన విని ప్రతీహారికి శుకుం డిట్లనె.

క. ఏటికి నిట వచ్చితి, నీ
మాటల నది ప్రాప్త మయ్యె, పుట పిఁ కేలా!
సూటిగ విదేహనగరపు
జోలె చూపఁగ మాకుఁ బొప్పడకుంటిఁ.

క. నే నీ విదేహనరపతిఁ
గానంగా రెండు గిరులు గడచి యిటు వృథా

యీనమునఁ బాసితి బుద్ధివి
హీనత, నాతండ్రి నన్ను నిటు లెలయించెఁ. ౫౯ం

క. పురుషుఁడు ధనాశ భ్రమపడుఁ;
బొరపడితి ధనాశ లేక మోహవశుఁడ్నై;
మరలింపఁగఁ బ్రారబ్ధము
శరమా, విధివంచితుండఁ దథ్యము నేనుఁ. ౫౯ం

క. ఎక్కడి మేరుసగాగ్రం!
బెక్కడి మిథిలాపురంబు! నే కాల్నడశ్రే
సక్కట తీర్థమొ వేదమొ
యిక్కడ రాఁగా, విదేహ మిది యొరఁ బాడుఁ! ౫౯ ౨

వ. ఇట్లు శుకుఁడు పల్కి యు కేమి యనఁబోక
నిలిచి యుండఁ జూచి, 'నిశ్చేయమ్ము,
న్వాజవరుండు వీఁడు విజ్ఞాని' యని పోల్చి
సామపూర్వకముగ క్ష త్త పలికెఁ. ౫౯ ౩

శ. నీ యిచ్చ యొప్పు నచ్చిన
యాయెడఁ జనుమో మహాత్మ! యపరాధమ్ముల్
నాయది క్షమింపు, క్షమయే
నీయట్టి విముక్తజనుల సొక్కపు బలమా. ౫౯ ౪

వ. శుకుం డిట్లనెను. ౫౯ ౫

క. త ప్పేమి చేసినాఁడవు!
తప్పదు ప్రభుకార్యవశత దాసున కెపుడుఁ;
త ప్పెల్ల నాది, యెఱిఁగితి,
నిప్పుడు, పరగృహము చొచ్చి యిట్లయితిఁ గదా! ౫౯ ౬

తే. అంత శుకు ద్వారపాలకుఁ డడిగి నిట్లు,
లేమిటి సుఖంబు, దుఃఖ మ దేమిటి ద్విజ!

యేమి సేయఁగవలె శుభ మిచ్చయించు
వాఁ డని యడుగ శుకుఁ డిట్లు బదులు పలికెఁ. ౪౯-౭

తే. చిత్తవృత్తులభేదంబుచేత జనులు
రాగులు విరాగు లని యిరువాగువారు;
వీతరాగులు ముత్తెగల్, జ్ఞాతుఁ డంచు,
మఱియు నజ్ఞాతుఁ డంచును, మధ్యముఁ డని. ౪౯-౮

తే. ద్వివిధమై రాగిజనము కీర్తింపఁబడియె,
నందు, మూర్ఖులు చతురు లటంచు; ననలఁ
జతురతయు రెండు విధములు, శాస్త్రజన్య
మొకటియుఁ, మతిజన్య మింకొకటి యగుచు. ౪౯-౯

తే. మతియు రెండు విధమ్ములై నుతి వహించు.
యుక్త మంచును, మఱియు నయుక్త మంచు;
నీవిధంబునఁ గురిపించి యేకధారఁ,
బలుకుశుకుఁ గాంచి యిట్లని పలికె క్షత్త. ౬౦౦

శ్రీ. నీవు విద్వాంసుఁడవు భూమిదేవవృషభ !
నేను మూఢుఁడఁ దెలియఁగా నేరకుంటి;
నీవచించు మహార్థ, మో ధీవిశాల !
విస్తర ముపన్యసింపుము విపులముగను. ౬౦౧

వ. శుకుం డిట్లనియె. ౬౦౨

సీ. రాగంబు సంసారభోగంబులం దున్న
వాఁడు రాగి యటంచుఁ బలుకఁబడుఁను,
వానిదుఃఖంబులు బహుభంగులై యొప్పు.
వానిసుఖంబులుం బలువిధములు;
వనితా సుతారామ ధనము లొంది సుఖించు
నవివేకి దుఃఖించు ననునిమిషము;
సౌఖ్యం బతం డెప్డు సాధింపఁగా సుఖో
పాయవిచారంబు సేయవలయు;

నతని సుఖవిఘ్నకారియే యగు నరాతి,
పరగు మిత్రంబునై సుఖోత్పాదకంబ;
యందుఁ జతురుండు మోహంబు నంది చెడఁడు;
మూర్ఖుఁ డగువాఁడు సర్వత్ర మోహితుఁ డగు. ౬౦౩

సీ. ఆత్మరక్తి విరాగి కగుసుఖ మ్మాత్మాను
చింతన వేదాంతచింతనమ్ము
నేకాంతసేవనం బివి మాత్రమే, తక్కు-
తుచ్ఛసంసృతికథల్ దుఃఖము లగు;
శుభ మిచ్చగించెడి శుద్ధవిజ్ఞానికి
బహుశత్రుజాలంబు పరగుచుండుఁ;
గామంబు క్రోధంబు ఘనశత్రుసైన్యంబు,
మఱి ప్రమాదాదుల మాట లేల?

వెదకి చూచిన నిమ్మహావిశ్వమందు
సర్వము విరాగిజనునకు శత్రుబలమె;
యాతనికి బంధువై యుండి యాత్మరక్ష
చేయు, సంతోష మొక్కఁ డే సృష్టి నెందు. ౬౦౪

ఆ. వానిపల్కులు విని ద్వారపాలకుఁడును
ద్విజుఁడు జ్ఞాని యనెడు స్థిరమనీష
నతిమనోజ్ఞమైన యాకక్ష్యను ప్రవేశ
పెట్టి శుకుని మిగులఁ బ్రీతితోడ. ౬౦౫

శ. శుకుఁ డట్లులు చని నగరము
సకలంబుం గాంచె విపణి సరణి క్రయకా
రక వివిధద్రవ్యాఢ్యము
వికీర్ణజనసంకులంబు విత్తాఢ్యయమున్. ౬౦౬

శ. కామము లోభము మోహము
తో మద మాత్సర్య రాగ ధూర్తత్వములన్

భీమవినాదసినాద
స్తోమము త్రైలోక్యజనము చొప్పం గాంచెఁ. ౬౦౭

ద్వి తి య క క్ష్యా ప్ర వే శ ము

తే. పరమతేజస్వి యైండవ భాస్క-రుండు
వలె వెలుంగుచు నటు పోయి వ్యాససుతుఁడు,
దరియఁగ ద్వితీయమందిరద్వారి మఱియు
వారితుం డయ్యె నొకప్రతిహారిచేత. ౬౦౮

తే. కట్టెవలె నడ్డు నిల్చిన క్షత్రం గాంచి
మాఱు మాటాడక శుకుండు ద్వారి నిలిచె,
మోక్షమే చింత చేయుచు ముగ్ధుఁడట్లు
ధ్యాని యేకాంతియును సమదర్శి యతఁడు. ౬౦౯

క. ఒక్క ముహూర్తావధి యట
నక్క-రణక్ కోల్వ శుకుఁడు నాతని నాలో
నొక్క- కృపామూర్త్యుఁడు కని
మ్రొక్కి నడి ద్వితీయకక్ష్యలోనం జేర్చెన్. ౬౧౦

ఉ. అం దొక రమ్యహర్మ్య మనపమానవి రొప్పు మరందబిందు సం
స్యందము దిగ్గిగంతర విసారి పరాగము విభ్రమస్మదే
దిందిర భాషికా సమీరిత రావము కేళిదీర్ఘికా
నందిత రాజహంసము మనఃప్రభ నోజ్జ్వల మందిరంబు నన్. ౬౧౧

ఉ. ఆ వసభూమిమధ్యఁ జెలువారు నొకానొక కాంతరంగ రా
జావసథంబు, వ్యాససుతు నందు వసింపఁగఁ జేసి పూజ్యసే
వావిధు లెల్లఁ దీర్చి యవధారణమై బరిచర్య చేయు వే
ళ్యావసితాశతంబు శుకుసన్నిధి నుంచె నమాత్యుఁ డర్మిలిక్. ౬౧౨

ఉ. ఆ పొలఁతుల్ నవోదిత వయ స్సుకుమార శరీర, లంగనా
దీపక దీపికా సదృశ దివ్యదృగంతలు, చక్రవృత్త శై

లోపమ పీవరోన్నత పయోధర నమ్రములు, శ్రోణిభార సం
దాపిత మత్తయూన, లల జైవతభామలజోడు లందఱుఁ. 113

ఉ. వారలు కోకిలా కలరవ ప్రియకంఠలు, గీతరాగని
స్సారణ చారణీ కళలు, సార చతుష్పథ వాద్య వాదనల్,
ధీరలు నృత్యవిద్య, ననధీకితరంభలు, కామదేవదీ
క్షా రసపాన శౌండలు, ప్రగల్భలు మంజుల భోవిచాలనక్. 114

మ. శుకు నంగంబుల నిండుజవ్వనపుకోచుల్ చిందు వొండఁ సుధాం
శుకళాస్నిగ్ధములై ముఖంబున స్మితజ్యోత్స్నల్ వెలుంగొంద శా
రికలం గీరపికాళిఁ గేరెడు వచశ్రీ పొంగు వారంగ ద
ర్పకరమ్యోజ్జ్వలరూపు గాంచి వ తల్ కాముర్ధ్ర లై రందఱుఁ. 115

క. ఎన్నఁడు నోడ్డం దమచే
బన్నిన మోహాంపుటుపులఁ బట్టుచుఁ బరపా
శోన్నతి నెలుఁగఁగ నట్టుల
యున్నలు విజ్ఞానముగ్ధ లగు టది యరుదే? 116

చ. వలయుసపర్యలఁ సలుపఁ బంచి చయమాత్యుఁడు నిమ్న్సుంపఁగా,
లలనలు పంచబాణభరలాలసలై శుకుఁ జేరి తియ్యని
ల్కలచవిఁ జూపుచుం గనుమకోమలపాణుల నూఁది గారుణ్
పలచితకుట్టిమం బల సువర్ణగళుంబునఁ గ్రిప్పి రెల్లడఁ. 117

శే. దోసకాలోపపన్నేష్ట దివ్య వివిధ
మృష్ట సుచిరాన్నకలస సంతుష్టుఁ జేసి,
పరివృతి లర్చించిరి పరమభక్తి,
శుకు చయథాశాస్త్ర నిర్దిష్ట శుద్ధవిధిని. 118

ళ. ఆ రంతక్ శుకుఁ గేళికావసములో నాహ్యోళికం బోవఁగాఁ
బ్రేరేపించి, ప్రియోక్తులక్ వసతకుశ్రీ జూపి నర్ణించుచుఁ,
శారీ కోకిల కేకికా కలరవ స్వాసంబు విస్పించుచుం,
జేరం దీసిరి దీర్ఘికాతటము కాంచీనాదముల్ పొంగఁగా. 119

పాణి పాణిఁ దెమల్పఁ బద్మపాణి యొకర్తె,
బిగియ నూఁదఁడు విడిపించుకొనఁడు;
కన్గూవులు నిగుడ్పఁ గామాక్షి యొకరిత,
తూలఁడు లోలుఁడై తొలఁగి కనఁడు;
గోటఁ జెక్కిలి మీటఁ గోపన యొక్కర్తె,
పులకరింపఁడు చెంప పులుముకొనఁడు;
పెద వంటి ముద్దాడ బింబాధర యొక ర్త,
మఱు ము ద్దిడఁడు మోము మలచికొనఁడు;

కాముబారిఁ జిక్కి కామినీతతి తనుఁ
జుట్టు ముట్టి చిక్కు- పెట్టుచుండఁ,
బట్టువడఁడు, వారిఁ బదరఁడు, తొలఁగఁడు,
పాదుకొల్పి మాతృభావ మెడఁద. ౬౯౦

ఉ. మారుఁడు తోలఁగా నొక కుమారిక, పో దిగనాడి సిగ్గు, మై
జారఁగఁ బైట, నిక్కి-న కుచద్వయిపో శుకుపొమ్మ గ్రుమ్మి, చే
మారఁ గవుంగిలింపఁ, జను లంట శుకుం డఱిచేతఁ, బొం
గారెను పాలు, కన్నశిశు వంటినజాలున, దానిచన్నులన్. ౬౯౧

ఉ. ఆఁకలి దీర్పఁజాలు మిచిరాత్రమఫలం బటువోలె జూపులం
దాఁక దురాశ దీపికఁ బతంగము చుట్టి నిరాశ పొంది య
ట్లాకలఁ దూలునట్లు, దగ యాఱు మరీచికనీటికిఁ మృగా
నీకమురీతి నంటి, శుకునిం, బడయం గన్నారె కామినుల్. ౬౯౨

శా. సాయంకాలసమీరవాయువులు సంచారింప నాశాళి వే
శ్యాయోషల్ రచియించి రొక్క- సుమశయ్యన్ నేఁడు పొమ్మం చరం
గ్యాయత్తాసరణంబుగా సురభిధూపాఢ్యంబు గాఁగా శుకా
ప్యాయార్థంబుగ దివ్య రమ్య వివిధోపస్కార పూర్ణంబుగా. ౬౯౩

మ. శుకుఁ డా చేడెలగోల యల్ల తొలఁగం జూ పోసి యందున్న వే
రొకనీటం గుశపాణియై కరపద్మశ్రీశౌచపూతాత్ముఁడై

యకులంకస్థితి నేకచిత్తుఁ డయి సంధ్యాకృత్యముల్ దీర్చి యుం
దొక యామంబు నివాతదీపికలతో నొప్పారె ధ్యానస్థుఁడై. ౬౨

ఆ. ధ్యానానంతరమందుఁ దద్రచితశయ్యాసీమ మై వాల్చి తా
రానాథోదయమౌలితాజ్జములమేర నేత్రముల్ మూయఁగా
నా నాళీకనిభాస్య లాడి రట మంద్రాలాపసాంద్రంబుగా,
జో నాముద్దులబాల! జో శుకశిశూ! జో యుం చయత్నంబుగా. ౬౩

తే. శుకుఁడు యామద్వయము సుఖసుప్తి నొంది,
యంత నామీఁది యామినీయామ మెల్ల
ధ్యానసంస్థితుఁడై స్నాన మాచరించి,
వీర్చె ప్రాతఃక్రియల్, పొల్చె స్థిరమతి యయి. ౬౪

శుక జనక సంవాదము

క. జనకుఁడు శుకునాగమనము
విని సత్వరగతి సమాత్యవృతుఁడై శుచియై
తనకుఁ బురోహితు మున్నిడు
కొని చని యర్చించెఁ బాడి గో వొసఁగి మొదల్. ౬౫

క. అన్యోన్యకుశలభాషణ
విన్యాసోపరి సుఖోపవిష్టు లయిన, రా
జన్యుఁ డడిగెఁ నిస్స్పృహుఁ డగు
మున్యాగమనమునకుఁ గతముం దెలుప శుకుఁ. ౬౬

వ. శుకుం డి ట్లనె. ౬౭

ఉ. దారఁ బరిగ్రహింపు మన తద్దయు మాపితృపాదు లాడ, సం
సారము నియ్యకోసయితి సంకెలయఁ దృఢనిశ్చయంబుతోఁ;
బా రటు నాకు సంశయనివారణ సేయ విముక్తచిత్తు సం
సారి విదేహు నిఁ జనకజానినిఁ జూడఁగఁ బంపిరెమ్మయిఁ. ౬౮

మ. మఱియున్ వారిటు లానతిచ్చిరి, "శుకా! మాతేలి పాలించు భూ
వరుఁడై రాజ్య మకంటకమ్ముగను, జీవన్ముక్తుఁడై మాయవా
గురలం జిక్కక యావిదేహనృపుఁ, డోకుత్తా! వనావాసివై
మఱి నీ వేటికి భీతి నొందెదవు సంసారంపుదారిం గొనన్?" ౬౩౧

తే. దారను గ్రహింపు శంకలు దీఱవేని,
పొమ్ము, కను మా విదేహభూపునివిధమ్ము;
తీఱదే దాననీదుసందేహ, మతనిఁ
బ్రశ్నసేయుము, వడిఁ బోయి ర"మ్మటంచు. ౬౩౨

తే. మోక్షకాముఁడ నేను భూభుజవరేణ్య!
తపమొ స్వాధ్యాయమో యజ్ఞతర్పణమ్మొ
వ్రతములో తీర్థసేవయో, పలుకు మనఘ!
మోక్షకారణ మది, జ్ఞానమో మహాత్మ! ౬౩౩

న. జనకుం డిట్లనె. ౬౩౪

సీ. వినుము మోక్షార్థివై విప్రుండు మున్నుండ
యుపనీతుఁడై, గురునొద్ద శ్రద్ధ
వేదవేదాంగముల్ వేదాంతము పఠించి,
గురు దక్షిణం దుష్టి గూర్చి మిగుల,
నంత సమావృత్తుఁడై దార గ్రహియించి
సంసారియై, కొల్చి జాతవేదు,
సత్యవాక్కు- నిరాశి సంతోషి శుచియు నై
గతకల్మషుఁడు ధర్మకర్ముఁడు నయి,

పుత్రపౌత్రులఁ గాంచి సంభూతతృష్ణి,
నంత్యమైన వానప్రస్థుసాశ్రమంబు
పూని నిరతతపంబుచేఁ బూతుఁ డగుచు,
శత్రుషట్కంబును జయించి శాంతుఁ డగును. ౬౩౫

క. అంత నిరక్తుం డయినం
గాంతను నిజపుత్రుఁ గావఁగాఁ బూనిచి, యా
త్మాంతరమున విధి నగ్నుల
శాంతముగ ధరింపవలయు సంన్యస్తుండై. ౬౩౬

తే. నలువదెనిమిది సంస్కారములను శ్రుతులు
చెప్పు; నందు గృహస్థుకుఁ జెప్పఁబడియె
నలువదియు; తక్కు శమదమాదు లెనిమిదియు
మోక్షకామి విరాగి యా మునికె సుమ్ము. ౬౩౭

ఆ. ఆశ్రమంబునుండి యాశ్రమం బిట్టులె
యొకటినెనుక నొకటి యొగి గ్రహించి,
తుది విరక్తమైన మది యతి కావుట
శిష్టశాసనంబు చెప్పు క్రమము. ౬౩౮

ని. శుకుం డి ట్లనె. ౬౩౯

క. హృదయంబున వైరాగ్యం
బుదయంబై జ్ఞానదీప్తి యుజ్జ్వలితంబై
పొదలినయాతఁ డనన్యం
బెది చేసట్లంగవలయు, గృహమో? వనమో? ౬౪౦

వ. జనకుం డి ట్లనెను. ౬౪౧

ఆ. ఎంతయో బలీయ మింద్రియగ్రామంబు
బహువికారకర, మపక్వబుద్ధి
సుతసుఖాదులందుఁ జూపట్టిన సుఖేచ్ఛ
యతికి, నా వికారమడఁచు టెట్లు? ౬౪౨

తే. శాంతి సందధు వాసనాజాల, మద్ది
దుర్భరము కాన దానితోఁదుదుకు నడఁచి
మెల్లమెల్లన వాసన లెల్ల సడల
నున్నయు శమింప సన్యాసి యూట మేలు. ౬౪౩

క. మూలమునుండి పిపీలిక
యేలీలఁ మెల్లమెల్ల వృక్షాగ్రమునఁ
బ్రేలుఫలమునకుఁ బ్రాఁకిం
జాలునొ, యట్టిద గృహస్థసత్పథము శుకా! ౬౨౬

క. అడ్డేమి చూడఁ బోవక,
యుడ్డీనించుచు విహంగ మొకదాఁటున మా
వొడ్డిన నలసెడి ప్రాణపు
గొడ్డు మగు దురధ్వ మగును కుట్టియతులకుఁ. ౬౨౭

క. జతనం బున్నతసుఫున
క తటస్థంపడు, నథశ్శయానుఁడు పడునే?
యతియై పతితుం డైనఁ
గతి గానక యట్టివాఁడు కడు నిడుమఁ బడుఁ. ౬౨౮

శే. ప్రబలము మన స్సది జయింప వశము గాద
యైందు నకృతాత్మ లగువారి కీధరిత్రి;
నాశ్రమానుక్రమంబుచే నందువలనఁ
గ్రమమ్ముగా దాని నిర్జింపఁ గడఁగ వలయు. ౬౨౯

శా. శాంతుండై కృతబుద్ధియై సుమతియై సంప్రాప్తవిత్తంబు
సంతోషించుచు శాస్త్రచోదితవిధుల్ సర్వం బనుష్ఠించుచుఁ,
జింతాకార్యము లుజ్జగించుచు సమస్తేమాత్మజై లాభమం
దెంతో యంత యలాభమం దగు గృహస్థేఁ విముక్తం డగున్. ౬౩౦

ఉ. చూడుము నన్ను, రాజు నయి చూచుచు నుందు సనేక [illegible]
క్రీడలు భోగముల్ సలుపురీతిన యుందును గాని నామనం
బేడను గామశృంఖల లగింపఁగ నీక విముక్తబుద్ధి ను
న్నాఁడను; నీవు నట్ల గురునాజ్ఞ విముక్త వొందనౌ శుక! ౬౩౧

శే. బంధనము బంధన మటందు బ్రాహ్మణేంద్ర!
యాత్మ బంధింపఁ దరమె నిరంజనంబు;

నది యుగమ్యము హేతుప్రత్యక్షములకు
దృశ్య మె ట్లదృశ్యంబు బంధింపఁ గలుగు ? ౬౫౦

మ. మనసే నిర్మల మైన సర్వమలముల్ మాయుం, దదప్రాప్తిలో
మునుఁగం దీర్ఘసహస్రజాతమునసే మోక్షంబు రాఁబోవ దీ
తనుపై జీవుఁడు నింద్రియంబు లణుమాత్రంబేని కాఁబోదిఁకన్
మనసే మూలము బంధమోక్షముల కెన్నన్ సౌఖ్యదుఃఖాళికిన్.

౬. నిత్య బుద్ధ శుద్ధ నిర్వికారం బాత్మ,
యెందు నెవరికట్టు కంద దద్ది;
బంధమోక్షణములు పరగు మనస్సులో,
నది యుడంగునెడల నవి యుడంగు. ౬౫౨

౭. శత్రుమిత్రు లనుచు సము లను భేదముల్
మనసునందుఁ గల్గు మార్పులు సుమి;
యెట్లు గల్గు భేద మేకాత్ముఁడగువాని
యందు ద్వైతదర్శనాత్త మదియు. ౬౫౩

౮. జీవులు నెల్లడి సహ మను
భావము బ్రహ్మమ్ము సుమ్ము, పలుకు లిఁ కేలా?
జీవుఁడు బ్రహ్మము రెం డను
భావన మవిద్య కలిగించు భ్రాంతియె సుమ్మా. ౬౫౪

౯. ద్వైతబుద్ధి యవిద్యచేఁ బ్రభవ మందు,
నాఁపనిద్య తోలంగుటే యగును విద్య;
యిదిగాఁ విద్య, యవిద్య యియ్యది యటంచు
నెఱుక కలయుతేఁడు వివేక మెఱుఁగవలయు. ౬౫౫

౧౦. ఆతపము లేక ఛాయా
శీతలసౌఖ్యం బటుంగఁ జెల్లునె యెందే?
నాతోఁ బనన యవిద్య వి
నా పోలికయు టఁ బోల్చు విద్య నాఁబడుఁజానిక్ ? ౬౫౬

తే. గుణము లవి ప్రవర్తించును గుణములంద;
భూతములు నట్ల వర్తించు భూతములన;
యింద్రియార్థంబులఁ జెలంగు నింద్రియంబు;
లందులో నాత్మదోష మావంత యున్నె ? ౬౫౭

క. రక్షార్థము మర్యాదలు
శిక్షించును వేద మదియు శ్రీపథ మిఁక, ధ
ర్మక్షయములు వర్ణాశ్రమ
తక్షకములు సాగతకుపథము లొరు తెరువుల్. ౬౫౮

వ. అన విని శుకుం డి ట్లనెను. ౬౫౯

సీ. సంశయ మిసుమంత శాంతింపగో రాజ!
ముక్తి నెట్లిచ్చు వేదోక్తవిధుఁ డ!
సోమపానము హింస యూమిషభక్షణ
ప్రత్యక్షముగను సురాగ్రహంబు
మృత్యూద్యనాచార జాతంబు వినఁబడు;
శశిబిందుఁ డనెడి రాజన్యుఁ డొకఁడు
సత్యవాక్యుఁ డు ధర్మశాస్త్రజ్ఞుఁ బహుయజ్ఞ
ములు భూరిదక్షిణములుగఁ జే

చర్మములరాసి చదలంట జలముచమూ
ధారఁ జర్మణ్వతీనదీవారి నెలసె;
నతఁడు దివి కేగి భువిఁ గీర్తి యుచల మున్న
శ్రుతివిధులు రతాదులును ధర్మపులె, జనక! ౬౬౦

వ. జనకుం డి ట్లనియె. ౬౬౧

తే. హింస యజ్ఞార్థ మైన నహింస యగును;
నార్ద్రకాష్ఠయోగంబున నగ్నియుండు
ధూమమట్లు లుపాధిచే దొలఁగు నదియు:
రాగి కగు హింస, కాదు విరాగి కదియు. ౬౬౨

క. నీరాగులై స్పృహా యుహం
కారము వర్జించి మోక్షకాము లయిన సం
సారులు శ్రుతిచోదిత మెది
ప్రారంభించిన సహింస పరమ మది శుకా! ౬౬౩

ఏ. శుకుం డి ట్లనియె. ౬౬౪

క. సందేహ మయ్యె రాజా!
యెందుక్ మాయానిమగ్నుఁ డెటు నిస్స్పృహుఁ డౌ?
డిందని-చో మోహము మదిఁ,
బొందునె మోక్షంబు నెంత పొడవు చదివినక్! ౬౬౫

క. లోపల నిండిన తమమున్
బాపంగా శాస్త్రబోధవలనఁ దరంబే?
దీపమె చీఁకటిఁ దోలఁగ
నోపును, మఱి దీపవార్త యోపునె భూపా! ౬౬౬

ఏ. బుధుఁ డగువాఁ డెల్లప్పుడు
విధిగా నద్రోహి యగును వివిధప్రాణి
స్వధ మూని యుండవలె నీ
పథమును సాధ్యమె గృహస్థభాజనున కిలన్? ౬౬౭

ఏ. ఏ త్వవంతుఁడ నీవు విశ్లేషణయు లేదె,
రాజ్యేషణయు లేదె రాజ వవుదు,
రణభూమిలో నీకు రణజయైషణ లేదె,
సవనభూమిని లేదె హవనబుద్ధి,
ఘోరునిలో నీకుఁ జోరబుద్ధియు లేదె,
తపసిలో సాధుచింతయును లేదె,
స్వపరత్వమును లేదె నస్తుసంచయములో,
మిత్రబుద్ధియు లేదె, శత్రుబుద్ధి,

శుభరసంబులఁ దనియవే చొక్కి యందుఁ?
నశుభరసముల దూరంబునందు నిడవె?
స్వప్నము సుషుప్తి జాగ్రదవస్థ లేవె?
యేయెటు విదేహుఁడవును దురీయుఁ డవుదు? ౬౬౮

క. రథ గజ తురగ పదాతుల
కధిపుఁడ, నివి నావశంబు లని పొంగవొకో?
మధురము తిని తని వొందవొ,
పృథగీక్షణ లేదొ వ్యాళ మిది మూలయు నాఁ? ౬౬౯

క. సమ లోష్ట కాంచనుండే
విముక్త డేకాత్మబుద్ధి విశ్వహితుం డౌ;
రమియింపదు నాచిత్తము
ప్రమదలపై గృహమునందు రవ్వంత నృపా! ౬౭౦

తే. స్పృహా మమత సంగమును వీడి మృగమువోలె
బత్ర మూల ఫలాశన మాత్రుఁడ నయి
శాంతముగ నొడ్డ నడుగ కేకాంతి నగుచు
ద్వంద్వములు లేక చరియింపవలతు, రాజ! ౬౭౧

క. ఏటికి గృహధనములు? నా
బోటి విరాగికిని నేల బోటి వినఁగ నీ
మాటలు రాగమయమ్ము, లిఁ
కేటికి, ముక్తుండ ననుట ఋతమె విదేహా! ౬౭౨

క. ఒకపరి శత్రుజచింతయు,
నొకసరి ధనజాతచింత, యొకొక్కవేళ
సకలాసీకజచింతయు,
వికలాత్మ నొనర్చు నిన్ను, విదుచునె చింతల్? ౬౭౩

క. మితభోజనులై శ్రీతసు
వ్రతులై జితమతులు నైన వైఖానసవి

శ్రుతమునులే సంసృతిమో
హితులు గద, యసత్య మంచు నెఱిఁగినవారుఁ ! ౬౫

ఏ. మీవంశమునవారి కీ విదేహాభిధ
కుటిలంబు కాని నిక్క–వము గాదు;
నీపూర్వులు విదేహ నృపనామధారులే
కాని, వారటు గారు కర్మచేత;
విద్యావిహీనుని విద్యాధికుం డని,
మేటి దరిద్రు లక్ష్మీధరుఁ డని,
జనుపాంధు మార్తాండసంజ్ఞతోఁ బిల్చెడి
సాటిదే, యన్వర్థసంజ్ఞ గాదు;

నేను వింటి మీ పూర్వుఁడు నిమినృపుండు
కులగురు వసిష్ఠు యజ్ఞంబు సలుపుపొం కొఁ
బిలువఁగా, నాతఁ డింద్రునివలన మున్నె
యజ్ఞమునకు నిమంత్రితుం డగుటఁ జేసి. ౬౬

మధ్యాక్క–ర —— సురపతి జన్నంబు పూ ర్తి కావించి సారిది వెన్నెంటి
జరిపింతు నీయజ్ఞదీక్ష, నీయజ్ఞ సంభారములను
బరువడి నీలోన కూర్పు మంచును బల్క– తాఁ జనిన
గురునిఁగా నొరుఁ బిల్చి క్రతువు గావించెఁ, గోపించి నిమియు.

ఏ. అది విని యా యధర్మమున కల్గి నసిష్ఠుఁడు శాప మిచ్చె, నీ
విది తగ దం చెఱింగియు వరించితి వన్యగురుఁ దురాగ్రహో
న్మదమతివై, శరీరపతనం బగుఁగావుత మంచు; నట్లుకా
సది మొదలుఁ విదేహావిదితాఖ్య నెసంగిరి త్వత్కులోద్భవుల్.

ఏ. మఱియుఁ నిమియు నసిష్ఠుని
గురుఁ డనియుఁ దలంప కెదురుకొని శాపం బీ,
నిరువురతనువులు పడెఁ, న
చ్చెరు వగు నిట్టిరు విదేహచిహ్ను లగుటయుఁ ! ౬౭

వ. జనకుం డిట్లనియె. ౬౭౯

క. నిజము వచించితి వైనను
భజింపు చెవి యొగ్గి నాదు వలుకు మునీంద్రా!
నిజజనకు వీడ నెంచెదు
విజనవనం బాశ్రయింప వేడుక పడుచున్. ౬౮౦

క. అందున్ మృగసంతతి ని
న్నొందదె? భూతములు నైదు నుండక సన్నే?
పొందవె యూఁకలిచింతయుఁ,
జెందనె దండాజినముల చింతయు నెపుడున్? ౬౮౧

క. అంతియ మదీయరాజ్యపుఁ
జింతయు, నా కే వికల్పచింతన లేదే;
యింతటి దూరము వచ్చితి,
వెంత వికల్పోపహతుఁడ వీవు తలంపన్! ౬౮౨

ఏ. నేను బద్ధుండఁ గా నని నిశ్చయించి
సుఖముగ భుజింతు నిద్రింతు సుఖుఁడ నగుచు;
నీవు బద్ధుండ వౌ దను నిత్యశంక
దుఃఖ వయితివి; సుఖయింపు తూల్చి దాని. ౬౮౩

క. ఈ దేహము నా దనుటయుఁ
గా దనుటయు బంధ మోక్ష కారణములు సు
మ్మా, దాసులు ధనగృహములు
నీ దేశము నా వటంచు నెన్నఁడుఁ దలఁవన్! ౬౮౪

శుకుఁడు గృహస్థాశ్రమము స్వీకరించుట

తే. ఆ వచస్సుల శుకుఁడు ప్రీతాత్ముఁ డగుచు
వ్యాసునాశ్రమముం జేరె; నతిరయమున

వచ్చు సుతుఁ గాంచి యుల్లంత, వ్యాసమౌని
పొంగి యెదురేగి చేసె నాలింగనంబు. ౬౮౫

క. శాంతుఁడు పరనిర్వృతి గత
చింతుఁడు నగు శుకు నెఱింగి చెలఁగి యతండుఁ
సంతసమునఁ "బీవరి" యను
కాంతను బుత్త్రునకుఁ బెండ్లి కావించె దమిఁ. ౬౮౬

వ. శుకయోగియు, యోగమార్గంబు దప్పక గార్హస్థ్యంబు నడపుచుఁ బీవరియందుఁ గృష్ణుండును, గౌరప్రభుండును, భూరియు, దేవశ్రుతుండు, ననునలువురు కుమారులను, గీర్తియను కన్యను గాంచి, కీర్తిని విభ్రాజపుత్రుం డైన యణుహుం డను మహాత్మున కిచ్చి పరిణయంబు గావించె. ౬౮౭

ఉ. ఎరికి బ్రహ్మదత్తనరపాలుఁడు కల్గె, నతండు వీరతఁ
బైరుల నాక్రమించి ధరపాలన చేసి, యనంతరంబునఁ
నారదపూనిదాసకలనఁ భువనేశ్వరి నాశ్రయించి ష
ట్పైరుల గెల్చి జ్ఞాని యయి బ్రహ్మపదంబును గాంచె ముక్తుఁ డై.

శుకుఁడు విరాగియై మోక్షంబు నొందుట

శా. ఆలీలఁ శుకయోగి తండ్రిదరి గార్హస్థ్యంబు నెళ్ళించి, పైఁ
శైలాసాచలశృంగభూమిఁ బితృసంగంబుఁ వసూసంగముఁ
బాలూస్రుత్రసమస్తసంగములుఁ బోపంబెట్టి, నిశ్చింత మే
ధాలక్ష్యం బగు పేర్మి నిశ్చలత నాత్మధ్యాని యై నిల్చినఁ. ౬౮౮

శా. అంతం గొండొకకాల మేగ శుకుఁ డాత్మారాముఁ డై సిద్ధుఁ డై
వింతం గొల్పుచు సర్వభూతములకుఁ విద్యుత్ప్రభాపుంజభా
స్వంతుం డై నెగసె న్నిహాయసిని భాస్వద్బింబసంభేది యై
భ్రాంతం బై గిరిశృంగ మచ్చట ద్విధా వ్రయ్యంగ నుత్పత్తమై.

మ. సకలాదిత్య మునీంద్ర సిద్ధ బహుధా సంస్తూయమానాత్ముఁడై
శుకుఁ డాకాశపథంబుసందుఁ బృషదశ్వంబుండట్లు స్వచ్ఛందుఁడై
ప్రకటాశాళి ద్వితీయభాస్కరునిభేవ న్వెల్గుచుం బోవఁ దం
డ్రికి నుత్పాతపరంపరల్ కనఁబడెఁ భీశోకముల్ గూర్చుచున్.

ఉ. వ్యాసుఁడు శీఘ్రయానమున నా శుకమూని తపస్సుచేయు కై
లాసశిరఃప్రదేశమును డాసి యటన్ శుకుఁ గానలేక పే
రాస శుకా శుకా యని విలాప మొసర్చి పరిభ్రమింప మా
ర్మ్రోసె గిరీంద్రకందరములుం గరుణశ్రుతులన్ శుకస్మృతుల్

శా. జ్ఞానోద్దీపికృతావతారుఁ డగు వ్యాసబ్రహ్మ యీరీతిగా
దీనుండై విరహాభిభూతుఁ డయి క్రందింపఁ శుకా యంచు న
క్షీణావేశత సర్వభూతగతసాక్షీభూత యౌ శ్రీ ప్రతి
ధ్వానించెఁ శుక యంచు; నేఁడు స్ఫుటమై తద్ధ్వాన మాలింప నౌ!

క. పారాశర్యునిదుఃఖము
దేరుప శివుఁ డరుగుదెంచి తెలిచుఁ బలికె, నీ
కీ రీతిని శోకించుట
ధీరాశికిఁ దగు నటయ్య; తేరుము వత్సా!

క. నీపుత్రుఁడు సుకృతాత్ముల
కే పడయఁగరాని పరమ మోద్యగతిఁ గనెఁ,
నీ పుత్రజన్మచే నీ
కే పుణ్య విమల నితాంత కీర్తి లభించెఁ.

శ. వ్యాసుండు పలికె ని ట్లని:
యో సాంబసదాశివా! మహోజ్వలమూర్తీ!
నాసుతునిఁ గనులఁ గాంచక
యే సుంతయు నోర్వఁ జాల నే మందుఁ బ్రభూ!

చ. అది విని జాలి నొంది శివుఁ డాతనిపార్శ్వమునందు సర్వదా
హృదయసుఖంబుగా శుకమునీశ్వరుచాయ కనంగ నొనట్లుల్

సదయమతి న్వరం బొసఁగి చన్న మహేశుఁడు, గాంచి దానినే
యెదఁ బదిలం బొనర్చి యెటులే వినివ ర్తితుఁ డయ్యె వ్యాసుఁడున్.

క. శౌనకముఖ మునిలోకం
బా నిగ్రంథ శుకవిమోచ నాఖ్యానంబున్
వీను లలర విని, వ్యాసుఁడు
పై నే మొనరించె మాకుఁ బల్కు మనంగన్. ౬౯౮

న. సూతుం డి ట్లనియె. ౬౯౯

వ్యా సుం డు జ న్మ భూ మి కిఁ ది రి గి వ చ్చు ట

సీ. వ్యాసునిదరి మున్ను బహుకాల శుశ్రూష
వేదముల్ చదివిన విదిత మహాను
లసిత వైశంపాయన సుమంతు దేవల
జైమిను లాదిగాఁ జనిరి మున్న,
పుత్రుండు శుకుఁ డుల్లు ముక్కుఁడై చన శూన్య
మట్లుగఁ దోఁప నిజాశ్రమంబు
తనుఁ బాసి విలపించు తల్లి నాత్మఁ దలంచి
వెడలి చేరె యమునాద్వీపభూమి,

వేగఁ దన జన్మభూమిఁ బ్రాపించి యాతఁ
డందుఁ దనతల్లిఁ గానక యెందుఁ బోయె
నామె యనుచు నిషాదుల నడుగ, వారు
చెప్పి, రామె శంతనుఁ బెండ్లి చేసికొనుట. ౭౦౦

క. వ్యాసునిఁ గాంచి దాశపతి స్వాగతవాక్య పురస్సరంబుగా
నాసన మిచ్చి పల్కె-ను గృతాంజలియై యిటు, నీదురాకచేఁ
జేసితి జన్మ సార్థకము, చేసితి వంశము పావన, మ్మదే
నో సెల విమ్ము రాక కిటు లున్న నిమిత్తము కూర్తు నోప్రభూ !

తే. వ్యాసుఁ డేమియుఁ గోరఁ బో కాదరించి
రమ్యము సరస్వతీనదీప్రాంతభూమి
నాశ్రమము చేసికొని తపం బాచరించె
శ్రవణపర్వంబుగా మాతృసౌఖ్యకథలు. ౨౦౯

చిత్రాంగద విచిత్రవీర్యుల చరిత్రము

క. అమితద్యుతులై శంతను
నృమణికి సత్యవతివలన నిరువురు తనయుల్
సముదితులై కొలిపిరి మురి
పెము చిత్రాంగద విచిత్ర వీర్యు లనంగన్. ౨౧౦

క. వారలు వీరులు శత్రువి
దారణులై వెలసి గంగతనయుని భీష్మున్
జేరి కొలువ శంతనుసృపుఁ
దేరి కసన్ నేరవయ్యె దేవగణములున్. ౨౧౧

తే. కొంతకుఁ దివి కేఁగఁగా శంతనుండు
ప్రేతకార్యంబు లొనరించి, భీష్ముఁ డపుడు
రాజ్యపదవిఁ జిత్రాంగదుఁ బ్రాజ్యుఁ జేసి
తాను దేవవ్రతుం డనంగా నెసంగె. ౨౧౨

సీ. చిత్రాంగదుఁడు మత్తచిత్తుఁడై క్రూరాత్మ
బరదుఃఖకరుఁ డయి పరగుచుండ
నొకనాఁడు మృగయూథమహోత్సాహియై వన్య
మృగములఁ వేటాడి మించి పొరుగ
సతనిఁ జిత్రాంగదుఁ డనెడు గంధర్వుండు
గాంచి కయ్యమునకుఁ గాలు ద్రవ్వఁ
సదృశనామములు మఱి సదృశవీర్యులు వారు
చిత్రంబుగాఁ గురుక్షేత్రమందుఁ

భోరఁగా మూఁడు వర్షముల్ ఘోరముగను
బోలిసె గంధర్వుచే హా స్తిపురవిభుండు,
భీష్ముఁడ ఁదని విని శోకించి వేగముగఁ ద
దౌర్ధ్వదైహిక విధు లెల్ల నాచరించె. ౭౦౬

తే. మంత్రు లంతట భీష్మనియంత్రితు లయి
చేసి రధిపునిఁగాఁగ విచిత్రవీర్యుఁ;
బుత్రశోకంబు గురువాక్యబోధిత యయి
సత్యవతి వీఁగె సుతు రాజ్యసంస్థుఁ గాంచి. ౭౦౭

ఉ. ఆ విచిత్రవీర్యుఁ డధిగత యౌవనుం
డగుటఁ గాంచి భీష్ముఁ డరయఁ జొచ్చెఁ
దగిన పత్నికొఱకుఁ దమ్మునిఁ గూర్పఁగా
నట్టియెడలఁ దెలిసె నయ్యె నిట్లు. ౭౦౮

మత్తకోకిల—కాశిరాజుకుఁ గన్యకాత్రయి కద్దు, వారును నింపుగ
రాసు లంచును సర్వలక్షణ లక్షితాత్మ లటంచు నె
రాస వారిస్వయంవరంబుకు రం డటంచును బిల్చుచుఁ
దేశదేశపు రాజకోటికిఁ దెల్పె నంచు నెఱుంగుచున్. ౭౦౯

క. వే రెక్కి - భీష్ముఁ డొక్కఁడ
నిరత మెఱియుంగఁ గాశివిటికిఁ జని ఁ
శీరాజసుతల బలిమిఁ
జేరిచి రథమందు ముగుర శీఘ్రమ మెచ్చఁన్. ౭౧౦

క. మూఁ డగు చంద్రునిరేఖల
కీడై మెఱపొందు వారి నిటు గొనితేరం
గూడిన రాజక మడ్డిన
వాడినిఁ బాణముల వేడి వారి మరల్చెన్. ౭౧౧

ఉ. వారిఁ దెచ్చి సత్యవతికి నివేదించి
మంత్రి వృద్ధ పౌరి మత మెఱింగి,

శుభముహూర్తమొకటి చూచి తమ్మునిపెండ్లి
చేయనుండ, నందు జ్యేష్ఠకన్య, ౭౧-౨

అంబోపాఖ్యానము

౨. అంబ ముగురిలోన నతిచారులోచన
యరసి తన వివాహ యత్నములను
భాహ్మవీకుమారు సందర్శనము చేసి
పలికె నిట్లు లజ్జ దలను వంచి. ౭౧౩

ఉ. ఓకులసంశదీపక ! మహోజ్జ్వలకీర్తి ! సమస్తధర్మమూ
ర్తీ ! కరుణింపు నాపయి, వరించితి సాళ్వనృపాలు మున్న, ప్రే
మాకులుఁడై వరించె ననుఁ నాతఁడు, నే వృతపూర్వ నౌదు, ధ
ర్మాకలితుండు బల్లిదుఁడు నౌదు, రుచించినరీతిఁ జేయుమీ ! ౭౧౪

శా. అంబొనాక్యము లెల్ల గంగతనయుం డాలించి, విప్రేంద్రవా
రంబుం దల్లిసి గూర్చుమంత్రులను సంప్రశ్నించి హా రిచ్చు నా
జ్ఞం బాలించెడువాఁడునై వదలెఁ బూజావాక్యపూర్వంబుగా
నంబా! నీ మన సెట్లు వచ్చె నటు సేచుం బొ మ్మటంచుం గృపా. ౭౧౫

ఉ. శాంతనవుండు తన్నటు విసర్జితఁ జేయ యథేచ్ఛ సంచి సౌ
ఖ్యాంతికభూమి కేగి, ప్రియురాలను నీ కని నిన్న భర్తగా
వింతనచేయు కొల్లను వచించితి, భీష్మ్మనుజ్ఞ నొంది నీ
చెంతకు వచ్చినాను, చెయి చేత గ్రహింపు మటంచు వేడఁగా. ౭౧౬

క. ప్రణయభరమ్మున మఱిమఱి
తను జూచుచు మరల నీకుఁ దల వంచుచు సి
గ్గున నాకలికికి సాళ్వుఁడు
మనమున నాక జాలి లేక మా టిటు వలికెఁ. ౭౧౭

శా. నిన్నున్ రాజులు నీతండ్రి నేనుఁ జూడఁ
గల్చి కై కయి భీష్ముఁ డొక్కఁ డంచె శపథము;

నేఁ బరోచ్ఛిష్టకన్యాపాణిం గొనంగ
నెట్టినే పొమ్ము మాతృభూపిణివ, యంబ! 2౧౪

క. ఫలుకఁగ నిటు సాళ్వుం డా
లలన, కనుల జడులవలెను రాఁలఁగఁ గన్నీ,
రెలుఁ గెత్తి యేడ్చుచుం జని
నిలిచి పలికె నిట్లు భీష్మునికటస్థలిలోఁ. 2౧౫

తే. నేను నీచే విముక్త నైనాను గాన
నన్ను సాళ్వుండు గ్రహియింపకున్న వాఁడు;
దయను ధర్మజ్ఞ! గ్రహియింతఁ దగును నీవ,
కాని చో నేను మరణింతు, నూన మిదియ. 2౧౬

ఉ. భీష్ముఁడ నిట్లు పల్కఁ- విను నిన్ను గ్రహియింప
నస్యచిత్త వగుట నర్హ మగునె?
నీవు తండ్రికడకు నిశ్చింతఁ బో మ్మన్నఁ
బోక వనికిఁ బోయి పూనెఁ దపము. 2౧౭

తే. కాశీపురాధీశకన్యల నిర్వుర
నంబికాంబాలికాఖ్యాత నైన
యతిరూప లావణ్య నటులఁ బెండిలి యాడి
విసృబత విచిత్రవీర్యనృపుఁడు
గృహమున నుపవస క్రీఁగృహంబుల
నానావిహారవిధానుఁ డగుచు
నారిలఁ గూడి మనోరమంబుగఁ దొమ్మి
దేండ్ల కాలంబు రమించి మించి

రాజయక్ష్మంబుచే శరీరంబు విడువ
సత్యవతి పుత్రదుఃఖార్తి బొగిలి పొగిలి,
యుత్తరక్రియ లైసంతి నొక్కనాఁడు
పలికె నేకాంతమున భీష్మునిలిచి యిట్లు. 2౧౯

క. పుత్రా! రాజ్యము గొనుమీ
పిత్రార్జిత మిదియు నీకుఁ బ్రీతిఁ భ్రాతృ
క్షేత్రము గ్రహించి కను మొక
పుత్రకుని యయాతికులము పొంపిరివోవన్. 2-93

న. భీష్ముండిట్లనెను. 2-94

క. ఇల్లీల నందు వెఱుఁగవె,
యిల్లీ! పిత్రర్థ మేను దాల్చినవ్రత, మే
నొల్లను రాజ్యము చేయఁగ,
నొల్లను దారను గ్రహించు, టొల్ల ననృతమున్. 2-95

వ్యాసకృత భారతవంశోద్ధరణము

సీ. భీష్ముని సత్యవాగ్విస్తారము నిని
మారు మాటాడఁగా నేరని దయి
దీర్ఘకాలము రాజు స్థిరపడకున్న రా
జ్య మరాజకంబై యశాంతి నొందు
నని వంతఁ గుందు సత్యవతి కుపాయంబు
భీష్ముఁడు మత్రించెఁ బ్రీతి నిట్లు:
క్షేత్రజుఁ బుత్రుఁ విచిత్రవీర్యునకు ను
త్పాదింప నాతనివధూపసందు

నిద్దునిఁ గులీను ద్విజు నియోగింపు మెయ్దు
కాదు, కులరక్ష కిది వేద చోదితంబు;
యట్టి నీపౌత్రునకు రాజ్య మప్పగింపు,
మేను తచ్ఛాసనంబ పాలించువాఁడ. 2-96

క. అనుడి విని నెనువెంటనె
కానీనుని నిజతనూజుఁ గదియింపఁ దలం,

పా నిముసమునన వ్యాసుఁడు
కానంగా నగుచుఁ దల్లికాళ్ళకు మ్రొక్కెన్. 232

తే. ఆ మహాతేజు విగతధూమాగ్ని తేజుఁ
గాంచి భీష్ముండు భక్తి నర్చించెఁ; దల్లి
యాదరంబున వీక్షించి యనియె నిట్లు
సుందమందాక్షరముల ననిందితముగ. 233

క. భారతవంశవివర్ధన
శారేయుత యెసఁగ భ్రాతృదారకు సుతుఁ జే
కొనరుపు వడి నీతేజో
ధారణచే సుందరాంగుఁ, దండ్రీ! యనుచున్. 234

తే. వ్యాసుఁడును మాతృవాక్యంబు లాలకించి
యాప్తవాక్యంబుగా నెంచి యాదరించి,
యోంకృతి యొనర్చి యట నిల్చె నొక్కకొంత
యంబికాంబుతుకాల సమ్యఙ్నిరీక్ష. 235

క. మునిసంగంబున నంబిక
కనె నొక పుట్టంధుఁ బుత్రు ఘనదృఢగాత్రున్;
గని వాని సత్యవతి పె
ల్లున సంబాలికను బనిచె సంతతికొఱకై. 236

క. ఋతుకాలంబున మునిసం
గతి నాయెకుఁ బాండుసుతుఁడు కలిగిన వగతో
నితఁడును నృపుఁ డగుట కస
మ్మతుఁ డని యంబికను బంచె మఱియొకయేటన్. 237

క. ఆ సత్యవతియు మరల
వ్యాసునిఁ బ్రార్థించి యామె బంచిన, నది, యో
గీసుఁడు, బోవక, ప్రేష్యా
దాసిని వ్యాసాంతికమున నదఁ బంపించెన్. 238

క. ఆమెకు ధర్మాంశ శుభ
శ్రీమహితుఁడు విదురుఁ డొదవె; స్థితమతి వ్యాసుం
డీమండ్కి- ధర్మమార్గా
రామము డయి భరతవంశరక్షణ చేసెన్. 23

ఇంద్రవజ్ర— కల్యాణ భూమా పరకాంతి సీమా !
కల్యాగతాఘాంధ్య వికర్తనశ్రీ !
కల్యప్రభావాఢ్య ! జగద్గురు ! శ్రీ
కల్యాణనామా ! యతికాండ సోమా ! 24

గద్యము ఇది— జగద్గురు శ్రీ కల్యాణానందభారతీ స్వామి కరకమల
ప్రసాదాసాదిత శ్రీ కవిసమ్రా ట్పట్టాభిషేకశ్రీక, హరిసాగోత్ర
పవిత్ర, ఆపస్తంబసూత్ర, శ్రీ మహాలక్ష్మ్యంబా హనుమద్వాల్మీ
పుత్ర్యా, వేంకటలక్ష్మ్మి నరసింహశాస్త్రి విజ్ఞాసయోగ దర్పణ శ్రీ
బెంబిత శ్రీదేవీభాగవతంబుసందుఁ బ్రథమస్కంధము.

*

శ్రీః

శ్రీ దేవీ భాగవతము

ద్వితీయస్కంధము

శ్రీనారాయణ పదసం
సూనిత ! నిజభక్తలోక మంగళకరణా !
నీనుత ! శ్రీకల్యాణక
రా నామ రహస్యభాష్య రచనా నిపుణా ! ౧

౨. అవధరింపుము, సూతుసకు ఋషు లిట్లనిరి. —

మత్స్యగంధ్యుత్పత్తి

క. నీ వక్యము లత్యాశ్చ
ర్యానహములు, మిగుల సందియం బయ్యెడి సూ,
కేవిధి వ్యాసునిసూతను
జోవేరిగ శెంతను సరదేవుఁడు గొనియెఁ ? ౩

౪. నవిధమున సత్యవతికి
నావిర్భవ మందె నీవు వ్యాసుండు ! జగ
త్పావనస ముభయుల జన్మక
థ వివిస్పృహ వినుచు మాకు దయచుఁ సూతా ! ౪

౫. సూచించి రిట్లనియె. —

చ. పరమముసీంద్రులార! యెద భావనచేసి నమస్కరించి యీ
పరమ ననాదిశక్తి సురవందిత భక్తసమస్తకామనా
వరదను వాగ్భవాలయు, నవారణఁ జెప్పెద నాలకింపుఁడీ
యెఱుఁగఁ దలంచినట్టి శుభ మిద్ధ పురాణ కథా విధానముక్. ౬

చ. ఉపరిచరుండు నా విదితుఁ డుత్తమధార్మికుఁ డుండెఁ జేదిదే
శపతి మహాతపస్వి; సురశాసనుఁ డాతని కిచ్చె మెచ్చి యు
చ్చపుఁ బటికంపుటాజిగి నెసంగు విమాన మొకండు; దానిపై
నెపుడుఁ జరించుఁ దా నుపరి నెల్ల జగంబులఁ బూజ్యమానుఁడై. ౭

వ. అది కతంబుగా ధర్మనిత్యుం డగు నమ్మహీపతి యుపరిచరుం డనం
బేరఁ బరఁగె. అయ్యుపరిచరవసువునకు గిరిక యను నర్ధాంగియుండు
బృహద్రథుఁడు, మణివాహనుఁడు, సౌబలుఁడు, యదువు, రాజ
న్యుఁడు, ననఁ బేరుఁ గుతు లుదయించిరి. వారలు నానా
రాజ్యంబులఁ దండ్రిచే నియుక్తు లయి వంశకర్తలై వెలసిరి. ౮

మధ్యాక్కర— అతనికి నొకనాఁడు ధర్మపత్నియుం బ్రసాధ్వి గిరిక
ఋతుకాలస్నాత శుచియుఁ బుంసవనేచ్ఛ నెరింపఁ
బితరులు మృగములఁ దేర నానాఁడె వేటఁ బోవ్మన్న
పితృవాక్యగౌరవం బెంచి యాతండు వేటకే పోయి. ౯

చ. అతఁ డటు లాదిసంబు మృగయారతిఁ బోయి వనాంతరంబునఁ
ఋతుమతియైన యాత్మరమణీమణిశ్రీకరరూపసీమ సు
మతిఁ దలపోయుచుండ నొకమాత్ర స్ఖలించిన జేజ, మాత్మఁ జా
వితథము గాకయుండ నిలిపెఁ బటపత్రపుటాంతరంబునన్. ౧౦

ఉ. అంత సమోఘవీర్యుఁ డగు నాతఁడు దోజన చేసి చారు బ
ర్ణాంతరితార్ణసంపుటమునం దభిమంత్రణపూర్వకంబుగా,
నంతికభూమి నిల్చి నడయాడెడి శ్యేనముఁ బిల్చి దానిఁ జం
చ్వంతరమందు నుంచి యది యార్తనయా సతి కీయఁ బంపినన్.

క. అటు సను నా శ్యేనముఁ గని
పుట మామిష మనెడు భ్రాంతి పుట్టి గ్రసింపం
బటుదర్పితమై తాఁకెను
జటులగతి మఱొక్క_ పత్రి చను చడ్డంబై. ౧౨

క. అనోన్య నఖవిదారణ
ననోన్య గరుత్పీడ నాహూతముచే
ననోన్య చంచువిదళన
జన్యం బయి శ్యేనయుగ్మజన్యం బెసఁగెన్. ౧౩

క. ఆ రెండు జోగ లటు దివిఁ
బోరంగా జాతి పత్రపుటగత తేజ
స్సారము, క్రిందఁ యమునా
వారిం బడిపోయె నధిక భాసుర మగుచున్. ౧౪

ఉ. ఆ యమునానదీ శుభజలాంతరమం దొక బ్రాహ్మణుండు సం
ధ్యాయతనిష్ఠుఁడైనఁ గని, యచ్చర యద్రికనామ యూటకై
పోయి, జలాన వానిపదముం గ్రసియించిన, ధ్యానభంగరో
షాయితుఁడై శపించెను ఝషం బయి యుండఁగ దాని నమ్మొయిన్.

తే. శఫరియై యట్లు లద్రిక జలములందు
సంచరించుచు నా శ్యేనచంచుగళిత
వసునృపామోఘతేజంబు వడి గ్రహించి
గర్భము ధరించెఁ, బ్రసవించు కాల మయ్యె. ౧౬

ఉ. ఆపెనుమీను చంచలరథాభతళత్తళకాంతి సూర్యక
న్యాపగమేఘనీలసలిలాంతరవీథి భ్రమింపఁ జూచి చూ
పోపఁగ జాలరుల్ వలల నొడ్డి చలంబునఁ బట్టి తెచ్చి యూ
చేపను భీతి నర్పణము చేసిరి కాన్క-గ దాశభర్తకున్. ౧౭

తే. దాశరాజమహానసాంతరమునందు
దానియుదరంబు వ్రయ్యఁ, జిత్రంబు గాఁగ

వెడలి రందుండి తేజు వెల్లెడి కుమారుఁ
డొకఁడుఁ గడు శుభాకార కన్యక యొకర్తు. ౧౮

క. అది యెఱిఁగి విస్మయంపడి
ముదమున దాశుఁడు, వారి భూమీఫతియై
పొదలు నుపరిచరవసుపతి
పదముల కర్పించె భక్తిభావముతోడన్. ౧౯

క. ఉపరిచరుండును వారల
విపరీతోద్భవచరిత్ర విస్మితుఁ డయి, దా
శపతికిఁ గన్య నొసంగి, త
నపుత్రునిఁగ నక్కుమారు ననువునఁ గొనియెన్. ౨౦

క. వసుపుత్రుం డగు నాతం
డెసఁగెను బితృతుల్యవీర్యుఁ డెంతయు రుచితో
నసదృశుఁ డయి ధార్మికుఁ డగు
వసుధేశుఁడు మత్స్యరాజ వరనాముఁడు నై. ౨౧

తే. వసుమహారాజుచే దాశపతికి దత్త
యైన కన్నియ నల్లని దగుటఁ గాళి
నా ఋషోదరి యనఁగ నన్వర్థసంజ్ఞ
మత్స్యగంధియు నా వర్ధమాన యయ్యె. ౨౨

వ. అన విని ఋషు లి ట్లనిరి. ౨౩

క. మఱి యద్రిక పాపం బ
ప్సరస మహానసమునందు సందారితయై
తిరిగి నిజరూపమున భూ
సురశాపవిముక్తి నొంది చొచ్చెనొ దివమున్ ? ౨౪

వ. సూతుం డి ట్లనియె. ౨౫

క. చాపలకృత హాసక్రియ
శాపము ప్రాపించి యదియుఁ జకిత యగుచు సం
దీపిత సర్వాంగముతో
నా పారునిపదము పట్టి ప్రార్థన చేసెన్. 28

క. సహజదయాశేషలుఁ డగు
మహాత్ముఁ డా విప్రవరుడు మతిఁ గరఁగి, శుగా
వహనై కుందకు మీనై
నహించి కవల మఱి ప్రకృతి నడయుదు వనియెన్. 29

క. ఆవిధముగనే యద్రిక
యా విప్రామోఘువాక్యహతి మీ నయి, యు
ట్లావాసవయుగ్మముఁ గని
ద్యోవాసము దివ్యతనువు నొందెన్ మరలన్. 30

మ. అటు లా యద్రికగర్భజాత యగు కన్యారత్నమున్ దాశరా
డుటజంబందుఁ బ్రవర్ధమాన యయి ప్రద్యోతించె నావిర్భవ
త్పటు వక్షోరుహ పుష్పమంజరులతోఁ బ్రత్యగ్రసర్వాంగ వి
స్ఫుట లావణ్య సుధా ప్రపూరములతోఁ బుష్పాస్తృత స్థ్రంబనన్.

వ్యా స జ న నము

తే. ప్రాప్తయౌవన యయి తండ్రిపనుల నదియు
యామునతటంబునన్ సల్పు నప్పుడప్పు;
డొక్కనాఁడు పరాశరుం డుత్తమమునిఁ
యచ్చోటు ప్రాపించెఁ దీర్థయాత్రాగతుఁ డయి. 30

ఆ. యమున దేవునందు నశనంబు గుడిచెడి
దాశవిభునితోఁ బరాశరుండు
పలికె నిట్లు, నన్నుఁ బడవాఁడ గాళింది
యనలితొడ్డు చేర్పు మనుచుఁ బ్రీతి. 31

తే. సంభ్రమంబున దాశుండు సవిధభూమి
మెలఁగు వాసవిఁ దనసుతఁ బిలిచి పలికె,
లేమ! శుచిహాస! ధర్మాత్ముఁ డీమహాత్ముఁ
డడుగుఁ, బరపారముం జేర్పు ముడుపమునను. 31

క. నడి నది ప్రీతాజ్ఞను ముని
నుడుపం బెక్కించి గడపుచుండ యమున నా
జడదారి దైవవశమునఁ
బడఁ గామావర్తమందు బాలం గంచుఁ. 33

క. శింజాన కంకణ ధ్వని
శింజినినాదంబు చేసి శ్రీసుతుఁ డేయఁ
వ్యంజితయౌవనకుడిచే
యిం జోడించె వలకేల నెలమిఁ ముని యుఁ. 34

శా. కామాస్తుం డగు మానిఁ గాంచి పలికెం గంజాక్షి లేనవ్వులో
నో మానీంద్ర! వసిష్ఠపౌత్రుఁడవు నెంతో ధర్మశీలుండ వో
దీమాడిక్ ఋషగంధదేహ నగు న న్నేలా చేయిం బట్టె దో
హో మందాత్ముఁడువోలె, నన్వయమునే నొక్కింత యూహింపవో! 35

క. అయ్యో నినుఁ గా దన భయ
మయ్యెడి, నిసుమంత యొప్పు మద్దరి జనుదాఁ
కయ్యా! యని వేఁడిన ముని
యయ్యెడఁ దత్క్షరము వదలి యద్దరిఁ జేరెఁ. 36

తే. అట్లు దరిఁ జేరి తద్దయు నామునీంద్రుఁ
డాఁగ కా మత్స్యగంధఁ గామాతురుఁ డయి
పట్టఁ బోవఁగ నిలు నెల్ల వడఁక నదియు
ననియె ని ట్లని సమ్ముఖుం డయిన మునికి. 37

క. స్వామీ! మీనొప్పుల వలచెడి
నామే నిది, నీది దివ్య నవ్య సురభిళం;

భామోదకారణం బగుఁ
గామంబు సమానరూపకలితుల కెందున్ ! 3౮

ఉ. ఆ వచనంబులన్ విని క్షణాంతరమందుఁ బరాశరుండు శ్యా
మానపుపుష్ మనోజ్ఞసుషమప్రభ మై మృగనాభిఘుంఘుమం
బౌ వల పెల్లదిక్కులఁ నవా ప్తిగ యోజనగంధిఁ జేసి కై
కై వడిఁ గీల్పుఁ జూడ, నది కప్రపుఁబల్కులఁ బల్కె నీగతిన్ 3౯

క. దేవా ! బయ లిట, నాపత
యూనలిదరినుండి చూచు నదె, పవ లిది సు,
మ్నావంత యోర్చి నిశ కై
నీ వుండు, దివారతంబు సింద్యము కాదే ? ౪౦

శ్లో. సత్యవతియోగ్యవాక్కుల సంతసించి
యాత్మమహిమంబుచే నిమేషాంతరమున,
సందు నిగుడఁ గల్పించి నీహారతమము,
ఖిలిచె మఱి దాని ముని తనప్రియము దీర్ప. ౪౧

చ. అది మృదుమందవాక్యముల సంతట నిట్లు వచించె, నోకృపా
సదమల! నేను కన్యకను; సత్య మమోఘమహాశుభప్రభా
స్పదుఁడవు నీవు, న న్ముద మెసంగ భుజించి యపేచ్ఛఁ బోదు, నా
కెది గతి యూను గర్భము ధరించినఁ, దండ్రికి నే మసంగ నౌ ?

ఏ. పరాశరుం డి ట్లనియె. ౪౨

క. చారుమతి ! నాకుఁ బ్రియముం
గూరిచి కన్యావ్రతంబు కోలోపెనుమీ !
భీరు ! మ యెయ్యది వలతువో,
కోరుకొనుము వాంఛితమ్ము కూర్చెదఁ బ్రీతిన్. ౪౩

ఉ. మానిని పల్కె, నీపదసమర్పిత మైన మదీయమూన మె
ట్లైనియుఁ దల్లిదండ్రు లొకయింత యెఱుంగకయుండ, నాకుఁ గ

న్యాయమంబు నీఁగక భవాదృశపుత్త్రుఁడు గల్గునట్లు, నా
కీ నవసారభంబు, వయ సెప్పుడు నిల్వ, ననుగ్రహింపవే. ౪౫

వ. పరాశరుం డి ట్లనియె. ౪౬

క. సుందరి ! తథాస్తు నీకుఁ
నందనుఁ డుదయించి యిపుడ నావలనన, గో
విందునియంశమునఁ, ద్రిలో
కిం దెల్లము సేయుఁ దనదుకీ ర్తిని శుచియై. ౪౭

ఉ. ఓవరగాత్రి ! మున్ను కనియుంటి నసేకల దివ్యరూప శో
భావిలసత్సురంగనలఁ, గాని యొకప్పు డెఱుంగ లొల్యముఁ;
దైవవశంబుచేతఁ బ్రకృతమ్మున సైష్ణనతేజ మూని సం
భావితమై వెలుంగ నిను బాల! వరించితిఁ దత్పసూతికిఁ. ౪౮

క. నీవుం జాలరిదానవు
కా వచ్చర కన్న వసువుకన్యవు, త్రిజగ
త్పావనుని వేదవిభజన
గావించు పురాణకర్త గాంచెదు సుతుఁగా. ౪౯

వ. సూతుం డి ట్లనియె. ౫౦

తే. సత్యవతి యీరొన మహాప్రసాద మనుచు
దానివశమున విష్ణుస త్త్వంబుఁ గూర్చి,
స్నాతుఁడై వడిఁ గాళిందిజలములందు
రాణఁ దనయిచ్చ నేగెఁ బరాశరుండు. ౫౧

ఉ. ఆ యమునాంతరీపమున నప్పుడ గర్భము దాల్చి కామదే
వాయితదేహు బాలకుని వాసవియుం బ్రభవించె, వాఁడు శీ
ఘ్రాయతిమైఁ బ్రవృద్ధిఁ గని, యాత్మ తపోరతినిష్ఠ మైన, దం
డాయితుఁడై నమస్కృతి యొనర్చి వచించెను దల్లి కిమ్మెయిన్.

తే. అమ్మ! సెలవిమ్ము నాకుఁ దపమ్ము సేయుఁ
బోయెద, మఱెప్పు డవసరం బాయె, నన్నుఁ
దలఁపు, మప్పుడ నీకుఁ బ్రత్యక్ష మౌదు,
స్వస్తి కావుత మని పల్క చనె యుథేచ్ఛ. 13

తే. అదియుఁ బొంగుచు నానాటి యద్భుతములు
మననసేయుచు వైష్ణవమాయ గాఁగఁ,
గమ్మ కస్తురితావులు చిమ్మ రమ్య
తనువిలాసమ్ములోఁ జేరెఁ దండ్రికడకు. 14

క. ద్వీపన్యస్తుం డగుటను
ద్వైపాయనుఁ డనఁగఁ బరగి బాలుఁడు కృష్ణాం
శాపత్తి నాశువర్ధన
దీపితదేహాంబుజుండు దిశల వెలింగెన్. 15

క. అతఁడుఁ బహుతీర్థంబులఁ
గృతావగాహుఁ డయి శ్రద్ధఁ గెరలి తపమునన్
శ్రుతివిభజన వ్యాసపదాం
చితుఁడై జయకృతిఁ బురాణ నివహముఁ గూర్చెన్. 16

సీ. భాగించి వేదముల్ మైలు నైశంపాయ
నుని జైమిని సుమంతుఁ డనెడువాని
నసితుని దేవలు నాత్మజుం డగు శుకు
నధ్యాపన మొసర్చునట్లు పంచి
ద్వాపరాంతంబున ద్వైపాయనుం డిట్లు
వేదరక్షణ చేసి వినుతి కెక్కె;
సత్యవతీజన్మ చరితంబు వ్యాసుని
జనన పుణ్యాఖ్యానమును బఠించు

నరుఁడు పాపవిముక్తుండుఁ బరుఁడు నగును,
ఘనులు కారణజన్ములు ననఘు, లట్టి

వారిచరితల దొసఁగు లెప్పాట రావు,
సత్యవతి మఱి పెండ్లాడె శంతను నృపు. ౫౭

గంగాశాపవృత్తాంతము

వ. ఋషు లిట్లనిరి. ౫౮

క. ఆనందతుందిలములై
మానసములు పొంగె విన్న మానితకథలన్,
కాని, మఱి సంశయమ్ములు
పూని విడువనకున్న వివియుఁ బోఁ దెలుపు దయన్. ౫౯

సీ. వ్యాసునిమాత సత్యవతీశుభాఖ్యాత,
శంతనుపతి కెట్లు కాంత యయ్యెఁ?
బౌరవుండు స్వధర్మపరుఁ డెట్లు వరియించెఁ
గులహీనను నిషాది లలనఁ గాఁగ?
శంతనుని ప్రథమసతి యెవ్వ? రామెచే
వసునంశమున భీష్ముఁ బడసె నెట్లు?
భీష్ముండు జ్యేష్ఠుండు వీరుండు ధర్మిష్ఠుఁ
డుండఁగాఁ బ్రతీపుండు సతము

తమ్ముఁడు విచిత్రవీర్యుఁడు ధరణిఁ గొను టె
దేల? పిమ్మటనే నట్లు గోశకులను
గోరు టది యేల? భీష్ముం డపారతేజుఁ
డేటికి వివాహమున కిచ్ఛయింపఁడయ్యె? ౬౦

ఆ. బహుజుగుప్సితంబు పరదార నెనయుట,
యందు భ్రాతృభార్య నందు టధమ,
మట్టి దెట్లు చేసె వ్యాసుండు వేదవే
దాంతవేత్త శుచినితాంతమూర్తి? ౬౧

వ. సూతుం డిట్లనియె. ౬౨

ఉ. ఆకథలక్ వినుండు మునులార! మహాభిషసార్వభౌముఁ డై
త్వాకుఁడు వాజపేయశతకంబును వేలుగ నశ్వమేధముల్
వీక యజించి ధర్మపదవిక్ బరిపాలన చేసి ధాత్రి య
స్తోక మొనర్చి, శక్రపరితోషము, పొందె సువర్గసౌఖ్యముల్. ౬౩

చ. అతఁ డొకనాఁడు బ్రహ్మసదనాంతరభూమికిఁ బూజకై సుర
వ్రతతిని గూడి పోయె, నట వచ్చెను గంగయు, నవ్వ డందు మా
రుతవశమై తొలంగిన మరుద్ధునియంబర, మెల్ల రందు స
స్మితముఖు లైరి చూడ కటు నగ్న, మహాభిషుఁ డొక్కఁడుక్ వినా. ౬౪

ఉ. ప్రేమము పో వియన్నదిశరీరవిలోకనలోలుఁ డైన వా
డా మహితాత్మబుద్ధి తనయుం దనులగ్నముగా నెఱింగి గం
గామహిళాలలామయు నికామగతిం బ్రతిదృష్టి వానిక
ప్రేమలకాంతిమూర్తి ననురక్తమతిం దిలకింప సాగినక్. ౬౫

క. కామవిమోహితులై వా
రామాడ్కిక్ లజ్జ వీడి యరసిన, నలుకక్
భూమిం బుట్టుఁ డటంచును
దామరసోద్భవుఁడు వారి తద్ద శపించెక్. ౬౬

చ. విధిసమవాప్తశాపుఁ డయి వీరుఁ డతం డిల ధర్మనిష్ఠు జే
బుధమణి నాకుఁ దండ్రి యయి పొల్పెసలారఁగ నవ్వఁ డించు ని
ర్మథన మొనర్చి, పౌరవకులప్రభవిష్ణుఁ బ్రతీపుఁ దండ్రిగాఁ
బ్రథితమతిక్ వరించెను గరం బనురక్తి మహాభిషుండునుక్. ౬౭

క. ఆసమయమునన వసువులు
స్త్రీసముపేతులు యథేచ్ఛఁ గ్రీడించుచు వి
చ్చేసిరి వసిష్ఠునాశ్రమ
భూసముపాంతమున, కట్లు పోవుచు వారల్. ౬౮

తే. పృథువు మొదలగు నవ్వసుశ్రేష్ఠులందు
వెలయు ద్యోనాముఁ డుత్తముఁ డలఘుమహిముఁ,

డతని పట్టి విలోకించె నందుఁ దిరుగు
నందినీధేనువును గనువిందు గాఁగ. ౬౯

క. ఈనైచికి యెవ్వరి దని
వానిం బట్టింపఁ నదియు, వాఁ డిట్లనె, నీ
ధేనువు వసిష్ఠునిది, పా
లానిన యీవసము గల్గు నయుతాయువుఁగోఁ. ౭౦

మ. అది యీ సుందరి యీలకించి ముదమెం బొవిర్భవింపంగఁ బ
ల్కెఁ, దనర్చుఁ భువిలో నుశీనరునిపుత్రీరత్న మస్మత్సఖీ
పదనిర్వర్తిత, దాని కీ మొదవు గోవత్సంబుతోఁ సర్వకా
మద నర్పింతు జరారుజల్ చెనకకుండఁ; దాని వేఁ డెమ్మనెఁ. ౭౧

క. ఆ వనితాప్రేరణచే
ద్యోవసు వనుఁగులను గూడి దొంగిలె నైళం
బావంతయుఁ గొంకక ముని
దేవుఁ డాంతునిగ నెంచి ధేనువుఁ దరపిఁ. ౭౨

ఉ. ఆ మునినాథుఁ డంతట నిజాశ్రమభూమికి వచ్చి యచ్చటఁ
హోమపురోరభేయి నయనోత్సవకారిణి భేగశోఁ గనఁ
రామికిఁ జింత నొంది గహనమ్ములలో గిరిగహ్వరంబులఁ
భ్రామిలి రోసి రం డనుచుఁ బల్మురుఁ జీరియు వ్యర్థయత్నుఁడై. ౭౩

క. ధేనువు రామికిఁ గతముఁ
ధ్యానించి యొకింత, యెఱిఁగి యతికుపితుఁండై
మానిని శపించెను, తన్నవ
మానించుట వసువు లెల్ల మనుజులు గాఁగఁ. ౭౪

చ. వసువు లెఱిఁగి కంపిలుచు వచ్చి వసిష్ఠుని ప్రొక్కి దీనమా
నసు లయి యీవు నిచ్చి శరణం బని వేఁడఁ బ్రసన్నుఁడై యతం
డోసఁగెను శాపమోక్షణ మొకొక్క శరత్తున వారికెల్ల ద్యో
వసు వొకకుండు మానుషభవంబున దీర్ఘము నిల్చునట్లుగా. ౭౫

తే. శప్తులై యట్లు వసువులు చనుచుఁ జింత,
శ ప్త యయి బలుచింతతోఁ జనెడి దేవ
గంగను సరిన్మతల్లి మార్గమునఁ గాంచి
పల్క_ రి ట్లని వారలు ప్రణతు లగుచు. 21

ఉ. తల్లి ! దురంతచింత మముఁ ద్రచ్చెడిఁ ప్రాకృతయోని నెట్లు న
ర్తిల్లగ నౌ సుధాశనవరేణ్యుల మే మని, కాన నీవు మా
తల్లివి గమ్ము, శంతనునృతల్లజుఁ బొందుము, పుట్టినంత మ
మ్మెల్లర వేగ నీటఁ బడ నేయుము శాపవిమోక్షణంబుగా. 22

తే. గంగ యియ్యకొనంగఁ దలంగి చింత,
చనిరి వసువులు తమలోకమునకు మరలి,
యరిగెఁ జింతతో గంగ, మహాభిషుండు
జన్మమునకై ప్రతీపబీజమునఁ జేరె. 23

క. ఒకనాఁడు ప్రతీపన్నృపా
లకుఁడు త్రిపథగాతటమునఁ బ్రఖ్యాతసహా
స్రకిరణుఁడై యుండం గాం
గ కమల భంగములపై నకస్మాద్గతయై. 24

క. అంగన వరవర్ణిని విమ
లాంగఁ బ్రతీపన్నృపదక్షిణాంకతలారూ
ఢం గాంచి, దాని నటు సే
యం గత మే మంచు విస్మయంపడి యడిగెన్. 25

ఆ. ఆ ప్రతీపుప్రశ్న మాలించి యది పల్కెఁ
గురుకులేశ! నిన్నుఁ గోరుచుంటి,
నను గ్రహింపు మన్న నవయౌవనాంగను
దానిఁ గాంచి పల్క_ సౌ నృపుండు. 26

శా. ఓ కల్యాణి! పరాంగనాగమన మే నొక్క_ప్పుడుం బూన, నం
తే కా కింకొక ధర్మముఁ వినుమ పత్యేష్ట స్నుషాస్థాన మా

నీకు రెక్కిఁతి కానఁ గోడలివి కమ్మా, నీదుభాగ్యంబుచే
నాకాంక్షించెడి పుత్రునిం బడయుపుణ్యంబుఁ లభింపం దగుఁ. ౮-౭

క. ఆ దివ్యాంగన యది యా
మోదించి యథేచ్ఛఁ జనిన, భూపుఁడు తన ప్రా
సాదంబును జేరెను లో
లోఁ దద్విధ మెంచి పుత్త్రిలోలుఁడు గుచుఁ. ౮౩

ఉ. అంతటఁ గొంతకాలమున కాతఁడు పుత్త్రునిఁ గాంచి తా నర
ణ్యాంతరభూమికిం దపసియై చనుచుఁ సుతుఁ బిల్చి పూర్వవృ
త్తాంతముఁ దెల్పి, యొక్క శుచిహాసిని నిన్ను వరించు, దాని నో
క్కిఁంతయుఁ బ్రశ్న సేయక గ్రహింపుము కూఁచుధర్మపత్నిగా. ౮౪

తే. అంచుఁ బుత్త్రుని శాసించి, యఖిలరాజ్య
రమయు నాతని కిచ్చి, విరక్తుఁ డగుచు
వనమునఁ బరాంబికాధ్యానవశత నిల్చి
దేహము త్యజించి దివి కేగె దివ్యదీప్తి. ౮౫

క. ఆతనిపుత్త్రుఁడు నిజపితృ
పైతామహమైన సార్వభౌమకరాజ్య
శ్రీశోభఁ బాలించెఁ బ్రజం
బ్రీతగ శంతనుఁడు ధర్మదండముం డగుచుఁ. ౮౬

గాంగేయోత్పత్తి

క. శంతనుఁ డొకతఱి గంగా
ప్రాంతాటవి వ్యాఘ్ర ఖడ్గ భల్లూక మృగా
క్రాంతిని వేటాడుచు నటఁ
గాంతను మృగశాబనేత్రఁ గాంతం గాంచెఁ. ౮౭

సీ. చూచినంతన దానిఁ, దోఁచెను దండ్రిచే
నిర్దిష్టమైన దీ నెలఁత యనుచు,

సాక్షా న్మహాలక్ష్మి సాకార యైనట్లు
తోఁచు నానాతినిఁ జూచి చూచి,
యెంతకుఁ దని వంద కెల్లదేహంబున
హర్ష కంచుకిత రోమాంచుఁ డయిన
నతని లక్ష్మించి మహాభిషుఁ డితఁ డని
నదియు శంతనునిఁ బ్రేమాన్విత యయి

కాంచి చిఱునవ్వుతో నంతికంబుఁ జేరఁ
బ్రీతమానసుఁడై రాజు నాతిఁ జూచి
ప్రణయమున నార్ద్రమగు కంఠరవముతోడ
మృదుమధురవాక్యములఁ బల్కరించె నిట్లు. ౮౮

క. నీ వెవతవో దేవాంగన
వో విద్యాధరివో భుజగయువతివో మర్త్య
స్త్రీవో, గంధర్వివో, నా
దే వేరివి గమ్ము; ని న్నిదే ప్రార్థింతున్. ౮౯

తే. గంగగా నతఁ డొఱుఁగఁడు గాని దాని,
చుది యెఱుంగు మహాభిషుం డనుచు వానిఁ,
దలఁచి వసువులప్రార్థనఁ బలికె నదియు
స్మితరుచుల్ ముఖసీమపైఁ జిందు వొంద. ౯౦

ఉ. రాజ! ప్రతీపపుత్త్రుఁడవు భ్రాజితకీర్తివి నిన్ను బోంటి నీ
రాజశుభాస్య యెవ్వతె వరింపదుఁ? నే నెది చేసినఁ శివం
బే జెఱు నైనఁ గా దనుచు నెన్నఁడు నప్రియ మూడవేని నీ
వో జెలిమిఁ నయింతుఁ, బరితోషముగా నిటు పాస చేసెదో? ౯౧

క. దానికి నతఁ డియ్యకొనఁ
వానిఁ బతిగా గ్రహించి స్వర్వాహినియుఁ
మానుషరూపముఁ దాల్చి
యా నృపునందిరముఁ జేరె నా హ్రీశ్వరియై. ౯౨

శా. గంగాసంగతి శంతనుం, డతనిసాంగత్యంబునఁ గంగ, పొం
గంగాఁ గేళి రమించి రిర్వురు నభంగప్రౌఢిఁ, బ్రాలోమిగో
డం గీర్వాణవిభుండు, శ్రీవనితతోడం గృష్ణ దేహుండుఁ బో
లెం, గంగాంగనఁ గూడి భూవుఁ డెఁబుగఁ లేఁడయ్యెఁ బెక్కబ్దములో.

తే. గంగ గర్భిణి యయి కొంతకాలమునకు
వసువు సుతునిఁగాఁ గని తనప్రతిన నెంచి
పుట్టినంతన పాల్గారు బుడుత నామె
పొంగి పాఱెడి గంగమ్మపొట్టఁ బెట్టె. ౯౪

తే. అట్లు రెండవమాఱు మూఁ డయిన మాఱు
నాలుగవ మాఱు నైదైన యట్టిమాఱు
నాఱుగున్మాఱు మఱియు నేడైనమాఱు
ముంచె వారిఁ బుట్టినవారిఁ బుట్టినట్లు. ౯౫

తే. అది మఱియును నంతర్వత్ని యయిన, రాజు
తీవ్రముగ దీర్ఘముగను జింతించె నిట్లు,
లేమి సేయుదుఁ? నావంశ మేవిధాన
సుస్థిరం బగు నిది యిట్లు సుతులఁ జంప? ౯౬

క. ఈ పాపిష్ఠ హరించెను
పాపల నేడ్వురను వసిస, వారించిన నో
రేపే చను, వారిత కా
కీ పర్యాయమును జరిపు, నెది విధి? యంచున్. ౯౭

తే. దీక్షితుం డయ్యెఁ దుది వంశరక్షణమున,
నంతఁ గాలక్రమమ పుట్టె నష్టముఁ డగు
వసువు ద్యోనాముఁ, డాతఁ డెవ్వాఁడు మున్ను
శ్రీజితుండు హరించె వసిష్ఠుమొదవు. ౯౮

క. జనియించిన యా బొలునిఁ
గనుచునె శంతనుఁడు కాంతకాళ్ళం బడి యి

ట్లనె, నీదాసుఁడఁ బ్రార్థిం
తును, బుత్త్రుని వీనిఁ గరుణతో నా కిమ్మా! ౯౯

క. అయ్యో! ముంచితి వేడ్వుర
నియ్యర్భకు బ్రదుక ని, మ్మిఁ కే మడిగిన నీ
కయ్యది కూర్చెద, వంశము
బ్రోయ్యక కావు, ప్రజ లేక త్రిదివం బున్నే? ౧౦౦

ఆ. అట్లు వేఁడుచున్న నాతన్వి వినకుండఁ
బుత్త్రుఁ గొంచుఁ బోవఁ బూనియుండ,
దుఃఖజాత కోప ధూమ్రాక్షరముల రా
జనియె నపుడు దాని కడ్డ మగుచు. ౧౦౧

ఉ. ఓసి పిశాచి! రక్కసి వటోసి! యొకింతయుఁ బాపభీతి లే
కీసరణిఁ వధించితివ యేడ్వురఁ బాపల, నీ వె ట్లగితే
నీ సరి పొమ్ము, వంశము హరించెడి నీవెడపొత్తు లేల? నిం
దీసుతు నుంచు, మీవు జనియించిన యిల్లది యెంత దుష్టమో!

తే. ఇట్లు నచియించువిభుని గణింప కదియు
శిశుఁ గుమారుని సందిటఁ జేర్చికొంచు
నరుగుచుఁ రోషతామ్రనేత్రాంత యగుచుఁ
బల్కె- ని ట్లని వానికిఁ బ్రతివచనము. ౧౦౩

సీ. సమభయంగం బయ్యెఁ జనుచుంటి నీపుత్త్రుఁ
బాలించి పెంచెడివాంఛ కలదు,
దేవకార్యము దీర్ప దివినుండి దిగిన ది
వ్యాపగం గా నన్ను నరయురాజ!
మానుషజన్మంబు పూని వసిష్ఠుచే
శప్తులై వసువులు చనుచుఁ జింత,
జననివి క మ్మని నను వేఁడ నూఁకొంటిఁ,
బుత్త్రులు వసువులు వుట్టి నీకు

మున్న యేడ్వురు శాపవిముక్తు లైరి;
వసువు వీడు మహాత్ముండు వసుసు వచ్చు
వటకుఁ బోషించి నీ కిత్తు భయము వలన,
దేగెదను నన్ను నీవు వరించినెడక. ౧౦౪

క. గంగయు శంతనుతో నీ
భంగిం బలుకుచునె వెంట బాలకుఁ గొని చూ
డంగా రాక యురుగ రా
జుం గాంతా పుత్ర విరహ శోకార్తఁ బడెన్. ౧౦౫

ఉ. అంతటఁ గొంతకాలమున కా విభుఁడుఁ మృగయావినోదవి
శ్రాంతి వనాంతరంబున మృగంబుల నేయుచుఁ బోవు పోయి గం
గాంతికభూమిఁ జేరి తిరుగాడుచు నచ్చటఁ జిత్రమై సినే
షాంతరమాత్రఁ గాంచె నమరాపగనీరము సన్నగిల్లుటన్. ౧౦౬

క. కర మబ్బురపడి దిక్కు-లు
పరికింపఁగఁ గానఁబడియె బహుమూర్ణముల్
పరపించు మహాద్భుతకర
కుమారవరుఁ డొకఁ డచటన్. ౧౦౭

తే. అవని భరియింపరాని గంగాంబువేగ
మాత్మ లఘుహస్తతా విముక్తాంబకముల
సేతువునఁబోలెఁ గట్టు నా చిన్నవాని
గాంచి, నా సుతుఁ డగునో యటంచు నెంచె. ౧౦౮

క. రారా! యెవరికుమారుఁడ
నోరీ నీ వనుచుఁ జీకుచుండెడు నెడలో
మాటాడక బాలుఁడు క్రీ
డారతిఁ బాయుచునె కన్ను బ్రోముచుఁ జనియెన్. ౧౦౯

క. భూపుం డా కొమరుని నిజ
రూపం బెఱుఁగం దలంచి భ్రువమతియై గం

గాపగఁ దలఁపఁగ వెనుకటి
రూపము గొని నిల్చె నెదుర రుచిరాకృతియై. ౧౧౦

తే. గంగ! చెప్పవే యిపుడు నేఁ గన్న బాలుఁ
డెవ్వని కుమారుఁడో, చూపవే మదీయ
పుత్త్రికుని నంచు శంతనుభూభుజుండు
వేఁడ సంప్రీతి గంగ మాఁ తాఁడె నిట్లు. ౧౧౧

సీ. ఇదుగో భవత్పుత్త్రుఁ డీతఁ డష్టమవసు,
వీతని రక్షించితి నిద్ధతేజు,
గాంగేయుఁ డీతఁడు నీ కరమునం దుంచితిఁ,
గులకీర్తికరుఁ డయి వెలయుఁ గరము,
వేదజాలము, ధనుర్వేదంబు సర్వంబు
నభ్యసించెను వసిష్ఠాశ్రమమున,
జామదగ్న్యుఁ డెఱుంగఁ జాలె నే విద్యల
నవి యెల్ల నీ బాలుఁ డభ్యసించె;

వీఁడు సర్వార్థ కుశల పవిత్రమూర్తి;
కొని సుఖం బుండు రాజేంద్ర! కొడుకుఁ గూడి;
యనుచు సుతు నిచ్చి తా మాయమయ్యె గంగ,
శంతనుఁడుఁ దోఁగె బరమహా సౌఖ్యవార్ధి. ౧౧౨

ఆ. పుత్రుఁ గౌఁగిలించి మూర్ధంబు మూకొని
రథమునందు నాదరమున నుంచి
హాస్తినాపురంబు నతిరయంబునఁ జేర్చి
యెనరఁ జేసె నట మహోత్సవమ్ము. ౧౧౩

మధ్యాక్ష-ర—దైవజ్ఞునిం బిల్చి యతని శుభముహూర్తంబు ప్రశ్నించి
రావించి సచివులఁ బ్రజల నెల్లరఁ బ్రముఖుల శుభుల
యౌవరాజ్యమున గాంగేయు శంతనుం డభిషిక్తుఁ జేసి
తా విస్మరించెను గంగ, గుణశాలిఁ దనయునిఁ గంచు. ౧౧౪

క. గంగావతరణకథయున్
గాంగేయాది వసు జన్మకథలును విన్నన్,
గ్రుంగును పాపము, సిరి యు
ప్పొంగును, జెప్పితిని వ్యాసముఖసముదితముల్. ౧౧౫

సత్యవతిని శంతనుఁడు పెండ్లాడుట

వ. ఋషు లిట్లనిరి. ౧౧౬

క. గంగా వసు చరితంబులు
గాంగేయోత్పత్తికథయుఁ గడు మే, లే లీ
లం గంధవతిని దాశసు
తం గాంతగ శంతనుపతి తా గ్రహియించెఁ? ౧౧౭

వ. సూతుం డిట్లనియె. ౧౧౮

తే. ఆ కుమారునిఁ బ్రాపించి హరుఁడు వోలెఁ
దనకుమారునిఁ గూడి శంతనుఁడు గూడ
నలరె నాలు గేఁడులు మృగయావినోద
పరత, రాజర్షి హస్తినాపురవిభుండు. ౧౧౯

మ. ఒకనాఁ డాతఁడు బాణపాతన నరణ్యోర్వీ వరాహంబులన్
వృకసంఘంబుల ఖడ్గభల్లుకములన్ జెండాడుచుం బోయి పో
యి కళిందాత్మజతీరభూమిని యదృచ్ఛాచ్చారతిప్రాప్తుఁడై
ముకుద్రోణమ్ములఁ గ్రోలె దివ్య సుషమా మోదం బపూర్వం బెదో.

మ. అది కస్తూరిది కాదు, సాంకుమదమేనీ గాదు, మందారజా
తిది కానోపదు, మాలతీ వకుళ జాతీ జాతియుం గాఁగఁ దో
పదు, మల్లీసుమ కేతకీదళ సముత్పన్నంబు కా; దైన నీ
హృదయాహ్లాది సమస్తగంధభర భోగేయంబుగాఁ బొల్చెడిన్.

ఉ. ఎన్నఁడు నిట్టిగంధము వహించినవాయువు మున్ను వీవఁగాఁ
గన్నది లేదు, క్రొత్త యయి ఘ్రాణవిమోహక మయ్యె; నెందు ను

త్పన్న మగుం గనుంగొనియెదం జని, నే నని శంతనుండు వా
తోన్న యనానుసారి యయి యెయ్యనఁ గానన మెల్లఁ గ్రమ్మరెఁ.

ఉ. క్రుమ్మరువాఁడు కాంచె నొకకోమలి నా యమునాతటమ్ము ప్రాం
తమ్మున మాసినట్టి వసనమ్ము ధరించి, విభూషణాళి శో
న్యమ్మయినఁ నిసర్గ సకలాంగ మనోహర చారురూప న
వ్య మ్మగు యౌవన మ్మతిశయమ్మున కి మ్మగు కొమ్మ నిమ్ముగా.

క. ఈగంధము నిశ్చయముగ
నీ గుబ్బఁబిటారినేనిదే యగు; నిదియుఁ
నాగాంగనయో సురసతి
యో గంధర్వియొ మనుష్యయోషయొ తలఁపఁ ! ౧-౭౮

క. ఎవ్వఁ డె యగు మఱి యిది ? యి
ట్లివ్వనమున నుండ నేల ? నెటనుండి యిచో
నెవ్విధి వచ్చెనో యని బల్
దవ్వుగఁ జింతించి రాజుదరిఁ గనఁ డాయెఁ.

తే. కామవశగతుఁడై యాతఁ డామెఁ గాంచి
యెడఁదలో గంగనే స్మరియించుకొనుచుఁ
దటమునం దున్న యా చిన్న దాని నిట్లు
పృచ్ఛ చేసె సందేహానివృత్తికొఱకు.

ఉ. ఎవ్వతవే ప్రియాకృతివి , యెవ్వరిపుత్రిక వౌదు ! వెందుకై
యివ్వననిర్జనస్థలిని నిట్లు చరించెద వొంటి ? బాల ! నీ
వివ్వఱికే వివాహితవొ యేమొ నచింపవె, నిన్నుఁ జూడఁ గాల్
గ్రువ్వు మయిండు వైని నిదిగో, యెట కేగెద; వేమి సేసెదే ! ౧-౭౭

తే. అట్లు ప్రశ్నపరంపర లడుగు నృపుని
కంబుజేక్షణ బదులు మాటాడె నిట్లు
మోమునం దళు కొత్తు లే మొలకనవ్వు
కౌముదులు దంతకౌముదీకాంతి నెనయు.

ఉ. ఓ నృపమౌళి! దాశపతి యోమెడి పుత్రుని; కన్యనౌదు నీ
స్థానమునన్ జలానఁ బితృశాసన మూని తరిన్ వహించి యు
న్నాని నిదె యాత్మధర్మ మని; నాపిత యిప్పుడ యింటి కేగె; నీ
యూన నిజంబు తెల్పితి నటంచు వచించి, ధరించె మౌనముల్.

క. కామాతురుఁడై శంతను
భూమీపతి పల్కెఁ; నన్నుఁ బొలఁతీ! పతిగాఁ
గామింపుము, కురునాథుఁడ,
లేమా ! తారుణ్యకలిక వృథ కాకుండన్. ౧౩౦

మ. మృగశాబాక్షి! మదీయమానసము నీ శ్రీరూప మాక్షించినా
దిగ స్వాయత్తము గాక యున్నది, యపత్నీకుండ నే నిప్పు, డిం
పుగఁ గైకొందును ధర్మపత్నిగ నినుం బూజావిశేషానుపూ
ర్వగ దాసుండును బోలె నీవశత నర్తింతున్ సరే యందువా! ౧౩౧

క. అమృతాస్వాదరసం బటు
రమణీయము లతనినుడుల శ్రవములు తనియన్
బ్రమదంబున సాత్త్వికభా
వము పొడమఁగ ధృతి వహించి పలికెఁ నది యిటుల్. ౧౩౨

ఉ. నీ మన సెట్లు నాపయిని నిల్చెనో యట్టులె నామనంబు నీ
పై మమకారభావమున వ్రాలెడి, నైన స్వతంత్రుఁ గాను, న
న్నో మెడి తండ్రి దాశవిభునొద్దకుఁ బోయి వరింపు మెంతగాఁ
గాముఁడు వేఁచుచున్నఁ గులకన్యక ధైర్యము తూల నిచ్చునే? ౧౩౩

తే. కామమోహితుఁడై తేఁడు గంధవతిని
దాశు నర్థించుపొంకు సదనము చేరఁ,
గనుచు విస్మితుఁడై వాఁడు ప్రణతుఁ డగుచు
ననియె నిటు శంతనునకుఁ గృతాంజలి యయి. ౧౩౪

క. ఓ రాజ! ననుఁ గృతార్థుని
నీరాక యొనర్చె, నేను నీదాసుండన్;

బేకుకొనుము నీవచ్చిన
కారణ, మది యాజ్ఞగాఁగఁ గావింతు వడిఁ. ౧౩౫

తే. దాశపతిపల్కు వించు భూమీశుఁ డలరి
చుల్ల యోజనగంధిఁ దదాత్మజాత
ధర్మపత్నిగ నొసఁగఁ బ్రార్థనము సల్పె
నది విని వచించె దాశరా జతని కిట్లు. ౧౩౬

ఉ. నీవు వరించు నాతనయ నీ కొసఁగం బ్రియమయ్యెఁ గాని, దే
వా! వర మొక్క టీచు నినుఁ బ్రార్థన సేసెద; దీనిపుత్రుఁడే
భావినృపాలుఁ జేయునటు బాస యొనర్చెదే? యట్లులైనఁ గ్రొం
దావులయిక్క నీకలికి దానము చేసెద నీకుఁ బట్టిగా. ౧౩౭

క. దాశసుపలుకులు విని భూ
మీశుఁడు గాంగేయు నెడఁద నెంచినకతనఁ
లేశము మాఱాడక చిం
తాశల్యముగో గృహంబునకు మరలి చనెఁ. ౧౩౮

క. ఇంటికి వచ్చినదాదిగఁ
గంటికి నిద్దురయుఁ నన్నకణ ముదరమునం,
దొంటికి స్నానము లేకయు
నొంటిగ శంతనుఁడు చింత నొందుగం జొచ్చెఁ. ౧౩౯

క. తాఁ గాంచిన కన్యామణి
మైగంధం బొక్కనైపు మలచిన, నవలఁ
లాగం గాంగేయస్మృతి
యాఁగుఁ శంతను నెడంద యయ్యెలలాగై. ౧౪౦

తే. అట్లు చింతాతురుం డయి యనవరతము
భూనియై దినదినకృశమానుఁ డైన
వాఁ గని యిష్టసుతుఁడు దేవవ్రతుండు
చేరి యొకనాఁడు జనకుఁ బ్రశ్నించె నిట్లు. ౧౪౧

క. నృపశార్దూలా! నీ కిపు
డపరాజితరిపు డెవండు నైనం గలఁడే,
నిపుడే నీవశుఁ జేసెదఁ
జెపుమా సత్యంబు నీదు చింతకుఁ గతమున్. ౧౮-౨

క. గురువులచింతాశల్యముఁ
బెరుకం దొరకొనని సుతునిపెం పది యేలా?
తిరిగి గతజన్మఋణమున్
సరిపరచఁగఁ బుట్టినట్టి జడమతి యుతఁడౌ. ౧౮-౩

సీ. రాజ్యంబు విడిచి శ్రీరాముఁడు సీతతో
నడవులఁ దిరిగెఁ బ్రతాజ్ఞఁగాఁదె,
క్రీతుఁడై రోహితుం డాతతవిక్రముం
డర్చించె విప్రుఁ బ్రతాజ్ఞ గాఁదె,
యజ్ఞయూపం బెక్క నా శునశ్శేపుండు
నంగీకరించె బ్రతాజ్ఞఁగాఁదె,
తల్లికంఠము జామదగ్న్యుండు ఖండించె
నస్మద్గురుండు బ్రతాజ్ఞఁగాఁదె,

నేను గలుగంగ నీకుఁ జింతింప నేల?
యెంతటి యసాధ్య మగు నన్న నేని వీఁక
నిదె ధనువు చేతఁ బట్టి సాధించి నాదు
పొలుపు చరితార్థ మొనరింతుఁ, దెలుపు దాసి. ౧౮-౪

తే. ఆ పలుకు లాలకించి యూటాడె నిట్లు
మనసులో శంతనుఁడు లజ్జమానుఁ డగుచు,
నొక్కటే చింత, పుత్త్రుండ వొక్కఁడ వని
రణములో శూరుఁడవు నపరాజ్ముఖుఁడవు! ౧౮-౫

క. పితృమత మెఱుఁగక దేవ
వ్రతుఁ డంతట వృద్ధ మంత్రివర్యులఁ బంచెన్

భీతృచింతకుఁ గత మరచుఁగ
నతిరయమున నెఱిఁగి తెల్పి కతనికి వాఁడ్.

క. ఆ వృద్ధామాత్యులు మో
రా నైళమ కదలి దాశరాట్సదనంబున్
దేవవ్రతుండు చేరి మ
హావినయము ప్రీతి గదుర నన దాశునితోఁ.

తే. మాతగా నాకు, మాతండ్రినాతి గాఁగ
నమ్ము నీసుత, నిదిగో ప్రార్థించుచుంటి;
ననిన దాశుండు నీ వుండ నామెసుతుఁడు
రాజు గాఁ; డీవ కొను దాని రాణిగాఁగ.

ఆ. వానివాకు వించుఁ బ్రత్యుత్తర మొసంగె
గంగపుత్రుఁడు డెల్లరుం గలంగఁ,
దల్లి కేవలమ్ము దాశేయు, నే నొల్ల
రాజ్య, మూమెసుతున రా జొనర్తు.

క. దాఁక దాశుఁడు తృప్తిం
బూనక యి ట్లనియె, రాజపుత్రా! నీ వా
గ్దానము పాలింతువు, కా
నీ, నీసుతుఁ డట్లు బలియుఁ డె ట్లెచ్చుకొనున్?

క. అంతట నెల్లరు వినఁగా
శంతనుపుత్రుండు పూని శపథం బిట్టులన్;
గాంతాగ్రహణము వదలి చ
రింతును భీష్మవ్రతంబు నిది నిజ మంచున్.

ఉత్సాహ—ప్రతిజ్ఞ చేయ దాశుఁ డాలకించి ప్రీతుఁడై
ప్రీప్రగతి నొసంగె సుతను జేయు రాజమహిమగా,
నీప్రకార మామె యామహేంద్రు నొందె భర్తగా
నాప్రభుం డెఱుంగఁ డామె వ్యాసు మున్న కాంచుట.

క. శంతనునృపు సత్యవతీ
కాంత యిటు వివాహ మాడి కనె సుతయుగ్మం,
బంతట వారిరువురుఁ గా
లాంతరగతులైన, వ్యాసుఁ డర్థితుఁ డయ్యెన్. ౧౫౩

ధృ త రా ష్ట్రా ద్యు త్ప త్తి

క. అంబిక మునిఁ గని మూయుట
నంబకము, లల ధృరాష్ట్రుఁ డంధుఁడు పుట్టెన్;
అంబాలిక పాలతెలనో
టం బాండుం డగుచు వ్యాసునలుకం బుట్టెన్. ౧౫౪

శ. కామకలాకోవిదయై
నేమమునన్ దాసి వ్యాసు నెలరించుటచే
శ్రీమద్ధర్మాంశంబున
నామెకు విదురుండు పుట్టె నవితథయశుఁడై. ౧౫౫

తే. అంధుఁ డగు ధృరాష్ట్రుఁ డన్నఁ డగుట
భీష్మ్మననుమతిం బొండుఁడు సిన్న యయ్యె
రాజ్యభారంబు దాల్చె విశ్రాంతబుద్ధి
విదురుఁ డాతనిమంత్రియై వెలసి కొలిచె. ౧౫౬

తే. భార్య లిర్వురు ధృతరాష్ట్రపతికి సుబల
పుత్రి గాంధారియున్, వైశ్యపుత్రి యొకతె;
యట్లు పాండుఁ డిర్వురఁ బెండ్లియాడె శౌరి
సేనిఁ గుంతిని, మద్రభూజానిసుతను. ౧౫౭

ద్విపద— కాంచే బుత్రశతంబు గాంధారి ప్రియులఁ,
గాంచెను సుతు వైశ్యకాంత యుయుత్సుఁ.
గన్యయై పితృగేహగతయై సుతుని వ
డాన్యుఁ గర్ణునిఁ గుంతి తరణిచేఁ గాంచె;

నటుపైనిఁ బెండ్లాడె నది పాండురాజు;
నిటు సూతుఁ డాడ, మునీంద్రు లి ట్లనిరి:
ఏమి చిత్రము సూత! యిటు లాడె దీవు!
తా ముందు సుతుఁ గాంచి తదనంతరమునఁ
బాండురాజుకు ధర్మపత్ని యై ట్లయ్యె?
నిండెను గుతుకంబు నెమ్మనంబులను
గర్గజన్మ కథానకము విస్తరముగఁ
గర్ణముల్ తనియ వక్కాణింపు మన్న,
దానిఁ బ్రారంభించెఁ దా సూతుఁ డిటులు. ౧౫౮

క. ద్విజులార! శూరసేనా
త్మజ కుంతి మొద లది, చిన్నతనమునఁ దీ
యజనకుననుమతి దానిని
నిజసుతఁగాఁ గుంతిభోజనృపుఁడు గ్రహించెన్. ౧౫౯

క. దుర్వాసుఁడు శ్రీసేవాం
తర్వాసుఁడు కుంతిభోజుఁడరి నొకయేఁ డ
చ్చెర్వుగఁ జాతుర్మాస్యా
పర్వము గడపించెఁ బుణ్య పర్వము గాఁగన్. ౧౬౦

క. ఆమునిపరిచర్యలకై
నేమింపఁబడిన కుంతి నిజమము లో సు
స్నేమాకృతి భజియించి ప
రామోదముఁ గూర్చె బ్రాహ్మణాగ్రణి; కతఁడున్, ౧౬౧

క. దీనిని సక్కదుచ్చారణ
మో నీవేలుపును బిలువఁ దోఁపించి యతం
డో నాతి! కూర్చుఁ గామము
సూ నీ కని యిచ్చె నొక్క శుభమంత్రంబున్. ౧౬౨

క. తనదారిఁ దుర్వాసుఁడు
చనినయనంతరమ కుంతి, సత్యము లగునే
మునిమాటలు, మంత్రోచ్చా
రణమహిమఁ బరీక్ష సేయు రాదే యనుచున్. ౧౬౩

క. కన్యాసాధారణగుణ
జన్యం బగు చాపలంబు సందడి గొనఁగాఁ
బుణ్యాస్పద మేవేలుపు
ధన్యాకృతి విశ్వసింతు ధ్యానమునందున్? ౧౬౪

క. అంచుం గొంతి మదిం జిం
తించెడు నెడఁ జూడఁ దూర్పుదిక్కున నరుఁడై
నించుచు నరుణారుణరుచి
సంచయములు దిశలఁ గర్మసాక్షి జనించెన్. ౧౬౫

క. ఉదయించెడు నా సూర్యుని
హృదయములో నిలిపి కుంతి యిటు ర మ్మని త
త్పదసంధానముతో వి
ప్రదత్తమంత్రము పఠించి భానుం బిలిచెన్. ౧౬౬

శా. ఆ మంత్రాక్షరమాల జిహ్వ నొకమా ఱావర్తింపఁజేసెన్ మహా
ర్తండుఁడు తిగ్మరశ్మిఁ దనలోనే! యాఁగి, కేయూరభా
హారేచుంబు కిరీట కుండల మనోజ్ఞార్చిప్రభంబౌ మెయిన్
సామాన్యంబున నిల్చి భోజసుకుఁ బెల్చన్ మానుసాకారుఁడై.

క. వచ్చెడు న య్యినదేవుని
నచ్చెరువుపడి కాంచుచుండ నాకస్మికమై
యుచ్చలితస్వాంతకుఁ గస
నచ్చె నజోదోష మపుడు బహుచిత్రముగా. ౧౬౮

క. అంతటఁ బ్రాంజలియై భా
స్వంతునిఁ బ్రార్థించెఁ గుంతి, ప్రభు! నీరాకన్

సంతుష్ట నైతిఁ, గరుణా
స్వాంతా! నిజమండలంబుఁ బ్రాపింపు దయన్. ౧౬౯

వ. సూర్యుం డి ట్లనియె. ౧౭౦

క. ఆహూతుఁడ నై మంత్ర
వ్యాహృతిబలవశుఁడ నగుచు, సంగఱుఁ డెదలో
నాహారింపఁగ నిట రా
మోహము దీర్పకయు నన్నుఁ బో మ్మనఁ జన్నే? ౧౭౧

క. బుధు లి ట్లని కుంతి పలికె,
నిదె నీకు నమస్క-రింతు నేఁ గన్నెను, నీ
కుఁ దగునె పలుకఁగ నిటు ల
య్యా! దురితములు, సర్వసాక్షి నగు ధర్మాత్మా! ౧౭౨

వ. సూర్యుం డి ట్లనియె. ౧౭౩

శా. నీకై వచ్చి పృథూ నివర్తితుఁడ నై నే జన్న దేవాళిలో
నా కొనే తల యెత్త? సిగ్గుపలు కూనఁ మందచిత్తుండనో
కో-! కుంతీ! విను నాదుప ల్క-పుడ న న్నొందఁ నిడి ర, మ్మాటులో
రాకున్నఁ శపియింతు నిన్ను నల మంత్రం బిచ్చు నాపిల్లనిఁ.

క. వరదాత నగుచు నిన్నుం
గరుణించెద నన్నుఁ గూడఁ, గన్యావ్రతముఁ
జెర పఁ, నెవ్వరు నెఱుఁగరు,
మఱియుఁ ననుఁ బోలు పుత్రమణియుం గలుగున్. ౧౭౫

ఆ. అట్లు పల్క- తరణి యతిలజ్జితాత్మయై
తన్మనస్క-యైన దానిఁ గుంతి
నిచ్చ ననుభవించి యిష్టవరం బిచ్చి
మరలఁ జేసెను నిజమండలంబు. ౧౭౬

తే. కుంతి గర్భము దాల్చి నిగూఢవృత్తి
నాత్మమందిరసంస్థిత యగుచుఁ గడపె;
నది యెఱుఁగు నొక్క ప్రియధాత్రియే మఱొక్క-
రెఱుఁగ, రామెమాతయునేని యెఱుఁగ కుండె. ౧౭౭

క. నవమాసంబులు నిండినఁ
గవచముతోఁ గుండలములఁ గడు నొప్పుచు రెం
డవ భాస్కరుఁడో యన సం
భవ మయ్యెఁ గుమారనిభ కుమారుఁ డబలకున్. ౧౭౮

తే. అట్లు గోప్యంబుగా జన్మమంద సుతుఁడు,
సిగ్గుపడుచును దుఃఖించు చెలియఁ జూచి
యూరడించుచు ధాత్రి, నే నుంటి దిగులు
నొంద నే లని మందసం బొండు దెచ్చె. ౧౭౯

తే. సుదతి విడుచుచు బాలు మంజూషయందు,
విడుచుచుఁ వేడికన్నీరు, నుడివె నిట్లు :
లేమి చేయుదు నాతండ్రి ! యెంత మంద
భాగ్య ! నినుఁ బ్రియు శుభమూ ర్తి వదల వలసె ! ౧౮౦

మ. నిను సర్వేశి పరాపరాంబిక కృపన్ నిత్యంబు నోముఁ, జగ
జ్జనసీభూతయె స్తన్య మిచ్చి పరిరక్షం జేయుఁ, గాత్యాచుసీ
మనుసంభావితఁ గామదఁ భగవతిఁ మన్నాథ దుర్వాసుఁ డ
న్మనినిమాణిక్యపదాంబుజాతయుగలంబుం గొల్తు ని స్తానఁగాఁ.

ఉ. ఎన్నఁడు చూతు నిన్ను, మఱియెన్నఁడు నీలలితాసనాంబుజ
స్థన్న వచోమరందమును స్వాదుగ నేఁ జవిఁ జూడఁ జాలుదున్,
నిన్ను రవిప్రభూతు నిటు నిర్ఘృణ స్వైరిణి యట్లు నిర్జనా
పన్నవనంబునందు ననుపం గమకించెద నన్న ! దుష్టనై. ౧౮౨

మ. గతజన్మంబులఁ బూజ సేయుఁ ద్రిజగత్కర్త్రీక జగన్మాత్రి వాం
ఛితసంధాత్రి స్వభక్తధాత్రి నతసుశ్రీదాత్రి శ్రీమాత్మకక,

నతి గావింప శివాపదాబ్జములద్వంద్వంబుఁ సదా భ క్తిఁ గో,
సుతదౌర్భాగ్యము చేతులారఁ గని నే శోకింతు నేఁ డిట్లుగా. ౧౮౩

ఉ. మందసమందు బాలు నిడు, మాటికిఁ దీసి యురంబు కద్దుచుం
గుందు, జనంబు చూచు నని కొందల మందుచు నంద యుంచు, నే
ర్చుం, దను దాన దూఱుకొను, సూర్యుని దూఱును, బ్రొక్కు, బాలుమో
ముం దనివారఁ గాంచి యొక ముద్దిడు ధాత్రికి దాని నిచ్చుచున్.

తే. ఎట్టకేలకు మంజూష నిచ్చి కుంతి
పుచ్చి ధాత్రిని, స్నాతయై పొదలెడు వెఱ
నడఁగి యుండెను బితృవేశ్మమం, దటు గొని
ధాత్రి మంజూష గంగహ స్తముల దాచె. ౧౮౪

క. గంగాప్రవాహమునఁ బో
నంగా సూతుండు చూచి పట్టినఁ, దద్రా
ధాంగన వేడిన సుతుఁగాఁ
గం గొనె, నిటు సూతునింటఁ గర్ణుఁడు పెరిగెన్. ౧౮౫

తే. పాండుఁడు స్వయంవరమ్మునఁ బడసి కుంతి,
మఱియుఁ బెండ్లాడె మాద్రిని మద్రపుత్రి;
నాతఁ డొకనాఁడు వేడ్క వేటాడువాఁడు
మృగమని భ్రమించి, యేసె రమించుముసిని. ౧౮౬

క. కుపితుండై యపు డాముని
శపియించెం బొండునృపుని, సాంగత్యముతో
నెపు డీ నెనసెదు నిజసతి,
నపుడే మరణింతు విది యథార్థ మటంచున్. ౧౮౭

తే. శప్తుఁడై పాండుఁ డిటు శోకతప్తుఁ డగుచు
రాజ్యముఁ ద్యజించి వనవాసరతిని దరలఁ
గుంతియును మాద్రియును వానిఁ గూడి చనిరి
సలుప సేవ సతీధర్మసంశ్రిత లయి. ౧౮౮

సీ. గంగాతటంబునం గల యాశ్రమంబుల
మానులసేవ ధర్మములు వినుచుఁ,
దప మొనర్చుచుఁ గథాతత్పరుండై వినె
మునిభాషితము సనాతనము నిట్లు:
స్వర్గంబుఁ గన నేర్చు మార్గంబు శూన్యం బ
పుత్రున కటుగాసఁ బురుషుఁ డెపుడు
నేయుపాయంబుచే నేనిఁ బుత్రునిఁ గాంచ
దొరకొనవలె స్వర్గ మరయునాతఁ;

డంశజుఁడు, పుత్రికాపుత్రుఁ డనఁగ, క్షేత్ర
జుం డనఁగ, గోళకుం డనఁ, గుండకుఁడు, స
హోఢ కానీన క్రీతు, లుద్గవనప
థంబునం బొప్పుడు, నష్టకృతత్తుఁడు నన. ౧౯౦

తే. పదివిధంబులు పుత్రులు; వార లెల్ల
నసువు గ్రహియింప నన్ను లోవాగ; లైన.
రమణశో నుత్తరో త్తరక్రమముగాఁగ
నగుదురు నికృష్టు లెన్న ధర్మాచరణకు. ౧౯౧

సీ. ఆవాక్యములో విని పేవేగఁ బొండుండు
కుంతిభోఁ బల్కె నేకాంతమందు;
నబల! తపోనిష్ఠుఁడో మౌని నొక్కనిఁ
బొంది యుత్పాదింపు పుత్రు నొకని;
నాయాజ్ఞచే దోష మేయింత లేదు; మ
హోత్సుండు సౌదాసుఁ డనెడు రాజు
మును వసిష్ఠునికృపఁ గనెఁ బుత్రు నన వింటి;
నని పల్కఁ బొండున కనియెఁ గుంతి;

దేవ! దుర్వాసుఁ డిష్టసిద్ధిప్రదంబు
మంత్ర మొసఁగెను; దాన నిమంత్రణంబు

నెట్టి దేవుఁ జేసిన నిట్టి యతఁడు
వచ్చు నాయుత్తుఁ డై నాదుపజ్జఁ జేర. ౧౯-౨

క. అంతట భర్తృనుమతి నా
కాంతె, మదిఁ ధర్మదేవుఁ గామింపంగాఁ,
జెంతకు వచ్చెఁ, దద్రతిఁ
గుంతి, యుధిష్ఠిరుని మొదటి కొడుకుగఁ గాంచెఁ. ౧౯-౩

తే. వరుస, నటు వాయుచే వృకోదరుని, మఱియు
జిష్ణుని శతక్రతువరంబుచేతఁ గాంచె;
నీవిధంబునఁ గుంతి మూఁడేండ్లవరుసఁ
బుత్రులం గనె మువ్వుర భూరిబలుల. ౧౯-౪

క. సుతునిం జింతాశాంతికిఁ
బతి నర్థింపంగ మాద్రి పాండుఁడు సంతో
షితుఁ డై వేఁడినఁ, గుంతీ
సతి తన్మంత్రంబు బొసంగె సవతికిఁ గృపతో. ౧౯-౫

తే. ఏకపుత్రప్రబంధాప్తినే యనుజ్ఞఁ
బడసి యది యశ్వినీదేవతల స్మరించి,
సకులు సహదేవుఁ గవల సుందరులఁ గాంచెఁ;
బంచపాండవు లిట్లు సముద్భవముఁ గనిరి. ౧౯-౬

శా. ఏకాంతంబున నుండఁగా విధిబలప్రేరేపితుండై కుమా
రాకాంతుం డొకనాఁడు మాద్రిఁ గని తత్కాంతాకృతీక్షణ మనో
జాకృష్టుం డయి తన్నుఁ దా మఱచి డాయఁ దాని భోగింపఁగా,
నాకంజేక్షణ వద్దు వద్దనె నిమేధాలాపముల్ మీఱఁగాఁ. ౧౯-౭

క. ఇనఁ బినకే పాండు
క్ష్మానాథుఁడు కొఁగిలించి గాటపుదమఁ గో,
దాని దృఢపరీరంభము
లోనే మునిశాపయుక్తి లోకము విడిచెఁ. ౧౯-౮

ఉ. పాండుఁడు ప్రాణముల్ వదలి వ్రాలిన భూతలమందు మాద్రియుఁ
ఖండితనాగవల్లి తరుకాండమునుండి తొయంగునట్లు జా
రం డిగి నేలపైఁ బడె నిరంతర రోదనఘోష మెల్లెడఁ
నిండ, వడిం దదార్తరవనీతులు గాఁగఁ బృథాదు లెల్లరుఁ. ౧౯౯

క. మునులు యథావిధిఁ బొండుని
తను వగ్నుల గంగదరిని దహనము సేయఁ
దనసుతుల నిచ్చి కుంతికిఁ
జనెఁ దనపతిఁ గోడ మాద్రి సహగమనమునఁ. ౨౦౦

క. అట నివసించెడి మును లం
తట జలదానాదికమ్ము తగ సలిసిన పి
మ్మటఁ గుంతిని సుతపంచక
మటు గొని తమవెంటఁ జనిరి హస్తినపురికిఁ. ౨౦౧

క. ఎదుకు సనుదెంచి భీష్ముఁడు
విదురుఁడు ధృతరాష్ట్రుఁ డచటి విహితజనంబుల్
విదితపతిశాపు లగుటఁ
ముదిత! పలుకు, వీర లెవరిపుత్రులొ! యనుచుఁ. ౨౦౨

క. మఱి మఱి యడుగం గుంతియు
భరమౌ దుఃఖమ్ము గదురఁ బలుకఁ-ను వీరల్
కురుకులసంజాతులు సుర
వరజనితు లటంచు నెల్లవారును నగఁగాఁ. ౨౦౩

క. పిలిచి కృపాన్వితయై యా
కలికి వెసఁ ధర్ముఁ డాదిగాఁ గల సురలఁ
బలికెను విశ్వాసార్థము
పలుకుఁడు పే రెవరి సుతులొ పలుకుఁ డటంచుఁ. ౨౦౪

తే. అటు సమాహూతమై దైవతాళి వచ్చి
యభ్రపథమున నిల్చి మాటాడె నపుడు,

నా సుతుఁడు వీఁడు, వీఁడుసూ నాసుతుండు,
నాసుతుఁడు వీఁడు, వీరలు మాసుతు లని. ౨౦౫

క. వైనతవాక్కు ల భీష్ముఁడు
సేవించి సమాదరించి చేతఃప్రీతిఁ
గావించి కుంతిఁ బుత్రుల
రావించి సమర్పణీతి రక్షణ చేసెన్. ౨౦౬

యుధిష్ఠిరాది వృత్తాంతము

శా. పంచపాండవపత్ని యై పరమసాధ్వి
కాంచె ద్రౌపది వరపుత్రపంచకంబు;
కృష్ణసమ్మతి భగిని హారించి కాంచెఁ
బార్థుఁ డభిమన్యు వీరు సుభద్రవలన. ౨౦౭

క. శూరుం డభిమన్యుఁడు పడఁ
బోరక, హితు లైన ద్రుపదపుత్రికపుత్రుల్,
నైరాటి వానిపత్ని కు
మారునిఁ బ్రసవించెఁ గులము మఱి వెలుఁగించెన్. ౨౦౮

క. ఐనఁ బాండుఁ ద్రోణుఁ
బోణాస్త్ర విదగ్ధుఁ డగుచుఁ బ్రాణము లే కే
కానం బడి, కృష్ణునికృప
చే నాతఁడు పునరవాప్త జీవనుఁ డయ్యెన్. ౨౦౯

క. మానుగ వంశములు పరి
క్షీణము లౌనెడ భవరుఁ చెందినకతనన్
వానికిఁ బరీక్షితుం డని
శ్రీనామం బెల్లయెడలఁ జెందెఁ బ్రసిద్ధిన్. ౨౧౦

క. మృతు లైనన్ సుతు లందఱు
ధృతరాష్ట్రుఁడు భీమవాక్య తీవ్రతరశరా

హాతుఁడై గాంధారీయుతుఁ
డతిదుఃఖితుఁ డుండెఁ బాండవానసభమునక్. —౧౧౧

క. వా రిద్దరపరిచర్య ది
వారాత్రము ధర్మసుతుఁడు వానిభక్తిన్
దీరిచి, యొకింత హృదయవి
దారక సుతగతవిచార తమ మెడసేయున్. —౧౧౨

క. విదురుం డతిధర్మాత్ముఁడు
వదలక వారలను గూడి ప్రజ్ఞాచక్షుం
బ్రదుఁడై దరి వసియించెను
ముదమున, ధర్మజుననుజ్ఞ మునుకొని నియతిన్. —౧౧౩

క. నృద్ధుం డగు ధృతరాష్ట్రుఁడు
విద్ధుఁడుగా శ్రవణములను వినుచుండంగాఁ
గ్రుద్ధుండై కటువాగ్భా
ర్భర్భతిఁ బ్రకటించు భీముఁ గ్రుద్ధతఁబట్టెన్. —౧౧౪

క. ఈచీఁకు దుష్టుఁ డెంతయు
నాచే వినిసుతు లెల్ల నాశము గసి రా!
నాచవిగా దుశ్శాసన
నీచునిరక్తము రహర్వి నేఁ గ్రోలితి ఱా! —౧౧౫

క. అంధుఁడు చావక యీ దు
స్సంధుఁడు మాపెట్టు పిండచర్వణమున రా
డ్బంధుం డట్టులు బ్రదుకు ది
వాంధమువలె శునకమట్లు భ్వాంక్షమురీతిన్. —౧౧౬

క. ఇవ్విధ మనుదిన మూరక
ప్రువ్వఁ దెగడుచుండ వాయుపుత్రుఁ డదయుఁడై
దువ్వుచు మెత్తని పలుకుల
నన్వలదన్నలఁ దేర్చుఁ బాండవాగ్రజుఁడు దచుక్. —౧౧౭

క. పదునెనిమి దేఁడు లీగతిఁ
బొదలెడు దుఃఖమునఁ బ్రొద్దు వుచ్చుచు నెటులో
తుది వనవాసకుతూహల
ముదితముగా నంధభూపుఁ డుంకించి చనఁగ. 159

సీ. శ్రుతిచోదితంబుగా సుతులకు నిర్వాప
విధి యొనర్చెడిచింత వేర్వనేయు,
మున్ను నృకోదరుముఖమున జరిగిన
యూర్ధ్వదైహికకృతు లఖిల మరచు
నకృతంబులుగఁ దోఁచు నవధరించిన బుద్ధిఁ
బూర్వనైరం బెల్లఁ బుణ్యచరిత !
యటుగాన వేఁడెద నవసరంబగు ధనం
బూర్ధ్వదైహికవిధు లాచరింపఁ

దపము సేయుంగ వనులకుఁ దరలువాఁడ
ననుచు ధర్మజు నర్థింప ననిపె విదురు;
నాతఁ డేకాంతమున ధర్మసూతిఁ గాంచి
యీవిధం బెల్లఁ జెప్పి సమీపింపఁ జేసె. 160

క. ఏకాంతమున యుధిష్ఠిరుఁ
డీ కందువ తన యనుజుల కెఱిఁగింపం, గో
పాకులమతియై మారుతి
చీకా కొసరించె నన్నఁ జెప్పుచు నిటులన్. 161

క. అన్నా ! దుర్యోధనసా
ధ్యోన్నతికై ధన మొసంగ నూఁకొన్నా వా ?
కన్నెత్తని వృద్ధుఁడు సుఖ
మున్నాఁ డిఁక నింతకన్న నొప్పమి యున్నే ? 162

క. నీ దుర్మంత్రంబుసనే
గాదే ద్రౌపదినిఁ గూడి కాననములలో

ఖేదం బందితి మందఱు
నేది పరాక్రమము విరటు కెఱిఁగితిమి తుదిఁ. —౨౨౨

సీ. మాగధుఁ జంపిన మగఁడ నే నయ్యును
సూపకారుఁడ నౌచు స్రుక్కఁ వలసె,
గాండీవకణతోభి కరముల జిష్ణుండు
కంకణమ్ములు దొడి గరిడి గఱపె,
లాక్షాగృహంబున నిక్షిప్తహా నగ్ని
నా పురోచను నేసి యురుగవలసె,
గీచకు లందఱుఁ బీచం బడంచితి
నతికష్టమున నెట్లో యర్ధరాత్రి,

నీ ప్రసాదంబుచేత నిన్నియును గల్గె,
జ్యేష్ఠుఁడవు గాన నీ ద్యూతసిద్ధ మైన
యెన్ని యిక్కట్టులేని మే మీగవలసెఁ
గాక యీయిన్నిపాటులు దాఁకునె మము ! —౨౨౩

క. గంధర్వజాతినిగడన
బంధితుఁ డగు కౌరవేంద్రు వదలించితి, విం
కం ధన మాతనిపరసుఖ
సంధానము కీయఁ జూతు, సరి, తగు నీకే ! —౨౨౪

క. నిన్నుఁబోటి మాళ్కుఁ డున్నే
కనులాఁగఁ బార్థకండ్గఁ గాటుక గని, ఖం
డన చేయుక ధృతరాష్ట్రుని,
ధన మీ నెంచెదవు; నేను దానికి నొస్సఁ. —౨౨౫

చ. పరుషముగా వచించి యిటు, వాయుసుతుం డిటు పాసిపోవ, ము
గ్గురుఁ బినతెమ్ములం గలిసి కోరినవిత్త మొసంగఁ జేకుకుఁ;
నిరవిగ భూరిదక్షిణలు విప్రుల కిచ్చి యొసర్చె శాస్త్ర వి
స్తరవిధి నౌర్ధ్వదైహికవిధానము పుత్రుల కెల్ల నాతఁడుఁ. —౨౨౬

క. ధృతరాష్ట్రుఁడు గాంధారీ
యుతుఁడై వడి వనము చేర నుద్యతుఁడుగఁ ద
న్నతులై విదురుఁడు సంజయుఁ
డతని ననుగమింపఁ, గుంతి యటులనె చేసెన్. -౨-౭౭

క. కుంతినిఁ బుత్రకు లందఱు
నెంతగ వి ద్దిన నిల్వ కేగిన గంగా
ప్రాంతోద్భవులకుఁ దోఁ జని
చింతఁ గరిపురికి వారు చేరిరి మరలన్. -౨-౭౮

క. ధృతరాష్ట్రాదులు నటు సని
శితియూపాశ్రమ మ చేరి జాహ్నవితీర
స్థితులై తప మొనరించిరి
కృతపర్ణకుటీరు లగుచు దృఢయోగమునన్. -౨-౭౯

ధృ త రా ష్ట్రా ది ల మ ర ణ ము

ఉ. వారు తపోస్థులై చరిగి వర్షము లా అయినన్, యుధిష్ఠిరుం
డారయ లేక మాతృవిరహోద్యతదుఃఖముఁ దమ్ము లందఱుం
గేరఁగ బిల్చి కన్నులను జిందెడి బాష్పకణంబు లొక్కచే
నీరుచు గద్గదస్వర వికీర్ణత నెట్టులో పల్కె నీగతిన్. -౨౩౦

ఉ. సోదరులార! స్వప్నమునఁ జూచితిఁ గుంతి వనంబులోనఁ జెం
పేది కృశాంగ యూట; నెరియించె మనం బటుగానఁ, జూడఁగాఁ
బోఁ దలఁ పయ్యెఁ దల్లి మఱి పూజ్యుల నా పెదతల్లిదండ్రులన్
శ్రీదుఁ సంజయున్ విదురుఁ, జెచ్చెర మీరును రాఁ దలంతురే!

శా. ఆపూటల్ విని తమ్ము లగ్రజవ చో వ్యాకృష్ట సంతాపులై
తామున్ మాతృవిలోకనోత్సవ సముత్సాహంబుతో నేగఁగాఁ,
బ్రేమన్ వచ్చెద మంచు ద్రౌపది సుభద్రాతస్వి వైరాటియున్,
నీయున్ నే మని పెక్కునాగరికులున్ వెంటం జనం గోరినన్.

ఉ. అందఱుఁ గూడి రాఁ దరలి యా శతయూపతపోవనస్థలిం
బొంది యుధిష్ఠిరుం డచటఁ బూజ్యులఁ గుంతినిఁ బెద్దతండ్రిఁ ద
క్కందఱఁ గాంచియున్, విదురు నక్కడఁ గానక యాంబికేయుఁ డా
నెం దరిగెఁ మహాత్ముఁడు, వచింపుఁ డటంచును బృచ్ఛ చేసినన్.

మ. ధృతరాష్ట్రుం డిటు పల్కఁ, నా విదురుఁ డెంతేనిఁ విరక్తాత్ముఁడై
గతసర్వాహుఁడు నిష్పరిగ్రహుఁడు నై క న్యాసి యేకాంతసం
స్థితుఁడై నిశ్చలనిష్ఠ నెల్లపుడు నా చిచ్ఛక్తి సనాతనిభా
విత జ్ఞానాకృతినిఁ సనాతనిని హృద్వోశ్మస్థితం గొల్చెడిఁ. ౩౭

ఉ. ఆమఱునాఁడు ధర్మజుఁడు నందును నిందు వియున్నదీతెఱ
భ్రామణ చేసి చేసి యొక రమ్య వివిక్త వనస్థలంబునఁ
క్షామశరీరు సంశ్రిత నికామ తపోవ్రతు క్షత్తఁజూచి, దా
నామము చెప్పి భక్తినిఁ బొనర్చి ప్రణామము, చెంత నిల్చినన్.

మ. అనఘుం డా విదురుండు ధర్మజునిఁ బ్రాఁ-లించి మాటాడఁ గే
యణుమాత్రంబుఁ జలింప కచ్చమగు స్థాణ్వాకారముం దాల్చి ద
త్క్షణమే యుజ్జ్వల మద్భుతంబు నగు తేజ మ్మొక్కఁ డాపుణ్యు నా
స్యనికామోద్గతమై యుధిష్ఠిరునియాస్యంబుం జొరం జెచ్చెరన్.

తే. విదురుఁ డిటు సన్న ధర్మజుం డెదను వగచి
దేహదాహంబు సేయ యట్టినించుచుండ
"వలదు పొమ్ము, విరక్తుండు, వలదు దహన"
మనెడి యశరీరి వాక్కులు వినఁబడియెను. ౩౮

తే. సోదరులు విని గంగావిశుద్ధవారి
స్నాతులై చెప్పి రిది సవిస్తరము గాఁగ
నంధరాజుకుఁ; బొండవు లట్టు లచట
నిలిచి రొకకొన్ని నాళ్ళు పౌరులను గూడి. ౩౯

క. అచ్చట ధర్మజుఁ జూడఁగ
వచ్చిరి నారదమహర్షి వ్యాసుఁడు నితరుల్

సచ్చరితులు మునిచంద్రులు
నిచ్చ నతనిఁ గూడి మాట లెసకం బెనఁగఁ. —౨౬

క. అప్పుడు పారాశర్యునిఁ
దప్పక వీక్షించి కుంతి తా ని ట్లనియెఁ
జిప్పిలుచుఁ గన్నుదోయినిఁ
గప్పంగా నీరు శోకగద్గద యగుచుఁ. —౨౭౦

క. స్వామీ! కష్టం బూడఁగ
నామన ముద్విగ్న మయ్యె, నాఁ డెన్నఁడొ యీ
భూమిం బడుతఱిఁ గాంచితి,
సామర్థ్యము కలదు, చూపి సవరింపఁగదే! —౨౭౧

క. ఈరీతి నడుగ నది, గాం
ధారియు యాచించె నిట్లు: తమ్ముల కోడఁ
బోరుని దుర్యోధనుఁ గనఁ
గోరెద; నే వారిఁ జూచుకొన లేదు ప్రభూ! —౨౭౨

క. మఱి చర్థించె సుభద్రయుఁ,
బరమతపోధన! కుమారుఁ బ్రాణప్రియునిఁ
వరవీరుని నభిమన్యునిఁ
గరుణింపవె కాంచఁ, గనుల కా వది తీఱఁ. —౨౭౩

తే. ఈ విధంబునఁ బలుపును సితఁ డితఁ డని
స్వర్గత కుమ్రపీర సంచయముఁ జూడఁ
బూన, వ్యాసుండు సంయుత్రపాణిఁ డగుచు
దేవిని సనాతనిఁ నిల్వె భావనీధి. —౨౭౪

క. ఆ పయి సంధ్యాసమయము
ప్రాపింప యుధిష్ఠిరాదివరివారితుఁ డై
ద్వైపాయనుండు గంగా
ద్వీపవతీ పుణ్య వారివీచుల మునిఁ గెఁ. —౨౭౫

తే. స్నాతుఁడై యట్లు వ్యాసుండు స్తవ మొనర్చెఁ
ప్రబుద్ధతి నా పురుషోత్తమ ప్రబ్రహ్మరూప
దేవదేవి మణిద్వీపదివ్యవాస
వీతగుణ యయ్యు సగుణను విశ్వజనని. ౨౪౬

ఉ. ఎప్పుడు లేఁడు నగ్ని, యముఁ డెప్పుడు లేఁ, డుడల విశ్వపుండు లేఁ
డెప్పుడు, లేఁడు పాశధరుఁ డెప్పుడు లేఁడో సురాధినాథుఁడో,
నెప్పుడు వేగ లేఁడో, హరుఁ డెప్పుడు లేఁడో, యు నేంద్రుఁ డెప్పు, డ
ల్లప్పుడు నుండు నిన్నుఁ బరమాత్మను దేవిని నేను గొల్చెదన్. ౨౪౭

ఉ. లేవు జలంబు వాయువును, లే వనిలం బల యంబరంబునున్,
లేవు గుణప్రపంచములు, లే వహ మేనియు నింద్రియంబు లే,
లేవు మనస్సు బుద్ధియును, లే వల చంద్రుఁడు సూర్యుఁ డెప్పుడో,
నీ వపు డుందువమ్మ, జననీ! నిను దానిని నేను గొల్చెదన్. ౨౪౮

తే. చేర్చి యీ జీవలోకమ్ము జిత్తమందు,
సగుణ మగు లింగకోశమ్ము దగ సమాధి
యందు, నాకల్పకాలమ్ము స్వాత్మతంత్ర
నై వెలుంగుదు వెఱుకకు నంద కీవు. ౨౪౯

శ. ఈ జనము మృతులఁ గన ను
ద్యోజించుచు నన్ను వేఁడు వేడుక దీర్చెన్
నే జాల మృతులఁ జూపఁగ,
నో జననీ! యోపు దీవె, నెమ్మిగఁ జూపఁగదే! ౨౫౦

తే. వ్యాసుఁ డిట్లు నుతింపఁ బ్రీతాత్మ యగుచు
నా మహామాయ భువనేశి శ్రీమహేశి
స్వర్గముననుండి పిలిపించి పార్థివులను
జూపె నెల్లర వారికిఁ బోద్య మొనఁగ. ౨౫౧

తే. కుంతి గాంధారియు సుభద్రకోడలు మఱి
పాండవులు నందుఁ గల యెల్ల బహులజనమం

స్వర్గగతులైన యాతీయజనులఁ దిరిగి
రా గనులఁ గాంచి తుష్టాంతరంగు లైరి. —౨౩౭

క. వ్యాసుం డంతట స్మృతిలో
న్యాసం బొసరించి యామహామాయా దే
వీ సామ్రాజ్యము, మరలఁగ
శాసించెను వారి నింద్రజాలముఁబోలన్. —౨౩౮

క. మును లందఱుఁ జేఁ బాండవు
లనుమతిఁ గొని యరిగి, రరిగి రాత్మేచ్ఛ మునుల్,
మనమున వ్యాసప్రతిభా
గణనమ్మున ధర్మరాజు కరిపురి కరిగెన్. —౨౩౯

క. అంతట మూఁడవనాఁడు వ
నాంతరమున డావదగుఁడై గాంధారీ
కాంతుఁడు తనసతిలోఁ డం
గుంతీయుతుఁ డగుచు మృత్యుగోచరుఁ డయ్యెన్. —౨౪౦

క. సంజయుఁ డొక్క ం డంతకు
ముం జనె ధృతరాష్ట్రు వీడి పుణ్యాశ్రమమా
త్రం జవి, నిది నారదువ
ల్లం జెవిఁ బడి, ధర్మజుఁడు కరము దుఃఖం బిన్. —౨౪౧

సీ. కొరవన్నయ మయి యాఱు ముప్పది యేండ్లు
సన, యాదవులు ప్రభాసంబునందు
విప్రళాపంబున వీగతమహాత్మ్యులై,
రామకృష్ణులు కన్నులం గనంగ
మదిరాసమాస్వాద మత్తులై యెల్లరు
మడిసి రన్యోన్యప్రమర్దనమున,
బలరాముఁడును దేహభారంబు విడలేను
హరి భగవానుఁడు నచ్యుతుండు

కృష్ణుఁడు భృగుశాపంబు పాలించునిచ్చ
వ్యాధభాణాభిహతిని జీవములు దొఱఁగె;
యాదవలయంబు కృష్ణనిర్యాణవార్త
వోడ విని వసుదేవుండు తొట్రుపడుచు, —౨౫౭

క. హత్తింపఁ జేసి దృఢముగఁ
జిత్తంబున భువనరాజ్ఞి శ్రీరూపపరా
యత్తతఁ బ్రాణములు పరా
యత్తంబులుగా శరీర మూతఁడు విడిచెన్. —౨౫౮

సీ. అతిదుఃఖితుం డయి యర్జునుండు ప్రభాస
తీర్థంబు చేరి తత్తీరమందు
వారివారికిఁ దగుతీరుగా సంస్కార
ములఁ దీర్చె నెల్లవారలకు శ్రేష్ఠ,
హరిదేహాముం గాంచి యష్టపత్నులతోడ
దహనంబు కాష్ఠసంతతులఁ జేసి,
రాముని రేవతీరామతో దహియించి,
యంత ద్వారకఁ జేరి యందుఁ గలుగు

నెల్ల జనముల నాబాల వృద్ధముగను
పురి నెడలఁజేసి వారితో నరిగెఁ దాను;
నంతలో వాసుదేవుమహాపురంబు,
కడలి పొంగినఁ గలసెఁ దద్గర్భమందు. —౨౫౯

క. ద్వారకఁ గల జనులం గొని
తేరంగాఁ గృష్ణప్రియులు దివ్యధనములతోఁ
గోరాభీరవిలుంఠిత
మైరి, రది వారింపఁ బార్థుఁ డసమర్థుఁడు గాఁగన్. —౨౬౦

సీ. నరుఁడు సంత నింద్రప్రస్థపురముఁ జేరి
చుండు నసిరుద్ధసుతు యాదవాధిపునిఁగ

వజ్రు నభిషిక్తుఁజేసి, తా వ్యాసుఁ గాంచి
కథన మొనరించెఁ దనదైన్యకథ యెల్ల. 10

క. వ్యాసుఁడు విని యతని సమా
శ్వాస మొనర్చె నిటుల మఱి, పార్థా! హరిపో
నేసమయమ్మునఁ బుట్టెద
వాసమయం బుగ్రతేజ మది పూను నినుఁ. 11

క. విని పార్థుఁడు గజపురికిం
జని వ్రీడావనతుఁ డగుచు జరిగిన యెల్లఁ
వినిపింప నన్న, కాతఁడు
విని హరినిర్యాణవార్త విహ్వలమతియై. 12

క. సానుజుఁడుగా మహాప్ర
స్థానోద్యోగంబుఁ బూఁడఁ జలిమలదిక్కై
పూని ప్రయాణము, రాజ్యం
బూనిచె నభిషేకవిధుల నుత్తరకొడుకుఁ. 13

తే. ముప్పదాఱేండ్ల నయసున నొప్పు వాఁడు
హస్తిపురికిఁ బరీక్షిత్తు నధిపుఁ జేసి
ముప్పదాఱేండ్లు సామ్రాజ్యమును నహించి
ధర్మజుఁడు పోయెఁ బ్రస్థానతత్పరమతి. 14

క. అనుజులతోఁ ద్రోవదితోఁ
జనెను యుధిష్ఠిరుఁడు తుహినశైలముపైపై
చని చని యట వా రార్వురు
తనువులు విడఁ జనిరి దివ్యతనువులతోడ. 15

పరీక్షిచ్ఛాపవృత్తాంతము

తే. అట్లు పరీక్షిత్తు రా జయి యఖిలపృథ్వీ
భరమధార్మికుఁడై చేసెఁ బాలనంబు,

నితఁడు రాజర్షి యసి మెచ్చ నెల్లప్రజయు;
నట్లు కడచనె నిటువది హాయనములు. -౨౬౭

మ. ఒకనాఁ డాతఁడు వేట నోయి విపులాత్యుగ్రాటవిం దూఱి పూ
నికతోఁ గ్రూరమృగంబులం బొడుచుచుఁ గ్రీడించుచుం బోవుచుఁ
మెక మొక్కండు శరాహతం బయినఁ గన్పింపంగ రాకున్న, దా
నికినై కానన మెల్లెడఁ వెదకి యెంతే శ్రాంతుఁ డయ్యెం దునిఁ.

ఉ. ఆతఁడు శ్రాంతుఁడై చనెడునత్తఱి వేసవివేళప్రొద్దు మీ
ర్మితపతాపము బఱపు చల్లనినెత్తికి నెక్కినం బిపా
సాతురుడుఁ క్షుధార్తుఁడును నైకనె నంతికభూమి ధ్యానస
స్థితమనస్కుఁ డొక్కముని నిశ్చలయోగసమాధినిమ్ననిఁ.

క. దాహార్తుఁడై భూమీ
నాథుఁడు మౌనిచంద్రుఁ బ్రార్థింపంగా
నాహా మ్మ మ్మనుఁ, యీ ముని
దేహం బెఱుఁగమిని వినఁడు తిరుగు పలుకఁడుఁ.

క. కడు బడలి యెండఁ బడి దగ
చుడతంగా క్షుధయుఁ గదుర సాత్మను మతి సం
దడి సేయుఁగఁ గలిపురుషుం,
డాడ లెఱుఁగని కోప మతని కుద్రేకిం చేఁ.

క. మృతసర్పం బొకఁ డా భూ
పతియు ధనుష్కోటి నెత్తి పడవేచు మెడఁ,
ధృతయోగుఁ డదియు నెఱుఁగక
యుతండ్రుఁడై యుండె, రాజు నరిగ నగుటకఁ.

క. వనమునఁ గ్రీడించెడు త
న్మునివరు గవిజాతుఁ డనఘు ప్రత్రుఁ డనఘుఁడుఁ
వినె మిత్రులవలన నెవఁడో
తన జనకునిమెడను భుజము దగిలిం దనుఁగాఁ.

తే. ఆ మహాశక్తిసంపన్నుఁ డాగ్రహమునఁ
గరమున జలంబు గొని, పితృకంఠమందుఁ
బాపశవ మిడ్డ పాపిష్ఠుఁ బాపజేడు
కూతు నేడవ నాఁ డని పౌరి శపించె. ౨౮౪

క. ముసిముసినవారుఁ డిట్లు తన కిట్ట శాపంబు
మాసిశిష్యులనఁ దా నెఱింగి,
స్నిగ్ధమంత్రివరులఁ బిలిచి పరీక్షిత్తు
పలికె నిట్లు శాపపటుత యెఱిఁగి. ౨౮౫

సీ. నాపాపనే ముని శాపరూపం బూని
యనివార్యమై వచ్చె నని తలంతు;
వేదవాదులు మృత్యు వీదంగ రా దందు
రైన, శాస్త్రము చెప్పు చున్నవిధిరు;
సుగు మంత్ర కోషధి మహిమం బపారంబు;
నేను వింటిని పురాఖ్యాన మొకటి,
గర్వదష్టను బ్రియు సంజీవితం జేసెఁ
దన యాయుర్ధంబు దాసి కిచ్చి

ముని చనుచు; నెప్డు భవితవ్యమునను బుధుఁడు
నిశ్చయముఁ బో నయత్నుఁడై నిలువరాదు;
దైవమతిథియై నిరుద్యముం డౌ వినక్క
జనుఁడు భిక్షార్థి చులి చయి చనును సుమ్మ! ౨౮౬

తే. ఎట్టులో యోగించి నోటలో నెవరో యిడిన
నన్న మెట్టు చేరు నుదర ముద్యమము లేక?
సుకియును గృహస్థున కనుద్యమంబు నింద్య;
మని విని, పరీక్షితుని మంత్రు లడిగి రిట్లు. ౨౮౭

రురూపాఖ్యానము

క. దేవా! యెవరా మునివరుఁ?
జేవిధమున నాయుర్ధ మిచ్చి ప్రియను సం
జీవింపఁజేసెఁ? విస్తర
మావిధ మెఱిఁగింపు మనిన నతఁ డిటు పలికెన్.

తే. భృగునకుఁ బులోమయందు జనించెఁ జ్యవనుఁ,
డతనికిం బ్రమతి సుకన్యయందుఁ బుట్టెఁ;
బ్రమతికిఁ బ్రతాపి యగు సాధ్వి భార్య యయ్యెఁ;
వారికి రురుండు పరమతపస్వి పుట్టెఁ.

తే. కలఁ డొకఁడు స్థూలకేశవిఖ్యాతమౌని;
యాతఁ డాశ్రమమునఁ దిరుగాడువాఁడు
కాంచె మేనక గంధర్వకాంతువలనఁ
గని వదలి పోయిన యనాథకన్య నొకట.

క. ముని దానిఁ గొని ప్రమద్వర
యను నామం బించి పెంప, నదియుఁ ద్రిలోకీ
జనముల నిదియె ప్రమద్వర
తను వనఁగా నొప్పి పెరిగెఁ దరుణోజ్జ్వలయై.

క. దానిం గని రురుఁ డంగజ
బాణార్దితుఁ డగుచు నింటిపజ్జ నిమనుఁ డై
దీనుండై యుండినఁ గని
దానికిఁ గారణము వేల్పు వండ్రి యుడిగినన్.

ఆ. రురుఁడు నిజముఁ దెలుపఁ ద్వరితగతిఁ బ్రమతి
స్థూలకేశుఁ జూచి సుముఖుఁ జేసి,
కొడుకుభార్య గాఁగఁ గూఁతుఁ బ్రమద్వర
నీయ వేఁడ, వాఁడు నీయకొనియె.

క. శుభలగ్నము నిశ్చితమై
యుభయులును వివాహపరిపకరోద్యతు లయినన్
సుభగ ప్రమద్వర త్రొక్కె నొ
క భుజగమును, నాడుచు; నది కఱచెన్ దాసిన్.

క. శ్లోలాకీలామాలా
కీలితమై యసుపు దొఱఁగి క్రిందం బడఁగాఁ,
గోలాహల ముదయించెను
వ్యాలోకాలోల మూని వారములోనన్.

క. స్థూలకేశనాముఁ దొట్టి మూనీంద్రుల
రోదనంబు వినుచు రురుఁడు వచ్చి
కాంచె నచటఁ బడిన కాంతఁ బ్రమద్వర
మేను దొఱఁగియు జిగి మెఱయుఁదాని.

క. రురుఁ డచొంటు వాసి యొంటిగ
విరహాతురుఁ డగుచు శోకవివ్వలమతియై
కరుణంబుగ రోదించెను
పరిపరివిధములను దానిబాస దడవుచున్.

ఉ. శ్లవహాతుండనైతిఁ బ్రమదావిరహార్తుఁడ నైన నాకు నీ
జీవిత మేల? నాదయితచేయి గ్రహింపను, లాజహోమదీ
క్షావిధి సర్వహింపను, విషంబు గ్రహింతునొ, నీటఁ జొత్తునో,
పావకుసందు దూఁకెదనొ, పాశము కంఠమునందుఁ గొంకునో!

ఉ. మరణోపాయవిమార్గమాత్రుఁడు నదీమార్గంబునం బోవుచున్
మతియుం జేసె విచార మిట్లు, మరణింపన్ లాభమా! దానిచేఁ
బులోకంబునఁ గూర్తునే ప్రియకు భవ్యం బింతయేనిఁ నాకుఁ ద
న్నిరహవ్యాధికృతాత్మఘాత కెటు ప్రాపించున్ ప్రియాసంగతుల్?

క. ఘనసీజనకుల ననఘుల
ఘనచింతావసథి ముంచి, కడుఁ బాపంబుం

గొనఁ నేల, యనుచు స్నానం
బొనరించి త్రికాచమించి యొయ్యన శుచియై.

చ. జలములు గొంచుఁ బల్కె నిటు సల్పితి: నేని యొకింత దైవతాం
వలివరివస్య, సద్గురుల భక్తి నుపాసనచేసి యుంటినేఁ
జ్వలనుఁడు హోమతుష్టుఁ డయి వర్తిలునేని; దపోజనంబులఁ
సలపితినేని, నాదయిత చయ్యన జీవము లూనుఁ గావుతన్.

ఉ. వేదము లెల్ల సాంగముగ వెల్గి యధీతము లయ్యెనేని, నిఁ
సాదితసంస్కృతిఁ హృదయసంస్థితయే నల వేదమాత, గ
మ్మోదితుఁ డయ్యెనేని రవి, పూర్వభనంబులఁ బుణ్య మింతఁ గం
పాదితమేని, నాప్రియ ప్రమద్వర జీవము లూనుఁగావుతన్.

క. రురుఁ డీవిధమునఁ బలుకుచుఁ
బరభక్తిఁ దైవతాళి భజియించి యెదఁ
గరధృత తజ్జలములు భువిఁ
బరివర్జన చేయ, నపుడ ప్రత్యక్షంబై.

ఉ. పలికె దేవదూత: బ్రహ్మిష్ఠ! సాహసం
బేలనయ్య! చావఁ బోలునయ్య!
కాలమైనఁ బ్రెళ్ళి గంధర్వకన్యక,
పరిణయమ్ము కమ్ము మహాకకన్నె.

ఉ. రురుఁడు పల్కె నిట్లు: వరియింపను మాకొక్క
వనితఁ, జత్త నదియు బ్రదుకకున్న;
సట్లు పలుకఁ రురుని హతవాక్కు లాలించి
దేవదూత పల్కెఁ దీపినుడుల.

క. ఒక్క యుపాయము సెప్పెద,
నక్కన్యకు నీదు నాయురర్ధం బిమ్మా,
యిక్కరణిఁ జేయ దానిని
రక్కము బ్రదికింపవచ్చు, నీ వప్పినచో

క. రురుఁ డది విని, యిపుడ ప్రమ
ద్వర కిచ్చితి నాయురర్ధభాగం, బదియే
మరలఁ సంజీవిత యై
కర మానందంబుఁ గూర్చుఁ గావుత మనియెన్.

సీ. ఆప్రమద్వరతండ్రి యయిన విశ్వావసు
నాముండు ప్రథితగంధర్వవిభుఁడు
తెలిసి వృత్తాంతంబు దేవదూతను గూడి
చనె ధర్మరాజుపార్శ్వంబు చేర
దేవదూత పలికె దేవ! విశ్వావసు
పుత్రి ప్రమద్వర భోగిదష్ట
యై మృతిఁ గని, రురుఁ డామె నుజ్జీవింప
నాయురర్ధం బీయ నియ్యకొనియె,

మఱియు నాతనిప్రతచర్యమహిమవలన
బ్రబుకఁగ ననుజ్ఞ యి మ్మని పలికి, ధర్ము
డనుమతింపంగఁ, జేకొని, యాతఁ డామె
రురున కిచ్చెఁ, బెండిలి యయ్యె నిరువురకును.

క. ఈవిధి నుపాయబలమున
జీవింపఁగఁ జేసెఁ ద్యక్తజీవను రురుఁడుం,
గావున మణిమంత్రౌషధ
సేవల నాత్మాభిరక్ష సేయఁగ వలయున్.

క. సచివులతో నిటు లని మఱి
రచియింపఁగఁ బంచి యొక్క ప్రాసాదంబున్
సుచిరంబు సభూమిక
నచిర మది ససచివుఁ డగుచు నధిరోహించెన్.

సీ. సేవకునితప్పు మన్నన సేయనలయు
నుపనతులె నని మానిని మరల మరల

వేడఁగా గౌరముఖునిఁ బంపించి మఱియు
నాత్మరక్షణవ్యగ్రుఁడై యాతఁ డుండె. 30ం

క. మణిమంత్రధరుల విప్రులఁ
దనమందిరమందు నునిచి తగుచోటుల ర
క్షణకై చుట్టును శూరుల
ఘనగజముల మంత్రిసుతునిఁ గావుగ నుంచెన్. 30ఁ

క. గాలియు నటు చొర నేరని
లీలఁ శాసించి యెల్లక్రియ లాసౌధా
ట్టాలికమునఁ జరుపుచు
నోలిఁ లెక్కించుచుండె నొక్కొక దినమే 303

తే. దాని విని కశ్యపుం డను ధరణిసురుఁడు
మంత్రవిదుఁడు ధనార్జనాయుంత్రితుఁ డయి
యా పరీక్షితు దర్శించి యతని వేఁడి
ధనముఁ గొనునిచ్చ నిలు వీడి తరలె నటకు. 30ం

క. నృపుశాపము విని తక్షకుఁ
డపుడ వెడలి వృద్ధవిప్రునాకారముతో
స్వపథంబున నటు సను క
శ్యపుఁ గని ప్రశ్నించె వానిచనుకర్జంబున్. 30ఁ

వ. కశ్యపుం డి ట్లనియె. 30ఁ

తే. నేను కశ్యపుండ నిర్విషీకరణైక
సిద్ధమంత్రవిదుఁడ, సిద్ధతేజుఁ
గురునృపాలుఁ దక్షకుం డంటి కఱచిన
స్వస్థుఁ జేసి యశము వసువుఁ గొందుఁ 302

చ. తక్షకుం డి ట్లనియె. 30ం

క. నేన కురురాజుఁ గఱవఁగఁ
బూనిని తక్షకుఁడ, నేను మట్టినవారిఁ

నీ నేర్పున బ్రదికింపం
గా నోపవు, పొమ్ము తిరిగి కశ్యపదేవా! 3౦౯

వ. నావుడుఁ గశ్యపుం డి ట్లనియె, 3౧౦

ఉ. విప్రశాపయుక్తుఁ బృథివీశుఁ దక్షకా!
నీవ కఱచునెడల నిక్ష్వమగ
సిద్ధమంత్రలీల జీవింపఁజేసెద,
నిందు సుంత లేదు సందియమ్ము. 3౧౧

క. అది నమ్మక తక్షకుఁ డతి
మదమున న్యగ్రోధ మొండు మూర్యద్దంష్ట్రా
విదళన మొనరిచి, కశ్యప!
బ్రదికింపుము దీని నంచు భస్మము చేసెన్. 3౧౨

ఉ. కశ్యపుండు నిదిగొ కను మంత్రబల మని
బూది యెల్ల నొక్క- ప్రోవు చేసి
మంత్రజలము చల్లి మఱ్ఱి నెప్పటియట్ల
బ్రదుకఁజేసె వాఁడు బ్రమసి నూడ. 3౧౩

క. భ్రాంతుండై తక్షకుఁ డని,
నెంతటి ధన మీవు రాజు నెడఁ గోరెదవో,
యంతటి ధన మిచ్చెదఁ జను
మింతట, నాపూర్ణి- దీసు నిదిగొ మహాత్మా! 3౧౪

వ. అది విని కశ్యపుండు మనమందు విచారము చేసె నిట్లు, లే
నిది గొని నన్ను నాకు యశ మేగతి నబ్బుఁ, బ్రజాప్రియుం బరీ
క్షిదవనిపాలు లెన్ను బ్రదికించిన పుణ్య మ టెట్లు వచ్చు, నా
కదియును గాక లోభమున వ్యాప్తములౌ నయశస్తమిస్రముల్

ఉ. ధనభారంబు యశోవిమిశ్ర మయి శ్రీధామంబుగా నొప్పు నా
ధనమే కీర్తివిహీన మూనెడ నసాధ్యంబైన భారం బగున్,

దనసర్వస్వము సల్పఁడా రఘుఁడు ముఁ దానంబు సత్కీర్తికాం
క్షను, నెన్నఁడిరి యేమి యీయఁగ హరిశ్చంద్రుండునుం గర్ణుఁడుఁ ?

తే. అట్లు చింతించి కశ్యపుం డెడఁద, సుంత
ధ్యాన మొనరించి, కాంచి గతాయువునిఁగ
ధరణినాథునిఁ, దక్షకదత్తమైన
వసువుఁ గొని యేగె నిచ్చ నివర్తితుఁ డయి. ౩౦౭

తే. కశ్యపు నివృత్తుఁ జేసి తక్షకుఁడు వేగ
హస్తినాపురిఁ జేరి యేడైనాఁడు
పురము వెలుపల నొక్క యుప్పరిగపై సు
రక్షితుం డని వినెను బరీక్షితు నృపు. ౩౦౮

క. తక్షకుఁ డట వీక్షించెఁ బ
రీక్షిత్క్షోణీంద్రు, మంత్రబుక్కుల మణిలక్
దక్షు లగు విప్రవర్యు ల
నుక్షణమును రక్ష సేయ నూలొక్కనువానిన్. ౩౦౯

క. అందుఁ గల విప్రశాపభ
యాందోళన జిహ్మగేశుఁ డాలోచించెన్
మందిర మిట్టిది యెట్లు చొ
రం దగు నీశాపదగ్ధు రాజుం గనవచ్చి ? ౩౧౦

క. తాపసపీడాకరుఁ డీ
పాపిష్ఠ నృపుండు మృత్యువంచనఁబొందన్
యీపగిది రక్షకయి సౌ
ధోపరి నున్నాఁ డెటకొంగియుం గాలగతిన్ ! ౩౧౧

క. ఎందుఁ జని యెందు డాఁగిన
నెందఱు రక్షింపఁ బూని యెది పొనరుపఁగా,
నందక మృత్యువుకోలల
కుం, దప్పఁగ దరమె యెట్టి కోవిదునకునేఁ ! ౩౧౨

క. దానస్నానాదికక
ల్యాణంబుల వ్యాధి తఱుఁగు, నాయువు హెచ్చుఁ,
వానివలన మృతి తోలఁగక
పూనిన సాధింపవచ్చుఁ బుణ్యగతులనేఁ ! 3-23

క. పాండవజ్యేష్ఠుఁడు వీఁ
డుండెడి నిటు పుణ్యకార్యయుక్తుఁడు గాకే,
దండనకల మృత్యువుఁ గా
నం డహహా మేడ యెక్కి నందితుఁ డగుచున్ ! 3-24

ప రీ క్ష ణ ము

క. ఇట్లు చింతించి తను గొల్చి యెదుట నున్న
యురగపతులఁ దాపసవేషధరులఁ జేసి
చుఱపు దర్శింప ఫలమూలహస్తులనుగ
నంపి, ఫలగతకీటమై యనుసరించె. 3-25

క. వారలు శీఘ్రయూనమున ద్వారముఁ జేరి నివారితాధ్వులై
ద్వారము గాచువారిఁ గని పల్కిరి తాపసవేషధారులుఁ,
భూనితరాజదర్శన కవారితులై చనుచుంద్రు తాపసుల్,
మీ రొనరించువారణ యమేచుము నశ్రుతపూర్వముం జుఁడీ !

క. ఆరోహింతుము సౌధము
సూరాజుకుఁ గానఁ లిచ్చి మాకొలఁదిగ నా
శీరుక్తుల యుక్తునిఁగాఁ
జేరింతుము, మాకుఁ బోవఁ దెరు విం డసనఁ. 3-27

క. వినయంబున రక్షకు లి
ట్లనిరి నిషేధించె నిప్పు డఖలజనులకుఁ
జనపతి యిందుం జూచ్చుట,
కనఁ దగు రేపాడి మీకు. కాంక్షింతురయేఁ. 3-28

ఆ. అట్లు వల్క- భోగు లనిరి, పోనిండులే,
తెచ్చినాము రాజు కిచ్చు కొఱకు
జలము పండ్లు మూలములును, నాశీస్సులఁ
గొండు వీని నిచ్చిరండు పతికి. 3-౮౯

క. వా రది నృపతికిఁ జెప్పినఁ
దేరంగ ఫలాదు లనుమతించి బహుమన
స్కా-రములం దెలుపుఁడు; రే
పే రం డని వేఁడుఁ డని న రేంద్రుఁడు పంచెఁ. ౩౯౦

తే. అది నివేదింప రక్షకు లవని దేవ
వేషభోగులు నట్లు కావించి చనిన;
వార లిచ్చిన ధన మూల ఫలము లపుడు
విభుసముంగల నుంచిరి వినతు లగుచు. ౩౯

క. ఫలములఁ గొని భూపాలుఁడు
పలికెను సచివులకుఁ మీరు భక్షింపుం డీ
ఫలముల నని, వారల కా
ఫలముల నన్నియును బంచి, స్వయముగ నందున్. ౩౯౨

క. ఫల మిది పరిపక్వము ద్విజ
కులదత్త మటంచు విచ్చి గొబ్బున నందుఁ
నలు పగు నయనంబులతో
నలఁతి పురువుఁ డామ్రతనువు నాలోకించెఁ. ౩౯౩

చ. అది గని విస్మితాత్మ సచివావళి కి ట్లనె నుత్తరాసుతుం.
డడె రవి యస్తమించెడి, విషాది విషాదము సస్తమించుఁ
స్నది, ముని శాప మానకఁ గణార్థము కా దన కొప్పుకొందుఁ. ౩౯౪
ర్విది, ననుఁ గాటువేయుత యుఁ జేచ్చనటంచు ధరించెఁ గుత్తుకన్.

ము. దిననాథుం డపరాద్రిఁ గ్రుంకుతఱి ధాత్రీపాలకుం డా క్రమిం
దనకంఠంబునఁ దాల్చి దక్షకుఁడు విస్తారోగ్రభావంబు పె

ల్చనఁ బెం పొంది భయానకప్రకృతిఁ గాలప్రఖ్యుఁడై తాల్చి భూ
పుని భోగంబులఁ జుట్టి, ముట్టి కఱచెఁ ఘూత్కారఘోరంబుగా.

క. స్నేహితు లేడ్చిరి, సచివులు
మోహితులై రెదల, వగలఁ బొగిలిరి వృద్ధుల్,
హాహాకారం బెల్లెడ
వ్యాప్తమ్మై పెంపు గాంచెఁ బరిజనములలో. 331

క. వేష్టితుఁడై తక్షకుచే
సష్టాశులపౌరుషుఁడుఁ బ్రణష్టచలనుఁ డ
స్పష్టధృతి పరీక్షిన్న ృపుఁ
డిష్టులకుఁ దుర్నిరీక్ష్యహీనత బ్రుంగెఁ. 332

క. ఘోరముఁ గాఁ యహీముఖని
స్సారిత గరళాగ్నిశిఖలు క్షణమాత్రములో
మారణదహనము సేయుఁగ
నే, రాజుం గూలె దగ్ధవృక్షోపముఁడై. 333

క. తక్షకు లందఱుఁ గనఁ జనఁ
దక్షకుఁ డపు డంతరిక్షధామముదారిఁ
గూఁ క్షాఁ క్షాఁ క్షాఁ జగ
ద్భక్షణకరణోత్థ సర్వభక్షనిరూఢై. 334

క. విగతజీవులు భూపు వీక్షించి జను లెల్ల
విలపించి రెంతయుఁ గలఁత సంతఁ
బ్రతుని బాలుని మునుకొని మంత్రులు
పరలోకసత్క్రియల్ జరుపఁ దొడఁగి
విషదగ్ధమై భస్మవిధి నున్న తత్తను
నగురుకాష్ఠముల జాహ్నవితటమున
దుర్మరణాగత దోష ప్రాయశ్చిత్త
విధిపూర్వముగ దాహవిధులు దీర్చి

యూర్ధ్వదైహికక్రియలు శాస్త్రానుగదిత
రీతిఁ జేసిరి, చేసి ఋర్వీసురులకు
బహువిధంబుల దానముల్ పాడియావు
లన్న వస్త్ర ధరా సువర్ణాదికములు. ౩౪౦

ఉ. అంతటఁ బౌరజానపదు లందఱు బిల్చి తదీయనాంఛ న
త్యంత మెఱింగి మంత్రు లళులావసిపాలనలక్షణాళి భా
స్వంతుఁ బరీక్షిదాత్మజుని బాలకునిఁ జనమేజయాఖ్యు నా
శాంతమహీశుఁ జేసిరి శుభాహమునం దిడి సింహపీఠిపై. ౩౪౧

క. ధాత్రేయీశిక్షితుఁడై
ధాత్రీశుఁడు రాజచిహ్నధరుఁడై విలస
ద్ధాత్రుండై సర్వాదర
పాత్రుండై దినదినప్రవర్ధితుఁ డయ్యెన్. ౩౪౨

తే. పదునొకండవయేఁడు సంప్రాప్త మైనఁ
గులపురోహితుఁ డతనికిఁ గులనియుక్త
విద్య నొసఁగిన, నతఁడు నా విద్యఁ గొనియె
నిజకులక్రమాగతమైన నీతి మెఱయ. ౩౪౩

క. నృపుఁడు ధనుర్వేదంబున
నిపుణతఁ బరిపూర్ణదీక్ష నిష్ఠితుఁ జేయన్
సుపరిష్కృతుఁడై నడచెను
నృపతియుఁ గుంభజునికడఁ గిరీటియుఁ బోలెన్. ౩౪౪

క. వేదంబున మఱియు ధనుర్
వేదంబున ధర్మశాస్త్రవిస్తర నృపనీ
త్యాదిక సమస్త విద్యల
నైదుష్యము కలిగి వెలిఁగె బారీక్షితుఁడుర్వీన్. ౩౪౫

క. బలవంతుఁడు శుభదర్శనుఁ
డలఘుపరాక్రముఁ డనింద్యుఁ డనయక్రముఁడున్

లలితుఁడు జితేంద్రియుఁడు నై
యిల ధర్మజురీతి ధర్మ మెడయక యేలెఁ. 3౮౬

తే. వానికల్యాణసుగుణసంపత్తి గాంచి
యతనికి సువర్ణవర్ణాక్షుఁ డనఁగ వెలయు
కాశికాపతి శుభగుణరాశియైన
కన్యక వపుష్టమ నొసంగెఁ గాంతగాఁగ. 3౮౭

ఉ. దానిని నల్లగల్వలవితం బగు గన్నులదానిఁ, దేంట్లచం
దాన నెసంగు దీర్ఘలలితంబు కచం బగుదానిఁ, గుండలం
దానకునుఁ నిధాన మగు తప్పగు చన్నులదాని, గంగతీ
రాన వెలుంగు సైకతవిరాజి నితంబముదాని నా సతిఁ. 3౮౮

ఏ. కూడి జనమేజయుండు వనంబుల నుపవనంబుల వివిధ విహార విలాస
కేళీవినోదంబులఁ దవిలి, కాశీరాజసుత యగు నంబికం గూడి విచ్చ
వీక్యుండును, సుభద్రం గూడి యర్జునుండునుంబోలె, నిరంతరతదా
యత్తంబగు చిత్తంబున నితరం బెఱుంగక యుండె. 3౮౯

జ న మే జ యు ం డు న ర్ప యా గ ం బొ న ర్చి ం చు ట

తే. అట్టియెడఁ దీక్షుఁ డుత్తంకుఁ డనెడు మౌని
తక్షకుని కీడుసేఁత సంతప్తుఁ డగుచుఁ
దదపచితికి సమర్థుని వెదకి తుదకు
సేంచి పారీక్షితునిఁ జేరె నిభపురంబు. 3౯౦

క. జనమేజయు నుత్తంకుఁడు
గని యి ట్లనిఁ: నకట! నీవు కార్యాకార్యం
బను వెఱుఁగ, వకర్తవ్యం
బొనరుతు, కర్తవ్యకలన నూనవు బుద్ధిఁ. 3౯౧

క. ఏ మనఁ గల ని న్నయ్యో గ
తామర్షుని విస్మృతారి నకృతోద్యమునిఁ

భూమీశు బాలచేష్టా
రాము నతంత్రజ్ఞు నేమి ప్రార్థింతుఁ బ్రభూ ! 3శి. 2

ఆ. బదులు పలికె నిట్లు పార్థుమున్మనుమండు
నెఱుఁగకున్న వైర మేమి నాకు
నేను ప్రతికృతంబు దేనికిఁ జేయు ని
ష్టే మొనర్ప పలయు నో మహాత్మ ! 3శి 3

క. వానికి ను త్తంకుం డనె
నో నృప ! నీతండ్రిఁ జంపె నొక జిహ్మగ దు
ర్మానుఁడు తక్షకుఁ, డడుగు మి
దే నీమంత్రులను దండ్రి యిచ్చినవిధమున్. 3శి 4

తే. రాజు విని యది మంత్రులఁ బ్రశ్న సేయు
వారు పల్కిరి ద్విజశాపవాక్కు-వలనఁ
బాము గఱచిన నీతండ్రి పడె నటంచు
నది వినుచు విస్మితుం డయి యడిగె రాజు. 3శి 5

ఆ. మహిసశాప మంద్రు చానికారణ మిందుఁ,
దక్షకుం డదేమి తప్పు చేసెఁ ?
దెలుపు మన్న, మౌని తెలిపెఁ, గశ్యపునకు
నను సొనంగి తిరిగి పంపిన కథ. 3శి 6

క. మఱియుం జెప్పం దొడఁగెను,
గురుఁ డనియెడు విప్రుఁ డొక్క-రుండు ప్రియుఁ గాఁగో
దర మది కఱచుట మడిసినఁ
దిరుగం బ్రదికించి పూనెఁ దీవ్రశపథమున్. 3శి 7

క. ఇది మొదలుగ నేఁ జంపెద
నెదకి నెదకి యెల్లఫణుల పృథ్వీస్థలి నం,
చది మొద లటులే సేయుచు
ముదుసలి డుండుభముఁ గాంచి మోదం బొందెన్. 3శి 8

వ. అది గని యీ డుండుభంబును, నో బాడబ్రశ్రేష్ఠా! నీ కెగ్గేమి యొనర్చితి? నన్నెందుల కూరక చిదుము నేఁడు బూనెదఁ? వుడుగు; మన. వాఁడు, నేను రురుండను; మీజాతి ద్విజిహ్వాం బొకండు నిరపరాధ యగు నాప్రియురాలిం గఱచి పొట్టం బెట్టుకొనియె; నది మొదలు తత్ప్రతీకారంబుగ నఖిలవ్యాళ మథనంబునఁ గృతప్రతిజ్ఞుఁడ నైతి; నన డుండుభ మిట్లనియె. 3౫౯

క. నే నట్లు కఱచుపామును
గానయ్య! సమూనగూపకలితుఁడ నింతే,
పూనకు చంపఁగ ననుఁ, ననుఁ
మానుషసుమనోజ్ఞవాణి మానుగ వించున్. 3౬౦

క. నీ వెవఁడవు డుండుభతను
వేవిధమునఁ గలిగెఁ బలుకుమీ నాచ్చుము వాఁ
డావిధ మంతయు రురునకుఁ
దా విస్తరముగను దెల్పెఁ దత్ఫణ మిటులన్. 3౬౧

క. మున్ను నే బ్రాహ్మణుండన్నై, మూర్ఖవిధిని,
సఖుఁడు ఖగమాభిధుఁ డగ్నిశాల నుండ,
వాని బెదరింపఁ దృణకృతఫణిని వేయఁ,
గనలి శపియించె, డుండుభతనువుఁ బూన. 3౬౨

క. శాపమోచన మర్థింప శాంతుఁ డగుచుఁ
బల్కె- సఖుఁ డిట్టు, లెప్పుడు ప్రమతిసుతుఁడు
రురుఁడు నినుఁ గాంచు, నప్పుడు మరలఁ బ్రకృతి
నందెద వటంచు; నా రురుం డవుదు వనఘ! 3౬౩

క. మఱియు. బల్కెఁ బరమధర్మంబు వినుము,
విప్రుల కహింస విహితమై వెలయు నెందు,
చుఁజ్జవిహితం బహింస, దయాసంబు
నెఱుక గల విప్రుఁ డెల్లెడఁ బఱుపవలయు. 3౬౪

క. పాపమెయిం బొసి చనెం
బాపఁడు రురుఁ డంత నడలెఁ బన్నగహింసక్;
గోపించి పారుఁ డహివధ
దీపించెను, నీవు మఱచి తెలియవు రాజా! 3౬౫

ఉ. కూడని చావు వచ్చినదికూడను జూడుము తండ్రికిం ద్రిథా
పాడుది పాపకాటు మృతి, పా డగు చా వది స్నానదానముల్
వీడిన, నంతరిక్షమున వేఁచిన చా వది, కూడ దన్నిటం
గీ డొనరించి దుర్గతి లగింపఁగఁ జేసెను దక్షకుం డిటుల్. 3౬౬

క. జనకుని సముద్ధరించెడు
మన సున్నెడ, నంబపేరి మఖమిషమున నీ
క్షణమునఁ నె సర్పసత్రం
బొనరింపఁగ దీక్ష పూను మో రాజన్యా! 3౬౭

క. ఆమాటలు జనమేజయ
భూమీశుఁడు వినినమాత్ర పొంగఁగఁ గనులన్
భూమముగ బాష్పధారలు
తా మాటాడంగ రాక తడఁబడుచు నన్నన్. 3౬౮

క. ఛీ! యేటికి నాజన్మము!
మాయ య్యెటు ఘోరసర్పమరణముఁ గొనఁగా,
నే యపచితి చేయనఁ నే,
డే యజ్ఞాగ్నిని ఫణుల దహింపఁ దివుకుదున్. 3౬౯

శా. తత్క్షణంబున మంత్రు లందఱను బిలిచి
తక్షకుఁడు యజ్ఞపశువు, నుత్తంకమహాని
హోతగాఁ, జేయు మఖమున కుచితవస్తు
వులను గూర్ప నియోగించి పలికె నిట్లు. 370

క. పిలిపింపుఁడు సద్ద్విజులను
గొలిపింపుడు నేల గంగకూలమునందున్,

నిలిపింపుఁడు శతశాలను,
మలిపింపుఁడు యజ్ఞవేది మహనీయముగాఁ. 32ం

శా. మత్రు లాలించి సర్వసంపన్నముగను
యజ్ఞసంభారములు కూర్చి, యతివిశాల
వేది యమరించి, పిలిపింప వేదవిదుల,
సర్పసత్రము చేయంగ సాగె రాజు. 32_ఎ

క. ఫణిహాదనము సాగెడు నెడ
వణఁకుచుఁ దక్షకుఁడు వోయి వాసవు సంర
క్షణ మడుగ, నతఁడు కరుణే
క్షణ నభయ మొసంగి నిలిపె స్వాసనమందుఁ. 323

శా. తక్షకుం డింద్రశరణుఁడై త్యక్తభీతి
నుండు టెఱిఁగి యుత్తంకుఁ డుగ్రోద్యమమునఁ
దక్షగుని సేంద్రుఁగా నిమంత్రణము సేసి
రమ్మనుచుఁ బల్కె బ్రాహ్మనిర్ఘాతవాణి. 32ం

క. ఆయెడఁ దక్షకుఁ డడలుచు
యూయూవరకులజుఁ దలఁప నాస్తీకు మరిఁ,
బోయి యతఁడు జనమేజయు
నాయాగము బుత్విజులను నభినుతి చేసెఁ. 32ఒ

క. పండితుఁ డగు నాయుర్భకు
మెండగు తేజస్సు చూచి మెచ్చి, నృపుఁడు, కో
ర్కొండు వరం బేదేనియు
నొం డనక మహాత్మ! దాని నొసఁగెద ననినఁ. 32ఓ

ఉ. యజ్ఞవిరమణంబ యాతండు కోరిన
సఖులమునులు నప్పు డదియ వేఁడ
సత్యబద్ధుఁ డగుచు జనమేజయనృపుండు
సర్పసత్రహోమ శాంతి చేసె. 322

వ్యాస జనమేజయ సంవాదము

క. జనమేజయుఁ డంతట జయ
మును వైశంపాయనుండు మునిచంద్రుఁడు చె
ప్పిన వినియును శాంతింపఁ
మనమున నొకనాఁడు వ్యాసపౌత్రుని కిట్లనెన్.

తే. దేవ! యేరీతి నాకు శాంతించు మనసు?
పార్థుమనుమండు నాతండ్రి పాపచావు
నంతరిక్షంబునం గాంచె నవశుఁ డగుచు
నెట్లు నాతండ్రి గాంచు నిర్వృతి? వచింపు.

తే. భూభుజుల కుత్తమము రణభూమిఁ దెగుట,
మధ్యమము విధిపూర్వకమరణ మింట,
దుర్మరణ మొంది చనెఁ దండ్రి దుర్గతిమెయి,
స్వర్గముం గూర్చు గల శాంత్యుపాయ మేది?

క. ఆసరణిఁ జనమేజయు
చేసిన ప్రశ్నంబు వించుఁ జెలఁగుముదముతో
నా సభ నాలోకించుచు
వ్యాసుం డిట్టు లానతిచ్చె ననుధేనుకుఁ.

క. వినవయ్యా జనమేజయ!
వినిపింతుఁ బురాణవరము వివిధకథాఢ్యో
భన మతిగుహ్యము నద్భుత
మును రమ్యము శివము శుభము పుణ్యము నరముక్.

క. భాగవతాఖ్యానం బది
యాగమ సర్వార్థ సార మది విన్నంతన్,
యోగించుఁ జతుర్వర్గము,
నే గోప్యము దీని శుకుని కిచ్చితి మొదలన్.

న. జనమేజయుం డి ట్లనియె. 3౮౪

ఉ. దేవి! యేమి చేసి తివిరి యాస్తీకుఁ డా
యాగమునకు విఘ్ను మాచరించెఁ?
నెవరు వానితండ్రి? యేటికి సమకట్టె
ఫణులఁ గానఁ? విశదపరుమచ్యు:. 3౮౫

న. వ్యాసుం డి ట్లనియె. 3౮౬

సీ. మును జరత్కారుఁ డన ముని శాంతుఁడు విరక్తుఁ
డయి గృహం బొల్లక యడుగ నొకటఁ
గనఁబడే చుతనికి వనమున నొక గర్త
మున వ్రేలు తత్పితృగణము పిలిచి
పలికె ని ట్లని! పుత్ర: సలుపు గార్హస్థ్యంబు.
దాన సంతృప్తి నెంతయును బొంది,
సిశ్చింతమై స్వర్గనిలయుల మగుదు మ
టన్న వారల కిట్టు లసియె వాఁడు,

నా కయాచితమై మఁటి నామపేరు
కలిగి, నా మేరలఁ బెల్చు కన్య ప్రాప్త
మయిన సతిగా గ్రహించు సత్యంబు నమ్మఁ
డంచుఁ దనయిచ్చ నేగెఁ దీర్థాభికాంక్ష. 3౮౭

సీ. అప్పుడే పన్నగుల నెల్ల నగ్నిఁ బడఁగఁ
గద్రువ శపించెఁ దల్లి; యాకథను వినుము:
కశ్యపుఁ డతిథ్న లిద్దరు కద్రువయును
వినతఁ జూచు నారు విహరించు వేళ నొకట. 3౮౮

క. విసమశిరథరథ్యంబును
గను మల్లఁ దే యంచుఁ జూపి కద్రువ యడిగెఁ,
బిసుఁ! డాహయవర్ణం
బును దెల్పం గలవె నీవు ముం దన నదియున్— 3౮౯

ఆ. అరసి చూడఁ దెలని దా యశ్వరాజంబు;
నేమి గాఁగ దాని నెంచె దీవు?
పలుకు మీవు నంతఁ బందెంబు సఱతనే
యనుడు వినత కప్పు డనయె సవతి. 3౯౦

క. ఓ వెట్టిదాన! చూడవె
యీవార్వము కృష్ణవర్ణమై యొప్పెడి, నిం
దీ వోడిన నాదాసివి
కావుట పందెంబు, నేను గావుట నీకున్. 3౯౧

క. మఱునాఁడు వారివాదం
బిరువుకుఁ గని నిశ్చయించు నిచ్చ నటిగి ర
ట్లరిగి పృదాకుప్రసు వది
యురుగుల నెల్లరను బిలిచి యొయ్యనఁ బలికెన్. 3౯౨

క. పందెము గలిగెం జని మీ
రందఱు రవిహయ తనూరుహంబుల మఱుగౌ
పొందిక ప్రవేలుఁడు నలు పగు
చందంబునఁ గానిపింప జయ మగు నాకున్. 3౯౩

క. కొందఱు కా దన వారల
నందఱ శపియించె నగ్నియందుఁ బడంగాఁ,
గొందఱు మాతృకృతాజ్ఞా
చ్ఛందంబున ప్రవేలి నలసిచాయుగ హయముల్. 3౯౪

ఆ. కానిపించునట్లుగాఁ జేసి, సవతులు
చూడఁ బోయినంత నోడె వినత;
దాసి యగుచు వినత దైన్యంబునం గొల్చె
సవతి, నట్లు పెద్ద సమయ మరిగె. 3౯౫

క. గరుడుఁడు సువర్ణపక్షుం
డురుజవసత్త్వాఢ్యుఁ డుగ్రుఁ డుదయార్క-సమ

స్ఫురణముఁ డుదిటుఁ డయి వినతకుఁ
గరములు జోడించి పలికెఁ గడు వినతుండై. 3౯-౬

క. తల్లీ ! యేటికి నిటు దుర
పిల్లెదు, నేఁ గలుగ దుఃఖభీతి యు దేలా ?
తల్లులలోకము దీర్పని
పిల్లలు వా రేల? వంత పేరొక్కను, తీర్తున్. 3౯-౭

ఆ. కనుల జాఱి బాష్పకణవార మది పల్కెఁ,
దండ్రి ! నేను సవతిదాసి నైతిఁ,
దన్ను మోయు మంచు న న్నాన్చి తన్నెడి
దాని మోయలేక దీన నైతి. 3౯-౮

క. గరుడుఁడు తల్లికి మాఱుగఁ
బరివహన మొసర్ప నాజ్ఞ బడసి కుటిలు లో
నురుగులఁ గద్రువ మోడఁగ
సరిగా మోయుచును జేర్చె సాగరతటముఁ. 3౯-౯

శే. దీక్షతో మాతృదాస్యవిమోక్షకాంక్షఁ
గద్రువకు మ్రొక్కి యుడిగెను గరుడుఁ డపుడు,
తల్లి ! నెల విమ్ము, మాతల్లి దాస్య మెట్లు
వీఁగు ? నన నది యమృతంబు వేఁడఁ దేర. ౪౦౧

ఉ. జననీదాస్యవిమోచనార్థము సుధాసంపాదనోద్యోగియై
వినతాపుత్రుఁడు విచ్చి పక్షములు తద్విధ్వంసము జేయఁగా
వినువీధిఁ బర మొండపూర్వముగ నావిర్భావ మందెఁ జయం
బని వాఁడుఁ, ద్రిదశుల్ నయంబని, భయం బంచుఁ భుజంగుల్ వినన్.

ఉ. పటుతరశీఘ్రయానమునఁ బొలిచె నతండును మింటఁ దేజ ము
త్కటముగ, రెండవుఁ రవి యితం డన నొప్పి, సువర్ణముఁ విశం
కటగతిఁ జేరి రక్షకులఁ గాళుల ముక్కున నొంచి, తత్సుధా
ఘటము గ్రహించి, లీలఁ దిరుగం బఱతెంచెను సిద్ధయత్నుఁడై.

తే. తెచ్చి దర్భలపై నుంచి దివ్యఘటము
కద్రువకు నప్పఁ జెప్పి విష్కర్షఁజేసి,
వినత దాస్యంబువలన నిన్నృత్త యగుట
జననిఁ గొని వైనతేయుండు చనె యథేచ్ఛ. ౪౦౩

క. అమృతప్రాశన చేసెడి
తమకంబున భోగు లెల్లఁ దానములకుఁ బో,
సుమనప్పతి పదిలంబుగ
నమరావతిఁ జేర్చెఁ గొంచు నమృతఘటంబున్. ౪౦౪

క. స్నానాంతర మటు లటఁ
గానక కుంభంబు పాదుగా నుంచిన ద
ర్భానీకము దమ నాల్క-ల
చే నాక ద్విజిహ్వ లైరి జిహ్వాలు వ్రీల. ౪౦౫

తే. మాతృశాప భయార్దిత మానసు లయి
వాసుకిప్రముఖు లగు సర్పప్రభువులు
బ్రహ్మకడ కేగి జననిశాపంబు తెలిపి
శరణు వేడిన నతఁడు సకరుణుఁ డగుచు. ౪౦౬

తే. వడి జరత్కారుఁ డనియెడి పరమమునికి
వానికి సనామ వాసుకిభగిని నిండు;
వారి కాస్తీకుఁ డనెడి కుమారుఁ డుదయ
మై మిముఁ రక్షసేయు సర్పాగ్నివలన. ౪౦౭

ఆ. అనుచుఁ జెప్ప వార లప్పుడ జరత్కారు
మునివనంబు చేరి ప్రణతు లగుచుఁ,
బాణిఁ బట్ట వేఁడ వాసుకి చెలియలి
నియ్యకొనియె నియమ మిట్లొనర్చి. ౪౦౮

ఉ. అప్రియంబు నాకు నాడరా దెప్పుడు
వెప్ప డాడె నపుడ యేఁ ద్యజింతు,

ననిన వార లొప్ప నామెను బరిణయ
మై నిజాశ్రమమున కరిగె నతఁడు. ౪౦౯

క. అశనానంతర మొకనాఁ
డు శయించి యతండు నిద్రడోలన చేయఁ,
'విశదానన! నను నిద్రా
వశు లేపకు' మంచుఁ గూర్మఁ బ్రారంభించెఁ. ౪౧౦

తే. ఆదమఱచుచు సుప్తుఁడైనంతలోనఁ
గర్మసాక్షి యుస్తాద్రిఁ గ్రుంకంగ నుండి,
సాంధ్యకృత్యంబులం దీర్చుసమయ మైన
ధర్మమున కోడి యాసతి తలఁచె నిట్లు. ౪౧౧

క. కోపనుఁడు విభుఁడు నిద్రఁ
లేపినఁ గోపించి చనును, లేపక యున్నఁ
లోపించును సంధ్యాకా
లాపృతధర్మంబు; ధర్మహానియె బలమా. ౪౧౨

క. నరులకు ధ్రువమ్ము మరణము,
నరకం బగు ధర్మహీననరులకుఁ; గానఁ,
వర మగు నధర్మమునఁ బతి
బొరయించుటకంటె నల్క ముంచుట యుంచుఁ. ౪౧౩

క. లేవయ్య సంధ్య వార్వఁగ
దేవా! యిదె సూర్యుఁ డపరదిక్కున జాతెఁ,
లేవయ్యా సుప్రత! సం
ధ్యావేళ యతిక్రమించు నవసర మయ్యెఁ. ౪౧౪

తే. అట్టు లాబాల బోధింప నతఁడు లేచి
కుపితుఁడై నిద్ర చెఱచిన కుమతి నిన్ను
విడుచుచున్నాఁడ నీయన్నకడకుఁ బొ మ్మ
టంచుఁ బల్కిన నది వేపితాంగి యగుచు. ౪౧౫

క. ఉలుకుచు, వాసుకి నను నెం
దులకై నీ కొసఁగె, దానితుద గానక యి
ట్టు లనుచు టుచితమె ప్రభు ! యనఁ
బలుకుచు నతఁ 'డస్తి' యంచు వదలెఁ దానిఁ. ౪౧౬

తే. అదియు నంతట వాసుకిసదనమునకుఁ
జని నివేదింప జరిగిన సర్వకథయు
సత్యవా క్కని యెఱిఁగి విశ్వస్తుఁ డగుచుఁ
జెల్లెలిని వాసుకియు రక్ష సేయుచుండె. ౪౧౭

తే. ఆమెకు జనింప బాలకుఁ, 'డస్తి' యనుచుఁ
జనుటచేఁ దండ్రి, 'యాస్తీకుఁ' డన నెసంగె;
నాతఁడే మాతృపక్షరక్షార్థి యగుచు
నిన్ను వేఁడి నీసత్రంబు నిలుపఁ బంచె. ౪౧౮

తే. ఆ మహాత్ముని యాయావరాత్మజాతుఁ
బూజ జేసి యెంతయు నైతి పుణ్యమతివి,
భారతము వింటి, విచ్చితి బహుధనమ్ము,
లర్చ జేసితి మునుల, నీ కౌను స్వస్తి. ౪౧౯

క. ఐనను వినుఁ జనమేజయ!
యీ నీ వొనరించి నట్టి యిన్ని సుకృతులఁ,
గానఁడ మీపిత స్వర్గతి,
నూనద మీకులము పుణ్య ముపమహిమమునఁ. ౪౨౦

ఉ. ఓ జనమేజయా! యిపుడ యొక్క మహోయతనంబు శ్రద్ధతో
యోజితమైన భక్తి మెయి నూన్పఁగఁ బంచుము, దేవి కయ్యెడం
బూజ లొనర్పు, భాగవతపుణ్యపురాణము విన్ము, చేయుమా
భ్రాజితలీల శ్రీపదపురస్సర యాగము దక్షిణార్చలఁ. ౪౨౧

క. పరదేవ్యంబా శుభమఖ
నిరతునకుం గులము పెరుగు, నివ్వొఱ తఱుఁగుఁ,

దిర మగు రాజ్యము సిరియును;
కర మరుదగు కొఱ్ఱ లెల్లఁ గరగతము లగుఁ. ౪౨-౨

క. ఏవారలచిత్తంబుల
దేవీరూపంబు నిలిచి దీప్యత్పదసు
శ్రీ విన్యాసము చేయునొ,
యీవారలె ధన్యతములు నక్షరమహిముల్. ౪౨-౩

క. ఎవ్వరు మాయాశక్తిని
నివ్వటిలఁ హృదుపగతుల నిలిపి కొలువరో,
యివ్వారలె కన నయ్యెద
రివ్వసుమతి దుఃఖగతుల నెల్లవిధములఁ. ౪౨-౪

శా. సంసారార్ణవతారకం బయి సుధాసారప్రసార స్ఫుర
చ్ఛంసానంత రసాలవాల మయి విస్తార ప్రజా పాప వి
ధ్వంసంబై కడుఁ బావనంబు నయి వేఁడంబై పురాణావళిఁ
హంసంబై పొలు పొందు భాగవతముఁ సద్భక్తి నాలింపుమా.

క. నే నెఱుఁగను జ్ఞాతవ్యము,
నీనిని మించెడి పురాణ తిలకము నెందుఁ.
నే నెఱుఁగ శిరోధార్యము
శ్రీనామక మాతృ పాదరేణువు కంటెఁ. ౪౨-౬

క. ఏదీ పిసి బ్రహర్షులు
శ్రీదం బని కొల్తు రెదల సేవ్యం బదియే
శ్రీపతియుతున కెటేఁగించెనొ
శ్రీ దేవీ భాగవతము చెప్పెద వినుమా. ౪౨-౭

క. ఇది యెవ రనుదినమును విని
యెదరో, వారలకుఁ గల్గు నెల్ల ఫలంబుల్;
ఇది విన్న శాంతి నీ కెద
నొదవును, మీతండ్రి పడయు నుత్తమపదముఁ. ౪౨-౮

విద్యున్మాలా— శ్రీదేవీ ధీ చిత్తశ్లోకా !
పాదధ్యాతృ ప్రాప్తశ్రీకా !
వేదాంతోద్య ద్విద్యున్మాలా !
ప్రాదుర్భూత భ్రాంత్యున్మాలా ! ౪-౭౯

గద్యము— ఇది జగద్గురు శ్రీ కల్యాణానందభారతీ స్వామి కరకమల ప్రసాదాసాదిత శ్రీ కవిసమ్రాట్ పట్టాభిషేకశ్రీక, హారితసగోత్ర పవిత్ర, ఆపస్తంబసూత్ర, శ్రీమహాలక్ష్మ్యంబా హానుమచ్ఛాస్త్రి పుత్ర, వేంకట లక్ష్మీ నరసింహశాస్త్రి విజ్ఞానయోగ దర్పణ ప్రతి బింబిత శ్రీదేవీభాగవతంబునందు ద్వితీయస్కంధము. ౪౩౦

శ్రీః

శ్రీ దేవీ భాగవతము

తృతీయ స్కంధము

శ్రీదేవీ పూజా సం

పాదిత విజ్ఞాన సాధ్య వాగ్దేవీ ప్రో

క్తాదిశ్రుతి గోప్య వివర

ణోదిత కల్యాణ సార్థ కోత్తమనామా ! ౧

౨. అనధరింపుము, జనమేజయమహీజాని, కృష్ణద్వైపాయనమునిం గని
యి ట్లనియె. ౨

శ్రీ దేవీ స్వరూపాది ప్రశ్నము

క. స్వామీ! యంబామఖ మది
యేమూర్గము చేయు, దాని దేరూపంబౌ,
శ్రీమాత యెట్టి, దెటు లెట
నేమిటి కుదయించే దెల్పు మిది సర్వజ్ఞా ! 3

క. తేలుపుము బ్రహ్మండం బెటు
కలిగెఁ, విధి హరియు హరుఁడు కారణు లనుచుఁ
బలికెదరు సృష్టికి స్థితికి
విలయమునకు నది నిజంబొ, వే ఱొక తెఱఁగో ! ౪

క. వారలు స్వతంత్రు లగుదురొ
కారో, వివరింపుమయ్య ! కాలవశగులై
వార లడఁగుదురొ, శోకా
పూరితులో, చిత్స్వరూప పూర్ణులొ తలఁపన్ ? ౫

క. అధిభూతం బధ్యాత్మం
బధిదైవం బనఁగఁ ద్రివిధ మగు దుఃఖములఁ
వ్యధ నొందెదరో, యిఁక ని
ర్వ్యధులును నానంద సచ్చిదాత్ములొ వాకల్ ?

క. కలుగునె హర్షము శోకం,
బలసత నిద్రయును వారి నలఁచునె, దేహం
బులు సప్తధాతునిర్మిత
ములొ, కావో, వారివేసి, బోధింపఁగదే !

ఆ. ఏమిద్రవ్యములను నేమిగుణంబుల
నెట్టి యింద్రియములఁ బుట్టినాఁకు ?
భోగ మెట్టి, దెది విభూతి, యాయు వ దెంత,
పాపపదము నేది ? పలుకు దేవ !

వ. వ్యాసుం డి ట్లనియె.

తే. నీవు చేసిన ప్రశ్నముల్ నిస్తులమ్ము,
లిట్టులే పూర్వ మొకతఱి నేనుఁగూడ
విధి హరాదుల యుత్పత్తి వేఁడి యెఱుఁగ
నారదమునీంద్రు సర్వజ్ఞు జేరఁ బోతి.

ఉ. విమలంబౌ సురవాహినీతటిని నా విప్రోత్తముఁ వేదవి
త్తము నేకాంతమనోజ్ఞసైకతమునఁ దన్మించి పాదప్రణా
మము సాష్టాంగముగా నొనర్చి నిలువం బార్శ్వంబునం బ్రీతి నఁ
సముపాసీను నొనర్చి క్షేమ మడుగఁ, బ్రశ్నంబు గానించితిఁ.

తే. స్వామీ! సంశయ మయ్యెఁ దెల్వఁగదె యీబ్రహ్మాండ ముత్పన్న
ప్రళ! మూలం బెది? యేకకర్తృక మొ, లేదా యెందఱే జేసిరో,
యేమూలంబును గాదొ, నిత్య మగునో, యేమాత్రముం గాదొ,
యేమార్గంబున గార్యసంభవము నయ్యెఁ హేతుశూన్యంబుగా?

ఉ. కారణకారణుండు భవకాలవివర్జితుఁ డాశ్రితాళిసం
తారకుఁ డాత్మ సుశేషుఁడు సదాశివుఁ డే యని కొంద ఱండ్రు, వి
స్తారమహత్త్వ ముచ్యుతుఁడ సర్వవిభుం డని కొందఱుఁ, జగ
త్కారణుఁ డాత్మసంభవుఁడు గాఁగఁ జతుర్ముఖుఁ గొంద ఱండ్రుగా.

శా. సాయుంప్రాతము వేదవాదులు సదా సర్వాత్మగా నీశుఁగా
ధ్యేయుంగా స్తవనీయుఁగా సవితృబుద్ధిఁ గొల్పి కీర్తింతు, ర
య్యే యజ్ఞేశుని యజ్ఞభోక్తను సురాధీశుం ద్రిలోకాధిప
త్యాయత్తక్రతువున్ శతక్రతువు నిత్యం బింద్రునిం గొ ల్తిదన్.

ఉ. కొందఱు కొల్తు రా వరుణుఁ, గొందఱు సోమునిఁ, గొంద ఱగ్నినిం.
గొందఱు వాయుదేవు, మఱికొందఱు ధర్మ్యు, గుబేరుఁ గొందఱున్,
గొందరు సర్వకార్యములుఁ గూర్చు గణేశుని నేకదంతు న
స్పందు గజాస్యు సంస్మరణభవ్యవశంవదు నెంతు రీశుఁగాన్. ౧౫

ఏ. ప్రకృతినిఁ బురుషానుసర్గి మహాశక్తి
నాదిమాయ భవాని నఖలదాత్రి
నాద్యంతరహిత బ్రహ్మైక్యకతా సంపన్న
సృష్టి సంస్థితి లయ హేతుభూత
సర్వదైవతభూత జనని సర్వేశ్వరి
సర్వజంతువ్యాప్త సర్వపూర్ణ
భవతరుసంభూత ఫలరూప విద్యైక
వేదమూత రుజాపనోదనఘన

మోక్షదాత్రి నిర్గుణయై ముముక్షువులకు,
సగుణయై కామదాత్రి సంసారులకును,
గుణజనిత్రియై గుణాతీత, గురుజనములు
కొంద ఱీ పరాపరరూపఁ గొల్చుచుండ్రు. ౧౬

క. ఎవనినె వైష్ణవి శాంకరి
దానినె వారాహి బ్రాహ్మి దానినె యైంద్రి

దానినె వారుణి లక్ష్మ్మని
దానినె శ్రీ నారసింహీ దలఁతురు మదిలో. ౧౭

తే. రూప గుణ లేప రహితంబు వ్యాపకంబు
బ్రహ్మము నిరంజనం బని పలుకుచుందు,
రదియ కొందఱు మునులు, వేదాంతములను
వినఁబడు నదె తేజోమయుం బనియుఁ గూడ. ౧౮

క. వేయి శిరంబులఁ గనులను
వేయి కరంబులను జెవుల వేయి పదములఁ
వేయి ముఖంబులఁ బూర్ణం
డై యంతటనుండు పురుషుఁ డందు రపరులుఁ. ౧౯

తే. విష్ణు పదమె యాకాశమై వెలయుఁగాన
నది విరాజంబు విరజంబు నతిపరంబు
శాంత మందుకు కొందఱు, కొంతమంది
పరుఁడు పురుషోత్తముం డని పలుకుచుంద్రు. ౨౦

తే. ప్రభు వొకఁడు గాఁడు పలువురు ప్రభువు లంచు
జగ మనీశంబును స్వభావజన్య మంద్రు
పలువిధంబుల నొరులు; కాపిలులు ప్రకృతి
జడము, బ్రహ్మాండ మెల్లఁ దజ్జన్య మండ్రు. ౨౧

క. ఈవిధముగ సందియములు
వేవిధముల మనము వేఁచు, విస్పష్టంబుం
గావింపవె, ధర్మం బది
యేవిధమో, మఱి యధర్మ మేవిధ మగునో! ౨౨

తే. సురలు ధర్మాత్ములుఁ సత్వశుద్ధు లయ్యుఁ
బాపు లగు రాక్షసులబాధ పడఁగ నేల?
పాండవులు ధార్మికులు సత్యపథులు నయ్యు
బహువిధంబుల దుఃఖముల్ పడి రదేల? ౨౩

ఉ. ఓ సకలార్థవేత్త, విమలోన్నతచిత్త! మదీయచిత్త మా
యాసము నొంది డోలనరయార్భటి నస్థిర మయ్యె ధర్మసం
త్రాసము వీగ సంసరణదారుణవార్ధి మునింగి తేలు నట్
జేసినకూర్మి నీవు దరిఁ జేర్పవె పోతుమ నై యజాత్మజా! 202

శ్రీదేవీభాగవతావతరణము

క. ఈవిధమున నారదు న
న్నీ విపు డడిగిన విధంబ యే నడిగితి నా
దేవర్షి ప్రీతిఁ గరుణా
పావన దృక్కు-లను జూచి పలెక్కు-ను నాతో. 203

శా. వత్స! యీసంశయమ్ములే బాధ పెట్టె
ము న్నొకానొక శుభవేళ నన్నుఁ గూడ,
నంత మాతండ్రికడ కేగి యీమహాత్ము
బ్రహ్మ నడిగితి నీమహాప్రశ్నములనె. 204

క. పలుకవె యీబ్రహ్మాండము
కలిగిన దెటు, తండ్రి! చానికర్తవు నీవో,
యల హరియొ, హరుఁడొ, పూజ్యుఁడు,
పలుకుమ, యుత్కృష్టతముఁడు ప్రభుఁ డెవ్వాఁడో? 205

ఉ. అన్యోపమమై దుఃఖ
స్వన మగు సంసారమందు భ్రాంతం బగుచున్
క్షణమును నొక చో నిలువని
మనమునఁ గల సందియమ్ము మాన్పవె దేవా! 206

శా. ఎన్ని తీర్థములందుఁ గ్రుం కిడిన, నెన్ని
సాధనమ్ముల దైవతశతముఁ గొలువ,
నెఱుఁగకయె యున్నఁ బరతత్త్వ, మెట్లు కలుగు
స్థైర్యమును చిత్తశాంతియు జనుల కెందు? 207

ఉ. ఎవ్వని సంస్మరింతు యజియించెద నెవ్వని దేవదేవుఁగా
నెవ్వని నొందఁ గోరి భజియించి నుతించి సమర్చ చేతు, నిం
దెవ్వఁ డధీశ్వరేశుఁడో, వచింపు మెఱుంగ వలంతు, స్వామి! నే
నెవ్విధి సంశయావళుల నీఁగి సుఖంతు? నుపాయ మేమిగున్? 30

క. వ్యాసా! లోకపితామహు
నీసందేహములు దీర్ప నే వేఁడిన సం
తోసమున సురజ్యేష్ఠుఁ
డీ సంక్షేపోజ్జ్వలోక్తు లిట్లని పలికెన్. 31

క. ఏ మందు నిపుణ పుత్త్రిక!
నీ మొనసిన సందియములు నిక్కము తీర్పన్
లేమయ్య, నేనె కాదల
దా మోదరుఁడైనఁ గామదమనుం డయిసన్. 32

క. కాసంత యెఱుఁగఁ జాలర
యీసంసారమున రాసు లెంత హేలిసిసన్
దా సర్వ మెఱుఁగు రాగ ని
రాసుఁడు నిర్మత్సరుండు ప్రగతేహుండున్. 33

ఉ. స్థావరజంగమం బయిన సర్వము సృష్టము నొంది పూర్వ మే
కావధికార్ణవం బయిన చుత్తఱి, నుద్భవ మొంది పంచభూ
తావళి మాత్రమే యెసఁగ, నప్పుడు నే నుదయంబు నొందితిన్,
గేవల మొక్క పద్మకమనీయ హిరణ్మయ గర్భమందునన్. 34

ఉ. కన్నులు రెండు విచ్చి యెటు గాంచిన సూర్యుఁడు కానరాఁడు, సో
మన్నయుఁ గానరాఁ డొకక్షమాధర మేసియు వృక్ష మేసియుం
గన్నులఁ గానరా, నపుడు కంజముకర్ణిక సుస్థిరాసనా
భ్యున్నతి నుండి శాంతముగఁ బూనితి సత్త్వవిచార మూగతిన్. 35

ఉ. ఈ మహనీయనీరనిధి నెందుల నే నిటు పుట్టినాఁడ? న
న్నీసినభర్త యెవ్వఁ డగునో సృజియించిన కర్త యెవ్వఁడో

కోఁ, మఱియుఁ జగంబు లయము మొందెడువేళ హరించు హర్త వాఁ
డేమిటివాఁడొ, నేఁ దెలియు టెట్లు? తలంపఁగఁ జోద్య మయ్యెడిఁ.

ఉ. నీరము కానిపించెడిని, నీ రిది యెట్టులు సిల్చు భూమియా
ధారము లేక, కస్పడద ధారుణి యెందును, నన్ను నిట్లు సం
ధారణచేయు పంకజము తళ్యముగా జనియించుఁ బంకమం,
దారసి చూడ్ప, మూల మట నైన ధరిత్రి కసంగ రాదొకో! 32

వ. అని చింతించి నిజాధివాస మగు పద్మాస్థానముఁ డిగ్గి చ
ఱ్యున నీరంబులలో గమించి వసుమత్యన్వేషణాయత్తబు
ద్ధి వే యేండ్లు పరిభ్రమించియు నొకే దీక్షం దదాలోచనం
బును గావించియు నేర నైతిఁ గనఁ దన్మూలంబు నేమాత్రమున్.

క. ఆయెడఁ 'దపమ్ము నొనరుపు
మా' యను నశరీరవాణి యాకసమునఁ గ
ర్ణాయత్తమైనం జేసితి
వే యేఁ ద్వా యుజ్జపింతి విడువక తపమున్. 31

క. అంతట సృజింపు మనిమొడి
విం తగు శ్రుతి పుట్టి చెవుల వినినైనను నే
నెంతయు విమూఢమతి నై
చింతించితి, నెవరి సృష్టి సేయుదు నంచున్. 30

క. ఏమియుఁ జేయం దోఁపక
నామన మురియూఁదుచుండ నాపయికి బలో
ద్గ్రామములు దారుణరాక్షసు
లా మధుకైటభులు దుమికి యార్చిరి పెలుచన్. 29

క. తమలో నన్నబ్జిని యు
న్నము సేయుఁగఁ దలఁపెమి తలఁపెమి తద్ద యడుగ సం
భ్రమమున నాళం బాలం
బముగా నఖినీట డిగ్గఁ బాతితి నేనున్. 28

ఉ. అచ్చటఁ గాననయ్యెఁ బరమాద్భుతవిగ్రహుఁ డొక్క పూరుషుం
డచ్చపు నీలమేఘమటు శ్యామశరీరమువాఁడు, నెమ్మొయిం
బచ్చని పట్టుదువ్వలువవాఁడు, మెడన్ వనమాలవాఁడు, కన్
విచ్చక శేషశయ్య శయ నించిన వాల్గుబుజాలవాఁడు నై. 63

మ. ఒకచే శంఖము నీరవంబుఁ గొన, నింకొక్కంటఁ జక్రంబు వా
డక నిష్పందముగాఁగ, నొండొకటఁ బ్రవేల్ప్ర వీలి కౌమోదకం,
బొకచేఁ బద్మము మోప్పఁ, దన్నెఱుఁగకే యుండెఁ జగన్నాథుఁ డ
య్యకుఁ డా కేశవుఁ డచ్యుతుండు హరి నిద్రాయత్తచిత్తంబుతోన్. 64

ఉ. శేషునిభోగశయ్యఁ బ్రవిశీకృతుఁడై యటు యోగనిద్రకున్
శ్లేషము స్పందముం దెలిసె నేరమిఁ గన్గొని నేనుపాయ మ
న్వేషణ మొనర్చి దేవి హరినిద్రనె బుద్ధి స్మరించి పొం ది సం
తోషము రాత్రిసూక్తతతిఁ బొగడించితి దాని నెంతయున్. 65

ఉ. అంతఁ బ్రసన్నచిత్తయు యచ్యుతుఁ గ్రమ్మిన యోగనిద్ర వి
ధ్వాంతత నొంది విష్ణుతనుసంగతి దివ్యవిభూషణావళీ
కాంతులు దిగ్దిగంతములఁ గ్రమ్మ నచింత్య మతర్క్య మద్భుతా
త్యంతమనోజ్ఞరూపమును దాలిచి నిల్చె సభోంగణంబునన్. 66

క. అది విడువ మహావిష్ణువు
కదలి తెలిసి చూచి మధువుఁ గైటభదైత్యుం
గదనము చేసెను వారల
వదలక హరి యైదువేల వత్సరము లొగిన్. 67

ఉ. వారివంక దేవి పరగింప దృక్కులు
రాగముగ్గులైన రాక్షసులను
నురుతరం బొనర్చి యుత్సంగ దేశంబు
హరి వధించె వారి నందు నునిచి. 68

శా. అంతలో రుద్రుఁ డచ్చటి కరుగుదెంచె;
మువ్వురము నేము కని స్వస్థబుద్ధుల మయి

దేవిదివ్యమనోజ్ఞ దేదీప్యమాన
రూపము నుతించితిమి, భక్తి రూప్పు లొంద. ౪౯

క. పరశక్తి కృపాదృక్కులు
పరగించుచు ముగురవంక బాపనతనులన్
బొరయించుచుం గృతార్థత
బెరయుంగా నిట్లు పలికె బ్రియవచనమ్ములన్. ౫౦

గ. విధి హరి రుద్రులార! రిపుప్రకులు నీల్గిరి మీర లింక ని
ర్వ్యధు లయి సృష్టి పాలనము నత్యుచుముం బొనరింపుడీ యథా
విధిఁ దగు మందిరంబులను బేర్చి వసించి సుఖంబుగాఁ జతు
ర్విధ మగు జంతుజాలముల సృష్టి యొనర్పుఁడు మీవిభూతులన్.

క. విదితస్వరమై పేశల
గతిఁ బొంది, చెవుల వినఁగఁ గడు మధురంబై
యెదలకు సుఖదము జనని
మృదువాక్సుధ చెవులఁ గ్రోలి మే మంటి మిటుల్. ౫౨

క. అమ్మా! యందు కశక్తుల
మమ్మా! మహి లేదు, వితత మంతట జల, మె
ట్లమ్మా! సృష్టి? గుణము లే
వమ్మా! తన్మాత్ర లింద్రియమ్ములు నేవే? ౫౩

ఉ. ఆపలు కాలకించి శివ యుల్లస నవ్విన దానికాంతులే
రూపము నొంది కన్నడిన రూపయి చుంబరవీధి రత్నసం
చాపిత మచ్ఛహా క్తికపుదామము లొప్ప సువర్ణకింకిణీ
దీపిత ఘల్ఘలారవము దివ్యవిమానము కానిపించె వే. ౫౪

బ్రహ్మదులు భువనేశ్వరిని నందర్శించుట

ఉ. చాసినిఁ జూపి యెక్కుఁడని తల్లి వచింపఁగ మేము తత్పరా
ధీనత నోంకృతిఁ గలిపి ధీవిజితేంద్రియవృత్తు లొంది యా

సీనుల మైతి మా శుభము శ్రేష్ఠము రమ్యము దేవసద్మస
మ్మానము నై యెసంగెడి విమానవరంబున శంక దక్కఁ-చుఁ. ౫౫

మ. సుఖసంవిష్టులమైన మమ్మొ గని యీ శుభ్రాంగి యంతఁ మన
స్సుఖరంహంబున నాత్మశక్తి గగనాశఁ దద్వీథీనంబు ను
న్ముఖముంగా నడిపింప నొక్కఁ-త్రుటిలో మున్నున్న మున్నీటినీ
రఖలంబుఁ దృగగోచరం బయిన మా కాశ్చర్య మయ్యెం గనుఁ.

వ. మఱునిమిసంబె చూడ బహుయోనముగా ఫలభోరనమ్రవి
స్తరతరుశాఖలఁ సిలిచి శ్రౌవ్యకుహూశ్రుతు లాలపింపఁగాఁ
బరభృతముల్ మనోజ్ఞవనవారముఁ గిరిరాజుఁ మనో
హరమహి కన్పడెం బశువు లంగనలుం బుసుఖుల్ చెలంగఁగాఁ.

వ. మఱియును గాననయ్యె బహుపూర్ణ వినోద వినిస్సరత్సరి
ద్వరముల విభ్రమ చ్చటుల తాండవకేళి పరంబులైన సు
ర్ధురములు ఫుల్ల పద్మ ననరాజి విలాసి మరాళముల్ సనా
వరములు కూపముల్ విపులవాపికలుఁ బలు సల్వలంబులుఁ.

వ. మఱియుం గానఁగ నయ్యె నట్టిదుట రమ్యంబైన ప్రాకారగం
నరణంబై వరహర్మ్యరాజి యసయి దీన్యద్వజ్ఞశాలామనో
హరమై వస్తుసంభృతంబు సయి కల్యాణైకపాత్రంబు నై
పుర మొక్కఁ-, డది పూర్వదృష్ట మనుచుఁ బుద్ధిం బ్రభ శేంపు నాఁ.

క. మెఱు పాకస్మికముగ సం
బరమున మెఱుపారు నట్లు సుధా బుష్ఠులలోఁ
బుర మిది స్వర్గం బనియెఁడి
సరి నొక్కఁ-టఁ బ్రత్యభిజ్ఞ జాతం బయ్యెఁ.

క. ఇది యెవ్వరు సృష్టించిన
యది యని విస్మయము నందునంతటిలోఁ మా
యెదుటఁ మృగయాపరుఁడై
కదలెడి దేవనిభరాజు కానంబడియెఁ.

తే. అపుడు చూడనయ్యె నంబిక యవ్విమా
నాగ్రమున నిషణ్ణ యగుచు ధృతిని,
వడి విమాన మంతఁ బవనేరితం బయి
కిదలెఁ దక్షిణంబ గగనవీథి. ౬౯

ఉ. ఒక్కముహూర్తమాత్రమున నొండొక చోటికిఁ జేరఁ బోన మా
కక్కడఁ గాననయ్యెను వనాంతము నందననామకంబు, నం
దొక్కెడఁ బారిజాతతరు వ్రూదిన నీడను విశ్రమించి పెం
పెక్కిన కామధేనువు చరింపఁ జతూరద పూర్ణ గజేంద్రముక్. ౭౩

క. మందారవాటిఁ గిన్నర
బృందము గంధర్వయక్ష విద్యాధరు లా
నందంబునఁ బొడుచుఁ గను
విందుగ నాడుచు రమించి వెలసిరి చూడన్. ౭౪

క. మేనక మొదలగు నచ్చర
చానలు భావాదు లెఱిఁగి జాణతనముతోఁ
గానము చేయుచుఁ దాళ
ప్రాణేశుక్రీడ నృత్యతత్పరలై రతిఁ. ౭౫

క. ఆలోకింపఁగ నై రటఁ
బాలోమీసహితుఁడైన పాకారియు ది
క్పాలకులు సూర్యచంద్రులు
నాలోలత్సురగణంబు లాశ్చర్యముగాఁ. ౭౬

క. నే మచ్చు చూచుచుండఁగ
నా మహితపురంబునుండి యాందోళికపైఁ
గామగతిఁ మఘవానుని
శ్రీ మెఱసెడి రాజు వెడలెఁ జెలు వొప్పారఁ. ౭౭

తే. చూచి చోద్య మందుచో మా విమానంబు
నంతలోనఁ గదలె నతిరయమున

నఖిలదేవవంద్య మగు బ్రహ్మలోకంబు
పొంది బ్రహ్మఁ గంటి మందు నొకని. ౬౮

మ. నిజరూపంబులు దాల్చి వేదములు సందీపించి సాంగంబుగా
నజునిం గొల్వఁగఁ జూడనయ్యె సభలో నట్లే సరిత్సాగర
వ్రజముం బర్వతపన్న గోరగములుల్ స్వస్వప్రభావంబులన్
భజియింపం గని విస్మయంపడిరి శ్రీనాథుండు శ్రీకంపుఁడుల్. ౬౯

ఉ. నాలుగు మోము లొప్పిన సనాతనుఁ డీతఁడు బ్రహ్మ యెవ్వఁడో
తేలుచు మంచు వా రడుగఁ దేరి కనుంగొని నేను పల్కితిం,
జాల నెఱుంగ సృష్టిపతి సత్పితృఁ డీతఁ డెనండొ, నన్ననుం
బోలుప నేర, విభ్రమము పూనుటకుం గత మే మగుం బ్రభుల్ !

క. క్షణమాత్రమున మనోజవ
మున నటఁ గదలెను విమానమును గైలాస
మ్మును గనఁ దదుత్తరక్షణ
మునఁ జేరెను యక్షగణసముదయోజ్జ్వలముల్. ౭౧

వసంతతిలక— అందున్న కోకిలలు పంచమ మాలకింపక్,
స్యందింప గానసుధఁ గిన్నెర లాస్వదింపక్,
మందారవాటికల నాఁగ విమానరాజం,
బందుండి యప్పుడ విసర్గతుఁ డైన భవుండుల్. ౭౨

మ. భగవానుండు వృషాధిరూఢుఁ డగుచున్ బంచాస్యముల్ తేజరి
ల్లఁగఁ బాంత్రేయభుజంబుగాఁ ద్రిణయనోల్లాసంబుతోఁ, సంశుకం
బుగ నైయూత్రము కొంజరంబు నటినంబుల్ వెల్లఁ బ్రభావార్ద్రమై,
సిగలోఁ బువ్వగ నర్ధచంద్రుఁడు ప్రకాశింపంగఁ గానంబడెన్. ౭౩

ఉ. ఆతనిపుత్రు లిద్దరు గజాస్యషడాస్యులు పార్శ్వరక్షు ల
త్యాతతతేజులై కొలువ నంకము చేరఁగ మాతృకల్ గణ
వ్రాతము నందిముఖ్యులు శివప్రభుపృష్ఠగులై లయస్వనో
ద్ధాతలుగాఁ జరింపఁ గని కన్నుల, సంశయ మయ్యె, నారదా ! ౭౪

క. ఏమా యని యబ్బురపడు
నామాత్రనె వాతవేగమై కైలాసా
గ్రామలభువి దాటుచు నా
పై మా యానంబు చేరె వైకుంఠంబున్.

ఉ. పుత్రక! యందుఁ జూచిన విభూతు లమేయము లయ్య, చెప్ప నా
మాత్రములే! రమారమణమందిరముం గని శ్యామలోజ్జ్వల
ద్గాత్రుఁడు విస్మయంపడెడుతత్క్షణమే సరసీరుహోల్లస
న్నేత్రుఁ డొకండు తత్సదననిర్గతుఁడై కనిపించెఁ జిత్రమై.

ఉ. శ్రీహరి పీతవాసుఁ డతసీకుసుమాభశరీరుఁడుం జతు
ర్బాహుఁడు పక్షివాహనముపై సిరి చెంగట వీపఁ జామర
గ్రాహినియై కనంబడినఁ గన్నుల నమ్మఁగ లేక కేశవుం
డా హరుఁ డేను నొండొరులయాననముల్ తిలకించుచుండఁగా.

క. ముగ్ధులమై పలుకక సం
దిగ్ధమనస్కు లగు మమ్ము దీవరయమునక్
స్నిగ్ధసభము విమానము
దుగ్ధాబ్ధికిఁ జేర్చెఁ బవనధూతం బగుచున్.

క. కంటిమి పాలసముద్రము
మింటికిఁ బొంగఁగ మహోర్మిమిషదాశంబై
జుంటినురుపు మిలమిలలకు
సంకెడి యాదోవిసర సమాకీర్ణంబున్.

ఉ. అంతటిలో సుగంధ మొకఁ డద్భుతమై పరతెంచి నాసికా
సంతతులందుఁ జొచ్చె హరిచందన కల్పక పారిజాత భూ
స్వంతము కేతకీ వకుళ చంపక వారిజ జాతి కుంద వా
సంతిక మల్లికా సురభి సంగతమై పవనావధూతమై.

ఉ. అంతటిలో విసంగనయి స్వాగతశబ్ద ముఖానునాద ప
ర్యంతముగాఁ గుహూధ్వనిసమంచిత పంచమరాగపూరితా

శాంతము కోకిలస్వరము హార్దము శీతల మార్ద్ర మెంతయున్
శాంతము కర్ణయుగ్మకరసాయనమై కరగించె మాయెదల్. 17

ఉ. అంతటిలోనఁ జూడ్కి గనినై మిఱుమిట్లొసఁగించె మాకు ద్వీ
పాంత మొకండు స్వీయ మణిభాస్వర కాంతి ధగద్ధగాయిత
ప్రాంత మనేకరత్న నికర ప్రతిభాంత మచింత్యవైభవా
క్రాంతము దివ్యభూ క్తిక వికల్పిత ధామ విసూషితాంతమై. 18

క. నానా స్తరణోత్తరమై
నానాచిత్రాభిచిత్రణ మనోజ్ఞం బై
నానాపుష్పద్రుమమై
నానామంజులరవంబు నగరము మెఱసెన్. 19

తే. ఆమణిద్వీపమందు శివాకృతిఁ దె
లుంగు పర్యంక మొండు కానంగ నయ్యె,
నదియు బహురత్నఖచితం బనంతరత్న
రాజితంబు దనూ్యకృతిభ్రాజితంబు. 20

తే. అదియు నానాస్తరణ విస్తరాంతరము మ
హేంద్రచాపాభిరామ భూయిష్ఠకలము,
దూరమున మావిమానమందునఁ దె యుండి
కంటి మం దుపవిష్టయూ కలికిమిన్న. 21

ఉ. రక్తసుగంధ లేపనము రాజిలఁ, దాల్చి రక్తదామముల్.
రక్తదుకూలధారిణిగ రక్త విశాల విలోచనాఢ్యయై,
రక్తరదచ్ఛదంబులను రంజిలి రక్తపదాంబుజాతయై
రక్తరుచిప్రభా పటల రంజిత సర్వదిశావకాశయై. 22

శా. విద్యుత్కోటి తళత్తళప్రభ లొకే పెక్కారి యైనట్లుగా
నుద్యత్సూర్య సహస్రకాంతు లొకచో నుద్యోత మైనట్లుగా
ప్రబోద్యోతించుచుఁ గోటిలక్ష్మలరుచిఁ బ్రాలేయరుఙ్మండలీ
పద్యస్రావి సుధాసమాన కరుణా సంపూర్ణ శోభాఢ్యయై. 23

క. మున్నెన్నఁడుఁ గని యెఱుఁగని
సన్నుతరూపము ధరించి సస్మితరుచిసం
పన్నత శ్రీభువనేశ్వరి
పన్ని యభీష్టార్థములు పాశాంకుశముల్. ౮౮

క. కరుణాతరంగితారుణ
లహరీ నవయౌవనాఢ్య తరళోజ్జ్వలహా
పరిపూర్ణమూర్తి మెఱిచుఁగఁ
గర మరుదగు స్ఫూర్తిఁ జోడఁ గనవయ్యె సుతా! ౮౯

చ. లలితమృదుస్మితద్యుతుల రాజిలి, చెక్కులఁ బర్వుచున్న క
మ్మల కమనీయకాంతులను మంజులమై, సిగలోని పువ్వుగా
నెలఁ గెడు నర్ధచంద్రునునుఁ వెన్నెలజాలులఁ జల్లనై సము
జ్జ్వల మగు శ్రీముఖాంబుజము వర్ణనసేయుట యెట్లు నారదా! ౯౦

ఉ. మఱి యాతల్లికుచద్వయంబు వివరింపఁ సాధ్యమే నాకు, వి
స్ఫులమై రోదసి పూర్ణకుంభములతో సాదృశ్యముం బూని, యా
పరమాప్తామృతపవిత్రదుగ్ధములు విశ్వం బెల్ల పూరించుచున్
బరువై నిబ్బరమై సుచక్రములు నై వర్ధిల్లు నయ్యెం గదుఁ. ౯౧

క. శిరమున రత్నకిరీటము
పురులుం గనకాంగదములు భుజములపై భా
సుర నానామణి సముదయ
పరికీర్ణవిభూషణాళి వరలఁగ నొప్పెన్. ౯౨

క. అచ్చటి లీలాశుకములఁ
యుచ్చారణ సేయ హ్రీంకృతోచ్చైఃశ్రుతులన్
నెచ్చెలు లీక హృల్లేఖన్
సచ్చిస్మయ భువనరాజ్ఞి జపము సలుపరా! ౯౩

క. శ్రీచక్రరాజపట్టో-
న్నాయత నాధ్యస్త యగుచు నయ్యెడలం

బాయుక యనంగకుసుమా
ద్యాయతనాంబికలు కొలువ నగపడెను సుతా! ౯౮

క. చూచుచునే ముగ్గురమును
నీ చాన యి దెవ్వ రొకొ్క-, యేమిటి పేరా,
నేచాయఁ దెలియు టంచును
నాచోఁ గదలక విచార మావేశింపఁ. ౯౯

క. ఇది యచ్చర యగునా, కా;
దిది మఱి గంధర్వి యగుట యెట్లు, లదియుం గా;
దిది యిఁక నేదే దైవత
ముదిత యగునొ, కా దటంచు ముగురము దలఁపఁ. ౧౦౨

క. ఆలోచించుచునుండెడి
యాలోసనె చూడఁజూడ నద్భుతరుచియై
వే లగు ముఖములఁ గన్నుల
వేల కరంబుల శిరముల వెలసెను బుత్తా!! ౧౦౩

తే. చారుహాసిని యామహాసాధ్వివంక
నల్ల భగవానుఁ డా విష్ణు వట్లు కాంచి
యాత్మవిజ్ఞానమున నామె సంబగాఁగఁ
దెలిసి మది నిశ్చయించి తాఁ బలికె నిట్లు. ౧౦౪

క. ఇది భగవతి, మనయందఱ
మొదటి మహాకారణంబు మూలాంబిక, యి
య్యది యై మహావిద్యయు నా
నిదియై మహామాయ యనఁగ నిదె పూర్ణ యగుఁ. ౧౦౫

ము. ఇది దుర్జ్ఞేయము స్వల్పబుద్ధులకుఁ గానీ యోగిగమ్యం బిదా
ను, దురారాధ్యము హీనభాగ్యులకు నెందుంగాని, పుణ్యాత్ము లి
య్యది యిచ్ఛాపరశక్తిగా మఱియు నిత్యానిత్యసంరూపగా
నిదె విశ్వేశ్వరి వేదగర్భ శివ సర్వేశేశిగాఁ గొల్తుకా! ౧౦౬

క. తుది యుగుఁ గాలం బౌనెడ
నిడె విశ్వాలయం బొనర్చి యెదఁ గ్రీడించుఁ,
బొదలఁగఁ దనదేహంబునఁ
బదిలంబుగ సర్వజీవభాగ్లింగములుఁ. ౧౦౧

తే. సర్వబీజమయాత్మయై సాంప్రతంబ
వెలుఁగుచున్నది యిది, దీని బలసి కొలుచు
నల్ల దే విభూతుల కోటు లర్బుదములు
దివ్యభూషాను లేపనో ద్దీప్తములుగ. ౧౦౨

తే. ఓ విధి కపర్దులార! ధన్యులము మనము
భగవతీదర్శనమ్ము సంప్రాప్త మయ్యె,
స్వచ్ఛముగాఁ గృతకృత్యుల మయితి మెంత
తపొ మొనర్చిన పుణ్యనేతలమొ మనము! ౧౦౩

ఉ. ఎంతటి భాగ్య మున్న భువనేశ్వరి దేవి శివం గనంగఁ బ్రా
పింతుము, దీనిఁ జూచుట లభింపదు రాగిజనాళి కెన్నఁడే,
సంతటి కాదియూ ప్రకృతియై యదియే పురుషప్రసక్తయై
యంతయు సృష్టి సేసి పరమాత్మకుఁ జూపును విశ్వదృశ్యముఁ.

క. దీనికిఁ బోలిచికొనఁగా
నే నెక్కఁడ, నెచట మీర, లెల్ల దివిజులుఁ!
దీనికి లక్షాంశలులం
గానం జాలరు రమాదికత్రిదశసతుల్. ౧౦౫

చ. తొలి నొక మట్టిమాకుచిఱుదొన్నె నమర్చిన వింతతొట్టిలో
బుడుతఁడనై పదాంబుజపు బొట్టనవ్రేలిని జేతఁ బట్టి పె
న్నలవున నోటఁ బెట్టుకొని యాడుచుఁ గేరుచు నెన్నియేని యా
టలఁ బడి పాలు గాఱు ననుఁడాలగుమేన నెసంగుతత్తఱిఁ. ౧౦౬

శా. న న్నీతల్లియె యీ సుధార్ణవతరంగశ్రేణియుయ్యాలలో
బన్నుండఁ మృదుపాణి నిట్టటుల నూఁపం బ్రేమతో వేడుకల్

గన్నాఁడఁ, మధురార్ద్రకంఠమున జోలం బాడి లాలింపఁగా
విన్నాఁడఁ, మదిఁ బ్రత్యభిజ్ఞ వెలసెఁ విద్యోతమానంబుగా. ౧౦౭

క. మనజననని యిదియె, దీనికిఁ
బునఃపునర్నతుల భక్తిఁ బొనరింతము, డా
యను జని నిర్భయముగఁ బద
మును గొని నుతియింత, మిచ్చు భూరివరంబుల్. ౧౦౮

క. ద్వారంబునఁ గల యాపరి
వారకు లొకవేళ మనలఁ జననీకుండఁ
వారించిన నటనుండియె
పూరింతము దేవినుతులు పూనినభక్తిఁ. ౧౦౯

తే. ఇట్లు హరి పల్క, మేము ప్రహృష్టుల మయి
యోంకృతి యొనర్చి, యేగ నుద్యుక్తుల మయి,
యావిమానంబు డిగి, ద్వారమందుఁ జేరి,
మువ్వురము నిల్చితిమి కొంకు పొసఁగఁ గాంత. ౧౧౦

క. ద్వారగతం బగు తన పరి
వారముఁ గని దేవి యల్ల పరప స్మితంబుఁ,
వా రెల్ల రొక్కత్రుటిలో
స్త్రీరూపంబులు ధరించి చెలఁగి రవేళఁ. ౧౧౧

క. నేనును హరియును శివుఁడుం
జానలయై భూషణాఢ్య చారు తనులనై
కానంబడినఁ విస్మయ
మూనఁగఁ జేరితిమి దేవియొద్దకు భక్తిఁ. ౧౧౨

క. అవలోకించుచు నొండొరు
యువతీరూపములు మేము నూర్జితమతిఁ గో
నవనతుల మైన, మ మ్మది
యవలోకించెను గృపార్ద్ర మగు చూపులఁ గో. ౧౧౩

క. నానామణిగణఖచితము
భానుసహస్రప్రకాశ భాసుర మవు దే
వీ నిర్మలపదపీఠము
ధ్యానించుచుఁ గంచు మువుర మందుఁ నిలువఁ. ౧౧౪

ఉ. అందుఁ జరింపఁ గంటిమి పరాంబికకుం బరిచర్య సేయుచుం
గొందఱు రక్తవస్త్రములు కొందఱు పచ్చని పట్టువస్త్రముల్
కొందఱు నీలవస్త్రములు కొంద అనేక విచిత్ర వస్త్రముల్
సుందరరీతిఁ దాల్చి బహుశోభనరూపము లొంది కొల్వఁగా. ౧౧౫

ఉ. వారలు దివ్యభూషణ విభా విభవంబున నొప్పి నాట్యసం
చార మొనర్చుచుం బరనశేంబునఁ బాడుచు వీణ లొత్తుచుఁ
మూరితవాద్యసంతతు లమందతఁ బూరణ సేయుచుఁ శుభా
కారతఁ దల్లిఁ గొల్వఁ గనఁ గన్నులపండువ యయ్యె, నారదా!

క. మఱియుం జెప్పెద వినుమా
పరమాద్భుత మంబపాదపద్మముమధ్యఁ
స్ఫురిత నఖర ముకురంబునఁ
బరికించిన చిత్ర దృశ్య పరిణాహంబుఁ. ౧౧౭

ఉ. స్థావరజంగమం బయిన సర్వముఁ గోడ సజాండ మెల్ల నా
తావునఁ జూడ నయ్యె, ననుఁ స్థాణుని విష్ణువుఁ గంటి మం దిఁకఁ
దేవపతిఁ యముఁ వరుణు దీప్తకుబేర సమీర పావకా
శావిభు లెల్ల సూర్యుఁడు నిశాపతియుం గనవచ్చి రందుఁగో. ౧౧౮

క. గిరి కాననములు నదు ల
భ్ధిరాజి గంధర్వ యక్ష విద్యాధర కి
న్నర పన్నగ రాక్షసు ల
చ్చరలుఁ సిద్ధులును మునులు సర్వామరులుఁ. ౧౧౯

తే. చిత్రకేతు విశ్వావసు శ్వేతముఖ్య
దివ్య గంధర్వవిభు లందు దీప్తు లైరి,

సిద్ధ సాధ్యులు వసువు లశ్వినులుఁ దోఁచి
రంద, మఱియుం బితృగణంబు నరయ నయ్యెఁ. ౧-౨౦

క. పలికింప మహతి నారదుఁ
డలఘుఁడు తుంబురుఁడు రాగ మాలాపింపఁ
గులికెడి హాహాహూహూ
సలలిత నాట్యంబు చూడఁ జాలితి మఁచ్చో. ౧-౨౧

శా. వైకుంఠంబును బ్రహ్మలోకమును దివ్యంబైన కైలాసముఁ
వీఁకం గానఁగనయ్యెఁ దత్పదనఖావిష్టంబులై, నేను సం
దే కానంబడితిఁ జతుర్ముఖములఁ నీరేజమందుఁ మఱిఁ
లోకేశుం డల శేషశాయియు మధుండుం గైటభుండుం దగఁ.

క. ఈవిధ మద్భుతముం గని
యే విస్మయు మంది వారి నీక్షింపంగా
నావలెనే హరిహరులును
నావేశితవిభ్రమముల నగపడిరి సుతా! ౧-౨౩

క. మే మెల్లరముం దానిని
మూమాతగ మఱియు విశ్వమాతగఁ గని చే
ర్తో మోదమున శతాబ్దం
బౌ మేర తదేక దృష్టి నం దుంటిమయా! ౧-౨౪

మ. అమృతాంభోనిధియంతరీపమున మధ్యంబందుసం దత్పుళి
సముదాయంబును గూడి మేమును నిజేచ్ఛ వేఱ్ఱి లొప్పఁ విహా
రము గావించుచు దేవిఁ గొల్చుచును దద్రూప్యాకృతిఁ బ్రహ్మ
ర్షముతోఁ బొంగుచు నంతకాలము మహార్హంబుల్లు వెల్వింపఁగా.

విష్ణు కృత భువనేశ్వరీ స్తుతి

క. ఒకనాఁడు మహావిష్ణువు
వికసించినతరుణిరూపు వెలయఁగఁ దా నొ

ద్దిక్కులో నా భువనేశ్వరి
నికటమున నుతించె నిట్లు నిస్తులభక్తిన్. ౧౨౬

క. మొక్కెద దేవికిఁ బ్రకృతికి
మొక్కెద విధాత్రి కిదియె మొక్కెద సిద్ధిన్
మొక్కెద సంసారారణి
మొక్కెదఁ గల్యాణి వరద మొక్కెద వృద్ధిన్. ౧౨౭

తే. సచ్చిదానందమయి, నమస్కారమమ్మ!
పంచకృత్యపరాయణా, వందనమ్ము!
నిఖిలసంసారమూలారణీ, నమస్సు!
జనని, భువనేశ్వరీ, యిదే వినతి గొనుము! ౧౨౮

తే. ఏయధిష్ఠానమున సృష్టి యెల్లఁ బొదలు,
నాయధిష్ఠాన కూటస్థమై వెలింగి,
యర్థమాత్రార్థ భూతవౌ నంబ! నీకు
మొక్కు లిడెద హృల్లేఖకు మొక్కు లిచ్చు. ౧౨౯

గ. ఎఱుఁగుదు నంబ! మున్న యిది యెల్లయు నీయెడ సన్నివిష్టమౌ
మెఱయు నటంచు విన్న శ్రుతిమిన్కులఁ, గంటికిఁ దేట తెల్పుమౌ
యెఱుఁగఁగ వచ్చె సంభవలయేశ్వరి వీ వని సర్వలోకవి
స్మరమహనీయ వీవ యని సర్వసమర్థ వటంచు, నేఁ డిదే. ౧౩౦

ఉ. ఈ సదసద్వికార మగు నెల్ల జగత్తును విస్తరించి భే
లాసదృశంబుగా నవికలంబుగ నిర్వదిమూఁడు తత్త్వముల్
భాసిలఁ జూసి పూరుషనిభావము రంజిలఁ జేసి, తల్లి! క్రీ
డాసమమూన వెల్లెదు విడంబిత లోకమహేంద్రజాలవై. ౧౩౧

ఉ. జననీ! నామము రూప మీవ యగుటఁ సర్వంబు నీవే వినం
కన భావింప నసాధ్య, మీ వఖలలోకంబందు వ్యాపించి నిం
డిన సర్వాత్మవు సర్వశక్తివి, నినుం డిందింప నాపూరుషుం
డు నశక్తుండకొ, బుద్ధిమంతులకుఁ జెల్లున్ నిన్న సేవింపఁగా. ౧౩౨

ఉ. ఈవిధి విశ్వమెల్ల వెలయించి ప్రభావవశంబుచేత లో
కావళి మోదముం బొరయు టంతయు నీమహిమంబె, తల్లి! క
ల్పావధివేళ సర్వము లయం బొనరించెదు నీవె, యంబ! మా
కేవిధి నీమహత్త్వము నిజేచ్ఛల సత్త్వ మెఱుంగ సాధ్యమా! ౧౩౩

క. అల మధుకైటభదైత్యుల
వలనను రక్షించి మమ్ము బహులోకములన్
దిలకింపఁజేసి భాగ్యము
కలిగించితి నిన్ను నిందుఁ గన్నులఁ గాంచన్. ౧౩౪

ఉ. చూపితి మాకు స్వర్గమును జూపితి బ్రహ్మపదంబు నాపయిం
జూపితి రాజతాచలము చూపితి వంత వికుంఠధామమున్,
జూపకయున్న నీరచనఁ జోద్యము లింకను నెన్నియున్ననో
యోప మెఱుంగ నేను విధి యుగ్రుఁడు, నోవుము నెవ్వ రాపయిన్!

ఉ. నీ నఖదర్పణాన జననీ! కనిపించె మఱొక్క విష్ణుఁ డీ
శానుఁడు పద్మయోనియు మహోత్సులు నింకను నెంద నెట్టిచం
దాన మఱెన్నిలోకములఁ దారు వెలింగెద రూహ సేయఁగా
నేనియు నేరఁ దల్లి! యెవ నెన్నఁగలారు భవత్ప్రభావముల్! ౧౩౬

శా. అమ్మా! నీపదపీఠిఁ జాఁగిలి యిదే యాచింతు, సశాంత మే
నిమ్మాడిన్ భవదుజ్జ్వలాకృతి యెద న్నిక్షింపనేఁగాత, నా
ట్యమ్మున్ జేయుత నీశుభాహ్వయము జిహ్వాగ్రంబునందున్, నివా
సమ్మున్ నిత్యముఁ జేయుఁగాతఁ గృప శీర్షంబందు నీపాదముల్.

క. సతతము భృత్యుఁడు నీ కగు
నితఁడు, స్వామినివి నీవు నితనికి నెపుడున్;
సుతుఁ డీతఁడు, తల్లివి నీ
వితనికి; మన కిట్టి వ్యాప్తి యెసఁగుత ధ్రువమై. ౧౩౮

క. సర్వం బెఱుఁగుట నీవే
సర్వజ్ఞవు, పరిసమాప్తిసమవధి నగుటన్

సర్వేశ్వరి! భవదిచ్ఛా
పర్వముకన్నఁ మఱొక్క వర మేఁ గోరఁ. ౧౩౯

తే. సృష్టి నొనగించు స్రష్ట, రక్షింతు నేను,
శివుఁడు హరియించు, ననెడి ప్రసిద్ధి కలుగు;
నిది నిజం బౌను, మేము నీయిచ్ఛవలన
శక్తియుక్తులమై క్రియాక్షముల మగుట. ౧౪౦

తే. జగము ధరియించునది ధరాశక్తిగాదు,
సర్వధాత్రి, త్వదాధార శక్తి గాని;
భాస్కరుండు భాసించు నీప్రభన, తల్లి!
విరజనై సర్వమును నీవ వెలుఁగఁ జేయ. ౧౪౧

క. జని గల ననుఁ నజ భవులను
ననఁ జెల్లదు నిత్యు లనుచు, నట్టి యెడ సురేం
ద్రుని నితరుల ననఁ జెల్లునె
చను నిత్యు యనం బురాణి జననిని నిన్నే. ౧౪౨

క. కరుణేక్షణములఁ బరపినఁ
బురాణపురుషునిఁగ నాత్మఁ బొడఁగాంచెద, న
ట్లరయనియెడలఁ దమోహం
కరణంబున విభుఁడ నంచు గర్వింతును నేఁ. ౧౪౩

తే. బుద్ధిమంతుల విద్యు నాఁ బొల్చె దీవ,
శక్తిమంతులలోఁ దల్లి! శక్తి వీవ,
కాంతి కీర్తియుఁ దుష్టియుఁ గమల వీవ,
ముక్తి జనులకుఁ గూర్చు విరక్తి వీవ! ౧౪౪

క. గాయత్రియు వేదాది క
లాయితవును నర్థమాత్ర వగుదు, స్వధయు స్వా
హా యున, నీవె సురావన
కై యాగము నిగమరాశి నలరింతు వహో! ౧౪౫

ఉ. ఈ యఖిలప్రపంచము రచింతువు మోక్షము గూర్చు వేర్మి, నిం
కీయెడ జీవభావ మది యెట్లు పొసంగును సృష్టియందుఁ నె
ట్లా యుదధిం దరంగలయ, మట్ల, యనాది యమర్త్య మైన త
చ్ఛ్రేయము నంశమాత్ర మయి చెల్లు సమస్తము, తల్లి! చూడఁగన్.

ను. ఇది సర్వంబు భవత్కృతంబ యని యె ట్లీక్షించు జీవుండు నె
మ్మది, సర్వంబుఁ ద్వదంతరంగమునసే మాయన్ లయంబుం బొం
దెదు; నాట్యాంతమునన్ నటుం డెటులు దా స్వీయాకృతిం దాల్చు, ది
ట్ల, దయాబ్ధీ! విరమింతు వీవును గృతార్థత్వంబు చేకూర్చుచున్.

ఉ. మోహమహోర్మియౌ భవసముద్రము నిస్తరణం బొనర్పఁగా
వాహమ వీవ గా కొరునుపాయము లేక సమాశ్రయింతు, గ
స్నేహవిలోకనంబు కరుణించి మహా ర్షికరాంతకాలమం
దో హృతసర్వలోక! నను నొద్దికఁ గావు నమస్కరించెదన్. 180

క. ప్రొమొక్కెద నీపదయుగళము
ద్రిక్కనిభ క్తిం బరేశ్వరి! మహావిద్యా!
యొక్కాలము జ్ఞానకలా
భిక్షనుగాఁ జేయు, సర్వవరదాత్రి! ననున్. 181

శివకృత భువనేశ్వరీ స్తుతి

ఁ. దేవదేవుఁడు హరి గోవిందుఁ డచ్యుతుం
డిట్లు మఱిమఱి నుతియించినంత,
నెదుటఁ జేరి తల్లి కెజ్జఁగి పదంబుల,
శర్వుఁ డిట్లు పల్కె- శంకరుండు. 210

చ. జననివి నీవు విష్ణునకు సృష్ట కిఁకన్ మఱి నాకుఁ గావఁగో,
జనని వశేషసృష్టికిని, సంస్థితి కీవ సమర్థ వౌదు, నిం
కను నగు దీవ పృథ్వి యుదకంబు నభం బనలానిలంబులున్
గుణములు నింద్రియంబులును గూడిన బుద్ధి మన స్సహంతయున్.

క. ఎఱుఁగనివాఁడే యందురు
హరి హర విధికృత మటంచు నఖిలజగత్తుల్,
పరికల్పించితి వీ ము
ప్పుర నీవే, తల్లి! వీరు పుట్టించు టెటుల్? ౧౫౨

క. భూతము లెనసి విషయగుణ
జాతములో, జాత మగును జగ మని పలుకన్,
మాతరొ! నీకళ లే కది
జాతంబై స్ఫుటముగాఁగ సాధ్యం బగునే? ౧౫౩

చ. వివిధవిలాసవేషములు వేసి రమించుకుతూహలంబు సం
భవ మగు నెప్పు నీయెడఁద, మాత! చరాచరభూతరాశిగా
నవు దవుడే, త్రిమూర్తికృతభావము నూనెద వప్పుడే; తదు
త్సవము రుచింప దెప్పు, డది సర్వమునున్ విరమింతు వాత్మలో.

ఉ. నీ పదపాంసురేణు కణ నీత మహోదయు మొంది నేను ల
క్ష్మీపతి పద్మసూతియు సృజింతుము విశ్వము తత్క్షణంబులో,
నో పరమార్ద్రచిత్త! మము నుద్ధరణం బొనరింపవేని నీ
వే, పడఁజుంగనౌ మిగుర కెట్టులు సత్త్వ రజస్తమంబులున్!

క. జనపతి సచివుఁడు భృత్యుఁడు
ధనికుఁడు నిర్ధనుఁ డటంచు ధరణి సమస్తం
బును గడు విషమం బగు నీ
మనమును నటు విషమ మగును, మాంగల్యఖనీ! ౧౫౫

క. ప్రకటింప నిలుప లోఁగొన
సకలమ్ము గుణత్రయమ్ము చాలుం జుమ్మీ,
యిక మఱి ద్రుహిణుని హరి సనుఁ
బ్రకటింతు జగత్త్రయమ్ము పరికల్పింపన్. ౧౫౬

ఉ. సన్ను హరిన్ విరించిని సనాతని! నీవు విమానమందు నుం
డ స్నిగ్ధమించి దారి భువనావళు లెంతయు సద్భుతంబు లే

మెన్నఁ డెఱుంగనట్టివి యనేకము చూపితి, చేసినామె మే
మన్నియు; నీగుణత్రయమ యందుకుఁ జాలు, భవాని! కాదొకో?

క. నీలీలల మే మెఱుఁగం
జాలము, నీకళను జేసి సర్వజగత్తుల్
పాలించి సంహరింతువు,
ఖేలనగాఁ బురుషుఁ గూడి క్రీడింతు వుమా! ౧౫౯

శా. నీపాదాంబుజసేవ యున్న జననీ! నిత్యంబు నిశ్చేష్ట సతీ
రూపంబే వర హాను దద్విరహదుర్మోహంబె ప్రాపించు దో
నాపాపిష్ఠపుఁ బొరుషత్వ మది యేలా, యేల పాపోక్యపా
ళీపూజ్యత్వ పతిత్వములో మహిమములో కీర్తులో మహైశ్వర్యములో!

క. స్త్రీభావ మూని నీపద
సౌభాగ్యవ్యాప్తి నొంది సంసృతి నీఁగం
గా భవుఁ డోపె నటంచును
నీభువనమునందుఁ గీర్తి యెలయును గాతఁ. ౧౬౦

క. నీసాన్నిధ్యము సేవయుఁ
బొసిన సామ్రాజ్య మెవఁడు వాంఛించును, నీ
భాసురపదదూరుల మగు
చో, సత్యము, త్రుటియు యుగముచో ప్పనఁ దోఁచుఁ. ౧౬౧

క. మును లెవ్వరు నీపదసే
వను వర్జించి, యెరు దీక్ష వర్తించెదరో,
జననీ! వారలు విధివం
చన వైభవపరిభవంబు సలిపినవారల్. ౧౬౨

ఉ. తపము కాదు, కాదు దమము సమాధియుఁ,
గ్రతుశతంబులేనిఁ గావు, నీదు
పదపరాగసేవ భవసాగరమునుండి
ముక్తి నీ సమర్థము, జగదంబ! ౧౬౩

మ. కృప నాపైఁ గలదేనిఁ దల్లి! యొకకే కేలొగ్గి ప్రార్థింతు, నా
కుపదేశింపు నవార్ణమంత్ర, మది నాయూహం బరిభ్రష్టమై
జపసంభావ్యత వెల్గకున్నది, స్మృతిఁ సందీప్తముం జేసి మో
హపువారాశిఁ దరింపఁజేయఁగదవే, యంబా! భవోత్తారిణీ! ౧౬౫

శా. ఆరీతిఁ భువనేశ్వరిఁ శివుఁడు తా నర్థింపఁగా, నంబ యు
చ్చారించెఁ స్ఫుటమై నవాక్షరము, నీశానుండు దానిఁ శుభో
చ్చారం బొప్ప గ్రహించి, దేవిచరణాబ్జం బంటుచుఁ మ్రొక్కి, దీ
క్షారమ్యంబుగఁ గామమోక్షకరబీజంబుల్ జపించెఁ ధృతిఁ. ౧౬౬

తే. శంకరుండు లోకావళీశంకరుండు
నటు నవార్ణజపాధీనుఁ డైనఁ గాంచి
యా మహామాయశుభచరణాంతికమున,
నే వినమ్రుండఁ నై నిల్చి యిట్లు లంటి. ౧౬౭

కే. సకలజనధాత్రి నని నిన్ను సంస్తుతించు
వేదములు నీ న్నెఱుంగఁ గోవిదము లగుట,
నఖిలమఖహోమములను స్వాహాస్వరూప
మున వెలుంగవె, సర్వజ్ఞమూర్తి! జనని! ౧౬౮

శా. అమ్మా! కర్తను నేనె చుమ్మీ టికి, బ్రహ్మాండంపుభాండంబు స
ర్వ మ్మేనే సృజియింతు నద్భుతముగా, నర్థింప నాతో సముం
డిమ్మల్లోకములందు లేఁడు, ధ్రువమ, నేనే ధన్యుఁడౌ బ్రహ్మనం
చిమ్మాడ్కిఁ దుహాంకృతిం జొనుపఁ బోకే, నన్ను మోహాబ్ధిలో.

ఉ. తల్లి! నిజంబుగా నిపుడు ధన్యుఁడ, నీపదపద్మరేణుసం
పల్లవలబ్ధిచే; వినుము, భవం బెడలించి విముక్తి గూర్చు నీ
యెల్లకు నీశ్వరిం బర వరింతు; మహార్థి మహార్థళంబు సం
ధిల్లఁగఁ జేయు మోహము విదీర్ణముగాఁ గృప సేయవే మనుక్.

క. నీచే నావిష్కృతిఁ గని
నీ చెప్పెడి పనుపు సేయు నీకింకరుఁడన్,

నాచేతు లొగ్గి మ్రొక్కుచు
యూచింతును నన్నుఁ గావు మజ్ఞుఁడఁ దల్లీ ! ౧౭౧

క. నీవె వినోదవిహారిణి
నీవె విశ్వంబీక్షవలన నలరించెదవు; న
న్నీవె విశ్వవిధాత యనెడి
యీవా రేమియు నెఱుఁగని యజ్ఞులె తల్లీ ! ౧౭౨

సీ. నీప్రభావ మెఱుంగ నేరమినే తల్లి !
స్వర్గకాము లయి యజ్ఞములు సేత,
నీనామము జపింప నేరమినే శ్రమ
నష్టాంగయోగసమాధిఁ గొనుట,
నీపదసరివస్య నేరమినే తత్త్వ
సంఖ్యావిధానవిస్తారు లగుట,
నీస్వరూపము చూడ నేరమినే బహు
భవనముల మూఢులై పతితు లగుట,

మ్రొక్క- నిమిషార్ధ మాత్రంబు నోపరొకొక్క-,
నీపవిత్రచరిత్రంబు నిలుప నెదల,
నంబికా యని, యీశ్వరీ యనుచు, శక్తి
యంచు, శివ యని, నీనామ మనఁ జేరొ ! ౧౭౩

చ. సరసిజమందు నాకు మును జన్మము గూర్చిన దీవె చారకో !
హరి మధుకైటభుల్ పొడువ, సుతనిఁ బాలన చేసి తీవెగా !
హరుని హరించి నాముఖమునం దుదయింపఁగఁ జేసినాన్నగా !
హరి హరు లేను నీకృప సమస్థుల మీదుము నీదుశక్తినే ! ౧౭౪

క. నీజని యెవఁడుం జూడఁడు,
జేజనుఁడుఁ వినఁడు, స్థాన మిది యనఁ జెవఁడే
నీ, జగదాదివి, యేకవు,
నీ వు జనసి శక్తి వీవ యను శ్రుతి దాసక. ౧౭౫

తే. నీవితీర్ణవినోదంబు కేవలము మ
హాద్భుతావహం బగుటచే నాదిదేవుఁ
డగుణుఁడు నిరీహుఁడు నకర్త యయ్యుఁ బ్రీతి
నరయు ననిపలుకఁదు రభిజ్ఞు లైన బుధులు. ౧౭౬

క. అయినం దల్లీ ! యొకసం
దియంబు వేఫించు నెడఁదఁ, దీర్పుము దానిన్,
సయిదోడు నీకుఁ బురుషుం
డయి పరుఁడు వెలుంగు, మీ రనాదు లిరువుర్కున్. ౧౭౭

తే. వేదవాక్యంబు మిథ్య గాఁబోదు గాని,
యిది విరుద్ధంబుగాఁ దోఁచి యెడఁద వేఁచు;
బ్రహ్మవిదు లద్వితీయంబు బ్రహ్మ నేక
మే యటందురు, మీద్వైత్వ మే మనందు ! ౧౭౮

శా. నాపుణ్యాతిశయమ్మునే నిపుడు బొందం జాలితిన్ భవ్యమూ
నీపాదాంబుజసేవ, సందియము ముమూ ! నీనోటనే తీర్పు, నీ
రూపం బేది, నిజంబు పూర్ణుఁడవో, స్త్రీరూపాత్మకో, చెల్వి, సం
దీపింపంగదవే స్వరూపము, భవాబ్ధిం దాట ముస్తుండఁ గా.

క. వినయావనతాంగుఁడ నై
తను నే నిటు ప్రశ్న సేయ, దయతో నా కి
ట్లనె నాదిశక్తి భగవతి
నినుఁ గాంచి కటాక్షలలితసచకనాబ్జములన్. ౧౮౦

బ్రహ్మదులకు శ్రీదేవి నిజస్వరూపము నుపదేశించుట

క. నాకును నాతనికి సదా
నైకత్వమె కాని భేద మేమియు లే, దే
నే కాడ నుతం, డుతం
డే కద నే, భేదమెల్ల యెడఁ గల భ్రమనేఁ. ౧౮౧

క. కారణ కార్య విభేదా
కారత సూక్ష్మాంతరంబు గల మము నెఱుఁగక
నేరుచు నెవఁ, డతఁ డీ సం
సారంబు తరించు బుద్ధిశాలి నిజముగా. ౧౮౨

ఉ. ఏకము నద్వితీయమునునే యగు బ్రహ్మ మనాది సిత్వస
త్తాకము నైనఁగాని, యది ద్వైతము నొందును సృష్టివేళ, నే
వీఁక నుపాధియోగమున వే ఱగు రెం డయి దీప మొండ, ఛా
యాకృతు లద్దమం దెటులొ, యట్టులె మా ప్రతిబింబరూపముల్.

ఆ. సర్గసంక్షయంపుసమయానఁ, బురుషుండు
గాను, స్త్రీయుఁ గ్లీబమేనిఁ గాను,
సర్గవేళ బుద్ధిసామర్థ్యకల్పిత
మెల్ల భేద మనుచు నెఱుఁగ వలయు. ౧౮౪

క. నేనే బుద్ధిని శ్రీయుక్
నేనే ధృతి, కీర్తి నేనె, నేనే స్మృతియుక్,
నేనే శ్రద్ధను, మేధక్
నేనే, దయ లజ్జ నేనె, నేనే క్షుధయుక్. ౧౮౫

క. నేనే తృష్ణను క్షమయుక్,
నేనే కాంతియును శాంతి, నేనె పిపాసక్,
నేనే నిద్రను తంద్రను,
నేనె జరాజరలు, విద్య నేనె యవిద్యక్. ౧౮౬

క. నేనే స్పృహయును వాంఛయు,
నేనే శక్తియు, నశక్తియేనియు నేనే,
నేనే త్మ జ్జ్ఞా నస,
మేనే నాడీసమస్త, మేనే వృష్టిక్. ౧౮౭

క. నేనే సమస్త మగువా,
కే నే, భూతమేనె, చిన్మాత్ర మేనె, పరావా

క్కే-నే, మధ్యమ పశ్యం
తీ నామను నైఖరి యన నేనే సుమ్మా! ౧౮౮

క. నేనే యీసర్వము, నేఁ
గానిది సంసారమందుఁ గలయ వెదకినం
గానీ గానంబడ దను
జ్ఞానము సుదృఢం బొనర్పు జలజజ! మదిలో. ౧౮౯

ము. బహునామంబులు దాల్చి శక్తి నయి గీర్వాణాకృతిం బొంది లో
కహితార్థంబు పరాక్రమించెదను నేఁ గౌబేరినై వజ్రహ
స్వహనై నైష్ణవి బ్రాహ్మి గౌరి శివనై వారాహినై వారుణీ
విహితాకారను నారసింహ నయి తద్వైఖానుకూలంబుగా. ౧౯౦

ఉ. జలమున నేనె శైత్యము, కృశానునియూష్ణ్యము నేన, భానులో
పల వెలుఁ గేన, యూదును; క్షపాపతిలో హిమ మూదు; జీవకో
టులు నను వీడెనేని నొకటుల్ లవమేనిఁ జలింప లేవు, వై
ద్యుల సమయింప శక్తుఁ డగునో శివుఁడేనియు నేఁ దొలంగునో!

మే. స్ఖలితుఁ బతితుని భీతుని భ్రాంతు శత్రు
జితు నపరాధము దుర్బలమతిని జనులు
శక్తిహీనుఁ డితఁడు, వీఁ డశక్తుఁ డంఁడు
గాని, రుద్రహీనుఁడు విష్ణుహీనుఁ డనరు. ౧౯౨

క. కావున శక్తియె హేతువు
గావుట యెఱుఁగంగవలయుఁ, గంజజ! శక్తిక్
నీవుం గూడిన సృష్టిం
గావింపఁ గలాడ వగుదు, కడుఁ బెద్దవునుక్. ౧౯౩

ము. హరియుక్ శంభుఁడు నింద్రుఁడుక్ హిమకరుం డాదిత్యుఁడుం ద్వష్టయుక్
నమణుండుం బవనుండు శక్తియుతులై భాసింతు, రాశక్తిచే
నరియింపంగ సమర్థ మూ ధర, తదాకారంబె లేకున్న నీ
నరియుక్ శేషుఁడుఁ గూర్మ మొక్క- యణుమాత్రం బూనఁగా నేర్తురే?

క. నా కిచ్చ కలిగెనేనిఁ
లోకంబుల జలము పీల్చి లోఁగొందుఁ ద్రుటిఁ,
బోకార్తు నా విభావసు,
వీకఁ స్తంభింతుఁ బవను వివిధచరములఁ. ౧౯-౫

వ. మఱియుఁ జతుర్ముఖా! తత్త్వంబు లసత్తులై యుద్భవించుచుండు నని శంకింప వలవదు. ఘట కపాలాదులకుఁ బ్రాగభావ ప్రధ్వంసాభావంబులుం బోలె విద్యమానంబు లగు తత్త్వంబులకు నావిర్భావతిరోభావంబులె కాని యుత్పత్తి ప్రలయంబులు ఘటిల్ల నేరవు. ప్రకృతంబున నీయెడఁ బృథివి కానంబడ కున్నను, నయ్యది పంచభూతంబులుగ నయ్యె నని యెఱుంగ నగు. ౧౯-౬

తే. ఇదిగో కొనుము మహత్తత్త్వ మేడు తెఱఁగు,
లదియు శాశ్వతము క్షణిక మదియె శూన్య
మగును, నిత్యం బనిత్యంబు, నది సకర్తృ
కం బహంకారజనకంబు, కమలభవుఁడ! ౧౯-౭

తే. ఇ ట్లహంకార మాదిగా నేడు తెఱఁగు
లగు మహత్తత్త్వము గ్రహించి యఖిలభూత
చయము రచియింపు మబ్జజా! చనుఁడు మీరు
స్వస్వవిధులఁ దీర్పుఁడు దైవభావితు లయి. ౧౯-౮

చ. ఇదె భవదీయశక్తిఁ గొనుమీ చతురానన! చారుగూఢ సం
మ్మద దరహాసినిఁ విమల మాల్యవిభూషణ భూమితఁ శుభ్ర
స్పద సమధిష్ఠితాసన సువాసిని దివ్యమహాసరస్వతిఁ
ముదిత రజోగుణాన్వితఁ; నినుఁ నహచారిణిఁ జేయు భజించెదఁ దగన్.

చ. ఇదె నినుఁ గూడి వీడక చరించు పరాంగన నావిభూతి సు
మ్మిది, యవమాన్య గాదు, హృదయేశ్వరిగాఁ బ్రియగాఁగఁ బూజనం
బొదగ నెఱింగి దీనిఁ గొని సత్యనివాసము చేరఁబొమ్ము, త
త్పదవి మహత్తత్వబీజ సముపాత్త చతుర్విధ సృష్టి సేయుమా.

తే. కాలకర్మ స్వభావముల్ కారణములు
జగతి కంతయు నన్న సూక్ష్మం బెఱింగి
లింగకోశమునుండి వేర్చేసి సకల
జీవులఁ జరాచరంబుల సృష్టి సలువు. —౨౦౧

వ. సరసిజగర్భ! నీకు హరి జాప్యుఁడు, సత్త్వగుణప్రధానుఁడై
పరగుటఁ బూజనీయుఁ డగువాఁ, డెపు డెప్డు విపత్తు గల్గు, నా
తరుణములక్ ధరించి యవతారములక్ బహుభంగి దైత్యసం
హరణ మొనర్చు; శంభుఁడు జనార్దనుఁగోడయి యుండు సర్వదా.

క. సురలను సృష్టింపుము; త
ద్భరణము నై)వర్ణ్యవిహిత బహుయజ్ఞములక్
జరిపింపుము; మన్నామ
స్మరణం బమరులకుఁ దుష్టి సలుపుం గాతక్. —౨౦౩

క. శర్వుఁడు తమోగుణాఢ్యుఁడు
సర్వముఖంబుల నతండు సంపూజ్యుండౌ
నీర్వాణుల నాశక్తులు
పర్వి దిగంతరములందుఁ బాయుక కాచున్. —౨౦౪

ఉ. ఈవిధి నాన తిచ్చి భువనేశ్వరి, నాకు నవార్ణమంత్రదీ
క్షావిధి తీర్చి, ధ్యానపరిచర్యలు తెల్పి, వచించె నిట్లు: మం
త్రావళి నుత్తమం బిది, హృదంతరవీథి సదా ధరించి, త
ద్భావన సర్వకార్యముల వర్తిలు; శ్రేయము దాన జేకుగున్.

తే. అట్లు కరుణించి నన్ను నయంతరమున
నాబగన్మాత భువనేశి యాదిశక్తి,
హరి కొసఁగుచుఁ మహాలక్ష్మి, ననియె నిట్లు,
చెలఁగ శోభన రుచిర శుచిస్మితంబు. —౨౦౬

శా. దీనిం గ్రీడకు నీ కొసంగితిని బ్రీతిన్ శ్రీమహాలక్ష్మి, ల
క్ష్మీనారాయణయోగ మిప్పు డిటులక్ సిద్ధించె, నీదానురక్

స్థానంబందు ధరింపు దీని నెపుడుఁ, సర్వార్థముల్ చేకుఱుఁ,
శ్రీనారాయణ! దీని నేమరక పూజింపం దగుఁ సర్వదా. 202

ఆ. నీవు విధియు శివుఁడు నిజము మద్గుణజాతు
లగుట సర్వమాన్యు లగుదు రెపుడు,
ముగుర భేద మెన్ను మూఢచేతస్కులు
నిరయగాము లగుట నిక్కువమ్ము. 203

క. హరియే సాక్షాత్తు శివుం
డరయంగా శివుఁడె తాను హరియను వాఁడుఁ
మఱియుం ద్రుహిణుం డట్లే
మెఱయుఁ భేదంబు లేక మీయిచ్ఛలఁ గో. 204

తే. వరలు పరమాత్మచింతనాపాది సత్వ,
మది ప్రధానగుణంబు నీకంబుజాక్ష!
తక్కు రెండు గౌణములు; పెంపెక్కుము మఱి
లక్ష్మ్యధీశుండ రజోగుణోల్లసితుండవయి. 205

ఉ. మాధవ! నీకొసంగెద సుమంగళమంత్రము, మాగ్బీజసంయుతం
మాధిగతంబు మాయ తుదియై విలసిల్లెడు దాని, దాసనున్
ద్దీథముఁ గూర్చి సంతతముఁ గీర్తనసేయు, జపింపు భక్తిస్ఫు
ద్వీధి ధరించి; కామనలు తీర్చు నిదే మఱి మోక్షదంబు నీ. 206

ద. నైకుంఠమున రమింపు యు
థాకామ మనాది గాఁగఁ దలఁచుచు నన్నుఁ,
మీ కుండదు మృత్యుభయము
నాకడుపున నెల్ల లయ మొనర్చెదు వఱకుఁ. 207

తే. శ్రీమహాకాళి నిచ్చుచు శివున కవలఁ
బలికె సమ్మోహనంపుసోనలా పలుకు లిట్లు,
త్రిగుణరూపిణి యయి ప్రకృతిస్వరూప,
నిర్గుణాత్మిక యయి పరానిష్కలాఖ్య. 208

క. హర ! దీనిని గౌరి మనో
హరిని మహాకాళిఁ గొను విహారము సేయుం
గ, రచింపుము కైలాసం
బు, రుచించెడునట్టిరీతిఁ బొందుము సుఖముల్. 1౧౯

తే. తమము ముఖ్యంబు నీకు, సత్త్వము రజమ్ము
గౌణగుణములు, రాక్షసాక్రమణవేళఁ
దమము రజమును గొనుము, సత్త్వంబుఁ బూను
తప మొనర్పఁగఁ బరమాత్మఁ దలఁచువేళ. 1౨౦

క. త్రిగుణులే మీ రెల్లఁ ద్రిగుణాత్మకముగాని
వస్తు వీసంసృతిఁ బడయ లేము;
దృశ్యంబు నిర్గుణం బెటు లౌను? బరమాత్మ
నిర్గుణుం డతఁడు కంటి కగపడఁడు;
సమయానువర్తినై సగుణ నిర్గుణ నేను
కార్యం బెప్పుడుఁ గాను, కారణమునఁ;
సర్వకారణ నౌట సగుణ నౌదును, బుసు
షాంతికంబున నిర్గుణాత్మ నౌదు;

సత్త్వబలమ నహంకారజన్మ మగును,
త్రిగుణము లహంకృతిని సంప్రవిష్టితములు,
దానిచేత మహత్తత్త్వ మూను జన్మ,
మదియె బుద్ధి యనంగ విఖ్యాత మగును. 1౨౩

తే. దాన దన్మాత్ర లుదయించు, వానివలన
నేను భూతంబు లేను కర్మేంద్రియములు
నైదు జ్ఞానేంద్రియంబులు నవల మనసు
గలిసి పదియాఱు కారణకార్యగణము. 1౨౪

క. చనుఁడీ ముగురు విమానం
బున నిలయంబులకుఁ, జేసి బూనుఁడు విధులన్,

నను స్మరియించినమాత్రం
బున దర్శన మొసఁగి విషమములు హరియింతుఁ. —౨౧౮

క. స్మరియింపుఁడు నన్ను సదా,
స్మరింపుఁడు సనాతనుఁ డనఁ జను పరమాత్మ,
నిరతము మా యిరువుర సం
స్మరణంబునఁ గార్యసిద్ధి సాధ్యముసుండీ. —౨౧౯

చ. సెల వటు పొంది, శక్తులను జేకొని, శ్రీభువనేశ్వరీ మహో
జ్జ్వలభువనంబు రూపము ప్రభావము నద్భుత దర్శనోక్తులుం
దలఁచుచునే విమానమును దాసి కనుంగొనునంత ద్వీపమే
గల పొడ గానరాదు, శివఁ గానము, కన్పడ దా సుధాబ్ధియుఁ.

క. పరికింపఁ ద్రిమూర్తులముం
బురుషాకృతు లొంది మరలఁ బొడకట్టితి, మా
ర్పుర మెక్క విమానం బది
హరి మధుకైటభులఁ ద్రుంచినటఁ జేర్చెఁ ద్రుటిలోఁ. —౨౨౧

తే. నారదా! నేను విష్ణుండు గౌరివిభుఁడు
నట్టి దేవీప్రభావంబు నరసినార
మంచు వివరింపఁ బ్రీతుఁడై యతనిసుతుఁడు
నారదమహర్షి ప్రశ్నించె నలువ నిట్లు. —౨౨౨

తే. ఆదిపురుషుండు నిర్గుణుం డచ్యుతుండు
కనుల కగపడెనో మఱి, కన్నశక్తి
త్రిగుణమో, నిర్గుణాత్మయో, తెలుపు తండ్రి!
వానిరూపంబు తెలుపుము దానిరూపు. —౨౨౩

క. శ్వేతద్వీపమునందు మ
హాతపము మఱియు మఱియు నతితీవ్రగతిఁ
దా తా! చేసి, మహత్తులఁ
బూతుల సిద్ధులను, గంటిఁ బొందఁగ దానిఁ. —౨౨౪

ఏ. ఇవ్విధంబున నిజతనూద్యుతివిజిత పారదుం డగు నారదుం డడిగినఁ
ద్రయీసదనుం డగు చతుర్వదనుండు దరహాస వికసిత ముఖ కల్హా
రుం డయి సంశయ నివారణ నిపుణంబులగు సత్యవచస్స్ఫురణంబుల
నిట్లని నుడువం దొడంగె. 2-23

క. రూపము లేనిది నిర్గుణ,
మేపగిదిం దానిఁ గనుల నీక్షింప నగున్?
రూపము గల దెల్లయు నిల
రూపింపుము నశ్వరస్వరూపము గాఁగన్. 2-24

తే. నిర్గుణం బగు నల శక్తి దుర్గమంబు,
నిర్గుణుం డగు పురుషుఁడున్ దుర్గముండు,
భావనామాత్ర సాధ్యులు కేనలమ్మ,
జ్ఞానగమ్యులు మునులకు ధ్యానపదులు. 2-25

క. ప్రకృతియుఁ బురుషుఁ డనాదుల
వికృతు లనంతులు నచింత్యవిగ్రహు, లుదా
నొక నమ్మిక వారలచే
నిక సాధ్యం, బదియె లేక లేదు తెలియుఁగన్. 2-26

ఏ. మఱియు సర్వభూతాత్మకం బయిన పరమచైతన్యము సర్వగతం
బయి, తేజోరూపంబున నెల్లజీవుల ననవాయంబై యుండుఁ;
గావునఁ బ్రకృతి పురుషు లిరువురును సర్వగతులు సర్వవ్యాపకులు
నని యెఱుంగుము. చరాచరాత్మకం బగు సంసారంబునఁ దద్వి
రహితం బగునది రవంతయుఁ గానంబడదు. సర్వదేహంబులయందు
మిశ్రీభూతులై వెలుంగు ప్రకృతి పురుషు లిరువురు నిరంతరైకానస్థా
గతు లవ్వటంజేసి చిన్మయులు నిర్గుణులు నిర్మలులు నగు నవ్వారల
నేకరూపులుగ నుపాసింపవలయు. దానంజేసియ, బ్రహ్మవేత్తలు
మాయావిశిష్టం బయిన బ్రహ్మమే శ్రీదేవీపదవాచ్య మని యుపదే
శింతురు. 2-27

తే. అల్ల శ క్తి యెదో, పరమాత్మ వాఁడె;
పురుషుఁ డెవ్వఁడో, యుల శ క్తి పరమ యదియె;
సూక్ష్మ మగు నంతరంబేనిఁ జూడఁబోరు
వేదవేదాంగవిదు లగు విమలమతులు. ౨౩౦

క. నారద! యీవిశ్వ మహం
కారమునఁ జరాచరాత్మకం బయ్యె, నహం
కారజగుణవృతచిత్తం
బేరీతిని నిర్గుణంబు నెఱుఁగం జాలున్ ? ౨౩౧

క. గుణవిచ్ఛేదము కానిది
కనఁగా నల నిర్గుణం బగమ్యం బది; యే
జనున కహంకారము చనఁ,
గను నాతఁడు చిత్తమం దకల్మషవృత్తిన్. ౨౩౨

క. అది విని నారదుఁ డడిగెను,
విదితంబుగ సా త్వికాది వివిధగుణము లె
ట్లుదితం బయ్యెఁ? స్వరూపం
బెది వానిది? ముక్తి దేసియెఱుక లభించున్? ౨౩౩

ఉ. అని యడిగిన నారదునకు బ్రహ్మ యి ట్లనియె. ౨౩౪

క. త్రివిధాహంకారసము
ద్భవ మగు శ క్తిత్రయంబు వరుసఁ జ్ఞానం
బవు సా త్వికిని, క్రియాత్మిక
మవు రాజసి, ద్రవ్యశ క్తి యగుఁ దామసిచేఁ. ౨౩౫

సీ. వానికార్యంబులఁ వాక్రుత్తు వినుఁ యథా
తత్త్వంబుగా నారదా ! మహర్షి,
పంచభూతేంద్రియ సాహంకారజాతమా
ద్రవ్యశ క్తిని సముద్భవము లగును.

శబ్దంబు మఱియు స్పర్శము రూప రస గంధ
వాచ్యమౌ తన్మాత్ర పంచకంబు;
శబ్దగుణక మాకసము, స్పర్శగుణకము
వాయువు, వహ్ని రూపగుణకమ్ము,

రస రస గంధ గుణములు వారి పృథ్వ్
తెఱుగుమివి సూక్ష్మములుగ, నీమెల్ల పడియు
మిళితమై ద్రవ్యశక్తి సన్మేళ మొంది
తదనువృత్తిక సర్గమౌ దామసమున. —33½

రాజస్వహంకార బీజక్రియాశక్తి
జాతమౌ వస్తుసంచయము వినుము,
శ్రోత్రంబు త్వక్కు చక్షు ర్ఘ్రాణ జిహ్వాలు
నన నొప్పు జ్ఞానేంద్రియంబు లైదు,
వాక్పాణి పాదముల్ పాయువు గుహ్యంబు
ననఁ బడు కర్మేంద్రియంబు లైదు,
ప్రాణాపానంబు వ్యానం బుదాన స
మానముల్ వాయువు లేను గూడి

యైదు పదియును రాజసాఖ్యాన సర్గ
మగుఁ గ్రియాశక్తిమయ సాధనాళిమాత్ర
మని యెఱుఁగు మి వెల్ల; సమస్తమునకుఁ
జిదనువృత్తి యుపాదానపదము సుమ్ము. —33½

తామసాహంకార జాతమౌ జ్ఞానశ
క్తిని బుట్టు నల వస్తుగణము వినుము,
శబ్దాదేంద్రియంబుల కేనింటికిని దిశల్
వాయువు సూర్యుండు వరుణుఁ డశ్వి
నులు నగ్ని స్థానరూపులు దేవతావంచ
కము, నట్ల చంద్రుండు కంజజుండు

రుద్రుండు క్షేత్రజ్ఞరూపుండు నను నల్వు
రంతఃకరణరూపమైన బుద్ధి
లోనయిన దానికి నధిష్ఠానమైన
దైవతము లివి మనసు [illegible]వు చేయఁ
బదియు నై దగు; నీరీతిఁ బరిఢవిల్లు
సాత్త్వికాఖ్యాక సాత్త్విక సర్గవిధము. [illegible]

క. స్థూలం బన సూక్ష్మం బనఁ
గ్రాలుం బరమాత్మరూపకద్వయము, మల జ్ఞా
నాలోకం బగు రూపం
బోలి నిదానంబు సర్గనోదంచితమ్ము. [illegible]

క. ధ్యానాదిసాధకునకుఁ
బూనం దగు స్థూలరూపబుద్ధియె; యదియే
కానఁగఁ బురుషుని సూక్ష్మం
బైన స్వరూపం బటందు రాత్మజ్ఞులో. [illegible]

శే. నాశరీరము సూత్రసంజ్ఞను వహించుఁ,
బలికెదను స్థూలమూ సెరబ్రహ్మతనువు
విస్తరంబుగ నింక, నోపినవిధాన
వినుము, నారద ! ముక్తుఁడో వినినవాఁడు. [illegible]

శే. భూతసూక్ష్మంబు లని నేను మున్ను పల్కి-
నట్టి తన్మాత్ర లే యుగు నైదుభూత
ములుగఁ బంచీకరణకార్యములుపను,
వినుము పంచీకరణ మార్గ వినయణంబు. [illegible]

క. ముంనుగ రసతన్మాత్రను
బొందించి మనంబునందు, భూతాంశగణం
బిందుల వేర్వేఱుగఁ జే
ర్పం, దగ నుదకంబు పుట్టు రసమయ మగుచుఁ. [illegible]

క. ముందు మనస్సులోఁ బొందించి యుల రస
తన్మాత్ర, రెండుగా దానిఁ జేసి,
యందులో నొకభాగ మట్లుంచి, రెండవ
భాగంబు నాల్గుగాఁ బంచి, యట్ల
తక్కిన భూతంబుల తన్మాత్రలను గూడ
రెండుగా నొకటి నాల్గిటిగఁ జీల్చి,
నీటి రసము సాటిబాలునఁ దక్కిటి
భూతాళి యష్టాంశములను జేర్ప,

నుదక ముదయించు, రసమునఁదుఁడి చీల్చి
నట్టి నాలుగుభాగమ్ము లట్ల మరల
నితరభూతతన్మాత్రల నెసఁగి కలియు
భూతసన్మాత్ర లవి మాఱు భూతములుగ. —౨౮౮

క. ఇట్లు వే ర్వేఱుగఁ బంచభూతసంభవనమై, యవ్వానియందు నధిష్ఠాన
ముగాఁ జైతన్యము ప్రవేశించినంతన, యహ ముదయించు. —౨౮౯

క. ఆ యహ మను నభిమానం
బాత్మత్వంబైన నదియె యాద్యం డగు నా
నాయుఁడు డనియు ననంబడుఁ,
బాయక వైశ్వానరాఖ్య ప్రభితుఁ డతండౌ. —౨౯౦

సీ. భూతముల్ పూర్వోక్తరీతి ఘనీభూత
రూపిత విస్పష్టరూపము లయి,
యొక్కొక్క భూతంబు కొక్కొక్క గుణము ప్ర
ధానంబుగ గుణవృద్ధముల యగును;
నాకాశమున గుణంబగు శబ్ద మొక్కటె;
స్పర్శమ్ము శబ్దమ్ము వాయువునకు;
శబ్దంబు రూపంబు స్పర్శంబు నా మూఁడు
గుణము లౌ నగ్నికి గుణము లగుచు;

జలమునకు నాల్గు గుణములౌ శబ్ద మనఁగ
స్పర్శమును రూపగుణము రసం బనంగఁ;
బృథివి కైదు గుణంబులై వెలయు గంధ
శబ్దరూపములో రసము స్పర్శం బనంగ.

శా. అట్లు మిళితమై పుట్టు బ్రహ్మాండ మెల్ల
సర్వజీవాళి మేళనజాత మగుచు
సకలము నజాండ మిది; జీవజాతు లెల్ల
నెనుబదియు నాల్గు లక్షలై యెసఁగు నచ్యు!

సత్వాదుల స్వరూపము

క. వివరించితి సర్గం, బిఁక
వివరింతు గుణస్వరూప విధములో వినుమా,
భువి సత్త్వము ప్రీత్యాత్మక
మవు, నా ప్రీత్యుద్భవంబు నగును సుఖమునఁ.

ఉ. శాంతియు శౌచ మార్జవము సత్యము లజ్జ దయాస్వభావముఁ
సంతసముఁ దయా ధృతులు సంతతతుష్టియు శ్వేతవర్ణమం
దెంతయుఁ బ్రీతి ధర్మమున నిష్టము సత్తున సిందుశేఖరుఁ
త్యంత మసత్తునఁ విముఖతాప్తియు సాత్త్వికలక్షణంబు లౌ.

క. తత్త్వం బెఱిఁగిన మానులు
సాత్త్విక మన మఱియు రాజసము తామసమున్
ప్రీత్యాకారప్రత్యే
కత్వమున వచింతు రార్ద్ర కోలు నటించున్.

ఉ. రక్తముచాయ రాజసము రాజిలు, నప్రియకారి యాటసే
బ్రోక్తము దుఃఖయోగము తదుద్భవకారణ మంచు, దానసం
ద్రిక్తత మానగర్వములు ద్వేషము ద్రోహము స్తంభముఁ క్రూర
యుక్తియు నిద్ర కల్లు; నివి యొప్పును రాజసలక్షణంబు లౌ.

క. వెలయుం దమంబు రంగున
నలు పగుచు, విషాద మోహనప్రద మది యె
ట్లుల గుర్తింపంగాఁ దగుఁ
దెలిపెదఁ, దల్లక్షణంబు దెలియుము వత్సా! 113

సీ. ఆలస్య మెం దుండు, నజ్ఞాన మెం దుండు,
నతినిద్ర యెంతు, దైన్యం బ దెందుఁ,
గార్పణ్య మెం దుండుఁ గౌటిల్య మెం దుండు,
భయ మెందు నుండు, వివాద మెందు,
రోష మెందుల నుండు, నైషమ్య మెం దుండు,
నెం దుండుఁ బరదోష మెన్నుచుంట,
వేదశాస్త్రసియుక్త విధులందు నాస్తిక
బుద్ధి యెం దుండు వివృద్ధ మగుచు,

నందుఁ దామస మగు శ్రద్ధ యావరించి
ననుచు నీ లక్షణంబుల నరయుఁ దగును
బుద్ధిమంతుఁడు; లెస్స నీబుద్ధి గనుము,
పరగు నిది పరతాపోపపాదక మయి. 114

తే. కేవలము సత్త్వగుణమును
గేవలము రజోగుణంబుఁ గేవలతమమున్
లే సెం, దన్యోన్యాశ్రయ
భావంబున నవి విమిశ్రవర్తనఁ బొదలున్. 115

ఉ. శ్రేయసాకాముఁడు సత్త్వ
స్థాయసూర్తిఁ వెలుంగఁ బదరించి, రజ
స్సాయమన మొనర్చుచు, నె
ట్లో యుడఁపంగఁ గడఁగుఁ దమఉద్రేకంబున్. 116

ఉ. ఒక్కటి పెం పొందిన మఱి
తక్కటి రెండును వికుద్ధధర్మ్మ లగుటచే

ను క్కటి శమియించును, వినుము
వక్కాణించెదను వత్స! వానివివరముల్.

క. వినినంతమాత్ర నెవ్వఁడుఁ
గనినంతనునేని జ్ఞాని కాఁ డచలంబై
యనువుగ ఫలజనకం బగు
ననుభవ మది లేక, నిక్కమయ్యు తనూజా!

ఉ. ఒక్కఁడు పుణ్యతీర్థమహిమోక్తి వినం గని శ్రద్ధ మీఱఁ దా
నొక్కఁడి కేఁగి క్రుంకు లిడి యుర్వి విధంబున దానధర్మముల్
పెక్కులు రాజసమ్ము లొనరించి గృహాగతుఁ డయ్యె; వానికే
నొక్కట! కామమాదియగు నారిపుషట్క మడంగ దింతయున్.

వే. పాపదేహవికారరూపంబు లైన
కామరాగాదికం బడంగనిది తనువు
పాపభూయిష్ఠమేకద, వానితీర్థ
సేవయును వృథ యయ్యెఁ గేవలమ్ము.

ఉ. కర్షకుఁ డొక్కఁడుండు తనుకష్టము నోరిచి నల్లనేల సం
కర్షణముం బొనర్చి సరిగాఁ దగి విత్తులు చల్లి వారిసం
వర్షమొనర్చి రేఁ బవలు దానిని బాయక కాచియుం దుదిన్
హర్షముతో హిమాత్యయమునన్ నిదురించెను బంటవేళలో.

క. అకటా! వనమున వ్యాళ్ళూ
దికములు శలభములుఁ బైరు తిని వేసె, నసు
త్కృకృత మెజియఁగా నా క
న్నకుఁ డాసించిన ఫలంబు సర్వం బడఁగెన్.

క. ఒక్కనితీర్థశ్రమ, మిం
కొక్కనికృషి, యిట్లు నిరుపయోగము లగుఁ, బెం
పెక్కును శాస్త్రవిలోకన
మెక్కడ సత్ఫలము విరాగ మెసఁగు ఫలంబై.

తే. సత్త్వమొక్కవయై రజస్తమము లడంచుఁ,
దమము సత్త్వమ్మునను రజోభ్యుదయ మడంచుఁ,
దమము పెరిగి యడంచు సత్త్వంబు రజము;
నవ్వు డగు విరాగ లోభ మోహములు వరుస. 242

ఉ. సత్త్వము వృద్ధి గన్న, స్థిరసంస్థిత మౌ మతి, ధర్మమందు లో
లత్వము సత్త్వభోగవిమలత్వము యాజ్ఞికకర్మలందు నా
సక్తత్వము వృద్ధి గాంచు, నిరతంబు సుఖగ్రహణం బొనర్చెడిన్
సాత్త్వికవిత్త మొక్కఁ డె, రజమ్మును నొంచి తమస్సు నోర్చెడిన్.

ఉ. రాజసమైన శ్రద్ధ ప్రబలం బయిసంత, సనాతనంబులై
భ్రాజిలు ధర్మముల్ వదలువాంఛ జనించుఁ, గ్రమప్రవృద్ధపౌ
రాజసవిత్తవర్ధిసము రాజసభోగసుఖేచ్ఛ, దానితో
సాజము నిర్గతం బగుట సత్త్వముఁ దామసముఁ గ్రమంబుగా.

ఉ. ఎప్పుడు తమం బెసంగు నప్పుడే శ్రుతియందుఁ బ్రమాణబుద్ధియున్
వ్యపగత మౌఁ, బొనర్చును ధనాత్యయు మెల్లెడ. ద్రోహియౌ, విలా
సపరుఁడునై శమం డగు, సశాంతుఁ డగుఁ, గృశించుఁ, రాజసం
బుపశమ మంద సత్త్వమును నొక్కట, దుర్మతి క్రోధనుండు నౌ.

తే. సత్త్వ మేనిఁ దమస్సు రజస్సునేని
నొంటిగా నుండ, వన్యోన్య మంటియుండు;
నం దొకటి తక్కఁ దొంటి రూపొందఁ జేయు,
మిథునసధర్మంబు లవి యని కథితము లగు.

తే. మృత్తుచేఁ గుండ, కుండచే మృత్తు నెట్లొ,
యజ్ఞదత్తుండు దేవదత్తాహ్వయుండు
నొక్కపని యెట్లు సేతురో, యుగ్మభావ
మవియుఁ బూనును స్త్రీపుపుంభిన్నయువలె.

ఉ. అట్లు పలుకు బ్రహ్మ నడిగితి, సంతృప్తి
నొందకుంటిని మధురోక్తులు విసి,

మఱియుఁ దెలుపు గుణసమగ్రరూపంబును,
బుద్ధి పరమశాంతిఁ బొందునట్లు. —౨౭౦

గుణస్వరూప నిరూపణము

తే. అట్లు లడుగు నారదుసల్కు లాలకించి
యా రజోగుణసంభూతుఁడగు విరించి,
యాదరం బొప్ప నీక్షించి యాత్మజాతు
వంక, వివరించె నీరీతి సంక, వినుము. —౨౭౧

క. గుణముల నిండగు రూపం
బనువర్ణింపంగ సాధ్య మగునే నా, కై
నను నది నానేర్చినవ
ట్టను దృష్టాంతముల స్ఫుటపడుఁ, వినుఁ దానిఁ. —౨౭౨

చ. పొలఁతి యుశేషభూషణ విభూషితయై లలితాంగియై స్మితో
జ్జ్వల యయి హావభావవిలసద్వపుయై పతికిం బ్రియంబు మి
క్కిలి పచరించు, బంధుతతికిం బ్రమదం బొనఁగూర్చు దల్లిదం
డ్రులకు, నదే సపత్నికిఁ గడుం గలిగింపఁ జెఱోకమోహముల్! —౨౭౩

ము. మధదంతావళబృంహితం బగుచు భ్రామ్యద్వాజిహేషారవా
స్పదమై స్యందనఘీమిఘూష మయి యాసాశ్వల్యత్పదాతప్రథా
పదమై వాహిని చోరలుంఠిత భయభ్రాంత్యాపనోదక్షమం
బదియే దస్యుజనాళికిఁ భయవిమోహోపాదియై యొప్పదే! —౨౭౪

ము. ఘనతిమిరావగుంఠితము గర్జనఘోరతటిద్ఝంబు దు
ర్దిన మది విత్తుకైతు నలరించి, యనావృతగేహవాసులో
జనుల నలంతవెట్టి యనిశంబును భ్రాంతిభర్తృకాజనం
బున కెడలేని యార్తియు విమోహభరంబుఁ గరంబు గూర్చదే!

క. గుణ మేదియు నొంటిగ నెం
దును నుండంబోదు సుమ్ము, తోడై యుండుం;

గనుక, సుఖంబును దుఃఖం
బును మోహమునట్లు యునియు మూఁడుం గూర్చున్.

ఉ. సత్త్వగుణంబు నిర్మలము స్వచ్ఛమునై విశదప్రకాశకో
భాత్వముతోడ నొప్పు; నది వర్ధిలుచున్న లఘుత్వ మొందు, లో
లత్వము మాసెడిన్, విషయులంపటవృత్తి తొలంగు, సత్కథా
విశ్వాసము పుట్టిపూఁ, గొనవు వెన్కటివృత్తుల నింద్రియావళుల్.

క. చంచలచిత్తము జృంభా
ప్రాంచితదేహంబు స్తంభపరవశమనముం
గాంచకగ నగు జనంబుల
మించునెడ రజోగుణంబు నేదుర మగుచున్.

క. కలి నన్వేషించుచుఁ జా
పలమున మది శాంతి లేక భ్రమియింపంగాఁ
గలిగెడి కొత్కెల బరునై
తలఁకును నింద్రియగణంబు తమ నేపొందన్.

ఉ. ఇట్లు గుణవిస్తరంబు వచింప సృష్ట,
నారదుఁడు ప్రశ్న చేసె; గుణత్రయంబు
భిన్నలక్షణంబు వియద్వన్హి, యొక్కట
మిశ్రమై యెట్లు కార్యముల్ సలుపు ననుచు.

వ. అని యడిగిన నారదునకు బ్రహ్మ యి ట్లనియె.

ఉ. వ్రేలము వర్తి యగ్నియు నితాంతము వైకులు భిన్నధర్మసం
శాలులు నయ్యు నొండొకట సంగతమై వెలుఁగొంది దీపమై
చాలవె పాఱఁద్రోల ఘనసంతమసంబు దిగంతసీమ, కా
లీల గుణత్రయంబుఁ బొనరింపఁగఁ జాలును గార్యజాలముల్.

వ. అని పితామహుండు నాకుఁ దెలిపె నని నారదుండు, వ్యాసునితో
మఱియు ని ట్లనియె.

క. వ్యాసమునీంద్రా! సత్యన
తీసుత! వినుఁ గారణములు త్రిగుణములే సు
మ్మా సృష్టి కెల్ల, నే గమ
లాసనుచే మున్ను విన్న దదియే వత్సా! 237

తే. ఇట్లు మున్ను నారద సంయమీశ్వరుండు
విస్తరించె గుణంబుల వివరమెల్ల
గాన, జనమేజయా! నీవు దీని నెఱిఁగి
నిష్ఠ మీఱఁ బరాశక్తి నిలుపు మెడఁద. 238

శా. ఆరాధింపుము దాని నాపరమ దివ్యాకార, నెద్దానిచే
నీ గూఢాందిన సర్వముఁ వితతమై యీరీతి భాసించునో,
సారం బేదియొ సర్వనామములకుఁ, సంసాధ్యకార్యాళిభే
దారంభంబుగ నేది నిర్గుణయునై సాకారయై పొల్చునో! 239

క. పురుషుఁడు పూర్ణుఁడు పరముఁడు
నిరీహుఁ డవ్యయుఁ డకర్త నిర్గుణుఁ డీక నీ
పరమమహామాయయె దా
విరచించును సదసదాత్మవిశ్వం బెల్లన్. 240

క. హరి హరు లజుఁ డిన చంద్రులు
పురుహూతుం డగ్ని వాయువులు వరుణాదుల్
సుర లెల్ల శక్తియుతులై
కరము సమర్థు లటు గాక కదలం గలరే! 241

ఉ. ఆ పరమేశియే జగతి కంతకుఁ గారణమయ్య! భూప! దే
వీపదభక్తిఁ జిత్తము ద్రవింప మఖం బొనరింపఁ బూను, మం
బాపరిచర్యనేత సులభం బఖలేప్సితసిద్ధిదంబు సం
తాపహరం, బసంతకరుణామయ యీశ్వరి సత్త్వమూర్తి సుమా. 242

ఉ. దానినె మున్ను బ్రహ్మయు సనాశివుఁడుఁ హరి పూజచేసి, సం
ద్దాని జితాత్ములై మునులు ధ్యాన మొసర్తురు మోక్షకాంక్షులై

దానవవిమోహనాయనము విధాత పితామహనముగాఁ బ్రసంగమా
ర్థాన వచించినంతనె నవంబు లసాధ్యములైన నీయదే! ౨౯౦

సత్యవ్రత చరిత్రము

తే. వినుము సత్యవ్రతుం డను విప్రుఁ డొకఁడు
బీదుహీనంబుగా భయవిహ్వలుఁ డగుచు
పలుక 'నై యై' యటంచు నాపరమమూర్ఖుఁ
జలిసెఁ గవిరాజు దేవి ప్రసన్న యగుచు. ౨౯౧

క. దేవీనామమహత్త్వము
భావితముగ మూకు నెపుడుఁ బ్రత్యక్షముసు
మ్మా విమలకథాముఖమున,
నా, వేదవ్యాసుఁ గాంచి నయు మెసలారక్. ౨౯౨

౯. జనమేజయుం డా సత్యవ్రతునికథ వినవలతు నానతి మ్మని వేడిన
వ్యాసుం డి ట్లనియె. ౨౯౩

౯. వినిపింతుఁ గౌరవేశ్వర!
మునులసమాజమున నేను మును విన్నది పా
వనము మనోహర మతిశో
భన మద్భుత మగు పురాణవరకథ, వినుమా. ౨౯౪

౯. కురురాజ! మున్నొకానొక
తతి నేఁ దీర్థాభినిరతిఁ దరలి మునినిరం
తరసేవ్యము నైమిశవని
కరిగి మునీంద్రులకు నెఱిఁగి యచట నిలిచితిక్. ౨౯౫

౯. అందుండి రపుడు సనక స
నందను లాదిగల బ్రహ్మానందనులు చిదా
నందులు జీవన్ముక్తు ల
నంతవ్రతోద్ధతు లనేక మహానిజసములుక్. ౨౯౬

క. వేదవిదుల్ వేదవ్రత
వేదులు వేదాంతవిదులు వివిధాధ్వరసం
పాదితపుణ్యులు శౌచా
మోదులు మును లా సమాజమునఁ గల రనఘా! ౨౯-౭

క. ఆ పుణ్యసమితిలో బహు
ధా పుణ్యకథాప్రసంగతతి నడువంగా
నాపరిమత్తను వినయా
లాపుఁడు జమదగ్ని యిట్టులం బ్రశ్నించెన్. ౨౯-౮

క. ఇందరు మహానుభావులు
నిం దొక్కటఁ గూడియుంట నెంతయు మదికిన్
విం దయ్యె నాకుఁ గల్గిన
సంజేయము దీర్పరమ్య సదయహృదయులై. ౨౯-౯

క. చేరఁగ సుఖసేవ్యుండై
కోరిక లెల్లయును వేగఁ గూర్చెడు విభుఁడై
యారాధనీయుతమఁ డగు
శ్రీరమ్యుఁడు వేలు పెవఁ డొసల విచ్చెదఁగో! ౨౯-౧౦

క. అట్టిఁడు బ్రహ్మనొ, విష్ణువొ,
గట్టులదొరకూఁతుమగఁడొ, కాకిందుఁడొ, యు
ద్భూట్టో, సమీరణుఁడొ, ధన
రాట్టో, కుమారుఁడో, యినుఁడొ, రజనీపతియో! ౨౯-౧౧

గు. మునిగోష్ఠిక జమదగ్ని యీవిధిని మోడ్పుంగేలుతో సందియం
బును దీర్పుం డని వేఁడుకొన్న వచనంబుల్ లెస్సగా లోమశుం
డను మాసీశ్వరుఁ డాలకించి సభలో నత్యాదరం బొప్ప నా
తని సంబోధన చేసి పల్కెను సమాధానంబు నీరీతిగా. ౨౯-౧౨

సీ. శుభ మిచ్చయించెడి శుద్ధు లెల్లరకును
సంసేవ్యతమ పరాశక్తి యొకటె,

యదియే ప్రకృతి యాద్య యదియె సర్వగ శివ
యదియె బ్రహ్మాదిమహత్తత్త్వజనని,
సంసారపాదప సంతతి కదె మూల,
మదె సమస్తము దాల్చు నఖిలధాత్రి,
స్మరణంబుచే సముచ్చారణ వరదాత్రి
యద్దియే కరుణారసార్ద్రిమూర్తి,

యీపరేశి మహత్తత్త్వబోధాతిభూమి
యయిన యితిహాసమును మునులార! వినుడు,
ద్విజుడొకండు డెబ్బు శుభము ప్రాపించే నేన
లాక్షరోచ్చారణముమాత్ర; నది వచింతు. ౨౯౩

దేవదత్తుండు డసంగ భూదేవుడొకడు
పుత్త్రహీనుండు కోసలభూమిఁ గలడు;
పుత్త్రి కామనతో విధిపూర్వకముగ
వాఁడు కావింప నిష్టి యుపక్రమించె. ౩౦౮

తమసాతీరంబుస నుత్తమమండప మొండొనర్చి దానికి ద్విజుత్తములను సత్రక్రియావి
త్తములను బహువేదవిద్వదాన్యులఁ బిలిచెఁ. ౩౦౫

వేది నిర్మించి, యట యథావిధిఁ బ్రతిష్ఠ
సలిపి చుట్టిని, బ్రత్తేష్టిఁ దొడఁగఁ జేయ,
బ్రహ్మగ సుసంతోత్రహూని, యధ్వర్యుఁడుగను
యాజ్ఞవల్క్యుఁడు, హోత బృహస్పతిగను. ౩౦౬

పైలమునిమఖ్యఁ బ్రస్తోతృపదవి నుంచి,
గోభిలాభ్యు నుద్గాతగాఁ గూర్చె, మఱియు
హూనిసింహుల సభ్యులఁగా నొసర్చి,
వసు మొసఁగె నెల్లరకు విధివత్తుగాఁగ. ౩౦౭

తే. అప్పు డుద్గాత సామగాయనవరిష్ఠుఁ
డందు సప్తస్వరముల సమన్వితము ర
థంతరమ్ము గానము స్వరితమ్ము గూర్చి
సలుపుచుండె మనోజ్ఞసుశ్రావ్యఘణితి. 307

క. ఆసమయంబున బహుళ
శ్వాసంబులఁ జేసి సుంత స్వరభంగము గాఁ
గా, సహియింపక గోభిలు
నీసున ననె దేవదత్తుఁ డిట్లు కుపితుఁడై. 308

తే. మూర్ఖు వైతేమయా మునిముఖ్య నీవ!
యయ్యయో కామ్యకర్మగదయ్య యిదియుఁ?
బుత్తెఱఁ గామించి యజనంబు సేయుప నిటు
లిందు స్వరభంగ మొనరించి తేమనందు? 309

తే. గోభిలుఁడు పల్కె- నిటు బిట్టు కుపితుఁ డగుచు.
మూర్ఖుఁడు శఠుండు శబ్దవిమూఢుఁ డయిన
పుత్తెఱఁ డవయించు నీకు, దుర్బుద్ధి వగుచు
నిట్లు నిందించి యుంట నిర్హేతుకముగ. 310

క. శ్వాసోచ్ఛ్వాసంబుల యు
ద్భాసము సాజము శరీరభాజనులకు, నే
దోసంబును దద్గ్రహణా
యాస స్వరభంగగతుల నంటదు జనులన్. 311

తే. ఆమహాత్ముండు గోభిలుం డటు శపింప,
దేవదత్తుండు తచ్ఛాపతీవ్రవాక్య
భీతుఁడై, యార్తిమార్తి వినీతుఁ డగుచు
వేఁడె ని ట్లని గోభిలు వివిధగతుల. 312

క. అయ్యో మహాత్మా! యే మన
వయ్యా! నినుఁబోటి మహాను లక్రోధనులై

యెయ్యెడలక్ సౌఖ్యప్రదు
లయ్యెదరే, దీని కింత యలుక వలసెనే? 3౧౮

౧౯. సుతుఁడు బడయుకేను సుమహచ్ఛుగావేశ
తపనఁ బొగిలినాఁడ దద్దయు మును,
పిట్లు కరుణ మాలి హింసించెదో మఱి
శాపవాక్కులం బ్రశస్తహృదయ! 3౧౯

౨౦. వినవొకో వేదవేత్తలగు విప్రులు సెప్పఁగ మూర్ఖుఁడైన పు
త్రునిఁ గనుకంటె మే లగు సుతుక్ బడయం గనకుంట నాఁగ, సం
దును బహునింద్యకర్ముఁ డబుధుం డగు బ్రాహ్మణుఁ, డట్టివారిఁ బె
ల్చిన నిజ మూరయం బగు వులక్ గణుతింపఁగవచ్చు, భూసురా!

౨౧. భూదేవుం డిల మూర్ఖుఁ డైనయెడలక్ బూజార్హతల్ లేవు, నె
చ్చోదానార్హత లేదు; కర్మవిధులక్ దూరుం డగుక్ శూద్రుఁ గా
ల్చో దా నట్టుల; నింద్యు నాతనిఁ బవిత్రుల్ చేర రానీక యెం
తే దూరంబున నుంతు రాసనవిధిక్ దేవర్షి కార్యంబులక్.

౨౨. వేదవివర్జితుండయిన విప్రుఁ డగుక్ గరదుండు రాజు; కెం
తే దయు నట్టివాని ఘ్రుఢ దీర్చెడి యన్నము మించి వేఱుగా
నెసయు దాన మీయఁ దగ, దిచ్చిన నారకి యౌను; మూర్ఖునిక్
సాదర మెప్పఁ గర్షకజనంబునఁ గూర్చి మెలంగ నే లగుక్.

౨౩. శ్రాద్ధమున మూర్ఖవిప్రునర్చనముకంటెఁ,
గుశలటంబునఁ జేయు టే కొంత మేలు;
మూఢుఁ డెయ్యెడ దానాదిపూజ లందు,
నాయెడ బుధుండు వసియింపనైనఁ జనదు.

౨౪. వేఁప ఫలింపఁ దథ్యలము విందులు కాకులు మెక్కనేకదా!
యాపగిదిక్ దురాత్ములసుఖార్థమె దుష్టవిభూతి చొప్పడుక్;
ఏపురుషుండు వేదవిదు నిం తలపించు భుజింపఁ బెట్టి, మె
చ్చె పులకింతు స్వర్గమున నాతనిపూర్వులు పూర్ణతుష్టులై.

క. కావున గోపిల! నన్నుం
గావుము, మకలింపు శాపకారితత, మే లా
డా వట్టి సుతునికంటెం,
దావకపదయుగళి వ్రాలినాఁడ దేవా! 3-౨౧

ఉ. గోపిలుపాదపద్మములకుం బ్రణతుం డయి వాఁడు గాఢసం
క్షోభము నొంది చుఱ్ఱనువులు గూరినకన్నుల నిట్లు వేడు న
స్తోభునిఁ గాంచి గోపిలునియాత్మ కరంగెఁ; బ్రకోపనుల్
శోభనులా మహామతు; లశుద్ధులు దుష్టులు కల్పకోపనుల్. 3-౨౨

చ. జలము స్వభావశీతలము చయ్యన వేఁడిమి యెక్కు నెండచే,
జ్వలనునిసోఁకి యోగమున; వానివియోగము నొంది పెంటనే
చలువ యగుఁ; మహాత్ములకు శాంతము పూను మనస్సు లల్లఁ; గో
పిలుఁడుఁ గృపాతరంగిత పవిత్ర వచస్సులఁ బల్కె నిట్టులన్. 3-౨౩

తే. నావచనకారణంబుగా దేవదత్త!
మూర్ఖుఁడై నీకుఁ బుత్త్రుండు పుట్టుఁగాని,
వాఁడు పిమ్మట మతియు విద్వాంసుఁడు నగు
నుడుగుము కలంక నీమది విడువు వగపు. 3-౨౪

తే. ప్రయతుఁడై దేవదత్తుఁ డీ వరము నంది,
యిష్టిని సమాప్తి చేసి చుఱ్ఱేల్ల దక్షి
ణల నొసంగి బుత్విజుల హృష్టులఁ గొనర్చి
పంపి, యెదురు సూచుచు నుండఁ బడయుఁ సుతుని. 3-౨౫

తే. గోహినికిఁ సుమూన యగు రూపసి యాతని ధర్మపత్నియం
దోహినినామ దాని కతఁడుఁ శుభలగ్నముసందు గర్భమున్
రావా మొనర్చి పుంసవనవర్తనఁ దీర్చి యలంకరించి యు
త్సాహము మీఱ వేదవిహితంబుగఁ జేసె సమస్తసద్విధుల్. 3-౨౬

తే. నది నెలలు నిండ రోహిణీసనిత యంత
శుభదినంబున రోహిణీశుద్ధతార

శుభముహూర్తానఁ బ్రసవించె శుభకుమారు,
జనకుఁ డతనికిఁ దీరిచె జాతకర్మ. 3-82

క. సుతు దర్శించినపిమ్మట
నుతధ్యుఁ డసి నామకరణ మొనరించి విధిన
మ్మతిముగ గర్భాష్టమమున
నతని కుపనయన మొనర్చె నానందమునన్. 3-83

క. శుభలగ్నంబున నటునకు
సభిమానము మీఱ వేద మధ్యాపనఁజే
యు భగవతహస్తుఁడు బ్రహ్మ
ప్రభువుం డా మౌనివరుఁడు ప్రారంభించెన్. 3-84

క. గురుఁ డటు పాఠము సెప్పిన
మఱలం బాఠం బపండు, మాటాడఁడు వా
లొయునఁ డొకించుక, పెదవుల
ను విప్పఁడు, నాల్క- యింత యూఁడింపఁడు కో! 330

క. చెప్పినపాఠము చెవులన్
జొప్పడెనో లేనొ తెలియఁ జొప్పడదు మదిం
దెప్పర మగు మఱపుందెర
గప్పినవడి మూఢుఁడట్లు కనఁబడు నెపుడున్. 331

క. బ్రతిమాలు నొకప్పుడు పిత
కతిపయసమయములు విసివి కసరుం దిట్టున్
స్తుతియించు బుజ్జగించును
మతిఁ దూలినఁ గొట్టు నొక్క-మాఱు కుపితుఁడై. 332

క. ఎన్నిపధంబులఁ జెప్పిన
సున్నయ్యో బ్రచుత్న మెల్ల, సుంత యుతథ్యుం
డన్నగమంబులఁ బలుకం
బన్నింపఁడు జిహ్వా; వచ్చెఁ బండ్రెం డేండ్లున్. 333

క. విధిపూర్వకముగ సంధ్యా
విధి నిర్వర్తింప జాతవేదుసమర్చా
విధి సేయఁగ నేరం డను
కథ విప్రుల ఋషుల జగతిఁ గలయం బ్రాఁకెఁ. 334

క. ఎం డెం దరిఁగె నుతఘ్యం
డుం డెల్లరు నవ్వ సాగి రాతనిఁ గంచుఁ
నిందింతురు తలిదండ్రులు
బందుగు లందఱు నిజేచ్ఛ బదుకుమ రతనిఁ. 335

ఉ. ఇంత శఠుండు పుత్రకుఁడు జనించుటకుం జెను మేలు పంగు వ
ర్ష్యంతము నంధుఁడైన సుతుఁ డంచు వచింపఁగఁ దల్లి దండ్రులే
యెంతయు నావచస్సు లెరియింపఁగ వాఁడు విరక్త బుద్ధి వి
శ్రాంత సురాపగాతట సుశాంత తపోవనిఁ జొచ్చె నిష్ఠమై. 336

క. ఉటజం బొక్కటి గంగా
తటమునఁ గల్పించి దివ్యతరముగఁ దా స
చ్చట వనవృత్తిని నివసిం
చుటకుఁ నిశ్చయ మొనర్చి చొప్పడె దీక్షఁ. 337

తే. బ్రహ్మచర్యంబు పర మగు వ్రతము నాకు
సత్యమే పల్కువాఁడ, ననృత మింత
పలుక కుండెద, బలితంపుఁ బ్రతిన లంచు
స్థిరమనీష సంకల్పంబు చేసె నతఁడు. 338

సీ. వేదాధ్యయన మన్న విధి యెఱుంగఁ డొకింత,
జపవిధానము నేర్వఁ జాలఁ డింత,
దైవతధ్యానంపు దారి యగమ్యంబు,
రాదు వానికిఁ దదారాధనంబు,
నాసనవిధ మన్న నాదియుఁ గానరాఁ,
డింత ప్రాణాయామ మెఱుఁగ లేఁడు,

వినఁడు ప్రత్యాహారమనుపేరు కలనైన,
భూతశుద్ధి యొనర్చు పొలుపెసఁగఁడు,
మంత్ర మెసఁగఁడు, కీలకమహిమ నేని,
మొదలు గాఁ బుత్తి పలుకు చేమో యెఱుంగఁ,
డాచమన మన్న స్నానంబు శౌచ మన్న
నేమి యెఱుఁగఁడు, మఱి చేయు నేమి తపము! 334

క. ప్రాణాగ్నిహోత్రమును బలి
దానము సంధ్యార్చనంబు తదుపరి సమిధా
ధానము హోమము నతిథిస
మానయనము నతని కింత యాడవు మదిలో. 335

ప్రాతర్వేళల నేలు కాంచి యెటులో పద్మోమి మంత్రక్రియా
వీతస్నాన మొనర్చి గాంగధునిలో విస్వోధిమధ్యాన్న ఖ
ద్యోతుం డెక్కఁడువేళ నాఁకటిసొదఁ దూలంగ సర్వాంగముల్
చేతం జిక్కిన పండ్లు వన్యములు భక్షించుఁ గతాతంకుఁడై. 336

క. సత్యం బెప్పుడుఁ బల్కఁ, న
సత్యం బొకవేళ నాల్కఁ సడలదు; దానఁ
సత్యతపుం డని జనములు
ప్రత్యేకము పేరు పెట్టి పలికిరి వానిఁ. 337

క. ఒక్కని కహిత మొనర్పం,
బొక్కనికిఁ హితము సేయ నూహొనఁ డెన్నం,
బొక్కఁట సుఖనిద్రం గొను,
నొక్కఁడె చింతించు నిర్భయుం డయి యిటులఁ. 338

ఉ. ఎన్నఁడు నన్ను మృత్యువు వరించుఁ, దరింతును దుఃఖవార్ధిఁ ? బ్ర
సన్నశతాత్మజీవనముకన్న నిసీ ! మరణంబు మేలు, మా
ఖ్యోన్నతి కెల్ల దైవముదురూహమె కారణ, మేమి సేతు ? నా
యున్నతవిప్రజన్మము వృథోద్యత మయ్యెను విద్య యంటమిఁ.

క. పాలం బిడుకని ధేనువు
లీలం, బుష్పించియుఁ ఫలింపనితరువుం
బోలెఁ, వంధ్యాతరుణీ
శీలుం బలెనే, వృథా కులీనతఁ గంటిఁ. 3౮౫

ఉ. నే నిటు లేల దైవమును నింద యొనర్చుట? పూర్వజన్మలో
దానము సేయ విప్రుఁడు వదాన్యుఁడు కోరినపుస్తక, మ్మనూ
చానులఁ జేయ ఛాత్రుల, సుసాధుధరాసురసేవ సేయ, సుం
తేనిఁ దపస్సు తీర్థముల నెన్నఁడుఁ జేయ, శఠుండ నైతిఁ బూ. 3౮౬

తే. వేదశాస్త్రార్థపారగుల్ విప్రపుత్రు
లెంద ఱున్నార, లోకఁ డేన మందమతిని,
దైవయోగంబు నే మందుఁ దపము సేయు
టేమొ యెఱుఁగను సాధనం బేమి నాకు? 3౮౭

క. దైవమె తప్పం దలఁచిన
చో, వృథ పురుషప్రయత్నశోభిష్ఠలిలోఁ,
గావునఁ బరంబు ధ్రువముగ
దైవమె, ఛీ! పౌరుషప్రదర్శనము వృథా. 3౮౮

తే. హరి హరు లజుండు శక్రాదు లఖిలసురులు
కాలనశగులు, కాలమ్ము గడవరాదు;
సవలు రే యిట్లు బహుభంగి వాఁడు పొగులు
జాహ్నవీతీరపావనాశ్రమమునీడ. 3౮౯

క. నలిఁ బదునాలు నేండ్లు విజనం బగు తద్వనభూమి సుంతయుఁ
జలుపకయే తపంబు యజనంబు జపం బటు కాలయాపనం
జలుప, నబద్ధ మాడఁ డను సద్యశ మొండు జనాళి వ్యాప్తమౌ
వెలసెను సత్యమే వ్రతము వీని కటంచు వచింప నంతటన్. 3౯౦

తే. అట్టిచో నొక్కనాఁడు వేటాడువాఁడు
శరశరాసనధారి నిషాదుఁ డొకఁడు

సమయతుల్యుండు హాననవిశారదుండు
క్రూరరూపుఁడా వనభూమిఁ జేర వచ్చె. 3౫౫

క. కోలం బొక్కటి మేనం
గీలింపంబడి కిరాతు కెడపిన వాలుం
గోలం బిట్టార్చుచు భయ
లోలితమై పూనికడకు ద్రుతగతిఁ బాఱెఁ. 3౫౬

క. పడవడ వడఁకుచు నెత్తుటఁ
దడిసిన దేహంబుతోడ దైన్యాకులమై
తడఁబడు నడుగుల వెఱఁ బ
ర్విడెడు వరాహంబు దృష్టివీథిం బడఁగా. 3౫౭

ఉ. ఆ ముని మానసంబున దయారస మొక్కటఁ బుట్టి యుద్భటా
యామతఁ బొంగి వెల్లు వయి యాఁగక పాఱి వికంపమానుఁడై
మై మయి లేక పల్కఁ తనమాట యెఱుంగక యుచ్చరించె ధీ
ధామము వాగ్భనాభిధసుధాకరబీజము మంత్రరాజమున్. 3౫౮

ఉ. ఆ సారస్వత శుభ బీ
జాసాదన మ్రక్షుతంబు నజ్ఞాతం బా
భూసురునకైన సదో్య
భాసురమై నోట దైవవశమున వెడలెఁ. 3౫౯

ఉ. అట్లు వెడలిన బీజమహత్త్వ మింత
యెఱుఁగఁ, డామూని వగ నొందు నెడఁదఁ గరుణ;
దారి గానక కోలంబు తత్త్వరమున
సం దొకానొక పొదమాటు కరిగి డాఁగె. 3౬౦

ఉ. అంతఁ బరక్షణంబున నె యుచ్చటికిం బరతెంచె నాశ్రమో
పాంతము దాసికై వెదకువాఁడు సిపాదవిభుండు విల్లు క
ర్ణాంతము లాఁగి పట్టిన శరంబున నొప్పి కరాళగాత్రుఁడై
యంతకుమూర్తి దాల్చి యెఱుపారెడుకన్నుల సంజ పర్వఁగా.

క. ఒక్కండ కుశాసనమున
నక్కడ సత్యవ్రతాఖ్యుఁ డాసీనుండై
యొక్కడు గానంబడినన్
మొక్కి నిషాదుండు పలికె మునిపుత్త్రునితోఁ. 3౫౮

క. నాయేటు తినినకిటి యది
యేయేడఁ జనెనయ్య! చెప్పు, మెఱుఁగుదును నిజం
బే యూడిడి వ్రతి వని, యు
య్యో! యూఁకట నాకుటుంబ మటమటలాడున్. 3౫౯

క. విధియే యిది నావృత్తిగ
విధియించె, నిజంబె నేను వినుపలెక్కద, నె
వ్విధమున్నైన శుభాశుభ
విధానములఁ బోవ్యరక్ష విహితమ కాదే! 3౬౦

తే. నీపు సత్యవ్రతుండవు, నిజము పలుకు
శరహతంబు వరాహ మేచాయుఁ బాటె?
నాకుటుంబ మూఁకటిమంట నవయుచున్న,
దార్తి నడిగెద, వడిఁ బల్కు మనని దేవ! 3౬౧

చ. మటేమటి యిట్లు తన్ను బ్రతిమాలఁ గిరాతుఁడు, విప్రు [illegible]
జిరతరచింత చేసె, నెటు చెప్పుదుఁ, జెప్పనిచో వ్రతంబు పూ
ఎఱుఁ, గలచొప్పు చెప్పిన త్రుటార్తుఁ డితండు శరవ్యథార్తపూ
కరము వధించు, నిప్పు డెది కర్జము, పల్కుటకో, పలుఁ కుండుఁ! 3౬౨

క. సత్యము హింసాయుతమే
సత్యము కా, దనృతమైన సంగతదయమై
సత్యంబ, జనహితంబే
సత్యం బటు గాక హత్య సత్యం బగునే? 3౬౩

క. ఒకరికి హిత మిం దది యిం
కొకరిఁ గహితము విరుద్ధయోగముచే, నే

నీక నిపు డే మనువాఁడఁ
వికలము గాకుండ ధర్మవిధియుఁ వ్రతముఁ ? 3౬౩

ఉ. ఆబుపిచంద్రుఁ డట్టుల సిజాత్మ విచార మొనర్చుచుఁ, సుని
ర్ధారణ చేయఁజాల కిది ధర్మ మటంచు నిరు త్తరుండుగాఁ
బాఱుఁడు, బాణవిద్ధకిటిపాటు కనుంగొని యప్రయత్న ము
చ్చారణచేసె నే శుభవచస్సు కృపాకలితార్ద్రచిత్తుఁ డై. 3౬౫

ఉ. దాన నిజాద్యబీజ సముదాహరణమ్మునఁ జేసి దేవి ప్ర
ధానికవిద్య ప్రీత యయి తత్క్షణమే దయచేసె విద్య, స
న్మానినిదుర్లభ మేది యది మానసపీఠిఁ బరిస్ఫురించె, ఘం
దోనిధి నాకుజాతుసకుఁ దోఁచినటుల్, కవి యయ్యె నాతఁడుఁ.

ఉ. ఎదుర ధృతచాపుఁ డై యున్న యెలుకుఁ గాంచి
యొక్క- గీతంబు వ్యాకుచ్చె నుత్తరముగ
సత్యకామాఖ్యుఁ డా ద్విజసత్తముండు
పరమధర్మాత్ముఁ డతిదయాపరత నిట్లు. 3౬౭

ఉ. "ఏది చూచునో యది పల్క- లేదు సుంత !
యేది పలుకునో యది చూడ లేదు నిక్క-;
మయ్యయో వ్యాధుఁడా ! స్వకార్యార్థి నగుచు
నేల మఱిమఱి ప్రశ్నింతు విట్లు వ్యర్థముగ?" 3౬౮

. అది విని వ్యాధుఁడు సూకర
పదముం గన్గొనెడియాశ వదలఁ; ముని జగ
ద్వితుం డయ్యెఁ గపీశ్వర
పదభాజనుఁ డీతఁ డపరవాల్మీ యనఁగ. 3౬౯

. వెండియు సారస్వతము స
ఖండవిధిఁ జపము దీర్ఘకాల మొనర్చెఁ
బండితకవి యని యతఁ డు
ద్దండఖ్యాతిఁ రహించె దశదిక్కు లలో. 320

క. ప్రతిపర్వంబును బ్రాహ్మణు
లితనియుశోవిశదగీతు లెసఁగింతురు సం
స్తుతియింత్రు మూను లాతని
నతి విస్తృతిఁ బొడి యీశుభాఖ్యానకమున్. 32ం

తే. మున్నుతథ్యుని నెవ్వరు మూఢుఁ డనుచుఁ
బదరి వదలిరో కఠినులై, వారె యిపుడు
గారవం బొప్ప నిలు సేర్చి గౌరవించి;
రట్లు గావున సేవింపు మంబ నధిప! 32ఁ

శా. దేవీచిఛ్ఛము శాస్త్రచోదితవిధిం దీపింపు మాశక్తియే
యీవిశ్వంబున కాదికారణ మదే యిచ్చున్ మనోభీష్టముల్,
భావింపన్ స్మరియింప మ్రొక్కు- లిడఁగన్ వర్ణింప ధ్యానింపఁగా
సేవింపన్ భజియింప భక్తిమెయి నర్చింపంగఁ గీర్తింపఁగా. 32-

ఉ. దీనుల నార్తులన్ వికలదేహులఁ గాంచి, క్షుధావ్యధారుఁ
ధీనులఁ గాంచి, క్షుద్రుల నత్యల్పులఁ గాంచి, యుశిక్తులన్. దరి
ద్రాణుల నాధిపీడితులఁ ద్రస్తుల మూర్ఖులఁ గాంచి, పుష్టిధీ
హీనులఁ గాంచి కాంచి యుజితేంద్రియవృత్తులఁ దుష్టచిత్తులన్.

ఉ. సంతతవేదవాదులను సంపదుదాత్తులఁ జూచి, శౌర్యదు
ర్దాంతులఁ బుత్రపౌత్రపరిరాజితసౌఖ్యులఁ జూచి, ధీర్ఘవి
శ్రాంతయుశస్కులన్ గని, సులక్షణలక్షితులన్ వశీకృతా
శాంతుల రాజ్యశోభనవసంతుల శాంతులఁ జూచి చాంతులన్.

క. ఎవరలు మును శ్రీఁ గొలువని
వారలు, మఱి కొలిచియున్న వా రసి నీరల్
వేఱుగ వ్యతిరేకాన్వయ
పూరణ ననుమానరచన బుధుఁ డెఱిఁగికొనున్. 32ఒ

శ్రీ. పుణ్యములగోష్ఠి లోమశమునిముఖమున
విన్న దేవీమహాత్మ్యపవిత్రచరిత

చెప్పితి నృపేంద్ర! యిది సల్పి చిత్తవీథి
నీవు నచ్చింపు శ్రీదేవి నిజుతి సతము. 322

దేవీయజ్ఞవిధానము

వ. జనమేజయుండిట్లనియె. 323

శా. స్వామీ! పలుక్రమునానియజ్ఞవిధి నిర్వర్తింతు సచ్ఛిద్రశో
నేమంత్రంబో, సపర్య యేవిధమొ, యే యే ద్రవ్యసంజాతముల్
హోమార్థంబు సమీకరింపవలె? విప్రౌఘంబు సంఖ్యాక్రమం
బేమార్గం బగు? నెట్లదక్షిణల నర్పింపదగుం దెల్పవే! 324

వ. వ్యాసుండిట్లనియె. 325

సీ. దేవీయజ్ఞవిధాన మి
దే వర్ణింతు వినుమందు నెఱుఁగంబోలుఁ,
ద్రైవిద్యము సత్త్వరజో
భావంబులఁ దమముచేతఁ బ్రపథమమునఁ. 326

తే. మునులకు సాత్త్వికయజ్ఞము,
జనపతికులములకు రాజసంబుఁ, రక్షో
గణమునకుఁ దామసంబును
గుణరహితము జ్ఞానమయము మగు విముక్తులకుఁ. 327

సీ. పుణ్యకాలంబునఁ బవిత్రభూమి న్యాయ
మార్గచిత విత్తమున వేదమంత్రవిభుల
శ్రోత్రియబ్రాహ్మణులు చిత్తశుద్ధి కలిగి
శ్రద్ధమైఁ జేయుయాగంబు సాత్త్వికంబు. 328

తే. వలయు మంత్ర క్రియా ద్రవ్యములను శుద్ధి
యూఁటలు; నటుగాని కల్గదు పూర్ణఫలము;
సుకృతమేమి నన్యాయవిత్తకృతమైన
రాదు యశ మిందుఁ, బరమందు రాదు సుఖము. 329

ము. అమరుం బొండవరాజసూయ మిలఁ బ్రత్యక్షప్రమాణం బను
త్తమయజ్ఞం బది, భూరిదక్షిణ సమాప్తంబయ్యె, సాక్షాత్ప్రవి
క్రముఁ డా కృష్ణుఁడు దానినేత, క్రతుకర్మప్రాభవుల్ మూనిన
త్తము లాసాదితసర్వవిద్యులు భరద్వాజాదులే బుత్విజుల్. 3౮౫

ఇం. కానీ యజ్ఞసమాప్తియైన నెలయుం గాకుండనే వారికిం
బోనేపోయెను రాజ్యలక్ష్మి, సభ నీక్షుం బొందెఁ దత్సాధ్వి; బల్
కానం జేడ్పడ నయ్యె; మాత్స్యకడ డాఁగక వచ్చెఁ; బొండూరి
త్రినారీమణి యందుఁ గీచకుఁ జేఁ బ్రపుల్ వడెఁ బాండవుల్.

క. ఎం దేగె ద్విజాశీశ్శుభ,
మెం దేగెను యజ్ఞసుకృత, మెందేగెను గో
విందునియెడ భక్తియు, సభ
యందున జడ పట్టి యీడ్చుసపు డాసాధ్విన్.

ఆ. వలయుఁ దలఁప ధర్మవైగుణ్య మిందులోఁ
గర్తధర్మసుతుఁడె గాక, నేత
హరియె యూనుగాక, యయినను భవితవ్య
మట్టు లయ్యె నంచు నమఁగఁ దగదు.

క. భవితవ్య మయిన దంచున్
బ్రనచింపఁ బ్రమాణపాళి వ్యర్థం బగు వే
దవిధుల్ సాధనములు ధ
ర్మవచనము లుపాయములును మాయును వితథుల్.

ఆ. దైవము నుపాయమును రెండుఁ దలఁప నగును
కర్మ విపరీతఫలసిద్ధికలది యయినఁ,
గర్మలోఁ లోప మెద్దియో కల దటుంచుఁ
బ్రాజ్ఞు లగువార లూహింపవలయు మొదల.

ఆ. కర్మయుఁ బహువిధ మండ్రు కర్మవిదులు;
కలుగు భేదంబు క్రియఁ, జేయుకర్తయందు,

నుండు భేదంబు మంత్రప్రయోగమందు,
ద్రవ్యమున సాధనముల భేదంబు కద్దు. 3-౧

౨. ఎఱుఁగవె మున్ను జిష్ణుఁడు వరింపఁగ బ్రహ్మగ విశ్వరూపు, వాఁ
డరుదుగ మాతృపక్షకుశలార్థము తల్కి-యఁ జేయుచుఁ సురా
సురులకు స్వస్తి యన్న, దనుసూతులవృద్ధిని గాంచి, క్రుద్ధుఁడై
హరి నఱుకండె వజ్రమున నాతనిఁ; గర్భకలోప మాయెడ్ఁ.

౩. అటు గాక సేయ రోషో
ద్భటుఁడౌ ద్రుపదుండు మఖము భారద్వాజుఁ
బటిమ వధించుసుతుం గన
ఘటియింపఁ దె వేది నొక్క-కన్యామణియుఁ!

౪. మున్ను దశరథుండు పుత్రేష్టి నొకపుత్రు
నొదవఁ జేసె నల్వు రుదితు లైరి;
విహితరీతిఁ జేయు విధి సిద్ధతర మౌను
విపరిణామకరము లవిధికృతములు.

౫. ధర్మపుత్రుండు ఋతవాది, ద్రౌపది సతి,
భ్రాతలు శుభాంగు లైన దుర్ద్రవ్యయోగ
దోషమునఁ జేసి చేడ్పాటు తోడరె, వారి
రాజసూయంబు విపరీతభాజనముగ.

౬. కానఁగ వత్స! సాత్త్వికమఖం బది దుర్లభ మెందు, దంనివై
భానసమానిసత్తములె కా కొరు సేయ సశక్తులయ్య, యె
వ్వానికి న్యాయసంచితము వస్యము ఋష్యము సంస్కృతంబునౌ
బోసమొ, నాఁడె సేయు విధిపూర్వకరీతి వియూపహైఖరిఁ.

౭. రాజసములు సయూపముల్ ద్రవ్యబహుళ
సంస్కృతమ్ములు నభిమానసంయుతములు
క్షత్రవైశ్యుల కగుఁ; దామసంబు లింక
సుఖదకములు క్రోధసమన్వితుల కగు.

ఉ. మానసయజ్ఞ మెన్న నసమానము దానిని మోక్షకాంక్షలో
మానులె సర్వసాధనసమగ్రముగా సవరింప నేర్తు, రే
దేనియుఁ దక్కు-యజ్ఞముల నించుక న్యూనత యావహించు ద్ర
వ్యానలో స్రక్స్రుగాదులో క్రియయందునొ బుత్విజసంపదాప్తిలో! 3౯౦

క. ముందు మనశ్శోధన చే
యుం దగు; వీతేంద్రియార్థ మగునెడ నది యె
న్నం దర మగు శుచి యని; దా
నం దేహముఁ బూత, మట్టి నముఁ డధికృతుఁడౌ. 3౯౧

సీ. వాఁ డంతఁ గల్పించు బహుయోజనాయామ
మండపరాజంబు మనసునంద,
స్తంభముల్ యజ్ఞము తుదారు కృతములై
మెఱుఁగార విస్తారమేఖల లయి,
యందు వేది నమర్చి యగ్నులు మనసుచే
సుఖుగా నచటఁ బ్రతిష్ఠ నేసి,
బుత్విగ్వరణ మంత సిచ్చలోఁ గావించి
భావించి వేదవిద్బ్రాహ్మణులను,

బ్రహ్మ నధ్వర్యు హోతను ప్రగమముగ బ్ర
దాత నుద్గాతఁ బ్రతిహర్త దక్కు-గల్గు
బుత్విజుల సభ్యులఁ శాస్త్రరీతిఁ బిల్చి
వారిఁ బూజింపవలె మనఁ బరమ భక్తి. 3౯౨

సీ. ప్రాణపంచక మందుఁ బ్రాచాగ్నులై యొప్పు,
వానిఁ బ్రతిష్ఠింపవలయు వేఁడ,
ప్రాణాగ్ని యే గార్హపత్యాగ్ని యగు, నం ద
పాన మాహవనీయవహ్ని యగును,
వ్యానంబు దక్షిణవహ్నియౌ, నవసథ్య
వాగ్ని యౌచు సమాన మమరు నందు,

సభ్యులెల్లరుదాన సంజ్ఞిక వహ్నిగా
వెలయ నుత్కటదీప్తి వెలుఁగు నవియు,

భావ్యమంతట మనసుచేఁ బరమశుభము
నిర్గుణం బగు ద్రవ్యంబు నిస్తులముగ,
మనసె యగు హోతయును యజమానుఁ డందు,
యజ్ఞపతి నిర్గుణబ్రహ్మ మై వెలుంగు. ౪౦

౫. ఆ పరబ్రహ్మరూపిణి, యాదిశక్తి,
నిర్గుణాకార, నిర్వేదసధివిధాత్రి,
యెల్లకును నేది యాధార, మేది యెల్ల
యెడల వ్యాపించి పూర్ణమై యెసఁగు తల్లి. ౪౧

౬. దానిని బ్రహ్మవిద్య నెడఁదం బదిలం బొనరించి, యాంతర
ధ్యానసమాధిపూర్వ మగు ద్రవ్యసమస్తము దానిప్రీతికై
ప్రాణకళానుకీలలఁ దిరంబుగ హోమ మొనర్పఁగావలెఁ,
బూససదివ్యరంగము సమగ్రవిభాప్రవిభాస్వరంబుగా. ౪౨

౭. ఆయెడ వాఁడు చిత్తము నిరాశ్రయము బచరించి, రాజ! ప్రా
ణాయమనంబు సేసి, వెలయుంగఁ దదగ్నులఁ గుండలీముఖ
స్ఫాయితవీథివెంట వసుసం బ్రవిలాప మొనర్చి, కూడఁగా
జీయును వ్రేల్చి బ్రహ్మపదసిద్ధ మపేశ్వరి శాశ్వతం బరఁగ. ౪౩

౮. నానను స్వయం బీశ్వరి యను
స్వానుభనం బతని కపుడు సాక్షాత్కృతమౌ
నానై యాపరమేశ్వరి
జానంగా నగును వానికన్నుల కరుదై. ౪౪

౯. అతఁడవ్వేళ నిరాకులం బయిన చిత్తాబ్జంబునందుఁ సము
ద్గతతుండై నిజయోగనిష్ఠమెయి స్ఫూర్తిం గాంచు ధ్యానంబునఁ
వితతుండై తను నెల్లభూతములలో వీక్షించుచుఁ, బ్రత్యభూ
తతతిం దా దనయందుఁ గాంచు; నిటులందం బాలు భూతాత్మకుఁడౌ.

సభ్యులెల్లరుదాన సంజ్ఞిక వహ్నిగా
వెలయ నుత్కటదీప్తి వెలుఁగు నవియు,

భావ్యమంతట మనసుచేఁ బరమశుభము
నిర్గుణంబగు ద్రవ్యంబు నిస్తులముగ,
మనసె యగు హోతయును యజమానుఁ డందు,
యజ్ఞపతి నిర్గుణబ్రహ్మ మై వెలుంగు. ౪౦

ఆ. ఆ పరబ్రహ్మరూపిణి, యాదిశక్తి,
నిర్గుణాకార, నిర్వేదనిధివిధాత్రి,
యెల్లకును నేది యాధార, మేది యెల్ల
యెడల వ్యాపించి పూర్ణయై యెసఁగు తల్లి. ౪౧

తా. దానిని బ్రహ్మవిద్య నెడఁదం బదిలం బొనరించి, యాంతర
ధ్యానసమాప్తపూర్వ మగు ద్రవ్యసమస్తము దానిప్రీతికై
ప్రాణకళానుకీలలఁ దిరంబుగ హోమ మొనర్పఁగావలెఁ,
మానసదివ్యరంగము సమగ్రవిభాప్రవిభాస్వరంబుగా. ౪౨

ఆ. ఆయెడ వాఁడు చిత్తము నిరాశ్రయమున బచరించి, రాజ! ప్రా
ణాయమనంబు సేసి, వెలయుంగఁ దదగ్నులఁ గుండలీముఖ
స్థాయితవీథివెంట నవసం బవిలాప మొనర్చి, కూడఁగా
జేయును వ్రేల్చి బ్రహ్మపదసిద్ధ మపేశ్వరి శాశ్వతం బరఁ. ౪౩

. తాను స్వయం బీశ్వరి యను
స్వానుభవం బతని కపుడు సాక్షాత్కృతమౌ
తానై యాపరమేశ్వరి
జ్ఞానంగా నగును వానికన్నుల కరుదై. ౪౪

. అతఁడవ్వేళ నిరాకులం బయిన చిత్తాబ్జంబునందుఁ సమా
హితతుండై నిజయోగనిష్ఠమెయి స్ఫూర్తిం గాంచు ధ్యానంబునఁ
వితతుండై తను నెల్లభూతములలో వీక్షించుచుఁ, సర్వభూ
తతతిం దా దనయందుఁ గాంచు; నిటు లందం జాలు భూతాత్మకుఁ.

చేవీయజ్ఞ మొనర్పఁ బూను మిఁక విస్తీర్ణ క్రియాపైఖరిఁ
శ్రీవిష్ణుం డెది చేసె మున్ను విధియై సృష్ట్యాది, రాజోత్తమా !

5. కలరు ద్విజోత్తముల్ శుభమఖక్రియ దక్షులు వేదవిత్తముల్
కలితతదర్హబీజజపకర్మవిశారదు, లట్టివారలఁ
బిలువఁగ నంపి కర్త నయి వేగమ తీర్పు మఖంబు, చూచి వి
స్తులఫల మిచ్చి నీజనకు దుర్గతినుండి సముద్ధరింపుమా ! కంద

6. విప్రావమాన ప్రవృత్త పాపము వీఁగఁ
గడు దుర్ఘటము నరకప్రదంబు,
శాపజం బగు దోషసంప్రాప్తియును దానిఁ
గూడె నీతండ్రికిఁ దోడుపడుచు,
నందుపై సర్వదంశాయాత దుర్భర
జ్వాలా ప్తియును నయ్యె నతని కంక,
దియునుంగాక వాఁ డంతరాళప్రజావు
చచ్చెను నింద్యం బశస్తరము,

కాదు కుశసంస్తరంబులు కలుగుభూమి,
గాదు సంగరక్షోణిని, గగనమందు
సాధతలిఁ దండ్రి కంతంబు జాత మయ్యె,
లేదు దానంబు, స్నానంబు లేదు గంగ ! గం

7. ఖి యన్నియు నొక్కొక్కటి
పణంబులు నరకగహ్వరంబునఁ ద్రోయఁ,
ధ్రువము, కపూరణము లన్నియుఁ
విసెఁ నీతండ్రిమరణకాలమున నృపా ! కం

8. లము తటీయుట యెఱిఁగిన
నేర్వఁ దాఁ బ్రాణి యెందు వెలసినఁ బొందం
లేకయు సాధనములు
లుచు వివశార్తిదుఃఖదోషం డగుచుఁ. కం

క. "ఈ దేహము కేవలభూ
తోదిత, మది యెటులు సన్ను లుకేలఁ బడం
గాఁ దలచినఁ బడుఁగావుత,
నా దేటికి నన్యయుండ బ్రహ్మను నాకున్ ! ౪౧౫

శే. "నేను ముక్తుండ, సంసారిఁ గాను, సర్వ
థా సనాతనుఁడ, శరీరధారణంబు
కర్మచేఁ బ్రాప్త మయ్యెఁ; భుక్తంబు లయ్యె
నవియును సుఖదుఃఖఫలానుభవమువలన. ౪౧౬

క. "ఘోరము భయదము నగుసం
సారం బను సంకటమ్ము సమసెడు, నిట్టుపైఁ
గారింపలేదు న;" న్నను
భూరిధృతిం దనువు విడిచి పోయిన నేనిన్. ౪౧౭

శే. అట్టిమృతి స్నాసదానహీనంబె యయిన
ముక్తుఁ డగు వాఁడు జన్మసంసక్తినలన;
నాపరాకాష్ఠ యోగులకైన నరిది;
యయ్యెఁ! మీతండ్రి చన్నది యట్లు గాదు. ౪౧౮

క. విన్నంతనె ద్విజశాపం
బన్నా! తనదేహమందు నత్యంత మమ
తోన్నతి నభిమానంబుం
బన్నె, న్ని ర్వేద మింత పడయుఁడు మదిలోఁ. ౪౧౯

శా. నాతను వుజ్జ్వలం బిది యనామయమై వెలుఁగొందు, రాజ్యము
యాతసమస్తకంటకమునై విలసిల్లెడి, నింతలోనె శో
భాతత మీ శరీరము నిపాతమహార్తికి నిచ్చగింతునే?
హా! తలపోయఁ దక్షకవిషాగ్నిచికిత్స యసాధ్య మౌనొకో ! ౪౨౦

క. జాంగలికులఁ బిలిచి, వసిచి
మంగళ మణి యంత్ర తంత్ర మంత్రజ్ఞుల స

ర్వాంగము పరిరక్షింపం,
బ్రాంగణభువి నిల్పుఁడీ మహాసైన్యంబున్. ౪౨౪

క. ఇట్టుల నాజ్ఞాపించుచు
నెట్టన నురుసౌధ మొండు నిర్మించి, తదీ
యట్టాలికోపరిస్థితి
నెట్టులనే నాత్మరక్ష నెంచెం జేయన్. ౪౨౫

క. ఆ సరసాథుం డేట్లుల
స్నానము దానమ్ము దేవిస్మరణము దైవ
ధ్యానంబు భూమిశయనము
గానీ లేకుండ మోహకంధిపతితుఁడై. ౪౨౬

క. కలియోగంబున మానిం
చ్చలనం బొనరించి యతఁడు సర్పవిషజ్వా
లల మ్రగ్గెఁ సౌధతలిఁ; ద
త్కలితముగ నవశ్యనరకవాసం బబ్బెన్. ౪౨౭

క. ఓయి జనమేజయూ! తండ్రి నుద్ధరింపఁ
బూనుకొనవోయి; పాపకపూయు నరక
వార్ధిలోనుండి శ్రీదేవిపాదపద్మ
సేవ యసు తెప్ప గూర్చి ప్రసిద్ధఘనితి. ౪౨౮

క. అమితతేజస్వి వ్యాసమహర్షి పల్కు-
లాలకించుచు జనమేజయాధిపుండు
బాష్పముల్ జడి వార నవారితముగఁ
గనుల, నిటు పల్కె- గద్గదకంఠుఁ డగుచు. ౪౨౯

క. ఛీ! నా యీ బ్రబు కేటికి,
పూనాయన నరకకూపమగ్నుం డైనన్!
నే నేమి చేయ నాతఁడు
పూనున్ మఱి స్వర్గసుఖము, పోల్చి తెలుపవే. ౪౩౦

ఉ. వెండియుఁ బల్కి–నావు ప్రభవిష్ణుఁడు సర్వలోకనా
థుం డొనరించె యజ్ఞ మని, మోడయు యాతని కేద్విజేంద్రు లం
దుండిరి? వేదతత్త్వవిదు లొప్పిరి బుత్విజు లాచమనెవ్వ? రీ
వొండన కెల్ల దెల్పు మది నూఁదఁగఁ దద్విధ మెల్ల సాంగమున్.

తే. హరి యొనర్చిన యంబికాయజ్ఞవిధము
నీవు వివరింప విని సమాహితుఁడ నగుచు
నేను గావింతు విధివిధానాన దాని,
ననుచు జననేజయుఁడు వేఁడ వ్యాసుఁ డనియె.

క. నరవర! వివరించెద విను,
పురుషోత్తమకృత మహార్హ పుణ్యాధ్వర వి
స్తరకథ శ్రద్ధాళుఁడవై;
పరమాద్భుత మది తలంప భగవత్పరమున్.

క. దేవి యనుజ్ఞం గొని యా
మూవురు మూర్తులును శక్తిపూర్వులుగాఁ బు
ట్టి వాఁడిక మరల దరిచు వచ్చిరి క్రీలికిఁ.

క. ఘోరం బగు వారాన్నిధి
వారిజనాభుండు భవుఁడు వారిజభవుఁడుఁ
జేరి సృజించిరి ధర నే
ర్పొఱుగఁ దమస్థానములును విడిదలకొఱకై.

తే. అందు నాధారశక్తి సనంత మచల
మైనయది పరదేవి స్వయమ్ముగా వి
మోక్షణ మొనర్చె; ధర దానఁ బుట్టి పెలసి
లెస్సగ మధుకైటభులమేదస్సుఁ గోడ.

తే. అ ట్లగుట భూమి మేదిని యనఁ బరంగె,
ధారణమ్మున మఱి దాని ధర యటండ్రు,

విపుల విస్తారయోగతఁ బృథివి యుండ్రు,
మహిం యునంగ మహీయస్త్వమహిమఁ బరఁగె. ౪౩౭

ఉ. మఱియు నవ్వసుంధర, యపారంబు నగాధంబు నగు నపారనీరం
బున బ్రుంగిపోక నిలువ, సహస్రఫణుఁ డగు నాదిశేషుఁడే దలం
దాల్పఁ బడియె. ౪౩౮

క. ధరణిఁ ధరియించుటకై
గిరివిస్తర మొనరె, లోహకీలము కట్టెఁ
భరియించురీతిని; మహీ
ధరసంజ్ఞ యెసంగె శైలతతికిఁ దానఁ. ౪౩౯

క. అందుఁ నేకువు కన్నుల
విండై బహుయోజనాతి విస్తర మై వె
ల్గొందుఁ, స్వర్గమండము, మి
న్నుండెడి, మణిశృంగ శశ్వ దభిరామంబై. ౪౪౦

ఉ. విశ్వసృష్ట యగు బ్రహ్మకు, మరీచి, నారదుఁడు, అత్రి, పులస్త్యుఁడు.
పులహుఁడు, క్రతువు, దక్షుఁడు, వసిష్ఠుఁడు, ననఁ బ్రథితు లగు
ప్రజాపతు లుదయించిరి. ౪౪౧

క. అందుఁలో మరీచికిని గశ్యపుఁడు పుట్టెఁ;
సతఁడు పదుమూవురఁ దక్షసుతలఁ గొనిన,
వారు బహుధా సురాసురావళిని గాంచి;
ధర్ము వితతమై కాశ్యపసృష్టి వెలసె. ౪౪౨

క. సర్వ పశు పక్షి మానుష జాతిజాత
విస్తరం బయి యాసృష్టి వితత మయ్యె;
దాని సామాన్యమానవుల్ మానసముల
భావనముసేయు టొకయింత వశము గాదు. ౪౪౩

ఉ. లనపటితనువున బ్రహ్మకుఁ
గలిగెఁ స్వాయంభువుండు ఘనుఁడు మనువు, దా

పలదేహార్ధంబందుఁ
సలలిత శతరూప యనఁగ సాధ్వి జనించెఁ. ౪౪౬

తే. దానికిఁ బ్రియవ్రతుండు నుత్తానపాదుఁ
డనఁగ నిర్వురు సుతులుఁ, గన్యకలు మువ్వు
రద్భుతాకార లుదయించి; రట్లు సృష్టి
బ్రహ్మదేవుఁడు సాగించి ప్రమద మలర. ౪౪౭

సీ. మేరుశృంగముపైనిఁ జారుప్రకారమ్ము
గాఁ గూర్చె బ్రహ్మలోకంబుఁ దనకు,
సర్వలోకోపరిష్ఠంబు వైకుంఠంబు
శ్రీనాథు లీలాస్థాన మయ్యె,
భూతసంఘాత సంస్పీత కైలాసంబు
సాంబసదాశివస్థాన మయ్యె,
బహురత్న రాజిత స్వర్గంబు మేరువు
పై సురాధిపతి కావాస మయ్యెఁ,

బాలకడలిఁ ద్రచ్చినానాఁడు పడసె నతఁడు
పారిజాత మైరావత భద్రగజము,
కామధేను వుచ్చైశ్శ్రవోనామ హయము,
నచ్చరలను, ధన్వంతరి, నమృతకరుని. ౪౪౮

క. ఈవిధముగఁ ద్రివిధంబై
దేవతలు మనుష్య లనఁగఁ దిర్యక్కు-లుగా
భావిత మగు సృష్టికథా
శ్రీవిభవము వెలసె వివిధరీతుల నరుదై. ౪౪౯

తే. జీవజాతంబు కర్మశోఁ జేరి యెసఁగు
నండజ స్వేదజో ద్భిజ్జ మనఁగ మఱి జ
రాయుజంబు లనఁగ నాల్గుచాయ లగుచు,
నిట్లు సర్గంబు మహిమ రహించుచుండె. ౪౫౦

విష్ణుకృత దేవీయజ్ఞము

ఉ. భాసిలుచుండ సర్గము ప్రవర్తితమై యిటులన్ విభుండు శ్రీ
వాసుఁడథోక్షజుండు భగవంతుఁడు క్రీడ లొనర్చుచున్ నిజా
వాసమునన్ రమారమణి పజ్జ వెలుంగుచు నుండ, నొక్క- శ్రీ
వాసరవేళ నెమ్మదిని బాఱి, స్మరించెను ద్వీపరత్నమున్. 1

ఉ. అల్లన జ్ఞప్తి వచ్చెను సుధార్ణవఁడోలికలందుఁ దేలు ర
త్నోల్లసితాంతరీపమున నుజ్జ్వలరూపముతోడ వెల్గు నా
తల్లియుఁ, దద్రూపమును జాను ధరించినచొప్పు, దానిచేఁ
దొల్లి సమాప్తమైన శుభపూర్వహ తంత్రము శాక్తమంత్రమున్. 2

ఉ. అంబాయజ్ఞము సేయువేడ్కఁ గుదిలో నావిర్భవింపంగ ల
క్ష్మీంబాకాంతుఁడు లేచి వైళమ, సమాహ్వానం బొనర్చెన్ మనో
శుం బద్మాసను శక్రుఁ బావకు ధనేశున్ దక్షిణేశున్ జలే
శుం బూతాత్మ వసిష్ఠుఁ గశ్యపుని దక్షున్ వామదేవున్ గురున్. 3

ఉ. యజ్ఞసంభారంబు లఖిలవిస్తరంబుగఁ
గల్పించె బహుసాత్త్వికములు, విపుల
విభవాభిరామమ్మై వెలయఁగ శిల్పుల
వితతమండపముఁ గావింపఁ బంచె,
సప్తవింశతి విప్రసత్తములను భక్తి
వరియించె నార్త్విజ్యభార మూనఁ,
జిత్రరీతిని మహాచితిఁ గూర్చి వేదులు
వేయించె రమ్యసువిస్తరముగ,

నుర్వీసురులు దేవీబీజయుక్త మంత్ర
రాజ జపసరాయణు లైరి, శ్రద్ధతోడ
విహితరీతిఁ గల్పించి హవిస్సు, దాని
వితతముగ హోమ మొనరించి రతులనిష్ఠ. 4

ఉ. హోమము తీరిన నిమిసం
బే మాధవుఁ గూర్చి పుట్టి యెంతయు మధుర

శ్రీ మహితాక్షర సుస్వర
ధామం బశరీరవాణి తా ని ట్లనియెన్. ౪౫౩

మ. అమరానీకమునన్ సమస్తుఁడవు మానార్హుండవుం గమ్ము, శ్రీ
రమణా! బ్రహ్మయు వాసవాదిక సురవ్రాతంబు ని న్నర్చలన్
సముపాసింపఁగ మానవావళికిఁ బూజాపాత్రమై సర్వకా
లములం దెందు వరప్రదుండ వయి పారమ్యంబుతో నొప్పుమా!

మ. హరి! నీవే సకలాధ్వరక్రియల ముఖ్యప్రఖ్యతం దాల్చి, శ్రీ
పరమేశుం డని యజ్ఞమూర్తి యని సేవల్ సేయుఁగా యాజ్ఞికుల్,
ధరణీభారకు లైన దానవుల విధ్వంసంబు గావించి నిన్
శరణంచున్ సురసంఘముల్ గొలువ రక్షం జేయు మీశుండవున్.

క. ఏయే వేళల ధర్మం
బీయిల, హరి! గ్లాని నొందుఁ నీవు మదంశన్,
ఆయాయెడ రూపుం గొని
చేయవలెన్ ధర్మరక్ష స్థిరమహిమమునన్. ౪౫౬

తే. నానాయోనుల ధర్మరక్షణకుఁ బూనంబోవు నీరూపముల్
ధ్యానార్హంబులు మానసీయములు విఖ్యాతంబులై యొప్పి, భో
గానీకంబుల నీ కఖండయశ మవ్యాజంబుగాఁ గూర్చు ల
క్ష్మీనాథా! సవధర్మచారిణిగ వాసించున్ భవచ్ఛక్తియున్. ౪౫౭

తే. వైకుంఠా! యది నారసింహ మనఁగా, వారాహియున్ నా, కూ
కారంబుల భూమణాయుధమహర్షత్వంబుతో నొప్పుచున్
నీ శ్వేవేళలఁ గార్యసాధనమునం దీపించు నాయంశచే
మాకాంతా! యవి నీ కథాకరణసీమల్ గావు సమ్మాన్యముల్.

తే. ఆ నాశక్తులు నీవు నీధరతపుణ్యక్షేత్రమం దెల్లెడన్
నానాభంగిఁ బ్రతీకజాలముల నానాపూజలం గొంచు భ
క్తానీకంబు కభీష్టసిద్ధి దయచేయం బాలుచున్ సద్యశ
స్థానీయంబులరై వెలింగి త్రిజగత్సంభావ్యతం గాంచుఁగీ! ౪౫౮

క. నిన్నుఁ నాశక్తుల భ
క్త్యన్నతి వేదోక్తమంత్రయుక్తిని సేవా
భ్యున్నతి నామజపార్చా
సన్నుతులం జేసి నరుఁడు సౌఖ్యము లొందున్.

క. ఈవిధివరంబు లొసఁగి యా దేవవాణి
యల్ల విరమింప జిష్ణుఁడు హర్షవశత
యజ్ఞసంపూర్తిఁ జేసి యథార్హరీతి
నందఱం బంపి తా జేరె నాత్మపురము.

ఉ. పరమంబై విశదంబునై శ్రవణపర్వంబై శుభావాసమై
వరదానాక్షరమై వినంబడిన భవ్యశ్రీశ్రుతిఁ బల్మఱుం
బరివర్ణించుచు మెచ్చుచుం దలఁచుచుం బ్రొగ్గొంచుచుఁ బ్రమోదించుచుఁ
బరివస్యారతు లైరి శక్తికి సుధర్మాతంబు మానీంద్రులున్.

వ. అని విని జనమేజయుండు మఱియును.

క. హరి సేసిన మఖము సువి
స్తరముగఁ బల్కితివి మఱియుఁ దల్లిచరిత్రం
బుపదుగ వినిపింపుము నీ
కరుణం బావనుఁడఁగా మఖం బొనరింతున్.

వ. వ్యాసుండిట్లనియె.

క. వినుమవఁగ వినఁ జవియై యె
ల్లను నితిహాస మొక్కండు గీర్తించెద, నా
నుడి వినుమవధానుఁడవై
నరుఁడు బుణ్యపురాణ మంబికాకథ, రాజా!

సుదర్శనచరిత్రము

క. కాసలదేశమందు సవికుంఠితశౌర్యధనుండు ధర్మబీ
జాసముదీర్ణమూర్తి ధ్రువసంధి యనంగ నినాన్వయుండు భూ

జేసెను రాజ్యపాలన శుచివ్రతుఁడై ఘనముల్ కులాశ్రమా
శాసనముల్ ధ్రువమ్ములుగ సర్వసమృద్ధి నెసంగ సంపదల్. ౪౬౭

క. ఆతఁడు రాజ్య మొనర్పఁగ
నీతిం జను లింత తప్ప నేకకు, చోరుల్
కాతరులు ధూర్తజనులుఁ ద
దాతతవిషయమునఁ గాన నరుదు వెదకినన్. ౪౬౮

తే. వాని కుండిరి రూపసంపన్నపత్ను
లిరువు; రందు మనోరమ జ్యేష్ఠపత్ని;
యపరపత్ని లీలావతి యనఁ బరంగు;
నిద్దరును గామభోగదాయినులు పతికి. ౪౬౯

చ. సవతులలోఁ గూడి ధ్రువసంధి వనంబులఁ గాంతదీర్ఘికా
సవిధములందుఁ జంద్రమణిశాలలలో గిరికందరావళిన్
వివిధ మనోజ్ఞ కామభవ విశ్రుతలీలల సంచరించె నా
సవపరిలుబ్ధ బంభరముచందము దోఁప నిలాస్యనైఖరిన్. ౪౭౦

తే. ధర్మపత్ని మనోరమాత్మ్య మొక్క-
శుభముహూర్తమ్మునం గాంచె సుతుని సర్వ
రాజ్యలక్షణసంపన్ను రాజవదను,
వానికి సుదర్శనాభిఖ్య ప్రథిత మయ్యె. ౪౭౧

ఉ. అంతనొకమాస మగుడు లీలావతి
కనియెఁ బుత్రు రవ్యగాత్రు శుద్ధ
పక్షమందు దివ్యబుక్షియోగంబునన్
శత్రుజిత్తు నాఁ బ్రశస్తి వెలుఁగ. ౪౭౨

క. ఇరువురుసుతులకు జనకుఁడు
కర మానందమున జాతకర్మము చూడా
కరణం బిత్యాదిగ సం
స్కరణము లొనరించెఁ బ్రేమసంపద పొదలన్. ౪౭౩

చ. మొగముల వ్రాలు ముంగురులమూఁకల మాటికి నంగుళాగ్రఁ బై
కెగచుఁగఁ ద్రోయుచుఁ, రిప్పల నిట్టు మొనర్చెద రంచుఁ బల్క బం
దుగులు, ప్రియం బొనర్చుచు నమూనముగా ధ్రువసంధికిఁ సమా
నగరిమ నాటలాడుచు మనంబు హరించిరి పుత్రు లిద్దఱున్. ౪౭౮

ఉ. అందును శత్రుజిత్తు పలు కాడినముద్దులు మూట కట్టుచుఁ
జిందు సుధారసం; బటులఁ జేసి విశేష మతండు తండ్రి కా
నందము చేయు, మంత్రులు జనంబుల కెక్కుడు గూర్చు; నట్లు కా
డందఱిపుఁ సుదర్శనుఁ డొకించుక మందుఁడు మందభాగ్యుఁడున్.

సీ. అటు లుండఁ ధ్రువసంధి తన్ను విధి నెంటాడఁగ వేటాడుమై
నటవీవీధికి నొక్కనాఁడు చని, పంచాస్యంబులఁ జోపుచుఁ,
గిటిసంఘంబులఁ గూల్చుచుఁ, గజములం ద్రోడించుచుఁ,
ఖడ్గకంకటముల్ సించుచు,, సస్యసత్త్వములకుం గాలుఁడు నా నొప్పుచుఁ.

ఆ. మృగయాపరుఁడై క్రీడిం
పఁగ వనమధ్యమునఁ బొదలపూటున డాఁగఁ
మృగరాజుఁ గాంచి ధనువును
బిగలాగి శరంబు విడిచె వెన్ననఁ గ్రువ్వఁ. ౪౭౯

ఉ. క్రుచ్చిన బాణపాతమున ఘూర్ణిలి హు మ్మని బొబ్బ నెట్టి పై
యుచ్చరవీథికి న్నెగసి యా మృగరాజ ముదీర్ణవేగమై,
చిచ్చరపిడ్గునా బచులఁ జిందులు ద్రొక్కుచుఁ దోక యెత్తుచుఁ
నచ్చె న రేంద్రుపై కెదుకు వాఁటి సుఁడీ రుళిపించి భీమమై. ౪౮౦

ఉ. నృపసింహుండును దానితాకు గని యున్మేషాక్షుఁడై పాదముల్
విపులాంకస్థలి మోపి నిశ్చలమతిఁ వీఁకం గృపాణంబు పా
ణిపటుత్వంబున నూని డాఁపలిచెయిం జెన్నొందఁ జర్మంబు ని
శ్చపలుఁడై యెదు రొడ్డఁ దా సపరపంచాస్యంబు నా నొప్పుచుఁ.

కం. అచ్చటి సేవకజనములు
నుచ్చలితనిజాయుధముల నుద్దవిడి హరిఁ

విచ్చలవిడి నొప్పించుచుఁ
గ్రుచ్చిరి హాహాస్వనంబు రోదసి నిండన్. ౪౮౦

క. ఆపంచాస్యంబు సటా
క్షేపంబున వాని నెల్లఁ గెడపుచు గర్జా
టోపతఁ బైపై కెగయుచుఁ
గోపోగ్రత రాజుపైకిఁ గ్రూరత దుమికెన్. ౪౮౧

క. తనపైఁ బడు దాని నురం
బున నిజఖడ్గమున నృపతి పొడిచెను, ధ్రువసం
ధిని హార్యక్షము నిజకా
తనఖంబులఁ జీల్చి యెొడిసి దంష్ట్రలఁ బట్టెన్. ౪౮౨

క. అత్తేజంగు గాంచి సైనికు
లుత్తలపడి కురిసిరి నిశితోగ్రశరంబుల్
తత్తరమున హరిపై, నవి
రిత్త సనెం, గెడసెఁ బలియు మృగములపలియున్. ౪౮౩

క. పేరెలుంగుతోడ విలపించుచును భటుల్
పరుగువాతి నగరి కరిగి యంత
భర్తృ ఘోర మరణ వార్త నివేదించి
రాప్తమంత్రివరుల కందఱకును. ౪౮౪

తే. సచివు లాలించి యది కడు సంచలించి
కానకు వసిష్ఠు రావించి గతవిభునకు
నుత్తరక్రియ లొనరింప నూహ్య, వానిఁ
దీర్చెఁ బరలోకసుఖకారిధీ నతండు. ౪౮౫

క. అంత సమాత్యులుం బ్రకృతు లందఱుఁ గూడి వసిష్ఠమతాను
మంతన మాడి తేల్చిరి, సమంబుగఁ బోల్చి, సుదర్శనుండు యు
త్యంతసులక్షణుండు, జనకాసనయోగ్యుఁడు, బాలుఁ డయ్యు ధీ
మంతుఁడు, ధర్మపత్నికిఁ గుమారుఁడు వీఁడు జ్యేష్ఠుఁ డంచుచున్.

తే. నృద్ధమంత్రు లిబ్భంగి మంత్రించుచుండు
నంతలోనె లీలావతియయ్య యెఱిగి
యుజ్జయినినుండి కూర్చి మహోగ్రసేన
దరిసె దౌహిత్రుకొఱకు యుధాజితుండు. ౪౮౭

క. ఆరీతిన చనుదెంచె మ
నోరమజనకుఁడు సుదర్శనునిపక్షంబై
పోరంగ వీరసేనుఁడు
చేరిచి కాళింగసీమ సేనాబలముల్. ౪౮౮

తే. అన్యోన్యము వివదించుచు
సైన్యంబులు వీట నిల్పి సరభసమున రా
జన్యులు చేరిరి చూడఁగ
మాన్యులఁ గులవృద్ధమంత్రిమణులం బెలుచన్. ౪౮౯

తే. ఇరువురును మంత్రిముఖ్యుల నెనసి, వీఁడు
వీఁడ రాజ్యాస్థుఁడు వేఱువేఱఁ బలుక,
నడిగెను యుధాజితుఁడు, వీరలందు నెవఁడు
జ్యేష్ఠుఁడాతఁడె రాజ్యాస్థుఁడెందుఁ గాఁబె! ౪౯౦

తే. అది వినుచు వీరసేనుఁ డి ట్లనియె నప్పుడు,
నయసుశ్రోఁ బని యేమి పన్నఁడెఁడు? ధర్మ
నిధులు పల్కఁగ ధర్మపత్నీసుతుండె
రాజ్యభాజనుఁ డని, వృథా రట్టు లేల? ౪౯౧

ఉ. నావుడు నాగ్రహమున యుధాజితుం డి ట్లనియె. ౪౯౨

క. చూడుఁడు నాదౌహిత్రుని,
నీఁడె గుణజ్యేష్ఠుఁ డితఁడె విస్ఫురితాస్యం,
బీ డగునె యెన్న వీనికి
నీఁడు? జడుఁడు రాజ్యభారభాజనుఁ డగునే? ౪౯౩

తే. శత్రుజితు నీవిధంబున సంస్తుతించి,
తెగడఁగ సుదర్శనుని, విని తీవ్రరోష
ఘూర్ణమానాక్షుఁడై తీక్ష్ణ కుటిలవాణి
శత్రుజితు వీరసేనుండు చదలఁ దిట్టె.

తే. ఆసభాస్థానమందు మర్యాద లెల్ల
పోఁబుచ్చి యూయిరువురు వృద్ధనృపులు
వాదు లాడ, సచివు లెటుఁ బల్కఁ లేక
యుండఁ, బల్కె యుధాజితుం డుగ్రత మఱి.

శా. పోపొండోయి కుమంత్రులార! తెలిసెంబో మీ దురాలోచన
వ్యాపారక్రమ మెల్ల, నీజడమతిన్ బాలుం గనిష్ఠున్ వృథా
భూపాలుం డని నిల్పి మీరె విభుతం బొల్ల్వాంది కోశార్థముల్
మీ పూర్ణేచ్ఛల దోఁచఁ జూచెదరు లెండీ, యింత యూహింపఁగన్!

క. మీయింగితం బెఱుఁగని చు
మాఁచకుండె యుధాజితుండు? మాయ లుడుఁగుఁడీ!
మీయాట లిచట సాగ, వ
నేయము నాబలము తీర్చి నిగిలినపనులన్.

క. కోసలసింహాసనమున
నాసుతసుతు శత్రుజిత్తు నఁచుమున నిడుఁ, డీ
బా సాలింపుఁడు, లేదే
నాసేనయుఁ దీక్ష్ణఖడ్గ మది తీర్చుఁజుఁడీ!

తే. వీరసేనుండు నానుడుల్ విని మహోగ్ర
కోపుఁడై మాఱు పల్కఁ, నోకొఁడవు నీవ
వీరమాత్రివిగా రజ్జు ప్రేలెదేల?
పోరఁ గాంచెదు నాలావు బీర మిపుడ.

తే. యుద్ధమున నెగాని యొండుపాయంబుసఁ
గుదుర దీ వివాద మెది గతి యని,

ఋషులు ప్రజలు ధర్మవృద్ధులు మంత్రులు
వ్యగ్రచిత్తులై మహోర్తిఁ గనిరి. ౫౦

ఉ. అంతటిలోన దేశమున నంతట నీ రణవార్త ప్రాకఁ సా
మంతులు పెల్లు రేగి నిజమండలసైన్యము లెల్లఁ గూర్చి దు
ర్దాంతత రాజధానికి మదంబున నెత్తిరి విగ్రహాగ్ని ని
ట్లింతయు నట్లు లంత యెదు రెక్కఁగఁ ద్రోయుకుతూహలంబునన్.

. కలవా రొడకుఁ జెప్పం
గలవారును జలము బలము గలవారును ధీ
గలవారుం గలఁజుంబడి
కలహింపఁగ నెల్లప్రజయుఁ గళవళపడియెన్. ౫౧

. చనె ధ్రువసంధి, మామ లిరుచక్కని జేరిరి యుద్ధకాంక్షఁ, బ
ల్చన చనె దుడనీతి, యఖలం బగు కోశము దోచుకో నిదే
యను వసి శృంగిబేరపురమందు నిషాదులు పొంగి సర్వసా
ధనయుతులై యయోధ్యపయి దాడి యొనర్చి రుదగ్రవైఖరిన్.

. మఱియు నుఱి చేశదేశాం
తరములఁ గల దస్యుజనము తద్రాజ్యమునం
బొరలంబడి చెలఁ రేగిరి
తఱుచై, తఱిఁ గని యుధేచ్ఛ ధనము హరింపన్. ౫౩

. నగరోపాంతవిశాలదేశమున సేనల్ దీర్చి యూళ్ళోసలం
బగ సాధింపఁగ నీరసేనుఁ డిట నీవైపున్ యుధాజిత్తు వే
ఱుగ నల్వై పయి నిల్చి లోభముమెయిన్ రోషాంధులై ఘోరసం
యుగ సంరంభ విసారితాస్తులయి రొండొండన్ విజృంభించుచున్.

. ఇరువాగుల్ రథనిస్వనంబు శ్రుతి, మత్తేభేంద్రఘీంకారముల్
మురజ ధ్వానము, లశ్వహేషలు లలాల్ పూరించుతాళంబులున్,
శరముల్ దువ్వెడి నారిమోతలు లసత్సంగీతమై తోడుగా
సరిగా సద్భటపాణిపాదకలనం జెల్వొన్నవిన్నాట్యమున్. ౫౫

క. అన్యోన్యాయుధఘట్టన
జన్య మహోల్కాప్రదీప్త సకలదిశంబై
సైన్యంబులు తలపడఁగా
జన్యము ఘోరావతారచరితం బయ్యెన్.

క. తుములంబై సాగ విమ
ర్దము, బాహాబలయుతుఁడు యుధాజితుఁడు శతా
గము నెక్కి మేరుగిరిసా
రము విల్లు గొని ప్రతిభటులశరంబుల నొంచెన్.

చ. తనభటు లెల్లఁ బాఱఁగ, రథంబులు నుగ్గుగ, నశ్వరాజముల్
తునియఁ, గజావళుల్ బెదరఁ, ద్రోయుయుధాజితుఁ గాంచి వే యెదు
ర్కొనఁ బటుసింహనాదముఖరుం డయి సేనలు పూని బాణమో
చనఘనలాఘనంబు, రణచండిమఁ జూపుచు వీరసేనుఁడున్.

క. ఓరి యుధాజిత! మాటలఁ
బోరా దిటఁ జక్కఁ నిలిచి పోరాడక, నా
నారాచంబు లజిహ్మగ
సారంబులు శత్రురక్త సంతర్పణముల్.

తే. ఇ ట్లనుచు వీరసేనుఁ డహీనముష్టి
దృఢముగాఁ గూర్చి కురిసి మహేషునృష్టి
ప్రావృషేణ్యపయోదంబు పర్వతేంద్ర
శిఖరమునుబోలె నయ్యుధాజితుని ముంచె.

చ. పలుకులఁ దీర్పరాదు రణపాండితి, చూపధరుండ నైన నా
బలు పొకయింత చూపుతకి వచ్చుటఁ బండువ యయ్యె నేఁడు, నీ
శ్చలమతి వీరసేన! నిలు చక్కటిఁ బాఱక, తెప్పపాటులో
పల జమ్రోలి కేగ నినుఁ బంచెద బాణపుసారె వోడుగా.

ఉ. అనుచు బిరుసుబిరుదు లాడి, యుధాజిత్తు
వీరసేనుధనువు విఱుగ నేసి,

నటుపై వానితనువుపై నరదంబుపై
శరము, లతఁడుఁ గొనియె మఱొకవిల్లు. 203

క. తలపడి యివ్విధి నిద్దరు
నిలాపతులు పోరఁ జూచి యెల్లబలంబుల్
చెలరేగి పెనఁగె నెదురై
జలనిధు లెనసినఁ గలంగు చందము దోపన్. 204

ఉ. వాజిని వాజి, వారణము వారణమున్, రథమున్ రథంబు, బం
టోజను బంటుఁ, దాఁకు నెదు రొడ్డినఁ గాంచి వియచ్చరవ్రజం
బాజివిధంబు మెచ్చెఁ బిశితాశనలుబ్ధములై నభోంగణ
భ్రాజితమై చరించె నెడఁబాయక వాఁచుసకంకగృధ్రముల్. 205

ఉ. హారిమాతంగభట్రవజం బొడళులం దనోన్యభూతంబునం
దటులై కాఱినరక్తసింధు వది ప్రత్యక్షంబుగాఁ దోఁచె భీ
కరమై, పాపులు దండపాణిపురి కేగఁ దారి రోధించు నై
తరణీవాహిని భూమికిం దిగినచందం బొప్పఁగా నబ్రమై. 206

ఉ. ఒరసిన నెత్తుటాగుల
వికసిగిన సైకతములందు విరిసినజడలన్
సరశిరము లుండఁ గ్రీడా
పరులు యమున నిడిన తుంబిఫలములుఁ బోలెన్. 207

ఉ. నీకుఁ డొకండు ప్రాణములు మీఱి రథంబుననుండి భూమికిన్
జాఱినఁ దత్పలాశ గగనంబున గృధ్ర మొకండు చుట్టి సం
చార మొనర్చె, జీవుఁడు నిజస్ఫురదున్నతరమ్యమూర్తి గ
న్నారఁగఁ గాంచి మై మఱచి యందు మఱిం జొరఁ బూనెనో యనన్.

ఉ. అల్లఁడె నాశరీర మబలా! కనుమా కమనీయరూపమై
యుల్లము నించుఁ ద్రెళ్ళియు శరోత్థ-రజర్షి తాత్మసంధిబం
ధోల్లసితం బటంచు నొక యోధుఁడు చూపి విమానయూనుఁడై
సల్లపనం బొనర్చెఁ దనసందిటఁ జేసిన స్వర్వధూటితోన్.

ఉ. ఒక్కఁడు మై దొఱంగి రిపునుగ్రశరాహతి, మింట వేలుపుం
జక్కెరబొమ్మలో మెఱయ సమ్మదలీల విమానయానమం
దెక్కటి వాసపత్ని త్యజియించి శరీరము నగ్నిలోనఁ దా
నక్కడఁ జేరి యాత్మవిభు హస్తమునం గొని లాగె బల్మిమై. ౫౯౦

తే. సద్భటద్వయ మనోన్యశస్త్రనిహతిఁ
బోరుచుం గూలి దివిఁ జేరి వార లొక్క-
యప్సరఃకామినినె పొంది, యందు దాని
కై పెనంగిరి మరల దివ్యాస్త్రవితతి. ౫౯౧

చ. యువకుఁ డొకండు రూపసుగుణోన్నతిచేఁ దన కెక్కు-డైన స్వ
ర్యువతినిఁ జేరి, దానిఁ దన కున్మఖఁ జేసు నిజానుభావముల్
ప్రవితతముల్ పొనర్చి మరలఁ-మరలఁ గణుతించి చెప్పుచో,
నవి నిజమై తనుం బొరయునట్లు చరించెను యోగయుక్తుఁడై.

౫. బ్రహ్మచారి యొకఁడు స్వర్భామినిఁ భక్తి
కలితఁ బడసి దానిఁ గవయఁ డయ్యె
ననిత వేఁడుకొన్న వ్రతభంగభీతుఁడై
వృథయు గాఁగ దానివేడ్క- యెల్ల. ౫౯౩

చ. మొదల విమర్దసంజనితభూరజ మంబర మంటి భాస్కరుం
బొదివి దివంబు రాత్రి యను బుద్ధి పొసంగఁగఁ జేసె నంతలో
నదియె రణప్రయుక్తరుధిరాంబుధివీచుల మున్గఁ బూషణుం
డుదితవిభాభిరాముఁ డయి యొప్పెసలారె విపక్షకాంతిభోన్. ౫౯౪

చ. సమరము ఘోరభంగి నిటు సాగెడువేళ యుధాజితుండు దీ
ర్ఘము దృఢమైన వింటఁ బదిలంబుగఁ బూన్చి శితార్ధచంద్రబా
ణ మొకటి లక్ష్యశుద్ధిఁ గతినంబుగ నేసిన వీరసేనుమ
స్తము దెగనేసె నద్ది నిజసైన్యము లార్వ జయస్వనంబుతోన్. ౫౯౫

క. తల తునిసి విభుఁడు వడఁ గుం
డలమణిరుచులు మకుటంబుడంబు వడంగ

నలుదెసలం బలపలనై
బలగంబులు విచ్చి పాతె భయభీతములై. 81

క. జనకుండు రణభూమి సమసినవార్త మ
నోరమ యాలించి కూరి భీతి,
యేమి సేయును దోప కిట్లు వితర్కించె
నెం దేగఁ గల నిప్ప డెవ్వఁడు గతి?

పసిపాప నాపట్టిఁ బాలించు కొటు యుథా
జితుఁడు లోభశత హతు నొనర్చు,
లోభి చేయుని దేమి లోకంబులో నుండుఁ?
దల్లిని దండ్రి భ్రాతలను గురుల

సఖుల బంధులఁ జంప సంశయపడండు,
శంక పొందఁ డభక్ష్యభక్షణ మొనర్ప
నాన యే, దగమ్యాగమనంబె సేయు,
నిప్ప రీపురి నన్ను రక్షించువారు! 82

క. శరణం బంచు సపత్నీ
చరణంబుల వ్రాలి వేడ సత్కుల మున్నే!
కరుణించునె లీలావతి
పరికింపక సవతి సహజవైరం బెందున్? 83

క. సవతితల్లికిఁ గుక్షిసంస్థుఁడో శిశుపిండ
మేడేడు సేయఁడే యింద్రుఁడు మును,
గర్భనాశార్థమై గరళ మిచ్చు సపత్ని
సగరుండు పుట్టఁడే సగరుఁ డగుచుఁ,
గైకేయి దశరథుఁ గాంక్షించబడే జ్యేష్ఠుఁ
బ్రవ్రాజన మొనర్ప రామభద్రు,
మును సుదర్శను రాజుగను గోరుసన్మంత్రు
లనశు లిప్డు యుథాజిదనుగమనులు,

పురములో నాసవతితండ్రి సౌరకమున్న
తలఁగి చనవలె నెటులేనిఁ దనయుఁ గాచి
బాలుఁ గాంచినఁ జెఱుపెట్టు వాఁడు నిజము,
పతి చనియెఁ, దండ్రి హాతుఁ డయ్యె, భ్రాత లేఁడ! ౫౬౯

క. దైవమె నా కీయాపద
గావించె, సముద్యమింపఁ గార్యార్థముగా
దైవం బనుకూలించుం,
గావున మోజింతుఁ బుత్రుఁ గాచెడివెరవుల్. ౫౭౦

క. బాలామణి యిటు దీర్ఘం
బాలోచించుచుఁ దలంచి యుధికనిపుణు స
చ్చీలు విదల్చుని విశ్వా
సాలంబుని మంత్రివర్యు నర్హ్యం డంచున్. ౫౭౧

క. రావించి వాని నేకాం
తావాసంబునకు బాలుహస్తముఁ గొంచున్
వేవిధముల నార్ద్రం బరి
దేవన మొనరుచుచుఁ దొలఁగు తెరువ వర్థించెన్. ౫౭౨

ఉ. ఆతఁ డామెపల్కు- లాలించి మోజించి
నుడివె, సత్య, మిందుఁ దడయఁ జనదు,
వారణాసి కరుగవలయు, నా మాతులుం
డుండు, వాఁడు కూర్చు దండెరష్ట. ౫౭౩

క. మనము యుధాజిద్దర్శన
మునకు సముత్కం-ఠమతులపోలె వెడలి స్యం
దనమునఁ దొలంగి పురి య
ల్లన వనమార్గములఁ జనుట లగ్గుఁ దల్లీ! ౫౭౪

ఉ. ఆవనితాలలామ యటు లాడు విదల్లునొడుల్ ప్రగ[illegible]ది,
లావతిఁ జూడఁ బోయి కడు లాలనఁ బల్కుచుఁ, దండ్రిఁ [illegible]

బోవలె నంచు స్యందనము పూన్చి విదల్పుని శోడ నిష్టకాం
తావృతుఁగా సుదర్శను నొనర్చి వడిం బురి నిర్గమించెఁ దా. 134

క. పురి వెలిఁ గాఁపున్న భటా
వరణంబు తలంగి పోవ వశమే కా కా
తరుణీమణి కంపించుచుఁ
బరపుచు నలుదెసల బెదరు వాతెడి చూపుల్. 135

క. ఆర్తి స్త్రీమూర్తి దాల్చినచుల్ల శోఁప
నతికృపణనూవ శోకసమాకులాత్మ
యై యుథాజితు దర్శించి యనుమతిఁ గొనె
జనకుతనువు యథావిధి సంస్కరింప. 136

క. పితృసంస్కారకలాపం
బతిరయమున నిర్వహించి యాతురయై యా
సతి యుదను చూచి నేర్పున
సుతుశోడఁ వారణాసిఁ బొమ్మనఁ దొలఁగెఁ. 137

క. రెండు దినంబులు చనఁ గను
నిండుపుగాఁ గానవచ్చె భాగీరథి; యం
దుండి మనోరమ యూర్చుచు
గుండెజుదడ కొంత యూర్చుకొనుచుండె నెటో! 138

క. చిరమణీమణి బాలక
సురంధ్రీ సంవిదల్ల సహచర యగుచుఁ
బేరెలుఁగున నేడ్చుచు భా
గీరథి శరణంబు చొచ్చెఁ గేలొగ్గి మొగిఁ. 139

క. ఎదురఁ జలజల మని చిఱు
నాద చేయుచు జహ్నుతనయ రోచిస్స్నాతయై
కదలఁగ ముదంబు నూర్చుచు
నాదవించెఁ బ్రశాంతి యావనోర్వీసుదతికిఁ. 140

ఉ. ఆసమయంబునందు వినవయ్యె నదూరమునంద భూతవి
త్రాసకమహా మహాకలకలం బొకఁ డందు, నసేకపాదవి
న్యాసభయంకరంబు బహులాయుధఘర్షణముం బరస్పరా
క్రోశనఘోరముఁ సమద ఘోణ సమూహ రవానుకారముఁ.

క. కను మూసి తెఱచునాలో
నవె వారలఁ జుట్టుముట్టె నానావిధత
ర్జనము లొనర్చు నిషాదుల
గణ మొక్కటి దోఁచుకొనెడి కాంక్ష చెలంగఁ. 1

సీ. ఒకఁడు మనోరమయొడలిపై నగ లెల్ల
నూడ్చెఁ, గోసియుఁ ద్రెంపి యొలుచుకొనియెఁ,
నొకఁడు సుదర్శనునుజ్జ్వలాంబరములు
రత్నభూషాదులు లాగికొనియె;
నొకఁడు సైరంధ్రి తా నొడిలోన దాఁచిన
వసువు వజ్రంబులు వదల గుంజె;
నొకఁడు విదల్లుకరోల్లాసినిశితాసి
లాఁగి పై బళిపించి రోఁగి యార్చె,

నొకఁడు నొగ లెక్కి యుగ్యంబు లూన మడుపుఁ,
నొకఁడు రథ మెక్కి రథికుఁడై యుబ్బు మీఱఁ,
నొకఁడు వారల నో రెత్తకుండుఁ డనియె,
బ్రదికిపోయితి రనె నొక్కఁ డదయుఁ డగుచు. 2

క. ఆదస్యు లట్లు వారల
పై దాల్చిన యూడ్పు లింత వదలి సమస్తం
బేది దయ దోఁచి తోఁచిన
యాదారిం జని రుద్రగహనోద్ధతులై. 3

క. ఒదిగి యొదిగి నుతుఁ గరములఁ
బదిలంబుగఁ బొదివి [illegible] టొదవంగా

బెద రదరఁగ సైరంధ్రిం
గదిసి కరం బూఁత గొంచుఁ గదలి మెలమెలఁక. ౫౮౬

క. తడఁబడుచు నామనోరమ
యుడుపం బొకఁ డొక్కఁ ద్రిపథగోత్తారణముం
గడునడి నొనర్చి చని కా
ల్నడఁ బ్రాపించెం ద్రికూటనగపుఁజోర్వి్. ౫౮౭

క. భైరవతతి వెన్నాడం
బాఁతెడి కాననకురంగివడువున నెనుకం
దోఁక కనంగా నెఱుచుచు
భారద్వాజాశ్రమంపువసముం జేరెఁ. ౫౮౮

క. ఆపాదమస్తకంబు భ
యోపహతిఁ బడఁకుచుఁ సముత్కటగరిమం,
దాపసులఁ గాంచి యెదుర స
మీపభువిం గొంత డేఁకె మెల్లన నిటులో. ౫౮౯

తే. అట్లు తనుఁ జేరి భయవిహ్వలాంగి యగుచు
నెగయు నూరు పుడిగి తన కెఱఁగుటకును
దెలిపికొన్న దీనాంగన తెఱఁగు గాంచి
పలికెఁ గృపఁ బూని యిటు భరద్వాజమౌని. ౫౯౦

ఉ. ఎవ్వత వీవు రూపవతి ? యెవ్వఁడు నీపతి ? యేమి కష్టముల్
నివ్వటిలంగ భీకరవనిం జొరఁబొమ్మట సంభవించెఁ ? నిం
దెవ్విధిఁ జేరఁగాఁ గలిగి ? తెంతయుఁ జోద్యము బాలపుత్ర నో
జవ్వని! సంశయింపక నిజంబు వచింపు మెఱుంగఁ గోరెదన్. ౫౯౧

క. మొద లరచు నీవు మానుష
సుదతివొ కాదో వచింపు, చూడం జూడన్
మదిఁ దోఁచు రాజ్య మెడలన్
జెదరిన శుద్ధాంతకాంతచిన్నెలు నీలో. ౫౯౨

చ. పరమమునీంద్రుఁ డిట్లు తనుఁ బ్రశ్న మొనర్ప లతాంగి పైపయిం
దెర లయి పొంగువాఁ జనుదెంచి కలంచెడి చుక్రశువారి ని
ర్ఝరు లరికట్ట లే కెలుఁగు రాపడ మాటలు రాక వానిది
క్కఁరసిన సావిదల్లుఁ డది యూరసి మానికిఁ జెప్పె వాఁ డిటుల్.

సీ. సూర్యవంశ్యుఁడు మహాశూరుం డయోధ్యాధి
పతి ధ్రువసంధి నాఁ బరఁగునృపుడు
పోలిసె సింగముచేతఁ, జెలి యీమె తద్భర్మ
పత్ని మనోరమ పరమసాధ్వి,
యీరాజు తనయుఁడీ యర్భకుండు సుదర్శ
నాఖ్యుండు, ధర్మాత్ముఁ డామెతండ్రి,
దాహిత్రుకోఁజకు యుధాజితుఁ గోఁ బోరి
యసువులు దొఱఁగ రణాజిరమున,

నంత విత్రస్తయై స్వప్రత్రాణార్థ
మీ విజనకాననంబు ప్రాపించె నిందు
నడరి దస్యులు హరియించి రఖిలధనము,
నీమహాదేవి కిప్పుడు ది క్కెవరు లేరు. ౫౫౫

తే. మానిసత్తమ! యిది పసిగూనతల్లి,
రాచవారింటిసుత, మహారాజపత్ని.
నిన్నె శరణంబు చొచ్చె, నాపన్న దీని
నో మహాభాగ! రక్షింపనో మహాత్మ! ౫౫౬

క. ఆర్తత్రాతల కిట్టా
పూర్తాధికపుణ్యఫలము పొందుపడుఁగదే!
కీర్తింపఁ దరమె విత్ర
స్తార్తుల రక్షింపఁ బడయునతులోదయముల్! ౫౫౭

ఉ. సానునయంబుగాఁ బలికె నాబుధి, స్వస్థమతిన్ వసింపు క
ల్యాణి! మదీయసన్నిధి, నరాతిభయంబు బొకయింత చేఁగా

నీను, సుతుం డితండు వసుధేశుఁ డగుఁ బ్రతనిష్ఠ నూనుచుఁ
బీనిని నోముకొ, మ్మనుభవింపక తీఱునొకో విపద్గతుల్! ౫౫౭

క. మునిమాటల మది పదిలం
బొనరించికొని రాజ్ఞి యాశ్రమోటజమందుం
దనసుతు సాకుచు నివసిం
చెను సైరంధ్రీసావిత్రీసేవిత యగుచుఁ. ౫౫౮

చ. అచట యుధాజితుండు విజయార్థియై పురిఁ బొచ్చి శీఘ్రమే
యుచితము వైరివహ్ని శమ మొంద సుదర్శనుఁ జంపు టంచు నెం
చుచుఁ జని రాణివాసమును జొచ్చి మనోరమఁ గాన కందులో,
నెచటికిఁ బోయె నేమయిన దేమని యందఱి నడ్గిఁ బల్మరుఁ. ౫౫౯

క. సేవకుల మనోరమ గల
తా వెఱుఁగం గలయఁ బంచి, తనదౌహిత్రున్
రావించి శుభదినంబునఁ
గావించెఁ భద్రపీఠికాసంస్థితునిఁ. ౫౬౦

క. ఆధ్వర్యశుభమంత్రో
ద్గీథంబు వసిష్ఠసూని కీర్తింపఁగఁ బా
థోధిజల పూర్ణ కుంభ క
రాధారులు చేసి రప్పు డభిషేచనముల్. ౫౬౧

క. భేరీ శంఖ నినాదము
చారుతరానేక తూర్య సంరావంబుల్
బూరటిలఁ దశదిక్కు-లు
భోరుకలఁగ నుత్సవమునఁ బుర మెల్లెడలన్. ౫౬౨

క. వేదము పఠింప సుస్వర
నాదంబుల విప్రజనులు వందులు స్తోత్రో
న్నాద మొనర్చిరి జయజయ
నాదంబుల చేసి రచట నానాజనముల్. ౫౬౩

క. ఆసమయంబునఁ జూడం
గా సాకేతము నవోష్ణకరణిం బొలిచెఁ
భాసుర నూతన నాథుని
శ్రీ సమ్మద పుష్ట హృష్ట తుందిల జనమై. ౫౬౮

మ. ఎవఁడో యేడనొ సాధుపూరుషుఁ డొకండే యేమొ కానోపుఁ గూ
రె వగఁ బుద్ధి సుదర్శనుం దలఁచి, యేడీవాఁడు సాధ్వీమత
ల్లి వనాంతంబులఁ దల్లి నెట్టియిడుమల్ వెంటాడెనో పాపమం
చు విచారించెను వానిబోంటు లరుదౌఁచుఁ మాట లేకుండఁగనో! ౫౬౯

తే. అట్టియోగ్యులు సమబుద్ధు లడఁగియుండ
శత్రుజితుని సింహాసనసంస్థుఁ జేసి
మంత్రివశ మొనరించి రాజ్యతంత్ర మెల్ల
మరలెను యుధాజితుఁడు నిజపురికిఁ బోన. ౫౭౦

ఉ. వారనిభీతిఁ బాఱి ముసిపల్లెలలోఁ దల దాఁచి డాఁగియు
న్నారు సుదర్శనాదు లని నాట జనశ్రుతి శ్రోత్రవీథి, ని
శ్చేర మొనర్పఁ బూని తెగనైచుకుతూహల ముల్లసిల్లఁగాఁ
జేరె యుధాజితుండు బలుఁసేనలు గూరిచి చిత్రకూటముఁ. ౫౭౧

తే. వానికి సహాయుఁడై ముందు బలసి నడచె
నతిబలుఁడు బలుఁ డనుఁ నిషాదాధిపుండు
వారివెంటనె వడి శృంగిబేరవిభుఁడు
నెడలె దుర్దర్శనాముఁడు పీతదయుఁడు. ౫౭౨

ఉ. వా రటు వచ్చుసన్న విని వారక కన్నుల బాష్పపూరముల్
కాఁట శరీర మెల్ల వడఁక సుడిగాలికి వల్లిమాడ్కి, మై
జాఱెడిస్వేదవారిఁ గొనగోటను మీటుచుఁ బుత్రు సందిటం
జేరిచి పైఁట చాఁటొనరఁ జేసి మనోరమ యూర్మిళాదేవియై. ౫౭౩

క. తడఁబడు నడుగుల వడిఁ బ
ర్విడుచు భరద్వాజునుటజ మెదురం జని తాఁ

గడు భక్తి మొక్కి యాతని
యడుగులఁ బడ్డనైచి పుత్రు, నన ముని కిట్లన్. ౫౭౦

ఉ. ఏమి యొనర్తు? నెక్కడికి నేగుదు? నెవ్వరు దిక్కు నాకు? దు
ర్గామబలంబు శోడుగ యుధాజితుఁ డల్లఁడె వచ్చె, బాలు పీ
డేమెయిఁ బొట్టఁ బెట్టుకొనఁడే? పొలియింపఁడె నాదుతండ్రి? మా
భూమి హరింపఁడే? బలిమిఁ బూన్పఁడె మన్మని రాజపీఠిపై? ౫౭౧

క. విందము పురాణకథ మన
ముందర పాండవులు ద్రుపదపుత్రియు మునివా
టిం దాము వసించెడు తఱి
నందఱు పాండవులు వేట కరిగి రొకయెడఁ. ౫౭౨

సీ. ద్రౌపదిలో నుండె ధౌమ్యుండు మఱి చుండుఁ
గల రతి పైలుండు గాలవుండు
నాత్రేయుఁ డైన యా చ్యవనుండు జాబాలి
కణ్వ జత్రుక్రతు గౌతములును
భృగువు సుమంతుండు వీతిహోత్రుఁడు యజ్ఞ
దత్తుండు యజ్ఞకృత్కతు చువులును
నాశౌనక చువక్రు లల వత్సల కహోడ
ముఖ్యులు సనత్కుమారముఖ్య లలఘు

లో భరద్వాజ! నీవు నం దుండఁగాఁ గొక్క!
వేదవేదాంగవిదులు శుభోదయాత్ము
లుజ్జ్వలులు వారియుండఁ దా నుండెఁ బ్రీతి
యాజ్ఞసేనియు దాసీసహాయ యగుచు. ౫౭౩

తే. అంతలోఁ బాండవులు మృగయాభినిరతి
వన మొకటి దాఁటి యింకొకవనము చేరు
చుం గడుఁక దవ్వు వోయిరి శూరధర్మ
మనుసరించి ధనుర్బాణహస్తు లగుచు. ౫౭౪

శా. శ్రీమంతుండగు సింధురాజపుడు దారిం బోవుచుఁ మంజులా
ర్థామోదంబుగ వీనులఁ మునులవేదాధ్యాపనల్ సోకఁ, ద
చ్ఛ్రీముగ్ధుండయి యాశ్రమాంతరము దర్శింపంగఁ గాంక్షించుచుఁ
ధీ మీఱఁ వడిఁ దేరు డిగ్గి వెడలెఁ భృత్యద్వయోపేతుఁడై.

తే. నిగమవాదం బొనర్చు మౌనితతిఁ గాంచి,
యంజలి ఘటించి భక్తి, జయద్రథుండు
త న్నెఱిఁగించుకొని వేరు తఱవి మ్రొక్కి-
యనుమతుం డయి యాసీనుఁ డయ్యె నొకట. ౫౭౬

చ. నరపతిరాక చెచ్చెర వసంబునఁ బ్రాకిన మౌనిపత్ను లె
వ్వరో, యతఁ డెట్టివాఁడొ, కని వత్తము గా కని వేఱ్ఱి బుద్ధులం
దొరలఁగ, వచ్చుచుండఁ గని, మోఁ జనుదెంచెను యాజసేనుఁ డ
వ్వరకుచభారనమ్రగమనంబున మూఁటశ్రీ యొసంగన్నై. ౫౭౭

ఉ. దానిని వాలుఁగన్నుఁగవదానిని, వేలుపుబొమ్మ కుద్ధిమూ
దానిని, దమ్మినెమ్మొగముదానిని, గాంచి జయద్రథుండు, న
న్నేనికిఁ లేఁదె! శ్యామ సుకుమానిత యెవ్వరిపట్టి వీవు మీ
చాన, తలంప రాజ్ఞిహిమిచాయఁ గనంబడు నంచు వేఁడినన్. ౫౭౮

తే. ధౌమ్యుఁ డెఱిఁగించె నిట్లు, నీతరుణి కృష్ణ,
పాండవులధర్మపత్ని, శుభస్వరూప;
వార లింద వసించుచున్నారు, నేఁడు
వేట చని రిష్ట వచ్చెడివేళయు సగు. ౫౭౯

ఆ. సైంధవుండు వాని సద్వాక్య మాలించి
కృష్ణఁ జేరి మ్రొక్కి- ప్రియము మీఱఁ
గుశల మడిగి వగచె ఘోరాటవిఁ బడునో
కేడు లెట్లు గడుపఁ గూడె ననుచు. ౫౮౦

ఉ. ద్రౌపది వానిసౌమ్యమృదుఘోరణి రంజిలి పల్కె- స్వస్తియౌఁ
గావుత నీకు భూవర! సుఖంబుగ నిందుఁ బథశ్రమంబు పోఁ

గావసియింపు మిచ్చ, క్షణకాలములోఁ జనుదెంతు నాపతుల్,
నీ విటు రాక యాపృథుమనీషుల కెంతయుఁ బ్రీతి గూర్చెడిఁ.

క. ఆలలన యిట్లు పలికెడు
నాలోనన వాఁడు లోభహతుఁడై దానిం
జేలాగి బలిమిఁ గొని చన
నాలింపక మూనివరులహాహారవముల్. 287

ఆ. విశ్వసించి బుధుఁడు వెఱవు వీడం బోల,
దట్టొనర్చి యిడుమ లందు, ధ్రువము;
సత్యసంగతుండు సాధుసమ్మతబుద్ధి
నమ్మి మోసపోఁడె నాఁ డటు బలి! 288

ఉ. ఆడి బొంకు కెఱుఁగఁ డాతండు ప్రహ్లాదు
మనుమఁ డమితధర్మమహితబుద్ధి,
పూర్ణదక్షిణాకములుగఁ దొంబదితొమ్మి
దశ్వరములు సలిపినట్టి దాత. 289

ఈ. యోగుల కీశ్వరేశ్వరుఁ డనుత్తముఁ డవ్యయసత్యమూర్తి (శ్రీ)
భాగవతాగ్రపూజ్యభగవంతుఁడు విష్ణుఁడు దేవకార్యదీ
క్షాగరిమంబునన్ వడుగుగాఁ బ్రభవించి ఛలంబునన్ గొనం
జో గురురాజ్యము, జెఱుపఁజో యతఁ డానినయజ్ఞకార్యముల్. 290

క. అట్టి మహాభాగుఁడు హరి
యట్టుల కపటమున బలిని హరియించిన, నిం
కెట్టిది చేయుం డితరుం;
డిట్టు లగుట నమ్మ వలవ దెన్నఁడు లోభిఁ. 291

సీ. లోభహతుఁడు చేయు లోఁగుబాపము లేదు,
పరలోకభీతిఁ బన్నఁడఁ డొకింత,
పరవిత్తహరణంబు వాంఛించియే నరుల్
దేవతలం గొల్వఁ దివురుఁ జెల్ల,

గ్రహణవేళల మహామహిమ పొందెడుకోర్కిఁ
బలుదానములు చేయుఁ బార్థివుండు,
వస్తూదు లమ్మఁగా వణిజుండు గొని లాభ
మర్థించి సల్పు దేవార్చనంబు,

నొకఁడు భయమువలన నొక్కఁడు భక్తిచే
నొకఁడు చౌర్యవృత్తి నొకఁడు బలిమిఁ
బరధనము హరింపఁ బ్రాణు లెల్లఁ దలంతు
రెట్లు విశ్వసింప నెసఁగు జనుల! 2-82

క. వృథ యగుఁ దీర్థము, దానము
వృథ యగు, నధ్యయన మెల్ల వృథ యగు, నెవనిఁ
వ్యధఁ బెట్టు లోభ మోహము,
లధముఁ డతనిసుకృతమేని నకృతంబ యగుఁ. 2-83

క. నీయండ నొదిగి మునిదే
వా! యీయెడ నే నసింతు నాత్మజుఁ గోఁ, ము
న్నా యవనిజఁ గోలెనె యె
ట్లో యింటికి ననుపఁ జాలఁ యుధాజితునిఁ ! 2-84

ఆ. అట్లు పల్కి రాణియార్త్వా క్కాలించి
కరుణ మాని యుచటు కదలి వేగ
ఘన తపఃప్రభావఖని భరద్వాజర్షి
పల్కె రాజుఁ గోడ వచన మిట్లు. 2-85

క. "రాజా! మును వచ్చిన తెరు
వోజం గొని యేగు, మింద యుండెడు దుఃఖో
ద్వేజిత యీసతి బాలత
నూజనిఁ గో మాదునండ నూల్కొన శుభముల్. 2-86

వ. అన విని యుధాజి త్పుత్రుండయె. 2-87

ఆ. "మొండితన మదేల? మునిముఖ్య! కొనిపోదుఁ
గొడుకుఁగోడ దీని విడువుమయ్య!
విడువవేని రోస మడర మనోరమ
బలిమిఁ గొంచుఁ బోవవలసి వచ్చు." ౫౯-౩

క. గంభీరసాగరాంతర
కుంభితబడబాగ్ని పొరలుకొనియుఁ శాంత
స్తంభితరేఖం దేజ
స్సంభృతుఁ డయి హరిని పల్కెఁ బ్రహ్లాదాంతునితోఁ. ౫౯-౪

క. మున్ను వసిష్ఠునిమొదవుం
గొన్న కుశికతనయుఁబోలెఁ గొని చను మీవుఁ,
న న్నాశ్రయించి మనియెడి
యిన్నాతిఁ బలిమిఁ గొనఁగనే బల మున్నఁ. ౫౯-౫

తే. హరినివాక్యంబు లాలించి మానవపతి
వృద్ధమంత్రిని గర్తవ్య మిట్టు లడిగె
బలిమిమై దీని సుతునితోఁ జలము మీఱఁ
గొంట నా మత మేమి వాక్రుత్తు వీవు? ౫౯-౬

క. కొంచెంబయైన శత్రువు
నంచితశుభ మిచ్చగించు నాతఁ డుపేక్షం
గించిత్తు చేయఁ జన దిఁక
మించినయెడ రాజయక్ష్మమితి మిత్తి యగుఁ. ౫౯-౭

క. లే దిందు సేన, యోధుఁడు
గా దన ననుఁ లేఁ డొకండుఁ, గావున బలిమిఁ
నాదోహిత్రస్ఫూర్తిఁ
ఛేదించి యకంటకముగఁ జేయుదుఁ బ్రభుతఁ. ౫౯-౮

వ. ప్రధానుం డి ట్లనియె. ౫౯-౯

క. ఓహో! వలదటు, ప్రభు! ముని
యూహం దలపోయు, మేల యుపమానముగా
నాహోమధేనువుం గొను
సాహసకౌశికునిగాథ స్మరియించెనొకో! ౬౦౦

క. పూర్వము విశ్వామిత్రుం
డుర్వీ జరించుచు యథేచ్ఛ నొకనాఁ డర్థిన్
గుర్వాశ్రమమున కేగెను
సర్వపరీవారయుతుఁడు సబలుం డగుచున్. ౬౦౧

క. నృపుఁ డేతేర వసిష్ఠుం
డుపవిష్టుం జేసి విష్టరోపరి తగునన్
ట్లుపచారనిమంత్రణముల
సపరీవారం బతిథిగ క్షణియించె నొగిన్. ౬౦౨

క. గాథేయుభోజనాదులు
సాధింపఁగ సామిధేని సన్మని మది నా
రాధించిన నదియు సమా
రాధన మొనరించె మెచ్చు రా నెల్లరకున్. ౬౦౩

క. నందినిమాహాత్మ్యంబును
నందంబు ప్రతాపగరిమ యంభారవ మా
నందంబు గూర్చ గురుపద
వందన మొనరించి భూమిపతి యి ట్లనియెన్. ౬౦౪

క. కుండోధ్ను లైన దోగ్ధ్రీ
తండంబు సహస్రమిత్తు దానికిఁ బ్రతిగా,
నిండీ నందిని నా, కిడె
దండం బొనరింతు మీకు ధర్మాత్మ! గురూ! ౬౦౫

వ. వసిష్ఠుం డి ట్లనియె. ౬౦౬

క. ఇది హోమధేనువయ్యా!
మొది యిచ్చిన నేని యీయ నెట్లును దీనిన్,
మొదవులు వేయును నీయవి
కదలక నీమొడనె యుండుఁ గావుత రాజా ! ౬౦౭

వ. విశ్వామిత్రుం డి ట్లనియె. ౬౦౯

క. సదివేల నాల నిచ్చెద,
నది కాదే లక్ష యిత్తు, నడిగిన విత్తున్,
మొదవును దీనిం బుచ్చుము,
తుది వదలను దీని బల్మిలో నేఁ గొందున్. ౬౦౯

వ. వసిష్ఠుం డి ట్లనియె. ౬౧౦

క. నాయావు బలిమిఁ గొనఁగా
నే యిష్టంబైనఁ జేయుమీ యకె రాజా!
నాయిచ్చ దీని నీయను
వే యిచ్చిన నిచ్చితేని విత్తము నిన్నేన్. ౬౧౧

క. సాకల్యంబుగ మునివా
క్యాకర్ణించుచును గిసిసి యాజ్ఞాపింపన్
వీఁకం గౌశికు ననుచరు
లాకర్షించిరి హరిద్రయుంబున మొదవున్. ౬౧౨

క. బలదర్పిత మగు కౌశికు
బలమునఁ గల బలియు రెల్ల బలసి తఱుముచున్
బలిమిన్ నందిని నూపిరి
సలుపంగానీక కట్ట సాగిరి పెలుచన్. ౬౧3

క. వడఁకంగఁ దనువు, దొఱఁగం
జడిగా బాష్పములు, సురభి జాలి గొలుపఁగా
నడిగె వసిష్ఠుని నేటికి
విడిచితి వీటు దివియు నన్ను వీర లటంచున్. ౬౧౪

క. ముని పలెఁ, దల్లి! ని న్నే
మనసా విడువంగ లేదు మఱి యీనృపుఁడే
నిను బల్మిఁ గొనెడి, నేనే
మొనరింపఁ గలాఁడ నతిథియోజితు నితనిఁ. ౬౧౫

తే. మౌనివాక్యంబు లాలించి ధేను వపుడు
పొంగి రోషంబుతోఁ దూఁకి చెంగు మనుచుఁ
గలఁగి పాఱఁగ మూఁగిన బలము లెల్లఁ
గ్రూరభంగి నొనర్చె హుంభారవంబు. ౬౧౬

శా. ఆ హుంభాపటుదారుణధ్వని దశాశాంతంబులఁ గ్రమోయఁగా
నాహూతాగతులైనటుల్ మొదవుసర్వాంగాల నొక్కుమ్మడిఁ
సాహంకారులు ఘోరరాక్షసులు వర్మాస్త్రాయుధోద్గ్రులై
యోహో యాఁగుఁ డటంచుఁ బుట్టిరి వడిఁ హుంకారగర్జోగ్రులై. ౬౧౭

క. అం దటు పుట్టిన సేనా
సందోహము కవిసి రాజుసర్వబలంబుఁ
బ్రమందించి నిరవశేషం
బందించి విముక్తిఁ జేసె నా నందినినిఁ. ౬౧౮

క. తనసేనపాటు గని కూ
రినవగ నేకాకి యగుచు నృపుఁడు కదలి నె
మ్మనమున క్షాత్రబలము చీ
యని తెగడుచు బ్రహ్మబలము నారాధించెఁ. ౬౧౯

క. బహుకాలము ఘోరతపము
గహనంబునఁ జేసి వదలి క్షాత్రబలము దు
ర్గ్రహవిధి విశ్వామిత్రుఁడు
మహర్షి యయ్యెఁ దుది, దాని మాట యెఱుఁగవో! ౬౨౦

మ. ప్రభు! నీ విట్టివృథావిరోధము త్యజింపం బోలుఁ గాలాగ్నిస
న్నిభమై బ్రాహ్మణులక్ చేయుఁ గులముఁ నిశ్శేషముం గావునఁ

శుభహా నీ విపు డేగి హూనివరునంత్రఘుల్ వట్టి ప్రార్థించి నీ
కభియుక్తం బొనరించి కొన్న, మది నూహిం మాని బాలుం గొనక.

క. దైవాధీనము జగ మని
భావించుచుఁ గరుణతోడ వర్తింపఁగ నౌ;
దైవమునఁ దృణము పవియూఁ
జా వగును బులికిఁ గరికిని శశమశకములక్. ౬-౨-౨

క. బాలుఁ డనాథుఁడు నిర్ధనుఁ
డాలమునకు దుర్బలుండు నగు నర్భకుపై
నేల పగ, జాలి గొను మది,
నాలింపుము నాదుపల్కు; నతని విడువుమా! ౬-౨3

తే. వృద్ధమంత్రివాక్యంబులు విని వినీతుఁ
డై యుథాజితుఁ డాశ్రమంబందుఁ జొచ్చి
మౌనిపదపీఠి శిరసా సమస్కరించి
మరలి శాంతుఁ డై నిజపురి కరిగె నిచ్చ. ౬-౨౪

క. మన మంతటఁ గుదుటంబడి
మనోరమ కుమారు నాశ్రమంబున సాకక,
మునిబాలురతో నాడుచు
ననుదినపరివర్ధమానుఁ డయ్యె నతండుక్. ౬-౨౫

క. ఒకనాఁ డటు లాడెడు బా
లకు దరికి విదల్లుఁ డరిగి లాలింపఁగ, మౌ
నికొడుకు విదల్లుఁ దనయం
తికమునకుక్ 'క్లీబ' యంచుఁ దిన్ననఁ బిలిచెక్. ౬-౨౬

తే. అది సుదర్శనుఁ డాలించి యల్ల క్లీబ
శబ్దమునఁ గల్గు మొదటి యక్షరముతోడ
బిందువుం గూర్చి శ్రీకృపాప్రేరితుఁ డయి
యాత్మ ధరియించి మఱిమఱి యనఁ దొడంగె. ౬-౨౭

క. రాగల యోగమున యదృ
చ్ఛాగతమై కామరాజ మతనికి దొరకం
గా గడు బాల్యంబున శ్ర
ద్ధాగౌరవముల నతండు దానిం గొనె నెదకన్. ౬-౨౮

క. వాఁ డైదేఁడులు నిండని
యీడున మంత్రంబు నేర్చె, ఋషివర్యుం డే
వాఁడో, ఛందము న్యాసము
గో జేదో, ధ్యాన మేగొ గుఱుతు తెలియకే. ౬-౨౯

క. నడచుచు నుడుగుచు నుఱవుచుఁ
గుడుచుచుఁ గూర్చుండి నిదురఁ గూర్కు-చుఁ గ్రీడం
గడపుచు నిత్యము మనమున
విడువక జపియించుఁ గామబీజము నతఁడున్. ౬౩౦

తే. పదునొకండవ యేఁట నృపప్రసూతు
నియతపథమున ముని యుపనీతుఁ జేసి
వేదమును సాంగముగ ధనుర్వేదయుతము
గను బఱింపించి దండనీతిని నొసంగె. ౬౩౧

క. ఎదలో నతనికి వదలక
పదిలంబై యున్న మంత్రబలమున వీఁకం
జదు వెల్ల నొదవె, దేవీ
పదభక్తుల కందరాని పదముం గలదే! ౬౩౨

ఉ. దేవి సమస్తభూషణసుదీపితయై, విహగేంద్రవాహన
శ్రీ విలసిల్లఁగా మెయి ధరించిన యెఱ్ఱని పట్టుపుట్టపుం
గావి స్వకీయరక్తతనుకాంతులఁ బెంపఁ బ్రసన్నరూపయే
భావిభవాభిరామ యయి కన్నుల గట్టెను వాని కొక్కెడన్.

మ. తనకుం దర్శన మిచ్చి నిల్చిన జగత్కల్యాణి నారాయణిన్
ప్రణతిం జేసి సుదర్శనుండు ప్రణుతింపం గామరాజాత్మగా

త్రుని శ్రీకాంచి, శరాసనంబు శరముల్ తూణీరము గంకటం
బును దివ్యంబు లొసంగి పెల్చినఁ జనెఁ మోదంబు పెంపొందఁగా.

శశికలాన్వయుంవరము

క. కాశీరాజసుపుత్రిక
సౌశీల్యసులక్షణాఢ్య శశికల నాఁక
న్యాశీర్వచనిచ్ఛాభవ
వేశల రమణీయగాత్ర విలసిల్లు నిలన్. ౬౩౫

క. బంధీజనములు దానికి
నందిచ్చిరి వార్త వసుమునందు వసించుం
గంధర్వమూర్తి శౌర్యపు
రందకుఁడు సుదర్శనాఖ్య రాట్సుతుఁ డంచున్. ౬౩౬

చ. శ్రవణముచే సుదర్శను విశాలవిలోచన యాత్మనాథుఁగా
ధ్రువమతియై వరించి పరితోషము మీఱఁ దదీయదర్శనం
బవు నెపు డంచు నుండ జగదంబిక యొక్కనిశావసానమం
దవిశలీల స్వప్నగతయై కృప యొల్కఁడి చూడ్కిఁ గన్పడెన్. ౬౩౭

క. ఆతల్లి యపుడు పల్కెన్,
నాతీ! యఖలార్థశోభనం బగు నీకున్
బ్రీతి వరింపు సుదర్శను,
నాతఁడు మద్భక్తుఁ, డొప్పు నన్నిట నీకున్. ౬౩౮

శా. అంబామంగళదివ్యభవ్యమహనీయాకారముం గాంచి వా
క్యం బాలించి సుధాతరంగితము, స్వప్నాంతమ్మునన్ లేచి, హ
ర్షం బాకారము పొందినట్ల యయి వారంవారముఁ వాని స్వాం
తంబందున్ స్మరియించుచున్ మురిసి వింతం బొంగె నబ్బాలయున్.

క. దానియపూర్వామోదం
బానఁ జూహింప కమ్మ యడిగె మఱిమఱిన్

దీనికిఁ గారణ మేమని
కాని త్రపాభరమునఁ బలుకద రవంతేఁ. ౬౪౦

వ. శశికలయు సుదర్శనాయత్తచిత్తయై యేకాంతంబున నిట్లు తలపోసె.

సీ. అరుణభూషామాలికాంబరంబుల నంబ
చిత్రితం బయ్యె నాచిత్తభిత్తిఁ,
బూర్ణేందుకౌముదీ పూర్ణహాసప్రభ
వెలుఁగొందు నామనోనిలయ మెల్ల,
నుద్యదాదిత్య సముల్లాసితనుకాంతి
వికసించె హృదయాబ్జవీథి మిగుల,
బాణాసనోజ్జ్వల పంచసాయకరేఖ
హత్తియున్నది మదీయాంతరంగ,

మమృతపుంజల్లు వోని పరాంబపలుకు
శ్రవణపుటముల జలజల జాలువాఱు,
బలిమి నాకృష్టమై పరవశత నొంది
యాత్మ విలసిల్లెడి సుదర్శనార్పిత మయి. ౬౪౧

క. కలలోఁ గాంచిన దేవిం
దలపోయుఁ, మరల, నా సుదర్శనుఁ దలఁచుఁ,
బులకించును మురిపెంబునఁ,
దిలకించును మొగము నిండఁ దీయనినగవుల్. ౬౪౩

క. ఒకచెలికిమాత్ర నుడివెను
సకలంబగు స్వప్నకథయు శశికల తమిమై;
నొకనాఁడు వార లిద్దరు
వికసిత చంపకవనాంత విహరణ పరులై. ౬౪౪

క. ఉపవనమునఁ గుసుమంబుల
నపచయ మొనరించువేళ నా బాలిక లం

కుపలక్షించిరి చంపక
విపులాజమునీడఁ జనెడి విప్రోత్తమునిఁ. ౬౪౫

క. అక్కజపడి శశికల కని
మొక్కి యడిగె వాని మధురముగ్ధంబుగ, నీ
వెక్కడి వాఁడవు? సద్ద్విజ!
యెక్కడి కేగెదవు వేగ మిట్లు? లటించుక్. ౬౪౬

తే. ఆమహాత్ముండు పలికెఁ దన్వంగి కిట్లు,
లల భరద్వాజునాశ్రమంబందునుండి
వచ్చుచున్నాఁడఁ గార్యార్థవశుఁడ నగుచు,
నేమి వినఁగోరెనో చెల్లు మిందువదన! ౬౪౭

క. అది విని శశికల యడిగెను
ముదితమతిం దెలుపు మిందుఁ బుడమి సపూర్వం
బెది కలదు వర్ణనీయము
సుదర్శనీయము విశేష శోభాన్వితముక్. ౬౪౮

తే. చిఱునగవు నాట్యమాడ భూసురుఁడు వలికె,
సుందు నసియించుఁ జుమి ధ్రువసంధిపుత్రుఁ
డగు సుదర్శనబాలుఁ డున్వర్థనాముఁ,
డతఁడు పురుషోత్తమునకు సూపాస్వతుండు. ౬౪౯

శా. ఏలా వాసిమనోహరాకృతివిధం బీక్షింపకున్నం గనుల్?
బాలా! ధాత గుణంబు లెల్ల నొకచో భాసిల్ల సృష్టించె నాఁ
బోలుక్ వానిని, వాఁడె నీకుఁ దగు నో భర్తగా నుండఁగా,
నేలే సన్మణికాంచనాప్తియున లెక్ మీయోగ మొప్పారెడుక్.

క. అటు వల్క - యా మహీసురుఁ
డిటనేనిం జనియెఁ గార్య మెక్కడఁ గలదో,
యిట శశికలకుక్ మరు లు
త్కటమై విలసిల్లె నాసుదర్శనుమీఁదక్. ౬౫౧

చ. మదనుఁడు ధూర్తుఁడై యువతివమానసముం గిలకొట్ట బేలయై
వదనము వాడ నుస్సు రని వాల్చుచు మాటికిఁ బ్రాణపుంజెలిక్
గదియఁగ జేరి యేకతమ కన్నులఁ గూరఁగ నశ్రువారి గ
ద్గదిక యెసంగ శౌన్యతర కంఠమునక్ విలపించె నీ గతిన్. ౬౫౨

మ. చెలియా! నాగతి యేమి? నామది చలించెన్, దేహతాపంపుట
గ్గలికన్ వేఁచెడిఁ జందనంబు విషసంస్కారంబుగాఁ, బూలదం
డలు వ్యాళంబులు గాఁగఁ, గౌముదులబృందం బగ్నికీలోపమం
బులుగా, శీలుఁ బవళ్ళు శాంతియు సుఖంబుల్ శూన్యమయ్యెం గదే!

ఉ. సౌధతలంబునందు సుఖసంస్థితి గానక కేలిదీర్ఘికా
రోధముఁ జేరఁబోవుదు, మఱుక్షణ మచ్చటఁ దోపకుంటమిన్
భూధర మాశ్రయింతు, నటఁ బోనమిఁ బ్రొద్దు, విహారవాంఛమై
సౌధవనంబు సేరుదును, స్వాస్థ్యము గల్గ నొకింత యెందునున్.

క. గీతావాదనములు శ
య్యా తాంబూల ప్రముఖ సమగ్ర సుఖంబుల్
నాతాపము తీర్పవు ప్రే
మాతురమై స్వప్నపురుషు నాత్మ మలసెడిన్. ౬౫౩

తే. ఆభరద్వాజు నాశ్రమం బాశ్రయింప
నుత్సహింతును, కులలజ్జ యొప్పకుండు,
జనకుఁడు స్వయంవరమె నాకుఁ జాటెనేని
యాత్మ గావించెద సుదర్శనార్పణంబు. ౬౫౪

ఉ. ఎందరు లేరు క్షత్రియు లహీనపరాక్రము లిద్ధతేజు ల
స్పందయశోవిభూషణులు భావజసుందరులైనఁ గాని నా
డెందము కానలో నలమటించుచు' రాజ్యపదభ్రష్టుఁడై
డిందు సుదర్శనున్ విడువలేదు క్షణంబు బలాకృష్టమై. ౬౫౫

క. ఏకాకియు నిర్ధనుఁడు న
నీకసహాయవిరహితుఁడు నిరతవిపినభూ

స్వైకాంతవాసి మూలఫ
లైకాహారుఁడు సుదర్శనాఖ్యుఁడె సచ్చెఁ. ౬౫౮

క. నిండారిన వాగ్దేవీ
ఖండజపమ్మున శశికల కనఁ దద్వశ, మా
తండుఁ మఱువక విడువక
యుండెఁ సహార్నిశము తజ్జపోద్యతుఁ డగుచుఁ. ౬౫౯

మ. అతఁ డప్రశాంతము ధ్యానతత్పరత దేవ్యాకారసంరూఢచి
త్తత నుండఁ గనఁ జాలు స్వప్నమునఁ బ్రత్యక్షంబుగా దేవి వి
శ్వతతాకారిత విష్ణుమాయ సకలైశ్వర్యప్రదఁ (శ్రీ) నఖం
డిత నవ్యక్తను విశ్వసూతి నపరఁ దీప్తప్రభావిగ్రహాఁ. ౬౬౦

ఉ. ఆతఁడు రాజపుత్రుఁ డగు టాత్మ నెఱింగి యుపాయనంబుగాఁ
బ్రీతి నిషాదనాథుఁడు నివేదనచేసె రథోత్తమం బొకం
డాతతయుద్ధసాధనసమన్వితముఁ ధ్వజరత్నశోభితం
బై తనరారి నాలుగు హయంబులు పూన్చినదాని జైత్రముఁ.

తే. దానిని సుదర్శనుండు మిత్రత్వబుద్ధి
స్వీకరించి పూజించెను శృంగిబేర
పురవరాధిపు శంబరుఁ గరముఁ బ్రీతి
వన్య మూల ఫలాది సంపత్తి నిగుడ. ౬౬౨

సీ. అతిథిసత్కృతిఁ బొంది చుటు నిషాదవిభుండు
సనినంతఁ బల్కిరి మునులు దరిసి,
రాజపుత్ర! ధ్రువంబు రాజ్యంబు ప్రాపింతు
వచిరంబ నీప్రతాపాశ్రయమున,
విశ్వమోహిని యంబ వీక్షించు నినుఁ గటా
క్షేక్షణంబుల భవత్పక్ష మూని
వరదాత్రియై యుండు, సరిలేని సాహాయ్య
సంపత్తి యబ్బె, విచారపడకు,

మనుచు మఱి సంశితవ్రతుఁడైన మూని
వర్ష మనిరి మనోరమావనితఁ గాంచి,
శుచిసితస్మిత! నీబిడ్డ సువ్రతుం డి
దే ధరాధీశుఁ డగు శీఘ్రమే యటంచు. ౬౬3

చ. అది విని పల్కె నాసతి, తథాస్తు మదీయకుమారకుండు మీ
పదవరివస్య నేమఱఁడు, భావితమంత్రులు మీరు, వీని కే
యదియు బలంబు కోశము సహాయులు ప్రెగ్గడ లేని లేర, బొం
కొదవని మీదువాక్కు-ల శుభోదయ మీతనిఁ జెందు టబ్రమే!

క. ఆ తే రెక్కి సుదర్శనుఁ
డే తేరం జూడఁ జోద్య మెన్నఁగ నొక్కం
డా తం డక్షౌహిణికో
వే తుం డయినట్లు తోఁచు విస్ఫుటకాంతిన్. ౬౬4

మ. అది యాతండు జపించుమంత్రబలమే యూఁగాక, కా దన్యభా
మదిఁ జింతింపు నరేంద్ర! సద్గుణుఁడు నేమం బొప్ప దీక్షింపఁగా
నది లబ్ధంబయి నిష్ఠ నెల్లప్పుడు శౌచాత్ముండు శాంతుండు నై
హృది భావించెడు భాగ్యశాలి కిలపై నేముండు సప్రాప్యముల్ ?

క. ఎవ్వారికిఁ జిత్తంబుల
నివ్వటిలదో యంబపూజ నిష్ఠ ధ్రువంబై
యవ్వారే దార్భాగ్యులు
నివ్వసుధ మందమతులు నీతివ్యధితుల్. ౬౬5

ఉ. ఆదిమమాతగా నెది యుగాదిఁ బ్రకీర్తిత యయ్యె, సర్వదే
వాదిగ నాపరాంబఁ గనులారఁ గనందగు జీవకోటి, శ్ర
ద్ధోదయ మెందు, లక్ష్మి యెటనో, స్మృతియెయ్యెడఁ, గీర్తి యెందు, నే
యేదరి మేధ, శక్తి ధృతు లేకడ, సన్నతి యేడఁ గాననా! ౬౬6

శా. మాయామోహితుఁడై కుతర్కజనితోన్మాదంబునం గాక మే
థాయుక్తం డెవఁ డాపరాంబిక జగత్సర్గావనోన్నాశకృ

న్మాయుం గొల్వఁడు, కొల్తు రే దిగధిపుల్ మా వా గుమేశిత్వ సు
శ్రీయుక్తుల్ వసు రుద్రు లశ్వినులు విశ్వేదేవు లాదిత్యులున్!

క. విద్యావిద్యాద్వైవి
ధ్యోద్యత బ్రహ్మస్వరూప మోగిహృదంభో
జాధ్యాసితయై యది జ్ఞా
నద్యుతి దీపింపకున్న జ్ఞానం బున్నే! ౬౭

తే. అట్టి పరదేవి త్రివిధాత్మ మఖిలసృష్టి
చేసి విశ్వాత్మ నలరింపఁ జేయుఁ జూపి,
యట్టి దేవి సుదర్శనుం డాత్మఁ బొంది
వనమునఁ రాజ్యరమ మించుప్రనుద మొందె. ౬౮

క. అసవరత మచట శశికల
యనంగబాణప్రపీడితాకారంబుం
గని పిత మోగ్యవరాన్వే
షణపరత స్వయంవరంబు చాటం బంచెన్. ౬౯

సీ. రాజలోకైకధన్యంబు స్వయంవరం,
బది త్రివిధం బయి యులయుచుండు,
నిచాస్వయంవరం బెన్న పణాభిధా
నమ్మున శౌర్యశుల్కమ్మునాఁగ,
స్వేచ్ఛాస్వయంవరంబే యేఁడు ప్రకటించి
శిల్పుల నేమించి చిత్రరీతి
మంచంబు మాంగల్యమహితంబు నిర్మించి
సభ్యమంటపములు చాల సేయుఁ

జూచి శశికల స్వవివాహశోభనములు,
జడి గొనఁగ బాష్పముల్, తనసకియుఁ బిల్చి
యనియె, వడిఁ జని తెల్పు మాయమ్మ యెఱుఁగ
నే సుదర్శనేతకుని వరింప ననుచు. ౭౩

ఉ. ఆసభ సంభ్రమాతురరయాన్విత యూచు విదర్భపుత్రియా
వాసముఁ జేరి యేకతమ భూమినిఁ గాంచి మనోజ్ఞమంజువా
చాసుభగంబుగాఁ దెలియఁ జాఁకఁ దదీయకుమారికాహృద
ధ్యాసితమూర్తి నాథుఁడు సుదర్శనుఁ డంచు సుదర్శనంబుగా.

శా. ఓకల్యాణి! త్వదీయపుత్రి బహుమాన్యుల్ సెప్పఁగా వాని ది
వ్యాకారాఢ్యగుణప్రశస్తి విని తద్భావాత్మయై యుండ శ్రీ
ప్రాకట్యం బగు నాదిదేవి కలలోఁ బ్రత్యక్షమై పల్కె వాఁ
డే కాంతుం డగు నీకు, భద్ర మగుఁ దల్లీ! దాన నంచుం గృపన్.

క. ఏమని చెప్పుదుఁ దల్లీ!
నీముద్దులతల్లి స్వప్ననిహితసమాధిన్
శ్రీమాతఁ గాంచి, పలికిన
శ్రీమాటలు విన్నదాది చెన్నిది చుంచున్. ౬౭౬

మ. కలలోఁ గాంచిన దేవిరూప మెదుటం గంచుం బ్రమోదించుఁ గ్రొం
దలఁపుల్ నించు, సుదర్శనాకృతి మఱీ ధ్యానించు మోగిక్రియన్,
గలహీణామృదువాణి వాణి చెవులం గల్యాణమై నిండఁగం
బలుకుం బల్కు సుదర్శనాభిధమహా మంత్రంబు నిస్తంద్రయై. ౬౭౭

తే. అల భరద్వాజునాశ్రమం బాశ్రయించి
వాఁడు ధ్రువసంధిపుత్రుఁ డున్నాడు నేఁడు,
నీకుమారికప్రాణముల్ నిలుపఁ దలఁచి
తేని, దొరకొను కూర్పుఁగా వాని దాని. ౬౭౮

క. చెలినోటఁ గూఁతుపలికిన
పలుకు యథాతథమ తల్లి వైదర్భి వడిం
దెలియం జెప్పి సుభాషిత
కలనోక్త రాణివాస మాతఁడు చేరన్. ౬౭౯

ఉ. ఆనుడు లాలకించి నృపుఁ డచ్చెరు నందుచు నెమ్మనంబునన్,
లేనగ వొప్ప మోముపయినిన్, నిజభూమినిఁ గాంచి యుల్లసిన్,

మానిని! నీ నెఱుంగవొ, కుమారుఁడతండు స్వరాజ్యలక్ష్మి దూ
రానఁ ద్యజింప, నుండెడి నరణ్యమునం దనతల్లి గోడుగా. ౬౮

చ. అతనినిమిత్తమే కద మహాబలసాధనయుక్తుఁడై యుధా
జితుఁ డని వీరసేను హతుఁ జేసె, దరిద్రుఁడు వాఁడు, నాకుమా
రితకు వరుండు కాఁదగునె? యించుక విప్రియమైన నచ్చఁ జె
ప్పు తనచు కెక్కి-నట్టి నృపపుత్రులరాక స్వయంవరంబునన్. ౬౯

క. సైదర్భాంగనయు విశే
షాదరమునఁ గూఁతుఁ జేరి యంకము చేరం
గాఁ దీసి పుడికి చిబుకము
సైదర్భీవాణి నిట్లు వచియించెఁ దమిన్. ౭౦

సీ. మాతల్లి! యేటికే మీతండ్రి నెఱియించు
పట్టు వచ్చెదు? నాకుఁ గిట్టదమ్మ!
వినవొ సుదర్శనుం డన నెవ్వ రనుకొంటి?
త్యక్త రాజ్యశ్రీకుఁ డపగతాప్తుఁ
డాశ్రయహీనుఁ డత్యంతదరిద్రుండు
వనవాసియు ఫలాశి బహుకృశుండు
నబల తజ్జనయిత్రి యతనిఁ జూ, డట్టిఁడు
కాఁడు యోగ్యుఁడు భవత్కరముఁ గొనఁగ

రాజ్యలక్షణలక్ష్మిలుల్ రాజపుత్రు
లెందఱే రూపగుణులు సమిద్ధతేజు
లుగుఁ దెంతురు వరణార్థ్యు, లల్ల కొన
లాధినేత తదనుజన్ముఁ డతఁడుఁ గలఁడు. ౭౨

చ. మఱియును నొక్క-మాట, బలుమానిసి తాత యుధాజితుండు సం
గరమున వీరసేను బలగర్వ వధించి తనంత మన్ననిన్
ధరకు నధీశుఁ జేసి తనదారిన పోక చలంబు మీఱి వెం
బడిమె సుదర్శనుండు తల దాఁచిన యాశ్రమభూమి మేరకున్. ౭౩

క. నాఁడ సుదర్శనుఁ జంపెదు
వాఁడ భరద్వాజానాన భయమున వాఁ డా
నాఁ డెట్లెట్లో విడిచి చని
నాఁ డతఁ డెట్టులును విడుచునతఁడే చలమునఁ? ౬౮౫

శా. ఆవాక్యంబులఁ గోడుగా జనసినేత్రాబ్జంబులం బొంగి జా
లై వాఁకంబడి కాఱుచ్ఛ్వసుల సర్వాంగాభిషేకంబు గాఁ
గా వారించుచుఁ దల్లి చేల మతి నిష్కంపంబుగాఁ బల్కె ధై
ర్యావాసంబగు పల్కు పుత్రి యిటు లార్యప్రోక్తధర్మస్థితిన్. ౬౮౬

క. ఒకటే చెప్పెదఁ దల్లీ!
ప్రకటముగ సుదర్శనుండు వనవాసియు శ్రీ
వికలుం డగుఁగాక, యుతం
డ కడు మదిష్టుఁడు నరింప నన్యు నెవనినేఁ. ౬౮౭

సీ. శర్యాతివాక్కు కై చ్యవను వరించి శు
క్రోషఁ జేయుఁదె సాధ్వి యాసుకన్య,
భర్తృశుశ్రూషయే వనితలకుఁ బరమ
భద్రంబు స్వర్గాపవర్గదంబు,
నది కైతవము లేక యాచరించెడునాతి
కేమి కొఱంత? నీ కెఱుక లేదొ,
భగవతి వాని నా వరుసిఁగాఁ జూపించె,
నొరు నెట్లు వరియింతునో వచింపు,

మంబ! మచ్చిత్తభిత్తిపై నచ్చు గ్రుద్ది
నిలిపె జగదంబ యామూర్తి నిశ్చలముగ,
నిట్లు వృతుఁడా సుదర్శనుండే మదీయ
విభుఁడు, వరియింప నొరు నెట్టివిభునిఁ గాని. ౬౮౮

తే. అట్లు విడువక ధర్మోక్తి లాడు పుత్రి
పలుకులాలించి వైదర్భి బహువిధముల

బహునిదర్శన పూర్వక వాదములను
జెప్పి, వృథగా సమస్తంబుఁ, జెప్పేఁ బతికి. ౬౮౯

ఉ. రేప స్వయంవరం బన భరింపక యొర్మి నరేంద్రపుత్రి సం
తాపము రేప సద్గుణవదాన్యుని భూసురు నొక్కఁ-నిఁ రహో
దీపితవైఖరిం బిలిచి, తేరఁగఁ బంచి యతండు రా నన
న్యోపమభక్తి మ్రొక్కి- దృఢయుక్తి వచించె సుధామయోక్తులఁ. ౬౯౦

క. తండ్రీ! నీవే యీయెడఁ
దండ్రివి నా, కిపుడ కదలి దయ మీఱఁగ నా
తండ్రి యెఱుంగని భంగిం
దీండ్రపుగతి నాదువరునిఁ దేరం జనుమా! ౬౯౧

క. ఎఱుకగద భరద్వాజుని
సుచిరపుణ్యాశ్రమంబు సూటిగఁ జని చె
చ్చెరఁ గాంచి సుదర్శను మ
ద్వరు నిటు నాపల్కఁ-గాఁగఁ బలుకు మతనిఁ-తో. ౬౯౨

తే. ఆర్య! మాతండ్రి నాకై స్వయంవరంబు
చాటఁ బంచె నాశావకాశముల నృపులు
పలువు రేఁ జెంతు రందు, సంపన్నసైన్య
లస్త్ర శస్త్ర ప్రశస్త చిహ్నముల రేఁప. ౬౯౩

ళా. దేవా! నిన్ను మదీయహృత్క-మలమధ్యోపీఠమం దుంచి సం
సేవింతుఁ నిజనాథుఁగా మఱియు నా శ్రీదేవి స్వప్నంబులో
నావిర్భావము నొంది నాతలఁపు శ్లాఘ్యం బంచు మన్నించి సం
భావించెఁ మఱువం దదాదిగఁ బరాంబాచంచదాదేశముఁ. ౬౯౪

ము. నిను ధ్యానింతు మనస్సుచే నెపుడు, వర్ణింతుం ద్వదాకారస
ద్గుణపుంజంబు వచస్సులఁ నిరతముఁ, దుర్వారదోర్దర్పుఁడై
యనయంబుఁ గుటీ సేయు నంగజుఁడు సర్వాంగంబు నీకై, యశో
ధన! నే నన్య వరింపఁ దండ్రిపను పాత్మం బూన నొక్కింతయుఁ.

ఉ. అన్య వరించుకంటె విష మగ్ని, గొనం జను, నీవు వచ్చినన్
ధన్యత నీకు నా కొదవుఁ, దథ్యము శ్రీజగదంబ పేరణం
బన్యము కాఁ బొసంగునె! చరాచరభూతసహస్రకోటి స
మ్మాన్యము కాదె తత్పదము మానినహృద్జసుధాపదంబునున్.౬౯౬

చ. పరమదయాకరా! పురుషవర్య! సుదర్శన! యెల్ల కార్యపుం
భర మిడి దైవమంద, పరవాణి దృఢంబుగ నమ్మి, నాస్వయం
వరముకు రమ్ము, దానివశవర్తులు శంకరుఁ డాదిగా సురే
శ్వరులె, తదిచ్ఛచే నఖలభద్రములున్ మన మొందు టబ్బనే!

క. భూదేవా! యిటులున్ నీ
లోఁ దోఁచినభంగిఁ జెప్పి లోఁగొని వానిన్
వే డె మ్మని వాఁడు తనియుఁ
గా దక్షిణ యొసఁగి పంపెఁ గానగభువికిన్. ౬౯౭

ఆ. ఆసుదర్శనుండు నాలించి ప్రీతి వి
ప్రేంద్రుఁడెచ్చినట్టి యిష్టవార్త,
గమననిశ్చయంబు గావించె ముని భర
ద్వాజుఁ డనుమతింపఁ దద్ద మెచ్చి. ౬౯౮

ఆ. సుతుతలం పెఱింగి సుదతి మనోరమ
మై వడంక వెఱపుమై నెలుంగు
వడఁకఁ గనుల నశ్రువాహి గూరఁగ నాత్తఁ
బలికెఁ బుత్రునిఁ దనపజ్జఁ దివిచి. ౬౯౯

తే. తండ్రి! చన నేల యొంటి, యుథాజితుండు
పొంచియుండెడి నీకుఁగాఁ, బోలిసె మున్ను
వానిచేతుల మాతండ్రి, వదలఁబోకు,
మేకపుత్ర నిరాశ్రయ నిదె కను ననుఁ. ౭౦౦

ఉ. తల్లి యధైర్య మేదఁగ సుదర్శనుఁ డీగతిఁ బల్కఁ, నిట్లనం
జెల్లునె క్షత్రియాంగనకుఁ, జేయుదువే భవితవ్య మొండుగా,

నుల్లము శంకఁ దక్కు మిఁక నోర్మి, స్వయంవరయాత్ర సేఁత యీ
తల్లియనుజ్ఞసుమ్ము, వెఱ దాఁకదు దాఁకొను దీన భద్రముల్.

ఉత్సాహ—తల్లి నూరడించి యిట్లు తగినమాట లాడుచున్,
బల్లవింపఁగా బ్రయాణవశకుతూహలం బెదన్,
వెళ్ళి తేరు పూంచి మఱువు వేసి పూని యంబులున్
విల్లు నెదుట నిల్చి తనకు వినయయుక్తి మ్రొక్కినన్.

తే. జైత్రయాత్రోత్సుకుం డయి చనుమకుండె
యిట్లు తనపుత్రపూర్ణుడై యెదుట నిల్చె
నా యని స్వయంవరోత్సుకుఁడైన పుత్రు
నా మనోరమ దీవించె నాదరమున. ౭౦౪

సీ. అగ్రభాగంబున నంబిక రక్షించుఁ
గాతఁ, బార్వతి కాచుఁగాక వెన్ను,
వారాహి విషమూర్ధ్వచారంబులం బ్రోచు,
దుర్గంబులం దెల్ల దుర్గ యోము,
గాలికాపరమేశి కలహాంబులం బ్రోచు,
మాతంగి కాపాడు మండలముల,
సౌమ్య స్వయంవరసభఁ గాచు నిను, భవ
మోచని ప్రోచు భూభుజులనడుమ,

గిరిజ గిరిదుర్గభూముల నరయుఁగాత,
చత్వరములఁ జాముండిక సాఁకుఁగాతఁ
గాననంబులఁ గామగ కాచుఁ, బ్రోచు
వైష్ణవి సనాతనీశక్తి వాదములను. ౭౦౫

తే. చరణములఁ బ్రోచు భైరవి, సంగరముల
సన్ని వేళ లెల్లెడల ని న్నాదిదేవి
సచ్చిదానందరూపిణి సర్వధాత్రి
శ్రీమహామాయ భువనేశి యోముఁగాత. ౭౦౬

తే. సిద్ధవాక్కు-ల నిట్టు లాశీర్వదించి
యోర్వఁ జాలక పుత్రవియోగ మామె
యాత్మజుఁ డనుమతింపఁ ద న్ననుగమింపఁ
దరలె ధాత్రేయితో స్వయంవరముఁ జూడ. ౭౦౭

క. కూరిన కౌతుకభరమునఁ
దే రెక్క సుదర్శనుండు దీవించిరి (శ్రీ)
ప్రారంభసత్యవాక్కతి
భారద్వాజాది విప్రవర్యులు ప్రీతిన్. ౭౦౮

క. వారికి మ్రొక్కి ముదం బ
వ్వారిగ వెడలి శుభశకునవారం బెచ్చో
దారిం గంచుం జేరిరి
వారాణసి సకల దురిత పటల వినాశిన్. ౭౦౯

ఆ. తల్లియుం దదీయధాత్రేయియేఁగాని
పరిజనంబు లేక యరద మెక్కి
వాఁడు రా నెఱింగి, వచ్చి సుబాహుండు
నాచరించెఁ బ్రీతి నర్హణములు. ౭౧౦

స్వాగతము—తుంగపీఠి శుభతూర్యరవంబుల్
పొంగ వాని నిడి పూనిరి చూడన్,
మంగళద్యుతి సుమంగళులా పు
ణ్యాంగనల్ పలికి స్వాగతగీతుల్. ౭౧౧

క. వారల కుచితాతిథి స
త్కారము గావించి సేవకవ్రజయుక్తా
గారము సుజలాహారో
దారము నివసింప నిచ్చెఁ దద్ద నృపుండున్. ౭౧౨

సీ. పలువురు వచ్చిరి వైభవంబుగ నృపుల్,
దౌహిత్రుఁ గూడి యుథాజితుండు,

కడు శూరుఁడు కరూషకాంతుఁడు కరులతోఁ,
సైంధవశ్రేణితోఁ సింధువిభుఁడు,
మాహిష్మతీపతి మహితరథాళితోఁ,
మ్లేచ్ఛేశుఁడు పదాతిమహిమతోడఁ,
బాంచాలభూపతి బహుళసైన్యములతోఁ,
బార్వతీయుఁడు భిల్లబలముతోడఁ,

గామరూప చోళ కర్ణాట వైదర్భ
విభులు దిశలు నిండుప్రభలఁ బ్రబలి
యరువదియును మూఁడు నక్షౌహిణులసంఖ్య
బలము లందుఁ బొరలఁ బడియెఁ గూడి. ౭౧౩

ము. బలవంతుల్ ప్రథితప్రభావు లురుశోభాభాస్వరుల్ సూచ్ఛర్జదు
జ్జ్వలసౌందర్యసువిగ్రహుల్ లలితభూషావేషభాగ్యోదయుల్
కలభాషుల్ కవితావిలాస నటనా గాంధర్వ కల్యాణ లీ
లల నత్యంతవిదగ్ధు లందు జనపాల గ్రామణుల్ భీథనుల్. ౭౧౪

ఉ. కూడినరాచవారిసుఖగోష్ఠిఁ బ్రసంగమునన్ సుదర్శనుం
డాడకు నచ్చు టొక్క పరిహాసపుమాటయి చెల్లె, నొక్కఁడో
పీఁ డమరెంచెఁ దేరిపయి వే ఱనుమానము దక్కి, తన్వి దా
వేఁడుక రాజు లిందఱను వీడి వరింపఁదె వీని నొక్కనిన్! ౭౧౫

క. ఇతఁ డడియుంగాక మహా
యతమతి తథ్యంబు పెండ్లికై తనఁ బెంటన్
గతనాథఁ దల్లిఁ దెచ్చెన్
బృతనాభారం బడెల్ల వృథ యను తెలివిన్. ౭౧౬

తే. అట్లు పల్కఁగ వాని యూహైన సుంత
మతి సహింపక యా యుధాజితుఁడు రాజ
లోక మెల్ల వినం బల్కె వీఁక వీని
సంహరింతుఁ గన్యార్థ మసంశయ మని. ౭౧౭

మ. ఎకసక్కెంబులు దక్కఁ వేడి చుఱుకై యిట్లాడు వాక్కుల్ సహిం
పక దాఁ గేరళనాథుఁ డిట్లు తగ సంభాషించె, నీసాహస
ప్రకటోక్తుల్ తగునయ్య! బల్మిఁ గొన శుల్కం బొడ్డినే బుద్ధిపూ
ర్వక మా కన్య వరించు నేవిభుని, నవ్వర్యుండె తన్నాథుఁడౌ. 218

ఉ. ఇందఱు రాజు లుండ నయ మింతయు లే కిటు లాడఁ జెల్లునే?
ముందర వేళ వాఁడు పసిపూపగ నుండ హరించి రాజ్యముఁ
దెం దఱుమంగ మన్ననికి వీటికిఁ బట్టముఁ గట్టఁ జెల్లె, నిం
కం దరమే వధింపఁగ నకారణ మాతని మేము చూడఁగన్. 219

క. కాకుత్థ్సుఁ డితఁడు కోసల
భూకాంతుని జ్యేష్ఠసుతుఁడు మోహనరుచిర
మ్యాకారుం డీతని నిపు
డేకారణమున వధింప నెంచెదు చెప్పుమా! 2-10

క. పాపం బొనరించినఁ ద
త్పాపఫలము కుడువకుండఁ దప్పదు, విడుమీ
పాపపుఁజింతన్, శాసకుఁ
డై పరమేశ్వరుఁడు కలఁ డసంతజగతికిన్. 2-11

తే. ధర్మమె జయించు నెప్పుడు, సత్యంబు గెలుచు,
నసృతమున ధర్మము జయించు టరయ మిథ్య;
యంత లోందరపా లేలనయ్య ! రాఁడె
శత్రుజిత్తు త్వదీయుదౌహిత్రుఁ డిటకు ! 2-12

తే. వాఁడు శ్రీమంతుఁడుఁ రూపవంతుఁడుగద,
యెవఁ డెఱుఁగు వానినె వరించునేమొ కన్య !
మఱియు లే రెందఱు బలవత్తరులు రాజ
పుత్రు లీసభలో నృపపుత్రి కోర ? 2-13

క. చేరిననృపపుత్రుల మదిఁ
గోరిన యొక్కరునిఁ గన్య కోరికొనంగా

వారని పీరని మనలో
నీరీతి వివాద మేల యెఱుక గలిగినన్. 2-37

క. నీతివిశారదుఁ డతఁ డీ
రీతిం బలుకంగ వాని లెక్కం గొనకే
శాంగోక్తులఁ యుధాజితుఁ
డీతీపున మాఱుపల్కఁ నెల్లరు వినఁగా. 2-38

క. మతిమంతుఁడ బుతవాక్కు-ను
జితేంద్రియుఁడ నేనె యంచుఁ జెప్పెద వేగో
కత, లిందఱి యోగ్యాయో
గ్యత లెన్నక పొందఁ దగునొ కన్య నెవండే. 2-39

క. ఏమీ, సింహాముభాగము
గోమాయువు ముట్టనగునె, కోరిననేఁ గ
న్యామణి కృపణు సుదర్శను
నీమేఱులు చూచుచుఁ సహించెడువారే! 2-40

చ. వినవో, బలంబు విప్రులకు వేదము, భూభుజజాతికిఁ ధను
ర్ధనమె బలంబు, తద్ధనమె రాజులపెండ్లికి శుల్క-మో గ్యమౌఁ,
బణ మిడుఁగాక యియ్యెడ సుబాహుఁడు కన్యక నిందులో భుజా
ఘనుఁడ లభించుఁగా, కటులఁ గానియెడం గలహంబు నిక్క-మా.

క. కలహించుచుండ నృపు లిటు
పిలిపించి సుబాహు సభకు వేడిరి వానిం
దెలుపుము సుత నెవ్వరి కీ
దలఁచితొ యిపు డేమి చేయఁ దలఁచెదొ యంచున్. 2-42

ఉ. వారికిఁ జెప్ప జంకుచు సుబాహుఁడు మత్సుత లో సుదర్శనుం
గోరిన, దెంత వల్దనినఁ గోరిక మానద, యేమి సేయుఁగాఁ
నేరన నే, సుదర్శనుఁడు నిర్భయుఁ డై యిట నొంటిఁ గూడఁగాఁ
జేరెను, మీరలే తెలియఁ జెప్పుఁడు, నే నిపు డేమి సేయ నౌ?

క. అంత దయాపరు లగు భూ
కాంతులు కొందఱు దలంచి కర్తవ్యం బే
కాంతమున సుదర్శనుతో
మంతన మొనరించి రిట్లు మహిమోన్నతులై. 23౧

ఉ. బాలక! నీ న్నిటం బిలువఁ బంపిన దెవ్వ, ర దేల నొంటి నీ
లీలల వచ్చినాఁడవు, కడిందిసమాజముఁ జొచ్చి కూడుటల్
పోలునె నీకు, లేర తలపోయ బలంబు ధనంబు బందుగుల్,
బేలవు కాదులే పలుకు వే భవదీయమనోగతేచ్ఛలన్. 23౨

ఉ. చూడవొ యిల్లదే కడిఁదిశూరులు రాజులు యుద్ధకాంక్షులై
కూడిరి కన్యకై, మిగులఁ గ్రూరులు, శత్రుజితుండు వచ్చియు
న్నాఁ డదె చండసేనలు సహాయముగా నినుఁ జంపుకోర్కి తో
ల్కాడ, యుగాజితుం డతనియుండగ నిల్చె మహాబలంబుతో.

క. ఉన్నది యున్నట్లుల మే
మన్నారము మేలు గోరి యర్భకుఁడవు నీ
వన్నా! చింతింపుము నీ
వున్నను మరలినను మాకు నొక్కటె సుమ్మా! 23౪

తే. రాచపెద్దలు మిగుల గారాబు మీఱ
నా ప్తవచనంబు లిటు లాడ నాలకించి
బలికెను వినీత గంభీర భావభంగి
ధైర్యనిశ్చలవాణి సుదర్శనుండు. 23౫

చ. స్తుతమతులార ! మీ రనినచొప్పున నిక్క-ము నాకుఁ దోడుగా
వితతబలంబు లే, దణువు వి త్తము లేదు, సహాయసంపదు
న్నతియును లేదు, దుర్గకలనం బది లేదు, సురక్ష సేయు భూ
పతియును లేఁడు తోడు, విని వచ్చితిఁ జూడ స్వయంవరం బనన్.

ఉ. అపరమేశి స్వప్నగతయై మఱియు న్నిట నన్నుఁ బోనఁ బ్రే
రేపఁగ వచ్చినాఁడ, నెదు రే, జగదీశ్వరియాజ్ఞ మీఱఁగా

నోపుదునే, సమస్తముఁ దదుక్తికి నర్పణ చేసి వచ్చినా,
నాపయి నేమి యైన నది యంతయు నాపని గాదు నమ్ముఁడీ

ఖా. నాకుం జూడఁగ విశ్వ మెల్లెడ జగన్మాతృస్వరూపంబె నా
నాకారంబుల దివ్యదీధితుల ధ్యేయంబై పొడంగట్టు, మి
మ్మాకాంక్షించెద శత్రు నెవ్వరని యిం దాత్మ విచారింతు, ము
ల్లోకంబుల్ సరిదిద్దునీశ్వరియె శత్రుప్రోద్ధతుల్ మాన్పదే ? 23౮

ఉ. దేవతలఁ మనుష్యుల నధిష్ఠితయై వెలుఁగొంది సర్వదా
పావని యీ భవాని చిఱుపల్కున నొక్కని భూపతామహా
త్వావహుఁ జేసి వేఱొకని నంత దరిద్రునిఁ జేయు, నాసమ
స్తావనశక్తి కేను శరణాగతుఁడం దదధీనుఁడఁ సదా. 23౯

ఖా. దేవారాధ్యులు భక్తపావనులు శ్రీగ్నీహ్రీపతుల్ తన్మహా
దేవీశక్తి యొకింత చాటయిన స్పందింపంగనే నేర రా
శ్రీవిద్యాపదకింకరుండ నయి తత్త్రీత్యర్థినై వచ్చినా
నీ వైవాహికకృత్స్వయంవరము నే నెంతుఁ సమీక్షింపఁగఁ.

క. జయ మైన నాకు నిం దప
జయ మైనను లజ్జ నొంద, సర్వాత్మత నే
నియతంబుగఁ దదధీనుఁడ
నయి యుండెద, లజ్జ దాని కగు బుధులారా! 2౪౦

తే. వానివచనంబు లాలించి పార్థివేంద్రు
లొకరి మొగ మొక్క రటు చూచి యొక్కతడవు
కూడ నాడి సుదర్శనుఁగోడ ననిరి
'సత్యమె వచించితివి నీవు సాధుబుద్ధి ! 2౪౧

తే. 'కల్ల యొక్కింత లే దందుఁ గాని నిన్నుఁ
జంపఁ జూచుటయు నిజ ముజ్జయినివిభుఁడు,
దూర మెంచి చేయుము నీకుఁ దోఁచినట్లు,
చెప్పితిమి నీపయిఁ దయఁ జేసి హితము.' 2౪2

వ. అన విని సుదర్శనుం డిట్లు పలికెఁ. ౭౪౪

క. పరమాప్తులార! కరుణా
పరులై మీ రన్న దెల్ల భావ్యము సత్యం
బొరుమాట లాడ నోడుదుఁ
బరికింపుఁడు చావు నరులవశమై యున్నే ! ౭౪౫

ఉ. స్థావరజంగమం బయిన సర్వజగంబును నస్వతంత్రమై
దైవముత్రిప్పు లొందుఁ, ద్రివిధంబగు కర్మముఁ గాలనైజముల్
జీవులఁ జంపుచుండు, నవి చేరని చోట మనుష్యమాత్రులఁ
దేవుఁడుఁ జంపనేరఁడు, వధించెడువాఁడు నిమిత్తమాత్రుఁడే !

క. కాలుఁడె కూడుచు హరిచుయి
కూలిచె మాతండ్రి, నట్ల కూల్చె యుధాజి
ల్లీలఁ మాతామహు ననిఁ,
గాలము గా కదియు నతఁడుఁ గలఁ డే చంపఁ? ౭౪౭

క. రక్షలు వేయు నొనర్చిన
భక్షింపక కాలుఁ డెప్పుడు వదలఁడు, వాఁ డ
ట్లక్షింపకున్న జీవుఁ డ
రక్షితుఁడే వేయునేండ్లు బ్రబుకు నచలుఁ డై. ౭౪౮

క. పూర్వార్జితనిజకర్మలె
సర్వశుభాశుభము లగును, జడుఁడు కలంగుఁ
దుర్వార మూని యాప
న్నిర్వాహనిమిత్తమాత్రు నిజరిపుఁ డంచుఁ. ౭౪౯

క. దైవమె పర మను నిశ్చిత
ధీ వచ్చితి నిటకు, నాదిదేవికృపఁ నా
లో నైరము భయశంకలు
లేవు, యుధాజితుని కేల లేనిభయంబుల్? ౭౫౦

క. స్మరియింతు నిరత మంబా
చరణం, బా విశ్వజనని సర్వశుభంబుల్
పరికల్పింపదె, నే నిం
దరుదెంచుట యెల్ల జండికాజ్ఞనె వినుఁడా! 2౫౧

ఆ. వానిమాటలు విని బహువిధంబుల వారు
భళి యటంచుఁ బొప, పాప మంచు,
శాస్తి యగు నటంచుఁ, జనిరి యభేచ్ఛమై
విడుదులకు, నతండు విడిదిఁ జేరె. 2౫౨

వ. మఱునాఁడు దైవజ్ఞనిర్ణీతం బగు శుభముహూర్తంబున స్వలంకృతం బగు స్వయంవరమండపంబున సుబాహుండు మహేంద్రవైభవంబున భద్రాసనాసీనుండై నానాదేశాగతపృథివీశుల కెల్ల వేర్వేఱ దివ్యాస్తరణసంచితంబు లగు నద్భుతమంచంబులు రచింపం బంచి రాజుల నెల్ల యథార్హగౌరవవిధానంబున నిమంత్రణంబు సేసిన, వారును—

చ. అమయలు డిగ్గి వచ్చిరి స్వయంవరణార్థ మనంగ దివ్యవే
షము లలరార భూషణవిసారిమనోహరకాంతులై గభీ
రముగ వికస్వరాస్యముల రాజిలి వైభవ ముల్లసిల్ల మం
చముల నలంకరించిరి విమానములక్ సురలట్ల పొల్చుచుక్.

చ. ఎపుడు కురంగశాబచకితేక్షణ మత్తగజేంద్రయానయై
విపులసభాంతరాన గనిపించును గన్నులవిందు గాఁగ, నే
నృపసుతు నాత్మనాథుఁగ వరించి గళంబు నలంకరించుఁ బు
ష్పపుశుభమాలచే, ననుచు వారు కుతూహలపూర్ణులై మఱిక్.

క. ఇం దున్న రాజలోకము
నం దెవ్వఁడు భాగ్యశాలి యగు, నటు గాకే
సందియ ముడిగి వరించునో
దందన నేకాకి నా సుదర్శనుఁ బతిగా? 2౫౬

తే. అది నిజంబుగ నట్లు మహోర్వీమూల
ఘనుల నిందఱి వదలి తత్కంఠసీమ
నే యలంకరించిన నీ క్షితీశులందుఁ
గ్రందుకయ్యంబు వెంటనే కలుగు ధ్రువము. 282

క. తమతమ మంచంబుల నిటు
తమకంబున రాజసుతులు తలపోయంగాఁ
గమనీయతూర్యనాదము
సముదిత మయ్యెఁ సుబాహుచక్రటి నరుదై. 283

శా. పన్నీటఁ జలకంబు లార్చి శుభధూపం బిచ్చి చీనాంశుకా
చ్ఛన్నం జేసి యలంకరించి మణిభూషాపాళిఁ గల్యాణపుం
జిన్నెల్ మోమున దిద్ది తండ్రియెదుటం జేరం జెలుల్ నిల్పి రా
కన్నెఁ, జేత మధూకమాలఁ గొని సాక్షాల్లక్ష్మి నా వెల్గఁగఁ. 284

క. సంతోషవేళ శశికల
చింతాపర యగుట లోనఁ జింతింపక వాఁ
డెంతయుఁ బొంగుచు నీగతి
వింతనగపు మొగమునందు వెలయం బలికెఁ. 285

ఉ. లెమ్ము మధూకమాలిక ధరించి కరమ్ములఁ జూడు రాజలో
కమ్మదిగో కుమారి! నవకమ్మగు చూడ్కి నిగుడ్చుచుం ద్వదా
త్తమ్ముగు చింతఁ జూచెద రుదాత్తు లుదారులు శత్రుభీకరుల్
సుమ్మిట నున్న యంబఱును సుందరు లుజ్జ్వలయూవనాంచితుల్. 286

క. ఈ మండపంబునం గల
యీ మంచావళులమధ్య కరిగి యురయు మా
నీమన సెక్కఁ నెవం డా
భూమీపాలుని వరింపు పుత్రీ! ప్రీతిఁ. 287

వ. అట్లు తన్ను స్వయంవరకరణంబున కుద్యోగింప నుద్బోధించు పితృ
వాక్యంబు లాలించి, జనకుపనుపు ధర్మోత్తరం బని ధృతమతి యై సేయ
నొల్లక, శుభవచనంబుల లలితంబుగా శశికల యిట్లనియె. 288

క. కామాకులై కాంచెడి యీ
భూమీశులమధ్య కెట్లు పోమ్మందువు న
న్నో మాన్యచరిత! తలఁచెదె
సామాన్యఁగఁ బూన నీ యసహ్యపుఁబనికిన్. ౭౬౮

ఉ. నారికి నాథుఁ డొక్కఁడ యనన్ వినియుండును బెద్దలొద్ద, నీ
తీరిన రాజలోకమున దృష్టి నిగుడ్చి గుణాగుణాదిని
ర్హారణ పూని యిం పయిన రాజకుమారు వరింపు మందువా,
వారవధూజనుల్ విపణివాటి విట్ప్రగహణంబుతీరునై! ౭౬౯

క. నేను సుదర్శనుఁ బతిగాఁ
బూనితిఁ బత్నీవ్రతంబు బొం కొనరింపన్,
వానికి ననుఁ విధిఁ గన్యా
దానం బొనరింపు శుభము తలఁచెదవేనిన్. ౭౭౦

తే. పుత్రియుక్తోక్తు లాలించి భూవిభుండు
తలఁచె, లెస్స వచించె నా తనయ, యైన
బలపరిగ్రహులై యిందు బలసి యున్న
దుర్మదనృపాళి శాంతించు శ్రోవ యెద్ది! ౭౭౧

ఉ. కయ్యము గల్గు నెప్పు డని కాళులు గ్రుమ్మెడు వీరికోడ నే
నియ్యెడఁ బుత్రి యొల్ల దన, నిప్పుడ కూల్తురు నన్ను, నిందఱిన్
నెయ్యుఁ డొకండు లేఁ డెదురు నిల్వఁగ, దుర్బలంబులేని లే
వయ్యె, సుదర్శనుం డొకఁడు, నర్భకుఁ, డీ యెడ నెట్లు వీఁగుటో!

మ. అని చింతించి సుబాహుఁ డాసభకు నెయ్యం బారఁ గేలొగ్గి యి
ట్లను, నాపుత్రిక, యేమి సేయుదును, సిగ్గాఁ జెప్పికో, రాను రా
నని మారా మొనరించుచున్న, దకటా! యాలింపదే యెంత చె
ప్పినఁ దన్మాతయు నేనుఁ, బుత్రి యని భావింపం దగున్ మీరలున్.

ఉ. ప్రొక్కెద మీపదంబులకు, మోడ్చెదఁ గే లిదె, పూజ లింత కే
నెక్కువ సేతు, కింక విడుఁడీ, దయసేయుఁడు వీటిపట్లకున్,

మిక్కి–లి పుణ్యశీలురు నసేయకృపామతు లీర లెల్ల, రి
ట్లక్క–ట ! యెందుఁ దండ్రి కెదురాడెడి మూర్ఖకుమారిఁ గంటిరే !

తే. ఆ సుబాహువినీతవాక్యములు వించు
నివ్వెఱఁగు చెంది కొందఱు నృపులు పల్క–
రైరి, కొందఱు వగఁ బాప మనిరి, కాని
యల యుథాజిత్తు పల్కె– రూక్షాక్షర మిటు. ౭౭౧

చ. ఎఱుఁగనె నీకుతంత్రములు నింగితముల్, మము శాంతిమై నొడం
బఱచి సుదర్శనాధమున కాత్మజ నీయఁ దలంతు, వీ స్వయం
వరము రచించు టేల యిటు వచ్చిన మ మ్మపమానవాక్కు–లన్
దరలుఁ డటంచుఁ జెప్పు టది ధర్మమె, ప్రాజ్ఞులు మెచ్చుమాటలే !

చ. ఇదె నిను నాఖరాసి కెఱ యిచ్చెద, మున్ను మునీంద్రునాతఁ డా
వదలిన యీ సుదర్శను నవారణ నంత నధింతుఁ, జిక్కె– నా
కదను, త్వదీయపుత్రిక కరాబ్జముపూన్చెద శత్రుజిత్తుచే,
మదిఁ దలపోసి నాచనుఁగుమన్నని కిమ్ము సుతన్ స్వయమ్ముగా.

క. మే లిచ్చగించునపునకుఁ
బోలు సముచ్చారణంబు భూనాథ! సుహృ
ల్లోలన్ నే నాడెడిపలు
కాలింపుము, ధర్మనీతు లమరెడు దానన్. ౭౭౪

క. కాక, సుతం బ్రాణాధిక
నేకాకి సుదర్శనునక యిచ్చెదవే, నిం
దీ కూడిన యుత్తమ నృప
లోకం బోర్చునె వృథా విరోధము తగునే! ౭౭౫

చ. అది విని యూ సుబాహుఁడు హృదంతరదంతురితా ర్తికీలలం
బదిలము సేయుచున్ నెగయుశ్వాస, నిజాంగనఁ జేరి పల్కె–, నా
మది వికలత్వ మందెడిఁ, గుమారిక మోహికు చిత్తవృత్తిపై
బ్రబు కిపు డున్న, దె ట్లయినఁ బల్కి– సమస్తము చక్కఁ జెట్టవే !

చ. తడఁబడుచుం దనూజఁ గని తల్లి నయోక్తులఁ బల్కఁ జూడుమా
కడిఁదివిచార మూని కలఁకం బడుఁ దండ్రి, దురాత్ములై నృపుల్
కడఁగెద రల్లఁ దే, విడువు కానియభీష్టము, బాల్యచాపలం
బుడుగు, సుదర్శనాన్యతము నొక్కనిఁ గోరు స్వయంవరంబునన్.

మ. అటుగా కాతనినే వరించునెడఁ దథ్యం బీనృపుల్ కూడి యొ
క్కటఁ మీతండ్రి సుదర్శనున్ నిహతులం గావింతు, రంచుండ, న
చ్చటి కాత్రమ్మునమెయిన్ సుబాహుఁడును బజ్జం జేరి ప్రీతిన్ భయో
త్కటమూర్ఛంబునఁ జెప్పి చూచె సుతచింతర్బుద్ధి మాన్పింపఁగన్.

చ. గురు లటు వేఁడఁ, గన్నుఁగవ నూరెడి బాష్పజలంబు నాఁగుచున్
స్థిరమతియై వచించె నది చెప్పితి నార్యత, మేను వానిఁ ద
క్కారు వరియింప, మీపలుకు లూఁకొనకుంట మఱొండు గాదు, కా
తర మది యేల? యీయెడను తప్పనుపాయము నాలకింపుఁడీ!

క. నన్నిచ్చి సుదర్శనునకు
నన్నా! పుచి వెడల నడపుఁ డాత్మేశ్వరుఁగో,
నన్నాతఁడు రథమునఁ గొని
చన్నం, గాఁగలది చనుఁగు, వివారం బేలా? 270

ఉ. నా విని కాశిరాజు కరుణంబుగ నిట్లనుఁ, దల్లి! యెట్లు ని
న్నే విడువంగ నేర్తు, నిటు లేటికి సాహసవృత్తి, వీడు, కా
దే వెరవొం దొనర్తు, మిథిలేశ్వరుఁ డెట్లొనరించె సీత, కే
నావిధి నీ కొనర్తు బణ, మంతట సర్వము భద్రమూఁ జుమీ!

క. కూడిన యీన్యపు లపు డెదు
రాడఁగ నోడుదురు, పణ మనాయాసమునన్
జూడఁగ నందఱి గెలుచుచుఁ
గ్రీడ సుదర్శనుఁడు నీదుకేలు గ్రహించున్. 270-1

తే. కాని తండ్రియుపాయంబు కా దటంచు
మెచ్చక వచించె శశికళ మిగుల నిట్టు,

లేల యీవెడపల్కు, తండ్రీ! ధరిత్రి
సంశయాస్పదకృతి మూర్ఖుజతనముకద! 2-3

తే. చిత్త మెప్పుడో సుదర్శనాయత్త మయ్యో,
బుణ్యపాపంబులసదానభూమి తలఁప
మనసు, కావున నతని నా మది వరించి,
వదలి, యిఁక నిష్ఠ మఱి యెరు వలచు కొట్లు? 2-4

ఉ. నాకు మనోధినాథువరణం బొనరింపఁ బణంబు వెట్టుచో
నీ కల పార్థివేశ్వరుల కెల్లర కే వశ మౌదుఁ గాదొకో,
కా కొకఁడే జయించు ననఁగా నెటు, లిద్దరుఁ బల్వురైన నె
ట్లొకద, సంశయాస్పదమునూహల కొప్పను దండ్రి! చూడుమా!

ఉ. చింతిలకయ్య! నిల్కడ భజింపని చిత్తముఁ జిక్కఁబట్టు, వి
శ్రాంతుఁడవై పరాంబకుఁ బరం బగు వృత్తి యథోక్తరీతి ని
శ్చింత వివాహమంగళముఁ జేయుము నాకు, శుభంబు నీ కగున్,
వంతలు చండికాస్మరణ నామసుకీర్తనఁ బాయు టబ్బనే! 2-6

ఉ. నైళమ పొమ్ము భూపులసభం దిలకించి వినీతవైఖరిన్
హాళిగ నెల్లి చెల్లెడి స్వయంవర మంచు వచించి పట్టకుం
డోలుము వారి, రాత్రి విధిసూర్వహణంబున మద్వివాహసు
శ్రీ లొనరింపు, మల్లునికిఁ జేయుము శోఁచిన పారిబర్హ్యమున్.

క. వదలుము మమ్మిటు, నాకేల్
గదియించి సుదర్శనుండు కదలి చనంగా
నెదిరిన నృపసంఘముఁ గో,
గదనం బగు మమ్ము దేవి కాపాడు దయన్. 2-9

క. దైవం బనుకూలింపని
చో, వానినె యనుగమింతు శూరపదవికిన్,
నీ వుండుము సుఖివై నీ
న్యావళితో నింట, నొంటి నరిగెదఁ బతిఁగోరి. 2-10

తే. స్వస్తి కావుత నీ కని సాహసమునఁ
బల్కి పుత్రిక ధర్మనిర్భయ శుభోక్తి
లాలకించి సుబాహుండు నట్లు చేయ
సమ్మతిం బూనె విశ్వాసహితుఁ డగుచు. ౭౯౦

సుదర్శనుఁడు శశికలను బెండ్లి యగుట

సీ. కాశీవిభుం డంతఁ గల రాజకముఁ జేరి
వినఁ నెల్ల రి ట్లని వేఁడుకొనియె,
శిబిరంబులకుఁ బ్రీతిఁ జేయుఁడు నేఁటికి,
రేపు మీకోర్కిఁ జెల్లింతు నిజము,
నంపితిఁ బేయముల్ భక్ష్యంబు లవి సుప్ర
సన్నులై గ్రహియింపుఁ డన్నలార!
రాను రా నను నేఁడు రాపట్టి, తెల్లవా
ఱఁగ బుజ్జగించిన రాకపోవ,

దిచ్చయో పణంబో నిశ్చయింతు నెల్లి,
యందఱకు మీకు సమ్మతం బది యెనర్తు,
నల్లకుం, డాశ్రితుఁడ మదీయాత్మజాత
మీకుమారిక, రేపటి మీకు రండు! ౭౯౧

క. అది విని భూభుజు లప్పటి
కెదు రాడక నిలయములకు నేగిరి, కానీ
పొదివి పురిం దమసేనల
మదమునఁ జేయుంగఁ జనిరి మాధ్యాహ్నికముల్. ౭౯౨

ఉ. అంతిపురంబులో నిట రిహస్యముగా సుత పెండ్లి సేయఁగా
నంత సుబాహుఁడుం బిలువ నంపఁ బురోహితులక్ వదాన్యులక్
సంతత వేదవాదులను స్మార్త విధానవధానదక్షులక్,
బంతుగ వాకు దానికి నుపక్రమణం బొనరించి రయ్యెడ్. ౭౯౩

సీ. శ్రీలతాగురుగంధిశైల మంట నొకర్తు,
పన్నీట జలక మేర్పరచె నొకతె;
పాదాల బారాణి పసుపు పూయ నొకర్తు,
కజ్జలం బద్దె బుగ్గకు నొకర్తె;
కస్తూరిబొట్టు కొమ్మ యొక్క-తె దిద్దఁ,
గాటుక దీరిచెఁ గనుల నొకతె;
సరి లేని ముత్యాల సరులు కూర్ప నొకర్తు,
చీనాంశుకములఁ గైసేసె నొకతె;

శశికలా సుదర్శనుల సంసారమందు
ని ర్లెసఁగు నానుకూల్య మం చిరువురకును
సమముగ వివాహ వివిధ వేషములు దీర్చి
రంగనలు కంకణోన్మోకృతు లొనరంగ. 27-ర

ఉ. వేదిపయిఁ సుదర్శనునిఁ బిల్చి సుభాహుఁడు ప్రీతి, వాని కం
దాది సువిస్తరోపరి సుఖాసన మాచమనంబు నర్ఘ్య పా
ద్యాదిక సద్విధుల్ సలిపి, యంబరయుగ్మము నావు నిచ్చి, స
మ్మోద మెలర్పఁ గుండలవిభూషలఁ బూజ లొనర్చె వేడ్క-మై. 27-ఒ

క. ఆశాంతంబుల వేదవి
దాశీర్వాదంబు నిండ, నపుడు శశికలఁ
గాశీరాజు సుదర్శను
వేశలకరయుగళి ధార వేయుచు వదలెఁ. 27-ఒ

క. ధ్రువసంధికొడుకు శశికల
నవకపుఁ గే ల్గొనఁగఁ జూచి, నాటిన చింతా
ధ్రువశల్యంబు మనోరమ
యవభూతముఁ జేసి ధన్య నైతి ననుకొనెఁ. 27-ఓ

క. వారాణసివిభుఁ డిచ్చిన
శ్రీరమ్య విభూషణేడ్య చీకోజ్జ్వలుఁడై

వీరిచె సుదర్శనుఁడు కా
బేరీకన్యావరుండు వీఁ డన నీడై. ౭౯౮

తే. సచివు లంతట గతభయసంభ్రము లయి,
మండపంబుఁ జతుర్వేదమండితంబుఁ
దీర్ప, వధువును గైసేసి తీర్చి సతులు,
శిబికపైఁ దెచ్చి వరుపజ్జఁ జేర్చి రందు. ౭౯౯

ఉ. అందుఁ బురోహితప్రవరుఁ డగ్నిఁ బ్రతిష్ఠ యొనర్చి ప్రవేల్చి, ప్రే
మం దయివారు కౌతుకసుమంగళదృష్టుల నావధూవరుల్
ముందర నొండొరుఁ వెలుఁగు పూతహుతాశనమూర్తిఁ జూడ, ము
న్నుందుగ వారలఁ సలుపఁ బూన్చెను లాజలహోమమున్.

లే. వార లంతట నత్యంత భక్తి జాత
వేదసునకుఁ బ్రదక్షిణ మాది గకల
విధులఁ దీర్చిరి కులగోత్ర విహితరీతి
శ్రుతిఁ బఠింప విప్రులును పురోహితుఁడును. ౮౦౧

క. ఉత్తమహయములఁ బూన్చి యు
నుత్తమ శరమండితంబు నూర్జస్వలభూ
మోత్తాలధ్వజపర్వము
లుత్తుంగ శతాంగశతము లొక రెండు మఱిన్. ౮౦౨

క. గిరిశృంగతుల్య వపువులఁ
బరివిగళ న్మదపరీతపార్శ్వస్థలులన్
వర రత్న హేమ భూషిత
కరుల సపాదశతకంబుఁ గర మనురక్తిన్. ౮౦౩

తే. పారిబర్హంబుగా నిచ్చెఁ బార్థివుండు,
చెలఁగి యల్లున కపుడు, దాసీశతంబు,
కనక సుపరిష్కృత కరేణుకాశతంబు,
రత్నభూషాళి, వాహనరాజములను. ౮౦౪

వ. మఱియుం గాశిరాజు, సర్వాయుధ సంభృతం బగు దాససహస్రం బును, బహురత్న సంచయంబును, చిత్రచిత్రితావికాది దివ్యవాసస్సం తతియు, రమ్యదీర్ఘికా విరాజితంబు లగు వాసకేళీగృహంబులును, రమ్యాజానేయసైంధవ సహస్ర ద్వితయంబును, బహుదివ్య సంభార భారంబు లగు మూఁడు నూరుల యుష్ట్రంబులును, సంభృతానేక ధాన్యరసంబు లగు నుత్తమశకట శతద్వితయంబును, ననంతంబు లగు భూషణాంబరాదులును, నాదరంబున నొసంగి, యల్లునిఁ బూజించి, మనోరమకుం బ్రణమిల్లి, కృతాంజలియై యిట్లనియె. ౨౦౫

క. దాసుఁడఁ దల్లీ! యిం దేఁ
జేసిన లోపం బెదేనిఁ జెప్పుము, శీఘ్రం
బే సరి సేయుదు, నీమది
నేసందేహంబు లేక యెఱుఁగఁ బలుకవే! ౨౦౬

చ. అనవుడుఁ బల్కునామె యిటు: స్వస్తి, భవత్కులవృద్ధి కావృత్త, దనయునకుఁ భవత్తనయు దాన మొనర్చితి, వద్ది నాకుఁ జా లును, బది వేలు నీ స్వజనరూపను, నే, నెటు వందిమాగధుల్ ప్రణుతి యొనర్చినట్లు నిను వర్ణన సేయుదుఁ బోల్చి చెప్పుమా!

ఉ. చిత్ర మహో! పవిత్రము ప్రసిద్ధచరిత్రము నీది, యీలతా గాత్రి సుపుత్రి, నిందఱును క్షత్రియు లుండఁగ, వారి వీడి, నా పుత్రుని కర్థహీనునకు మూలసలాశికి భ్రష్టరాజ్యస న్మిత్రుని కొంటి కిచ్చితి, వమేయము నీ గుణరాశి ధైర్యమున్.

ఆ. ఆ మనోరమోక్త లాలించి ప్రీతుఁడై
కాశిరాజు పలికె దోసి లొగ్గి:
స్వీకరింతు నేను సేనాపతిత్వమ్ము
కొనుము రాజ్య, మేలుకొనుము దీని. ౨౦౯

క. కాకున్న సగము రాజ్యము
చేకొని, భుజియింపు రాచసిరి పుత్రునితో,

నీ కాశీపురవిరహము
నాకు భరింపంగ రాదు న్యాయము వినుమా! ౮౧౦

ఉ. అల్లదె రాజు లెల్లరు మహాగ్రహవృత్తి భజించి యుందు, రే
నల్లన వారిఁ జేరి వినయంబున సాంత్వవచస్సు లాడి, వా
రొల్లనిచోఁ, బరంబులు ప్రయోగ మొనర్తు నుపాయముల్, పయిం
జెల్లు రణంబు ధర్మగతిఁ, జేకురదో జయ మాత్మపక్షమై! ౮౧౧

న. అట్లు నీతిధర్మధీరంబు లగు సుభాషా గంభీరభాషణంబు లాలించి
ప్రమోదసేదురంబుగా మనోరమ యీరీతి మాఱు పలికె. ౮౧౨

క. శివ మగుఁ గావుత నృపరా!
భవాదయ రాజ్య మేలు భయహీనుఁడవై,
భవదీయ కుమారులతో,
శివ నమ్మినవారిశ్రీలు చెడవు ధరిత్రిన్. ౮౧౩

క. పరమాంబావరివస్యా
పరుఁ డితఁడు సుదర్శనుం, డవశ్య మయోధ్యా
పురముం బ్రాపించుట య
చ్చెరువే! శీఘ్రంబ పంపు సెల విచ్చి మమున్. ౮౧౪

ఆ. అమృతతుల్యమైన యన్యోన్యభాషల
క్షణమువోలె రాతి గడచె వారి
కచటఁ; వేగ రాజు లది యెల్ల నెఱిఁగి యి
ట్లాడుకొనిరి నగరియనల నలుక. ౮౧౫

చ. ఇపు డిదె యెత్తివోయి వధియింతము భూపకళంకభూతుఁ గా
శిపతి, సుదర్శనుండు కడుఁ జిన్న యయోగ్యుఁడు పెండ్లి, కాతనిన్
నిపుణతమై వధింత, మవనీపతిలక్ష్మిఁ దదీయపుత్రికో
నపహరణం బొనర్త, మటు లాఱడి వెట్టమి సిగ్గు గాదుకో! ౮౧౬

చ. వినుఁ డదె తూర్యనిస్వనము, విం డదె ప్రేరితశంఖనాదముల్,
వినుఁడు మృదంగశబ్ద మదె, విం డదె కౌతుకమంగళధ్వనుల్,

వినుఁడు మహీసురోచ్చరితవేదనినాదము మిన్ను ముట్టు, నిం
కను ననుమాన మేల? కను గప్పి వివాహము దీర్చి పుచ్చెడిఁ.

తే. ఇపుడు మన కెల్ల కర్తవ్య మేమి? యనుచు,
రాజు లట మంతనములు పరస్పరంబు
సలుపుచుండ, సుబాహుండు సచివవరులఁ
గలిసి వారల విందుకుఁ బిలువ వచ్చె. ౮౧౮

క. వచ్చెడు కాశీపతిఁ గని
హెచ్చినకోపమున నృపతు లేమి పలుకఁ కే,
యెచ్చటివా రచ్చటనై
రిచ్చవడినయట్లు లుండ నేఁడు వినతుఁడై. ౮౧౯

క. ప్రణతుండుఁ గృతాంజలియై
యను, నో రాజేంద్రులార ! యందఱు మీరల్
చనుదెండు, మాగృహము పా
వన మొనరింపుండు, కుడువనవలె మావిందుల్. ౮౨౦

క. అది పిల్ల, యభము శుభ మే
యది యెఱుఁగదు, వానిఁ గోరె నాత్మ, నెది సే
యుదు! మీరు మహామతులుఁ
సదయులు, మది నుంచుకొనక శాంతింపవలెఁ. ౮౨౧

ఆ. ఆ ప్రగల్భ వినయ హార్ద సల్లాపముల్
విని, యుడుంచి పొంగుఁగినుక, ననిరి:
పుణ్య మాయెఁ, దృప్తి భుజియించినారము,
పొమ్ము తక్కు-పనులు పూర్తి చేయ. ౮౨౨

క. ఇచ్చటఁ గూడిన నరపతు
లిచ్చల మోదములు పొదల నీసేనలతో
వచ్చినదారిం బోయెద
రచ్చపడఁగ నిండ్లఁ జేరి హాయిగ నుండఁ. ౮౨౩

ద్రుతవిలంబితము—పతులభాష సుబాహుఁడు వించు శం
కితమతిం జనఁ గినుకఁ జెలంగ నీ
క్షితిపు లేగతిఁ గీడొనరింపఁగా
మతుల నెంతురొ మా కని యింటికిఁ. ౮-౨౪

క. కనుచాటై యతఁ డరిగిన
క్షణమ నృపుల్ చేసికొనిరి సమయం బిట్టుల్,
మనము పొదివి యీ పురి బ
ల్మినిఁ గొందము కన్యఁ, జంపి ప్రేల్మిడి వరునిఁ. ౮-౨౫

క. మన కేల కినుక, యతఁ డే
మొనరించిన నతనిక యది యుండునా గా, కిం
కను గాతుకముం గని వడిఁ
జనెద మనిరి కొంతమంది సరసు లగు నృపుల్. ౮-౨౬

క. పురమార్గంబులు రాజులు
పరిరోధ మొనర్చి మ్రొనల బారులు గొనఁగా,
నరిగి సుబాహుఁడు తదనం
తరవిధు లన్నియును దీర్చె ధైర్యాచలుఁడై. ౮-౨౭

క. గౌరవసౌహార్దంబుల
నాఱు దినము లిష్టభోజనాదుల నల్లుఁ
శ్రీరమ్యార్చల నలరిచి
పూరించె వివాహవిధులు బుధమోదముగాఁ. ౮-౨౮

మ. పురమార్గంబులు సర్వముం గలయ భూపుల్ స్వీయసైన్యంబులం
బరరోధించు నెటంగి వార్తికులు చెప్పంగా సుబాహుండు దు
ర్భరచింతావికలాత్ముఁడై, సచివులఁ రావించి మంత్రింప, నా
దర మొప్పార సుదర్శనుండు శ్వశురుం దర్శించి తా ని ట్లనున్.

క. ఇంక నెల విమ్ము మా కే
జంకుఁ మదిఁ బెట్టుకొనక సత్వర, మే నే

శంకయు లేకయు మునిపద
పంకజముల కెఱిగి నిజనివాసముఁ గొందుఁ. ౮౩౦

ఉ. మూఁగిన యీ మహీపతులమూఁకలఁ గాంచి త్వదంతరంగమం
దేగతి భీతి నొందకు, మహేశ్వరి భద్ర భవాని సర్వది
గ్భాగములఁ సమీపవశవర్తినియై యెపుడుం జరించు, నే
నేగతి నేగితేని ఘటియింపఁదె రక్ష, ప్రసన్నమూర్తియై ! ౮౩౧

క. జామాతృమత మెఱిఁగి, కా
శీమహినాథుండు నిచ్చఁ జెచ్చెర ధనముల్
ప్రేమమునఁ గట్టఁబెట్టి, య
థామతి నతనిఁ నభునుఁను దరలం బంపెఁ. ౮౩౨

తే. అట్టు లంపి సుబాహుండు నాత్మబలము
లెల్లఁ గూరిచి రక్షగా నల్ల నల్ల
బలసి కొలువ సుదర్శనవరకుమారుఁ
బంపి, తాను సన్నద్ధుఁడై బయలువెడలె. ౮౩౩

ఉ. జంకును గొంకు లేక ధ్రువసంధికుమారుఁడు తఁ రథాళి న
ల్వంకలఁ జుట్టి రాఁ గదలఁ బెడిరథంబుపయిఁ ననోజ్ఞయా
పంకరుహాయతాక్షి తనపైఁ బరపించు కటాక్షపాళికిఁ
గింకరమైన కన్నుఁగవ క్రేవలఁ గాంచుచు నేల మాడుచుఁ.

మ. చనువాఁ డాతఁడు గాంచె నెట్టయెదుటఁ సైన్యమ్ము నాత్మీయమూ
ర్ధనిరోధ మొన్నరించుదాని గజఘోటకారాతిఘోరమ్ము న
శ్వనికాయోద్భటముఁ శతాంగభగముఁ బొదాతసంఘాతభీ
షణముఁ శంఖమృదంగకాహళరవాశాచుంబిసన్నాహముఁ.

క. ఈక్షించి నిర్భయుం డయి,
యాక్షణమ స్మరించి శివపదాబ్జంబుఁ, దదే
కాక్షరమను వాతం జే
విక్షేపము లేని భక్తివృత్తి జపించెఁ. ౮౩౬

క. కామదుఘామోఘం బగు
కామేశ్వరిజప మతండు కావింపంగా
నేమమున శశికలయుఁ ద
న్నామస్మరణ మ్మొనర్చె నాథునితోడై. ౮౩౭

క. కోలాహలపరులై మహీ
పాలకు లందఱును నొక్కపాటున బహుళై
న్యాలోలముగాఁ బైఁ బడి
రాలోచించుచు హరింప నప్పుడ శశికల. ౮౩౮

తే. కాశిరా జా ప్రయత్నంబుఁ గాంచి క్రోధ
తామ్రలోచనుఁడై యడ్డు తగిలి నిల్చె.
మేరుసార శరాసన ఘోరవృత్తి
నృపుల ద్రోల్మిడి నిప్పుడ వధింతు ననుచు. ౮౩౯

క. సారించి దృష్టి రఘుకుల
వీరుం డానైపు శ్వశురవిస్రంభంబుఁ
వారించి జిగీషు వగుచు
ధీరత నాసీరభూమిదిక్కునఁ నిలిచెఁ. ౮౪౦

క. ఇరువాగుఁ గలసి పెరసిన
మెరసెఁ దుందుభులు శంఖములో పటహంబులో
మురజంబులు కాహళరు
ద్ధురములు శ్వేడప్రదీప్తసంరావములై. ౮౪౧

క. సన్నద్ధుండై నిలిచిన
యన్న కేదిరి శత్రుజిత్తుఁ డాహవభూమిఁ
బన్నిన యాతనిసిఱుఁదం
దన్ని యుథాజిత్తు నిలిచెఁ దత్సైన్యముతో. ౮౪౨

క. మన కేల రిత్తకయ్యము
తనపుత్రిక నిచ్చ మెచ్చుధరణీశున కీ

నని కొందఱు సేనలతో
ననికిఁ దొలఁగి పఱతులు కాంచి రాయోధనమున్. ౮౮౩

తే. శత్రుజిత్తు సుదర్శను, శత్రుజితుని
మఱి సుదర్శనుఁడున్, శితశరశతములఁ
గ్రోధమూర్ఛితులై యొండొరుఁ వధింపఁ
గొంకు లే కిరువ ప్రహరించుకొనిరి పోర. ౮౮౪

తే. అట యుథాజితుఁ డండ గా, నిట సుబాహుఁ
డండ యయి నిల్చె, సేనాసహస్రకోటి,
వీరు లొండొండఁ బోరఁగా దారుణమ్ము
రోమహర్షణ మయ్యె సంగ్రామభూమి. ౮౮౫

క. కామేశబీజశరములఁ
గామేశ్వరశక్తిరూప కార్ముకధరుఁడై
కామేశ్వరాస్త్రకీలనుఁ
డై మించి సుదర్శనేశుఁ డాజిఁ జరించెన్. ౮౮౬

శా. శ్రీకామేశి హితాత్ప్రభూత యయి మోఁచెన్ సింహవాహంబుతో
భీ కల్పించుచు సంభృతాస్త్రవరదీప్తిన్ దుష్టభూపాళికిన్
భీ కావించుచు ప్రేమకున్ భక్తతతికిన్ దివ్యాంబరాకల్పక
స్వీకారాకృతిఁ గంఠహారములుగాఁ జెల్వొంద మందారముల్.

క. అది గాంచి యెల్ల నృపు లే
మది యేమది యెవ్వ రెవ్వ రీ కేసరిపై
నధిరోహించి కనంబడు
ముదిత యనిరి విస్మయాతిముగ్ధాకృతులై. ౮౮౮

ఉత్సాహ— కాని యా సుదర్శనుండు కాంచి పోల్చి చూపుచున్
దాని నా సుబాహునకును దర్శనం బొసంగె శ
ర్వాణి నన్నుఁ బ్రోవఁ గృపను భయము దక్కి రాజచం
ద్రా ! నమస్కరింపు మెఱుఁగి తల్లిపాదపద్మముల్. ౮౮౯

క. అంచు నతండు సుబాహుఁడు
నంచి శిరంబులు భవానిపదపద్మములం
దుంచి వినమ్రత మొక్కిరి
మించినభక్తిఁ బ్రహర్షమిళితపులకులై. ౮౫౧౦

క. దేవీవాహనకేసరి
మై వెంచి సటల్ విదల్చి మానుగ గర్జా-
రావము చేసినమాత్రన
మై వడఁకఁ గరీంద్రఘటులు మద మతి తూలెన్. ౮౫౧౧

క. నైరిధ్వజునికి నెదురై
దారుణవాతంబు వీచెఁ, దమములగోడన్
ఘోరములై దిశ లొప్పెన్,
దారి తెలియ కెల్ల బలము తడఁబడియె నృపా! ౮౫౧౨

సీ. అది గాంచి ముదితుఁడై యను సుదర్శనుఁ డిట్లు,
నిజసైన్యపతిఁ గోడ నిశ్చయించి;
తలఁగక సూటిగా దారి తీయుము నేటి
భూభుజు లెం దున్నఁ బొమ్మచటిక,
యీదుష్టనరపతు లేమి చేయఁగలార
లెంత కోపించిన నేమి యన్న;
శరణార్థి ననుఁ బ్రోవఁ జండిక చనుదెంచె,
దానిరక్షణ గల్గ దలఁక నేల?

యేగవలె నడ్డు లేక యథేచ్ఛ; ననిన,
నడపె వాహిని నటుల సేనాని; దానిఁ
జూచియు యుధాజితుం డటు చూడ లేక
క్రుద్ధుఁడై పల్కెఁ దోడివీరులకు నిట్లు. ౮౫౧౩

ఉ. ఏల నృపాలుఁరార! మతిహీనులరై బలవంతు లయ్యు, నీ
బేల సుదర్శనుం డులుకు వీడి చనం గొని కన్యఁ జూచుచుం

గాలు కదల్పు ? రమ్మో ! యొక కామిని సింహమువైని నెక్కి రాఁ,
బోలునె బీరముల్ విడునఁ ! బూనుఁడు కొట్టుఁడు పట్టుఁ డుద్ధతిన్.

క. మీ రందఱు లజ్జ విడిచి
పోరక యున్నను, నొకండ పోరెదఁ, గొందుం
జారువిభూషణఁ గన్య న
వారణ, హరిసొమ్ము గొనునె వంచక మెందున్ ?

మ. అనుచున్ సైన్యము లెల్లఁ గూర్చి మనుమం డుండఁ విజృంభింపఁగా
ధనువుం బూని గుణంబునం దొడిగి రత్న స్వర్ణ పుంఖ ప్రభా
కన డాభీల శిలీముఖవ్రజము నాకర్ణాంతముఁ లాఁగి వే
సెను వాఁ డల్కమెయిన్ సుదర్శనుతనుచ్ఛేదంబు గావింపఁగాన్.

క. కర్మారకపరిమార్జిత
మర్మచ్ఛేదక నిశాత మార్గణతతి దు
ష్కర్మం జేయు సుదర్శనుఁ
డుర్మిక్ ఛేదించె వాని నొక్కటఁ బెలుచన్.

క. అక్షీణప్రౌఢి నసే
కాక్షౌహిణు లొక్కపెట్ట నాతని ముట్టన్
వీక్షించి, దుర్గ, యాశ్రిత
రక్షణ, శిక్షింపఁ గడఁగె రయమున వారిన్.

శా. బాణాసారము లా యుధాజితునిపై వర్షింప, నాబాణముల్
నానాశస్త్ర సముద్యతోగ్ర పటు నానా భీక రాకారముల్
భీషణం దాలిచి యా యుపారభటసందోహంబుఁ దూలించె నా
శ్వానీకంబు శతాంగపూర్వముగ నాహారించె వీకం ద్రుటిన్.

క. కను మూసి తెఱచులోనన
మమమండు యుధాజితుండు మడసి రథమునం
గనవైన నొక్కపెట్టున
మిను ముట్టెన్ జయరవం బమేయోత్సవమై.

తే. తొలఁగిన నృపాలు రది గాంచి పలుకు లేక,
విస్మయంబున నిశ్చేష్టవృత్తు లైరి;
అంత దుర్గార్తినాశిని యైన దుర్గఁ
బ్రజలుతోఁడై నుతియించె సుబాహుఁ డిట్లు. ౮౬

క. మ్రొక్కెద జగదంబ! శివా!
మ్రొక్కెద భగవతి! భవాని! మ్రొక్కెద దుర్గా!
మ్రొక్కెదఁ ద్రిజగద్ధాత్రీ!
మ్రొక్కెద దేవీ! మహేశి! మ్రొక్కెదఁ జండీ! ౮౭

క. మ్రొక్కెద శాంతికి విద్యకు
మ్రొక్కెడెద విశ్వతతకు మ్రొక్కెద శ్రీకిన్
మ్రొక్కెదను మోక్షదాత్రికి
మ్రొక్కెద వరదాత్రి కేను మ్రొక్కెద హ్రీకిన్. ౮౮

తే. సగుఁవఁగా నిన్ను నిర్గుణ సంస్తుతింతు,
నల్పబుద్ధిని, నీరూప మరయఁ గలనె?
పొగడు కొటు విశ్వమాతఁ బ్రభూతకీర్తిఁ
బరమశక్తిని భక్తార్తిహరణ నిన్ను! ౮౯

క. నీవే బ్రాహ్మీవత వవు,
నీవే సర్వగతబుద్ధి, నీవే మతి వౌ,
నీవే విద్యవు, జీవుల
కీవ గతి, మనోనియంత్రి నెటులం బొగడన్?

క. హరి హర విధి సురవరు లన
వరతము నీగుణము లెన్ని పారము గనిరే?
చరితము నీయది పొగడం
దరమే, గుణబద్ధభిన్నధర్ముఁడ నాకున్?

తే. సాధుసంగతి జను లేల సలుప రయ్యె!
చిత్తశుద్ధి ప్రాసంగికసిద్ధము కదె?

అమరదే నాకు నల్లుసమాగమమున
నద్భుతం బీ భవద్దర్శనాప్తిలక్ష్మి ! ౮౬౭

ఉ. ఏయది కోరు నాత్మభవుఁ, డేయది యెప్డు హరుండు వేడునో,
యేయది కేశవుండు సుర లింద్రుఁడు మానులుఁ గాంక్ష సేతురో,
యాయది, ధన్యుఁడన్, శమదమాదిసమాధులు నేవి లేక, నా
కీయెడ నబ్బె దుర్లభ మిదే భవదీయసుదర్శనం బహో ! ౮౬౮

క. నే నేడ మందమతిని, భ
వానీ ! నీ వేడ నమ్మ ! భవభేషజమా
దానవు, ని న్నెఱుఁగంగా
నూనితి భక్తానుకంపనోద్యత వగుటన్. ౮౬౯

వసంతతిలక — ఏమంచు నిన్ను నుతియింతు సుదర్శనుఁ నేఁ
డీమాడ్కిఁ గాంచితి, హరించితి కష్ట మంబా !
యీ మేటి శత్రుల వధించితి వీఁకఁ, బుణ్య
శ్రీ మించు నీచరిత, శిష్టజనానుకంపా ! ౮౭౦

క. భావించి చూడఁ, దల్లీ !
స్థావరజంగమధరిత్రి సాఁకవె నీవే,
యేవింత యీ సుదర్శన
దేవుని దక్కించి రిపు వధించుట దయగో ? ౮౭౧

తే. జనని ! నీపాదభక్తుయశస్సు దిశలఁ
జాటఁ గల్పించినా వీ ప్రశస్తకథను;
గాక, యీపుణ్యుఁ డెట్లు మత్కన్య వలచి
గెలుచు రణకౌశలం బెట్లు లలవడఁ గను ? ౮౭౨

తే. జన్మ మరణాది భయ మెడసలుపు నీకు
నిష్టకోరికి దీర్పఁ టఁ దేమి వింత ?
భక్తులు నుతింత్రు నినుఁ బుణ్యపాపముల క
తీతవుఁ సగుణవు గుణాతీత వనుచు. ౮౭౩

క. ఎఱుఁగను బీజము భజనము
దరిసెన మొసఁగితివి నేఁడు, ధన్యుఁడ, భువనే
శ్వరి ! నీ మహిమాతిశయం
బెఱుఁగక, ప్రకటించి తిట్టు లింతే తల్లీ ! ౮౭౪

తే. అట్లు వాఁడు నుతింపఁ ప్రీతాత్మ యగుచు,
శివ, ప్రసన్నముఖాబ్జ సుస్నిగ్ధమూ ర్తి,
వేఱికొమ్మ్ను వర మ్మన, నాఁడు భ క్తి
నమ్రుఁడై వేఁడె నాజగన్మాత నిటుల. ౮౭౫

శా. స్వారాజ్యంబు నఖండభూవిభవముం ప్రాపించుటే నొక్కటం
నేరంబోలునె నీదుదర్శనమహానిశ్శ్రేయసప్రా ప్తిఁగో,
నీరమ్యాద్భుతమూ ర్తి ముజ్జగమునఁ నిస్సీమ, మారూపు నేఁ
డారూఢించిన, దేఁగృతార్థుఁడ, మజే మర్థింతు ని న్నోశివా! ౮౭౬

క. యాచింతు నొకటి దేవీ !
నీచరణాబ్జముల భ క్తి నిశ్చలకలనం
బై చిత్తంబున వెలయుచు
మోచన మొనరించుఁగాక మోహము నాకున్. ౮౭౭

క. మఱియుం దల్లీ ! కాశీ
పురమున దుర్గాఖ్య పూని పురసంరక్షా
కరశ క్తివై సుదర్శనుఁ
బరిరక్షించినవిధానఁ బాలింపు సదా. ౮౭౮

క. ఏవఱకు సుస్థితం బయి
యీ వారాణసి వెలుంగు నిమ్మహిలో, నీ
వా వఱకు సుప్రతిష్ఠిత
ధీ వెలయఁగఁ గావవలయు దీని భవానీ ! ౮౭౯

క. భద్రస్వరూప! సకలా
భద్రంబులు లోకమునకుఁ బాయఁగ విద్వి

ట్టిచ్ఛిద్రం బొనఁగూర్చుచు ని
ర్నిద్రముగా నాకు నిమ్ము నిఖలశుభములుఁ. ౮౮౦

తే. ఎదుర నిటు పల్కి మ్రొక్కు నరేంద్రుఁ గాంచి
పలికె దుర్గతినాశిని పరమదుర్గ,
ధర వెలయుదాఁక నీము క్తిపురి వదలక
యఖిలలోకరక్షార్థ మిం దధివసింపు. ౮౮౧

ఉ. అంత సుదర్శనుండు ప్రమదాన్వితుఁడై దరిఁ జేరి దేవి క
త్యంతవినమ్రుఁడై యెఱిఁగి యంబకు ని ట్లను, నీక చెల్లెఁబో
సుంతయు భ క్తి లేని ననుఁ జూచి కృపామతిఁ బ్రోచు టెన్న, నే
కాంతుల భ క్తితత్పరులఁ గానఁగ నెందఱు లేరు దేవతల్ ! ౮౮౨

శా. నీవే లోకము రక్ష సేతువు కృపన్ నిర్మించి లోఁగొందు, నో
దేవీ ! నోముటయుఁ విచిత్రమె ననుఁ, దీనుండ నర్థింతు నీ
సేవాసక్తుఁడ; నాజ్ఞ యేమి? యెది నేఁ జేయుంగ నా? నెందు నఁ
బ్రోవంగోరెదొ ? యింద నిల్చెదనొ ? సమ్యగ్ధుండ శాసింపుమా ! ౮౮౩

ఉ. నావుడుఁ బ్రీతి నించు నచుసనంబులఁ దప్పక చూచి యిట్లనుఁ
దేవి, సుదర్శనా ! కదలి నీ విపు డేగి యయోధ్యకుఁ సమ
స్తావని యేలుకొమ్ము స్వకులాగత మాదినృపాలవైఖరిఁ
నావరినస్య యేమఱి కొనర్పుము నిత్యము మూఁడుసొద్దులఁ. ౮౮౪

తే. ననుఁ బ్రతిష్ఠించి సాకేతనగరవాటి
నర్చ సేయుము ప్రజలో నహర్నిశమ్ము,
చేయఁగావలె బలిలో విశేషపూజ
యష్టమిఁ జతుర్దశిఁ నవమ్యాఖ్యతిథిని. ౮౮౫

క. శరదాగమమునఁ బరమా
దరమున నవరాత్రదీక్షఁ దాలిచి శ్రద్ధా
పరత మహాపూజ సలుపు,
మరుదుగ నీరాజ్యమున శుభావళిఁ గూర్తుఁ. ౮౮౬

తే. చైత్రమున నాశ్వినమున నాషాఢమాఘ
వేళలఁ నవరాత్రార్చ విహిత మనఘ !
కృష్ణపక్ష చతుర్దశి ప్రియయు నాఁడు
నష్టమినిఁ జేయనలె విశేషార్చనమ్ము. ౮౮

క. పలుకుచు నిట్లు దయారస
మొలికెడి నుడు లెదుర మొక్కి యున్న రఘుఁడు మై
పులకించి యుండ నందఱుఁ
దిలకింప నదృశ్య మయ్యె దేవి యచటనే. ౮౯

దే. అంత మొక్కిరి నృపులెల్ల రానతు లయి
యాసుదర్శను, మఘవాను నమరులట్లు;
వానిని సుబాహుఁడును మొక్కెఁ బ్రియతుఁ డగుచు,
నఖలనృపు లిట్టు లని రయోధ్యాధిపతికి. ౯౦

క. మా కెల్లరకుం బ్రభుఁడవు,
నీకింకరులము, యజ్ఞేచ్ఛ నిలిచి యయోధ్యన్
వీరక్ శాసింపుము మము,
నీకరుణం జూడఁ గలిగె నిఖలేశి శివన్. ౯౧

క. నీవే ధన్యుఁడవు ప్రభూ !
యీ విశ్వేశ్వరి భవాని యాదిజనని శ్రీ
దేవి సనాతని నీకై
యీవిర్భావంబు నొందె సనఘచరిత్రా ! ౯౨

క. మాయామోహితులము ధన
జాయారతమతుల మేము సంసారసము
ద్రాయసితులము కామా
ద్యాయత్తుల మెట్లు తెలియుఁ నగుఁ దన్మహిమల్ ! ౯౩

చ. అడిగెదమయ్య ! చెప్పు మొక యర్థము, నీ కెఱుఁగంగరాని దే
యెడలను లేదు, ప్రీతి మము నెల్లర సంసృతివార్ధినావవై

గడపుము, దేవిరూప మెది, కాంచుట యెట్లు, ప్రభావ మెట్టి, దే
యెడ జనియించు, నెట్టు? లది యెల్లయుఁ దెల్లము సేసి ప్రోవవే!

తే. అట్టు లర్థింప వారిప ల్కాలకించి,
యులరి ధ్రువసంధిసుతుఁడు మార్వలికె నిట్లు:
దేవి నెదలోన ధ్యానించి, భావభక్తిఁ
జ్రితత మొనర్చి తన్మూర్తిఁ జేరి మ్రొక్కి. ౪౯౯

సీ. బ్రహ్మాదు లెఱుఁగని పరమార్థ మేమని
తచ్చరిత్రము చెప్పవచ్చు నాకు?
జగము పాలించెడి సాత్త్వికశక్తి మ
హాలక్ష్మి యద్దియే యాదిశక్తి,
రాజసియై సృష్టి యోజించుఁ, దామస
రేఖఁ దాలిచి సంహరించును దుది,
నీమూఁడుశక్తుల కామూలకారణ
శక్తి నిర్గుణ పరాశక్తి యదియు,
యదియు సర్వేప్సితప్రద, మైన దాని
యోగులే గాక తెలియలే రొట్లు సుంత,
సుఖసమారాధ్య సగుణయే సుండు, దాని
బుధులు భావించి సేవించి పొందుచుంద్రు. ౪౯౩

వ. అది విని సుదర్శనునకు రాజు లి ట్లనిరి. ౪౯౬

క. బాలుఁడ వేగితి వడవికి,
నేలాగునఁ దెలియఁ జాలి తీపరశివ? నీ
వేలీల నుపాసించితి?
పాలించి ప్రసన్న యగుచు వచ్చిన దెట్లుల్? ౪౯౭

ఉ. నావుడు వాఁడు పల్కెఁ జిననాఁటనె నాకెను, గామబీజసం
భావన భావవీధి, ఋషివర్యులు సెప్పఁగ దాని నాపరా
దేవిగ నిశ్చయించితి మదిఁ, స్మరియింతు నహర్నిశం బదే,
సేవ యొనర్తు దానికె, రచించెద నంజలి భక్తి దానికే! ౪౯౮

తే. వాని నాలించి నృపు లెల్ల దానిఁ బరమ
శక్తిగ నెఱిఁగి తత్పరాభక్తియుక్తు
లయి సెలవు పొంది చని రిండ్లఁ, గంతఁ జనిరి
కాశికిఁ మామ, యల్లుఁడు కోసలమకు. ౯౯

క. ఆకర్ణించి సమస్తము
రాకొమరుఁడు జయముఁ గొంచు రాఁ గాంచి యనే
కాకారోపాయనముల
సాకేతనివాసు లెల్ల సలిపిరి పూజల్. ౯౦౦

క. ఇడుగో నమ్మ! సుదర్శనుఁ
డిడుగో ధ్రువసంధిసూనుఁ, డిడుగో మనరా,
జిడుగో దేవీపరుఁ డని,
జడిగా లాజలును బూలుఁ జల్లిరి ముదితల్. ౯౦౧

క. మంత్రులుఁ బ్రకృతులుఁ బురి కా
మంత్రింపఁగఁ, బొగడ వందిమాగధులు, యజు
ర్మంత్రములు సెప్పవిప్రని
యంత్రితుఁడై నగరు సొచ్చె నాతఁడు ప్రీతిఁ. ౯౦౨

తే. అట్లయోధ్యను ప్రాపించి యందు ముందు
మిత్రపరివృతుఁడై పోయి, శత్రుజిత్తు
మాత దర్శించి, పుత్రశోకాతిదీన,
జనవిభుఁడు ప్రమోక్ష యిట్లను వినతుఁ డగుచు. ౯౦౩

ఉ. తల్లి! త్వదీయపుత్త్రుఁడు యుధాజితుఁడుఁ బడి రాజఁ, గాని నా
వల్లనుగాదుసూ, శివయె వారలఁ గూల్చె, నవశ్యభావి పో
జెల్లునె యేమి చేసినను, జీవుఁడు కర్మకు వశ్యుఁ డౌచు సం
చిల్లిన సౌఖ్యదుఃఖములఁ దేఁజుదు కుర్వక, చింత నొందకే! ౯౦౪

క. మాతల్లి మనోరమ యెటు,
లాతీరున నిన్నుఁ గాంతు, నణుమాత్రమ్ముఁ

మాతా! చేయును భేదము,
చేతుఁ దాసుఁడను సేవ, చేకొనవె కృపఁ. ౯౦౫

క. దైవాధీనము సర్వం
బీవంతయు మనము మార్చునట్టిది గలదే!
కావున శోకం బగునెడ
జీవుఁడు శోషింపరాదు చింతావశుఁడై. ౯౦౬

క. దారుమయం బగు యోషా
కారం బెటు సూత్రధారుకరవశమై పో
గారుచు నాడుచుఁ బడు, నా
తీరున దేహియు స్వకర్మగతిప్పుల నాడుఁ. ౯౦౭

చ. వనటఁ గృశింపలేదు వనవాసము చేసెడుచోఁ, బురాకృతం
బనుభవనీయ మంచు హృదయమ్మున నమ్మిన నేను; మూఁడు నా
జనని యనాథ, తాత వడి, సంభ్రమ మెత్తి వసంబునం జనం
గనుఁగొని చోరు లూడ్చిరి నగల్ ధనముఁ గల దారిబత్తెముఁ. ౯౦౮

తే. ఈ విదల్లుండు దాదియు నేగ వెంట,
బాలపుత్ర నిరాశ్రయ బేల జనని,
నను భరద్వాజునాశ్రమంబునకుఁ గొంచుఁ
బోవ, మునులుఁ దత్పత్నులుఁ బూర్ణకృపను. ౯౦౯

క. ఫల నీవా రాహారం
బుల మముఁ బోషించినారు, పొందను దుఃఖం
బలనాఁడు, నేఁడు రాజ్యం
బు లభించియు హెచ్చుసుఖము పొందను దల్లీ! ౯౧౦

క. నీవారధాన్యభక్షణ
మే నర, మీరాజ్యభోగ మింతటికంటెఁ,
నీవారాశి నరకమునఁ
బోవఁడు, రాజ్యాశి యటకుఁ బోవు ధ్రువముగా. ౯౧౧

క. వైరము మాత్సర్య మహం
కారము నే నెఱుఁగ, నెఱుక గలుగునరుఁడు ధ
ర్మారంభుం డయి యింద్రియ
వారంబు జయించి తలఁగవలె నరకంబున్.

తే. అఖలయోనిసామాన్య మాహారసుఖము,
ధర్మము మనుష్యజన్మసాధ్యమ్ము, ధర్మ
తంత్రుఁడై యుండవలె భారతమున నరుఁడు;
ధర్మమే స్వర్గమోక్షప్రదంబు తల్లి!

క. లీలావతి యీవాక్యము
లాలించి, విలజ్జ్ఞోద్యదశ్రునయనయై,
తూలఁగ సుతశోకం, బనె
నీలీల సుదర్శనునకు నెంతయుఁ బర్మ్.

ఉ. తప్పులు సైపు నాయెడ సుదర్శన! తప్పులు లేవు నీయెడం,
దప్పు తలంచుపుత్రకునిఁ దండ్రిని వారణ సేయనైతి, వా
రిప్పుడు వారికర్మఫలమే భుజియింతురు, నీవు చంపలే
దప్ప! తదీయపాపములకై వగ నొందెదఁ, గాదు వారికై!

క. శోకముఁ గోపము నీపై
నేకోశంబునను లే వొకింతయు, నీకపై
నాకొమరుండవు నీవే,
నాకు మనోరమయె యుప్ప, నానుడి వినుమా!

క. భగవత్కృపచే రాజ్యము
సుగమంబు నకంటకముగఁ జొప్పడెఁ, బ్రజలక్
సుగతిం బాలించుచు, సౌ
ఖ్యగరిమ శోభనము లొందు, కల్యాణగుణా!

వ. సుదర్శనకుమారుం డామెవాక్యంబు లాకర్ణించి కృతార్థుండ నైతి
నని లీలావతకి మ్రొక్కి సెలవు గైకొని, యంతకుమున్న నిజమాత

వచ్చి నిలిచియున్న, మనోరమం బగు మనోరమాభవనంబుం జేరి మంత్రుల నెల్లర రావించి దైవజ్ఞసార్వభౌమునిచే శుభముహూర్తంబు వెట్టించి యిట్లనియె. ౯-౧౮

క. సింహాసనేశ్వరికి నై
సింహాసన మొండు రాజశిల్పులచేతన్
రంహోగతిఁ దొల్లొల్లి ని
రంహ స్వర్ణ మణి ఘనము నమరింపవలెన్. ౯-౧౯

క. ధర్మార్థకామమోక్షద
శర్మాత్మక నటఁ బ్రతిష్ఠ సలిపి పరాంబన్,
బ్రహ్మ రామాదులక్రియు
నర్మిలిఁ బూజించుచుం బ్రజావన సేతున్. ౯-౨౦

క. నాగరికు లెల్ల భక్తి
శ్రీగరిమన్ దాని నెపుడు సేవింపఁగనౌ,
నీఁ గలది కోర్కె లన్నియు
వేగమె యాశక్తి సుండు; విండు శివ యదే! ౯-౨౧

క. శాసనము వించు మంత్రులు
ప్రాసాదం బొండు రత్నభర్మమనోజ్ఞో
ల్లాసము గావింపంగాఁ
జేసిరి శిల్పులను బంచి శీఘ్రకరణులై. ౯-౨౨

తే. ప్రతిమఁ జేయించి శుభముహూర్తమున దాని
నందులఁ బ్రతిష్ఠ గావించె నవనివిభుఁడు,
హవన మొనరించి పూజించి యుక్తులైన
శ్రోత్రముల వేదవిహితవిధ్యుక్తముగను. ౯-౨౩

ఉ. ఆయెడ నుత్సవంబు ప్రమదావహ మయ్యె, ద్విజేంద్రవేదపా
రాయణమంజురావము సెలంగఁగ నొక్కట ఋక్స్వరంబు వే

తేయెడ యాజుషశ్రుతులు, నింకొకచో శుభసామగీతు, లే
చాయ నధర్వణోచ్చరితశస్త్రసునాదము రక్షసేయఁగాఁ. ౯-౨౮

క. వాయించువారు వీణలు,
మ్రోయించెడువారు వేణుమురజాదికముల్,
హేయంచు నాడువారును
సై, యుత్సవ మొప్పె నతులహాస్యోత్సవమై. ౯-౨౯

క. ఆవిధిఁ గడు సైభవమున
దేవిని స్థాపించిఁ నిష్ఠ దీపింపంగాఁ,
గావించి బహువిధంబగు
సేన, యుతం డొక్కఁ డండ్రసింహాసనముక్. ౯-౩౬

క. క్షితిఁ బాలించెను ధర్మ
వ్రతుఁడై రాముం డితండు రఘుఁ డితఁ డంచుక్
నుతియించుచుండ సాధులు
నతులై సామంతులెల్ల నయమునఁ గొలువక్. ౯-౩౭

తే. వర్ణములు నాశ్రమంబులు వయస నాల్గు
నాల్గుగా ధర్మపాదముల్ నాలు గయ్యెఁ,
బ్రజలు ధర్మిష్ఠులై సుఖంపడిరి, శాంతి
నర్ధిలె, సుదర్శనునిరాజ్యపాలనమున. ౯-౩౮

క. వెలసెక్ దేవాయతనం
బులు గ్రామగ్రామములను, బూజోత్సవని
శ్చలమతిఁ బెరిగెను ప్రజ, కో
సలదుర్గయశస్సు ప్రాఁకె సకలాశలలో. ౯-౩౯

క. కాశీపురిని సుబాహుం
డీశీప్రతిమప్రతిష్ఠ యెసఁగింపంగాఁ,
గాశీదుర్గ యటంచుక్
దేశాంతరములను దానిదీప్తి వెలింగెక్. ౯-౩౦

క. భూజను లెల్లరు భక్త్యా
ద్వేజితులై, శ్రద్ధ, దాని, విశ్వేశ్వరు నే
యోజ సమర్చించెద, రా
యోజం బూజింపఁ దొడఁగి రుక్తవిధులతోఁ. ౯౩౧

క. భారతభువిలో నెల్లెడ
వారుఁ వీ రనక యెల్లవర్ణంబులవా
రారంభించిరి నిత్యా
శ్రీరమ్యంబుగ భవానిసేవ లొనర్పఁ. ౯౩౨

క. నుతియింతు రాగమో క్త
స్తుతులఁ. శ్రీదేవి శ క్తి సూ క్తజపంబుల్
మతి నుంతురు, ధ్యానింతురు,
సతతంబుఁ దుర్గ జనులు, సడలనిభ క్తిఁ. ౯౩౩

క. హవణింత్రు జనులు నాలుగు
నవరాత్రమహోత్సవములు నానాగతులఁ,
హవనార్చాయాగంబుల
శివఁ గొల్తురు, శ క్తిసేవ సేయుదు రెపుడుఁ. ౯౩౪

వ. ఈ పుణ్యంబగు నాఖ్యానంబు శ్రోత్రపర్వంబుగా జనమేజయు భూకాంతుం డాకర్ణించి, దేవా! నవరాత్రవిధానం బేవిధంబైయుండు: నందు శరదుత్సవవిశేషం బెట్లు కర్తవ్యంబు; దానిఫలం బెట్టిది; సమస్తంబును విస్తరంబుగా నెల వించి యనుగ్రహింపవే యని వేడిన వ్యాసమునీంద్రుం డి ట్లనియె. ౯౩౫

నవరాత్ర వ్రత విధి వర్ణనము

క. రాజా! శ్రద్ధాళువవై
నే జెప్పెడి దాలకించి, నిలుపుము మతిలోఁ,
బూజింపవలయు ముఖ్యము
గా జనులు శర ద్వసంతకాలముల శివఁ. ౯౩౬

ఉ. కాలునిదంష్ట్రియుగ్మ మనఁగా విలసిల్లు వసంతముఁ శర
త్కాలము, ఘోరరోగమృతికారణముల్ బహుదుర్గమంబు లౌ
వేళలు సర్వజీవులకు, విశ్రుతభక్తివివేకశాలు రీ
మూల మెఱింగి చండికకుఁ బూజ లొనర్తు రి శేష మత్తఱిఁ.

తే. వానికిఁ ముందుగా సమూహాస్యనాఁడ
ఱూరిచి సమస్త దౌర్భాగ్య సంభారవార
మూదినంబున విధి హవిష్యాశనంబ
యేకభుక్తం బొనర్తు రెంతే శుచు లయి. 3౮

తే. సమతలము శుభ పూ ప్రదేశమ్ము చూచి
మండపమ్ము పోడశా స్తమానముగను
బరగఁగాఁ బదునాఱు స్తంభమ్ము లన్ని
ధ్వజములు వెలుంగ నిర్మింపవలయు ముందు. 3౯

శ. గోరం బగు మృత్తికఁ దో
జేసిచి గోమయము నలికి, చిత్రితసుశ్రీ
మీఱఁగ వేది చతుర్హ
స్తారంభ మొనర్పవలయు హస్తోచ్ఛ్రయముఁ. ౪౦

న. అందు శుచిరమ్యంబుగఁ బీఠాస్థానంబు కల్పించి విచిత్రంబు లగు తోరణంబులు నిర్మించి స్థితం బగు వితానంబు విరచింపఁజేసి —

శ. ఆచార్యుఁయె శ్రీవిద్యా
పారగులను వేదవాదభాసురుల సదా
చారుల దాంతులఁ దంత్రవి
శారదుల వరింపవలయు సదూహసురులఁ. ౪౧

న. సాధకుం డంత వేగునంతకుం బ్రతీక్షించి, ప్రతిపద్దివసంబున విధివిధానంబుగా నదీ తటాక వాపీ కూపంబుల లభ్యం బగుదానను, దదలాభంబున నిజగృహమందుంగాని, ప్రాతస్స్నానం బాచరించి, తాత్కాలిక నిత్యకృత్యంబులు తీర్చి, ఋత్విగ్వరణం బొనర్చుట కర్తవ్యంబు.

అందు సద్విజుల మధుపర్క-ప్రాశనపూర్వకంబుగా నర్ఘ్యపాద్య వస్త్రాలంకరణాదులచే యథాశక్తిగా విత్తశాఠ్యనర్ఘ్యంబుగా బూజింప నగు. ౯౨౩

క. విప్రులు సంతోషించిన
శ్రీప్రమ పరమేశి సంతసించును, సంపూ
ర్ణప్రతిభ గాంచుఁ గార్యము
లప్రతిహతభక్తి వారి నర్చించినచో. ౯౨౪

వ. అయ్యెడ శ్రీదేవీభాగవత దుర్గాసప్తశతీ పాఠార్థంబు బ్రాహ్మణోత్త ములఁ దొమ్మిదిమందిసిగాని, యేవురంగాని, మువ్వురంగాని, వరిం చుటుత్తమంబు. అశక్తపక్షంబున శాంతుండు నరసింహుండు నగు నొక బ్రాహ్మణు నైన వరించుట ధర్మంబు. ౯౨౫

క. నైదికమంత్రంబులతో
నాదిక స్వస్తిక వచించి, యంతట భక్తిక
వేదిక సింహాసన మిడి
శ్రీదేవిక విధిఁ బ్రతిష్ఠ సేయుఁగ నొప్పిక. ౯౨౬

సీ. శ్యామాంశుకము సర్వసంపన్నముగ దిద్ది
దివ్యోత్తరీయంబు దీప్తివలయ,
రత్నభూషాళి గ్రాలఁగ మెడ ముత్యాల
పేరులు ప్రేలాడ వేయువలయ,
శంఖచక్రగదాబ్జ చారు చతుర్హస్త
మూర్తిగాఁ గల్పింప బూనవలయుఁ,
గాక యష్టాదశ ఘనబాహుయుపగా
బహ్వాయుధములఁ గూర్పంగనగును,

సర్వలక్షణశోభాఢ్య సౌమ్యరూప
నా సనాతని నర్చింపనగును ప్రతిమ,
నట్లు గాదే నవార్ణమంత్రాన్విత మగు
యంత్రమునఁ బూజ సేయుట యైన నొప్పు. ౯౨౭

తే. పంచపల్లవయుతము సుపర్ణరత్న
యుక్తముఁ బహుపుణ్యతీర్థోదకంబుఁ
గలశముఁ మంత్రసంస్కృతగరిమఁ గూర్చి
పూజకై నిల్పవలయుఁ దత్పార్శ్వభువిని. 1215

క. పూజాసంభారసువి
భ్రాజిత మొనరించి పార్శ్వభాగములు, దిశల్
రాజింపవలయు మంగళ
భాజనఘోషముల గీతవాద్రములఁ. 1216

వ. మఱియు, రాజా! యీమహాప్రతారంభంబు హస్తాస్వస్థం బగు ప్రతిపత్తిథియంద సంకల్పించుట సర్వకామదం బగు; నానాడ యథాశక్తిగా నుపవాసమో, నక్తంబో, యేకభక్తంబో, నియమంబు వినిశ్చయించి— 1217

క. ఈనిచుమంబునఁ దల్లీ!
నే నవరాత్రవ్రతంబు నిర్వర్తింతుఁ
శ్రీబత్యద్రాత్రి! జగదం
బా! నా కెల్లెడలఁ దోడుపడవే యిందుకఁ. 1218

వ. అని సంకల్పించి శీదేవీసాహాయ్యం బర్థించి, యథావిధి మంత్రపూర్వకంబుగాఁ బూజ సేయఁ గడంగవలయు; నర్ఘ్యాదికం బాచరించి, చందనాగురుకర్పూరంబులను, సుగంధంబులను, మందార కరజాశోక చంపక కనీర మాలతీ ప్రభృత్యాది నానావిధకుసుమంబులను, శుభంబు లగు బిల్వదళంబులను, శ్రీదేవిఁ జగద్ధాత్రిం బూజించి, ధూప దీపంబు లర్పించి, నారికేళ మాతులుంగ దాడిమీ కదళీ నారంగ పనస పూర్ణఫలాది నానావిధభోజ్యఫలంబులను, మృష్టాన్నంబుల నైవేద్యంబు సమాచరింపవలయు. 1219

క. మాంసాశను లగు వారలు
హింసాబుద్ధిం త్యజించి యీయఱి దగు ని

సంశయముగ బలి దేవీ
శంసితమతి ఛాగ పోత్రి సైరిభము లెవేఁ. ౯-౫౩

వ. క్షత్రియాదు లగు వర్ణంబులవారి కీ బలివిధానంబు యజ్ఞకృతం బగుట నహింసయై నిశ్శ్రేయసకరం బగుచు విశసితపశువునకు ధ్రువ మ్ముగా స్వర్గపదమ్ము నై శోభిల్లు. ౯-౫౪

క. కుండం బైనను గాదే
స్థండిలమే హోమమునకుఁ జాలెడిగోలతెఁ
నిండగు త్రికోణరూపం
బుండఁగ నిర్మించి గడఁగ నొప్పు హవనముఁ. ౯-౫౫

తే. నిత్యము నథశ్శయానుఁడై నియతి మూఁడు
ప్రొద్దులుం బూజసేయుచుఁ బుణ్యనస్తు
నివహమున గీత వాద్యత్ర నృత్య్య ముఖ్య
విధులను మహోత్సవంబు గావింపవలయు. ౯-౫౬

వ. మఱియు నీయెడ నవశ్యంబుగాఁ గుహూరీపూజనంబు నిత్యకర్తవ్యం బై యెసంగు; నది దివ్యంబు లగు వస్త్రాలంకరణంబులను సుధా మయంబు లగు భోజనంబులను జేయుం దగు; నట్లనుదినంబు నేకైక కుహూరిందగాని, యేకవృద్ధి, ద్విగుణవృద్ధి, త్రిగుణవృద్ధులయుం దొక్కటిచేఁగాని, సాధకునివిభవానుసారంబుగా విత్తశాఠ్యం బొనర్పక పూజింప నగు. ౯-౫౭

క. ఒకయేఁ డగునది గంధా
దికభోగము లింతయేసిఁ దెలియుసిదా బా
లిక గావునఁ దగ దది పూ
జకు; నట్ల పదేండ్లు దాటఁ జన దర్చింపఁ. ౯-౫౮

వ. రెం డేఁడుల కన్యక కుమారి నాఁబడు; దాని నర్చింప, దుఃఖదారి ద్ర్యంబు లెడసేసి శత్రుక్షయం బొనగూర్చి ధనబలాయుష్యంబులు వర్ధిలఁజేయు. మూఁడేండ్లది త్రిమూర్తి యనంబడు; దానిఁ బూజిం

చిన దీర్ఘాయుష్యంబును బుత్రపౌత్రాదివృద్ధియుఁ జేకురు. నాలుగు వర్ణంబులకన్నిచు కల్యాణినామ; విద్యార్థులును, విజయార్థులును, రాజ్యార్థులును, సుఖార్థులును, సర్వకామద చుగు గల్యాణి నేవిం తురు. పంచాబ్దంబులది కాళికచునంబరగు; దాని భక్తిభానంబుననర్చిం చిన నరుండు శత్రునాశనంబు సాధించు. ఆఱుహాయనంబులకన్యఁ జండిక యుందురు; దాని నైశ్వర్యధనకాములు సంపూజింతురు. సప్తశరద్వచుస్క శాంభవినాఁ జెలంగు; దాని సత్యనరివస్యచే దుఃఖ దారిద్ర్యనాశనంబగు; వెండియు నృపుండు తచ్ఛూవజచే రిపునృపాల సమ్మోహనంబు సాధించి సంగ్రామరంగంబుల జయశాలి చుగు. ఎసిమిదేండ్లది దుర్గ; దానినిఁ గ్రూరశత్రువినాశార్థంబు నుగ్రకర్మ సాధనంబులను బరలోకవిజిగీషనుం గొల్తురు. ఇకఁ దొమ్మిదేండ్లి కన్య సుభద్ర చునంబడు; దాని వాంఛితార్థసంసిద్ధికై సదా సమ. ర్చింతురు. మఱి పదేండ్లది రోహిణి; దానిని రోగనాశనంబునకై విధివిధానంబున నర్చింపనలయు. ఈ కుమారీపూజనంబు— గఁగఁ

క. శ్రీనస్తను మంత్రముఁ
బ్రాణంబింపంగ నసును బ్రాకృతు లెల్లన్;
శ్రీ రమ్య బీజ మంత్ర
ప్రారంభముగా నొనస్తు ప్రాజ్ఞులు మఱియున్. గఁ౬౦

న. కుమార్యాదిక పూజామంత్రంబు లేతదర్థంబులై సన్మంత్ర వేద్యంబులై యుండు. గఁ౬౧

క. ఏది కుమారుని తత్త్వము
లాదిన్ సృజియించు, నేది కాదులను మహేం
ద్రాదుల సృజియించునో, స
ర్వాది చుగుఁ గుమారి దాని నర్చింతు నినున్. గఁ౬౨

చే. సత్త్వము గజస్సుఁ దమ మనఁ జని త్రిమూర్తి
యై మరల వానిచే ననేకాకృతు లయి

వరలుచుఁ ద్రికాలసంవ్యాప్తి బరగు నేది,
యీ త్రిమూర్తినిఁ బూజింతు నాదిశక్తిఁ. ౯౬౩

క. తను నర్చించెడిభక్తుల
కనిశముఁ గల్యాణదాత్రి యఖిలేచ్ఛాదా
యిని యీ కల్యాణినిఁ బూ
జన మొనరించెద నితాంతసాత్త్వికభక్తిఁ. ౯౬౪

తే. పూర్వజన్మసంచిత పాప పుణ్య కర్మ
బీజసంతతి రోహింపఁ బ్రేరయిత్రి
నై సమస్తభూతావళి కాది యైన
దేవి రోహిణి నినుఁ గొల్తు దృఢనియుక్తి. ౯౬౫

క. లీలఁ జరాచర మగు భూ
తాళీ బ్రహ్మాండ మెల్ల సల ప్రళయం బో
వేళం గాలంబ యయి క
రాళించెడుఁగాళిక నినుఁ ద్రక్తిం గొల్తున్. ౯౬౬

క. చండికఁ జండాకారను
జండాసుర ముండదైత్య సంహారిణి ను
చ్చండాఖ్యవితతినాశినిఁ
జండిక నర్చింతు నిన్ను సతతము భక్తిఁ. ౯౬౭

క. ఏదేవి యకారణముగఁ
బ్రాదుర్భవ మందుఁ, దత్పరంబులు దేసిఁ
వేదములు పలుకు సుఖదఁగ,
నాదేవిని శాంభవిఁ సమర్చింతు నినుఁ. ౯౬౮

క. దుర్గతినాశిని యగుచుఁ
దుర్గంబుల భక్తతతికిఁ దోడయి దివిష
ర్వ్గసుదుర్జేయ యయిన
దుర్గను నినుఁ బూజసేయుదును గడు భక్తిఁ. ౯౬౯

క. ముద్రతోఁ గొల్చెడి భక్తా
భద్రంబులు పాఱఁద్రోలి వారనికృపతో
భద్రంబులు సమకూర్చును
భద్ర స్నినుఁ గొల్తుఁ దల్లి! పరమప్రీతిక్. ౯౮౦

న. ఇట్లేతదర్థంబు లగు వరమంత్రంబులఁ గన్యకల వస్త్రాలంకరణంబులను దివ్యమాల్యంబుల నుచ్చావచంబు లగు గంధంబులను నిత్యంబు సమర్చింపవలయు; నని మతీయు వ్యాసుం డి ట్లనియె. ౯౮౧

క. ఏకాక్షి, పుట్టుగ్రుడ్డి, వి
లోకనముల మెల్ల గలది, రోమబహుళశ్మై
శైకృతమైన, దసహ్యం
బౌ కంపుచి, బక్క-చిక్కినది, కుంటిదియుక్. ౯౮౨

క. గోలకయుం, గానీనయు,
శీలవిహీనకులజాత, శ్విత్ర, రజశ్చి
హ్నాలక్షిత, వ్రణకిణ, యే
కాలంబునఁ బూజసేయఁగాఁ దగ దెందుక్. ౯౮౩

క. కలకలలాడెడు మొగమును
సలలిత మగు దేహఛంగి శౌచస్నేతముం
గలిగిన కులీనకన్యా
లలామ పూజింపఁ దగు సలక్షణ భక్తిక్. ౯౮౪

హే. జఘుముఁ గోరిన, క్షత్రియజాత మేలు;
లాభ మర్థింప, వైశ్యశూద్రజలు మేలు;
సర్వకార్యార్థసిద్ధికి జన్నిగట్ల
కన్నియలు మేలు, పూజింపఁగా సతంబు. ౯౮౫

న. బ్రహ్మక్షత్రియులు విప్రకన్యలను, వైశ్యులు త్రివర్ణజాతలను శూద్రులు చాతుర్వర్ణ్యకన్యలను, గుమారీపూజయం దర్చింప నగు. కారువులు స్వకులసంజాత లగు కుమారికల నర్చింపవలయు. నవరాత్రవిధానం

బునఁ బూజ సేయ నశక్తుం డగువాఁ డష్టమినాఁడైన ముఖ్యంబుగాఁ
బూజించు టవశ్యకర్తవ్యంబు. ౯-౭౬

తే. అష్టమినె భద్రకాళిక యవతరించె
దక్షయజ్ఞవినాశనదీక్ష మున్ను,
ఘోరరూపయై యోగినీకోట్లు గొలువఁ;
జేయు నగు నాఁడు దానవిశేషపూజ. ౯-౭౭

క. నానాగంధసుమాదుల
దానంబున హోమములను దర్పణములచే
నానోపహారములతో
నానాఁ డర్చింపవలయు నంబిక శ్రద్ధన్. ౯-౭౮

వ. నవరాత్రంబు లుపవసింప నశక్తు లగువారలు సప్తమిని అష్టమిని
నవమినిఁ ద్రిరాత్రదీక్ష పూని యర్చింపఁ గామితఫలంబులు సిద్ధించు;
నీవ్రతంబునకు శ్రీదేవ్యర్చనంబును హోమంబును సుహూరీపూజ
నంబును బ్రాహ్మణభోజనంబును బూర్ణాహుతి సేయుపట్ల విలసిల్లు;
నీ నవరాత్ర వ్రతంబునకుఁ దుల్యం బగు వ్రతంబు మఱొండు కానము.
ధనధాన్యంబులు నాయు రారోగ్యైశ్వర్యంబులుఁ బుత్రపౌత్రాభి
వృద్ధియు నీవ్రతంబుచే సంప్రాప్తంబు లగు. ౯-౭౯

తే. రాజ్య మర్థించువానికి రాజ్య మబ్బు,
విద్య యర్థించువానికి విద్య యబ్బు,
స్వర్గ మర్థించువానికి స్వర్గ మబ్బు,
మోక్ష మర్థించువానికి మోక్ష మబ్బు. ౯-౮౦

క. గతజన్మంబుల నెవ రీ
వ్రత మొనరింపంగ లేరొ, వా రీజనిలో
సుతహీనులు ధనహీనులు
పతిహీనలు వికలు లగుచుఁ బ్రభవింతు రిలన్. ౯-౮౧

క. కోమలతర బిల్వదళ
వ్యామిశ్రిత రక్తచందనార్చనచేతం
గామేశ్వరిఁ బూజించిన
భూమీశత్వంబు వాఁడు పొందు ధ్రువముగాఁ. ౨౮-౨

క. హరి హర కమలజ లింద్రుఁడు
నరుణుండుఁ గుబేరుఁ డగ్ని వాయు వినుండుఁ
సుర లెప్పుడుఁ గొలుచుఁ జండిక
నరు లేలా కొలువ రాదు నవరాత్రములేఁ ? ౨౮-౩

క. స్వాహా యనియు స్వధా యనుఁ
వ్యాహృతియుగ్మంబె యెవఁతెయూహ్యపుములు. శ
ద్వ్యాహృతి మును గొనరించిన
నాహోరము సురలుఁ బితరు లందెదరుగదా ! ౨౮-౪

క. ఏయమ్మపంప సేయుము
రా యయ్యలు ముగ్గు రాద్యు; లమరోరగవై
రాయుసపిశాచు లెవరీ
నాఁయుంబికశక్తి లేక యుమరఁ గలాఁరే ? ౨౮-౫

శ్లో. సర్వపాపప్రశమనీ సర్వకామ
దాత్రి సుమ్మీ, రాజ ! నవరాత్రవ్రతంబు;
శివ భవాని సనాథ సేవ సేయు
నలయుఁ బరభక్తి శుభములు పడయు నరుఁడు. ౨౮-౬

నవరాత్రవ్రత మాహాత్మ్యము

క. వినుఁ తద్వ్రతమాహాత్మ్యము,
ధనహీనుఁడు బహుకుటుంబి ధర్మనిరతుఁ డౌ
వణిజుఁడు కోసలదేశం
బున నుండె సుశీలనామపుఖ్యాత్ముఁడు ముఁ. ౨౮-౭

క. బాలకు లాఁకలి కేడ్వఁగ
బాలికలుం గడుపు నిండఁ బడయక సాయం
కాలం బాతఁడు తెచ్చిన
దాలుం బిడ్డలును గుడుతు రాతనితోడన్.

సీ. ఐన నాతండు సదాచారనిరతుండు
శాంతుండు ధర్మవత్సలుఁడు ఘనుఁడు
సత్యసంధుఁడు ధృతిశాలి, క్రోధ మసూయ
మద మెఱుంగని నిరామయుఁడు సముఁడు,
దేవతలను బితృదేవతలను నిత్య
మతిథుల నర్చించి యంతఁ బ్రీతిఁ
బోష్యవర్గము నెల్ల భుజియింపఁగాఁ బెట్టి
గాని భుజింపఁడు తాను మున్న,

యట్టివాఁ డొక్కనాఁడు సాయాహ్న వేళ
నాలుబిడ్డలు నాఁకలి కలమటింప
నోర్వక, బుభుక్షితుం డయి యొయ్య నొక్క
సద్ద్విజుం జేరి యిట్లు ప్రశ్నం బొనర్చె.

క. భూదేవా! వేఁడెద నిను
నీదారిద్ర్యము తలంగు నెట్టులు? నాకున్
లేదు ధనేచ్ఛ యొకింతయు,
నీదంగఁ గుటుంబభర మెయించెద స్వామీ!

క. ఆఁకలి యాఁకలి యంచును
వాకొమయం డడిగి యడిగి, నా కే మందున్
లేకున్న గుప్పెఁ డిడఁగా,
శోకముతో వాఁడు వీటిచొప్పునఁ బడియెన్.

క. బాలకుఁ బదేండ్లు నిండెడు
నోలి వివాహమ్ము చేయ నొక్కకాసును లే

దేలా గొనరింతును బ్రభూ
ల్మాలిన చో దానవేళ మటి మించదొకో ! ౯౯-౨

తే. ఆర్య ! సర్వజ్ఞుఁడవు, కృప నానతిమ్ము,
పోష్యపోషణ సేయఁగా బోలు ధనము
మాత్రమే పొందఁ జాలెడి మార్గ మేమి,
వ్రతమొ, దానమొ, తపమొ, మంత్రమొ, జపమ్మొ ? ౯౯-౩

ఆ. దీనుఁడై సుశీలుఁ డీనుడు లాడంగ
విని ద్విజుండు మిగులఁ బ్రీతుఁ డగుచుఁ
బలికె, వైశ్యవర్య ! భగవతీనవరాత్ర
దీక్షఁ బూను, మింత దీని కేల ? ౯౯-౪

క. సలుపుము భగవతిపూజలు,
సలుపుము హోమములు, శక్తిజపములు వేదం
బుల పారాయణములు, నీ
కొలఁదిగ ద్విజభోజనమ్ము కూర్పుము భక్తిన్. ౯౯-౫

క. పావన మిది శోభన మఖ
లావన మిది సుఖద మిద్ధి యాబ్రహ్మతృణ
శ్రీవర్ధన మిది బుధజన
భావిత మిది జ్ఞానదాత్రి నరదాత్రి యిదే. ౯౯-౬

తే. రాజ్యపదవీచ్యుతుండు శ్రీరామమూర్తి
సీత నెడఁబాసి విరహవ్యధాతుకుఁ డయి
చేసి నవరాత్రదీక్షఁ గిష్కింధయందుఁ
బరమభక్తి నారాధించె భగవతి మును. ౯౯-౭

క. దానవ వార్ధికి సేతువు
బూనించి, దశాననుని సపుత్త్రికు సమర
క్షోణి వధించి, ధరాసుత
తో నేగి యయోధ్య నొంది ధ్రువముగ నేలెన్. ౯౯-౮

తే. ఆవ్రతమహాత్మ్య మిట్లు బ్రాహ్మణుఁడు తెలుప
వైశ్యుఁ డాతనిఁ బూజించి బహువిధములఁ
నంది యాతనికరుణ మాయాభిధాన
బీజమంత్రోత్తమంబు జపించె శ్రద్ధ. ౯౯౯

క. నవరాత్ర వ్రత మాతఁడు
సవరించెం దొమ్మి దైన సంవత్సరముల్
వివిధోపహారములతో
భువనేశీ జపవిధాన పూజా పరుఁడై. ౧౦౦౦

క. అల్ల మహాష్టమి జగముల
తల్లి నిశీథమునఁ దోఁచి తడఁబడెడు నణి
కల్లజు నానావరముల
వేల్లితుఁ గావించి ధన్యవృత్తి నొనర్చెన్. ౧౦౦౧

తే. న్యాసుఁ డిటు వల్క వ్యగ్రుఁడై యుధిష్ఠు డంతి
రాముఁ డేరీతిఁ గోల్పోయె రాజ్యరమను
సీత, నతఁ డీవ్రతం బెట్లు చేసె, ననుచు
నడుగ, వ్యాసుండు పలెఁ రామాఖ్యానంబు. ౧౦౧౭

శ్రీరామ చరిత్రము

శా. శ్రీమంతుండు విశాలవిక్రమకలాచిత్రుం డయోధ్యాస్థలీ
ధాముం డిక్ష్వర యేలె ముఁ దశరథోదంచ త్ప్రతాపోక్తి ప్ర
రాముం డవ్యమనంశదీప్తు డఖిలారాధ్యస్తుత్యకీర్తి ం బ్రజా
క్షేమంభావుకుఁ డై సుర క్షితిసుర స్థేమప్రియవ్యగ్రుఁ డై. ౧౦౦౩

తే. అతనిపత్నులు మువ్వు, రం దగ్రమహిషి
కోసలతనూజ కనె రాము గుణనిధాను,
భరతుఁ గైకేయి వినయాభిరతుఁ గాంచెఁ,
గవల లక్ష్మణు శత్రుఘ్నుఁ గనె సుమిత్ర. ౧౦౦౪

క. జ్యేష్ఠుఁడు రాముఁడు గుణగ
రిష్ఠుండై దశరథునకుఁ బ్రేష్ఠం డయ్యెన్,
నిష్ఠం గొల్వఁ గనిష్ఠులు
స్నేహం బగు మతుల రాము శ్రేష్ఠం డనుచున్. ౧౦౦౫

క. భాగ్యం బన నల దశరథ
భోగ్యం బన నొప్పె నెల్ల పుత్త్రులు సముఁడై
యోగ్యత శీలాకృతి సౌ
భాగ్యంబులఁ బెంపు నొంద వయసుకుఁ దోఁడై. ౧౦౦౬

ఉ. నెమ్మిఁ బొనర్చువేళ నుపనీతులఁ జేసిన, వేదముల్ తదం
గమ్ములు నేర్చి, వారును గణంగిరి చెప్పికొనంగఁ జూపవే
ద, మ్మది మున్ను దాఁచిన నిధానము సంస్మృతిఁ బొడసినంతఁ బ్రా
ప్త మ్మగు స్వస్వమట్లు నయి వారల కబ్బె దృఢంబుగా వెసన్.

క. పోడశవర్షాబ్దంబుల
యీడున రాముండు తండ్రి కిష్టుఁ డగునెడన్
వేఁడెను విశ్వామిత్రుఁడు
మ్రోఁ డంపఁగ రాము యజ్ఞభూర్వహణమునన్. ౧౦౦౮

చ. జనకుఁడు పంప రాముఁడు భుజంబునఁ బూనిచి విల్లుబోణముల్
ఘన కరవాల తోల పరిఘ ప్రముఖాయుధపాళి, వీరలో
భన మగు చెల్వు గూర్ప ముఖపద్మముపైఁ బడు కాకపక్షముల్
నొనపుచుఁ బాణిపద్మమునఁజూపరు చొక్కఁ బయూన మయ్యెఁదాన్.

ఆ. అతని ననుగమించె ననుజుండు లక్ష్మణుం,
డట్లు వారు పోని నంటి యరుగ
యజ్ఞపురుషు నంటి హరిహరు లరిగెడు
పోల్కి దర్శనంబు పుణ్య మయ్యె. ౧౦౧౦

క. సరయూ దక్షిణతటమున
నరుగంగా వారు యోజనార్ధముమేరన్

భరితాదరమునఁ గౌశికుఁ
డరయుచు, రామా ! జలంబు లంటుము, యనియెన్. ౧౦౧౧

చ. జలములు తాఁకి రాఘవుఁడు శౌచమనోహరకాంతిమూర్తియై
నిలిచినఁ గౌశికుండు గని, నీ కిదె యిత్తు ననూనమైన వి
ద్యలఁ గొనుమా, బలాతిబల లన్నవి జ్ఞానకళాజనిత్రులై
పొలుచు నివే, త్వదీయమతిఁ బూను నశేషమహోజ్జ్వలాకృతుల్.

తే. అనుచు నజసుత లైన విద్యాద్వయంబు
రామునకు నీయ వాఁ డభిరాముఁ డయ్యె
మేఘగతుఁ డైన తిగ్మరశ్మియునుబోలె
సాంద్ర శారద పూర్ణిమా చంద్రుఁ డటులు. ౧౦౧౩

క. కుశికసుతుకథలు వించుం
గుశశయ్యలఁ బవ్వళించి కూర్కిరి వా రా
నిశ సరయూతటసైకత
విశదస్థలి నంత మౌని వేకువవేళన్.

క. లేవయ్యా కౌసల్యా
దేవీప్రజ ! పూర్వసంధ్య తివిరెడి, రామా !
దైవం బగు నాహ్నికవిధి
సేవింపఁగ వేళ, పురుషసింహమ ! లేరా !

తే. అనుచు లేపంగ రామలక్ష్మణులు లేచి,
స్నాతులుఁ గృతోదకులను నై, సలిపి పరమ
మంత్రజప, మాహ్నికంబులు మహితరీతిఁ
దీర్చి, ప్రణమిల్లి రా మౌనితిలకమునకు.

క. సరయూ గంగా సంగమ
పరిసరముల కరిగి నాఁడు పరమప్రీత్యా
దరమునఁ గామాశ్రమమున
వరు లొసఁగినయతిథిపూజ వడసిరి వారల్.

తే. వేగఁగా మఱి మఱునాఁడు విమలగాంగ
వారి సుస్నాతులై హుతవహ్ని లగుచు
నుడుపమున మువ్వురుం గంగ నుత్తరించి
కాంచి రలతాటకాఘోరగహనభూమి. ౧౦౧౮

క. ఝిల్లీనాదము శ్వాపద
వేల్లిత భైరవరవంబు విహగారభటీ
కల్లోలము దుర్గమతరు
వల్లీ వల్మీక ఘనము వనముఁ దానిఁ. ౧౦౧౯

ఉ. మూపురు నా కుమారులకు సూరివరేణ్యుఁడు పల్కెఁ, రామచం
ద్రా ! పని గల్గె నీయెడఁ, బురాసమయంబున నీప్రదేశ మెం
తో పరిశోషకారి యయి యుండు, జనంబులు సందడించు రెం
డో పురరాజముల్ వెలయ, నక్కట ! నిర్జన మయ్యె నేఁ డిటుల్.

ఉ. ఈయెడఁ దాటకాఖ్య వసియించెడు, యక్షిణి ఘోరరూప నా
గాయుతసత్త్వ సుందుసతి, యల్ల యగస్త్యమునీంద్రశప్తయై
యాయతరాక్షసీ తను గుణాయతులం గని పూరుషాదియై
పాయక సంచరించి యిటఁ బారణ సేయు సమస్తసత్త్వముల్.

క. మారీచుఁడు దీనికొడుకు
దారుణచరితుండు బలమదక్రముఁ డుండుఁ
నీ రిద్ద రిందుఁ జేయని
ఘోరంబులు లే, వొనర్తు గోవిప్రవధల్. ౧౦౨౨

ఉ. దీనిని, నీవుగాక, కడతేర్ప సమర్థుని ముజ్జగంబులం
గానము, సర్వభూతలయకారిణి దీనిఁ బ్రజావనాదృతిం
బూని, సమస్తగోభరముఁ బూని, ధరామరరక్షణవ్రతం
బూని, వధింపు, శంక లవ మొందక స్త్రీవధ యంచు, ధర్మ్యముఁ.

ఉ. నావుడు రామచంద్రుఁడు వినమ్రత నిట్లను, మౌనిచంద్ర ! న
న్నీ వెనువెంటఁ బంపుతఱి నీవను లెల్లఁ బొనర్చునట్టు లు

ర్వీవిభుఁ డానతిచ్చె గురువిప్రులసన్నిధిఁ, దండ్రియాజ్ఞ వి
శ్వావనులో భవాదృశులయాజ్ఞ సమానము, బ్రహ్మవాదనా !

శా. అంచుక్ మానికి మ్రొక్కి రాఘవుఁడు సాష్టాంగంబుగా, లేచి, చే
గొంచుం జాపము మేరుసారమును, దళ్కోటిగుణం బూన్చి, పూ
రించెక్ రోదసిఁ, దద్గుణారవముఁ గోఁ బ్రీతిక్ బుధుల్ పొంగఁగాఁ
జంచద్భీతిఁ గలంగి దుర్జనులయిచ్ఛల్ తూలి కంపింపఁగా. ౧౦-౨౫

క. ఆ వింతయూ భయంకర
రావము చెవిఁ జేరినంత రక్కసి, యెవఁ డో
రా వీఁ డని యార్చుచుఁ గ్రో
ధావిల యయి వారిపై సహంకృతిఁ గవిసెన్. ౧౦-౨౬

క. మాయాయుద్ధవిశారద
యై యక్షిణి వారికన్ను లగపడకుండన్
బాయుచు దిక్కులు ధూళిక్
గో యని పై తాలవాన కురియుచుఁ దాఁకెన్. ౧౦-౨౭

క. హుంకారమ్మున మునితద
హంకారము మాన్చి, రామ, స్వస్తి యనుచు ని
మ్మోహంకృతి చేసిన, రాముం
డంకించె శరంబు లాఁగి యాకర్ణముగాన్. ౧౦-౨౮

క. బలమై రామశరం బతి
బలమై యశనిప్రపాతబలమై యత్యు
జ్జ్వలమై తాటకహృదయవి
దలనం బొనరించె నాటి తత్క్షణమాత్రన్. ౧౦-౨౯

క. సురసంఘంబులు సిద్ధులుఁ
గురియించిరి పూలజల్లు కుంభిమి మీఱన్
వరహాను లెల్ల సాధు
స్వరములు పరగించి రామపరు లై రెలమిన్. ౧౧౩౦

తే. కౌశికుఁడు ప్రీతుఁడై తాటకావధమున,
రాముని కొసంగె సకలాస్త్రరాజములను;
నంతఁ దనయాశ్రమముఁ జేరి యందు యజ్ఞ
దీక్షితుం డయ్యె, శ్రీరామ రక్ష యనుచు. ౧౦౩౧

శా. సావిత్రీపరమంత్రదర్శి యగు విశ్వామిత్రుయాగంబు శ్రీ
దేవీమూర్తి ద్రిమూర్తమై యెసఁగె, బుత్విక్సంప్రయుక్తశ్రుతి
శ్రీవిన్యాసముతోడ, నాహుతులతోఁ జే ల్వొందు స్వాహా స్వధా
శ్రీ విద్యోతితహవ్యవాహుకళతో, శ్రీరామసంరక్షతోన్. ౧౦౩౨

క. శ్రీరాముఁడు సుమిత్ర కు
మారుఁడుఁ బెఁ ధనువు లూని మఖముం గావన్
మారీచుండు సుబాహుఁడు
ఘోరాసురబలముతోడఁ గూడిరి చెఱుపన్. ౧౦౩౩

క. దూరంబుననే యది గని
శ్రీరాముఁడు శరము దిగిచి దృఢముగ నేయన్
మాగీచునిఁ ద్రోపాడుచు
వారాన్నిధిమధ్యమందుఁ బడ నేసె నృపా! ౧౦౩౪

క. అలోన సుబాహుఁ డాఁ
భీలతఁ గవియుంగఁ జూచి, పేర్చినరుషతోఁ
గోలన్ రాముఁడు హృదయము
కీలించిన, వాఁడు పడియెఁ గృత్తరుగతిన్. ౧౦౩౫

క. తఱుచై రక్కసిమూకలు
లేఖలంగా, లక్ష్మణుండు తీక్ష్ణశరములన్
నఱకుచు వారల నందఱఁ
బఱపెన్ యమసదనమునకు వడి నతిథులుగాన్. ౧౦౩౬

క. సవనము లెస్సగఁ దీరిచి
యవబృథసుస్నాతుఁ డైన యమ్మునిచంద్రున్

వినయముగ మ్రొక్కినఁ రా
ఘవులుం దీవించె నతఁడు కదిరెడిప్రీతిన్.

క. మఱి యేమి యాజ్ఞ యన నా
మఱునాఁడే జనకనృపునిమఖము గనంగా
నరుగుద మచ్చోఁ గన నగు
నరు దగు శివధనువు వటించు నా ముని పలికెన్.

తే. పుణ్యకథ లాలకించుచుఁ బోవ వారు
కౌశికుం దొట్టి మునిపుంగవులఁ గూడి
గౌతమాశ్రమవీథి రాఘవుఁ డహల్య
స్వస్థ నొనరించె శాపపాపములనలన.

తే. అటఁ గదలి వారు వైదేహునధ్వరంబు
గనిరి, బహుదేశభూసురకలితవేద
సుస్వరము, మునిసమ్మర్దశోభ, మధిక
వైభవము, నమందానందవాదనమ్ము.

తే. గాధిజునిరాక విని, మిథిలాధినాథుఁ
డెదురు సని, యర్ఘ్యపాద్యాదు లిచ్చి, పూజ
సలిపి, ధన్యవాద మొనర్చి, తెలుపు మనియె
రాకకుం గత మా కుమారులయూపు.

క. నావుడు విశ్వామిత్రుం
డీవిధమున మారుపల్కె, నీకొమరుఁడు రా
జీవాక్షుఁడు రాముఁడు, చు
ట్టావన మొనరించి కూర్చె నధికప్రియమున్.

క. చూపుము వీరికి శాంభవ
చాపం, బీపనియ పూని చనుదెంచితి, రా
జా! పుత్త్రులు దశరథకుల
దీపకులై పొల్చువారు తేజస్సూర్తిన్.

సీ. జనకుండు ప్రీతుఁడై చాపసత్కథ యెల్ల
వినిపించె నీరీతి విస్తరముగ;
నిమినుండి యాఁజువ నృపుఁడు మాపూర్వుండు
దేవరాతాఖ్యుండు తేజరిల్లు;
నతనిహస్తములందు న్యాస మొనర్చె స్వ
యమ్ముగా దీని మహాశివుండు;
క్షేత్రంబు దున్ను చో సీత యఁ గన్నయ
లాంగలంబునఁ బుట్టె లక్షణాంగి;

యది యయోనిజ కావున నర్హ మనుచు
వీర్యశుల్కంబు దానిక్కై విహిత మయ్యె;
నెందఱో క్షత్రియులు వచ్చి, రింత యెత్త
లేర! మఱి యేఁడఁ దద్ధనుఃపూరణంబు! ౧౦౪౪

క. పూర్వము దక్షాధ్వరమున
శర్వునకుఁ భాగ మీక సర్వముఁ దానే
గీర్వాణులు గొనఁగాఁ ద
ద్గర్వముఁ దూలింప నిద్ధి కల్పింపఁబడెఁ. ౧౦౪౫

క. మఱునాఁడు తేరఁ బంపఁగ
హరకార్ముకవరము పేర్మి నాయతభుజులౌ
నరు లైదు వేలు కదలిరి
పురిలోనికి జనకభూమిపునియానతిచేతన్. ౧౦౪౬

క. ఎనిమిదిచక్రంబులతో
దనరెడు నొక యినుపపెట్టె ధను వుండఁగ దా
నిని గంధమాల్యభూషిత
మొనరిచి మఖశాలఁ గడఁక నుంచిరి వారల్. ౧౦౪౭

శా. ఆమంజూషను జూపి మైథిలుఁడు, "దేవా! దీని దేవాదులే
నా మోపెట్టఁగ లేర, మర్త్యులకు సాధ్యం బౌఁ దదాకర్షణం

బేమాఁడిక్ఁ? శరయోజనం బెటుల నో? నింక సరిఁ బేపనం
బేమో? శోలన మెట్టు? లైనఁ గననిమ్మా వీరి నీచాపముఁ. ౧౦౪౮

వ. అని పలికిన, ౧౦౪౯

క. జనకునివిశేదాక్షరములు
విని విశ్వామిత్రుఁ డనియె బిడ్డా! రామా!
కను ధను, వనఁ రాముఁడుఁ జి
వ్వున మంజూషఁ దెఱచి ధనువుఁ స్పృశియించెఁ. ౧౦౫౦

క. ముట్టుచుఁ బలికెను, ధను విదె
ముట్టితి మఱి శోలనంబుఁ బూరణమును జే
పట్టఁగ నెలనో? యన ముని
రా ట్టిచ్చె ననుజ్ఞ జనకరాట్టు నవు ననఁ. ౧౦౫౧

చ. జనకుఁడు యజ్ఞవాటిఁ గల సర్వనృసింహులుఁ జూచుచుండ మో
హనగతి రామచంద్రుఁడు శివాత్మధను స్నవలీలఁ జేత నె
త్తెను, దివినుండి దేవతలు తేఱి కనుంగొని కావుమో జనా
ర్దన, యన, సిద్ధసాధ్యులు తథాస్తు తథా స్తని స్వస్తి చెప్పఁగాఁ.

క. లైనతశిక్షకుఁగా హర
భావితమై పుట్టఁ గన్న బలువి ల్లది లో
కావనకృతావతారుఁడు
శ్రీవిభుఁ డపు డెక్కు నెక్కి వేల్మిడిఁ ద్రుంచెన్. ౧౦౫౩

క. ఆకోపించి యతం డా
పూరించెడులోన దిశలు బూరటిలంగా
దారుణనాదము చేయుచు
భోరన నది విఱిగె రెండు ముక్కలు గాఁగ. ౧౦౫౪

క. కొండయె విఱిగినదో, భూ
మండలమే వ్రస్సెనొకో, మఱి శాదే లై

నుండి పడెనో పిడుగే, కా
కొండే నీ మోఁత కలుగునొకో? యంచున్. ౧౦౫౫

తే. జనకుఁడును రఘుప్రుత్తులు మునియుఁ గాక
లక్ష్మ-జన మెల్ల మోహవిత్రస్త మయ్యె;
నందఱుం దేఱినంతఁ బ్రీతాత్ముఁ డగుచు
మునికి దోసిలి యొగ్గి యిట్లనె జనకుఁడు. ౧౦౫౬

క. స్వామీ! దశరథరాముని
సామర్థ్యము తెలిసెఁ, గొలువ సాధ్యము కా దూ
హామేయ మతర్క్యము ని
స్సీమం బద్భుతము, వీరసింహుఁ డితఁడె యో. ౧౦౫౭

క. మానీత యిట్టి రాముని
యో సంయోగమునఁ జేసి తుల లేని యశ
స్సీ సత్కులమున కలుగుచు,
నేసం దేహంబు లేద యిందు, ధ్రువంబౌ. ౧౦౫౮

క. ప్రాణములకంటె నిది బహు
మానిత, రామునకు వీర్యమానప్రాప్తిం
దీని నొసంగెద దశరథు
నానయసమునకు మునీంద్ర! యూనతి యీవే! ౧౦౫౯

తే. కౌశికుఁడు నల్లె యన జనకప్రభుండు
శీఘ్రగమనులఁ దూతలఁ జెప్పి పుచ్చ,
వా రయోధ్యను జేరి సభాగతుఁ డగు
దశరథున కెల్లకథయు విస్తరశుభోక్తి. ౧౦౬౦

తే. ఎఱుక సేయుంగ నతఁడుఁ బ్రహ్మర్షుఁ డగుచు,
భాషఁ మంచు వసిష్ఠుండు వామదేవుఁ
డఖిలమంత్రులుఁ దద్యాత్ర కనుమతింప,
నెడలె మిథిలకు హానులు నడువ ముందు. ౧౦౬౧

క. వారలు మిథిలకు జేరఁగ
శ్రీరమ్యం బయ్యె మానిసింహులకుశల
ప్రారంభసంగతోక్తులు
నారాఘున జనక సౌహృదాలాపములుక్. ౧౦౬౨

చ. జనకవిభుండు తాఁ జలుపుజన్నము పూర్తి యొనర్చి స్నాతుఁడై
యనుజుఁ గుశధ్వజుం బిలువ నంపి యమాత్యు సుదామనాభిధుం
బనిచి సభాంగణంబునకు వైభవ మొప్ప నజాత్మజాతు ర
మ్మన సతఁడుక్ ఋషిశ్వరుల నాపుల మంత్రులఁ గూడి నచ్చెఁదాక్.

చ. అరుదుగ నంతటక్ దశరథాధిపుఁ గోర్కిమెయిక్ వసిష్ఠుఁ డె
ల్లరు వినఁ బల్కి రాఘునకులక్రమ మంతయు బ్రహ్మ యాది యా
వఱకును, రామలక్ష్మణవివాహనిమిత్తము వానికన్యలక్
వరణ మొనర్చె మైథిలు, సభాసదు లందఱు మెచ్చి యా సనక్.

మ. జనకుం డంత నిబద్ధపాణి యయి స్వచ్ఛప్రాభకోక్తిక్ వచిం
చెను, గన్యావరదాత యాత్మకుల మానీమంబు నర్థింపఁబో
లును నిత్యంబుఁ గులీనమార్గ మవుటక్ రూపింతు నంచుం గడం
గెను వంశక్రమ మెల్ల నా నిమి మొదల్ కీర్తింపఁగా ధర్మ్యముక్.

మ. అనంతరంబ విదేహుండు— ౧౦౬౬

క. సీతను రామున కిచ్చెద
నాతం డది పీర్యసణజయంబున గెల్చెక్
బ్రీతిగ నూర్మిళ దానము
సేతుక్ లక్ష్మణున కిట్లు చేతుం జేతుక్. ౧౦౬౭

క. అది విని విశ్వామిత్రుఁడు
ముదితుండై పలికెఁ, బరమపుణ్యకులంబులో
సదృశము లిక్ష్వాకులదియు
విదేహులది యట్లు గాన వేడుక యయ్యెక్. ౧౦౬౮

క. భరతుఁడు శత్రుఘ్నుండనఁ
బురుషోత్తము లున్నవారు పుత్త్రులు మఱి దా
శరథులు వా రిరువురకై
వరియింతుఁ గుశధ్వజేంద్రువరపుత్త్రికలన్. ౧౦౬౯

క. విని కృతకృత్యుఁడ ధన్యుఁడ
ననురూపము బాంధవం బటంచును హర్షం
బున ననుమతించి జనకుఁడు
పనిచెం గళ్యాణమంటపంబులు కూర్పన్. ౧౦౭౦

క. ధన్యుండు శతానందుఁడు,
ధన్యుండు వసిష్ఠుఁ డాది దంపతులకు నే
కన్యాదానగ్రహణము
లన్యోన్య మొనర్చి రప్పు డధికప్రౌఢిన్. ౧౦౭౧

క. లౌకిక వైదిక విభవ
ప్రాకట కల్యాణ మంటపంబున మానుల్
భూకాంతులుఁ జూడఁగ సీ
తాకల్యాణంబు పుణ్యతరమై యొప్పెన్. ౧౦౭౨

తే. సర్వభూషణభూషితఁ జారురూప
సీత రామాభిముఖముగఁ జేర్చి, యెదుర
వహ్ని వెలుఁగఁగ ప్రదక్షిణావర్తశిఖల
ననియెఁ గౌసల్యకొడుకుతో జనకుఁ డిటులు. ౧౦౭౩

క. ఇది సీత నా కుమారిక,
వదలక నిను ఛాయవోలెఁ బత్నీవ్రతముఁ
బదిల మొనర్చు, గ్రహింపుము,
కదియింపుము పాణి నీకుఁ గళ్యాణ మగున్. ౧౦౭౪

మ. అనుచున్, జానకి మంత్రపూతజలధారామోచనప్రక్రియన్
జనకక్ష్మావిభుఁ డీయ దేవమునిరాట్సంఘోచ్చరత్సాధువా

దన ముప్పొంగెను దేవదుందుభుల ప్రమోదల్ పిక్కటిల్లెన్ జెలం
గె నమోఘం బయి పూలవాన, వెలసెన్ గీర్వాణలాస్యంబులున్.

సీ. అంతట వరుసగా నాత్మజ నూర్మిళ
పాణిని లక్ష్మణుపాణి నుంచె,
మాండవ్య భరతునిపాణిలో నుంచియు,
శ్రుతకీర్తి నుంచి శత్రుఘ్ను పాణి,
జనకుండు పల్కె, సజ్జను లౌచు మీ రెల్లఁ
బడతులఁ గోడ సద్వ్రతులు గండు,
వారు నాలించి తత్పాణులు గ్రహియించి
స్వీయపాణులలో, వసిష్ఠునాజ్ఞ,

దంపతులు నల్వు రరుగు ప్రదక్షిణంబు
సలిపి రగ్నికి వేదికి జనకునకును,
ఋషుల, కాయెడ దివిఁ బుష్పవృష్టి కురిసె,
దివ్యదుందుభినీతవాదిత్ర మెసఁగె. ౧౦౭౬

క. వారల విశ్వామిత్రుఁడు
పూరించి శుభాశిషముల భూరిముదం బే
పారఁగ నుత్తరశైల
శ్రీరమ్యవనమ్ముఁ జేరె శ్రేయోగేచ్ఛన్. ౧౦౭౭

తే. జనకుఁడనుజ్ఞ దశరథక్ష్మావిభుండు
కదలఁ బురి కేగ, జనకుండు కనకరత్న
భూషణాంబర దాస దాసీసహస్ర
మాదిగా నిచ్చె హెచ్చు కన్యాధనంబు. ౧౦౭౮

క. కదలెను దశరథభూపుఁడు
పొదలెడి హర్షమున మునులు ముందు నడుపఁగాఁ,
గదిసి నడువఁ జతురంగము,
లుదితప్రభ వారు పోవ నొక్కెడ డారిన్. ౧౦౭౯

క. బ్రహ్మక్షత్రియ తేజో
జిహ్మగుఁడగు పరశురామ శివగురుఁ డెదుటన్
బ్రాహ్మము నడలక రామ
బ్రహ్మంబున క్షాత్రశక్తిపాత మొనర్చెన్. ౧౧౮౦

క. మంగళవాద్యరవంబులు
నంగన లెత్తెడి సుమంగళారాత్రికముల్
మంగళకవిగీతములు బె
డంగుగ సాకేతపురిఁ జెలంగిరి వారల్. ౧౧౮౧

మ. పదిరెం డేండ్లు సమస్తభోగములు దైవారింగ నీదేహి స
మ్మదలీలం జరియించె రాముఁ డభిరామప్రౌఢిఁ గ్రీడింపఁగా,
నిది శ్రీదేవి స్వయమ్ముగా మముఁ గటాక్షింపంగ నీమూర్తి గో
స్నది యంచుం బొగడం గుకుల్ పురజనం బాబాలగోపాలముల్.

చ. ప్రకృతుల కిష్టుఁడై తనకుఁ బ్రాణసమానుఁడు బంధుమిత్రపా
లికిఁ గడుఁ గూర్చువాఁ డగుచు, కడింది మగండు నశేషశాస్త్రనే
పకుఁడు మనోజ్ఞగాత్రుఁ డయి భాసిలురాజసమూర్తి రాజ్యల
క్ష్మీకి నభిషిక్తుఁ జేయఁ దలఁచెన్ మదిఁ బంక్తిరథుండు నెమ్మితోన్.

క. రామాభిషేకయత్నం
బీమాడ్కుల మెఱయింగి కైక యర్థించెఁ బ్రీ
దా మున్ను గొన్నవరములు
శ్రీ మీఱఁగఁ దీర్ప వేళ చేరి నటంచున్. ౧౧౮౪

మ. పదియు నాలు గేండ్లు ప్రవ్రజింపఁగ రాము
భరతుఁ జేయ రాజ్యపట్టభద్రుఁ,
గైక వేఁడ భూమికాంతుండు, హారామ!
యనుచు నేల వ్రాలె నవశుఁ డగుచు. ౧౧౮౫

క. కడయు నభిషేకవేళకుఁ
గదలంగా జనకునాజ్ఞఁ గాంక్షించుచు స

మ్మదమున రామకుమారుఁడు
సుదర్శనాకారుఁ డెదుసు సూచుచు నుండెఁ. ౧౦౮౬

న. అట్టియెడం గైకపనుపున సుమంత్రుం డరుగుదెంచి శ్రీరాము నామె
మందిరంబునకు రమ్మన, మహాప్రసాదం బని కదలి యందు వివ
శుండై యున్న నిజజనకుం గాంచి రాముం డిట్లనియె. ౧౦౮౭

ఉ. ఏమిది తండ్రి! నన్నుఁ గని యింతయుఁ బల్కవు, క్రొత్త యయ్యె శ్రీ
రామ యటంచుఁ బిల్వ వభిరామవిధంబున, నాపొనర్చుత
ప్పేమిటి? సీతచే నయిన దే మఱి లోపము? తెల్పు వేఁడెద,
శ్రీమహనీయ! యప్రియము చేసెనె శత్రుఁడు, వానిఁ జెండెదఁ.

క. ఎన్ని వచించిన రాముఁడు,
కన్నెత్తఁడు దశరథుండు కాంచఁగఁ, బలుకం
బన్నఁడు పెదవు లొకించుక,
స్విన్నానన మవలఁ ద్రిప్పివేయును జడతన్. ౧౦౮౯

క. కారణ మెఱుఁగక వెలవెలఁ
బాఱెడి శ్రీరామచంద్రువంక వికృతా
కారం బగు నెలనగవు ప్ర
సారించుచుఁ గైక పలికె సస్ఫుటఫణితిక. ౧౦౯౦

శా. రామా! యీయెడ దాఁచనేమిటికి? శ్రీరాజేంద్రుఁ డెన్నాళ్ళనాఁ
డో మాకిచ్చె వరద్వయంబు, దయచేయుండంచు నర్థింప నే,
డిమూడ్కిం బెడమోము వెట్టి పలుకం, డేమందుఁ నీవైనఁగా
నీ మీతండ్రిని సత్యవాక్యపదవీనిష్ఠం బ్రతిష్ఠింపవే! ౧౦౯౧

క. పదునాలు గేండ్లు కానన
పదవికి నినుఁ బ్రవ్రజించి భరతుని రాజ్యో
పదవికి నభిషిక్తునిఁగా
నొదవింపఁగ వేఁడినార మోయి కుమారా! ౧౦౯౨

క. రాముఁడనె ప్రేమొక్కి కైకకు
నీమాత్రంబునకే యాజ్ఞ యీవలెనె గురుల్!
నీమాటమేర చాలదె
యోమాతా! యిపుడ దండకోర్వికఁ బోదున్. గం-3

ఆ. అనుచు వెడలి రాముఁ డాయితం బగునెడ
నతని ననుగమింప నాజ్ఞ గొనియె
సాధ్వి సీత, మఱియు సౌమిత్రి వెనువెంటఁ
జనియె రామవిభుఁడు సమ్మతింప. గం-4

ఈ. ఆయెడ రామమాతయు నిజాత్మజుమంగళ మర్థిఁ గోరి యూ
ర్ధ్వాయతనంబునందు శుచియై పరదేవత సర్వదైవత
ధ్యేయను సర్వమంగళ నధిష్ఠితఁ జేసి సుమేరుశృంగమ
ధ్యాయతతుంగపీఠమున నర్చ యొనర్చుచు నుండె భక్తితోన్. గం-5

ఉ. తల్లినిఁ జేరి రాముఁడు ప్రదక్షిణపూర్వక మంబుపాదసం
ఫుల్లసరోజపీఠి శిరముం గదియించి యెఱుంగి భక్తి, నే
డెల్లియొ మళ్ళి వచ్చు తెఱఁగే తనయేగెడి దండకాటవీ
స్థల్లపనంబుఁ గోరి సెల వొసంగఁగ వేఁడె సుశాంతచిత్తుఁడై. గం-6

శా. అంత నెఱిఁగి సమస్తంబుఁ గొంత తడవు
కైక దూషించి యొకకొంత కాంతుఁ బదరి
కొడుకునెంట నడవి కేగఁ గోర, రాముఁ
డామె వారించె సతిధర్మ మమ్మపఱచి. గం-7

తే. మంగళావ్రతదీక్షా శుభాంగి యామె
మంత్రాభిముఖ యయి సర్వాంగరక్ష
తీర్చి యాశీఃపరంపర కూర్చె నిట్లు
లాత్మజున కందు మున్నులు తథా స్తనంగ. గం-8

ఈ. మంగళ మేది దైవతనమస్కృతుఁ డైన సహస్రనేత్రుచే
సంగత మయ్యె వృత్రహరసంగరవేళ, సుపర్ణపూర్తికిన్

మంగళ మేది యీ గరుడమాత యొనర్చె సుధాభిలాష, నా
మంగళమే సదా నినుఁ గుమారక ! కూడునుగాత, రాఘవా !

మ. అమృతోత్పాదనవేళ దైత్యకులసంహారార్థమై వజ్రికిఁ
సముపాత్తం బెది మంగళం, బదితిచే సంప్రేషితంబై, త్రివి
క్రమముల్ పూనిన విష్ణుదేవునకు సంప్రాప్తించె నేమంగళం,
బమరుం గా కవి నీకు నెల్లపుడు భద్రాపాదులై, రాఘవా ! ౧౧౧౦

క. ఋతువులు సాగరములు ద్వీ
పతతియు వేదములు లోకపాలియు దిశలుఁ
సతతము శుభమంగళ స
మ్మతి నీకుం గూర్చుఁగాత మంగళశతముల్. ౧౧౧౧

వ. ఇట్లు సర్వమంగళాభిముఖయై ప్రియకుమారు నాశీర్వదించి మఱియు.

తే. దేవనిర్మాల్యవస్తువుల్ తీర్చి నుదుట,
రామునకు గంధముల్ పూసి రక్ష గూర్చెఁ
గామ్యకరణౌషధి విశల్యకరణిచేత,
జనని కౌసల్య తన్మంత్రజప మొనర్చి. ౧౧౧౩

మ. మఱియుఁ బంగి శిరంబు మూర్కొనుచు రామారత్న మారాముఁ దా
నురమందుం గదియించి పల్కెఁ, నిటు రమ్మోయీ కృతార్థుండవై
మరలఁ రోగము నొప్పి లే కమరి, ప్రేమఁ సీతతోఁ గూడి బం
ధురసింహాసనభద్రశోభితునిఁ గాంతుంగాక నిఁ రాఘవా! ౧౧౧౪

క. పూత్కృతకృత స్వస్త్యయన
ద్యోతితుఁడై రాముఁ డంతఁ దూర్ణగతిఁ స్వీ
యాతతమందిరగతుఁడై
స్థితమతిఁ భూమిసురులఁ బిలువంబంచెఁ. ౧౧౧౫

ఉ. అందు వసిష్ఠపుత్త్రుని సుయజ్ఞునిఁ బిల్వఁగఁ బంపి ముందుగా
వందన మాచరించి భచుభక్తుల నర్పణ చేసె వానికిఁ

గుందనపుంబురుల్ కటక కుండల హారము లాది భూష లొ
ప్పం దగు రత్నసంచయము భాసురశయ్యలుఁ గుంజరావళుల్.

తే. నెండియుం గౌశికు నగస్త్య విప్రవరులఁ
బిలిచి దానం బొనర్చె వారలకుఁ బ్రీతిఁ
బసిఁడి నెండియు మణులు గోవ్రజ మనేక
దాసదాసీజనంబు వస్త్రములు ధనము. ౧౧౦౭

క. అపరిమితద్రవ్యముఁ దన
యుపజీవులు తృప్తి పడఁగ నొసఁగి, యితరము
గృపణులకు బాలవృద్ధుల
కపారవేదమహిసురుల కర్పణచేసెన్.

ఉ. ఆయెడ నుండు గార్గ్యుఁడు ధరామరుఁ డొక్కఁడు పింగళుం డర
ణ్యాయితభూమిలోనఁ ద్రిజటాఖ్యుఁడు, నిత్యము నుంఛవృత్తి నే
చాయనొ జీనముం గడపుఁ జాలులు దున్నుచు లాంగలంబుతోఁ
ద్రోయుచు ఫాలముం జెమటఁ దోఁగుచు గుద్దలిఁ జేతఁ బట్టుచున్.

వ. ఆనృద్ధతపస్వికిఁ దరుణవయస్కయు బహుపుత్రవతియు నగు సాధ్వి
ధర్మపత్ని యుండు; నాయిల్లాలె యి ల్లంతయు నెట్లో సవరించు
కొనుచు, దారిద్ర్యాభిపీడిత యయి వగచుచు సంసారబాధ పట్టించు
కొనని నిజనాథుం గాంచి యి ట్లనియె.

క. ఆలింపు పలుకు నాచుది
ఫాలము కుద్దాల మిట్లు పట్టి టిఁకైనం
జాలించి బయలు దేరుము
చూడఁగ ధర్మజ్ఞ దానశూరుఁ రాముఁ.

తే. పడఁతివాక్యంబు లాలించి బ్రాహ్మణుండు
కప్పికొనఁ గాని యొక శాటి కప్పి మోద
భయలు నెడలెను దశరథపార్థివాత్మ
జాతుమందిర ముండునాచాయఁ బట్టి.

క. భృగ్వంగిరస్సమద్యుతి
దిగ్వలయంబులు వెలుంగఁ ద్రిజటుఁడు నడువన్
వాగ్వైదగ్ధ్యము లెడలిరి
భృగ్వీవరము లప్పగించి తెలి వతి క్షత్తల్. ౧౧౧౩

క. పంచమకక్ష్య నవక్రో
దంచితగతిఁ జేరి యచట దశరథరాముం
గాంచి కడుం బ్రీతుఁ డయి వ
చించెను ద్రిజటుండు వాని కిట్టులు నెమ్మిన్. ౧౧౧౪

క. పిల్లలు గల నిఱుపేదను
నిల్లిల్లును బిచ్చ మెత్తి యే జీవింతున్
సల్లలితయశా! నృపసుత!
చల్లని చూపునను గాంచి చన వీయఁగదే. ౧౧౧౫

న. అట్లారుండై కుచేలుం డగు నా వృద్ధబ్రాహ్మణుండు తూలుచుఁ
దనకఱ్ఱి యూఁత గొని యెట్లో నిలుచుచుఁ దన్ను యాచింప లేక
యిట్లు వచింప విని, శ్రీరాముండు మందహాససుందరవదనారవిందుండై,

ఉ. ఆమునిఁ గాంచి ప్రీతిఁ బరిహాససమన్వితవాక్కు- పలెక్-, నే
నీమునుపే సమస్తమును నిచ్చితి దానము, నాలమంద లీఁ
గా మిగిలెక్ సహస్ర; మవి కట్టను నీయది యెంత దవ్వు సో
గా మఱి వేయు, దంతదనుకక్ సరి గోవుల నీ కొసంగెదన్.

క. రామునినుడి విని వడివడి
నాముని నడుమునకు శాటి నమరిచి, ప్రాణా
యామపరుం డయి విసరిన
నామునికోల పడె సరయునావల లీలన్. ౧౧౧౮

క. వెంటనె రాముఁడు త్రిజటుని
నంటి కవుంగిటను గ్రుచ్చి, యలుగకు దేవా!

యంటిని నవ్వులకై నీ
దంటతనం బెఱుఁగ వేఁడి, దయచూఁగదే! ౧౧౧౯

క. నా కున్న ద్రవ్య మంతయు
శ్రీకర మగు విప్రపూజచే ధన్య మగున్
నీ కోరిన యే దేనియుఁ
జేకొని రక్షింపు, నిజము చెప్పితి స్వామీ! ౧౧౨౦

తే. పత్నిశోఁ గూడి త్రిజటుండు పాడియాల
మాత్రమే కొని తుష్టుఁడై మటియు మటియు
నామని యొసంగె రామున కాశిషములు
ప్రీతి సుఖ బల జయ యశో బృంహణములు. ౧౧౨౧

తే. తక్కు ధన మెల్ల విప్రసత్తముల కొసఁగి
మిత్రభృత్యులఁ జేసి సంప్రీతులుఁగను
నిజపతిం గూడి తండ్రిసన్నిధికి వచ్చె
ప్రొక్కుతమి రాముఁ డడవికిఁ బోవుముందు. ౧౧౨౨

క. తమ్మునిశోఁ రాముఁడు పిత్రు
సమ్ముఖమునఁ గట్టె సవతిజనని యొసఁగఁగా
నిమ్ముగ వల్కలములు, సీ
తమ్మ కొకటి కప్పిఁ గట్టు టది యెఱుఁగమిచేఁ. ౧౧౨౩

క. శ్రీరాముం డడవికిఁ జనఁ
దో రా లక్ష్మణుఁడు జనకదుహితయు నెమ్మిన్;
హా రామ! రామ! యంచును
జేరెం గౌసల్య గృహము శ్రీదశరథుఁడున్. ౧౧౨౪

క. రామా రామా యని శ్రీ
రామస్మరణంబు తక్కు రానీ కొండౌ
నేమాట నాల్కు దశరథ
భూమీశుఁడు తనువు వదలెఁ బుత్రార్తుండై. ౧౧౨౫

తే. మాతులగృహంబునుండి సాకేతపురికి
భరతుఁ డనుజునితో వచ్చి వార్త లెఱిఁగి
తండ్రి కొనరించి పరలోకతర్పవిధులు
తల్లి దూఱుచు రాజ్య మొల్లఁడయ్యె. ౧౧-౭౬

ఆ. చిత్రకూటమందు శ్రీరాముఁ డుండుట
యెఱిఁగి యరిగి యన్న కెఱిఁగి వేఁడఁ
దిరిగివచ్చి రాజ్యపరిపాలనము చేయ,
నన్న యియ్యకొనక యతనిఁ బంపె. ౧౧-౭౭

వ. భరతుండు శ్రీరాముపాదుకలు మహాభక్తిం దెచ్చి ప్రభుస్థానంబు
నిలిపి తదనుమతి రాజ్యకార్యంబులు నిర్వర్తించుచుండె. అట శ్రీ
ముండు సీతా లక్ష్మణ సమేతుండై, ౧౧-౭౮

క. దండకవని మున్యాశ్రమ
మండలిఁ గాంచుచు నగస్త్యమౌని కెఱిఁగ నా
తం డాదరమున వారల
నుండుం డని పంచవటికి నోజం బంపెన్. ౧౧-౭౯

ఉ. చెంగట గౌతమీనది శుచిప్రవణంబుగఁ బొల్చుఁగా శ్రీశై
మంగళశాతు లైన ద్విజమాలిక లొప్ప సమిత్కుశోదకం
బుం గడు రమ్యముఁ వివిధపుష్పఫలాఢ్యము నై వివిక్తభూ
మిం గని పర్ణశాల యట మించినప్రీతి రచించి రత్నకో. ౧౧౮౦

క. ఇచ్చలఁ బ్రమదంబున వా
రచ్చో నుండంగ, రావణానుజ యటకుఁ
వచ్చి,రథోత్తమరూపము
మెచ్చి, యసమభాగుఁ డెయిది మేరలు మీఱఁ. ౧౧౮౧

తే. ముక్కు-గోయింపఁ గని క్రోధమూర్ఛితుఁ లయి
యెత్తివచ్చి రాము శిక్షించునిచ్చ

దైత్యులు ఖరాదు లతిబలదర్పితాత్ము
లొక్కటఁ జతుర్దశసహస్రమోదవరులు. ౧౧౩౨-౨

క. శ్రీరాముఁడు నిజకార్ముక
ధారాధర ముక్త బాణ ధారావృష్టిన్
వారల నెల్లర నొక్కఁడ
కారించుచుఁ ద్రుంచె మూఁడు గడియలలోనన్. ౧౧౩౩

ఉ. కోయని యంత శూర్పణఖ కూయిడుచున్ వెస లంకలోనికిం
బోయి దశాస్యుఁ గాంచి, తనపోకడ తెల్పక, దూషితాత్మనై
పోయితినోయి రాముఁ డను భూపకుమారునిచేతిలోనఁ గో
ల్పోయితి నాసముఁ, ఖరుఁడు పోయెను, బోయిరి దూషణాదులున్.

క. అనుచుం జెప్పెడునంతర
మున నెరవున మఱీచుఁ జెప్పి ముల్లోకములన్
గనియుండ మీఁదు చక్కం
దనమున సీతమ్మ కతనితరుణికి ననియున్. ౧౧౩౪

హే. ఆ ఖలుం డంత రోషనశాత్ముఁ డగుచు
నరద మెక్కి రయంబున దరిసె సాయు
మడుగ మాయావి మారీచునాశ్రమంబు;
కనియె వాఁడును మాయామృగరబుగాఁగ. ౧౧౩౫

గా. ఆ మాయామృగ రామణీయకము నేమందున్, శరీరద్యుతుల్
హేమస్థాపితరత్న రోచిరుపమేయంబుల్, మణుల్ శృంగముల్
మోమున్ గోకనదాభముం, జెవులు రెండుం జూడ నైంద్రాశ్మముల్,
శ్రీ మీఱున్ ఖురముల్ విదూరమణులై, శ్రీకారమే పుచ్ఛమున్.

క. శ్రీహరిమాయఁయె సీతగ
దేహం బై రూపు దాల్పఁ, దివురుచు దానిన్
మోహింపఁ జేయు నమ్మృగ
మూహించుచు నికటభూమి నొయ్యనఁ దిరిగెన్. ౧౧౩౭

క. కొంఱుకుం బచ్చిక, చెంగున
నుఱుకుఁ, గ్రీవంబు త్రిప్పి యొయ్యారముగాఁ
బరికించు నిండుఁగన్నులు
దెఱచి దిశల్, రిక్కఁ జెవులు త్రిప్పుచుఁ దోఁకన్. ౧౧౩౯

క. వేడుకపడి దానిం గని
వేఁడెన్ వైదేహి ప్రాణవిభుఁ దేరంగా
లేఁడిని, విధిచేఁతల కెదు
రాడఁగ నెవ్వరికి శక్య మవనీస్థలిలోన్? ౧౧౪౦

క. రాముఁడు నొం డాడక మది
నేమియు శంకింపకే మహేష్వాసుండై
యామృగపద మంటి చనెన్
నేమించి సురక్ష కిచట నిజసహజన్మున్. ౧౧౪౧

క. అది తనమాయను రాముని
సుదూర మెలయింప నలుకఁ జూచి యతండున్
బదిలముగ లాఁగి శరమును
గుదులుచుఁ గృత్రిమమృగంబు కూలఁగ నేసెన్. ౧౧౪౨

క. హతుఁడై రామశరాహతి,
హాహోఽస్మి సీతే! హాహోఽస్మి హా సౌమిత్రే!
ఇతి నితరాం రామస్వర
గతి దీనత నఱచెఁ బడుచు ఖలుఁ డట్లు సెనన్. ౧౧౪౩

శా. ఆయార్తస్వర మాలకించి యట సీతాభ్రాతపత్రాక్షి బే
లై, యొక్కుఁ-మ్మడి నుల్కి-పాటు వడి, భ్రమోడ్డోయి యీలోన నె
ట్లో యూర్పుల్ నిగుడించుచున్ బువలోల్లోలన్మన స్థైర్యయై
యీయాసంబున రోజుచుం బలికె ని ట్లాయమ్మ సౌమిత్రితోన్.

క. లేవయ్య యన్న లక్ష్మణ!
పోవయ్యా! వేగ, మదిగొ భుగ్నస్వరుఁడై

చేవ చెడి తోడు పిలిచెడి,
నీవును వినలేదొ యన్ను నిన్నుఁ బిలుచుటలో? ౧౧౮౫

తే. ఒసఁగె దానికి సౌమిత్రి యుత్తరంబు,
నమ్మ! యసహాయ నిను దిగనాడి యిచట
నడుగు కదలను, శ్రీరామునాజ్ఞ మీఱి
బోను, మాయావి యటు కొనిపోక చూచి. ౧౧౮౬

చ. తిర మొనరింపు నీయెడఁదఁ, దేరుము, ధైర్యము నూను తల్లి, యి
ద్ధరణి సమస్తభూతతతి తథ్యము రాము హరింపఁ జాలునే!
పొరయఁ ద దెట్టి యాపదయు భూసుత! ని న్నిట నొంటి నుంచి మీఁ
దరయక పోయి భ్రాతృవిహితాజ్ఞ విలంఘన చేయు టొప్పనే?

వ. అట్లు ధైర్యంబు పలుకు నాతనివచనంబు లాలింపక సీతాసుదతి విధి
చోదితయై యప్రతూర యయ్యో గ్రూరాక్షరంబుల శుభలక్షణుం
డగు లక్ష్మణునిఁ బో ని ట్లనె. ౧౧౮౭

క. ఎఱఁగితి నిప్పుడు లక్ష్మణ!
భరతప్రేరితుఁడ వీవు పాపిష్ఠమతిన్
మఱులు గొనినావు నాపయిఁ
బరపురుషుం గొనఁగఁ, దలఁతొ సైరింతుగ ననుఁ? ౧౧౮౮

క. ఇప్పుడు రాముఁడు రా కిటఁ
దప్పినయెడ నేను విడుతుఁ దథ్యము, మది నీ
చొప్పడినటులనె పో, నిలు,
మెప్పాటం జనియె నన్నయెడ నెన రెల్లన్.

ఉ. జానకిమాటపోట్లు నిజసంధుల దూరి శరంబులట్ల కా
దీనత రుద్ధకంఠుఁ డయి దేవరుఁ డి ట్లనుఁ గ్రూరవాక్కు లి
ట్లానతి యిచ్చినావు, పరమాపద రానగు నంచు నాత్మధీ
జ్ఞానము వెల్లు నే మనఁగఁ జాలుదు ని, న్నని పల్కు యాతఁడున్.

తే. కదలె నాపీరుఁ డగ్రజుపదమునంటి
పొగలుచుం బెల్లు శోకార్తిమూర్తి యగుచు,
నంతఁ గపట త్రిదండి సంన్యాసివేషుఁ
డై ప్రవేశించె రావణుం డాశ్రమంబు. ౧౧౫౯

క. యతిగా నాతసిఁ దలఁచుచు
సతిభక్తిఁ సీత యొసఁగి యర్ఘ్యము వన్యో
ద్యతభైక్ష్యసమర్పణఁ బూ
జితుఁ గావించెను దురాత్ము జితసురనాథున్. ౧౧౬౩

వ. త్రిలోకకంటకుం డగు నా దశకంఠుండును, మృదుస్వరంబు లగు
నమ్రవచనంబుల దాని నిట్లని ప్రశ్నించె. ౧౧౬౪

ఉ. ఎవ్వఁ డెవే వనంబునఁ జరించెద వొంటిఁ? బ్రియాంగి! చెల్లు మీ
వెవ్వరిపుత్రి? వౌదు? పతి యెవ్వఁడు? పద్మపలాశలోచనా!
యెవ్వఁడు నన్నె, చక్రసమవృత్తకుచద్వయి! శోభు నీకు, సిం
దివ్విధి నుండ వీఱిడివఁ బో వరవర్ణిని! నిర్జనాటవిన్? ౧౧౬౫

శా. నాకుం జూడఁగఁ జంద్రకాంతముఖ నానారత్న చామీకర
వ్యాకీర్ణామల సౌధరాజములలో, వామోరు! చెల్లొందఁగా
నీకు న్నీ డగుఁ గాని యిట్లు ముసిపత్నింబోల నీ పర్ణశా
లాకూపంబున ప్రగ్గ నొందువలెఁ, స్వర్భూసమప్రాభవా! ౧౧౬౬

క. రావణుఁ డటు పలుకంగా
దైవవిధిఁ యతియుఁ కాఁగఁ దలపోయుచు సీ
తావనితయుఁ బ్రతివచనం
బీవిధి మండోదరీసతీశున కొసఁగెన్. ౧౧౬౭

తే. ఎఱిఁగియేయుందు దశరథధరణినాథు,
నలువు రాపుణ్యశాలికిఁ గలరు పుత్త్రు,
లందు జ్యేష్ఠుండు రామనామాంకితుండు
విశ్రుతపరాక్రముండు మద్విభుఁ డతండు. ౧౧౬౮

వ. అని విని రావణుండిట్లనియె. ౧౧౫౯

శా. లంకేశుండ నరాశకుంతల! త్వదర్థం బీ యతీశస్వరూ
పాంకంబుల్ ధరియించితిన్, దెలుప నేలా కొంకు, మందోదరీ
పంకేజాక్షివిభుండ, శూర్పణఖ చెప్పంగా ఖరాదుల్ రణా
హంకారుల్ తెగు నొల్ల వింటి, నదె నీకై పోవఁ బ్రేరేచె నన్.

శా. బేలా! యేటికి నీకుఁ గేవలనరుం బ్రేమింప? వాఁ డందు నీ
లీలన్ సంహృతరాజ్యుఁడున్ వ్యపగతశ్రీకుండు నుగ్రాటవీ
న్యాలోలాత్ముఁడు దుర్బలుం, డతనిఁ గోఁబా టీవు నిట్లుండఁగా
నేలా? వీడుము, నన్నుఁ గొమ్ము పతిగా, నీశుండ నాశాళికిన్.

ఆ. అబల! మున్న జనకు నర్థింప నీకయి
శివధనుఃపణంబుఁ జెప్పె నతఁడు;
దానిగౌరవమున నే నీస్వయంవర
మునకు బయలుదేర మొనయుకుందు. ౧౧౬౭

క. అది మొదలుగ నీపయి నా
మది లగ్నం బయ్యె నాటి చనురాగ మెదన్
వదలమి నిటు వచ్చితి ననుఁ
బ్రబికింపవె కరుణఁ జూచి పాటలగంధీ! ౧౧౬౩

వే. రావణుఁడు దుష్టవాక్యంబు లీవిధమునఁ
బలుక నాలించి భూజాత యొడలు
కంపమొందంగ నెట్టులో కలఁత కుదిసిఁ
బదిల మొనరించి మది నిట్లు బదులు పలికె. ౧౧౬౮

వే. అయ్యో! పౌలస్త్య! యిటు లేలనయ్యా! తులువ
పలుకు పలికితి, కామవిహ్వలుఁడ వౌదు!
వెనత ననుకొంటి? సైర్వరిణినే? తలంపు,
జనకుల పవిత్రవంశ సంజాత నగుదు. ౧౧౬౫

క. పోఁగదవయ్యా ! ప్రాణము
పైఁ గలదే తీఁపి నీకు వైళమ పురికిఁ
నేఁ గారణముగ రాముని
చేఁ గోల్పోయెద వసురు సిద్ధము కుమతీ ! ౧౧౬౬

తే. పొమ్ము పోపొ మ్మటంచుఁ జెప్పుచునె సీత
వసుమతీరావణాంకు రావణునిఁ జూచి
యతిరయంబునఁ బర్ణశాలాంతరంబు
నం జొరంబాఱి యగ్నిచెంగటను డాఁగె. ౧౧౬౭

ఉ. ఆయెడ నొక్క-పెట్టున దశాననములో మొల కెత్త సంజనా
గాయతశీర్ష పంక్తులలె, నగ్నికణంబులు క్రుమ్మరింపఁగా
నేయెడఁ జూపు లిర్వది, ఫణీంద్రములట్లు భుజంబు లాడఁగా
స్వీయభయంకరాకృతి భజించి నిశాటుఁడుఁ జొచ్చెలోనికిఁ.

ఆ. చొచ్చి పర్ణశాల నచ్చట భయవిహ్వ
లాంగి యగుచు నేడ్చునట్టిదాని,
రామ రామ యంచు లక్ష్మణా యంచును
నెలుఁగులిడెడు దాని బలిమిఁ బట్టె. ౧౧౬౯

తే. పట్టి యాపాపి భీతి సత్వరమ పర్ణ
శాల వెలువడి రథముపై బాల నుంచి
తరలె నాకాశపథమున, మరల మరల
లక్ష్మణుని రాము నెలుఁగు లిడంగ సీత. ౧౧౭౦

క. రామా రామా యను సీ
తామానినియార్తరవము తాఁకఁగఁ జెవులం
దా మి న్నంది జటాయువు
భీమంబుగఁ దాఁకెఁ బరువు వెట్టు దశాస్యున్.

మ. నఖతుండైకసమీకసాధనవిహంగస్వామి యావేళ స
మ్ముఖుఁడై రాక్షసనాథుతోఁ దొడరె సంస్ఫోటాసిపుత్రీకృతు

ర్ముఖ సర్వాయుధసాధనోద్యతునితో రోషంబు దీపింపఁగా
నఖలాకాశపథంబుఁ దాన యయి యత్యంతాద్భుతప్రక్రియన్.

క. వాఁగోద్ధత మేఘధ్వని
నేతీరున గగనవీథి నెదురుకొ నను, సప
క్షాతతగిరియుగ మేక్రియ,
నాతీరున వారిసంప్రహారము వెలసెన్. ౧౧౮౩

తే. శరపరంపర కురిపించి సంగరమున
గృధ్రపతిపై నిశాటుండు కెరలి కినుక
శరశతావారితుం జేయ మెఱసె నతఁడు
తన కులాయంబు గన్న పతత్త్రియట్ల. ౧౧౮౪

మ. ఎదురన్ జానకి లోచనాబ్జముల నెంతే జాఱఁగా నశ్రువుల్
గదురంగా విలపింప, దానిఁ గనుచుం, గ్రందింప నైదేహి గ
ద్గదకంఠంబున రామ రామ యనుచుం గాడంగ శ్రోత్రంబు లిం
కెదయుం జూడక యాలకింపక విహంగేంద్రుండు విస్ఫుర్జిఁడై. ౧౧౮౫

మ. పటుపాదాహతి వైతృష్ణ్యచాపము వెసన్ భంజించి, తూణీర ము
త్కటపక్షోద్ధతమారుతాహతుల వీరన్ దిక్కులం జిమ్మి, వి
స్ఫుటతుండాహతి సారథిం దునిమి వమ్మ్రోం జేసి యుగ్యంబులన్
విటతాటం బొనరించెఁ దేరు ధ్వజముల్ వెల్లాందుతచ్ఛత్రమున్.

క. విరథుం డై రావణుఁ డ
త్తఱి నైదేహిఁ దనయంకతలమునఁ గొని ది
క్కఱుగక భూమితలమున
కుఱికెన్ వెన్నంటి పక్షియును బొడువంగా. ౧౧౮౭

మ. శిరముల్ గీరుచు బాహువుల్ నఱుకుచుం జెండాడుచున్ వక్షమున్
బరులం జీల్చుచు వీపునం బొడుచుచుం బాదంబులన్ ద్రవ్వుచుం
బరిచారం బొనరించె రావణుని నా పక్షీంద్రుఁ డాయాజిలో
మఱియుం గ్రూరతరాక్షరంబులను దన్మర్మచ్ఛిదం జేయుచున్.

క. పెరిగినరుష సపు డసురయుఁ
బెఱికి వెసఁ వాలు విహగవిభుపక్షంబుల్
బరులు న్నఅకెను డెగిపో
నురలఁగ రుధిరంబు పుడమి కొఱఁగి పడంగన్. ౧౧౭౬

ఆ. పడుటఁ గాంచి సీత పరుగిడుచుం జేరఁ
బోయి నెత్తు రోడు పులుఁగు నొంటి
నాత్మబంధువట్లు లాలింగన మొనర్చి
వివిధగతులఁ జేసె విలపనంబు. ౧౧౭౭

తే. అట్టియెడ రావణుండు రాపట్టినెంట
నంటి పోనీక పట్టి విహాయసమునఁ
గొంచు లంకాపురిం జేర్చెఁ గురరివోలె
నెలుఁగు లిడుదాని రాముని బిలుచుదాని. ౧౧౭౮

న. నైదేహిం బంక్తికంధరుండట్లు కొంపోయి యశోకవనికాసంస్థితం జేసి, క్రూరరూపం బగు రాక్షసీసహస్రంబుఁ గాఁపుంచి సామదానాద్యుపాయంబుల నెంత ప్రయత్నించియు నది నిజసాధ్వీవృత్తంబున నచలిత యగుటంజేసి, యతం డప్రాప్తమనోరథుం డయ్యె. ౧౧౭౯

క. మృగముం జంపి తదభిహిత
మగు రవ మాలించి మాయ యగుట దెలిసి కీ
డగు టూహించుచు శీ
ఘ్రగమనుఁడై వచ్చుచుండె రాముం డచటన్. ౧౧౮౦

మధ్యాక్కర—ఎదురు వచ్చెడు తమ్ముఁ జూచి రాముం డిదే మన్న, సీత
వదలి వచ్చితి వేల నొంటి విసలేదో పాపిష్టుస్వరము
మది కలంగెడిఁ బెల్లు ననిన సౌమిత్రి మా ఆట్లు సత్కృ
గదలితిఁ సీతవాగ్బాణహతుఁడ నై కాలయోగాన.

ఉ. వారలు పర్ణశాలకు నివర్తిలి యచ్చట సీతఁ గానఁగా
నేరక గౌతమీ శుభధునీపులినంబులఁ బుణ్యవాస్సర

స్థిరములక్ ఘనప్రకరసీమల శైలఝరీగుహోదరీ
వారములక్ నికుంజములఁ బాదపవీథుల రోసి రెల్లెడన్. ౧౧౮౫

క. వెదకెడు వారలు చని చని
తుద కొక్కఁడు గనిరి చేవ తూలినవానిన్
వదలెడుఁ గడప్రాణముతోఁ
గదలక పడియున్నవాని ఖగసత్తమునిన్. ౧౧౮౬

శ్లో. రాముని గాంచి యీ గృధ్రరాజు తెలిసి
వత్స! సీతను బల్మి రావణుఁడు గొంచుఁ
బోయె, నే నివారింప ని ట్లాయె నంచుఁ,
బ్రాణములు వీడె రాముకరంబులంద. ౧౧౮౭

క. రాముఁడు విలపించి ఖగ
స్వామికి నిజబంధువునకు వలె నంత్యేష్టిన్
నేమంబున నొనరిచి శుభ
ధామముల జటాయు వొందఁ దర్పితుఁ జేసెన్. ౧౧౮౮

వ. అంత లక్ష్మణుం గూడి శ్రీరాముండు— ౧౧౮౯

ఉ. కదలి వెసఁ గబంధుకరముల ఖండించి
శాపమోక్షణం బొసంగి ప్రభుఁడు
వానివచనగౌరవమున సుగ్రీవుతోఁ
సలిపెఁ జెలిమి యగ్ని సాక్షికముగ. ౧౧౯౦

క. మాలి నొకకోల రాముఁడు
వ్రాలిచి, కిష్కింధఁ బట్టభద్రునిఁ గాఁగన్
లీల నునిచి సుగ్రీవునిఁ
దా లక్ష్మణుతోడ నుండెఁ దత్ప్రాంతగిరిన్. ౧౧౯౧

వ. అట్లు వర్షాసమయాత్యయంబు నిరీక్షించుచు శ్రీరాముండు మాల్యవంతంబున నివసించుచు, దశాననాపహృత యగు సీతం దలంచుచు

నిరంతరంబుఁ దదాయత్తచిత్తుండై సీతావిరహంబు దుర్భరంబు కాఁ
దమ్మునితో ని ట్లనియె. ౧౧౯-౨

ఉ. పోయిన దాఁట సీత, పరిపూర్ణమనోరథ యయ్యె నేఁడు కై
కేయి, నిజంబు; నేను గమకించుట జీవములఁ ధరింప నె
ట్లో యి ! యయోధ్యలోనఁ బద ముంచి చరించుట యేమొగంబుతో
నో యి! యిటుండుకంటె మృతి నొందుట యొప్పని తోఁచు లక్ష్మణా!

ఉ. పోయెను జేతిలోఁ బడఁగఁ బోయినరాజ్యము దూరమై, యర
ణ్యాయతభూమిలో నిలువనయ్యెను, ప్రేముడిఁ గాంచుతండ్రియుం
బోయెను లోకమే విడిచి, భూసుత దుష్టనిశాటనీతయై
పోయిన, దేమి చేసు నిఁక బూనునొ దైవము నాకు దుష్టుఁడై ?

క. మనువంశజులము నృపసం
దనులము మన మిట్లు వంతఁ దలరెద మడవిం,
జనునె పురాకృత మనుభవ
మునఁ గా కెవరికిని గడవ భూమిస్థలిలోఁ? ౧౧౯-౫

క. నీవును నాతో భోగము
లావలఁ ద్యజియించి నెతల నండెద విందుఁ
నావలె మను మనకులమున
నేవాఁడుం బడెనె, పడునె యిడుమల నిటులఁ!

ఉ. భర మయ్యెం దలమున్క లయ్యెడి విసర్పాథోధినీరంబునం
తరణోపాయము లేదు, లేవు ధనసైన్యంబుల్, సహాయుండు లే
డరయఁ నీ వొకరుండు దక్క, నది సేయఁ సాధ్యమా నిప్పు? డే
వ్వరి నేమందును? గోప మేరిపయి? మత్పూర్వభోగంబునఁ!

ఉ. పోయినఁ బోయె రాచసిరి, బూటక మింద్రసభోపమమ్మునై;
యీచటపీనివాస మిటు లీటికి నబ్బిన? దబ్బెఁగాక; యే
లా యిట బాలభావమున రావలెఁ దో మనవెంట సీత? పో
నీ చటు వచ్చెఁగాక, యిటు లేల నిశాటుఁడు కొంచుఁ బోనఁగఁ?

చ. దనుజునియింట నేదశలు దాపుర మైనవొ మత్ప్రియాంగికిఁ ?
జనకజ మించి వచ్చిన నిజంబుగఁ బ్రాణము లైన వీడు; రా
వణునివశంబు కాదు వరవర్ణిని యెప్పుడు; దానిఁ బాసి నా
మనుగడ యేల తమ్ముఁడ! సమమ్ముగఁ బ్రాణము లేను వీడెదఁ.

న. రాజీవాక్షుం డగు శ్రీరాముం డిట్లు విలపించుచుండ ధర్మాత్ముం డగు లక్ష్మణుం డమృతసేచనసమశీతలంబు లగు సాంత్వనవచంబుల నిట్లనియె. ౧-౨౦౦

క. శిక్షించి రాక్షసాధము
నీక్షణమే సీతఁ దెచ్చి యిచ్చెద, నన్నుఁ
బ్రీక్షింపు, ధైర్య మూను, స
మాక్షిప్త మొనర్చు కాతరార్తత్వంబుఁ. ౧-౨౦౧

క. ఆపద యైనను సంపద
ప్రాపించిన నిన్నుఁబోటి ప్రాజ్ఞులు సముఁడై
దీపింతురు ధైర్యప్రభఁ,
గాపురుషులు మునిఁగియుండ్రు కష్టసుఖములఁ. ౧-౨౦౨

తే. కడఁగి సంయోగవిప్రయోగములు నరుసఁ
గలుగు దైవవశంబులై కాక, రాజ్య
హరణ వనవాస సీతాసహరణము లేలు
లట్లు నైదేహిఁ బోయోగ మగుట ధ్రువము. ౧-౨౦౩

ఆ. శోక మెట్టిదయ్య ! చూడఁ దేహముగాక
యాత్మ శోక మొందునయ్య యెందు ?
సుఖము వచ్చు మరల శోకమ్మునుఁ వచ్చు,
సట్లు సీత; వదలుమయ్య ! వంత. ౧-౨౦౪

సీ. లేరె యసంఖ్యాక వీరులు కపివరుల్
లేరె జనకజాడ తీరు నరయ ?

భరతుండు శత్రుఘ్నపరివృతుండై పిల్వఁ
దోడుగా బలుసేనఁ గూడి రాఁడే?
వార్త యెటోంగిన బహుబలంబులతోడ
నండ కాఁడే జనకుండు విభుఁడు?
ధనువు నేఁ జేఁబూనఁ దై్రలోక్యము వడంకు
నే నొకండను జాల నేమి? పలుకు,

నేకరథుఁడై రఘుండు ము న్నెల్లదిశలు
గెలువఁడే? సహాయయుతుఁడఁ దత్కులభవుండ
సురవిరోధి దురాచారు దురితహేతుని
రావణు వధించు టది యెంత రామ! నాకు? ౧-౨౦౫

తే. సుఖము పిమ్మట దుఃఖము, సుఖము దుఃఖ
మునకుఁ దర్వాత, నొకడాని వెనుక నొకటి
చక్రనేమిక్రమంబున సంభవించుఁ,
బొంగఁగారాదు, వానిచేఁ గ్రుంగరాదు. ౧-౨౦౬

మ. వినవో కేవల మింద్రుఁ డాపదలు ప్రాపించెంగదే, స్వర్గసో
భనవిభ్రంశన మొంది దీనతరుఁడై పంకేజగర్భాంతరం
బున సజ్ఞాతనివాసముం జలుపఁడే ముఁ భీతిఁ బెక్కుఁడు, లా
తనిస్థానంబున నిల్పఁగా నహుషు నాత్మప్రౌఢినై దేవతల్? ౧-౨౦౭

క. శోకింపఁ దగదు నీకుం
బ్రాకృతజనునట్లు, లుద్యమక్రమబుద్ధిం
జేకొమ్ము, లెమ్ము, సర్వ
జ్ఞాకృతివి జగత్ప్రభుండ, వరచు మహాత్మా! ౧-౨౦౮

వ. ఇట్లు లక్ష్మణవాక్యప్రబోధితుండై రఘునందనుండు శోకంబు త్యజించి
విగతజ్వరుండై యుండు సమయమ్మున, ౧-౨౦౯

చ. రణన మొనర్ప శ్రావ్యముగ గ్రామ్యమనోహరమూర్ఛనంబుగాఁ
దన మహతీవిపంచినినదంబు, బృహద్రథసామగానసు

స్వన మెసఁగించుచుం జెవులపండువుగా దెస లెల్ల నింపుచుం
జనవున నారదుం డచట సన్నిధి సేసె దిశావతీర్ణుఁ డై. ౧-౨౧౦

న. చూచి రాముండు లేచి, శుభం బగు నాసనంబున నారదు నాసీనుం
గావించి యర్ఘ్యపాద్యాదుల విధివిధానంబున నర్చించి, కృతాంజలియై
నిలువ, మునీంద్రుచే ననుజ్ఞాతుండై తత్సమీపమ్మున నుపవిష్టుండైన
శ్రీరాముని సానుజుని దుఃఖమానసునిఁగా నిరీక్షించి దేవముని
ప్రీతివచనంబులఁ గుశలప్రశ్నం బాచరించి యి ట్లనియె. ౧-౨౧౧

క. ప్రాకృతనరుఁడటు రామా!
శోకార్తిం బొగిలె దేల? సురసద్మమునక్
నాకుం దెలిసెను విగత
శ్రీకుఁడు రావణుఁడు చనుట సీతం గొంచున్. ౧-౨౧౨

క. తన మృత్యుకారణం బిది
యని తెలఁపక, మోహముగ్ధుఁ డయి హరియించెన్
జనకజఁ బొలస్త్యుఁడు, నీ
జననము తద్ధననమునక జాతముసుమ్మా. ౧-౨౧౩

చ. మునిసుతయై విదేహసుత పూర్వభవంబున నిష్ఠతోఁ దపం
బొనరుచువేళ దానిని శుభోజ్జ్వలగాత్ర సునేత్రఁ గాంచి, రా
వణుఁడు మదాంధుఁ డై, యడిగి భార్యవు కమ్మని, తత్తిరస్కృతిం
గినిసి యతండు బల్మిఁ దన కేల గ్రహించెఁ దదీయ కేశముల్. ౧-౨౧౪

క. కోపించి తత్తణమ యా
తాపసి తత్స్పర్శదూషితంబు నిజాంగం
బోపక ధరింప నిమిషము,
శాపం బిచ్చెను దహించి జ్వలియించుతఱిన్. ౧-౨౧౫

క. ఓరి దురాత్మా! మరలన్
నారి నయోనిజగ నిన్ను నాశ మొనర్పన్

ధారుణి నుదయింతు ననుచు
నారీమణి లయంబు నొందె నాత్మతపోగ్నిన్. ౧౨౧౬

వా. రామా! యీసతి యీవిదేహసుత, శ్రీరామాంశసంభూత, యీ
భూమిన్ స్వీయకులప్రణాశనకరిన్, వ్యాళిన్ ప్రజం బంచు నె,
ట్లామాడ్కిం గొనె రావణుం డతనిసంహారార్థ మి ట్లానితీ
ర్థామాకార మజాన్వయంబున నజప్రఖ్యుండ వీ వచ్యుతా!

చి. ధృతి మతి నూను, జానకి స్మరించెడు ని న్ననిశంబు, వీడ దా
సతి నిజధర్మమున్, విబుధశాసనుఁ డామెకుఁ ద్రోవఁ బంపె స
మ్మతి సురభీపయస్స్నపితమండితపాత్రలు, వాని నానునా
కతమున క్షుత్పిపాసలును గ్లానియు నొందదు, చూచి నచ్చికిన్.

క. రావణహరణోపాయము
నే వచియించెదను వినుమ, యీ యాశ్వినమం
దీ వీక నవరాత్రవ్రత
సేవన్ భగవతిసమర్చ సేయుము శ్రద్ధన్. ౧౨౧౯

తే. మనుజపముచే దశాంశహోమంబుచేత
విశసిత సునేధ్య పశుబలి విధులచేతఁ
బూని యుపవాస మంబికాపూజ సలుపు,
దాన ని న్నానుఁ గార్యసాధనకు శక్తి. ౧౨౨౦

ఆ. సర్వసిద్ధిదంబు సద్వ్రతం బిది, రామ!
నగుఁడు సుఖము వేళ జగుపవలయు;
మఱియుఁ గష్టవేళ మఱివిశేషంబుగా
సలుపవలయు నంట సత్య మనఘ! ౧౨౨౧

చ. హరి హర కంజజుల్ సలిపి, రామభువానుఁడు స్వర్గలోకమం
దరుదుగఁ జేసెఁ, గశ్యపుఁడు నాభృగుపూని వసిష్ఠ కౌశికుల్
పరమ్మృతదారుఁడైన గురువర్యుఁడుఁ బూని రనుత్తమవ్రతం
బరయఁగ, దీని రావణవధార్థము నీవును బూను రాఘవా!

తే. వృత్రహరణంబు సాధించె వృత్రహరుఁడు,
త్రిపురదాహంబు సాధించెఁ ద్రిపురహరుఁడు,
మధువుఁ గొనె మేరువునఁ జేసి మధుహరుండు,
దీని నీవును జేయు విధానవిధిని. ౧-౨-౭౩

వ. అని పలుకు నారదువచనంబు లాలించి శ్రీరాముఁ డిట్లని ప్రశ్నించె.

క. పరమదయాకర! యెవ రా
పరదేవత? తెలుపు తత్ప్రభావం, బేమై
పరగెడిఁ బో? రెటు పుట్టెడి?
నెఱిఁగింపుము వ్రతవిధానమెల్ల మహాత్మా! ౧-౨-౭౪

వ. నీవుడు నారదుం డిట్లను. రామా! యీ యర్థం బేకాగ్రబుద్ధివై సమాకర్ణింపుము. నిత్యయు నాద్యయు సనాతనియు నగునది శక్తియ యగుంగాక యితరమ్ముగాదు. దానిం బూజించువారి కది సర్వకామప్రద యై యఖలదుఃఖాపహంబులు నిర్మూలించు. అదియ సర్వజంతువులకు బ్రహ్మాదులకునుం గారణం బై యలరారు. ఆదేవీశక్తి లేక యెవ్వండు నొక్కఁ-తయు స్పందించుటకేని సమర్థుండు గానోపండు. విష్ణుదేవుసపాలనశక్తియు, మూతండ్రిక ర్తృత్వశక్తియు, రుద్రునిలయశక్తియు, నదియ యగుచు, సమష్టిరూపంబునఁ బరశివాత్మకం బై పరబ్రహ్మశక్తి యయి యెసంగు. ౧-౨-౭౬

మ. సదసద్రూపక మూ త్రిలోకిని సమస్తం బైన వస్తువ్రజం
బది యేదే, నెట నున్న, నెట్టి దగు, నెం తై యుండు, నెట్లుండుఁగా,
కది సర్వంబున, కేది శక్తి యయి పొల్పారుఁ, గ్రమూ త్తంస! దా
నిఁగి యుత్పత్తి యొకండు నుండునొకొ నిర్ణింపంగ భావింపనే? !

చ. ఎపుడు జనార్దనుం డజుఁడు, నీశుఁడు లేఁ, డినుఁ డైన లేఁడు, లే
రెపుడు సురల్ సురేంద్రుఁడును, నెప్పుడు లేదు ధరిత్రియేని, యు
ల్లప్రుకు యుగాదిలోఁ బ్రకృతి యాద్య సనాతన నిర్గుణాత్మ పూ
ర్ణపద శివాఖ్య కూడుచుఁ బరాపురుషుఁ విహరించుఁ గ్రీడలఁ.

తే. అదె వివర్తంబుచే సగుణాత్మ యగుచు
నవల సృష్టించు భువనత్రయంబు వేర్మి,
దానికై ముందు బ్రహ్మాదిదైవతోత్త
ములను సృష్టించి, శక్తు లెల్లెడలఁ గూర్చు. ౧-౨౯-

క. దానిని స్వాభిన్నం బగు
జ్ఞానంబున నెఱుఁగఁ జాలు జంతువు సంసా
రానూననిగడనంబులు
పూనదు, జన్మంబు గనదు, ముక్తంబు నగుఁ. ౧-౩౦

క. అది పరమవిద్య జ్ఞేయం,
బదియే వేదాది, శ్రుతికి నాలయ మది, దా
నిది నామం బిది యని చె
ప్పుదు నెట్టుల? నూహ కందఁ బోలునె రామా! ౧-౩౧

క. గుణకర్మమ్ముల భేద
మ్మున నల బ్రహ్మాది హరుని ముఖ్యులు కల్పిం
చినవారలు నామావళు
లనంతములు దానిఁ కేది యని యొక టందుఁ? ౧-౩౨

తే. అల అకారాది హాంత హ్రస్వ దీర్ఘ ప్లుత
స్వరములును వ్యంజనంబులు సర్వవర్ణ
ములును నెన్నెన్ని విధములఁ గలుపఁదగును
బరగు నవి యెల్లఁ దన్నామపరము లగుచు. ౧-౩౩

న. అది విని శ్రీరాముండు సంప్రీతుండై యో బ్రహ్మర్షి సత్తమా! తద్ద్వ
తంబు సర్వంబు నాకు నిర్వర్ణింపవే; యిప్పుడ శ్రీదేవీపూజనంబునకు
నొరకొందు; ననుడు నారదుం డిట్లనియె. ౧-౩౪

చ. సమతలిఁ బీఠికావరము స్థాపన చేసి, పయిం బ్రతిష్ఠ సే
యుము జగదంబికఁ, గలుపుమోయి నవాహ్నములుఁ బ్రతాంగభూ

తము లుపవాసముల్, త్రిదశతర్పణకై మది యుత్సహించె, నిం
దమరెద నేన బ్రహ్మనయి యాగము సద్విధి నిర్వహింపఁగా.

న. నారదువచనంబు లాలించి, యవి సత్యార్థంబు లగుట నిశ్చయించి, శ్రీరాముండు లక్ష్మణుం గూడి, యాశ్వినమాసప్రారంభంబున నా గిరివరంబున దీక్షితుండై నారదోపదిష్టక్రమంబున శుభంబగు పీఠంబున జగదంబికం బ్రతిష్ఠించి, యుపవాసపరుండై తదర్చనం బొనర్చి, విధి విధాన హోమ పూజన బలివిధానంబుల భక్తితత్పరుండై నవరాత్ర వ్రతంబు నిర్వర్తించునెడఁ దదారాధన సంతోషితయై. ౧-౩౬౬

ఉ. అద్దమ కేయి నష్టమని నా జగదంబిక ప్రీతి చిల్కఁ బల్
నిద్దముప్రమోముతోడఁ గృప నిండి వెలుంగు కటాక్షపాళితో
నొద్దిక సింహయానమున నొప్పి కనంబడి శైలశృంగమం
దిద్దఱుకుక, రఘూత్తమున కిట్లనె మేఘగభీరభాషలక. ౧-౩౬౭

తే. రామ! తోషితనైతి నీవ్రతముచేత,
నడుగుము వరమ్ము, నీవు నారాయణాంశ
రావణవధార్థ మమరసంప్రార్థనమునఁ
బుట్టితివి, పుణ్యమనుకులమ్మునను, వత్స! ౧-౩౬౮

సీ. మత్స్యరూపమున సోమకుఁ జంపి, రక్షించి
వేదముల్, కూర్చితి విబుధహితము;
కచ్ఛపాకృతిఁ బాలకడలి మందర ముద్ధ
రించి, పీయూష మర్పించినావు;
దశనాగ్రమున ధాత్రి ధరియించి, కోలంబ
నై వధించితి హిరణ్యాక్షు నుగ్రు;
నరసింహతను వ్రూని నలిఁ గాచి ప్రహ్లాదుఁ,
బ్రమథించినావు హిరణ్యకశిపు;

లీలఁ ద్రైవిక్రమమున బలిచ్ఛలంబు
చేసితివి వామనుండవై; జిష్ణుభూప,

జామదగ్న్యుండవై కూల్చి క్షత్రియులను
భూమి నొసఁగితి కశ్యప భూసురునకు. ౧-౨౬-

క. సురసంప్రార్థన నిపు డిటు
మరలఁ దాశరథి వగుచు మహిఁ బుట్టితి, శ్రీ
ధర ! రావణవధకై, కపి
వరు లీకార్యమునఁ దోడుపడుదురు నీకున్. ౧-౨౯

క. వారు సురాంశం బుట్టిన
వార, లనంతాహియంశవాఁడు సుమిత్రా
నారీతనయుఁడు రావణి
మారించున్; వీరలెల్ల మచ్ఛక్తియుతుల్. ౧-౨౧

క. మానక శరద్వసంతము
లూనుము సద్వ్రతము దీని, నొనరుపు శ్రద్ధన్,
నూనము, చంపెడు దుష్టు ద
శాననుఁ, నిజరాజ్యలక్ష్మి నందెదు మరలన్. ౧-౨౨

తే. రామరాజ్యం బటంచు స్తోత్రం బొనర్ప
జనులు, పడయొక్కవేలు వత్సరము లీవు
ధాత్రిఁ బాలించి, ధర్మవర్ధన మొనర్చి,
త్రిదివముం జేరికొందువు తిరిగి, రామ ! ౧-౨౩

వ. వ్యాసుం డిట్లనియె. ౧-౨౪

చ. వరము లొసంగి రామునకు భద్ర భవాని యదృశ్య యైనఁ, ద
త్వరమతితోఁ రఘూద్వహుఁడు తద్వ్రతపూర్తి యొనర్చి శ్రద్ధఁ ద
త్వరదినమే విధిన్ విజయ భద్ర భజించి విశేషపూజలం,
దరలెఁ బ్రయాణమై దశమినాఁడ, యొసంగి యనేకదానముల్.


మ. కపిసంఘంబులతోఁ రఘూత్తముఁడు వీఁక వారధిం గట్టి, పూ
ర్ణపయోధిం దరియించి, రావణు సపుత్త్రిభ్రాతృసైన్యంబు పా

శివపురిం జేరఁగఁ బంపి, సీతఁ గొని, వాసిం జేరి సాకేతముఁ,
విపులశ్రీకృపఁ బృథ్వీపాలనముఁ బూనెం బూర్ణకాముండునై.

క. నరుఁ డెవఁడు భక్తి వినుఁ నీ
చరితం, బాతఁడు సుఖించి జగతీస్థలిలోఁ,
బరమపద మందుఁ బిమ్మట;
సరియే భాగవతమునకు సకలచరితముల్ ? ౧-౨౮౭

సరసాంకము—భువనేశ్వరీభజన పూజన పూర్ణబోధా !
స్తవనీయ పూత శుభ సత్యతపోవరిష్ఠా !
శివకామబీజపర శిష్య సుదర్శనాంగా !
నవసంవృతిప్రణవనాదకలాభిరామా ! ౧-౨౮౮

గద్యము— ఇది జగద్గురు శ్రీ కల్యాణానందభారతీ స్వామి కరకమల ప్రసాదాసాదిత శ్రీ కవిసమ్రా ట్పట్టాభిషేకశ్రీక, హారితసగోత్ర పవిత్ర, ఆపస్తంబసూత్ర, శ్రీమహాలక్ష్మ్యంబా హనుమచ్ఛాస్త్రి పుత్త్రి, వేంకట లక్ష్మీ నరసింహశాస్త్రి విజ్ఞానయోగ దర్పణ ప్రతి బింబిత శ్రీదేవీభాగవతంబునందుఁ దృతీయస్కంధము. ౧-౨౮౯



సవరణ

పే.	పం.	సవరణ
1	7	భారతీ
3	22	గుహుండు
9	23	యూర్యా
10	12	సలుల
11	2	గోస్తనీ
,,	5	యుదయించి
,,	9	కామేశ్వరీ
14	5	శల్లరుక్
15	1	దృతీయ
16	13	శ్రోతాధ్వముల్
21	25	త్యాక్షేయం
29	5	తస్వీ
30	24	బ్రోశెనసము
32	24	వేమంబున
35	7	మతి
36	23	ఇట్లనగ
37	25	క్రూరసింహ
46	2	సపత్ని
48	15	జ్ఞానానంద
,,	19	నుతింపం
72	6	వరియించు
85	4	జాతి
97	24	డేకాంతి
106	15	చేత నల్లఁ
107	1	అకలంక
109	24	దుర్జరము
110	10	యెందు
112	16	కాస్త
113	15	యగుచు
121	3	భీష్మ్మ డది
123	9	క్రహియింప
124	16	మంత్రించె
129	5	అన్యోన్య
,,	21	లతాధ
141	6	యుదియు
,,	16	నది
142	19	సమయుధంగం
146	20	ఇది
151	26	కాంచుటక్
152	11	సెనరించుట
153	19	నేమింపం
154	8	విన్యసింతు
158	12	బ్రాప్తుడు
165	15	లందఱం
169	1	యాత్మీయ
,,	3	సృతిలో
175	2	పరికరో
,,	6	యసువు
177	12	నీయకొనియె
180	2	వెన్కాడిరె
184	17	కృపుడు
185	16	దీక్షు
186	22	దీవ్ర
189	2	మంత్రు
,,	7	భణిదహనము
191	2	దేవ
,,	18	యన వారు
192	12	యూరగుల
193	13	నురగుల
194	7	సుమనస్వతి
,,	9	స్నానానంతర
195	7	నుప్రుడై
198	3	ద్విద్యుజ్జ్వాలా
201	12	భావవళం

పే.	పం.	సవరణ	పే.	పం.	సవరణ
203	4	పోతమ్మై	305	12	మండు
206	4	లేయనించిన	309	17	నిచ్ఛాస్వయం
208	4	స్నుఖరంహాం	314	19	వడఁగఁ
,,	12	ద్వరములు	316	16	శాచఁంచె
209	5	జేరఁ బోవ	332	21	లాలించి
210	15	మూలపింపక్	335	10	యుండుం గా
,,	25	జయస్వనో	,,	22	బరిరోధించు
215	24	నత్తతిక్	338	16	సంభృతాస్త్ర
225	22	నిను,	,,	20	మిది యేమిది
232	18	తీర్చు	340	21	మనుమండు
248	20	లవి యని	,,	,,	మడిసి
245	9	గాంచంగ	344	6	వసింతు
258	6	యేయెడఁ	,,	14	భోవం
260	25	పుణ్యమునిగోష్ఠి	345	3	ప్రియము
267	2	విధిమై	,,	11	వానికి
270	1	ప్రభవిష్ణుఁడు విష్ణుఁడు	347	24	దీఱుదు
271	25	వలపటి	349	26	లీలావతికి
277	9	కెంటాడంగ	357	4	పంచాబ్దం
,,	10	పంచాస్యంబులం	365	1	రాముండు
,,	12	వన్యసత్త్వ	367	26	పను పెల్ల
280	14	మాయకొఁడె	368	12	యా యఱిణి
283	8	రొడ్డనఁ	387	3	నొమ్మతి
,,	24	జగర్ధి	389	19	యొడలు మివులఁ
285	23	గాంక్షింపదే	,,	20	గంప మొంద
290	13	స్వపుత్రీవ	390	4	వుసురులు
,,	22	పొంగుపడుఁ	392	6	నంటి
291	6	సైరంధ్రీవిదల్ల	,,	7	యాత్మ
,,	26	నాదంబులు	396	25	గ్రామమనో
291	24	xడిపఁ	398	2	లకుము
296	18	కరుణ నూని	400	16	దాని కేది

శ్రీ విద్యాశంకరలీల

కవితావతంస, కావ్యతీర్థ

శ్రీ గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి

శ్రీ శృంగేరీ శ్రీ విరూపాక్ష శ్రీ పీఠాధీశ్వరులు జగద్గురు శ్రీ కల్యాణానందభారతీ మాంతాచార్య మహా స్వామివారి యాజ్ఞానుసారముగా రచింపబడిన శ్రీ విద్యాశంకరుల యథార్థచరిత్రమును వర్ణించు పద్యకావ్యము. ఇందు, లోకములో శ్రీ విద్యాశంకరుల చరిత్రమున గల అపప్రథ లన్నియు పరిహరింపబడినవి. లోకములో ప్రచారములో నున్న శ్రీ విద్యా శంకరుల చరిత్రమును విమర్శించు జగద్గురు శ్రీ కల్యాణానంద భారతీస్వాములవారి విపులపీఠికయు ఇందు కలదు.

వెల రు. 2-0-0

కొనుచోటు—

నోరి నరసింహ శాస్త్రి

సాహితీసమితి, రేపల్లె

నోరి నరసింహ శాస్త్రి రచనలు

నారాయణ భట్టు

ఆంధ్ర మహా భారత రచనమునకు నన్నయభట్టుగాకుని ప్రేరేపించి, చేయూతగా నిలిచిన ఆతనిసహాధ్యాయుడు, మిత్రుడు, అయిన నారాయణభట్టును స్వస్వరూపమున ప్రదర్శించు చరిత్రాత్మకమగు స్వతంత్ర నవల. ఇందు, రాజరాజనరేంద్రునినాటి భారతదేశ చరిత్ర, యథాస్థితముగా చిత్రింపబడినది. ఆంధ్ర మహా భారతి రచనా విశిష్టతయు, అందుకు కారణములుగా అనాడు సంభవించిన ధర్మవిప్లవములు, ఇందు వివరింప బడినవి.

వెల రు. 4-0-0

రుద్రమదేవి

ఆంధ్రరాజగు కాకతి రుద్రమ, ఆంధ్రదేశముపై దండెత్తివచ్చిన పల్లవ, పాండ్య, కళింగ, చోళ, యాదవ, కర్ణాటక, రాజులను నిర్జించి, ఆంధ్రుల స్వాతంత్ర్యమును, ఔన్నత్యమును సుప్రతిష్ఠితము చేసిన ఉజ్జ్వల వీరగాథ. ఈ నవలలో, కాకతీయులనాటి సాంఘిక, రాజకీయ, సాహిత్య జీవితము నిపులముగా ప్రదర్శింపబడినది. తిక్కనసోమయాజి, మారన, గురునాథుడు, కేతన, విశ్వేశ్వరశివ దేశికులు, యథార్థాముల అన్నమయ్య, మున్నగు కవులయు పండితులయు, అన్న మంత్రి, కొలనిరుద్రుడు, జన్నిగ, అంబదేవుడు, గన్నారెడ్డి, మేదయనాయకుడు, ఇత్యాది వీరులయు, ప్రతిభలు, ఇందు ప్రదర్శింపబడినవి.

వెల రు 4-0-0

తేనెతెట్టె

ఏకాంకనాటికల సంపుటి

వెల రు. 1-0-0

దొరకుచోటు—

నోరి నరసింహ శాస్త్రి

సాహితీసమితి

రేపల్లె